
శ్రీః

శ్రీకృష్ణావతారతత్త్వము

పంద్రెండవ ప్రకరణము.

ఇయ్యది

కడప మ్యునిసిపల్ హైస్కూలునందు ప్రధానాంధ్రపండితుఁడగు
కావ్యస్మృతితీర్థ
జనమంచి శేషాద్రిశర్మ విరచితము.



చెన్నపురి:
వావిళ్ల ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.
1930

PRINTED AT
THE 'VAVILLA' PRESS,
MADRAS.—1930.

పోషకులు.

శ్రీకృష్ణావతారతత్త్వమును బోధించుపుణ్యపురుషులు.

కడప.

మ. రా. శ్రీ. కే. గుండూరావుగారు, బి. ఏ., బి. ఎల్.
,, వి. పిచ్చయ్యగారు, బి. ఏ., ప్లీడర్.
,, సి. లక్ష్మీనారాయణశాస్త్రిగారు, బి. ఏ., బి. ఎల్.
,, కౌకూరు శ్రీనివాసరావుగారు, బి. ఏ., బి. ఎల్.
,, యస్. సుబ్బరావుగారు, బి. ఏ., బి. ఎల్.
,, పి. సుబ్బరావుగారు, బి. ఏ., బి. ఎల్.
,, వి. రాధాకృష్ణయ్యగారు, బి. ఏ., బి. ఎల్.
,, బి. సి. దేవరాజులునాయుడుగారు, బి. ఏ., బి. ఎల్.
,, పి. నారాయణరెడ్డిగారు, బి. ఏ., బి. ఎల్.
,, సి. పి. రామచంద్రరావుగారు, బి. ఏ., బి. ఎల్.
,, కస్తూరి సూర్యనారాయణరావుగారు, ప్లీడర్.
,, భోగనాథము వేంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు.
,, పత్తి రాఘవులుశ్రేష్ఠిగారు.
,, కంచిరాజు లక్ష్మీనరసింహయ్యగారు.
,, సుంకేసుల సుబ్బయ్యగారు.
,, కామిసెట్టి లక్ష్మీనరసయ్యశ్రేష్ఠిగారు.
,, కామిసెట్టి వేంకటేశముశ్రేష్ఠిగారు.
,, మల్లెముకొండు రామలింగయ్యశ్రేష్ఠిగారు.

మ. రా. శ్రీ. మాలేపాటి చిన్నవెంగన్నశ్రేష్ఠిగారు.
,, అన్నలూరు శేషగిరిరావుగారు.
,, బి. శేషగిరిరావుగారు.
,, శ్రీకంఠము నరసింహారావుగారు.
,, వేమగంటి శ్రీనివాసరావుగారు, బి. ఏ., ఎల్. టి.
,, పి. వీరభద్రరావుగారు.
,, పుష్పాల వేంకటస్వామినాయుడుగారు.
,, శాట్రపాటి చలపతిరావుగారు
,, బొందలకుంట వేంకటనారాయణరావుగారు
,, సకలా వేంకటసుబ్బయ్యగారు
,, చిల్లా వేంకటకొండయ్యగారు
,, వీరబోయిన కొండయ్యగారు
,, బచ్చు వేంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు
,, పప్పు సీతారామయ్యగారు, ఎమ్. ఏ.
,, యాదాటి వేంకటసుబ్బయ్యశాస్త్రిగారు
,, సగరం గురురావుగారు, బి. ఏ.
,, గడియారము కృష్ణస్వామయ్యగారు
,, గజరాంపల్లి రామచంద్రరావుగారు
,, గంగవరము వేంకటనారాయణరెడ్డిగారు, మిన్నాయగారిపల్లె
,, మాకము జంగంశ్రేష్ఠిగారు, చీమలపెంట
,, మద్దిరాల చెంచయ్యశ్రేష్ఠిగారు, నందిమండలము
,, రంగారెడ్డిగారు, బి. ఏ., బి. ఎల్., డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటు.
శ్రీమతి తలుపుల వేంకటసుబ్బమ్మగారు

కా మ లా పు ర ము.

మ. రా. శ్రీ. బచ్చు రాఘవయ్యశ్రేష్ఠిగారు
,, జి. సుబ్బరావుగారు
,, రాఘవ ఫణిరావుగారు
,, హనుమగుత్తి చించిరెడ్డిగారు, గ్రామమునసీఫ్, హనుమగుత్తి

వ ల్లూ రు.

,, సముద్రాల రామస్వామిగారు
,, బెస్తవేముల నరసయ్యశ్రేష్ఠిగారు
,, తంగటూరు చెన్నయ్యశ్రేష్ఠిగారు [శ్రేష్ఠిగారు
,, వంకదారు మాచయ్యగారి పుల్లయ్యకుమారుఁడు సుబ్బయ్య
,, పోలేపల్లి వెంగన్న శ్రేష్ఠిగారు, ఆరణిపోలేపల్లి సుబ్బయ్య
శ్రేష్ఠిగారు

ఎ ఱ్ఱ గు ంట్ల.

,, ఎఱ్ఱగుంట్ల వెంకటసుబ్బయ్యగారు, కరణము
,, ఎఱ్ఱగుంట్ల వెంకటసుబ్బయ్యగారు
,, మాలేపాటి నాగయ్యగారు, కొల్లము సూరయ్యగారు
,, పేర్ల నాగిరెడ్డిగారు
,, వి. శ్రీనివాసులు నాయఁడుగారు
,, శంకరయోగి సుబ్బరావుగారు, నిడుజువ్వి

పు లి వె ం దు ల.

,, మద్దాల బోగాది శ్రేష్ఠిగారు, వేములకొత్తపల్లి [పల్లి
,, పోలేపల్లి సుబ్బయ్యకుమారుఁడు సుబ్బయ్యశ్రేష్ఠిగారు, వేం
,, పుల్లగూర వెంకటశేషయ్యశ్రేష్ఠిగారు, వేంపల్లి

మ. రా శ్రీ, కావ్రటూరు ఆనందరావుగారు, పోలీసు సబ్ఇన్స్పెక్టరు
,, లింగిరెడ్డి గంగిరెడ్డిగారు, ఎద్దులాయగారికొత్తపల్లె
,, వడ్డగుంట అశ్వత్థమయ్యగారు, వేంపల్లి
,, వద్దిరెడ్డి కొండారెడ్డిగారు, లింగాల [గారు, చాగలేరు
,, ఘంటసాల చిన్నసుబ్బయ్యకుమారుఁడు వేంకటసుబ్బయ్య
,, సోముధర్మారెడ్డిగారు, పాపాయపల్లె, జమ్ములమడుగుతాలూకా

ప్రొద్దుటూరు.

,, కొప్పరపు వేంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు
,, నారాయణము సుబ్బరామయ్యశ్రేష్ఠిగారు
,, సి. నరసరామశాస్త్రిగారు, బి. ఏ., ప్లీడరు.
,, నారాయణము సుబ్బయ్యశ్రేష్ఠిగారు
,, రావులూరు సుబ్బరావుగారు, డిప్టీసాజరు
,, ఉప్పలూరు భద్రయ్యగారు
,, డి. రాజశేఖరకవిసింహులుగారు, శతావధానులు
,, ఆర్ గోవిందరావుగారు బి. ఏ., తహసీల్దారు
,, సి. యస్. కృష్ణమాచార్యులుగారు

రాజంపేట.

,, ఆర్కాటు పరశురామరావుగారు, యమ్. యల్. సి. నందలూరు
,, నూకల వేంకటసుబ్బయ్యగారు, అప్పయ్యరాజుపేట
,, పిడతల చిన్నవేంకటసుబ్బయ్యగారు, పెనగలూరు
,, అచ్యుతన్న రామచంద్రరావుగారు, టంగుటూరు
,, ... వీరరాఘవయ్యగారు, మందపల్లె
ఏచూరు. చెంచుసు... య్యగారు, శేషమాంబాపురము
,, ...టా నాగసుబ్బయ్య శ్రేష్ఠిగారు, చిట్టివేలు

మ. రా. శ్రీ. గాలా వేంకటరెడ్డిగారు పాటూరు గ్రామమునిసిపు.
,, జి. సుందరరావుగారు, బి. ఏ., ప్లీడరు.

సిద్ధవటము.

చల్లా చెంచుపాపిరెడ్డిగారు, చంద్రపల్లి గ్రామమునిసిఫ్
,, గోపవరము గోపాలరెడ్డిగారు, గోపవరము గ్రామమునిసిఫ్
,, యాదాళ్ల వేంకటరామయ్య శ్రేష్ఠిగారు, చిన్నపురెడ్డిపల్లి

రాయచోటి.

,, కోట బాలయ్యకుమారుఁడు సుబ్బయ్యశ్రేష్ఠిగారు, నీలకంఠరావుపేట.
,, రేవులూరు సిద్ధయ్యశ్రేష్ఠిగారు, కస్తూరివారిపల్లె
,, చిన్నబయ్యన్న గారిలక్ష్మన్నగారు, ఎఱ్ఱదొడ్డిపల్లె
,, కుర్నూతుల వేంకటరమణయ్యగారు, లక్కిరెడ్డిపల్లె
,, పర్వతరాజు వేంకటరమణయ్యగారు, నూలివీడు
,, పుల్లగూర బాలసుబ్బయ్యదత్తుకుమారుఁడు పిచ్చయ్యశ్రేష్ఠిగారు, నీలకంఠరావుపేట.

అనంతపురము మండలము, హిందూపురము.

,, కరణము కృష్ణరావుగారు, చేదినహాళ్లి.
,, శ్రీరామ తిమ్మయ్యశ్రేష్ఠిగారు, ,,
,, పెద్ద నరసప్పగారి హనుమంతుగారు, నక్కలహాళ్లి
,, రెడ్డిపల్లె అప్పారావుగారు, కొడిగిపల్లె
,, ఈడిగి అంజనప్పగారు, చేదినహాళ్లి
,, బి. నారాయణరావుగారు, బ్యాడిగెర, మడకశిర తాలూకా.
,, దొంతి భీమయ్యగారు, హిందూపురము
,, కట్టా అయ్యగారి గుండయ్యశ్రేష్ఠిగారు

మ. రా. శ్రీ. మాకము సీనయ్యగారి నారాయణయ్యశ్రేష్ఠిగారు
,, నేగు బుచ్చయ్యశ్రేష్ఠిగారు
,, గోరంట్ల వెంకటేశయ్యశ్రేష్ఠిగారు
,, ఆర్. వెంకటేశయ్యశ్రేష్ఠిగారు
,, పొచ్చిశెట్టి ఆదినారాయణయ్యశ్రేష్ఠిగారు
,, కట్టా శ్రీనివాసయ్యశ్రేష్ఠిగారు

అనంతపురము.

,, వెలమకూరు ఆత్మారామప్పగారు, పినాకినీముద్రాక్షరశాలాధికారులు
,, హట్టి శివరావుగారు, ప్లీడరు
,, పులమతి ఆదిమూర్తిరావుగారు, ప్లీడరు.
,, జి. భద్రయ్యశ్రేష్ఠిగారు
,, జి. రామయ్యశ్రేష్ఠిగారు
,, బి. వేంకటప్పగారు
,, ఏ. జి. కృష్ణారెడ్డిగారు, గ్రామమునిసిఫ్
,, వి. ఓబుళేశప్పగారు
,, కొమారుపల్లె వేంకటరావుగారు, అనుంపల్లె
,, రాచర్ల తిప్పయ్యగారు, బెళుగుప్ప
,, రాధాకృష్ణయ్యగారు ,,
,, జి. రామేశ్వరరావుగారు, బి.ఏ., బి.ఎల్., అడ్వకేటు.
,, టి. చెంగల్వరాయశ్రేష్ఠిగారు, ప్లీడరు.
కంబదూరు రామదాసరావుగారు, బి.ఏ., బి.ఎల్., అడ్వకేటు.
మానెంపల్లె నారాయణరావుగారు, బి.ఏ., బి.ఎల్.
,, సింగనమల శ్రీనివాసులుగారు, బి.ఏ., ప్లీడరు.

మ. రా. శ్రీ. హాలేసముద్రము శేషగిరిరావుగారు, ప్లీడరు.

,, అంగదహాళ్లి కృష్ణమూర్తిరావుగారు [తాలూకా

,, నాగరాజుఅశ్వత్థనయ్యగారు, రామలింగాయపల్లె, తాడిపత్రి

,, ఆళ్లగడ్డ రామచంద్రప్పశ్రేష్ఠిగారు

గుత్తి.

,, యస్. సుబ్బరావుగారు, బి. ఏ., ప్లీడర్.

,, వై. శేషప్పగారు, ప్లీడరు.

,, వై. కొండలరావుగారు

,, సి. సుందరరామయ్యగారు, మునిసిపుకోర్టు

,, ఆర్కాటు గుండురావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, సిద్ధవరము వేంకటసుబ్బయ్యగారు, బి. ఏ., ప్లీడరు.

,, నిట్టూరు లక్ష్మీనారాయణరావుగారు, బి. ఏ., ప్లీడరు.

,, తరిమెల సుబ్బారెడ్డిగారు, తరిమెల

,, జంబులపాడు పెద్దవెంకటప్పగారు, ధర్మపురి

,, కాన్గోవి, కృష్ణమూర్తిరావుగారు, రివిన్యూ ఇన్స్పెక్టరు
(ఇప్పటినివాసము అవుకు.)

,, మొలకతాళ్ల చిన్నపుల్లయ్యగారు, గాండ్లపాడు

బళ్లారి మండలము.

,, విట్టా శేషప్పశ్రేష్ఠిగారు, ప్రజాసంఘకార్యదర్శులు.

,, రావుసాహేబు, జే. పాపయ్యశ్రేష్ఠిగారు

,, అయ్యగారిబుస్సెట్టిగారు

,, ఏ. భీమరావుగారు, వ్యాపారస్థులు, ఆదవాని.

కందనూలు మండలము.

,, ఖాదర్ బాదర్ అంబాజీరావుగారు, నంద్యాల.

మ. రా. శ్రీ. అవధానము వేంకటనరసయ్యగారు, ఉయ్యేలవాడ

" గాడిచెర్ల వెంకోబరావుగారు, అవుకు

గుంటూరు మండలము.

" ఆక్కెనప్రగడ లక్ష్మీనారాయణరావుగారు, బి.ఏ., బి.ఇ.,
డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీయర్ గారు

" మారుటూరు పుండరీకాక్షుడుగారు, పట్టిచెరుకూరు

కృష్ణామండలము.

" నండూరు వీరభద్రరాయశర్మగారు, నూజివీడు

" గానుగపెంట హరినారాయణరావుగారు, మాజేరు

" పోలవరపు శోభనాద్రిగారు, చోరగుడి [గన్నవరము.

" కందిమళ్ళ సీతారామరావు బహద్దర్ జమీందారుగారు,

" చోరగుడి చిన్నవెంకటప్పయ్యగారు, గన్నవరము

" సుంకర వెంకటరత్నముగారు, నూజివీడు

" గానుగపాటి వేంకటరామయ్యగారు, నాగవరంపాడు

" చిల్లరిగె వేంకటరమణయ్యగారు, అంగలూరు.

" గోళ్ల గెరటాలుగారు, నూజివీడు

గోదావరిమండలము.

" పి. యం. శ్రీనివాసయ్యంగారు, బి. ఏ, ఎమ్. ఎల్.,
డిస్ట్రిక్టు మునిసిపు, కాకినాడ.

" కలిదిండి వేంకటరాజుగారు, రాజమహేంద్రవరము

శ్రీ రాజామంత్రిప్రగడ భుజంగరావుబహద్దర్ జమీందారు-
గారు, ఏలూరు.

బొడ్డు మల్లికార్జునరావుగారు, బాపిరాజుగారు

" గిరిగె మాణిక్యముగారు

మ. రా. శ్రీ. ఏ. యస్. స్వామిగారు
,, దేశిరాజు సత్యనారాయణమూర్తిగారు, కరణము పెద్దపట్ట
,, పెద్దిరెడ్డి రామరావుగారు, శైకవరము [ణము

విశాఖపట్టణమండలము.

,, మాడుగుల వేంకటఅప్పారావుగారు జమీందారులు బొంతలకోడూరు

గంజాంమండలము.

,, పుల్లెల వేంకటరమణయ్యపంతులుగారు, ఇచ్ఛాపురము

నెల్లూరుమండలము.

,, వెలంపల్లె రామకృష్ణప్పగారు, నెల్లూరు
,, ములుమూడి లక్ష్మీనరసింహాయ్యగారు
,, బొమ్మిశెట్టి లక్ష్మీనరసింహస్వామిశ్రేష్ఠిగారు
,, ఇడమకంటి వేంకటరామిరెడ్డిగారు, తాళ్లూరు
,, అల్లంపాటి పోలిరెడ్డిగారు, మంగుపల్లె
,, పత్తి గురుమూర్తిశ్రేష్ఠిగారు, నెల్లూరు
,, పువ్వాడ సుబ్బరాయశ్రేష్ఠిగారు, పెన్నబద్వేలు
,, అన్నలూరు చిన్నచెన్నప్పనాయుండుగారు, ఎనమదలగ్రామ మునిసిపు, తూర్పుకంభంపాడు
,, గట్టుపల్లి రామబ్రహ్మముగారు, వేంకటగిరి

చెన్నపురము.

,, వి. యస్. నరసింహాచార్యులుగారు, బి. ఏ, బి ఎల్,
,, కల్లా జోగయ్యగారు
,, వాకాటి కృష్ణయ్యశ్రేష్ఠిగారు, అదెప్పనాయనివీథి

చిత్తూరుజిల్లా.

మ. రా. శ్రీ. జే. కృష్ణరావుపంతులుగారు, బి. ఏ., అడ్వకేట్, చిత్తూరు.
,, పి. వి. చెన్నరాయశ్రేష్ఠిగారు, వాయిల్పాడు
,, అయ్యాదొర నాయుడుగారు, పుత్తూరు.

నైజాము - కమ్మంమెట్టు.

,, జములాపురపు వేంకటేశ్వరరావుగారు, వకీలు.

విషయసూచిక.

విషయము. | పుట.

OUM

REVIEW ON

SREE KRISHNAVATARATATVAMU

OF

Brahmasree J. SESHADRI SARMA GARU

BY

VIDVAN G. SOMANNA, M. A., L. T.,

The voluminous work of twelve volumes entitled SREE KRISHNAVATARATATVAMU is the result of over four years of close labour of the erudite scholar and earnest devotee, Brahmasree Janamanchi Seshadri Sarma Garu, who is well known to the Telugu literary world through his many previous productions such as the Brahmanda Puranam, Sree Valmiki Ramayanam and Halasya Mahatmyam.

This latest gift of his to the Telugu Literature furnishes in elaborate detail the history and teachings of SREE Krishna and forms more or less a compilation of the various authorities on these subjects, deriving, as it does, its contents from all available classics such as the Bhagavatam, Mahabharata, Harivamsa, Brahmapuranam, Brahma Vaivartam and Sree Krishna Janma Khandam. The thesis throughout abounds in explanations, elucidations and inferences, which it is that gives an individuality to the work. The author may be inclined to treat this work of his as his *magnum opus* in consideration of its

qualitative and quantitative merits. The other works of the author which are mostly translations do not disclose his views on the abiding interests of man. The present book—*Sree* Krishnavatara Tatvam—reveals in the most vividmanner the author's views on religion,philosophy and conduct of life—views which,though purely orthodox and hereditary, are attempted to be established by argument. The assertions made in the course of exposition of his theme are based on faith and faith alone and doubt and disbelief are not allowed to mar the effect of the implicit faith which inspires them.

There is no attempt to convince or convert the sceptic or the agnostic and it is only to the man of faith—of orthodox faith—that the appeal is constantly made. All the beliefs expressed in this long discourse cannot therefore meet with universal acceptance. They will commend themselves only to those who are in agreement with him about the fundamentals. The premises being decided upon, the conclusions that follow will be easily grasped. The author expresses himself with remarkable lucidity and fervour on the different aspects of human existence, its dawn and its destiny, its plan and its purpose and its ways and means. These views of his are in consonance with the tenets underlying the Sanathana Dharma of the land.

This great work begins with a full account of the circumstances that necessitated the Incarnation of Vishnu as Sree Krishna. It then proceeds to depict in full detail the entertaining and instructive history of this majestic personage. The birth and boyhood of Sree Krishna, his

campaigns against the evil forces that threatened his life, his consolidation of the Yadava Empire, his love affairs and family life and his services to the Pandavas are the main topics with which the first ten volumes of the work deal. The eleventh volume is the consummation and the crown of the whole scheme. It is in this that the Bhagavad-Gita is expounded and elucidated. It is here that the philosophy of life is set forth vividly and effectively.

The author is a votary of Bhakti and Gnana, faith and knowledge, and expatiates on the necessity of these for the uplift of the soul. He is thus meeting the point of Advaita and Visisht ādvaita advocated by Sankara and Ramanuja respectively. He emphasises the combination of these means, Bhakti and Gnana, as the way to emancipation.

With this brief sketch of the scope of this great work, we shall now proceed to consider its value intrinsically and relatively. Taking his stand on the Srutis, Smritis and the Puranas and trying to reconcile the differences presented by these, the learned author nowhere questions the veracity of these texts and nowhere impugns them. The boyish exuberance and the youthful extravagance of the hero are invested with a significance and solemnity worthy of his divine nature. Nothing trivial, nothing unrighteous is discernable in the character of this mighty protagonist of the age. The supernatural achievements in the life-drama of this phenomenal being are pronounced to be occurrences of undoubted possibility. To them that, like the author, believe in the authority of

the traditional lore, these assertions bring added strength and faith. Those who do not grant divine authority to the Veda and its consequent literature will find it difficult to subscribe to the conclusions of the author.

As the subject of this devotional work is the spiritual concern of man, it cannot fail to be of interest to every student of philosophy and religion. The Vedantha philosophy of which the Bhagavata—reputed to have been inspired by Sree Krishna directly—is a systematic exposition, is derived from the Upanishads which are the fruition and perfection of the Vedas. This system of philosophy is therefore coeval with this lore. It was brought into prominence from time to time by thinkers like Gaudapada, Sankara and Vidyaranya. The Upanishads and the spiritual teaching these afford are not the creation of any body but self-existent.

The term Upanishad means going near. This means an advance of the heart to God. The subject of this spiritual lore which forms the glory of this ancient country is the entire spiritual concern of man, his origin and destiny and his conduct.

The fundamental teaching of the Upanishads is the Immortality of the soul and its kinship with the supreme soul. As the embodied soul is not different in quality from the universal soul, it is ever pure and ever perfect. The joys and sorrows, the feelings and purposings experienced during life are but the result—ephemeral result—of the soul's association with matter. These experiences which are really of the mind have no effect on the soul. The essence of the soul is bliss and

knowledge and eternity. It is un-affected, being divine, by the affection of the mind. The Advaita school of Philosophy looks upon all phenomena as unreal, the soul alone being eternal and infinite. The Dwaita philosophy believes in the double reality, namely, the reality of the soul and the reality of the phenomena which are its manifestations. The school of Visishta Advaita stands between these two.

In the definition of Mukti also these schools show differences. The Advaita Moksha for which Gnana is the means is the realization of the universality of the soul bereft of the illusion of phenomena through Maya. The Visishta Advaita's Moksha is dwelling in the Vishnu Loka which is possible only through Bhakti. The Dwaita Moksha is the perfection of each soul in its line. In this last system of philosophy the souls are considered to be intrinsically different from each other—different in sex, in tendencies and in behaviour while the other two systems are marked by a unitary conception of the soul.

THE BHAGAVADGEETHA:—

It is claimed that the Bhagavadgeetha is the best spiritual guide and that its teachings should meet with Universal acceptance. This Bhagavadgeetha—the song celestial—is fully dealt with in the eleventh volume of the series. It forms the climax of the great subject and naturally comes last. The Bhagavadgeetha is set in the Bhishma Parva of the Mahabharata of Veda Vyasa. Though the composition of the Bhagavadgeetha, which is in a metrical form, is due to Veda Vyasa, yet the inspirer of the work is believed to be Sree Krishna Himself.

Veda Vyasa did no more than string into verses the discourse which had taken place between Sree Krishna and Arjuna on the battlefield just before the great war. The sight of thousands of warriors-among whom were kinsmen and friends—assembled to fight and kill one another for the all too trivial and evanescent pleasure of a kingdom, unnerved and upset Arjuna and he, turning to Sree Krishna who condescended to be his charioteer in the colossal war, bade him retire from the battlefield. Then ensued an enquiry and disquisition about the eternal truths. The conversation that had taken place between Sree Krishna and Arjuna was being almost simultaneously reported to Dhrutarashtra, the blind father of the king Duryodhana. Veda Vyasa subsequently versified the dialogue to suit the requirements of the epic. Thus the substance of the Geeta was that of Sree Krishna while its form was due to Veda Vyasa. This is the orthodox view of its composition. It is believed by some critics that the Bhagavadgeetha has no organic connection with the Mahabharata but it is interpolated into the great epic for the purpose of effect. The back-ground thus afforded to this philosophical scripture lends to it a charm and a vividness, not obainable otherwise; and the popular mind is more easily instructed by this means than by any abstract and impersonal presentation of the subject. The famous philosophical drama called the Prabodha Chandrodayam, Bunyan's Pilgrim's Progress, Goethe's Faust and Dante's Divine Comedy suggest to us that the allegorical form of presenting great truths is more effective thau other forms.

The Bhagavadgitha is a book for all ages and for all

countries. Its teaching is in essence the teaching of the Upanishads. It is happily spoken of as the milk from the kine which are the Upanishads, Sree Krishna milking them, for Arjuna at the first instance and for all thoughtful beings. The glorious philosophical drama Prabodha Chandrodaya depicts Geetha as the daughter of the Upanishads. The Geeta is held in veneration by the Hindus of all the sects. The three prominent schools of Indian Philosophy, Advaita, Visishta Adwaita and Dwaita are based on its teachings.

The immortality of the soul and the omniscience, omnipresence and omnipotence of God and the inviolability of the Law of Karma, a purgatory scheme and the final bliss of the soul, are the more important tenets of the faiths that are inspired by the Geeta. In the understanding of the nature of the final bliss, differences arise and certain portions of the texts are differently interpreted by different schools. But in mapping out the conduct of life there is practically no disagreement.

The beginnings of the Philosophical thoughts in India are discernable in the Veda, the earliest literature of the world. There are unmistakable texts in the Veda that present a synthetic and a universal conception of Godhead. The extensions of the Veda --which are the Upanishads—concern themselves with the consideration of Brahma, the soul, and lay stress on the ineffectiveness of rituals and the erroueousness of a broken conception of the pervading unity.

The Purva Mimamsa school of thought—represented by Kinnarila--is founded on the Veda without reference to the

Upanishads. Its creed is that the Vedic ritual affords the highest bliss at the proper time. The ritual produces an immediate effect called Apurva which is lodged in the individual and in due course works out his bliss. The happy state that accrues from the Vedic ritual through the operation of Apurva and Samskara which are predispositions is held to be not eternal. This bliss terminates when the merit of the ritual that has gained it spends itself. The Vedantin now steps forward to denounce the ritual unattended by knowledge of Brahma. The Upanishads are his guide and his authority. The Upanishads treat the rituals as purificatory at their best but deny them the power of saving, *i. e.* conferring salvation or Moksha. Bhakti and Gnana are laid down as the only two means for this supreme end. It is nothing strange that the orthodox Hindus revere the Bhaghavadgeeta as their spiritual guide. What is the most remarkable thing about this great work is its teaching of a universal character. This work enunciates the spiritual problems of mankind and offers solutions. It regulates the conduct of life. Such a comprehensive, complete and convincing system ot philosophical doctrine is not to be found in any other single book of this country or any other country. It is here that the superiority of the Bhagavadgeeta lies. The one hundred and eight Upanishads which are its source are inspirational rhapsodies. The heart is uplifted by these. But the unitary point of view presented by these rhapsodies is not discernable on the surface. This accounts for the easy popularity of the well-arranged and systematized Bhagavadgeeta and the reservation of the Upanishads to scholars. Buddhism, which is a religion

of revolt against the ritual Hinduism in vogue at the time of its birth, takes no cognizance of the soul. It throws no light on the two essential problems, the origin and the destiny of man. Christianity and Muhammadanism state that the sinner is sent to reside eternally in hell. These have not considered the problem of initial inequalities in the stations of created beings. The later-day Brahma Samaj which takes its cue from Christianity has formed no ideas about the origin and destiny of the soul. Where am I come from? What of me will survive my death.? Why are some people born to be good and great and some born to inherit disease, poverty and distress? Is the sinner given a chance after his death to wash off his sins and become worthy of ever-lasting bliss? Or is the sinner to be doomed to eternal perdition? What is the necessity for prayer? Is it possible to think of God except through his creation? Such questions which are of immediate consequence to the inquirer are raised by no other religions than Hinduism. The great Italian poet Dante saw the grave defect of Christianity in this respect and wrote his famous Divine Comedy introducing a purgatory in it and by its means ensuring final bliss to every soul.

Hinduism raises these questions and offers soluttions. The souls emanate from the universal soul and are godly in their nature. The worldly affections are of the mind and of the intellect. There is no doom like eternal damnation. The Advaita philosophy denies reality to the phenomenal world. The great German philosopher KANT declared that the world is constructed by the self and put the Self at the centre of the problems of philosophy. This is an echo of the doctrine of the

Universality of the soul of the great philosopher Sankara. Sree Krishna being the accredited inspirer of this great work—Bhagavadgeetha, which enunciates a philosophy worthy of Universal acceptance—is himself of Universal interest. The Orthodox conceptions of his divine nature cannot meet with universal acceptance, but the philosophy associated with his name is bound to be accepted and adopted by humanity, as un-prejudiced reason progresses in this world. It will be affirmed and re-affirmed that there is no other spiritual work which can guide mankind so well and so completely as the Bhagavadgeetha.

Brahmasri Kavya - Smruty - Thirtha Janamanchi Seshadri Sarma Garu who is the repository of all ancient learning has bestowed a benefaction on the Telugu world by compiling, explaining, expounding the life-story of this godly hero whose name is an inspiration and a charm, even to-day, to hundreds of millions of man-kind. The other aspects of Sree Krishna's life such as its supernatural origin, its miracles and so forth may continue to move the hearts of the orthodox section. But his teachings conveyed through the Bhagavadgeetha are competent to afford solution to the spiritual and moral problems that face mankind. If the doctrine of the universality of the soul and the principle of equanimity are cherished by mankind, all strife will be at an end and there will soon be a heaven on earth. The sordid strife, political, social and economical, that is seen in the world of to-day can be terminated only by an understanding of the supreme teaching of the Bhagavadgeetha. Its teachings fraternize mankind and establish peace and harmony permanently on earth.

SREE KRISHNA

" Astride the closing and dawning age,
Stands a majestic personage,
The pledged scourge of evil on earth,
And saving rock of righteous worth,—
A radiance beaming to the ends
Of time and space, amidst which rends
The darksome mystery that wraps
Life's destiny and death-made gaps. '

VEDA VYASA

" And Krishna's chosen chronicler,
Sage Veda Vyasa, was then astir,
Revising time's results, to trace
Sucessive plights of heaven's grace,
And flooding the land with holy writs
That spiritualize the wits
And hearts of Bharata varsha's sons,
As their sublunar ordinance runs. "

.. ..
... ...

VEDANTA

" Sage Veda Vyasa consummates the quest
For truth and vouches blissful rest
As the destined state of bodied soul,
Affirmed to have its start and goal
Within the kindred soul supreme,
But wrapt in self-oblivious dream. "

Pithapuram,
1st July, 1930.

G. SOMANNA.

ధన్యవాదము.

"నిందతు నందతు వా సన్నసూయురసనసూయురత్ర కిం తేన,
యత్స్నానసగమనార్థైవేదం మమ తు ధేయాయః."

(గానుకీర.)

"అగ్రే దీర్ఘతరోఽయమర్జునతరు స్తస్యాగ్రతో వర్త్మనీ
సాఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిందాత్మజా,
తస్యా స్తీరతమాలకాననతలే చక్రం గవాం చారయన్
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పంథానమవ్యాహతమ్."

(శ్రీకృష్ణకర్ణామృతము.)

మహాశయులారా!

శ్రీకృష్ణావతారతత్త్వమను పేర నున్నంతనే గ్రంథోద్దేశము వెల్లడియగును. ఈవిషయ మిందుఁ బ్రధానముగా వ్రాయఁబడియుండుననియుఁ జెప్పవచ్చును. భగవత్తత్త్వ మిద మిత్థమని నిర్ణయింప శక్యమా యని యడుగఁగలఁడు.

"విబుధజనులవలన విన్నంత కన్నంత
తెలియవచ్చినంత తేటపఱతు."

అని మహాకవి పోతన వక్కాణించెను.

శ్లో. "త్వద్యాత్రయా సర్వగతా హతా తే
ధ్యానేన చేతఃపరతా హతా తే
స్తుత్యానయా వాక్పరతా హతా తే
క్షమస్వ శంభో త్రివిధాపరాధమ్."

అని శ్రీశంకరభగవత్పాదాచార్యులు నిర్వచించిరి.

శ్లో. "న వేదయజ్ఞాధ్యయనైర్న దానై
ర్నచ క్రియాభిర్న తపోభిరుగ్రైః,
ఏవం రూపశ్శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర.

భక్త్యాత్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప.
అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్
ప్రకృతిం స్వామవష్టభ్య సంభవామ్యాత్మమాయయా."

అని గీతాశాస్త్రమునందు శ్రీకృష్ణపరమాత్మయే స్పష్టపఱచెను.

శ్రుతి. "న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనో న విద్మో
న విజానీమో యథైతదనుశిష్యాదన్యదేవ తద్విదితా
దథో అవిదితాదధి ఇతి శుశ్రుమ పూర్వేషాం
యేన స్తద్వ్యాచచక్షిరే. 3

యద్వాచానభ్యుదితం యేన వాగభ్యుద్యతే,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే." ౪

(కేనోపనిషత్తు.)

"అనేజదేకం మనసో జవీయో
నైతద్దేవా ఆప్నువన్పూర్వమర్షత్,
తద్ధావతోఽన్యా నత్యేతి తిష్ఠత్
తస్మిన్నపో మాతరిశ్వా దధాతి." ౪

(ఈశావాస్యోపనిషత్తు)

"నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా,
అస్తీతి బ్రువతోఽన్యత్ర కథం తదుపలభ్యతే" ౧౨

(కఠోపనిషత్తు)

"న చక్షుషా గృహ్యతే నాపి వాచా
నాన్యైర్దేవైస్తపసా కర్మణా వా,
జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వస్తు తం
పశ్యతే నిష్కలం ధ్యాయమానః." ౮

(ముణ్డకోపనిషత్తు)

అని యిట్లు శ్రుతి బహువిధములుగా సిద్ధాంతము చేయుచున్నది.

వీనింబట్టి చక్కఁగాఁబరికింప భగవత్తత్త్వము వాఙ్మానస గోచరమనియే స్పష్టమగును. కాని యది గోచరింపదని యూరక యుండరాదుకదా. యథాశక్తి దాని నెఱింగి సేవించినఁగాని మానవులు కృతకృత్యులు కాఁజాలరు. కావున "ఉడుతభక్తి" యన్నట్లు తెలుపవలసియుండు ననుట సమంజస మగుమార్గము.

ఈ గ్రంథమునందు శ్రీహరికథల నాయాయిపురాణముల నుండి సంగ్రహించి వ్రాయుటయే గ్రంథకర్త యాశయమని వెల్లడియగును. దానిచే గ్రంథనామమునఁ గలతత్త్వశబ్దము సార్థకము కాదు. ఆయాకథలయందుఁ గలసార మేమని చర్చించి యథామతి దానిని వ్రాసి యందులకు గీతాది ప్రమాణములు నఁబఱుపవలయును అప్పుడు తత్త్వశబ్దము సార్థకమగును. తత్త్వమంతయు నిందుఁగలదా యని ప్రశ్నింపరాదని ముందే విన్నవించితినిగదా. ఇట్టివిషయము నీ గ్రంథము బోధించునని దానిపేరే తెల్పుచున్నదని మనవిచేయువాఁడను.

ఈపరిశ్రమమువలన లోకమునకు మేలుగలదా, యను నదియు మంచిప్రశ్నమే. జనులందఱొక్కమనస్సు గలవారు కారు. ఒక్కవిధమగు కర్మమాచరించినవారును గాగు. కర్మలనేకవిధములు. వానినిర్ణయించు టశక్యము.

శ్లో. "కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః,
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణోగతిః"

అని గీతాశాస్త్రమే నిర్ణయించెను. ఆకర్మములవలెనే మనోగతులు తాలుమాఱగుచుండును. ఒక్కనికి న్వమున నచ్చినమార్గము వేఱొకడు జీసడించును. ఒకనికిష్టైన నింకొక్కడు ద్వేషించును ఇట్లుండుటంబట్టి కర్మముల ననుసరించి దేవతాభక్తి యనునది యొక్కవిధముగా నుండఁజాలదని మన మూహింపవచ్చును. బహువిధ దేవతల నుపాసించుమార్గములు పెద్దలీకారణముననే తెల్పిరని పొడకట్టుచీని. ఆమార్గములన్నియు సమానఫలములే కాని హెచ్చుతగ్గులుగలవి కావనియుఁ జెప్పక తీఱదు.

"యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. 3
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. 3
ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున,
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః." 3
(గీతా. ౬. అధ

అను శ్రీమద్భగవదుక్తులు పై భావమునే తెల్పుచున్న
కాఁబట్టి భగవద్భక్తి దేవతానామభేదమున హెచ్చుతగ్గులు

ఫలము నీయదని మనము నమ్మవలయును. కర్మము లనేకవిధ ములు కాఁబట్టియే యొక్కొక్క పురాణమునం దొక్కొక్క దేవతయే ప్రధానముగాఁ జెప్పఁబడియెను. ఆయా దేవపురాణము ననుసరించి యే దేవత నారాధించినను సర్వదేవతాస్వరూపునిగా ధ్యానించువారలకెల్ల ఫలము సమానమని స్పష్టమగును. ఇదియే సారము స్వమతావేశమునఁ జిత్తముస్వతత్త్వము కాఁగా నితరులారాధించు దేవతల దూషించువారి కధోగతియే యని యుఁ దేటపడఁగలదు. శ్రుతితాత్పర్య మిదియే యని ముందే వివరించితినిగదా. ఈవిషయమునే యీకృష్ణావతారతత్త్వము బోధించును

——శ్రీకృష్ణచరిత్రము.——

దీనింగూర్చి నాలుగుమాటలు వ్రాసెదను. శ్రీకృష్ణచరిత్రము పరమపావనమైనది. వారియవతారముగూడ నసమానము. పామరులనను బుద్ధిని దుర్వినియోగము చేయుఁ బూను వారికిని శ్రీహరిచరిత్రము మంచిదిగాఁదోఁచకపోవుటాశ్చర్యము కాదు. అట్టివారినిమంచిమార్గమునఁద్రిప్పఁదగను కాదు. వానికై ప్రయత్నింపను గాదు, అది వ్యర్థప్రయత్నముగూడ నగునని నాభావము ఏలయనః వారికర్మము తప్పిత్తమును మార్పుచుండ వారట్లూహించుట తప్పుగాదు. కర్మగతిని మార్పగలవాఁడొక్క భగవంతుఁడే కాని యితరులు కారనుట నిశ్చయము. కావునఁ గర్మము నాక్షేపింప వలనుపడదు. వారి నాక్షేపించియు లాభము లేదు. వారిమనస్సు లీజన్మమున మార్పునొందఁజాలవని తలంచుట శ్రేయము. శ్రీహరిచరిత్రమునుగొందరు నిందించినంత మాత్రమున నది యపవిత్రము కాకపోదు. అపవిత్ర చరిత్రమును

గొందఱు స్తుతించినంతనే యది స్తుత్యము గాఁజాలదు. కావున శ్రీకృష్ణచరిత్రము వేదాదివినుతిం గాంచెను. సజ్జనులు దానిని స్మరించుచు ముక్తికిం బోవుదురు. గోపికావస్త్రాపహరణాదులు నింద్యచరిత్రములు కావా యని ప్రశ్నించినచో నావిషయ మీ గ్రంథమున విమర్శింపఁబడియేయున్నది. ఆయాభాగములఁ బఠించినపది స్పష్టమగును. ఆసమాధానములు తృప్తినీయవేని తృప్తి నిచ్చునట్లు వ్రాయఁజాలకపోయెనని నన్నాక్షేపింపఁదగు నంతియ కాని తచ్చరిత్రమునాక్షేపింపరాదు. ఇచ్చట నేనావిషయమై పెంచివ్రాయఁ దలచుకొనలేదు. కృష్ణావతారము దశావతారములయందంతర్భూతమా కాదా యనువిషయము నుపోద్ఘాతమునందుఁ బెద్దలు వ్రాసియున్నారు. దానింజూడఁదగు.

గ్రంథప్రారంభావశ్యకత.

ఈవిషయమును వ్రాయక తప్పినది కాదు. కాన నించుక విన్నవించెదను. ఆంధ్ర శ్రీమద్రామాయణము వ్రాసినపిదప శ్రీ కృష్ణావతారతత్త్వమును వ్రాయుమూహ తనంతన కలిగెను. ఈ ఘనకార్యము చేసినాఁడనినకీర్తి సంపాదింపఁగోరి కాదు. సర్వము దైవాధీనముకదా! లోకులకుఁ బ్రతిష్ఠఁగోరి ప్రారంభింతినని తోఁచినచో నేనేమియుఁ జెప్పఁజాలను. శ్రీకృష్ణచరిత్రము పెక్కు పురాణములయందిమిడియున్నది. దాని నొక్కచోఁ జేర్చుటయే నాపని. అంతకంటె విశేషమిందేమియు లేదు. ఒక్కొక్కకథయు నొక్కొక్కనీతిని బోధించును. ఆనీతియు గ్రంథస్థమే. ఐన దాని నాకథక్రిందఁ జేర్చుటయే నాయొనరించినపని. దీనిచే నాలుగు గ్రంథములుచదువుటయుఁ దోఁచినంతవఱకు దానియర్థమును గ్రహించి యందు వ్రాయఁజాలినంత వ్రాయుటయు ననునదియే

నాపరిశ్రమము ఇంతకంటె విశేషించి చేసిన గొప్పకార్య మేమియు లేదని నేను జెప్పకయే యీగ్రంథము చెప్పుచున్నది. ఈపరిశ్రమమున నాకంటె నెక్కువపాండిత్యము లేనివారలకును, పామరులకును విదుషీమణులు కాని పురంధ్రులకును బాలురకు నుపకార మించుకయేఁ గలిగినదియే మహాభాగ్యమని శ్రీపరమేశ్వరుకరుణ యని భావించువాఁడను. శ్రుతిస్మృతిపురాణేతిహాసములయందుఁ గల సారతత్త్వమును గ్రహింపఁ జాలనినాకు నీయూహ గలుగుట యసంగతము కాదు.

అవతారము.

శ్రీకృష్ణపరబ్రహ్మము ధరపై నవతరించుసంతయావశ్యక మాకాలమునఁ గలిగినదాయనునది యింక నొకప్రశ్నము. భూమి ప్రజాభారమున నలసి బ్రహ్మకడకుంబోయి విన్నవించుకొనెనా యనునదియే ప్రశ్నమే. భూమియనఁగా మనమనుకొనునది కాదు. భూగోళాధిష్ఠానదేవత యని తెలియందగు. వృక్షలతాదులకు నిట్లే యధిష్ఠానదేవతలు కలరని యార్యమహాశయులయూహ. పురాణములు నిట్లే బోధించెడిని. దేవతలే లేరన్నవా రట్లని నమ్మకయున్నఁ గొఱంతయేమి! అట్టివారిని నమ్మింప నాయీప్రయత్నము కాదు. ఆస్తికులకే యిది పనికివచ్చును. చక్షుష్మతున కేదీపంబుగాని జనుషాంధునకు గాదు. అట్లే ఆస్తికుల కిది యించుక తోడ్పడఁగలదేమో యని నాయాశ. భూభారభూతులుగా నుండువారిని బోకార్ప లయకర్త ప్రయత్నించును. వారికర్మమే రూపముననో వారికి ఫలమును గలిగించును.

ద్వాపరాంతమున రక్కసులందఱు రాజరూపముల నవతరించిరి. తదనురూపములగు కార్యములచే లోకమునకు భీతి

నాపాదించిరి. వారికిం బ్రతీకారము నొనర్ప దేవతలు సంకల్పించిరి. కాని భగవత్సహాయము లేనిది యధర్మప్రవర్తకుల నడంపఁజాలకపోయిరి. భగవంతునిం బ్రార్థించిరి. తదనుజ్ఞాతులై తత్సహాయము చేయఁబూని స్వాంశముల ధర నవతరింపఁజేసిరి. ఆయిరుదెఱంగులవారిమూలమున భూభారము తగ్గెను. అధర్మప్రవర్తకులమూలమునఁజెడినవారిఁ జక్కఁబెట్టుటకే యర్జును కారణమున శ్రీహరి గీతాశాస్త్రము నుపదేశించెను అధర్మము నడంచుట, ధర్మమును స్థాపించుట, భావికాలమునకు నుపయోగించు పద్ధతుల నుపదేశించుట, యనునవియే శ్రీకృష్ణావతారఫలములని మన మెఱింగి యాపరాత్పరు నారాధింపవలయును. ఇదియే యవతారఫలము.

గోపికలు.

శ్రుతులు గోపికారూపములొంది శ్రీకృష్ణు నారాధించెనని పురాణము లుద్ఘోషించెడిని. శ్రీరామవతారమున నాపరమపురుషుని దివ్యమంగళవిగ్రహమును గాంచి మోహపరవశులై శ్రీకృష్ణావతారమునగోపకన్యకలై పెండ్లియాడిరనునభియుక్తోక్తి వినఁబడియెడిని. పదాఱువేలసంఖ్యగలగోపికలు శ్రీహరికి భార్యలైరి. ఇందేమిలోపము? గోపకులభార్యలు శ్రీహరిని వలచిరని యెందును గానరాదు అది లోకాచారము ననుసరించి చాల దూష్యమే యగును కాని బహుభార్యాత్వము దూష్యమని శ్రుతిస్మృతులయందుఁ జెప్పఁబడలేదని మహనీయులభావము. ఏక కాలమునఁ బదాఱువేలగోపికలగృహముల శ్రీకృష్ణుఁ డుండఁగా మహాజ్ఞాని నారదముని వీక్షించి వినుతించెనని యుండఁగా శ్రీహరి జారుఁడని గేలిసేయుటకంటె నసత్కార్యము వేఱే

మున్నది? ఆకథ విశ్వాసార్హము కాదందురు. అటు కాదను వారికి శ్రీకృష్ణుండే యవతరింపలేదను నాశయము పొడకట్టక పోదు. అపుడీయాక్షేపమున కవకాశమే లేదు. పురాణకథల నంగీకరించినచో నీప్రశ్నమునకే సమయము లేదు.

"అనధీతే మహాభాష్యే వ్యర్థా సా పదమంజరీ,
అధీతే పి మహాభాష్యే వ్యర్థా సా పదమంజరీ."

అన్నట్టు లగును గదా. శ్రీకృష్ణునిచరిత్రము నంగీకరించి నపుడు తన్మహిమమునంతయు నంగీకరింపవలయును. కొంత మాత్ర మంగీకరించి కొంత త్రోసివేయందగునసుట బుద్ధిమంతుల లక్షణము కాదు. అమానుషకృత్యములచేతనే శ్రీకృష్ణుఁడు పరమాత్మయని స్పష్టమగును. అట్టిభగవంతునికథలయం దాదరము లేనివార లాక్షేపించినను దద్భక్తులు పరితపింప నక్కఱలేదు. వారియాక్షేపములు నిరాధారము లగుటయే యందులకుంగల కారణము.

—— పురాణములు. ——

శ్రీహరిచరిత్రము శ్రీభాగవతము, దేవీభాగవతము, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, నారద, సూర్య, విష్ణుపురాణములు దెలుపుచున్నవి. మహాభారతహరివంశములును దెలుపుచున్నవి. పద్మపురాణమునందును శ్రీకృష్ణచరిత్రము కొంతకలదు. గర్గ సంహితయు ననేకవిషయములను హరినిగుఱించిన వానిని దెలుపును. ఇంచుకగనో గొప్పగనో ప్రతిపురాణము భగవత్కథలం దెలుపుచునేయున్నది ఇన్నింటియందు నొక్కరీతిగాం దచ్చరిత్రము లేదు అనేకభేదములుగా నుండును. అదేల! అనునదియే యిటంగల గొప్పప్రశ్నము. సమాధానము నాలకింపుఁడు.

శ్రోతల ననుసరించి యుపదేశకులు విషయమును దెలుపుదురు. ఎంతమాత్రము తెలిపిన వారు గ్రహింతురో వారెఱుంగుదురు. కొన్ని పురాణములు చరిత్రమునుమాత్రమే తెలుపును. మఱి కొన్ని కథను దానిమహాత్త్వమునుగూడఁ దెలుపును. ఇంకను గొన్ని కేవలమాహాత్మ్యమునే తెలుపును. మఱియుఁ గొన్ని కథా చమత్కారమునే బోధించును కొన్నిమాత్రము కథను మార్చి దానినుండి గ్రహింపందగుసారమును వెల్లడించును. ఇట్లు పురాణములు వివిధభేదములుగ భగవచ్చరిత్రమును దెలుపు చుండును. కథాభేదము ననుసరించి యొకదాని కొకటి విరుద్ధ ముగ నున్నదే యేలయని ప్రశ్నింపరాదు దాన లాభము లేదు. చరిత్రమును బఠించి తద్గతసారమును గ్రహించి తద్రీతి ననుసరించి భగవంతు నారాధించుటే ప్రధానము. అదియే తరణోపాయము.

రాధాదేవి.

శ్రీకృష్ణచరిత్రమునందు విశేషించి రాధాంబికా ప్రభావము కలదు. అదియే యీ గ్రంథమున వ్రాయఁబడినది. రాధ శ్రీహరిపత్నియే కాదని కొందఱందురు. మఱికొందఱు రాధ కృష్ణునకు మేనత్త యగునందురు. ఈ రెండువిషయములకును బ్రమాణ మాకాశమే. భగవంతునకు రుక్మిణియే ప్రధానపత్ని యనియుఁ గొందఱందురు. శ్రీభాగవతమునందును విష్ణుపురాణమునందును బ్రహ్మపురాణమునందు రాధా సంకీర్తనము లేదు. హరివంశమునందును గానరాదు. కావున రాధ యనునది కల్పిత మని మఱికొందఱందురు. వీరికి సమాధానము చెప్పఁబూనుటనవసరమే. ఐన నాయెఱింగినంతలోఁ గొంత తెలుపుదును.

తొలుదొలుత పురాణములయందు ప్రధానము లేవి? అను నది విమర్శింపదగును. ఆచర్చ యొకమానవజీవితమునఁ బూర్తి యగునది కాదు కావున నించుక వ్రాసెదను.

బ్రహ్మపురాణము ప్రథమపురాణమని యన్నిపురాణము లంగీకరించెను.

"బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం భాగవతం తథా"

(అని విష్ణుపురాణము.)

భాగవత మనఁగా దేవీభాగవతమా శ్రీభాగవతమా! యను చర్చ చిరకాలసమాగతము. దానిసిద్ధాంత మిపు డెఱుంగులుగనే యున్నది. ఈ రెండును బ్రమాణము లేయని నామతము. కాఁబట్టి యేయేపురాణములు రాధామాహాత్మ్యమును బోధించునో యుంచుక యాలకింపుఁడు. పద్మపురాణమునందు సాత్త్విక రాజస తామసపురాణములని మూఁడువిధములుగ విభజింపఁబడినది.

సాత్త్విక పురాణములు.

"వైష్ణవం నారదీయం చ తథా భాగవతం స్మృతమ్,
సాత్త్వికాని పురాణాని విజ్ఞేయాని శుభాని వై."

(ఉత్తరఖండము. ౭౩ అధ్యా.)

బృహన్నారదీయమునందు రాధామాహాత్మ్యము విశేషించియున్నది. దేవీభాగవతమునందు రాధాచరిత్రసారము కలదు.

రాజసపురాణములు.

బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం మార్కండేయం తథైవచ,
భవిష్యం వామనం బ్రాహ్మం రాజసాని నిబోధ మే.

ఈరాజసపురాణములందు బ్రహ్మాండ బ్రహ్మవైవర్తములు

బ్రహ్మాపురాణములు చేరియున్నవి ఇందుఁదొలి రెండింటియందును రాధాచరిత్రము గలదు. బ్రహ్మవైవర్తమునందు విశేషించి కలదు. బ్రహ్మాండపురాణమునందుఁ గొంచెముగాఁ గలదు. గోలోకప్రస్తావము కలదు.

"శ్లో. సస్మార మనసా కృష్ణం ప్రణతక్లేశనాశనమ్,
గోలోకనాథం గోపీశం నానానునయకోవిదమ్. ౧౯
రాధయా సహితశ్శ్రీమాన్ శ్రీదామ్నా చాపి గోపకైః. ౨౧
తదా రాధాబ్రవీద్దేవీం శివరూపా సనాతనీ. ౪౬
ప్రకృతిః పురుషశ్చైభావన్యోన్యాశ్రయవిగ్రహా,
ద్విధా భిన్నా ప్రకాశేతే ప్రపంచేఽస్మిన్ యథా తదా." ౪౭
(ఉపోద్ఘాతపాదము ౪౨ అధ్యా.)

"యా రాధా జగదుద్భవస్థితిలయేష్వారాధ్యతే వా జనైః
శ్శబ్దం బోధయతీశవక్త్రవిగళత్ప్రేమామృతాస్వాదనమ్,
రాసేశీ రసికేశ్వరీ రమణహృన్నిష్ఠా నిజానందినీ
నేత్రీ సా పరిపాతు మామవనతం రాధేతి యా కీర్త్యతే. ౮
యస్యా గర్భసముద్భవో హ్యతి విరాడ్యస్యాంశభూతో విరాడ్
ద్యన్నాభ్యంబురుహోద్భవేన విధినైకాంతోపదిష్టేన వై,
సృష్టం సర్వమిదం చరాచరమయం విశ్వం చ యద్రోమసు
బ్రహ్మాండాని విభాంతి తస్య జననీ శశ్వత్ప్రసన్నాస్తు సా. ౯
అథ కృష్ణోప్యనుజ్ఞాప్య శివం చ నగనందినీం,
గోలోకం ప్రయయౌ యుక్తశ్శ్రీదామ్నా చాపి రాధయా."
(ఉపో ౪౩ అధ్యా.)

బృహన్నారదీయపురాణమునందు నెనుబది రెండవయధ్యాయమునందు శ్రీరాధాకృష్ణసహస్రనామస్తోత్రము. ఎను

బదిమూఁడవయధ్యాయమున మంత్రారాధనపూర్వకముగా
రాధాంశభూతపంచప్రకృతి లక్షణనిరూపణము. ఎనుబదియొని
మిదవయధ్యాయమునందు రాధావతారషోడశ దేవతామంత్రాది
నిరూపణము. ఉత్తరార్ధమునందు నేఁబదియొనిమిదవయధ్యాయ
మునందు గోలోకనివాసి రాధాకృష్ణ తత్త్వనిరూపణము.
ఏఁబదితొమ్మిదవయధ్యాయమునందు రాధాకృష్ణపంచధారా
గ్రహణ నిరూపణము గలదు.

బ్రహ్మవైవర్త పురాణమునందు శ్రీకృష్ణజన్మఖండమునందు
సంపూర్ణముగ శ్రీరాధాచరిత్రము కలదు. పూర్వభాగమున
బ్రహ్మఖండమునందును దచ్చరిత్రము గలదు. పద్మపురాణము
నందు నాల్గవదగు పాతాళఖండమునందు నారదుఁడు రాధను
దర్శించుట, స్త్రీయగుట, అర్జునుఁడు రాధాలోకదర్శనమున స్త్రీ
యగుట యను గాథలు గలవు. రాధాజన్మాష్టమీ మాహాత్మ్య
వర్ణనము కలదు. ఇంక ననేకపురాణములు శ్రీరాధను గూర్చి
చెప్పఁబడినవి యీపురాణమునఁ గలవు. శ్రీకృష్ణమాహా
త్మ్యము రాధామహిమము విశేషించి చెప్పఁబడినవి. భాగవత
మునందుఁగాని విష్ణుపురాణమునందుఁగాని సంక్షేపముగా తత్త్వ
మిట్లు విశేషించి చెప్పఁబడినదియూ. సాత్త్వికపురాణములందు
రాధామాహాత్మ్యము విశేషించి చెప్పఁబడియుండఁగా రాధాంబ
హరిపత్ని యేకాదనుటెట్లు? భాగవతమునఁ జెప్పఁబడినంత
మాత్రమున రాధికయే లేదనుటెట్లు? రాధాపూజాపద్ధతియుఁ
గవచాదులు సహస్రనామములు చెప్పఁబడియుండఁగా నామె
ప్రకృతి కాదనుటెట్లు? పురాణములయందుఁ గాక యితరాగమ
ములయందు రాధాప్రస్తావము కలదు వానిం బరిశీలించు
టుత్తమముకదా!

"గచ్ఛ గచ్ఛ మహాబాహో పద్మినీసంగమాచర,
పద్మినీ నుమ దేవేశ వ్రజే రాధా భవిష్యతి.
అన్యాశ్చ మాతృకాదేవ్యస్సదా తస్యానుచారికాః."

వాసుదేవరహస్యమున రాధాతంత్రమునం దాఱవ పటలము.

యా రాధా మృగశాబాక్షీ! పద్మినీ విష్ణువల్లభా
మహామాయా జగద్ధాత్రీ త్రిపురాపరమేశ్వరీ.

(వాసు ౮ పటలము.)

నారద పంచరాత్రాగమమునందు రాధాసహస్రనామములు చెప్పఁబడినవి. వాసుదేవరహస్యమున ముప్పదిరెండవ పటలమునందును రాధాసహస్రనామములు చెప్పఁబడినవి. నారద పంచరాత్రాగమమునందు జ్ఞానామృతసారమున సర్వరక్షాకర రాధాకవచము చెప్పఁబడినది. ఇందే రాధాస్తోత్రము చెప్పఁబడినది.

రాధ్నోతి సాధయతి కార్యాణీతి రాధా. అని వ్యుత్పత్తియు నిఘంటువులందుఁ జెప్పఁబడినది. రాసేశ్వరియనఁగా రాధాంబయనియు నాకరములయందుఁ గలదు. రాసక్రీడయనఁగా రాధంగూడి చేసిననృత్యమే యని విధిగలదు. రాసోత్సవవిధానము విశేషించి చెప్పఁబడినది. ఇట్లు పురాణములే కాక ఆగమములును రాధామాహాత్మ్యమును వర్ణించుచున్నవి. ఇట్లుండఁగా రాధయే లేదనుట నిరాధారమనక తప్పదు. ఈవిషయమే యాయాయితావుల వ్రాసియేయున్నాఁడను. రాధారుక్మిణులకుఁగాని, సత్యభామాదులకుఁగాని, తారతమ్యముగలదనుట సత్కార్యము కాదని నాయాశయము. ఈభావముకలిగిననే

కాని భేదబుద్ధిపోదు. అది పోయినఁగాని భక్తి కుదురదు. అది కుదిరినఁగాని సమదర్శనుఁడు కాఁజాలఁడు సమదర్శనుఁడైన గాని భగవంతుని దర్శింప సమర్థుఁడు కాఁడు. ఈవిషయ మిట్లుండఁగాఁ గొన్నిపురాణములు ప్రమాణములు కావనియుఁ గొన్నిమాత్రమే ప్రమాణములనియు వాదించువారు కలరు. సర్వపురాణములు ప్రమాణములే యనియు, నాపరతత్త్వమునే యన్నియు బోధించుననియు, నుపదేశ్యునింబట్టి విషయభేదము కలుగుననియు, నెల్లవారు నొక్కవిధమగు కర్మము నాచరించువారు కారనియు, వారివారి యోగ్యత ననుసరించి భగవదారాధనము రీతిభేదముగ నుపదేశింపఁబడు ననియు, నీసిద్ధాంతము ననుసరించినయెడల సర్వపురాణములు ప్రమాణములే యని తోఁచుననియుఁ, గొన్నిమాత్రమే ప్రమాణమనుట హ్రస్వదృష్టిలక్షణమనియు, నామతము ననుసరించువారితరదేవతాదూషకు లగుదురనియు, నది భగవత్సమ్మతము గాదని నావిశ్వాసము. ఈవిశ్వాసము నాధారము చేసికొనియే శ్రీకృష్ణావతారతత్త్వమునఁ జరిత్రముక్రింద సారము వ్రాయఁబడినది.

ఉపదేశములు.

శ్రీకృష్ణమూర్తి లోకానుగ్రహార్థము సకలధర్మముల నుపదేశించెను. భగవద్గీతల ననుగీతల నర్జునునకు నుపదేశించెను. ఇందు భగవద్గీతలు లోకమందెల్ల వ్యాపించినవి. అనేకభాషలలోనికిఁ బరివర్తనము చేయఁబడినవి. మతత్రయస్థాపకులు భాష్యములు వ్రాసిరి. వాని కనేక వ్యాఖ్యలు కలవు. భాష్యములఁ గలయర్థమును దేటపఱచు

టకే వ్యాఖ్యానములు వ్రాయఁబడినవి కాని భాష్యకర్త భావము సులభముగా గ్రహింపవచ్చునుగాని వ్యాఖ్యాతృ భావము నెఱుంగుట యంతసులభము కాదనవలయును. పారాయణప్రక్రియలచే గీతాశాస్త్ర ముపనిషత్తుల మించినదనవలయును. ఉపన్యాసములలోఁ బెక్కండ్రు గీతలు చదువుచున్న నొక్కశ్లోకమైన క్రమంపడి నేర్చుకొని యుపన్యాసములు జొప్పింపకయున్న సారములేదని తోఁచినది. అంతేయను గొప్పదనాగీతాశాస్త్రము పొందినది. ఆగీతలకు నిందు నొకలఘుటీక

వ్రాయఁబడినది. దానికి భగవద్గీతాహృదయ మనుపేరు. సంప్రదాయము ననుసరించి శ్రీకృష్ణహృదయ మిదిగో యుండునని వ్రాయఁబడినది శ్రీహరియాశయ మిదియే యని యెవ్వరుగాని సిద్ధాంతముచేయఁజాలరు. శబ్దనిష్ఠ మగునర్థము ననుసరించి తమమతమును సిద్ధాంతముచేయఁ జాలుదురు. మహానుభావులగుట వారట్లుచేయఁజాలిరి. అట్టిశక్తిలేని నేనునాయల్పమతికిఁ దోఁచిన విషయమును వ్రాసితిని. నాయాశయము వెలిబుచ్చుటకును జంకుపడక వ్రాసితిననిమాత్రము చెప్పఁగలను. ఈవ్యాఖ్యను గీర్వాణభాష వ్రాయఁదలఁచితిని. ఈశ్వరు ననుగ్రహము నాకై నున్న నాకార్యము నెఱవేఱఁగలదు. తక్కినయుపదేశములను సంగ్రహించియే వ్రాసితిని.

పరివర్తనములు.

పోతనాదులు మహాత్ములు, పరమభాగవతులు. వారు భాగవతాదుల నాంధ్రీకరించి కృతార్థులైరి. శ్రీభాగవతమునఁ గలకథను వ్రాయునపుడు తెలుఁగు కవిచంద్రుని పేర్కొంటిని. శ్రీకృష్ణచరిత్రము పరమపావనమైయుండఁగా మూలమున లేని

భావము తెలుఁగున చెప్పి నందున ని [illegible]
కలుగునేమో యను సంశయమునన్నా [illegible]
నిట్లు వ్రాయకయున్న బాగుండునే [illegible]
కాని మహాకవియందు భక్తిలేక గాదు [illegible]
నాకుఁగలుగకయుండుఁగాక యని భగవంతుని [illegible]
మహాకవి ముక్కుతిమ్మన్న పారిజాత [illegible]
ముగా వ్రాసెను. కాని సత్యభామయం [illegible]
పింప నవకాశముగలుగునట్లు వ్రాసెను. [illegible]
కున్న నాతనియాశయమునను భంగము [illegible]
బాధయేమన్న శ్రీకృష్ణతత్త్వము [illegible]
యుండఁగా నట్టి సాధ్వీమణి [illegible]
సాధుసమ్మతము కాదని యభిప్రా [illegible]
నించుక వ్రాసితిని. అంతియ గాని [illegible]
నులనుగా భావించు నేను [illegible]
తురుగాక. వారెల్ల నాకుఁ [illegible]
యుపాస్యదైవముంబలె [illegible]
విందధ్యానమే యభివృద్ధి [illegible]

[illegible]

శ్రీకృష్ణావతారతత్త్వమును [illegible]
మాహాత్మ్యము, శంఖచూడుని చరిత్రము లో [illegible]
ఇవి శ్రీకృష్ణుని చరిత్రమునను వీనిని [illegible]
తిని. కలిధర్మాదులు శ్రీపాదబోధ [illegible]
వ్రాసితిని. ఇందుఁగల ప్రతిభాగము శ్రీకృష్ణచరిత్ర [illegible]
బంధము కాదు. ఇదియే నాభావము [illegible]

తురుగాక. భక్తినిగూర్చి పలుసారులు వ్రాసితిని. ఏ పాపపువిష యము వ్రాయఁదగు నవసరమున నాయొకింగినంతవఱకు శైవ శాక్తవైష్ణవపద్ధతులను దంత్రానుసారముగనే వ్రాసితిని. ముఖ్య ముగా దేవతాభేదము పాటింపఁగాదనియు, సర్వదేవతాస్వ రూపుఁడాపరమేశ్వరుఁడనియు, నేరూపమున వారి నారాధించి నను భక్తి చక్కఁగాఁ గుదిరిన ఫలముగలుగుననియు, నాఫలము సమానమనియు నాయాశయముని తేటఁబఱితిని. కాశీఘట్టము లనుష్ఠేయములనియు, వాముష్మికఫలము ధర్మానుష్ఠానము విధి విహితమైనచో సమానమనియు నావిశ్వాసమనియుఁ దెలిపి తిని. పశుయజ్ఞము కలియుగమునఁ బనికిరాదని వ్రాసితిని. నా వ్రాసిన యీవిషయములన్నియు సర్వజనాంగీకారములగు నన్న మూఢవిశ్వాసము నాకు లేదు. సర్వజనాంగీకృతమగు ధర్మమే కానరాదు. అట్లేయుండిన నిన్నిమతము లుదయింప నవకాశమే లేకపోవును. కావున నావ్రాసినవానిలో నేపాటి కొన్నియైన మంచివిషయము లుండునని యాశించువాఁడను. నాభావమున లోపములు లేవని నుడువఁజాలను. వానిని క్షమించి యుక్త మెందేనుండిన గ్రహించి తప్పులను నాకుం దెల్పి నాచేతనే దిద్దించి నన్ను రక్షింతురని మహాశయులఁ దలయొగ్గి వేఁడు వాఁడను.

ఈగ్రంథము శివకేశవులకుఁ దారతమ్యము లేదని తెలు పుటకే యారంభింపఁబడినదని కొందఱు వ్రాసిరి. కొంద ఱాషాఢ భూతులు కొందఱఁబ్రోత్సహించి వ్రాయించిరి. వారికెల్ల నా కృ సేవాంజలి సమర్పించువాఁడను. వారికి వేలువేల సమాధా నము వ్రాయఁబూనక యందందు సమయానుసారము వ్రాసితి.

పత్రికలయందు నన్నాక్షేపించి వ్రాయువారలను బహుళిముఁ దలంపను. దూషించువారికి నొక్కనమస్కారమే చేయువాఁడను. బదులు దూషింపను. మైత్రిఁ బాటించి నన్నడిగినవారికిఁ దోఁచినవిషయమును దెలిపి నాయోగ్యత యింతియే యని విన్నవించువాఁడను. వాదప్రతివాదములు నుపన్యాసభంగములు. కాన వానికి నాయంతరంగమునఁ జోటీయఁజాలను. నాకింతియే తెలియునని విన్నవించుకొన్న మంచిదని యెంచువాఁడను. ఎట్టి మహాత్ము లొక్కవిషయమును నొకవిధమని వ్రాసినను గొందఱకు విరుద్ధముగాఁ దోఁచకమానదు. ఇట్లుండ నిఁక నావంటివానివ్రాఁత సర్వజనాంగీకృతమని యెవ్వరు నమ్మఁగలరు! మొగమాటము లేక తోఁచినసద్విషయమును వ్రాయుట యుత్తమకార్యమని నాకునొకనిశ్చయము. ఒక్కవిషయమునే పెక్కుసారులు కథాంతరములందు వ్రాసితిని ఏభాగమిందుఁ జదివినను భగవద్భక్తి కలుగవలయుననియే వ్రాసితిననియు విన్నవించువాఁడను.

విషయభేదములు.

పురాణాదులనుండి హరికథల వ్రాయునప్పుడొకదానికొకటి విరుద్ధముగా నుండినయెడల నందు బహుగ్రంథసమ్మతమగువిషయమును బ్రధానముగా వ్రాసితిని. తక్కుందానిని గూడ నించుక తెలిపితిని. భగవన్మహిమమును దెలుపునది యేదో యదియే ప్రధానమని గ్రహించితిననియు మహాత్ములూహింతురుగాక. భగవచ్చరిత్ర లతిమానుషములనుటచే నేగ్రంథము తెలుపునో యద్దాని ముఖ్యముగా గ్రహించితిని. కావున నెందే నట్టికావుల లోపములు కనఁబడినయెడల క్షమిం

తురుగాక. భగవచ్చరిత్రమును వ్రాసి దానిసార మిది యని వ్రాయుతటి నాయభిప్రాయము సమ్మతముగానున్న నాస్తికుల యార్షభ్యను సర్వేశ్వరునిచరిత్రముచెప్పం గనంబులు నుందురు గాక. నన్ను దూషించు నేపమునం బరాత్పరుని నిందింపక యుందురుగాక. ఇంక నీవిషయమున వ్రాయందగినవి శేషాంశ ములు లేవు.

కృతజ్ఞత.

ఇంకం గృతజ్ఞతను దెలుపం గుతూహల మొందు చున్నాండను. కృతజ్ఞతయే భగవత్సమారాధనమని నావిశ్వా సము. శ్రీకృష్ణావతారతత్త్వ మారంభింపందలంచితినని నవనగరమహాశయులకుం దెలిపితిని వారెంతయు సంతసించి యత్నే కావింపుమనిరి. ఆసమయమున ద్వైతమతస్థాపకులగు మహాత్ముల పరంపరయందు మిగులం బ్రసిద్ధిగాంచి సర్వతో ముఖపాండిత్యమలరారంబండితులపాలిటి కల్పతరువులై మత భేదములం బాటింపక విద్వాంసుల గౌరవించుచు నుత్తరాది పీఠస్వాములనం బిలువంబడుచు నుండు శ్రీమత్పరమహంసలగు శ్రీసత్యధ్యానతీర్థు లరుదెంచి యుండిరి. వారిని దర్శించు భాగ్యము లభించెను. మ. రా. శ్రీ కాకూరు శ్రీనివాసరావు గారి గృహమున వారిదర్శించి నాప్రయత్నమును దెలిపితిని. వారి యాశిషంబులనే ప్రార్థించితిని. గ్రంథప్రణాళికను దెలిపి తిని. వారును యోజించి సత్కార్యమే కావునం గొనసాగుం గాక యని యాశీర్వదించిరి. నాండే మొదలిడితిని.

మఱు దినమొక సభచేయించి పౌరమహాశయులు నాభావము నెల్లరకుం దెలిపిరి. పెక్కండ్రు పోషకులగుట కంగీ

కరించిరి. మండలాంతరభాగములనుండియుఁ జందాదారులు చేరుదురని కొందఱు వ్రాసిరి. కాని యది నెఱవేఱకపోయెను. కావున మండలాంతరములనుండి సాయము పొందఁజాలనైతిని. చెన్న నగరమున నివసించు యాత్రికులకెల్ల నుదారులని యశస్సు గాంచిమించిన మ. రా. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారిని దర్శించితిని. వారు తమ యాంధ్రపత్రికా కార్యాలయమున నొక్కసంవత్సరము మూల్యమించుకయే గ్రహింపక ప్రకటింప వాగ్దానమొసంగి దానిని సార్థకము చేసిరి. దానివలనను నాంధ్రదేశమునఁగల పెక్కుమండలములనుండి చందాదారులు కొందఱు చేరిరి. కావున నాకృతజ్ఞతను శ్రీనాగేశ్వరరావుపంతులుగారికీ గ్రంథమునఁ దెలుపుకొనుచున్నాఁడను. వారి సాయమునకుఁ గృతజ్ఞుఁడనని విన్నవించువాఁడను.

గ్రంథమారంభించినపుడే ద్రవ్యము సమకూరునని నమ్మఁజాలక పోవుదునేమోయనియు గ్రంథముద్రణము సవ్యముగ నుండదు నేమోయనియు నీవిషయమున లోపములున్నను ముద్రణకార్యమున లోపముకలుగరాదనియు నది పవిత్రకార్యముగా సంభావింపఁ జెన్నపురి కరిగితిని. నాలోపములను గానకయుఁ బాటింపక నాప్రయత్నమే తమప్రయత్నముగా భావించి ద్రవ్యమును లెక్కచేయక నా క్షేమమునే కోరువారును, ఆంధ్ర శ్రీమద్రామాయణమును వ్రాయ నన్నుఁ బ్రోత్సహించి దానిని ముద్రించినవారును, మూల మూలలఁబడియున్న యాంధ్ర గ్రంథముల ముద్రించి వానిని ప్రకాశమునకుఁ దెచ్చినవారును, నేఁటికిని బాటుపడి గ్రంథరాజములసంపాదించుచున్నవారును, విద్యార్థుల కెందఱకో ధనసహాయము చేయుచున్నవారును,

పుస్తకభాండాగారములను నెన్నింటినో తమగ్రంథగ్రంథముల మూల్యమును గ్రహింపక యిచ్చుచుండువారును, ముఖ్యముగా నన్నొకసోదరునిగా సంభావించువారునగు మ. రా. శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు నాయభిప్రాయమును దెలిసినంతనే సంతసించియట్లేయొనరింతుమని యంగీకరించి యుత్సాహపరిచిరి. కావున నట్టి మహనీయులను నాశ్రేయోభివృద్ధులను మూలకారకులగు వారికి నాకృతజ్ఞత నేతన్మూలమునఁ దెలుపుకొనుచున్నాఁడను. వారి కితోధికమహోన్నతిం గూర్ప నాపరమేశ్వరుంబ్రార్థించుచున్నాఁడను.

మొదటినుండి నాయీప్రయత్నమునకుం దోడ్పడి తమపనులలో నిదియుఁ బ్రధానమేయని భావించి పోషకులం బెక్కండ్రనుగూర్చి వారినుండి ద్రవ్యమునుగొనితెచ్చి గ్రంథము కొనసాగ నెంతోతోడ్పడుచునున్న మ. రా. శ్రీ కంచిరాజు లక్ష్మీనరసింహయ్యగారి కేతన్ముఖమున నాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాఁడను. వారియుపకారమునకుఁ బ్రత్యుపకారము చేయఁజాలననియు విన్నవించువాఁడను. ఈపద్ధతినే నాకుఁ దోడ్పడినవారు మ. రా. శ్రీ. కురుడి గుండూరావు, బి. ఏ, బి. యల్. గారు. వీరు సహజ ధార్మికులు, పెక్కండ్రుపోషకులం గూర్చి నాప్రయత్నమును సాగించిరి. నాప్రతిగ్రంథమునకు వీరిసహాయమపారము. వీరి కేతన్ముఖమున నాకృతజ్ఞతను విన్నవించువాఁడను. అనంతపురమున న్యాయవాదులైనాకెన్నియోరీతులఁ దోడ్పడుచునీగ్రంథము పదునొకండవసంపుటముతో ధనములేమి ముగింపఁదలంచిన నాకుఁ జేయూఁత యొసంగి పోషకులం జేర్తుమని వ్రాసి యట్టేచేర్చి యీమహాకార్యమునకుఁ దోడ్పడిన మ. రా. శ్రీ

గార్లదిన్నె రామేశ్వరరావు బి.ఏ., బి.యల్. [illegible]
మున కృతజ్ఞతను విన్నవించుచున్నాను [illegible]
ద్రవ్యమునను మించిన ధనము [illegible]
గాపాడుఁగాక.

అనంతపురమండలమునఁ గల [illegible]
నున్న చెవిటపల్లి యను గ్రామమున [illegible]
గట్టునట్లు కవిత్వము చెప్పనేర్చి [illegible]
పొత్తములు వ్రాసినవారలనంబడి [illegible]
బోధకులం జేర్చు ధనసహాయము [illegible]
గ్రామమునకు రప్పించి [illegible]
కరణము కృష్ణరావు గారికి [illegible]
చున్నాఁడను. అనంతపుర మండలము [illegible]
నున్నతపాఠశాలయందు [illegible]
వై. కొండలరావు గారు నా [illegible]
కిని నా కృతజ్ఞతం దెలుపుచున్నాను. [illegible]
నింక నిరువురు మహాత్ములు [illegible]
లున్ వలదని [illegible]
వారలనుఁ దెలుపుచు [illegible]
నుచున్నాఁడను.

బళ్లారిమండలమునఁ గల [illegible]
రత్నములై విద్యాభిమానులు [illegible]
అయ్యగారి బుస్సప్పగారు [illegible]
కడపపురమునుండి [illegible]
లగు మ. రా. శ్రీ టి. పి. దేవరాజులునాయుడు, బి. ఏ., బి. యల్. [illegible]

పోషకద్రవ్యముగాక నూటపదైదు రజతముద్రికల నిప్పించి యింకొకసారి గుప్తదానపద్ధతిఁ బదునైదు రూప్యముల నిప్పించిరి. బళ్లారిపురవాస్తవ్యులై సంస్కృతాంధ్రకర్ణాటక భాషాకోవిదులై సదాచారనిరతులై సత్పుత్రపౌత్రులై వైశ్యకులరత్నములై వెలయు మ. రా. శ్రీ విట్టా శేషప్పశ్రేష్ఠిగారు పోషకద్రవ్యముగాక యిరువదియైదు రజతముద్రికల నిప్పించిరి. ఆనగరముననే నివసించి వైశ్యకులోద్ధారకులై సత్కార్యాచరణపరాయణులునగు మ. రా. శ్రీ, రావుసాహేబు జే. పాపయ్యశ్రేష్ఠిగారు గుప్తదాన పద్ధతిఁ బోషకద్రవ్యముగాక సువర్ణముద్రిక నిప్పించిరి.

కృష్ణామండల వాస్తవ్యులై గన్నవరరాజ్యభాగాధిపప్రతినిధులై రాధామాధవపాదారవిందభక్తులై యుండు మ. రా. శ్రీ నండూరు వీరభద్రరాయశర్మగా రిరువదైదు రజతముద్రికల నిప్పించుటయేగాక పదుగురఁబోషకులం జేర్చి యీమహాకార్యమునకుఁ దోడ్పడిరి కడపనగరమున నివసించి న్యాయవాదులై నాకుఁ బెక్కురీతులఁ దోడ్పడుచు విద్యాభిమానమే యలంకారముగా వెలయు ధర్మనిరతులు మ. రా. శ్రీ, పిరూదు పిచ్చయ్య, బి. ఏ. గారు పోషకద్రవ్యము కాక పావశతరూప్యములిప్పించిరి. కడప మండలమునఁగల చిట్వేలి గ్రామ వాస్తవ్యులై ధర్మనిరతులై వైశ్యకులాలంకారభూతులగు మ. రా. శ్రీ పుట్టా నాగసుబ్బరాయశ్రేష్ఠిగా రిరువదైదు రజతముద్రికలను బంపి సాయపడిరి. ఇట్టులీ పూజ్యచిత్తులు తోడ్పడి యీకార్యమును నామూలమున సాగింపఁజేసి కృతకృత్యులైరి. వీరినెల్లఁ బరాత్పరుఁడు కరుణానీరధి రాధామాధవ పరబ్రహ్మము సర్వదా కాపాడుఁగాక. పోషకమహాశయులు తోడ్పాటుసూపిరి. వారిని

దీర్ఘాయురైశ్వర్య ప్రదానమున శ్రీకృష్ణమూ [illegible]
సకాలమునను గ్రంథముల [illegible]
చెందక నన్ను మన్నించిన పోషక ప్రభృతి [illegible]
మున నాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నా [illegible]

పైనుదాహరించినవారుగాక [illegible]
పడినవారు కలరు. వారు తమనామధేయములు ప్రకటింపవలదని
కోరిరి. నాకంటె వయస్సున వారు చిన్న [illegible]
దీర్ఘాయురారోగ్యైశ్వర్యముల బొసంగ [illegible]
గాతనని కోరుచున్నాడను. నాలో [illegible]
తాఖండములుల దలయొగ్గి [illegible]
కరించి రోపికస్థులయి [illegible]
కొనసాగించి యుపోద్ఘాతమును వ్రాసియిచ్చిన [illegible]
ర్వాణాంధ్రకవి [illegible] శ్రీ
నాగపూడి [illegible] కృష్ణ [illegible] నామధేయులగు శ్రీ [illegible]
బీ. ఏ., గారికి కృతజ్ఞతాభివందనము [illegible]
డను. ఎప్పుడో నన్ను జూచి [illegible]
దవ్యాజప్రేమమునిచ్చి నేనెన్నటికి [illegible]
యాంగ్లభాష పీఠిక వ్రాసియిచ్చిన మ. రా. శ్రీ [illegible]
పంతులు, ఎమ్.ఏ., గారికి కృతజ్ఞతాభివందనములర్పిం
చుచున్నాడను. వీరుద్యోగమున [illegible]
లగునాంగ్లభాషాపరీక్షలయందు [illegible]
కళాశాలవారి విద్యార్థులుచదువుచుండు [illegible]
యించుకంతయు లేనప్పుడు [illegible]
శ్రీ రాధామనోహరుడు [illegible]

చున్నాఁడను. నన్నన్నివిధములఁ బోషించుమహానీయులను సకలసంపద లొసంగఁ బరమపురుషుని బ్రార్థించుచుఁ ద్రవ్యముల వ్రాసినా యీధన్యవాదమును బూర్తినొనరించుచున్నాఁడను.

ఉ. తామరసాక్షుఁ డార్తజనతాపరిరక్షకుఁ డీశ్వరుండు శ్రీ
భూమహిళామనోహరుఁడు భూసురదేవమునీంద్రపావనా
త్మామలపద్మపీఠసతతార్చితపాదుఁడు కృష్ణమూర్తి గాఁ [లీల
ధామయమూర్తి సత్కరుణఁ దద్దయుఁ బ్రోవుతఁ బోషకావ.

మ. ఇదియేమో కనుఁగొంద మేవిషయ మెట్లీపాత్రమం దొప్పునో
మొదలేమో తుద యేమొ విత్త మిడుదుం బోషింప
నర్హాంబో కాదో దరిద్రుం డగుటన్ హానింబునో మహో
ద్యోగంబు సాగించునో, తుదముట్టింపక మానునో యనక
తోడ్తో ద్రవ్యమిప్పించి ప్రీతిదగన్ జూపిన పోషకప్రవరు
లన్ దేవుండు కాపాడుతన్.

చ. ఇతరులఁ బ్రోత్సహించి పరమేశుచరిత్రమిదొట సాయమున్
హితమతిఁ జేయ మేలనుచు నెంతయుఁ దెల్పుచు వారినుంచిస
మ్మతముగ విత్తముం గొని రమాపతిభక్తిని బంపినట్టి యా
శ్రితపరిరక్షణాదరుల శ్రీపతి ప్రోవుత సర్వకాలమున్.

సీ. ధన్యమౌ కృష్ణావతారతత్త్వంబును
వ్రాయఁగా నర్హుండె భక్తుఁ డగునె
బహుపురాణంబులఁ బరికింపఁ బ్రోడయే
తదుదీరితార్థముల్ తలఁపఁ గలఁడె
బహుమతసమ్మతపద్ధతిప్రాయము నే
యంతటిశక్తి యీయల్పమతికి

నున్నదే తెలిసిన దాఁగి నిశ్చయమ్ముగ
ప్రాయముఁగలాఁడ యువ్వారిమునంబు

తే. నొచ్చునో యని జంకక యిచ్చదనరఁ
బలుకఁగలవాఁడ యని నుంత తెలుప శక్తి
ధన మొసంగినప్రాజ్ఞాఢ్యులను గృపాబ్ధి
రాధికేశుఁడు ప్రోచుతఁ బ్రమద మెసఁగ.

చ. సిరుల నొసంగి సంతతిని జేసుకఁ జేసి పరేశు నాశ్రితం
కరుహము లాశ్రయించి బ్రదుకందగుబుద్ధి నొసంగి పద్మనే
స్ఫురణము మించఁగూర్చి పరిశుద్ధమనంబు నొసంగి భావిత
త్కరమును గాచుఁగాత సతతంబును గంజదళాక్షుఁ డక్షయా

ఇట్లు విన్నవించు సాధుజనపాదసేవకుఁడు,

జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.

కృతిసమర్పణోత్సవము.

మహాశయులారా!

శ్రీ కృష్ణావతారతత్త్వము పండ్రెండవప్రకరణము ముద్రింపఁబడఁగనే కృతిసమర్పణోత్సవము సాగింప నంతరంగము త్వరపడసాగెను. ఈశ్వరానుగ్రహమునను పెద్దలయాశీఃప్రభావమునను గ్రంథము నేయంతరాయములులేక కొనసాగింపఁ గల్గితిని. నాయుత్సాహమును యథాపూర్వముగాఁ గనఁగనిన సభ్యులకుఁ దెలుపనోచితిని. అందును మ-రా-శ్రీ గుమ్మడి గుండూరావుగారును, విరూరు పిచ్చయ్యగారును, కొవూరు శ్రీనివాసరావుగారును, బి. పి. దేవరాజులునాయుడుగారును నావిజ్ఞప్తిని దయతో నాలకించి యంగీకరించినవారని విన్నవించువాఁడను. వారును దక్కుంగలన్యాయవాదులను [illegible] ములను గొందఱఁగూడి యాలోచించి కార్యనిర్వాహకసభ గావించిరి. మ-రా-శ్రీ, కే. లక్ష్మణరావుగారు (న్యాయవాదులు), ఆర్కాటుపరశురామరావుగారు (న్యాయవాదులు), పుల్లూర శేషయ్యశ్రేష్ఠిగారు (పురపాలకసంఘాధిపతులు), భోగనాథము వేంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు, పత్తి రాఘవులుశ్రేష్ఠిగారు నను నీతొమ్మండుగురు కార్యనిర్వాహకసభ్యులుగా నేర్పడిరి. వీరెల్లరాలోచించి యీసభ సాగుటకు శ్రీజయంతియే శుభదినమని (18-8-1930) నిర్ణయించిరి. ప్రారంభోత్సవ

మూనాఁడే సాగియుండెను. ఆమహాసభకుఁ దిరుపతినగరవాసులును, సంస్కృతాంధ్రాంగ్లేయభాషావిశారదులును విశ్రాంతిగొన్న న్యాయవాదులును సంస్కృతాంధ్రభాషాకవిత్వవిశారదులును బహుగ్రంథవిమర్శకులును ముక్కుతిమ్మనార్యునిముద్దుకృతినిఁ బరిమళోల్లాసవ్యాఖ్యచే సింగారించినవారునగు మ-రా-శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్య బీ. ఏ., గారు తగినవారని నిర్ణయించి వారికిం దెలుపఁగా వారత్యంతాదరమ్మున నంగీకరించిరి. అనారోగ్యవంతులుగనున్నను సుహృదయుల యానతి యుల్లంఘింపరానిదిగాన నంగీకరించితిమని వారు లిఖించిరఁట. కాలము సుఖదాయకముగానున్నను ద్రవ్యము సేకరించుట మహాకష్టకార్యమైయినను లెక్కింపక నిజౌదార్యమునే ప్రకటించుచు నుచితరీతి ద్రవ్యముంగూర్చిరి. కొందఱు పండితులు విజయముచేసిరి.

దేవునికడపలో వేంచేసియుండు శ్రీ వేంకటేశ్వరస్వాములదివ్యసన్నిధి నందందు గ్రంథభాగము పఠింపఁబడియె. సోమవార ముదయమే సభ యారంభమయ్యెను. మ-రా-శ్రీ విరూరు పిచ్చయ్య, బి.ఏ., గారు స్వాగతోపన్యాస మొసంగిరి. అగ్రాసనాధిపతిగారు మ-రా-శ్రీ, నాగపూడి కుప్పుస్వామయ్య, బి. ఏ., గారు శ్రీకృష్ణావతారమునుగూర్చి చక్కఁగా నుపన్యసించిరి. వేదాంతశిరోమణులు బల్లారి మ్యునిసిపల్ హైస్కూలు సంస్కృతపండితులు బ్రహ్మశ్రీ, కొరటమద్ది వేంకటరామశాస్త్రులుగారు పురాణముల నాంధ్రభాషలోనికిం బరివర్తనము చేయుటావశ్యకమనువిషయమును గుఱించియు, కావ్యతీర్థులు,

బళ్లారి యున్నతపాఠశాలయం దాంధ్రపండితులు బ్రహ్మశ్రీ రావాడ వేంకటరామశాస్త్రులుగారు శ్రీహరిభక్తింగుఱించియును మాటలాడిరి. బ్రహ్మపురాణసభ సభికులగు కవిసార్వభౌములు బ్రహ్మశ్రీ, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులుగారు దుర్వ్యసనములంగూర్చి కవులు జంకక మహాత్ములు రచించినగ్రంథముల సులభశైలిని సలక్షణభాషనాంధ్రీకరించిన లోకోపకారమగునని చక్కఁగాఁ దెలిపిరి. మఱికొందఱు విద్వత్కవులు శ్రీహరిచరితమునుగుఱించి మాటలాడిరి. సభాధిపతులు తమయభిప్రాయమును విశేషించి సభ్యులమనంబు లుల్లసిల్లఁ జక్కఁగా నుపన్యసించిరి పురసౌధమున నిండియుండుసభ్యు లానందపరవశులైరి. శ్రీకృష్ణచరిత్రము పరపావనమైనదనియు దానియందు దోషములను వెదకుట వ్యర్థమనియే వారియుపన్యాససారము. మహాకవులు కృతిని దీవించుపద్యములు చదివిరి. కోమానునుండివచ్చినట్టియు గాండ్లకులమున జన్మించినట్టియుఁ గవిత్వము చక్కఁగా జెప్ప నభ్యసించినట్టియు శ్రీయుత నాదు నాగన్నగా రనువిషయము విశేషానంద మొసంగునది. వీరు చక్కఁగా నాంధ్రగ్రంథములఁ బఠించి యందు సాహిత్య మలవఱచుకొనిరి. వీరు పద్యములు చదువునపుడు సభ్యులు కరతాళములమూలమునఁ దమసమ్మోదమును దెలిపిరి.


పండితులపద్యములన్నియు బ్రహ్మపురాణమున ముద్రింపఁబడును. ఇట్లు ఈకృతిసమర్పణోత్సవము చక్కఁగా సాగించిన కడపనగరవాసులు భాషాభిమానులు, ఆశ్రితపక్షపాతులు భగ

వంతునికరుణకుం బాత్రులై యాచంద్రతారకములగు యశః కీర్తులంగాంచి వర్ధిల్లుదురుగాక. పరాత్పరుఁడు రఘునాథవుఁ డీకృతిసమర్పణోత్సవకార్యధురంధరుల కాయురారోగ్యభాగ్యములం బ్రసాదించుఁగాక.

ఇట్లు విన్నవించు సజ్జనవిధేయుఁడు,

జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీపరమేశ్వరుని లీలావినోదంబగు సృష్టిప్రపంచంబున నాదికాలంబునుండి జీవకోటులు తదీయసంకల్పానుసారంబుగఁ గర్మప్రవాహంబునం జిక్కువడి జననమరణాదిసంసృతిం బొరయుచుఁ బ్రవర్తించుచునికి యెల్లరు నెఱింగినయదియే. కర్మంబులు పుణ్యపాపమిశ్రంబులని మూఁడుగతులు. కేవల పుణ్యకర్మాచరణంబున దేవజన్మంబును, కేవలపాపకర్మాచరణంబున మృగపక్ష్యాదిజన్మంబును, మిశ్రకర్మాచరణంబున మనుష్యజన్మంబును జీవులు పొందుదురనియు వానిలోను పుణ్యకర్మబాహుళ్యంబున బ్రాహ్మణాద్యుత్తమ జన్మంబులు గలిగెడుననియు మనశాస్త్రంబులు నుడువుచున్నవి. ఈభూమండలంబున వసించు నిఖిలజంతుకోటులలో మనుష్యులే యుత్తములు. మనుజులజీవనమునకు ముఖ్యప్రయోజనములగు పురుషార్థములు ధర్మార్థకామమోక్షములనునాలుగు. ఆపురుషార్థములను బడయుటకై మనుజులు ప్రయత్నింపవలయును గాని యూరక జీవయాత్ర నడపుటయే పురుషార్థము గాదు. అది పశుపక్ష్యాదులకును సాధారణమగుటచే మనుష్యజన్మమున కయ్యది పురుషార్థములలోఁ జేరినదనుట భగవత్సంకల్పము కానోపదని తెల్లంబయ్యెడు. పైనిన నాలుగుపురుషార్థములలో నర్థకామంబులకంటెను ధర్మమోక్షములే ప్రశస్తములు. ఈరెంటిలోను మోక్షమే యుత్తమోత్తమము. అదియే నిశ్శ్రేయస మనంబడు కావుననే మనుష్యజన్మము దుర్ల

భమనియు మోక్షప్రాప్తికై మానవులు ప్రయత్నింపవలయు ననియు శ్రీశంకరభగవత్పాదాచార్యులు.

"జంతూనాం నరజన్మదుర్లభమతః పుంస్త్వం తతో విప్రతా,
తస్మాద్వైదికధర్మమార్గపరతా విద్వత్త్వమస్మాత్పరం.
స్వాత్మానాత్మవివేచనం స్వనుభవో బ్రహ్మాత్మనా సంస్థితిః,
ముక్తిర్నో శతజన్మకోటి సుకృతైః పుణ్యైర్వినా లభ్యతే."

అని వివేకచూడామణియందుఁ జెప్పియున్నారు.

సత్కర్మములు సలుపుటవలనఁ బుణ్యము గలుగును. ధర్మాచరణము చిత్తశుద్ధి యొదవించి మోక్షమునకుఁ బరంపరగా సాధనం బగును. అర్థకామంబులు ధర్మమున కవిరుద్ధములుగ ననుకూలముగ నుండునటులు పాటింపవలయును. వేదములును మన్వాదిస్మృతులును రామాయణభారతాది పురాణేతిహాసంబులును నీపురుషార్థచతుష్టయంబును బడసి సుఖించుటకై మనుజులు కాలానుగుణంబుగాను వర్ణాశ్రమానురోధంబుగను ననుష్ఠింపవలయు విధులను విపులముగాఁ దెలుపును.

ఇటులున్నను మానవుల కీశ్వరుఁ డొసంగియున్న స్వేచ్ఛంబట్టి యపరిణతబుద్ధులగుటచేఁ బెక్కండ్రు ధర్మేతరంబులగు కర్మంబులు సలుపుచు నితరులకుఁ గష్టం బొదవించుచుఁ దామును దుఃఖంబులపాలగుచు నాకులంబగు లోకంబును జీకాకుపఱతురు. అమ్మెయి లోకోపద్రవము సేయువా రత్యంత బలిష్ఠులై యుత్కటంబులగు దారుణకృత్యంబులు సేయుచు నితరజనాసాధ్యులై యుండురేని యుచితసమయంబులందు భగవంతుండగు శ్రీహరి మానవాదిరూపంబుల నవతరించి

యాలోకకంటకులను సంహరించి ప్రజలను క్షేమంబు గావిం చుచుండు పూర్వయుగంబులందు హిరణ్యాక్ష హిరణ్యకశిపు లును రావణాదులును భీకరులై లోకంబునకుఁ గీడొనరింపు చుండ భగవంతుఁడు వరాహనరసింహ రామావతారంబులు దాల్చి వారిని రూపుమాపి లోకభయంబుఁ బాపి సాధుజన రక్షణం బొనర్చెను. అట్టులే లోకంబున ధర్మములు లోపించి యధర్మములు ప్రబలినపుడును బరమేశ్వరుఁడు పుడమిపై నవ తరించి ధర్మమును స్థాపించును.

ఈయంశమునే శ్రీకృష్ణుఁడు భగవద్గీతలో.

"యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత,
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం.
పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అని వచియించెను.

భగవంతుఁడు భూలోకంబున నవతరించుటకు దుష్టజన నిగ్రహంబును శిష్టజనరక్షణంబును ధర్మసంస్థాపనంబును నను నివియే హేతువులు. సర్వశక్తిమంతుండగు నీశ్వరుండు సంకల్ప మాత్రమున దుష్టశిక్షణ శిష్టరక్షణము లొనరించి ధర్మసంస్థాపన ము చేయరాదా పుడమిపై మనుష్యాదిరూపములనవతరింప నేల యని యడిగిన దానికుత్తర మీశ్వరుఁడే చెప్పనోపుఁగాని యిత రుల కలవిగాదు. నృపాలు రొకనాఁడు గజాధిరూఢులై వేట కుంబోపుదురు. ఒకనాఁడు తురగం బధిరోహించి వాహ్యాళి

వెడలుదురు. ఒండొకనాఁడు రథారోహణంబు గావించి సంచరింతురు. ఒకనాఁడు చదరంగమాడుచుఁ బ్రొద్దుపుచ్చుదు రొక్కొకనాఁ డొక్కొకరీతిని వస్త్రాభరణంబులఁ దమను నలంకరించుకొందురు. ఒకనాఁ డుద్యానవనవిహారంబు సేయుదురు. వీనికిఁ గారణము లేమని చెప్పనగు. అవి మహారాజుల లీలావినోదములనియేకదా చెప్పవలయు. అట్లగుటనే భగవంతుఁడు సల్పు కృత్యములును లీలావినోదములనియే చెప్పవలెను.

భగవంతుఁడగు పరమేశ్వరుఁ డెట్టివాఁడు! వేదాంతములును తదీయస్వరూపంబును తన్మహిమంబులను నిరూపింప నోపవనిన సామాన్యుల కెఱుంగఁదరమా! నిర్గుణంబగు బ్రహ్మమొక్కటియే సత్యము. అది స్వకీయమాయాశక్తిచే సత్త్వరజస్తమోగుణవిశిష్టమగు సగుణమై జగత్సృష్టిస్థితిసంహార కార్యంబులు సలుపుచు బ్రహ్మవిష్ణుమహేశ్వరు లనంబరఁగుచుండు. ఈ త్రిమూర్తులలో దుష్టనిగ్రహాది కార్యంబులు సల్పుటకై కొన్నిసమయములలో శివుఁడు నుద్యమించుట కలదు. కాని మహీతలంబున మనుష్యాదిరూపంబున నవతరించునని పురాణాదులలోఁ జెప్పబడియున్నట్లు కానము. సముద్రమథనసమయంబునఁ బుట్టినహాలాహలంబు జగంబులను దహింపఁజొచ్చిన హరిహర బ్రహ్మాదులును భయంబంది తన్నుఁ బ్రార్థింప శంభుఁ డాగరళమును మ్రింగి లోకములను రక్షించెను. యముని యాపు మాపి మార్కండేయుని గాపాడెను. వేదములోఁ జెప్పఁబడిన చందంబున త్రిపురాసురులను సంహారించి దేవతలను హితము గావించెను. ఇట్టి మహాత్తమదారుణకృత్యంబులు కొన్నింటిని శివుఁడు సలిపెను. కాని యమ్మహాదేవుఁడు భూతలంబున మానుషా

ద్యవతారంబులు చేయుచుండును. విష్ణువు శిష్టరక్షణ దుష్టనిగ్రహం బు సేయును ధర్మసంస్థాపనం బొనర్చును నని తెలుపబడుచున్నది. ద్యవతారను లెత్తెను. ఇట్టివాని యవతారములు ఇరువదియొకటని భాగవతము చెప్పుచున్నది. వానిలో మత్స్యకూర్మాది దశావతారములు సుప్రసిద్ధములు. వానిలో మొదటి మత్స్యావ తారము లోకోపకారార్థమునకై కావింపబడినది. సోమకా సురునిజంపి వేదముల నుద్ధరించుట మత్స్యావతారము, సముద్రమథన కాలమున మందరనగమున కాధారమై యుండు టకై కూర్మావతారమును హిరణ్యాక్షవధంబునకై వరాహావ తారంబును హిరణ్యకశిపుసంహారంబునకై నృసింహావతార మును బలిదానవేంద్ర నణంచ వామనావతారంబును గావింపఁ బడినవి. క్షత్రియకులనాశనము సేయఁ బరశురామావతారం బును భ్రాతృపుత్త్రామాత్యయుతంబుగా రావణుని సంహరించ రామావతారంబును బ్రలంబాసురాదులను బరిమార్ప బల రామావతారంబును గావింపఁబడినవి.

ఇఁకఁ గృష్ణావతారముంగూర్చి చర్చింపవలసియున్నది. బలరామకృష్ణులిరువురు నొక్క యవతారమనియును బుద్ధుఁడే తొమ్మిదవయవతారమనియును నొకమతము గలదు. బలరామ కృష్ణులు భిన్నావతారములనియు బుద్ధుఁడవతారములలోఁ జేరినవాఁడు కాఁడనియు వేఱొకమతము గలదు. బుద్ధునొక యవతారముగా లెక్కించినచో నాబుద్ధుఁడు మాయాదేవికిని శుద్ధోదనునకును బుట్టి బౌద్ధమతమును (Buddhism) స్థాపిం చిన బుద్ధగౌతముఁడా? అటుకానిచో వేఱొకఁడా యని యొక

వాదము గలదు. దానినంతయు విమర్శింపఁబూనుట యుచిట నప్రసక్తము.

కృష్ణావతారమునకు హేతువు లనేకములు గన్పట్టు చున్నవి. పూతనారిష్ట కేశి చాణూర కంసాదిదైత్య లసంఖ్యా యులు భూమియందుఁ బ్రబలి ప్రజాహింసఁజేయుచుండఁగా వారింజంపి భూభారముడుపుట యొకటి. కౌరవు లధర్మపరులై పాండవులకుఁ గీడుచేసినఁ బాండవులకు సాహాయ్యముచేసి వారిని రక్షించుట యొకటి. ద్రౌపదీమానరక్షణ పరీక్షిత్ప్రాణ రక్షణాదు లొనరించి భగవంతుఁడు శరణాగతులగు ధర్మ పరులఁ గాచుచుండునని లోకంబున కెఱింగించుట యుండొ కటి. అర్జుననినిమిత్తముగాఁ గొని వానికి దత్త్వోపదేశము సేయునెపంబున లోకమునకు శాశ్వతముగాఁ దత్త్వోపదేశము సేయుట మఱియొకటి. తొల్లి నరనారాయణులు బదరికాశ్రమ మునందుఁ దపస్సుచేయుచుండఁగా దేవేంద్రప్రేరితలై రంభాది సురవారాంగనలువచ్చి నారాయణునిం జూచి మోహితలై రతి సుఖంబుఁగోరిన నారాయణుఁ డిప్పుడు దానికి సమయముకాదు ......(రెండవప్రకరణము 163-161) నేను గృష్ణావతార మెత్తునపుడు మీరు ధాత్రీతలంబున నంగనలై జనియింపఁగల వారు. అప్పు డేను మీకోర్కి దీర్తునని యొసంగిచ్చినమాటను నెఱవేర్చుట యింకొకటి. బ్రాహ్మణమాహాత్మ్యమును సాహ్వనుష్ఠా నంబుచే లోకులకుఁ దెలుపుటయొకటి. ఇట్లనేక కార్యములకై విష్ణుఁడుభూమిపైఁ గృష్ణుడుగా నవతరించి తాను సంకల్పించిన కార్యముల నన్నింటిని సలిపి కృతకృత్యుఁ డయ్యెను. ఇతరావ తారము లంశావతారములనియుఁ గృష్ణావతారము పూర్ణావ

తారమనియుఁ బురాణములు దెలిపెను "ఏతే [illegible]
పుంసః కృష్ణస్తు భగవాం స్వయమ్." అని [illegible]
జెప్పఁబడియున్నది. అటులున్నను విష్ణు[illegible]
యంశంబునఁ గృష్ణుఁడుగా నవతరించెనని [illegible]

"చకార యాని కర్మాణి భగవా[illegible]
అంశాంశేనావతీర్యోర్వ్యాం తత్ర [illegible]" అని.

అట్టి కృష్ణావతారమును [illegible]
నాంధ్రిలోకమునకుఁ దెలుపఁబూని [illegible]
కావ్యస్మృతితీర్థ బిరుదాంచితులును, [illegible]
బ్రహ్మాండపురాణాలలో [illegible]
గ్రంథనిబంధనధురీణులును [illegible] శ్రీ
జనమంచి శేషాద్రిశర్మగారు శ్రీకృష్ణ[illegible]
గ్రంథమును వ్రాసిరి. ఇది ద్వాదశ ప్రకరణములుగా [illegible]
యున్నది. ఒక్కొక్క ప్రకరణ మొక [illegible]
బడినది దీని కొక యవతారికను వ్రాసి [illegible] శ్రీ శేషాద్రి
శర్మగారు గ్రంథము [illegible]
నేనియ్యకొని దీనిని వ్రాయుచుంటిని.

శ్రీకృష్ణునిలీలలను మాహాత్మ్యమును [illegible]
గొప్పగ్రంథములను వ్రాయుట [illegible]
ణము, బ్రహ్మాండపురాణము, బ్రహ్మ[illegible], విష్ణు[illegible]
భాగవతము, దేవీభాగవతము, హరివంశము, మహాభారతము
అనునవి ప్రధానములుగాఁ [illegible]
చెప్పియున్నారు. (ప్ర I. పు. 50.) [illegible]

శ్వేతద్వీపంబున [illegible]
దుదు. ఈమూఁడుస్థానంబుల [illegible]
కరు లేరని యెఱుంగవలెను. [illegible]
బున కలిగిన నట మీ [illegible]

అనిచెప్పిన ధర్మ విని [illegible]
గోలోకంబునకుఁబోయి [illegible]
బందుచు శ్రీకృష్ణుని [illegible]
కోటిసంఖ్యాకులగు గోపీగో [illegible]
సింహాసనముపైనున్న [illegible]
చిరి. అంత విధాత శ్రీ [illegible]
వుండు నిజప్రాణవల్లభయగు [illegible]
మీరు వచ్చినపని మున్నే [illegible]
మీ వెంట నరుదెంచి [illegible]
గము మాని మీమీ [illegible]
పంపి గోపీగోపకులం [illegible]
ప్రజంబునఁ బుట్టుఁడు. [illegible]
జూచి నీవు ధరణిపై [illegible]
బాలకృష్ణరూపంబున [illegible]
చెను. అచట [illegible]
యనిరి. అంత [illegible]
నుండు వామభాగంబున [illegible]
లక్ష్మీదేవియుఁ [illegible]
విగ్రహంబున విలీనుండయ్యెను. [illegible]

యగు * శ్రీమహావిష్ణువు సనుదెంచి శ్రీకృష్ణపరమాత్మయందు నేకత్వముం బొందెను. పిదప యోగమాయ (మూలప్రకృతి యనంబడు పార్వతి) శ్రీకృష్ణుని చెంతకువచ్చిన నతం డామెను యశోదాదేవికిని నందునకును బుత్త్రికగా జన్మింప నియోగించి లక్ష్మిని విదర్భదేశపతియగు భీష్మకునకుఁ దనయగా జనింపఁ బంచి మఱియు స్కంధాదులను భూతలంబున నవతరింప నియమించె.

అంత రాధాదేవి తనభర్తనెడఁబాయఁజాలక యుచ్చైర్ధ్వనినాదంబున రోదనముగావింప సద్దేవుఁ డాసతికి యోగము నుపదేశించి యూరార్చి తనకును రాధకును నూఱుసంవత్సరములు వియోగము గలుగునట్లు శ్రీదాముఁడు శపించుట యెఱింగించి యావియోగమును సైరించియుండుమనియు. ప్రతిదినము రాత్రియందు స్వప్నంబున నీకు దర్శనం బొసంగెద నని పలికె.

ఇచ్చట శ్రీదాముఁడు శపించుటకుఁ గారణము వివరింపఁబడును. శ్రీకృష్ణుఁ డొకనాఁడు రాధాదేవికిఁ దెలియకుండఁ దనప్రాణాధికురాలగు విరజ యను నొకగోపికమందిరంబునకుఁ బోయి యాచేడియతోడఁ గ్రీడించుచుండె. అది యెఱింగి రాధాసతి క్రోధావిష్టయయ్యె. రాధక్రోధం బెఱింగి భీతుఁడై శ్రీకృష్ణుఁ డంతర్ధానముఁ జెందెను. విరజ యప్పుడుఁ గడుభయంబున విగతజీవయై నదీరూపమునం బ్రవహించెను. రాధ వారిం

* ఇట్లు పూర్వోక్తమునకు వ్యత్యస్తముగా నీగ్రంథమునం దున్నది. అభేదమును సూచించుటకై యిట్లు గ్రంథకర్తగారు వ్రాసియుండవచ్చునని తోఁచెడి.

గానక తనయింటికిఁబోవ శ్రీకృష్ణుఁ డాసతీమణిం [illegible]
పార్థుఁడై బిగ్గఱగా నేడ్చుచు నా ప్రియురాలా! [illegible]
ప్రభావమున నీవు సురూపధారిణివైతి [illegible]
పిలువ నచ్చెలువ నిజరూపంబునఁ బ్రత్యక్షమయ్యె [illegible]
ప్రేమార్ద్రభావంబున నాయంగన నాలింగనము [illegible]
డిన నమ్ముద్దియ గర్భంబు దాల్చి [illegible]
వారలు తల్లి శాపంబున సప్తసముద్రములు [illegible]

* ఇట్లు తన కాంతుఁడు [illegible]
జాయత్తచిత్తుఁడై సుఖంచుచు [illegible]
చెంది కోపాగారంబున శయనించియుండె [illegible]
దెంచి యమునయింటఁబోనిఁడు వెళ్లలేదు [illegible]
సములాడి చలికత్తియలఁ గాంచి యుతని [illegible]
మింప వారును సాంత్వనవచనంబులు [illegible] శ్రీదా
ముఁడు రాధాదేవితో నిట్లనియె. [illegible] శ్రీకృష్ణు
నిట్లు తూలనాడఁదగునే. [illegible]
చుండ నీ వజ్ఞానంబున నతని దూషించితివి [illegible]
కరోపపరవశవగుచు నీ వనుచుండపు [illegible] శ్రీ [illegible]
డు నీవు మనుజయోనిం బుట్టుము. నీవును [illegible]
వర్షంబులు వియోగము గలుగును గాక యని [illegible]
ఆశాపవశంబున శ్రీదాముఁడు [illegible]
డను పేరు వహించి తులసీపతి యయ్యెను. [illegible]

*ఈకథ [illegible]
ము పగిది గానంబడుచున్నది.

వృత్తాంత మతివిపులముగాఁ జెప్పఁబడెను. పిమ్మట ప్రసంగ వశంబున లక్ష్మీగంగాసరస్వతులను బరస్పరశాపములు పొందిన వార లొండొరుల శపించుకొను గాథ వర్ణింపఁబడెను.

"శ్రీగోపాలకృష్ణమూర్తి భూలోకమునందు నవతరించుటకుముందే రాధాదేవి బృందావనమున నవతరించెను." (3-78) ఆదేవికి నందుఁడు శిశురూపుఁడగు శ్రీకృష్ణుని నొసఁగుటయు (3-84) రాధ యతనిని వక్షమున నిడుకొని కౌఁగిటఁ జేర్చి ముద్దాడి రాసమండలమును స్మరింప (3-85) నంత స్వర్గోచర మగుడు నందుఁ జొచ్చి యందు శ్యామసుందరుఁడగు బాలునిం గాంచుటయు నింతలోఁ దనయురమ్మునను్నండిన శిశువు గానరాక యాబాలకుఁడు నవయౌవనశోభితుఁ డగుటను నతనిం గాంచి రాధాదేవి కామమోహిత యయ్యెను. (3-87) ఆ సతితో నతఁడు నెయ్యపుమాటలు పలికి తామిరువురు నేకశక్తి స్వరూపులనియుఁ దమకిరువురికి భేదము లేదనియుఁ దెలిపి భేదముగలదని తలఁచు "నరాధముఁడు కాలసూత్రమను నరకమందు రవిచంద్రు లుండుదాఁక నివసించుటయు నీతనకంటె ముందున్న కులజుల నేడ్వురను ముందుఁ బుట్టఁబోవు వారి నేడ్వురను బాపపంకమునఁ బడఁద్రోసి కోటిజన్మార్జితపుణ్యమును బోఁగొట్టు" ననియుఁ జెప్పెను. (3-89) వారిట్లు సరససల్లాపములు సేయుచుండఁగా బ్రహ్మ యచ్చటికివచ్చి రాధను వినుతించి (3-92-95) వారిరువురికిని హోమపురస్సరముగాఁ బెండ్లి కావించుటయు (3-98) నానూత్న దంపతులు యథేష్టముగాఁ గుసుమాస్త్రలీలలం దేలిరి (3-100-101) ఇట్లు క్రీడించిన యనంతరము శ్రీకృష్ణుఁడు తొల్లిటియట్ల శిశురూపధారియై

రోదనముసేయు గాథ ...
102) నామెను నవరసము ...
ములగు సుపాత్ర ...
చదువువారి కా ...
జనులకు శంకలు గలుగన ...
డన్న మాటను మా ...
నశించు"ననియు గ్ర ...
యున్నారు. (3-104, 1...)

ఈగ్రంథముననిట ...
రింప బడుచున్నవి.

శ్రీకృష్ణ ...
ఆమెయే మూల ...
శక్తియైన యోగ ...
అమెయే మహా ...
లామె యుద్భవ ... (1-114)
నొప్పుచుండెను. (1-124) ...
(1-121, 2-19...) వారిచే ...
తవాసి యుగ ...
డును శ్రీకృష్ణుని ...
వముగా ... (1-...)
రూపముల ...
మిచ్చును. (1-101) ...
పార్వతీరూపిణి. (1-105-106) ...

సమయమున నాపరమాత్మను గృష్ణుఁ డందురు. ఆదేవితోఁ గూడి యుండుటచేత నతఁడు శ్రీకృష్ణుఁ డనంబడును. కృష్ణున్నను వారి ద్దరు నొకరే వారికి భేదము లేదు. (3-89; 3-111) శక్త్యుపాసనము నరుల కావశ్యకము అన్నిమతములవారును శక్తి నుపాసించువారలే శక్త్యుపాసనము చేయనివారు లేరు. (3-36) భగవంతుఁ డనేకనామరూపములతోఁ విలసిల్లు. ఎట్లుపాసించినను నీశ్వరారాధనమే యగును.

వైకుంఠవాసియగు విష్ణువుకన్న వేఱుగా శ్రీకృష్ణపరమాత్మ గోలోకమున వేంచేసియున్నాఁడు. (1-29) ఆదేవదేవుఁడే విష్ణువుకంటె నధికుఁడు. (1-35) అయినను నతఁడును నారాయణమూర్తియు నొకఁడే. (1-35)

ఈసిద్ధాంతమువలన సామాన్యజనులకు సందేహము లధికములు కావచ్చును బ్రహ్మవిష్ణుమహేశ్వరులను త్రిమూర్తు లనే తక్కినప్రసిద్ధపురాణములు పేర్కొనుచున్నవి. వానివలననే విష్ణుశంకరులలో నెవ్వఁ డధికుఁడని జనులు కలహించుకొనుచుండఁగా నిక్కడ విష్ణు వొకఁడు నారాయణుఁ డొకఁడు వీరికంటెఁ బరముఁడగు గోలోకవాసియగు రాధాదేవీయుతుం డగు శ్రీకృష్ణుఁడొక్కఁడునుగా విష్ణువే త్రిమూర్తులలో నొప్పు ననుటచే జనుల కింకను శంక లుదయించి కలహములు ప్రబలుట కాకరమగునేమో యని తోఁచుచున్నది. అయినను దీనికిఁ బరిహారమును గ్రంథకర్తగారే తెలిపియున్నారు.

ఇట్లు గ్రంథకర్తగారు వ్రాసినవిషయములు బ్రహ్మవైవర్తపురాణమునుండి గైకొనఁబడినవని వారే వ్రాసియున్నారు.

కాని రాధాదేవియే పరదేవతగా యామె బృందావనమున నవతరించి బ్రహ్మచే శ్రీకృష్ణునకు వివాహము గావింపబడిన ముఖ్యవృత్తాంతము విష్ణుపురాణమున భాగవతము, మహాభారతము, హరివంశము మొదలగు ప్రసిద్ధపురాణములలో నేని యందును నేల చెప్పబడియుండలేదో కారణము తెలియరాకున్నది. ఈపురాణములలో రాధ యనుపేరే లేదు. గోలోకమొకటియున్నదని కాని యందు విష్ణునారాయణమూర్తుల కంటెను భిన్నమూర్తిధరుడగు శ్రీకృష్ణపరమాత్మ నివసించుచున్నాడనియు నాపురాణములలో గానంబడదు. అన్ని పురాణములును వ్యాసుడే వ్రాసియుండగా నిట్లు భేదములుగా వ్రాయనేల యనుసందియము లదంతయును గలుగగలవు. వానికి గ్రంథకర్తగారు "మాటభేదమే గాని యభిప్రాయభేదములు లేవు. ఒక్కొక్క పురాణమున నొక్కొక్కరీతిగా చెప్పబడును. స్వల్పసందేహములను బాటించినచో గాలము వ్యర్థము చేసినట్లగును గాన వానిని మానుకొనదగు" నని సమాధానము చెప్పియున్నాడు. (2-98)

ఈపట్టున నించుక విచారము సేయవలసియున్నది. బ్రహ్మవైవర్తపురాణమును నారదునకు సావర్ణి చెప్పినట్లును అందు గృష్ణునిమాహాత్మ్యము రథంతరకల్పవృత్తాంతములును బ్రహ్మవరాహచరిత్రములును జెప్పబడియున్నట్లును, మత్స్యపురాణము నుడువుచున్నది.

"రాథంతరస్య కల్పస్య వృత్తాంత మధికృత్య యత్
సావర్ణినా నారదాయ కృష్ణమాహాత్మ్య ముత్తమమ్

యత్ర బ్రహ్మవరాహస్య చరితం వర్ణ్యతే మునే
తదష్టాదశసాహస్రం బ్రహ్మవైవర్తముచ్యతే."
(మత్స్యపురాణము 53 వ అధ్యాయము.)

ఇపుడున్న బ్రహ్మవైవర్తపురాణములో రథంతరకల్ప వృత్తాంతములుగాని బ్రహ్మవరాహచరిత్రముగాని లేవు. అది యునుగాక యది సావర్ణిచే నారదునకు చెప్పబడినట్లును నీపు రాణములలోఁ గానఁబడదు. కావున నాటి బ్రహ్మవైవర్తపురాణ మిది కాదనియు నది నశించిపోయియుండవచ్చుననియు నిటీవల నెవఁడో యొక కేవలవిష్ణుమతాభిమాని యగు వంగదేశీయుఁడు శ్రీకృష్ణుని రాధాపతిని స్వకపోలకల్పితములఁ గావించి యతనిని రతిప్రియునిగా వర్ణించి యొక క్రొత్త బ్రహ్మవైవర్తమును వ్రాసెనుట స్పష్టమనియు ధీరేంద్రపాల్ అను బంగాళాదేశ పండితుఁడు "Sri Krishna, His Life and Teachings" అను నాంగ్లేయగ్రంథమునందుఁ బీఠికలో వ్రాసియున్నాఁడు. ఇంకను బురాణములంగూర్చి యతఁడు చర్చించియున్నాఁడుగాని వాని నంతయు నిచ్చట వ్రాయుట యనవసరము. అతఁడు సిద్ధాంతము చేసిన ముఖ్యాంశము లేవనఁగా: కృష్ణునిచరిత్రమును విస్తృతముగాఁ జెప్పునవి విష్ణుపురాణము, బ్రహ్మపురాణము, భాగవతము, బ్రహ్మవైవర్తము, భారతము, హరివంశము__అనునవి. వీనిలో వ్యాసుఁడు వ్రాసిన బ్రహ్మవైవర్తపురాణము నశించినది. ఇప్పు డుండునది నూత్నకల్పితము. వ్యాసకృతము భాగవతమని కొందఱును దేవీభాగవతమని కొందఱును వాదించుచున్నారు. విష్ణుపురాణము పుట్టిన యనేకశతాబ్దములకుఁ బిమ్మట భాగవ-

తము పుట్టినది బ్రహ్మపురాణమునందును విష్ణుపురాణమునందును కృష్ణునిచరిత్ర మొకరీతిగాఁ జెప్పఁబడినది. ఆ రెంటిలోను గల అధ్యాయము లక్షరభేదము లేక యొక్కటిగనే యున్నవి. విష్ణుపురాణము మహాభారతము హరివంశము లనునవియే కృష్ణునిచరిత్రమునకు ముఖ్యాధారములుగాఁ గైకొనఁదగినవి. భాగవతమును గొంతవఱకాధారముగా స్వీకరించవచ్చును. అని యావిద్వాంసుని యభిప్రాయము.

ఇట్లు పురాణములంగూర్చి పండితుల కభిప్రాయభేదము లున్నవని తెలిపితింగాని యావిషయమై యిటుల జర్చించుటకును కొనుట నాకనవసరము. చదువరుల కిష్టమున్నచో నితరగ్రంథములను బరిశీలించి నిశ్చయము చేసికొందురుగాక!

ఈ గ్రంథ మింత గొప్పదియగుటకు గారణములు కొన్ని తెలిపెద. ఇందు నానాపురాణవేత్తలగు గ్రంథకర్తగారిచేఁ బ్రసంగానుప్రసంగముగా ననేకము లగు నితిహాసములును గథలును వివరింపఁబడియున్నవి. అవి ముందు సూచింపఁ బడును. రాధాకృష్ణుల స్తుతులును నింకను బలుస్తోత్రములును నిందు మూలగ్రంథములగు సంస్కృతపురాణములనుండి యెత్తి పూర్ణముగా వ్రాయఁబడియున్నవి. పెక్కుచోటులలో భాగవతపురాణములోనుండి ప్రమాణశ్లోకము లుదహరించుటయేగాక గ్రంథకర్తగారు వానికి సరిగా బమ్మెరపోతనామాత్యుఁడువ్రాసిన యాంధ్రపద్యములను లిఖించి యంతటితో విడువక యాయాంధ్రపద్యములలోఁ గలసామ్యములను సంబంధమును విపులముగాఁ జర్చించియున్నారు. కొన్ని వాక్యములు నిర్దుష్టములు

లనిరి. కొన్నిచమత్కారవిలసితములై కరము రసవంతములై యొప్పారెడునని పోతన మహాకవిం బొగడిరి. పారిజాతాపహరణవృత్తాంతమును వ్రాయుచో నంది తిమ్మన విరచితమగు పారిజాతాపహరణమను కావ్యమునుండియు నేకపద్యముల నుదాహరించి కొన్నింటిని రసవంతములని గ్రహించియుం గొన్నిపట్టులలో నమ్మహాకవి చేసిన చారిత్రవర్ణన లుచితములు గావని నిరాకరించిరి. ఇట్లు పలుకారణములచే నీగ్రంథము చాల గొప్పది యయ్యెను.

ఈగ్రంథమునం దవాంతరకథలును నుపాఖ్యానములును ననేకములు చెప్పఁబడియున్నవి. ఉదాహరణము లొక కొన్ని చూపెద. తులసీశంఖచూడులవృత్తాంతము (1-147-123) యదువంశచరిత్రము (2-75-100) తుర్వసువంశచరిత్రము (2-101-107) యయాతివంశకథనము (2-75-107) కిలాతకుని వృత్తాంతము (3-75) ఏకాదశీవ్రతమాహాత్మ్యము (4-150); (5-139) స్వప్నఫలనిరూపణము (6-284) దుస్స్వప్నప్రాయశ్చిత్తములు (6-334) సత్పురుషధర్మములు, పతివ్రతాధర్మములు (6-350) గృహస్థగృహిణీశిష్యాదిధర్మములు (6-35) భక్ష్యాభక్ష్యవస్తునిర్ణయము (6-368) మొదలగునవి. ఈగ్రంథమునందుఁ జెప్పఁబడిన యొక్కొక్కకథనుండి లోకులు గ్రహింపవలసిన రహస్యసారాంశములను దెలియఁదగునీతులను సిద్ధాంతములను గ్రంథకర్తగారు విపులముగా వివరించియుండుట దీనియందలి గొప్పవిశేషము.

ఇం దనేకస్తుతులు పురాణములలో నున్నచందమున లిఖింపఁబడియున్నవి. ఇవి భక్తులు పారాయణము చేసికొనుట

కనుకూలములు గానుండును. ఉదాహరణములు (1) బ్రహ్మకృత శ్రీకృష్ణ స్తుతి (1-91-93) దేవకృత శ్రీకృష్ణస్తుతి (2-21-[illegible]) బ్రహ్మ కృత రాధాస్తుతి (1-95,97) 4,219 [illegible] హరి హరస్తుతి (10-137) మొదలగునవి.

ప్రథమప్రకరణమందు: [illegible] గోలోకవర్ణనము (1-73-75) రాసమండలవర్ణనము (1-75-77) గోపగోపీవర్ణనము (1-77-79) బృందావనవర్ణనము (1-79-80) రాధాదేవి[illegible] వర్ణనము (1-84-85) శ్రీకృష్ణమందిరవర్ణనము (1-85-90) రాధాకృష్ణులవివాహము (1-92-101) మొదలగునవి [illegible] ములై యపరిమితానందసంధాయకములై యుండును.

ఇందలి కొన్నివిషయములు చదువరుల కాశ్చర్యమును గలిగింపక మానవు. విరజ యను గోపికయందు కృష్ణుడు కామాసక్తుడై యామెతో క్రీడించు [illegible] పురిని సామాన్యవనితవలె మోహించెనట. (1-1[illegible]) "లక్ష్మియు గంగయు సరస్వతియు శ్రీహరికి భార్యలు". (1-117) వారు ముగ్గురు రోషావేశములతో [illegible] గలహించుచు: తిట్టుకొని శపించుకొనిరట. (1-11[illegible]) మొద లగునవి.

ఈకాలమున ననేకు లాస్తికులు [illegible] మతమవలంబించి మతాభిమానగ్రస్తులై తమతమ [illegible] మతములకంటె శ్రేష్ఠమనియు: దక్కినమతములు [illegible] నింద్యములనియు: దాము చెప్పెడు దేవతయే సర్వశ్రేష్ఠుడనియు నితరదేవతలు మనపురాణాదులలో జెప్పబడియున్నను [illegible]

స్యులు కారనియు వారినుపాసించినచో ముక్తిలభింపదనియుఁ బరిపరివిధములఁ వాదించుచు దూషించుచుండుట ప్రసిద్ధమే. కొందఱు విష్ణుభక్తుల మనుకొనువారు విష్ణువే పరదైవ మనియు, లక్ష్మియే పరదేవతయనియు వారిని సేవింపనిమూఢుల మనుజులకు సద్గతిలేదనియు శంకరాదులకు గొలువఁగాదనియు వారిని సేవించిన లాభములేదనియు లోకులకు బోధింతురు. మఱికొందఱు శివుఁడే పరదైవమనియుఁ బార్వతీదేవియే పర దేవతయనియు వారలే సకలజనోపాస్యులనియు భుక్తిముక్తి దాయకులనియుఁ బలుకుచు వీనికిఁ బురాణప్రమాణముల నుదాహరించుచు సిద్ధాంతముసేయుదురు. కొందఱు శక్తియే జగత్కారణంబనియు బ్రహ్మ విష్ణు రుద్రులు శక్తికల్పితమూర్తులనియు శక్తియే యుపాసింప నర్హులనియు సకలాభీష్టములును జనులకు శక్తియే యొసంగనోపుననియు వీనికిఁ బురాణ ప్రమాణోదాహరణములు సూపుచు వాదింతురు. మఱికొందఱాదిత్యుఁడే యుపాస్యుఁడనియు నితరులు గణాధిపతియే యనియు వచింతురు. ఇవ్విధంబున నాయామతములవారు తమ తమమతములే యుత్తమములని పలుకుటయె కాక యితరమతములను విచ్చలవిడి దూషించుచు లోకులను దమకు వశులనుగాఁజేయఁ బ్రయత్నింతురు. ఇట్లుచేయుట సరికాదనియు నిట్టివారు వచించుమాటలు విశ్వాసార్హములు కావనియు శివుఁడు విష్ణువు, శక్తి మొదలగు నన్నిమూర్తులును బరదేవతాస్వరూపములే యనియు, నేమూర్తిని నుపాసించినను బరమేశ్వరునిఁ గొల్చుటయే యగుననియు నీమూర్తులలో భేదబుద్ధిపాటించుటయు నొకటి హెచ్చు మఱియొకటి తక్కువ

యని భావించుచున్నారు: కేవల మజ్ఞానకల్పితమగు [illegible] మూర్తిని నుపాసించుచు నా రీతిగ మూర్తిపూజ [illegible] చుట పాపహేతువనియు నట్టివారిని [illegible] రనియు నీగ్రంథమునందు గ్రంథకర్తగారు [illegible] వ్యాసించియున్నారు. ఇవి సామాన్యజనులకు గల్గు దేహము లను నజ్ఞానములను దొలఁగించుటకు [illegible] సందేహము లేదు. ఈ విషయమును సత్య [illegible] వ్రాయుటను గ్రంథకర్తగారి గ్రంథాశయ [illegible] చున్నది. కావుననే పురుష ప్రబోధమును [illegible] విషయము జనులకు తెల్లగా బట్టబయలు [illegible] దీని ననేకవాక్యములు గ్రంథకర్తగారు వ్రాసియున్నారు. ఇది జనులకు వారొనర్చిన పరమోపకారమని [illegible] యున్నది. కాని యీ విషయములను బట్టి [illegible] ఖండనము సేయునపుడు గ్రంథకర్తగారి [illegible] పదములుగా నోపవని తెలుగు.

శ్రీకృష్ణునియవతారంబువలనను నతనిచేసిన కృత్యములవలనను మన మెఱుంగఁదగినముఖ్యాంశములు సంగ్రహముగా నిరూపింపఁబడుచున్నవి. భగవంతుఁడగు విష్ణువు దుష్టనిగ్రహశిష్ట పాలనధర్మస్థాపనములు చేయుటకై శ్రీకృష్ణరూపంబున భూమిపై నవతరించెను.

అతఁడు కావించినయతిమానుషకార్యములవలన శ్రీకృష్ణుఁడు భగవంతుఁడనుటకు సందేహము లేదు. దేవకీదేవిగర్భమునుండి యతఁ డావిర్భవించినపుడు చతుర్భుజుండును శంఖ

చక్రగదాద్యాయుధధరుండును శ్రీవత్సలాంఛనుండును గౌస్తు
భమణివిలసితకంఠుండును బీతాంబరధారియును నై మహార్ఘ్యకిరీట
విరాజమానుండును జలధరశ్యామసుందరుండును నై పుట్టెను.
పసిబాలుండుగా నున్నప్పుడే పూతన యను రాక్షసిని జనుంబ్రాలు
ద్రావు నెపంబునం జంపెను. శకటాసురతృణావర్తముఖ
దైత్యులం బరిమార్చెను. మన్ను దినెనని యశోద యదలింప
నేను దినలేదమ్మా చూడు మని నోరుదెఱచి చూపి సర్వప్ర
పంచంబులును దనయందున్నవని విశ్వరూపంబుం గాన్పించె.
యమళార్జునభంజనము గావించె. వత్సాసురబకాఘాసురులం
గూలిచె. అప్పుడతని కైదేండ్లప్రాయము. *

పరీక్షార్థము బ్రహ్మ గోవత్సములను గోపకులను నంత
ర్ధానము చేసినం గృష్ణుండు తనమహిమచేం దానే గోవత్సగోప
కులరూపు దాల్చి యొక్కండే క్రీడించిన విరించి నివ్వెఱ
పడి వాని విడిచిపుచ్చి యద్దేవుని వినుతించెననియు. యమునా
నదిమడువున నివసించు జనులకు మహాభయంకరుండగు కాళి
యసర్పంబును మర్దించెను. గోగోపకులను గార్చిచ్చుబ్రమ్ము

---

* ఏతత్కౌమారకం కర్మ హరేరాత్మాహిమోక్షణం, మృత్యోః పౌగండకే బాలాదృష్ట్వోచుర్విస్మితా వ్రజే. అయిదుసంవత్సరములవఱకుం గౌమారమనియు, నదిమొదలు పదియేండ్లవఱకుం బౌగండమనియు నావలం బదియేనుసంవత్సరములవఱకుం గైశోరమనియు దానికిం బిదప యౌవనమనియుం జెప్పంబడును.

దీనికిం బ్రమాణము:—కౌమారం పంచమాబ్దాంతం పౌగండం దశమావధి, కైశోరమాపంచదశాద్యౌవనంతు తతః పరం. అని యీవిషయము మఱువక మనములో నుంచందగినది.

కొనిన నాదావాగ్నిని మ్రింగి వానలను [illegible] కృష్ణ డింద్రునకుఁ గ్రతువులు సేయవలదని గోపాలురకు [illegible] నింద్రుఁడు వారిపైఁ గాలాంబువంబులు [illegible] గురియించిన గోవర్ధనగిరిం దనచేతను [illegible] బులు దానిక్రింద గోపాలురను గోవులను నుంచుకొని [illegible] గాపాడెను. అప్పు డతనికేడేండ్ల వయస్సు * [illegible] ద్రాత్రియందుఁ గృష్ణుఁడు గానము చేయ [illegible] రాఁగా వారితో రాసక్రీడలు గావించె. (దీనిని గూర్చి [illegible] కొంత చర్చింపఁబడును.) పిదప [illegible] చాణూరముష్టికులను జంపి లోకంబు [illegible] తజ్జనకుండగు నుగ్రసేనుని రాజ్య[illegible] జేసి. పిదప [illegible] నము చేసికొని కాశికిఁ జని సాందీపనుఁ డను [illegible] యొద్ద శిష్యత్వంబు వహించి యతనిని [illegible] నతనివలన నఱువదినాలుగు దినములలో [illegible] లను నుపనిషత్తులను ధనుర్వేదంబును [illegible] శుక్రరాజనీతులును నన్నింటిని నేర్చెను.

---

* "కృష్ణస్తు సప్తమే [illegible] శంకాప్రజనాధతవాత్మజే." అని భాగవతము [illegible] 11 అధ్యా యము 26.

* అప్పుడును కృష్ణబలరాములు బాలురే. [illegible] హాయనములు. "బాలావయం [illegible]"

కృష్ణ [illegible] సారసర్వాంగా [illegible] రాంగా కిశోరా నాత్యయౌవనా." [illegible] 10 అధ్యాయము 13.

ఇంతవఱకును కౌమారపౌగండకేళీచర్యలు వివరింపఁబడియె. ఇఁకఁ గృష్ణునియౌవనచరిత్రము చెప్పంబడు. ఇవి విష్ణుపురాణహరివంశభాగవతములలోఁ జెప్పఁబడినవి.

సంప్రాప్తయౌవనుండై కృష్ణుఁడు జరాసంధునితో యుద్ధముచేసి యోడించి కాలయవనునితో నెదిరి పోరి ముచుకుందునిచే వానిని భస్మముగావింపించి ముచుకుందునకు సద్గతి యొసంగె. ద్వారకాపురి నిర్మించి దానికిఁ బ్రభువయ్యె. పిదప రుక్మితోఁ బోరాడి జయించి రుక్మిణీదేవిం బరిణయమయ్యె. సత్రాజిత్తునిదైన శ్యమంతకమణిని నతనిసోదరుం డగు ప్రసేనుఁడు ధరించి కాననంబున వేఁటకుఁబోవ నొకసింహము వానిఁ జంపిన జాంబవంతుఁ డామణిం గొనిపోయి తనగుహలోనున్న తనకొమరిత జాంబవతి యనుకన్నియకుఁ గ్రీడార్థ మొసంగెఁ. గృష్ణుఁ డామణి నపహరించెనని లోకాపవాదంబు వచ్చిన నతండు జాంబవంతునితో ముష్టియుద్ధముచేసి జయించి యతనివలన శ్యమంతకమణిని దత్తనయయగు నాసీమంతినీమణిని గైకొనివచ్చి యమ్మణిని సత్రాజిత్తునకిచ్చెను అతఁడు నిజపుత్త్రియగుసత్యభామను నామణిని గృష్ణున కిచ్చిన నతఁడు క్రమ్మఱ నమ్మణిని నతనికే యొసఁగె. మఱియుఁ గృష్ణుఁడు కాళింది మిత్త్రవింద, సుదంత, భద్ర, లక్షణ యనునారీరత్నములం బరిణయమయ్యె. సత్యభామాసమేతుండై నరకాసురుని వధించె. బలవర్వితుండగు బాణాసురుని నిర్జించె. పౌండ్రకవాసుదేవుని యమసదనంబున కనిచె. నృగుమహారాజు శాపంబుమాన్చె. తనసహాధ్యాయుండును బరమదరిద్రుఁడును నగుకుచేలుని దారిద్ర్యంబును సంకల్పమాత్రమునఁ దొలఁగించి యతని కభిమతసంపదలనిచ్చె.

ఇంకను గృష్ణుని ప్రశస్తము [illegible] చున్నవి. ఈచరిత్రములను మహాభాగవతము [illegible] తనమేనత్తకొడుకులగు పాండవులతోఁ గలిసి [illegible] ములఁ దోడ్పాటుగావించెను. ధర్మరాజు చేసిన [illegible] యాగమునకుఁ దోడ్పాటు గావించుటగాని [illegible] భుని వధింపఁజేసి యతని [illegible] పించి యజ్ఞమహాయాగంబు జరగుచున్న [illegible] పించిన శిశుపాలుంజంపి యజ్ఞ [illegible] జేసె. సాళ్వదంతవక్త్రుల నంతను [illegible] సనాదులు మానభంగముగావించుటనిన [illegible] బును రక్షించె.

పాండవకౌరవులను సంధి గావించుటకై [illegible] ధనాదులతనిం జెఱపట్టఁ బ్రయత్నింప [illegible] తాను సర్వేశ్వరుండగుట వారికి దెల్పె. [illegible] జరగినభారతరణమునందు ధర్మపరులగు [illegible] సహాయుఁడై యర్జునునకు సారథ్యంబు [illegible] బొనగూర్చె. గర్భస్థుండగు పరీక్షిత్తుని [illegible] స్త్రంబు దహింపఁజొచ్చినయాని [illegible] భరతకులంబును భూమిపై నిలిపెను.

ఇవన్నియు నిటులుండ రణరంగంబున నర్జునుండు నిజ బంధుమిత్రజనంబులఁ జంప శంకించి నిర్వేదము [illegible] గృష్ణుం డతనికిఁ దత్త్వోపదేశంబుచేసి యతని [illegible] ష్యముఁ బాపె. అమ్మహోపదేశమే భగవద్గీత. గీతలందుబడి

సుప్రసిద్ధమై సకలజనోపాదేయమై యున్నాఁడు. భగవద్గీత సకలోపనిషత్సారమై సకలతత్త్వబోధకమై యున్నది. దానిఁ జదివి యందుఁ జెప్పఁబడినధర్మముల నాచరించువారు ఐహికపారసౌఖ్యములఁ జెందుదురనుటకు సందియము లేదు. దానింబోలిన పరమోపదేశ మతనికిఁ బిదప నింతవఱకు మఱొకటి పుట్టి లేదు. దాని గ్రంథకర్తగారే వివరించుటచే నే నిప్పుడు తెలుపుట యవసరము కాదని విరమించితి. అందుఁ గర్మయోగము, భక్తియోగము, జ్ఞానయోగము, అను నీమూఁడు యోగముల చందము విస్తరముగా వివరింపఁబడినది. అందుఁ దెలుపఁబడని ధర్మములును తత్త్వములును నెందును లేవు. మనదేశము నందలి యితరగ్రంథములన్నియు నశించినను భగవద్గీతాశాస్త్ర మొకటియున్నం జాలు. దీనిని మనదేశప్రజను లేకాక యూరోపు అమెరికా-చైనా మొదలగు సకలదేశములజనులును నత్యాదరముతోఁ బఠింతురు. లోకమున భగవద్గీత కున్నంత గౌరవము మఱియే గ్రంథమునకును లేదు. ఇది సాధారణముగా లోకమునందలి యన్నిభాషలలోను బరివర్తనము గావింపఁబడినది. దీనికి వ్రాయఁబడియుండు వ్యాఖ్యానము లనేకములు. దీనింగూర్చి పండితులు చేసిన యుపన్యాసము లనంతములు. ఇట్టి మహనీయోపదేశమును శాశ్వతముగా జనులకుఁ గావించిన శ్రీకృష్ణుని పరమకారుణ్యమును గొనియాడఁదరమే.

పైకనిన యతనిచర్య లతిమానుషములని తెల్లము కాఁగలవు. ఈశ్వరుఁడు కాకున్నచోఁ బసిబాలుఁ డట్టికార్యములఁ జేయఁజాలునా? ఈసంగ్రహచారిత్రమే కృష్ణునిమాహాత్మ్యమును నతఁడు భగవంతుఁడే యగుటను దేటపడ నెఱిం

గింపనోపు. ఇంకను నద్దేవుని మాహాత్మ్యంబు [illegible] దెలియఁగోరువా రీగ్రంథమును సాంతముగాఁ జదువ [illegible] ఆభగవంతుని మహిమం బప్రమేయంబనియు [illegible] పాస్యుఁడనియు భక్తులను [illegible] వారు నెఱింగి యతనిం గొలుచుటను [illegible] సకలదేవతామూర్తులును భిన్నములుగాఁ [illegible] బరమార్థదృష్టిని నొక్కటే యని భావించి [illegible] సేయక యందఱియెడల సోదరభావంబుఁ బూని [illegible] లోకసేవయు లోకహితంబును [illegible] వ్రతపరాయణులై కామక్రోధాసూయాలోభాదులను [illegible] సాధువర్తనులై నిజవర్ణాశ్రమధర్మంబులను [illegible] యీశ్వరార్పణబుద్ధితోఁ జేయుచు [illegible] వలయుననుటయే మనగ్రంథకర్తగారి [illegible] వ్రాయుటకు ముఖ్యోద్దేశముగాఁ దెలియుచున్నది.

శ్రీకృష్ణుని యొకటి రెండు [illegible] యించుక ప్రస్తావింపవలసియున్నది. [illegible] బుల స్నానమాడుచుండిన గోపికల వస్త్రంబుల [illegible] సిగ్గులు విడిపించుట యొకటి. శరద్రాత్రులందు గోపికలతో రాసక్రీడ మున్నగునవి సలుపుట యొకటి.

వస్త్రాపహరణముం [illegible] మును పే జరగినవృత్తాంతము. గోవర్ధనగిరి [illegible] దేడేండ్లబాలుఁడని మున్నే తెలుపఁబడియెఁగదా! [illegible] జిన్నవయసుననే వస్త్రాపహరణము జరిగినది. [illegible]

నికిఁ గాముని కారము లుండుననుట యసంగతముగదా వస్త్రములులేక దిగంబరలై గోపికలు స్నానము చేయుచుండిరి. అది దుష్టకార్యము. పాపహేతువు. ఆపాపమునకుఁ బ్రాయశ్చిత్తముగా వారిచే భగవంతుండగు తనను హస్తయుగళంబుల శిరంబులపైఁ దాల్చి మ్రొక్కఁజేసె. ఇది దోషమగునఁ జెల్లునే?

రాసక్రీడంగూర్చి= రాసక్రీడ యనఁగా హాల్లీసకము. హాల్లీసకమున కర్థము మున్నె తెలుపఁబడియె. హరివంశము నందు హాల్లీసక మనియే చెప్పఁబడియున్నది. కృష్ణుఁ డొక గోపికహస్తమును బట్టుకొని వేఱొకయంగనామణి చేతిని దాను బట్టి యాచేతిలోఁ దొలియంగనహస్తమును బట్టియిచ్చి యిట్టు లొక్కొక్కరిచేతిని దొల్లిటివనితకరంబునఁ బట్టియిచ్చుచు వలయాకారముగా నర్తనము చేయుట. అందఱు సుందరులును నరవిందనయనకరంబుఁ బట్టినట్లు సుఖంబందిరి. ఇద్దఱు సుదతు యలనడుమ నొక్కొక్కకృష్ణుఁ డుండునట్లు వనితలెందఱు గలరో యన్నిరూపులు తానుధరించి యన్యోన్యకరంబులు పట్టుకొని వలయాకారము నృత్యము సేయుట యని మఱి యొకపక్షము ఇట్లు నృత్యము చేయుచుఁ గృష్ణుఁడు కైశోర వయస్సును మన్నించుచు గోపరమణులతో రమించె నని విష్ణు పురాణము నుడువుచున్నది.

"తావార్యమాణాః పతిభిః పితృభిర్భ్రాతృభిస్తథా,
కృష్ణం గోపాంగనా రాత్రౌ రమయంతి రతిప్రియాః.

సోఽపి కైశోరకవయో మానయన్ మధుసూదనః,
రేమే తాభిరమేయాత్మా క్షపాసు క్షపితాహితః.
తద్భర్తృషు తథా తాసు సర్వభూతేషు చేశ్వరః,
ఆత్మస్వరూపరూపోఽసౌ వ్యాప్య వాయురివ స్థితః." అని.

(విష్ణుపురాణము. అంశము 5 అధ్యాయము 11.)

ఇచట 'కైశోరకం' అనగా "గోపాలకన్యా వయో మానయన్, తదవస్థోచితా లీలా అనుసృత్యేత్యర్థః" అని శ్రీధర స్వామి వ్యాఖ్యానము చేసియున్నాడు. కృష్ణుని కప్పుడు పదు నొకండు సంవత్సరములు. అట్టి బాలుడగు కృష్ణుడు గోప కాంతలతో క్రీడించుట వాయువువలె సర్వవ్యాపకుడై సర్వ భూతములయందును భగవంతుడు నివసించుట చేతను సకలపాపరహితుడగుట చేతను దోషము కాదని పరా శరుడు మైత్రేయునికి చెప్పెను.

ఈయర్థమునే భాగవతము సూచించుచున్నది.

"గోపీనాం తత్పతీనాం చ సర్వేషామేవ దేహినాం,
యోఽన్తశ్చరతి సోఽధ్యక్షః క్రీడనేనేహ దేహభాక్."

(భాగవతము-స్కంధము 10 అధ్యాయము 33.)

సామాన్య మానవుడగునేని పసిబాలుడగువాడు అందఱు గోపకాంతలతో రతిక్రీడలు సలుప సాధ్యమా! అందఱును నానందపరవశలైరని పురాణము వర్ణించుచున్నది. కృష్ణుడు భగవంతుడును సర్వాంతర్యామియు నగు

టచే నందఱు యువతులతోడను రతిక్రీడలు సలిపినట్లును వారల నానందపరవశలఁ గావించినట్లును వారికిఁ దోడఁజేసి వారిని దృప్తిపఱచెనని తెలియవలయు. అట్టి లీల గుఱుతుఁగాక కృష్ణుఁడు జారుఁడని నిందింతురు కాని యది సరికాదు.

కృత్వా తావంత మాత్మానం యావతీర్గోపయోషితః,
రరామ భగవాంస్తాభి రాత్మారామోపి లీలయా.

(అని భాగవతము స్కంధము 10 అధ్యాయము 33)

అనఁగా నాత్మారాముఁడైనను కృష్ణుఁడు గోపకాంతలతో లీలచేఁ గ్రీడించెనని యర్థము. దీనిచేఁ గృష్ణుని రతిక్రీడలు వాస్తవములు కావనియు లీలలే యనియుఁ దెలియవలయు. తొల్లి యాగోపికలందఱు నందగోపసుతుం డగు కృష్ణుఁడు తమకుఁ బతినిగాఁ జేయుము తల్లీ యని పార్వతీదేవిని బ్రార్థించుటచే నద్దేవివరంబున వారికిఁ గృష్ణుఁడు పతియగు నట్లు లీల కావించెను.

"కాత్యాయని మహాదేవి మహాయోగిన్యధీశ్వరి,
నందగోప సుతం దేవి పతింమే కురు తేనమః."

అని యొక్కొక్కగోపికయుఁ బ్రార్థించెను.

పైకనినరీతిని కృష్ణుఁడు దుష్టశిక్షణశిష్టరక్షణధర్మసంస్థాపనము లొనర్చి నిజావతారకార్యంబులను సమగ్రముగా నెఱవేర్చి మనుష్యశరీరంబును విడిచి కృతకృత్యుఁ డయ్యెను.

శ్రీకృష్ణునిదివ్యచరిత్రములను నప్రమేయమహిమములను ననేకోపాఖ్యానయుతములుగా వివరించి యాంధ్రులకు

మేలు కావించిన శ్రీజనమంచి శే[illegible]గారి [illegible]
నిర్మాణకార్యము శ్లాఘాపాత్ర[illegible] [illegible]. [illegible]
బఠించుచుండ ద[illegible] [illegible]!

తిరుపతి
1930-వ సం.
ఏప్రిలునెల.

నాగప్పగారి సుబ్రహ్మణ్యము.

శ్రీః.

శ్రీకృష్ణావతారతత్త్వము.

పండ్రెండవప్రకరణము.

శ్లో. చాపల్యసీమ చపలానుభవైకసీమ
చాతుర్యసీమ చతురాననశిల్పసీమ
సౌరభ్యసీమ సకలాద్భుతకేళిసీమ
సౌభాగ్యసీమ తదిదం వ్రజభాగ్యసీమ. ౧౦

మృదుక్వణన్నూపురమంథరేణ
బాలేన పాదాంబుజపల్లవేన
అనుక్వణన్మంజులవేణుగీత
మాయాతి మే జీవితమాత్తకేళి. ౧౧

సోఽయం విలాసమురళీనినదామృతేన
సించన్నుదంచితమిదం మమ కర్ణయుగ్మమ్
ఆయాతి మే నయనబంధు రనన్యబంధు
రానందకందళితకేళికటాక్షలక్ష్యః. ౧౨

దూరాద్విలోకయతి వారణఖేలగామీ
ధారాకటాక్షభరితేన విలోచనేన
ఆరాదుపైతి హృదయంగమవేణునాద
వేణీదుఘేన దశనావరణేన దేవః. ౧౩

కృష్ణానమేతత్పునరుక్తశోభ
ముష్ణేతరాంశోరుదయం ముఖేందోః
తృష్ణాంబురాశిం ద్విగుణీకరోతి
కృష్ణాహ్వయం కించన జీవితం మే. ౮౩

ఆచిన్వానమహన్యహన్యహని సాకారాగ విహారక్రమా
నారుంధానమరుంధతీహృదయమప్యార్ద్రస్మితాస్యశ్రియా
ఆతన్వానమనన్యజన్మనయనశ్లాఘ్యామనర్ఘ్యాం దశా
మానందం వ్రజసుందరీస్తనతటీసామ్రాజ్యముజ్జృంభతే.

మధురం మధురం వపురస్య విభో
ర్మధురం మధురం వదనం మధురం
మధుగంధి మృదుస్మితమేతదహో
మధురం మధురం మధురం మధురమ్. ౯౧

మందారమూలే మదనాభిరామం
బింబాధరాపూరితవేణునాదం
గోగోపగోపీజనమధ్యసంస్థం
గోపం భజే గోకులపూర్ణచంద్రమ్. ౧౦౦

(శ్రీకృష్ణకర్ణామృతము. ౧. ఆ.)

అనవరతవనజనయనమృదుపంకజమరందాస్వాదనేందిందిరాయమాణహృదయులారా! నిర్మలచిత్తులారా! శ్రీకృష్ణావతారతత్త్వమునందుఁ బదునొకండవదగు ప్రకరణమును బఠించితిరి. దానియందు శ్రీకృష్ణపరమాత్మ భక్తుఁడగు నర్జునున కుపదేశించిన గీతోపనిషత్తులు లోనగువిషయములఁ జదివియుండుటంజేసి యపరిమితానందసంతృప్తుల నొందియేయుండురు. భగవదుపదేశము లనుపమానములు. అందుఁ గొన్నింటికి వేదము

లని పేరు. కొన్నింటి కుపనిషత్తులని పేరు. వాని భక్తిమీాఱఁ బఠించినఁ గలుగునానందము మఱి దేనినుండి కలుగును? కలుగునన్నచో నది పరిహాసాస్పదమే యగును. పరమార్థోపదేశమను నామధేయమీా ప్రకరణమునకు మిక్కిలితగియే యున్నది. ఒక్కగీతోపదేశము చాలదా. సకల వేదసారమని దానిం జెప్పనొప్పునుగదా. శ్రీకృష్ణావతారఫలమనఁగా గీతోపదేశమే. కలియుగమున విశేషించి యాయుపదేశానుసారము ప్రవర్తింప వలసియుండును. తక్కుంగలయుగములయందు వేదసారమును గ్రహింపఁగలవారు పెక్కండ్రుందురు. కలియుగమున నట్టివారరుదు. కావుననే భగవంతుఁ డీకాలపుమానవులకుఁ దగినోపాయము చూపఁబూని గీతాశాస్త్రము నుపదేశించెను. అందుఁ బ్రధానముగా నాలుగువర్ణములవారికిం దగినకర్మముల నుపదేశించెను. కర్మమార్గమే ప్రధానమని గీతాశాస్త్రము బోధించెడిని. కర్మభ్రష్టులకు జ్ఞాన మలవడుట యన శశవిషాణమే. శుకాదులు జన్మతః జ్ఞానులగుటకుం గారణమేమని కొందఱు ప్రశ్నింతురు. జన్మాంతరములఁ జక్కనికర్మముల భగవదర్పణముగ నొనరించి దానిఫల మీాజన్మమున సులభముగాఁ గాంచిరనియే చెప్పవలయును. ఈసిద్ధాంతము

"అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్."

అను ప్రమాణమునకు ఫలమే. జన్మములే లేవనువాదుకలరు. వారికిఁ బుణ్యపాపములే లేవని చెప్పవలయును. వారినట్టి దనవలసియుండును. అట్టిమూర్ఖులను సమాధానము చెప్పఁబూనక యూరకుండుటయే సముచితమార్గము.

గీతోపదేశానంతర మర్జునుఁడుసమరము చేయఁబూనెను. ఒక్క డెప్పరమాతనికిం గలుగ శ్రీకృష్ణుఁ డర్జునుం దోడ్కొని స్వప్నమునఁ గైలాసమున కరిగి శంకరునిచేఁ బాశుపతాస్త్రము నిప్పించెను. ఈకథం గాంచి శ్రీహరికంటె శంకరుం డుత్కృష్టుఁ డందురు. వారికి దేవతాసమత్వజ్ఞాన మింక నలవడుట లేదనుట కంటె మఱొకమాట చెప్పనక్కఱలేదు. అశ్వత్థామ సంరంభము మదికిఁ దోఁపఁగా శ్రీకృష్ణుఁడు పాండవులం దోడుకొని వేఱొక తావునకుంబోయినకథ యతివిచిత్రము. అది యొక్కటియే యామహాత్మునకుఁ గలసర్వజ్ఞత్వమును బోధించెడిని. వేఱొక్క యుదాహరణ మేమికావలయును? ధర్మరాజు నభిషిక్తుం జేసిన పిదప భీష్ముండు తన్ను వినుతించుచుండఁ దా నాతనియెదుట నుండెను. అనఁగా మన స్సందు లగ్నముగునట్లు లొనరించెను. ఇదియే భగవంతుని భక్తపరాధీనతను వెల్లడించును. ఈమొద లగుకథ లాప్రకరణమునం గలవు. దానిం జక్కఁగా బఠించిన మీకాపరాత్పరునందు దృఢభక్తి కలిగియుండక మానదని నమ్మెదను.

మహాశయులారా! ఈపండ్రెండవప్రకరణమున బహుళ విచిత్రవిషయరత్నములుగల శ్రీకృష్ణకథలఁబఠింపఁగలరు. శాప కారణమున నూఱువత్సరములు రాధామాధవులకుఁ గలిగిన వియోగము పూర్ణముకాఁగా మరల వారిద్దఱు కలిసికొందురు. ఈలోకమునఁ దాఁ జేయందగుకార్యములు నితరులమూలమున జేయింపఁదగినకార్యములు పూర్తిచేయును. అశ్వమేధమహాధ్వరము ధర్మరాజుచేఁ జేయించును. ఇట్టి వెన్నియో చరిత్రము లీప్రకరణమున నలరారును. గోలోకమున భగవంతునకు

శ్రీరాధాదేవికిని బట్టాభిషేకమును సాగును. కావున నీప్రకరణమును జక్కఁ బఠింపవలయును.

భగవంతునికథలు పఠించినంతమాత్రమున, వినినంతమాత్రమున నెక్కుడు లాభము కలుగ దనవచ్చును. ఆరీతిగా భగవంతు నారాధింపవలయును భగవదుక్తప్రకారము చేయవలయును. అట్లు గావింపక కేవల శ్రవణపఠనములు చేసిన నెక్కువ లాభము లేదనవచ్చును. శ్రవణపఠనములను గూడ జేయనివారలకంటె వీ రుత్తము లనుట నిర్వివాదాంశము. ఈకృషి జన్మాంతరమునకైనఁ బనికిరాదా యన్నఁ బనికిరా దనరాదు. ఏది యెట్లున్నను దాఁ బఠించినవిషయము సత్యమయమేయైన నాచరణమునకుఁ దెచ్చుకొన్నవాఁడే కృతార్థుఁ డగును. కావున భగవద్గాథలం బఠించి యెవ్వరేఁ బఠించుచుండఁగా విని యందు గ్రహించినంతలో నలవుపడినంతదనుక నాచరించుట మేలని యిందలిసారము. ఈవిషయమునే శ్రీకృష్ణపరమాత్మ

శ్లో. "చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున,
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ. ౧౬
తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే,
ప్రియోహి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః.
ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్,
ఆస్థితస్సహి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిం.
బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే,
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః." ౧౯
(గీతా ౭ అధ్యా.)

అని యర్జునున కుపదేశించెను. జ్ఞాని నిత్యయుక్తుఁ డగును. కావున దక్కుంగలవారలకంటె నా కత్యంతప్రియుఁ డనియెఁ గదా. శ్రవణసంకీర్తనాదులను బహుజన్మములందుఁజేసి క్రమ క్రమముగా భక్తుఁడై వాసుదేవునికంటె వేఱగునది యేదియు లేదని తలంచుచు నన్నుఁగా నెల్లతావుల నన్నే కనుఁగొనుచు నుండుజ్ఞాని నన్నుఁ జేరుననికదా పైయుపదేశతాత్పర్యము. అట్టిమహాత్ముఁడు దుర్లభుఁ డనియు హరి చెప్పెను. ఈయుప దేశము పైన వ్రాసిననాభావమును దృఢపఱచుచున్నది. కావున భగవదారాధనము ముఖ్యమని తేలెడిని. యజ్ఞములు లోనగు వానికంటె భగవద్గుణకీర్తనము, తత్కథాశ్రవణము, సర్వభూత సమత్వము, సర్వత్ర శ్రీకృష్ణమూర్తినే కనుఁగొనుట, పరమత సహిష్ణుత, సర్వదేవతాసమత అను నీమొదలగునవి భగవదా రాధనరూపములే. ఇవన్నియు జ్ఞానికి సులభములు. ఏదేవతను బూజించినను శ్రీపరాత్పరునే పూజించినట్లు భావింపవలయును. ఆపూజయే ఫలము నీఁజాలును. భగవద్గీతాపారాయణఫల మనఁగా నదియే. గీతానుసారము ప్రవర్తించిన భేదబుద్ధి నశిం చును. సర్వకర్మఫల మదియే యని మన మెఱుంగవలయును. సత్కార్యానుష్ఠానము మనోమాలిన్యము నడంచి భగవద్విషయక జ్ఞానము నిచ్చును. దాన ముక్తి కలుగును. అట్టిభగవత్కథల నింకఁ జదువుదము.

ఈప్రకరణమున శ్రీకృష్ణపరమాత్మ భూలోకమునఁ దాఁజేయఁదగుపనులం గావించి యితరులమూలమునఁ జేయింపఁ దగుకార్యములఁ జేయించి శాపవిముక్తినొందిన రాధికంగూడి కొంతకాల ముండితనపరివారముంగూడిగోలోకమున కరుగును.

అట్టి యపూర్వగాథల మనము చక్కఁగాఁ బఠింప వలయును. సావధానులరై యాకార్యమునకుం గడంగుఁడు. అందుఁ దొలుత శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు భక్తాగ్రేసరుఁడగు భీష్ముని మూలమున సకలధర్మముల నుపదేశింపఁజేసి ద్వాగపతి కగుగును. ఆభాగము ముందుగాఁ జదువవలయును. అవలివృత్తాంత మరయుదము.

శ్రీకృష్ణునాజ్ఞచే భీష్ముఁడు ధర్మజున కుపదేశించిన సకలధర్మసంగ్రహము.

శ్రీకృష్ణమూర్తి ధర్మజునకు ధర్మము లుపదేశింపుమని యాజ్ఞాపించి భీష్మునకు శరతాపాదులు లేకయుండ ననుగ్రహించెను. భగవంతునానతిం గైకొని నాతెలియుధర్మము లుపదేశింతు నని గాంగేయుఁ డంగీకరించెను. నాఁడస్తమయసమయ మైనందున మఱుదినము వత్తుమని యెల్లరుఁబోయిరి. ధర్మరాజు సపరివారుఁడై శ్రీకృష్ణుని బ్రార్థించి తోడుకొని గాంగేయునంతికమునకుం బోయెను. మహర్షులెల్ల నరుదెంచిరి. నారదాదులు భగవద్దర్శనము భక్తవర్యదర్శనముఁ గోరి యరుదెంచిరి. ధర్మముల వినఁ గుతూహలులై యుండిరి. నారదముని యెల్లరు వినుచుండఁగా గాంగేయుఁడు మహాత్ముఁడగుట లోకాంతరగతుఁ డగుటకు ముందే సకలధర్మములు వినవలయును. సకలసంశయములను దీర్చుకొనవలయును. అని హెచ్చరింప గాంగేయు నెవని ప్రశ్నింపవలయునో యని యొండొరుల మొగంబులు చూచుచుండ ధర్మనందనుఁడు భగవంతున కిట్లువిన్నవించెను. మహాత్మా! నీవుదక్క గాంగేయునితో సల్లాపము చేయ నర్హు లెవరుగలరు? ధర్మవేత్తలకు గురుఁడవు నీవేకదా. కావునఁ బ్రశ్నింపనంగీకరిం

వుము. అనఁగా శ్రీకృష్ణుఁడు శారీరమానసకుశల ప్రశ్నంబు చేయఁగాగాంగేయుండుమహాత్మా! పరమేశ్వరుఁడవగు నీప్రసాదమున శరీరబాధలన్నియుఁ దీఱినవి. అవయవములు పాటవము నొందినవి. వేదవిద్యావిభవము నాకు గల్గినది. పరతత్త్వవిషయకజ్ఞానము ప్రస్ఫుటముగ నున్నది. మనస్సు పరిపక్వ మైనది. మహానుభావుఁడవగు నీవు నన్ను స్మరించినందునఁ గృతార్థుఁడ నైతిని. నీయెదుట నేనుమాత్రపువాఁడను గాకపోయినను నీయాజ్ఞాబద్ధుఁడనుగాన నాకుతెలిసినంతవఱకు నీధర్మరాజున కెఱింగించెదను. ఐన నొకసందియము డెందమునఁ బొడమెడిని. దాఁపక విన్నవించెద. పాండవులు నీకుఁ బ్రాణసమానులు. అట్టి వారికిభావిశుభకరములగుధర్మముల నీవేలయుపదేశింపకున్నాఁడవో తెలుపుము. నీతలంపేమి? కరుణింపుమాయని ప్రశ్నించిన శ్రీహరి సాదరంబున గంగానందనా! శ్రేయస్సు యశము నను వానికి నేను మూలకందమ నగుదును. చంద్రుఁడు చల్లనివాఁడనుట యెట్లు విచిత్రము కాదో నేను ధర్మోపదేశకుఁడననుట గొప్పది కాదు. యశస్సు నార్జించినందున నాకుఁ గ్రొత్తగావచ్చు ప్రఖ్యాతియేది? నాతలంపేమని యడిగితివి? వినుమునిరుపమాన యశస్సు నీ కీభూలోకమున గల్గించుతాత్పర్యమున నాబుద్ధిని నీమనసునఁ జొప్పించితిని. ఈభూమి యెంత కాల ముండునో యంతదాఁక నీకీర్తి యక్షయాకృతిం దాల్చియుండును. నీపలుకులు వేదసారములై వెలయుచుండును. ధర్మరాజునకు నీ వుపదేశించు నీతివాక్యములు భక్తితాత్పర్యములతో నెవరు కొనియాడుదురో వా రుభయలోకకీర్తనీయు లగుదురు. కావున నివ్విధముననిన్నాజ్ఞాపించితిని. నీమనుమలగుపాండవులుతక్కం

గలరాజులందఱును నీవుపదేశించుధర్మములను విని కృతార్థ జన్ములు కాఁగలరు. సకలధర్మప్రకారబోధకములగు వాక్యంబు లుపదేశింపుమనుటయు శాంతనవుండు మహాత్మా! నీ యాజ్ఞా ప్రకారము చేసెదను. కరుణింపుము. అనిపలికి యానందభరా క్రాంత మానసుండై యిట్లు పలికెను.

ఎవ్వాఁడు జన్మించినంతనే సకలమునీంద్రులు మిక్కిలి సంప్రమోదాత్ములైరో, పరమధార్మికులగు పితరులెవ్వనిలోఁ గృహస్థు లేవిషయమునందు నెవ్వానికి సమానులు కాలేరో, సత్యము మనోనిగ్రహము, సదాచారము శాంతియు నెవ్వనికి స్వాభావి ములో, పాత్రాపాత్రవివేకము, దానము, యజ్ఞకరణము, బంధుపాలనాదృతి మొదలగుధర్మము లెవ్వాని నెలకొల్పఁ బెట్టఁబడెనో, కామమునన్నైనను, విప్రలాభకారణమునన్నైనను, భయమునన్నైనను దుష్పథమునఁ బ్రవర్తిలను నూహ యెవ్వా నికి లేదో యట్టి యుధిష్ఠిరుఁడు సన్నిధి యందుఁ గలఁడని వానినెల్లఁ బ్రశ్నించుఁగాక అని పలికెను. ఇమ్మాటలు విన్నవా రెల్ల నద్భుతానందసాగరనిమగ్నులైరి.

శ్రీకృష్ణుండు శంతనునందనుం గాంచి గాంగేయా! గురువులను బంధువులను మిత్రులను సంగ్రామములఁ బ్రయో గించి కాఠిన్యమువహించి చంపను మానవులఁ బెక్కుకోటుల రణరంగమునను బలిచేసెను. కావున నీధర్మరాజు నీచెంతకువచ్చి ప్రశ్నింప సంకోచించెడు. కరుణాలేశవిరహితకార్యతత్పరుఁడని నీ వనుదువేమో యని యనుమానించుచున్నాఁడు. తనయ యమే యాతఁడింతదనుక నూరకుండెఁ గారణము అనుమాట చెవుల సోఁకినంతనే దేవవ్రతుండు మహానుభావా! భూసురుల

కధ్యయనాధ్యాపనయజనయాజనదానప్రతిగ్రహములను నాలు కర్మము లెట్లు విధివిహితములో రాజులకు సంగర మట్టిది. అందు గురువులు తండ్రులు పుత్త్రపౌత్త్రులు పాపపరు లైనచో వధించుట విహితము. అది రాజులకు ధర్మమే యగును. ధర్మము సమయమునను వానిని వదలి లోభమున నన్యాయపథమున వర్తించువారి నెవ్వారినేని యుద్ధమున వధింపఁ గలిగినచో నది పుణ్యకార్యమే యగును. అంతియగాక సంగరభూమియందు రక్తము జలముగను, కేశములు నాచుదీఁగెలుగను బరఁగు నదుల నేరాజు కల్పించునో యాభూమిపాలకుఁడు ధర్మవిదుఁడే యగునని పెద్దలు పలుకుదురు.

అని గాంగేయుఁడు పలికినంతనే ధర్మరాజు దోసిలొగ్గి చెంతకుం బోయి కరముల నాతనిపాదములను బట్టుకొని శిరము పాదములపై నమర్చి నమస్కరించెను. శంతనుసుతుం డాతనిం జేరంబిలిచి ప్రశంసించి తనమోము నాతనిశిరసున నిడి మూర్కొని మహాదరమున నాతనిం గూరుచుండఁ జేసి యుధిష్ఠిరా! యనుమానింపక నన్నేమైన నడుగుము. నా విని యాతండు మాధవునకు నమస్కరించి వ్యాసమహర్షి ప్రముఖులకుఁ బ్రణమిల్లి సర్వకౌరవుల ననుమతి వేఁడి యప్పితామహున కభిముఖుండై గాంగేయా! భాస్కరోదయమున సాంద్రతమస్సులు నశించునట్లు నీవాక్యములనాసంశయములు తొలంగును. కావునఁ దొలుదొలుత రాజధర్మముల నానతీయవే యని ప్రశ్నించి యట్లే యని యాపగానందనుఁడు తెలుప నవ్వేల మనుజులకు వలయుసకలవిధధర్మంబులం బ్రశ్నించుచుండెను. తగినరీతి నాతఁడు సమాధాన మొసంగుచుండెను. సాయంకా

లము కాఁగా నగరంబున కరుగుచు నుదయమున మరల నరుదెంచుచు నిట్లు సకలధర్మములఁ దెలిసికొనుచుండెను.

విష్ణుమాహాత్మ్యము.

ఒక్కనాఁడు ధర్మముల వినుచుండి గాంగేయా! సకల లోకముల కొక్కరుఁ డగుదేవుఁ డెవ్వఁడు? అర్చింపఁదగువాఁ డెవ్వఁడు? వినుతింపఁదగువాఁ డెవ్వఁడు? ఎవ్వాని సేవించిన సకలశుభములు గలుగు? ఎవ్వానిమంత్రజపంబు మేలునిచ్చును? సకలధర్మములలో ముఖ్యమని యేది నీకుం దోఁచును? జపములలో నుత్తమజపం బెయ్యది? తన్ను జపించువారికెల్ల పాపతాపములం బోఁదోలి మేలుచేకూర్చుదైవ మేది! తెలుపుమా యని ప్రశ్నించెను. గాంగానందనుఁ డాధర్మనందను సంప్రశ్నమునకు మిగుల హర్షించి యిట్లు బదులు చెప్పెను. *కౌంతేయాగ్రణీ! జగముల కధిపతియు దేవాదిదేవుఁడై యుండువాఁడు శ్రీమహావిష్ణువు. అనాదినిధనుఁ డనంతుఁడు. పురుషోత్తముఁ డనుపేరాయనకు విఖ్యాతము. ఆయనను సాగ నునినామసహస్రకంబున సంస్తుతించుచు సర్వదా తదేకాయత్త మనస్కుఁడై ధ్యానించుచు నమస్కరించుచు నుండవలయును. దాన సర్వదుఃఖములు శాంతించును. పుండరీకాక్షుని బహు భక్తిం దలంచి పూజించుటయే యత్యుత్తమంబని నామతము. సర్వధర్మములయం దిది యుత్తమోత్తమము. దీనిని మించిన ధర్మము వేఱొండు లేదని యెఱుంగుము. ఇదియే నిరుపమాన తపస్సు. దీనికంటె నధికతపస్సు వేఱొకటి లేదు. పరమ తేజంబును,

* ఇది మహాభారతానుశాసనపర్వము నూటనలుబదితొమ్మిదవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

పరమపదంబయి, పరబ్రహ్మమయి, పరమ... ...యి, పవిత్రములలోఁ బవిత్రమయి, మంగళములలో మంగళమయి, భూతములకు నవ్యయుండగు జనకుండయి ... ...డే వాసుదేవుఁ డనఁబరఁగు. ఆతనినుండి యే... ...ండు భూతజాలంబు పొడమెను. ఆమహానీయునియందే ప్రళయ కాలమున విలీనమగును. అట్టి మహావిష్ణువును భవ్యగుణములగు సహస్రనామముల నుతింపవలయును. ఆనామములు ...హారములు, భయనివారణములు, భూరిగుణయోగవిఖ్యాతములు. మహాత్ములవ్వానినే సదా వినుతింతురు వాని ...ంగించెన. ఆనామసహస్రకంబునకు వేదవ్యాసుఁడు ఋషియగు ...ప్పని తలంపుము. అధిదైవతము భగవంతుఁడగు దేవకీనందనుఁడు. అమృతాంశూద్భవము బీజమగు. దేవకీనందనుఁడు శ...యగు. త్రిసామావ్యాదయము శాంతిప్రయోగమున ...యోగింపవలయును. ఇట్లుగా సంవిధానముచేసి ...ద్ధి "విశ్వంబు, విష్ణువు, వషట్కారుండు" లోనగునామములఁ బారాయణముచేయవలయును. ఈనామపా...యణమున విపుల యశస్సు కలుగును. జ్ఞాతులలోఁ బ్రధానత్వ మలవడును. శాశ్వతలక్ష్మియుఁ జేకూరును. ఉత్తమోత్తమ శ్రేయస్సు గలుగును. భయ మేవిషయమున నేవేళ నాతనికిం గలుగదు. వీర్యతేజస్సులు కలుగును. ఆపురుషుఁడు రోగహీనుఁడై ద్యుతిమంతుఁడై బలరూపగుణములు గలిగియుండును. రోగార్తుఁ డీనామపారాయణముచేసిన రోగవిముక్తుం డగును. కారాగారబద్ధుఁడు బంధవిముక్తిం గాంచును. భీతుఁడు భయవిముక్తుం డగును. ఈస్తుతివర్యమును భక్తియుక్తుఁడై పఠింపవలయును.

మానవుఁడు వాసుదేవు నాశ్రయించియే యుండువాఁడును. వాసుదేవుఁడే దిక్కని నమ్మినవాఁడును సర్వపాపవిశుద్ధుఁడై సనాతనబ్రహ్మపదము నొందును. ఇంద్రియములును మనోబుద్ధులును సత్త్వతేజోబలధృతులు వాసుదేవాత్మకములని; క్షేత్రము క్షేత్రజ్ఞుఁడు వాసుదేవాత్మకుండే యగును.

సర్వవేదములలో నాచారము ప్రథమమని నిర్ణయింపఁబడినది. ఆచారమునుండి ధర్మము పుట్టును. ధర్మమునకు ప్రభు వచ్యుతుఁడే. ఋషులు, పితరులు, దేవతలు, మహాభూతములు, సకలధాతువులు, చరాచరాత్మకమగు జగత్తంతయు నారాయణోద్భవము. యోగము, జ్ఞానము, సాంఖ్యము, విద్యలు, శిల్పములు, వేదములు, శాస్త్రములు విజ్ఞానమును సర్వమును జనార్దనునుండియే కలిగెను. విష్ణువొక్కఁడే మహాభూతము. పృథగ్భూతములు అనేకములు గలవు ముల్లోకములను వ్యాపించి సర్వభూతాత్మయై ... అనుభవించును. అట్టి పుండరీకాక్షుని సహస్రనామస్తోత్రము వ్యాసునిచే కీర్తింపఁబడెను. ... ధర్మనందనుఁడు ... రించెను.

మహారాజులారా! ... వ్రాయఁదగినుండును ... తెలుపును. ఇందు ... శించుచు

శ్లో. "సర్వాగమానా మాచారః ప్రథమః పరికల్ప్యతే,
ఆచారప్రభవో ధర్మో ధర్మస్య ప్రభురచ్యుతః. ౧౩౭

అని యుపదేశించెను. సర్వాగమములలో నాచారము ప్రథమముగా నిర్ణయింపఁబడినది. ధర్మమునకు నాచారప్రభవమే. ఆధర్మమునకుఁ బ్రభువచ్యుతుఁడు అని శాస్త్రవచనము. ఇట నాచారమనఁగా నర్థమేమి? ఆచారశబ్దమునకనేకార్థములు గలవు. ఇందుపయోగింపఁదగినది సత్పురుషుల నడవడి యను నదియే. శీలమనఁగా నిదియే. స్మృతులీయాచారమునకేమియర్థమును నిర్ణయించినవో యించుక విమర్శింతును.

"చతుర్ణామపి వర్ణానామాచారో ధర్మపాలకః,
ఆచారభ్రష్టదేహానాం భవేద్ధర్మః పరాఙ్ముఖః."

(పరాశరస్మృతి ఆచారకాండ 38)

"ఆచారస్యాన్వయవ్యతిరేకాభ్యాం ఐహికాముష్మికశ్రేయోహేతుత్వం." అని మాధవాచార్యులు.

ఇహలోకమునను బరలోకమునను శ్రేయస్సు గలుగుటకేది హేతువో యదియే యాచారమనఁబడును. కావున సత్పురుషుల ప్రవర్తనమని వ్రాసితిని. ఈయాచారమహిమము శ్రీమహాభారతమున ననుశాసనపర్వమున నిట్లు చెప్పఁబడినది.

"ఆచారాల్లభతే చాయురాచారాల్లభతే శ్రియం,
ఆచారాత్కీర్తిమాప్నోతి పురుషః ప్రేత్య చేహ చ.
దురాచారోహి పురుషో నేహాయుర్విందతే మహత్,
త్రసంతి చాస్య భూతాని తథా పరిభవంతి చ.
తస్మాత్కుర్యాదిహాచారం యదీచ్ఛేద్భూతిమాత్మనః,
అపి పాపశరీరస్య చాచారో హంత్యలక్షణమ్.
ఆచారలక్షణో ధర్మస్సంతశ్చాచారలక్షణాః,

సాధూనాం చ యథావృత్తమేతదాచారలక్షణమ్."
అని. సదాచార మనుశబ్దమునకు
"సాధవః క్షీణదోషాస్స్యుస్సచ్ఛబ్దస్సాధువాచకః,
తేషామాచరణం యత్తు సదాచారస్స ఉచ్యతే."
మనుస్మృతియందును,
"తస్మిన్ దేశే య ఆచారః పారంపర్యక్రమాగతః,
వర్ణానాం సాంతరాళానాం స సదాచార ఉచ్యతే."
(౨ అ. ౧౮. ౧)
సజ్జనస్వరూపమును బోధాయను లిట్లు చెప్పిరి.
"శిష్టాః ఖలువిగతమత్సరాఃనిరహంకారాః కుంభీధాన్యాః
అలోలుపాః దంభదర్పలోభమోహక్రోధవర్జితాః."
మహాభారతారణ్యపర్వమునందు
శ్లో. "అక్రుధ్యంతోఽనసూయంతో నిరహంకారమత్సరాః,
ఋజవశ్శమసంపన్నాశ్శిష్టాచారా భవంతి తే.
త్రైవిద్యవృద్ధాశ్శుచయో వృత్తవంతో యశస్వినః,
గురుశుశ్రూషవో దాంతాశ్శిష్టాచారా భవంతి తే."

ఈ ప్రమాణములను బట్టిచూడఁగా శిష్టలక్షణములం గూడినజను లాయాదేశముల కుచితమగురీతిఁ జిరకాలము నుండి దేని నాచరించుచుందురో యది యాచారమని సారము తేలును. అట్టియాచారమునుండి ధర్మము కలిగెను. అనఁగా సజ్జనులయాచారము ధర్మవిరుద్ధము కాదనియు, నాయాచారమునుబట్టియే యెల్లరు నిది ధర్మమని గ్రహించి తమరు నట్లే యనుష్ఠింతురనియు, నాధర్మమున కధిపతి శ్రీమహావిష్ణువని

యెఱుంగవలయు ననుటచే సదాచారముగ ప్రవర్తించువారికి భగవదనుగ్రహము కలుగదనియు, సదాచారము ధర్మజనకము గాన దానిప్రకారము ప్రవర్తించువారికి ధర్మము గలుగునని భగవంతుఁడు ప్రసన్నుఁ డగుననియు ఎఱుఁగవలెను. కావున సదాచారమును మఱువఁగాదు మఱియిది ప్రత్యక్షఫలము లేకున్నయట్లు తోఁచునేమోకాని యాముష్మికఫలము నొసఁగఁగలుగును. ఆముష్మికఫలము వలదనుకొనువారలుకూడ వారి యారోగ్యముకొఱకైన సదాచారము నాశ్రయించుట మేలు. ఈ సదాచారమే యారోగ్యము కూడ వలదనువా రెవ్వారైన యుండుదురా? ఇక దరువాతివిషయమును బఠింతము.

దుర్వాసుఁడు శ్రీకృష్ణుని బరీక్షించుట.

*ఒక్కనాఁడు ధర్మోపదేశకాలమున ధర్మపుత్రుండు గాంగేయా! విప్రప్రభావము నానతిమ్మా యని ప్రశ్నించెను. భీష్ముఁడు ధర్మనందనా! నాకు నిర్యాణకాలము సమీపించుచున్నయది. వాఙ్మానసములు పరవశములగుచున్నవి. సూర్యుఁడు దక్షిణాయనముతుదికి వచ్చుచున్నవాఁడు. దేహత్యాగము చేయఁదగుతఱి యరుదెంచినది. చిహ్నములన్నియు సూచించుచున్నవి. శ్రీకృష్ణమూర్తి నీకు విప్రప్రభావంబును దెలుపఁగలఁడు. ఆమహాత్ముని బ్రశ్నింపుమనుటయు నాతఁడు పద్మాక్షు దిక్కుమొగంబై మహాత్మా! విప్రమాహాత్మ్యము చెప్పుమా యని ప్రార్థించెను. కరుణావలోకనము లాతనిపైఁ బొలయించి

* ఈవిషయము శ్రీమహాభారతము అనుశాసనపర్వమున నూటయేఁబదియవయధ్యాయము మొదలుగాఁగలయధ్యాయములనుండి గ్రహింపఁబడినది.

యానంద మొప్పెంగుచుండ నిట్లుపదేశించెను రాజా! మున్ను నన్నుఁ బ్రద్యుమ్నుఁ డిట్లే ప్రశ్నించెను. ఆతనికిం దెల్పిన విషయమునే నీకుం దెల్పెదను. వినుము. వర్ణములు మూఁడును మోక్షము సాధించుటను, సమస్తపితృప్రీతికరములగు కర్మము లాచరించుటను, నైహికసుఖము లార్జించుటయుఁ బూనువారలను బ్రాహ్మణులే యాధారభూతులు. ఈ కార్యములయందు విప్రులు పూజార్హులు. వారి నవమానింపరాదు. దేవతలనుంగూడ నాయుశ్శ్రీకీర్తులు కలుగుట యును వారిప్రసాదమున నేకదా. * ఆగ్రహించి భస్మము చేయఁజాలుదురు అనుగ్రహించి వృద్ధిచేయ శక్తులగుదురు. కావున వారికిఁ గోపము కలుగకయుండఁ బ్రియంబు చేయవలయును. విశేషించి యానందము వారికిం గూర్చుచుండవలయును. అట్టివా రిహపరములయందు మేలు గూర్తురు. దీనికి దృష్టాంతమగు నాయనుభవము నొక్కదానిం దెల్పెద నాలకింపుము.

దుర్వాసుఁ డనుముని స్వతంత్రప్రవర్తనము గలవాఁడు. ఒకనాఁడు నాగృహమునకు వచ్చెను. మందహాస మొనర్చును. కోపగించును. సుముఖుఁడుగాఁ దోఁచును విముఖుఁడుగాఁ గనంబడును. నేను భుజింపననును. పెక్కుంబ్రయాసగాఁ జేసిన యన్నము మొదలగువాని నేనొక్కఁడనె భుజింతు ననును. శయ్యపైఁ బరుండును. భూమిపైఁ బవ్వళించును. ఎక్కడికేని పోవును. మరలివచ్చును. ఇట్లుండియుండి యొకనాఁడు కృష్ణా! నాకుఁ బాయసంబు భుజింప వాంఛగల్గెను. పెట్టింపుమా యని యడిగెను. వారినోటనుండి యామాట వచ్చినను గానియుండదే

* భస్మ కుర్యుర్జగదిదం క్రుద్ధాః ప్రత్యక్షదర్శినః. అని మూలము.

యచ్ఛియని పాయసము సిద్ధము చేయించి పెట్టించితిని. *ఆముని కొంత భుజించి మిగిలినదాని నాయంగములకుఁ బూయుమని యెను. అట్లే యొనరించితిని. సమీపమున రుక్మిణి నిలుచుండ నాముని తటాలునం బోయి యామె దేహమునంతయుఁ దానే పాయసమును బూసెను. అంతియకాక రథమునఁ గాడికింగట్టి తాను రథమునెక్కి నాగృహమునుండి రథమును సాగించి త్వరగాఁ బోవునని నేను జూచుచుండఁగనే మునికోలచే రుక్మిణిం గొట్టెను. ఆయనముఖము మహాగ్నివలెఁ బ్రజ్వరిల్లుచుండెను. నా కుత్తరుణమునఁ గోపముగాని యీర్ష్యగాని కలుగకయుండెను. నేనును వారితోడనే పోవుచుంటిని. ఈకృత్యమును గాంచి యాదవులాగ్రహావ్యగ్రమనస్కులై యనేకవిధములుగాఁ దమలోఁదమరు మాటలాడుకొనుచు నేమియుఁ జేయనేరక ప్రక్కల నడుచుచుండిరి.

అరదము లాగుచు లాగుచు డస్సి రుక్మిణి తట్టుకొనఁజాలక పడిపోయెను. దుర్వాసుఁడు తటాలున రథముదిగి రుక్మిణిపై నింత ధూళిఁజల్లి కాలినడకన దక్షిణదిక్కునకు వేవేగఁ బోయెను. ముని వెంట నేనును బరుగిడుచు మహాత్మా! యనుగ్రహింపుమా యని ప్రార్థించుచు నాయపరాధమున్న సహింపుమా యని వేడుచుఁ బోవుచుండఁ బ్రసన్నహృదయుఁడై యాముని మిమ్ముఁ జాల కష్టపెట్టితిఁగదా. అయ్యో! యనుచు నన్నుం జూచి కృష్ణా!

* క్షిప్రమంగాని లింపస్వ పాయసేనేతి సస్మహ. అవిమృశ్యైవ చ కృతవానస్మి తత్తథా, తేనోచ్ఛిష్టేన గాత్రాణి శిరశ్చైవాభ్యమృక్షత ౨౬. స దదర్శ తదాభ్యాశే మాతరం తే శుభాననామ్, తామపి స్మయమానస్స పాయసేనాభ్యలేపయత్. ౨౭. అని మూలము.

నీవు కోపంబు జయించితివి. స్వభావముననే మహాభుజుఁడవు. నీయందుఁ గరుణించితిని. వరంబు వేఁడుము. సర్వజనులు నిన్నే సంభావింతురు. సర్వలోకవంద్యుఁడవై సకలలోకవ్యాప్తయశోవిరాజితుఁడవై యుందువుగాక. కృష్ణా! *ఈపాయసమును నాదేహమునం దెల్లతావులం బూసి పాదతలమునఁ బూయవైతివి. కాన నీకు నఱికాల మృత్యువు ప్రాపించు నది మీఱరానిది. అదియుఁ బరమపదప్రాప్తి కనురూపమగుటం జేసి నీకుఁ బరమశోభనం బవంజనుంగాని యశుభంబు కాదు. నాయందు నునిచిన భక్తిభావమే బ్రాహ్మణులయెడ నునుపుము. అని నా కుపదేశించి రథము నీడ్చి మిగుల నలసియున్న రుక్మిణిం గాంచి సాధ్వీ! సౌందర్యమునను సౌభాగ్యమునను సాటిలేక కృష్ణుని పదాఱువేలయంతఃపురకాంతలయందు మాననీయురాలవై యుండుమని యాశీర్వదించి యంతర్హితుఁడయ్యె. రుక్మిణియు నేనును నవీనకాంతుల వహించియుండు నంగములం జూచుకొనుచు నపరిమితానందము ననుభవించితిమి. గృహమునకుం బోయితిమి. ఇంటఁగల పదార్థములెల్ల విశేషించి మనోజ్ఞములుగ నుండెను. వానిం గాంచి యద్భుతానందముల ననుభవించితిమి. ధర్మనందనా! బ్రాహ్మణులన నిట్టివారు. కావున నీవనవరతము వారియెడ భక్తియుక్తుఁడవై యుండుము. అని యుపదేశించిన యుధిష్ఠిరుండు ప్రమోదపరిపూర్ణమానసుం డయ్యెను.

* న తు పాదతలే లిప్తం కస్మాత్తే పుత్రకాద్య వై, నైతన్మే ప్రియమిత్యేవ స మాం ప్రీతోఽబ్రవీత్తదా. అను. మూ.

మహామతులారా! ఇప్పట్టున నించుక వ్రాయఁదగును. ఆలకింపుఁడు. ధర్మరాజు గాంగేయుని విప్రమహాత్త్వము నెఱిఁగింపుమని ప్రశ్నించెను. సకలధర్మముల నెఱింగిన కురుపితామహుఁడు శ్రీహరిని బ్రశ్నింపుమని హెచ్చరించెను. ఆప్రశ్నమునకు బదులా శ్రీహరియే చెప్పిన బాగుండుననియే కదా భీష్మునియూహ. ధర్మజుఁ డట్లే కృష్ణపరమాత్మ నడిగెను. ఈ ప్రశ్నమునే మున్ను ప్రద్యుమ్నుఁడు నన్నడిగెను. ఆతనికిఁ జెప్పినసమాధానమునే యిపుడు చెప్పెదనని దుర్వాసునికథను జెప్పెను. దుర్వాసుఁడు తన్నుఁ బరీక్షింపఁగోరివచ్చి చేసిన కార్యమంతయు నిందుఁ గలదుకదా. శ్రీహరి భగవంతుఁడని ముని యెఱుంగును. ఏల పరీక్షించెను? లోకానుగ్రహార్థమే. ఎట్టిది? ఐశ్వర్యగర్వమూనక మహాత్ములను భక్తిభావనమున సేవచేయవలయుననియు, నట్లుచేయక విఱ్ఱవీఁగినయ్యది త్వరగ నశించుననియు, నట్లుచేసిన శాశ్వతయశస్సు నిలుచుటయేగాక లోకమునఁ గలపామరులకు దృష్టాంతముగూడ నగుననియును దీనఁగల సారము. పాపమా రుక్మిణీదేవిని రథమునకుఁగట్టి తాను రథముపైఁ గూరుచుండి వడివడి నడుపుమని తోలుటయు నామె పోవుచుఁ బడుటయు నంతమాత్రపుఁ బరీక్షచాలక కశాఘాతమున నామె నలయించుటయు ననునివి యచ్చెరువును గల్గించుటయేగాక యీకథ యసత్యము ననియుఁ దోఁచును. కథ జరగనే లేదనుట పొరపాటు. భగవంతుఁడు భక్తులను బరీక్షించును. దారపుత్త్రాదులవలన శోకమును గల్గించును. ద్రవ్యమును బోఁగొట్టును. ఎన్నియో యిక్కట్టులను గల్గించును. ఇన్నింటికి నోర్చుకొనినవానినే ముక్తునింజేయును. లోకమున

సేవకుని సామాన్యమానవులు మంచివాఁడా కాఁడా యని పరీక్షింతురు. రాజు గొప్పపదవి నీయఁగోరినచో నాతని నెన్నియోవిధములఁ బరికించును. వీరిచ్చుఫల మత్యల్పము. భగవంతుఁ డిచ్చునది శాశ్వతముక్తి. అట్టిపదమున కర్హుఁడా కాఁడా యని సర్వజ్ఞుఁ డెఱుంగఁడా యనరాదు. లోకుల కెఱుంగఁ జేయుటకే యీపరీక్ష యని యెఱుంగుఁడు. మునులు చేయు పరీక్ష శాశ్వతయశస్సును గల్పించును. రుక్మిణివంటిదేవినే ముని కొట్టెను. దాని కామె యోర్చుకొనెను. దాన ననాశనయశస్సును సంపాదింపఁగల్గెను. అనుమానా లోకులకుఁ గలిగించుటకే యీపరీక్ష యని మన మూహింపవలయుఁగాని చప్పరింపరాదు. భగవద్భక్తిగలవా రిట్టికథలనే యోపిక మెయిం జదువుదురు. సారమును గ్రహింతురు. ఆరీతిగాఁ బ్రవర్తింప నభ్యసింతురు. కృతార్థులగుదురు. కావున నీవిషయమునఁగల తేలఁగలనీతు లేవనఁగాఁ బెద్దలఁ గన్నపుడు వినయము గలిగియుండవలయుననియు, వారియాజ్ఞల మెలఁగవలయుననియు, నవి యన్నియుఁ దనకు శుభమును గల్గించుననియు నను నీమొదలగునవి. కలికాలమున మహర్షులు కనఁబడనందున బ్రాహ్మణప్రభావము గగనకుసుమమగుచున్నది. శాపానుగ్రహసామర్థ్యముగలవా రుండిన నిట్టి దురూహాలు పుట్టకయుండునుగదా. ఇన్నింటికి భగవద్భక్తి ప్రధానమనుటే సారము. అది శమదమాదుల మూలమునఁగాని కుదురదు. అవికలుగఁ బ్రయత్నింపవలయును. ఇఁకఁ దరువాతికథ నవధరింపుఁడు.

శ్రీకృష్ణమూర్తి శివునిమహిమను చెప్పుట.

* ధర్మరాజు ప్రాంజలి యై మహానుభావా! దుర్వాసుఁడు శంకరాంశసంభవుండని విందు. ఆశంకరుమాహాత్మ్యము నెఱింగింపుమా వినవలతు. అన హరి యిట్లనియె. రాజా! చక్కనిప్రశ్నము చేసితివి. ఏయది యడుగఁదగునో దానినే యడిగితివి. నాకెంతో తృప్తికలుగుచున్నది. శ్రద్ధగా నాలకింపుము. తొలుత శంకరునకు నమస్కరించి చెప్పఁబూనెదను. నేను బ్రాతఃకాలమున నిత్యకృత్యములందీర్చి శతరుద్రీయమును పారాయణము చేయుదును. దాని కధిపతి యాశివుఁడే. ఆమహాదేవునకు మించినవా రెవ్వరును లేరు. త్రిమూర్తుల కధీశుఁ డతఁడే. ఆతనియెదుట నేవారు నిలువఁజాలరు. ఆమహాదేవుఁడు రవంత కోపమూనిన నెల్లను భస్మమగును. ఒకపు డాశంకరునికోపాగ్నికీల ధర్మవిరుద్ధప్రవర్తకుల నాశ మొనరించునుజుమీ. మహామునులు దేవతలు కలిసి శంకరుని మఱచి దక్షునిచే యాగము చేయించిరి. అది ధ్వంసము చేయఁబడెను గాదా. ఆయాగమున నెవ్వ రెవ్వ రెట్టియెట్టిభంగము నొందిరో వింటివికదా. శరణు వేఁడినంతనే కరుణాపరతంత్రుఁడై కాపాడును.

పూర్వము త్రిపురాసురు లుక్కుమిగిలి పరమేష్ఠివలన వరములొంది గర్వించి యెల్లర బాధింపసాగిరి దేవత లామహాదేవునిం బ్రార్థించిరి. మేమెల్లఁ బశువులము నీవు పశుపతివి. మమ్ముఁ గాపాడుట నీకు ధర్మమని మొఱ్ఱపెట్టికొనిరి కరుణాళువగు నప్పార్వతీపతి యాపురములను మూఁడింటి నొక్కసారియే

---

* ఈవిషయము శ్రీమహాభారతానుశాసనపర్వమునఁగల నూటయెనుబదవయధ్యాయము లపరుసనుండి గ్రహింపఁబడినదని యెఱుంగవలయును.

యొక్కబాణమున భస్మముచేసెను. ఆబాణమును ద్రౌపది నిడి కోనఁగా నొకబాలుఁ డయ్యెను. ఈతఁ డెవ్వఁడని వెఱఁగంది దేవత లామహాత్ముని వేఁడఁగా నితఁడు దుర్వాసుఁ డను పేరు గలవాఁ డనియెను. ఆబాలుఁడే మాయింటికిఁ జనుదెంచినముని యని యెఱుంగుము.

అనుటయు ధర్మరాజు శివుని ముఖ్యనామములు ప్రస్తుతించిన భోగమోక్షము లొనఁగూడునని వింటిని. వాని నెఱిఁగింపుమన హరి యిట్లు పలికెను. రాజా! ఈశ్వరునిగుణగణముల నుతియింప శతసహస్రజన్మములకైనఁ దరంబుగాదు. ఈప్రశ్నమునకు బదులుచెప్పుటయు మహాభాగ్యము. వినుము. అగ్నివాయువాసవామర్త్యరూపుఁడగు మహాదేవుని వినుతించుటకంటె వేఱొండు పుణ్యకార్య ముండునే. శివునకు రెండు దేహములు కలవని మహర్షు లెఱుంగుదురు. ఒకటి ఘోరరూపము. వేఱొకటి శాంతరూపము. అగ్ని విద్యుత్సూర్యాత్మకమే యుగ్రరూపము. ధర్మచంద్రాద్యాత్మకమే సౌమ్యరూపము. ఘోరరూపము జగత్సంహారముచేయును. శాంతరూపము బ్రహ్మచర్యాదితపోనియమరూపమున నుండును. ఏయది యుగ్రత్వమునఁ బ్రతాపోన్నతి మెఱయునోయది రుద్రనామమును ధరించెను. దేవతలలో మహత్తరుఁడగుట మహాదేవుఁ డనునామధేయము కల్గెను. ధూమ్రరూపజటలే ధూర్జటి యనుపేరఁ బరగఁజేసెను. సకలసత్కర్మరూపశుభములు గల్గించునుగాన శివుఁడను నాహ్వయము చెల్లును. సుస్థిరతేజోవిరాజితుఁ డగుటంబట్టి స్థాణునామము ప్రఖ్యాతమయ్యెను. స్థావరజంగమాత్మకములగు సకలభూతరూపబహుత్వమున వెలయుటం

జేసి బహునామము లాయనకు విఖ్యాతము లయ్యెను. బహు నేత్రము లుండుటసర్వతశ్చక్షువను పేరువచ్చెను. భూతములు పశువులగుటఁదానుదానికిఁబతి యగుటఁ బశుపతినామముకల్గెను. రాజేంద్రా! ఇట్టినామము లనేకములుగల యీశ్వరుని భజించు వారు ముక్తులగుదురు. ప్రపంచమున నెల్లయెడల వ్యాపించి భూతజ్యేష్ఠుఁ డనంబడుచు భక్తులకు సకలవాంఛల నొసంగుచు నున్నమహాదేవుని సేవింపవలయును. శివలింగము నర్చించుట యందు ముఖ్యము. ఆపూజవలననే శంకరుఁడు భక్తులకు వశం వదుఁ డగును. విశేషించి పలుకనేల? రాజా! సర్వధర్మకార్య ములయందు శ్రీమహాదేవుని భజించుటయే శ్రేష్ఠమని నమ్మి నిరంతరము నావలెనే నీవు నట్టు లొనరింపుము. అని పలికిన విని ధర్మరాజు పరమామోద మందెను.

{ శ్రీహరి గాంగేయుని కూర్ధ్వలోకమున కరుగ ననుజ్ఞ నొసంగుట. }

* ఈరీతిగా ననేకధర్మముల నుపదేశించి మహర్షులెల్ల రానందింప ధర్మరాజు మనోదుఃఖమును దొలఁగించి గాంగే యుఁడు కాలమాసన్నమగుటంజేసి యతనిం గరినగరమునకుఁ బంపెను సూర్యుం డుత్తరాయణగతుం డయ్యెను. ఆదినమే ధర్మరాజు ధృతరాష్ట్రప్రభృతులందోడుకొని శ్రీహరిం బ్రార్థిం చి పిలుచుకొని గాంధారప్రభృతికాంతామణు లరుదేర గంగా పుత్త్రునికడ కరిగెను. దూరమున రథము డిగి యడుఁగువమీఁఁ జని నమస్కరించెను. అనఘా! గంగానందనా! వచ్చినాఁడను,

*ఇయ్యది యనుశాసనపర్వము నూటయఱువదియేడవయధ్యాయము నుండి సంగృహీతము.

ధర్మజుఁడను. వలయుసంభారములం దెచ్చితిని. అగ్నులను, ఋత్విజులను దోడితెచ్చితిని. వీరినెల్లం జూడుమని చెప్పెను. ఆమాటలు శ్రుతిపుటములం జొరఁగా నాపగానందనుఁడు కనువిచ్చి గనుంగొని ధర్మజుని గరముం బట్టుకొని మేలుగావచ్చితివి. నీవు వచ్చుట నాయదృష్టముకదా. ఇది మాఘమాసము, శుక్లపక్షము నా కెంతేయానంద మిపుడు కల్గెను. అని పలికి ధృతరాష్ట్రు నుద్దేశించి మహారాజా! వేదశాస్త్రపారంగతులగు వృద్ధుల సేవించితివి. సకలధర్మరహస్యముల నెఱింగితివి. వ్యాసమహర్షి వేద రహస్యముల నెన్నియో నీకుం దెల్పెను. నిశ్చితజ్ఞానసంపన్నుఁడవు. కావునఁ గాఁగల కార్యములకు నీవు చింతించ నవసరము. నీకీపాండుపుత్త్రులు పుత్త్రులేకదా. వీరిం బాలింపుము. వీరు చేయుశుశ్రూషలచే జిత్తశాంతి నొందెదవు. ధర్మజుఁడు ధర్మముల నెఱింగిన నీవు చేయందగిన కార్యములం బనుపుము. నీయం దితనికిం గలభక్తి నే నెఱుంగుదును. దుర్యోధనాదులు క్రూరస్వభావులగు నీకొడుకులం దలంచుకొని వగవకుము. అని హితముపదేశించి శ్రీకృష్ణుని గాంచి దేవాధిదేవా! సురాసురనమస్కృతపాదారవిందా! ముకుందా! త్రివిక్రమా! ఇదే నీకు నమస్కరింతును. శంఖచక్రగదాధరా! నీవే కదా సకలలోకాధీశుఁడవు. నిరాకారుఁడవు. త్రిమూర్తిస్వరూపుఁడవు. అట్టి నీవు నీకు మిగుల భక్తుండనై త్యక్తసంగుండనై, యవివాహితుఁడనై, యపరిగ్రహుండనై యున్న నన్ను గాపాడుము. పుండరీకాక్షా! పురుషోత్తమా! నిత్యము నిన్నే నమ్మి యున్నవాఁడను. ఆలుబిడ్డలు లేనివాఁడను. కావున నన్ను నీ కారుణ్యమునఁ గాపాడుము. దేహత్యాగమున కనుజ్ఞ నిమ్ము

చేయుము ఈపాండుకుమారవర్గమును బాలింపుము దుర్మతి యగు దుర్యోధనుఁడు నాపంపుచేయ నొల్లఁడయ్యెను. ఎందుఁ బుండరీకాక్షుఁ డుండునో అందే ధర్మ ముండును. జయమందే యుండునని నొక్కి చెప్పితిని. కాని నామాటలు వాఁడు పెడచెవింబెట్టి తమవారినెల్లఁ జంపించి తాను జచ్చెను. నరనారాయణులమహత్త్వమే నెఱుంగుదును. జగముల రక్షింప నాయాదిమమునులు లీలావతార మెత్తుదురు. పరాశరాత్మజుఁడు, నారదుఁడు నాకుఁ బూర్వమే తెల్పిరి అట్టిమహాత్ముఁడవగు నీవనుజ్ఞనిచ్చినఁ బరమగతి కరుగుదు. అని ప్రార్థింపఁగా శ్రీకృష్ణమూర్తి దేవవ్రతునివదన మాలోకించి *సత్యనిరతా! నీపయనమున కనుమతించితిని. నీవు యథాపూర్వకముగా వసువులను జేరుము. నీ కీలోకమున నించుకేని పాపము గలుగదు. మహాతేజశ్శాలివి. పితృభక్తుఁడవు. రెండవమార్కండేయుఁడ వనఁ దగుదువు. ఏభక్తివలన నీవశమున మృత్యువు భృత్యునిచందమున నిలిచెనో యాభక్తియే నీకుఁ దోడునీడ యగును. ఇఁకఁ దడవు లేదు. దేవలోకమునకుం బొమ్మని యాజ్ఞ దయచేయఁగా నాగాంగేయుఁడు మహాప్రసాదమని పాండురాజకుమారులను ధృతరాష్ట్రుని దక్కుంగలవారిని దిలకించి ప్రాణముల వదలఁ గోరెద. అనుమతియే కదా. అని వారినందఱుం గౌఁగిలించుకొని యానృశంస్యంబును సత్యంబును నిత్యములుగాఁ దలంచి వాని నవలంబించి బ్రదుకుండని నచ్చఁజెప్పి † మరల ధర్మనందనుం

* అనుజానామి భీష్మ త్వాం వసూన్ ప్రాప్నుహి పార్థివ, న తేఽస్తి వృజినం కించిదిహ లోకే మహాద్యుతే. అని మూలము. † బ్రాహ్మణాశ్చైవ తే నిత్యం ప్రాజ్ఞాశ్చైవ విశేషతః, ఆచార్యా ఋత్విజశ్చైవ పూజనీయా జనాధిప. అని మూలము.

గాంచి యార్యా! బ్రాహ్మణులెల్లం బూజ్యులు. ఋత్విజులును, నాచార్యులును విశేషించి పూజనీయులు. మునువగుము అని పలికి యూరకుండి ధారణాక్రమమున సమాహితచిత్తుం డయ్యెను. యోగాభ్యాసబలంబున నిరోధింపంగ వాయువు లూర్ధ్వ గమనంబు నంగీకరించెను. అంత నామహనీయమూర్తి శ్రీహరి ప్రసాదపాత్రుండు కావున నాయాయవయవంబులనుండి ప్రాణములు బాసికొనుచుండ నవి వదలిన యింద్రియములు శల్య రహితము లగుచుండెను. ఆవిధమును గాంచి వాసుదేవాదు లచ్చెరువందుచుండిరి. విశేషించి యాగాంగేయుని యోగ నిరూఢింగొనియాడిరి. భీష్ముండు నిరోధింపంగా నాతనిమూర్ధశిర స్సును ఛేదించుకొని మహోల్కవలె నంతరిక్షమున కెగసి కొంత దూర మరిగి క్షణకాలమున నదృశ్యమయ్యెను. దేవదుందుభులు మ్రోసెను. పుష్పవృష్టి గురిసెను. సిద్ధసాధ్యాదులు పొగడిరి. ఇట్లుదేవవ్రతుండుభూతలంబునువదలి దివంబునధిరోహించెను.

భీష్ముండు తనయోగబలమున దివమ్మున కరుగ నాతని దేహ మును ధృతరాష్ట్రధర్మపుత్త్రనకులసహదేవులు వహించి యథా మర్యాదముగా సంస్కారవంతము గావించి చేయందగుకృత్య ములనొనరించిరి. అత్తరి గంగాదేవి తనతనయుని కుదకప్రదా నము చేయు టెఱింగి జలములనుండి వెడలివచ్చి వివర్ణవదన యగుచుం గౌరవులయెదుట నిలిచి కన్నీరు ధారగాం బ్రవహిం చుచుండంగా నేడ్చుచు నిట్లు పలికెను. నిర్దోషులారా! గాంగే యునివృత్తమును మీరు నెఱుంగుదురు వినుం దెలిపెదను. ప్రజ్ఞచేతను సత్కులముచేతను రాజవృత్తముచేతను నిరుపమా నుఁడు. ఆతనిగొప్పతనము వర్ణనాతీత మనందగును. పరశు

రాముఁడు గెలువఁజాలక చనియెఁగదా. అని పలుకుచు బోరున విలపించెను. మఱియుఁ బ్రీతి నిలుపుకొనఁజాలక యింతవాఁ డొకశిఖండిచే నిట్లగుటఁ గనియు నాహృదయము తిలప్రమాణ శకలములు గాకయున్నది. ఆలోచింపఁగా నిది వజ్రమయ మేమో అని యన్నలారా యని సంబోధించి వగచుచుండు నాగంగానదిం గాంచి శ్రీకృష్ణుఁడు దేవీ! ఊఱడిల్లు మూఱడిల్లుము. నీవు శోకింప నవసరము లేదు. దేవవ్రతుండు పరమగతి నొందినవాఁడు. శాపకారణమున వసువు మర్త్యలోకంబున వర్తించెను. ఆతనికై వగవకుము. ఒక్కశిఖండి యననేల? ఇంద్రాదులయిన నాతనిం జెనకంజాలరు. స్వేచ్ఛచేతనే యంపశయ్యపైఁ బరుండియుండి సురపదమునకు వలసినప్పు డరిగెను. ఆమహనీయుంగూర్చి విషాదంపడ నేల? అని యాశ్వాసించెను. పరాశరాత్మజుండును హితవచనంబుల నాసురనది నాశ్వాసించెను. ఆమెయుఁ దననెలవున కరుగ నెల్ల రామెవెంట నరిగి యామె యనుమతి నొసంగ మరలిరి.

మహామతులారా! ఈవిషయమునం దొక్కవిశేషము గలదు. శివునిమహిమమును శ్రీకృష్ణుఁడు కీర్తించుతావులు పెక్కులుగలవు. వానింగూర్చి మరల వ్రాయనేల? శివకేశవుల కభేదమనుటయే దానినుండి తేలెడుసిద్ధాంతము. రెండవది గాంగేయప్రవృత్తిని గుఱించినయది. గాంగేయునకు స్వచ్ఛంద మరణము గలదు. తనయిచ్ఛవచ్చినపుడు దేహమువదలుటకు శక్తి యాతనికిఁ గలదని భావము. అట్టిదిగుండఁ గలదా యని కొంద ఱచ్చెరువుపడుదురు. వారికి యోగవిద్యామహత్త్వము తెలియదనుటతప్ప వేఱొక్కసమాధానము లేదు. యోగము

నభ్యసించువారలు వాయునిరోధ మొనరించి దానిని లోపలనే సంచరించునట్లు లోనరింపఁగల్గుదురు. ఆస్థితియం దాదేహమున కేబాధ లంటవు. ఆయోగమునకే ప్రాణాయామమని పేరు.

"విషం న దేహం క్రమతే తదీయే
దష్టే సుఘోరైరపి పన్నగేంద్రైః"

(త్రిపురాసారసముచ్చయము)

భయంకరభుజంగములు తమవిషమును దేహమునం దెక్కించినను నది యాదేహమున వ్యాపింపదు. ఏల! వాయువు తనలోపల స్థానమును బూరించియుండును. అంతియగాక బాహ్యవాయువులు లోనికిం జొరఁజాలవు. రక్తము ప్రసరింపక నిలుచుండును. నీటిలో నున్న నాదేహము చెడదు. ఇంతయేల! అగ్ని దహింపఁజాలదు. ఈవిషయమును గుఱించియే

సూ. "తతః క్షీయతే ప్రకాశావరణమ్. ౫౨
ధారణాసు చ యోగ్యతా మనసః. ౫౩
స్వవిషయాసంప్రయోగే చిత్తస్వరూపానుకార
ఇవేంద్రియాణాం ప్రత్యాహారః." ౫౪

అని పాతంజలియోగసూత్రము లనుశాసించెను. ఈ స్థితియం దుండువాఁ డాహారమును కోరఁడు.

శ్రుతిః "లోకస్య ద్వారమర్చిమత్పవిత్రం
జ్యోతిష్మద్భ్రాజమానం మహస్వత్,
అమృతస్య ధారా బహుధా దోహమానం
చరణం నో లోకే సుధితాం దధాతు."

అమృతధారలను ద్విసప్తతిసహస్రనాడీమార్గముల యందు వెదఁజల్లుచుఁ జంద్రమండలసుధాగతసుధారసప్రవాహ

ములను వర్ణించుచుండునని సారము. ఉపాస్యదేవతాపాదారవిందమరందముం గ్రోలుచు తద్ధ్యానాసక్తులై ప్రపంచమును మానియుందురు.

సూ. "సోపక్రమం నిరుపక్రమంచకర్మ, తత్సంయమాదపరాంత జ్ఞానమరిష్టేభ్యో వా." ౨౨

"తత్ర సోపక్రమకర్మసాక్షాత్కారే తద్విపాకస్య ఝటితి భోగార్థబహుశరీరాణి గృహీత్వా యోగీ స్వేచ్ఛయా మ్రియతే" అని యోగసూత్రవృత్తి. యోగి స్వేచ్ఛగా మృతినొందఁగలఁడని దీనిసారము. కావుననే,

"కర్మభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున"

అని శ్రీకృష్ణమూర్తి యర్జునున కుపదేశించెను. స్వచ్ఛందమృతి యోగులకెల్లఁ గలుగ నవకాశ ముండునపుడు గాంగేయునివంటి మహాత్మునకుఁ గలుగు టొకయబ్బురమా? సామాన్యుల కీవిషయమున నిశ్చయము కలుగఁజాలదు. కాని పండితుల కిందు సంశయింపఁదగిన విషయమే లేదు. భీష్ముని శ్రద్ధయు, సూనృతవ్రతపరాయణత్వము, సర్వమానవులకు నుదాహరణములు. భగవద్భక్తులలో నుత్తమోత్తముఁడగు నీతనిచరిత్రము పరమపావనమైనది. సత్ప్రవృత్తికి నీతని నుదాహరణముగఁ గైకొనవలయును. ఇఁకఁ దరువాతి శ్రీకృష్ణచరిత్రమును బఠింతము.

గాంగేయుఁడు భూలోకమును వదలి దివి కరుగఁగా విహితసంస్కారము లొనరించి ధర్మరాజు తదేకచింత నుండెను. ధర్మజునిమనోదౌర్బల్యమును బోఁగొట్టందలంచి శ్రీకృష్ణుఁడనేకభంగుల రాజనీతులం దెలిపి భీష్మునికై పరితపింపకు ను

హెచ్చరించెను. శ్రీహరిమాటలనాలకించి [illegible] చిత్తుఁడై రాజ్యము పాలించుచుండెను. [illegible] మనస్సు నిశ్చితంబయ్యెనని యెఱింగి [illegible] శ్రీకృష్ణుఁడు తనయవతారఫలమగు [illegible] ర్యము సాగుటయు నిఁక ద్వారకకుంబో[illegible] దగుకార్యము లెవ్వియేనుండిన [illegible] అర్జునుఁడు శ్రీహరియుఁ గొలఁది కాలము [illegible] ముచ్చటలాడుచు నుండిరి. [illegible] నకు విచారమును గల్గించు కార్య[illegible] రము శ్రీకృష్ణపరమాత్మసంగతి కలుగుటయే [illegible] తలంచుచుండెను.

ఒక్కనాఁడు కృష్ణార్జునులు [illegible] కర్మ మేయే కాలముల నేయే కార్యము లెవ్వ రెవ్వరిచేత [illegible] చేయింపవలయునో యాయాకార్యములను [illegible] ఆసిద్ధాంత మతిశయము. కావున నర్జునుని [illegible] ప్రశ్నింపఁజేసెను. అంతనర్జునుం డా[illegible] గెను. కాలానుసార మాకర్మము [illegible] నిట్లు ప్రశ్నించెను.

శ్రీకృష్ణుం డర్జునునకు మరల తత్త్వజ్ఞానోపదేశము చేయుట.

* శ్రీకృష్ణా! ఆనాఁడు యుద్ధసమయమున [illegible]

---

* శ్రీమహాభారతాశ్వమేధపర్వము [illegible] గ్రహింపఁబడియెను. ఈయధ్యాయము [illegible] యముదనుకఁ గలవిషయసార మిందు గలదని [illegible] తావులయందుఁ బ్రమాణము లుదహరించునప్పు [illegible] బడును.

కలఁతనొందఁగాఁ దత్త్వము తెలుపు మహనీయవాక్యముల నను గ్రహించితివి. కాని యావాక్యములను సార్థముగను మది నిల్పుకొనఁజాలనైతిని. కృపాజలనిధివి కావున మరల వానిని నుపదేశించి నాకోరికం దీర్పుమా యని ప్రార్థించెను. ఆప్రశ్నము నాలకించి శ్రీహరి యాతనిం జేరఁదీసికొని యాలింగన మొనరించి పార్థా! ఆనాఁడు రహస్యార్థము నుపదేశించితిని. సనాతనాచారపద్ధతిని దెలిపితిని. బుద్ధివిహీనుఁడవై శ్రద్ధావిరహితుఁడవై వానినెల్ల మది నిలుపుకొనఁజాలవైతివి. అది నాకెంతయు నప్రియమును గల్గించెను. మరల వానిని సమగ్రముగాఁ దెలుప శక్యముకాదు. దుర్బుద్ధివైతివి. బ్రహ్మపదము నెఱుంగుటకు మిక్కిలి సాధనభూతములగు నాఁటివాక్యములను మరలఁ దెలుపఁదరమా. ఐన నీప్రశ్నమునకు బదులిడక యూరకుండ వలనుపడదు. వాత్సల్యము పెంపునఁ దెల్పెదను. చక్కఁగా విని యిఁకనైన మది ధరింపుము. ఈవిషయమును నొక్కయితిహాసరూపమునఁ దెలుపనెంచితిని. అది కల్పితమని యూహింపకుము. జరిగినదియే యని నమ్ముము.

పూర్వ మొక్కపరి నన్నుఁ జూడ నొక్కవిప్రోత్తముఁ డరుగుదెంచెను. ఉచితమర్యాదల నామహాత్ము నలరించి జ్ఞానధనా! తత్త్వజ్ఞానం బుపదేశింపుమా యని ప్రార్థించితిని. నాప్రశ్నమును విని యోగీంద్రుఁడు సిద్ధకాశ్యపసంవాదరూపముగ నున్న విషయమును దెలిపెను. అదియే నీప్రశ్నమునకు నుత్తరంబగును. తపశ్శాలియగు కాశ్యపుఁడు మహీసురవర్యుఁ డొక్కనాఁ డొకసిద్ధునికడ కరిగెను. ఆసిద్ధుఁడు విజితేంద్రియుఁడు గతాగతజ్ఞానపారంగతుఁడు. సంత్యక్తసంసారపరిగ్రహుఁడు. లోక

శ్రీకృష్ణుఁ డర్జునునకు మరలఁ ...

తత్త్వార్థకుశలుఁడు. సుఖదుఃఖ...
పాపపరిజ్ఞానకోవిదుఁడు. ...
నుచ్చనీచగతుల నెఱింగినవిద్వాంసుఁడు ...
బ్రహ్మతేజోవిరాజితుఁడు. ...
శ్యపుఁ డాతని చెంత కరిగి ...
వంబు మెఱయ నాశ్రయించెను. ...
నుండెను. నాలుగు దెసల వెలి...
వుర సంభాషణమునే నీకుం జెప్పుచున్నాను ...
అర్జునా! ఆవిషయమే నేను నీకు ...

ఆసిద్ధుఁ డావిప్రునిం గాంచి ...
బ్రాహ్మణోత్తమా! లో...
చేయుచు నానావిధహీనము...
యందు గొంతకాలము నివసించి ...
లోకమునకు వచ్చెను. ...
తముగ నుండఁజాలఁడను. ...
షముల చేతఁ బలుమాఱు ...
డను. ఈజన్మములయందు ...
భుజించితిని. పెక్కండ్రు ...
ద్రుల నెందఱినో యెన్ని ...
గుమారులను ...
దుఃఖముల ననుభవించితిని. ...
సంగతిని గాంచితిని. ధనముల ...
లొంది యెన్ని ...
గష్టముల ననుభవించితిని. ఎన్ని యా...

భవించితిని. మానసశారీరనానావేదనలకుం జిక్కితిని. పెక్కు నరకములం గంటిని. వానికష్టముల ననుభవించితిని జరారోగములు, భూరివ్యసనములు నన్ను బాధించెను. లోకు లనుభవించుసుఖదుఃఖాదిద్వంద్వముల ననుభవించితిని.

కొంత కాలమునకు విసుగుదోఁచెను. వెంటనే లోకతంత్రంబును వదలితిని లోకసుఖదుఃఖముల ననుభవించినవాఁడఁ గావున నిఁక వానిజోలికిం బోఁగూడదని యీమార్గము ననుసరించితిని. ఇట్టిసిద్ధిని బడయఁగల్గితిని. ఇది మాత్మప్రసాదఫలము' ఇంక నీలోకంబుల నాలోకింప నా కిచ్ఛ యుండునంతవఱకు బుద్ధిపుట్టదు శుభములే కలుగుచుండును దుఃఖములు కలుగఁజాలవు బ్రాహ్మణోత్తమా! ఇప్పు డీసిద్ధి నాకుఁ గలిగినదో యిఁక ముం దింతకుమించిన శుభగతులే నాకు గలుగుచుండును. అవ్యక్తంబగు బ్రహ్మపదము సులభంబే యగును. మరల నీమర్త్య లోకమునకు రాను. నీదెస సంప్రీతుఁడ నైతిని. నీవు కడుం బ్రాజ్ఞుఁడవు. నీకేమి యుపకార మొనరింపవలయునో నాకుం దెలుపుము. దాని నొనరింతును. నావలన నీ వేసిద్ధిని బడయఁ గోరివచ్చితివో యదిగల్గుటకు మంచికాల మిదిగో వచ్చెడిని. ఆసిద్ధిని కలుగఁజేయుదును. తప్పను నన్నుఁ దెలిసికొని వెదకుచు వచ్చితివి. నిన్నుంజూడ నామనస్సు తృప్తినొందినది. కావున నిన్నుఁ జేపట్టితిని. మనస్సునఁగలవిషయమును దెల్పుమా అని ప్రీతిమైఁ బ్రశ్నించెను. కాశ్యపుఁ డాహర్షసంయుతవాగ్జాలమునకుఁ బరమప్రమోదము నొందెను. మహాత్మా! నన్నుం బరతత్త్వప్రబోధనమునఁ గృతార్థాత్మునిగా నొనరించి జన్మమరణరూపదుఃఖము కలుగకుండఁ జేయుము.

సిద్ధవర్యా! శరీర మెట్లు నశించును? ఎట్టిది మరలఁ గలుగును? అతికష్టమగుసంసారమునఁ బరిభ్రమించుచుఁ బరము నెట్లొందగును? ఆత్మయుఁ బ్రకృతినివదలి యాశరీరమును విడలును! ఆశరీరమునుండియు ముక్తినొంది వేఱొండుశరీరము నొందును? మానవుఁడు శుభాశుభకర్మముల నొనరించి తత్ఫలముల నొందును? విదేహునకుఁ గర్మ మెందుండును? అను నీప్రశ్నములను విని యాసిద్ధుఁ డావరంబున నిట్లు బదులు చెప్పెను. కాశ్యపా! నీప్రశ్నములకు సంగ్రహముగ నుత్తరము పలుకుదు. ఆలకింపుము. ఆయుఃకీర్తికరములగుకర్మముల నెవ్వానిని శరీరగ్రహణకాలమునఁ జేయునో వానిఫలముల ననుభవించును. అవి క్షీణింప నదియు నశించును. దుష్కర్మముల నాచరించువాఁ డాయుఃక్షయపరీతాత్ముఁడై విపరీతఫలముల ననుభవించును. వినాశము దాపునకు రాఁగా వానిబుద్ధి వికృతిం బొందును. అవివేకి యగుమానవుఁడు తనసత్త్వము బలమును దనకగు యోగ్యదుకాలంబును జక్కఁగా బరికింపక హద్దుమీఱి యాహారములఁ గొనును. అవి తనకు విరుద్ధములైనను సహించును. ఇవి తనకు మంచివని యివి మంచివిగావని యాలోచింపఁడు. ఒక్కసారి యమితముగ భుజించును. ఇంకొక్కసారి దుర్భిక్షమున నసించును. కాలముగడచినదియు, నపక్వమును, గురుతరము, దుష్టము, విషమము, విరుద్ధము, విపులరసము నగునన్నమును దా నరయక భుజించును. ఆహారముప్పి నాహారమును దినును తిని నిద్రఁబొందును. సురతకేళికిం దొడంగును. పరిశేషించి యూ యాసపడును. అట్టివి మూఢునిదోషత్రయము బొందును. పగటినిద్రయం దాదృతిం గాంచును. అపరిశ్వన్న సేవనము వలన

దోషములు ప్రకోపించును. స్వదోషములు ప్రకోపించుటవలన మరణాంతికరోగము కలుగును. అర్ద్వ కర్గ్వముల మానుటయే రోగహేతువు. కామరోషములచేఁ గాయము నశించును. ఇదియే శరీరచ్యుతికి హేతువని యెఱుంగుము.

రోగవికారములు.

మిగుల బలవంతము లగుచి త్రిధికారములు చెలరేఁగి తీవ్రవాయువు ప్రేరేపింపఁగా దేహమునఁ నెల్లయెడల వ్యాపించి ప్రాణములకు శీఘ్రుంబె నాశనమును గల్గించును. ఉండ దేహమునఁ జోటు లేకుండఁ జేయును. *బలవంతములగు నావికారములు వ్యాపించి యెందెందు భిన్నము చేయునో యయ్యెడలు మర్మములను పేరులుగలవగుయు సర్వభిన్నత్వ మేల చేయకయుండును? దాన జీవమునకుఁ బరిచ్యుతి కల్గకుండునా? ఆవేదనలకుం దాళఁజాలక జీవుఁ డప్పుడే ప్రచ్యుతిం గాంచును. మర్మములు శిథిలతం గాంచఁగా నల దె ట్లుండఁగలదు? విప్ర ప్రవరా! శ్లేష్మము పేరం బరఁగుదోషము వ్యాపించి యావయవములను జడత నొందఁజేయుటే కాక లోపల వెలుపల నాచ్ఛాదించును. అంతటితో నూరకుండదుసుమీ. కంఠమున కడ్డపడును. ఊర్ధ్వశ్వాసమును గల్గించును. అట్టి స్థితియందా దేహమున నుండఁజాలక జీవుఁడు ప్రయాణము చేయును. జీవుఁడు వెడలుచుండుతఱి నవయవభాగములు చల్లఁబడుచుండును. స్రోతోమార్గములను గఫము నిరోధింపఁగాఁ

* అత్యర్థం బలవానూష్మా శరీరే పరికోపితః, భినత్తి జీవస్థానాని విస్థానాని తత్త్వతః. ౧౬. తతస్స వేదనోజీవ స్సద్యః ప్రచ్యవతే క్షరాత్, శరీరం త్యజతేజంతుశ్ఛిద్యమానేషు మర్మసు.౧౭.అని మూ.౧౭.అధ్యాయము.

జెడును. దాన నింద్రియశక్తులు చేష్టితములు నశించును. వాయు వంగములయందు దుర్వ్యాప్తిచే బాధగలిగించును. రోగములఁ బుట్టించును. గర్వమడంచును. సంధుల సడలించును. క్రమముగా దేహమును మ్రానుగ నొనరించి జీవుని బ్రయాణముచేయును. ఆ తరుణమున నాలుక యాడదు. చేతులు కాళ్లు కదలింప వలనుపడదు. వాయుగతుల ననుసరించియే యివియుండునని యెఱుంగవలయును. ఒక్కొక్క కాలమున నిట్టివి రెండుమూఁడు కలిసియుండును. ఆస్థితికే సన్నిపాతమని పేరు. అయ్యదియే తనువునుండి జీవు నెడఁబాపును.

వాయుగతులు దేహమున నుండనీక తన్ను వెడలింపఁగా జీవుఁడు తనకర్మములగతుల ననుసరించిపోవును. కర్మముల కనురూపములగు సుఖదుఃఖముల నామాయితనువులం దాల్చి యనుభవించుచుండును. తనకర్మఫలమును జక్కఁగా ననుభవించి తగినజన్మము నెత్తును. ఈరీతిగనే జీవుఁడు గతాగతముల ననుభవించుచుండును. పాపాత్ములు నరకము నొందుదురు. పుణ్యాత్ములు స్వర్గము నొందుదురు. ఇది విధివశమున నొందు నదియే కాని స్వతంత్రమార్గమునఁ గాదు. అంతియగాని నిశ్శ్రేయఃమగు మోక్షము నొందఁజాలరు. ఏమానవు లూర్ధ్వగతికిఁ బోవఁజాలుదురో అట్టి యుపాయము లివ్వి యని మహాత్ములు నిర్వచించిరి. ఆనిర్వచనమును వినిపింతు. సోమమండలమునందు, నక్షత్రమండలమునందు, సూర్యమండలమునందు ధర్మాత్ములుందురు. పుణ్యము క్షయింపఁగా నందుండి తొలఁగింపఁబడుదురు. అట్టిలోకము సుఖప్రదమగునా. శాశ్వతసుఖదము మోక్షముకదా. అట్టిదానికిఁ బ్రయత్నింపవలయును.

అనిపలికి గర్భావాసప్రకారం బెఱిఁగింపం దలంచి సిద్ధుఁ డిట్టులనియె. ఓబ్రాహ్మణోత్తమా ! శుభాశుభకర్మములకు ఫల మనుభవింపక తప్పదు. ఆత్మమనుష్యవశగతము కావున నదియే జన్మకారణమని యెఱుంగుము శుక్లశోణితములు కలిసి వనితా గర్భాశయమునఁ జొచ్చి బ్రహ్మశక్తి బీజత్వనిరూఢింపఁజేసి పిండంబగు ఆబీజము పిండము దేహమునఁ జైతన్యరూపత్వ మున వ్యాపించి శిరస్సు మొదలగునవయవముల నేర్పఱచును. జననకాల మాసన్నముకాఁగా నందుండివెడలి తనపూర్వకర్మ ములకు ననురూపములగు ననేకభేదవర్తనములఁ బొందును. అవి నశింపఁగా మరల జన్మము కలుగును. దీనికిం గారణము కర్మపరంపరయే యని యెఱుంగవలయును. ద్విజవర్యా ! * ఎంతకాలము పునరావృత్తి యనునదిలేని నిరుపమానముక్తి నొందకుండునో యంతకాలము వరుసగా జననమరణములు విడువక కలుగుచునే యుండును. కావున నట్టిపునరావృత్తిలేని మోక్షకారణమును దెలిపెద ఆలకింపుము.

దానము, వ్రతము, బ్రహ్మచర్యము, యథోక్తబ్రహ్మ ధారణము, దయ, పరధనదారవర్జనము, దమము, శమము, సంయమము, నానృశంస్యము, నియమము, యమము, నింద్రి యనిగ్రహము, జననీజనకగురుజనపూజనము, దేవతలను, బిత రుల, నతిథులను బూజించుట, సత్యము, సదాచారము, శుభ ప్రవర్తనము, ధైర్యము, క్రౌర్యమునిరసించుట యనునివి పుణ్య

* యద్యచ్చ కురుతే కర్మ శుభం వా యది వాఽశుభం, పూర్వదేహ కృతం సర్వ మవశ్యముపభుజ్యతే. తతస్తు క్షీయతే చైవ పునశ్చాన్యత్ప్ర చీయతే, యావత్తన్మోక్షయోగస్థం ధర్మం నైవావబుధ్యతే అనిమూలము.

వృత్తములు. ఇవిగలవాఁడు పుణ్యాత్ముఁ డనంబడు. వీని నాధారముగాఁ గైకొని మోక్షమునకుఁ బోవ నర్హుఁ డగును. వీని ననుష్ఠించుచుండిన ధర్మము పొడసూపు. దానిసూక్ష్మమార్గములనుబండితులకడనుండి తెలిసికొనవలయును. ధర్మసూక్ష్మములు వారిశీలవృత్తములే బోధించుచుండును. పెద్దలుపదేశించు శాంతగంభీరార్థవాక్యములు శ్రద్ధగా వినఁగా వానియందుఁగల విశేషము లంతఃకరణారూఢము లగును. అవల నాపదలు కలుగవు. సర్వదా సుఖముగలవాఁడగు బ్రహ్మాచరణమున నిష్ఠగలిగియుండి యింద్రియజయము శాంతియుఁ దోడుపడఁగాఁ బరబ్రహ్మానుసంధానము చేయుచుండువానికి ముక్తిలభించుట సులభంబై యుండు. అట్టివానికి హర్షశోకములవలని బాధలు గలుగవు. తీవ్రమోహాంధకారమునఁ జిక్కుపడఁడు. సంసారతాపములను వరుసగా వీడి మహానందము నొందును.

తత్త్వజ్ఞానవిశేషము.

సృష్టి చేయఁబూనినకాలమునందు బ్రహ్మ ప్రధానమను పేరుగల తత్త్వంబును గల్పించెను. చేతనముగలదానినిగా నొనర్చెను. అదియే క్షర మనఁబడును. దానికంటె బరమగు తత్త్వ మక్షరమనియు నమృతయనియుఁ జెప్పంబడు నామిథునమునుండి యుత్పన్నములయినవియే సకలభూతములని యెఱుంగుము. ఆద్వంద్వమే సకలజీవబీజమని శ్రుతివాక్యసంగ్రహార్థము. భూతములు గమనాగమనములను బ్రహ్మ కల్పించెను కావున నవి పరిభ్రమించుచుండును. పుణ్యాతిశయమున జీవాత్ముఁ డొక్కఁడు తన్నుఁజూడఁగా సుఖము ననుభవించుజన్మమునం గాంచును. విపరీతమైన దుఃఖము ననుభవించుజన్మమును గాం

చును. సుఖదుఃఖములనిత్యములనియు, దేహమపరిశుద్ధమనియు, సకలపదార్థములు నశ్వరములనియుఁ, గర్మనిరూఢత్వము జాడ్యమనియు నెప్పు డూహించునో యప్పుడు తన్ను నావరించి యుండు మోహాతిశయమును దొలఁగఁద్రోచి మోక్షము నొందవలయునని కోరును. సంసారసాగరమున మునుఁగఁడు. ఆస్థితి యందుండువానికిఁ గల్మషము లుండవు. జన్మము రోగము జరామరణములు నను వానిం గాంచి ప్రకృతికార్యమును జక్కఁగా నెఱింగి దానివలనఁ గలుగుక్లేశమునను విసుఁగు నొందుమానవులు పరమపదమునొందఁ బ్రయత్నింతురు.

ఆస్థితియందుండువాఁడు నిర్మానుష్యప్రదేశమునఁ గూరుచుండి మనస్సున నేచింతయును లేక యూఱటం గాంచియుండక తోఁచువానినెల్లఁ దొలగించుకొనుచు నిరాలంబనుండై యుండు. అట్టివాఁడే సర్వమిత్రుండగు, సర్వసహుండగు, నిర్జితేంద్రియుఁడగు నిర్భయుండునగు. కామక్రోధహీనుఁడు, శమప్రధానుఁడు, మానాభిమానవిహీనుఁడగు. సర్వభూతాత్మకత్వదర్శనముగలవాఁడగు. ఈచెప్పినసుగుణములయం దేదియుండినను ముక్తి నొందఁజాలును. అన్నియు నుండిన నిఁకఁ జెప్పవలసినదేమి!

లాభాలాభములు, ప్రియద్వేషములు, సుఖదుఃఖములు నెవనికి సమములుగ నుండునో ఆశపడుట అవజ్ఞత యెందును లేక సర్వధర్మములయం దాశ. ధర్మశీలత యనునవి లేకయుండునో మిత్త్రుఁ డొకఁడు శత్రు వొకఁడు నట్టివాని కుండరు. ధర్మార్థకామములయం దిచ్ఛ నాతని కుండదు. ఎవ్వని కకర్మభావము, తాపత్రయాపగమనము వైరాగ్యసుస్థిరత్వము నెవ్వని గల్గునో వారెల్ల నవ్యయపదంబన బ్రసిద్ధమగు ముక్తిని

గాంతురు. అసమాలంబనము, అశబ్దరసగంధస్పర్శము, అగుణము, నుల్లసితగుణము నగునాత్మను అభ్యాసనియతిచే [illegible] పొందును. సర్వసంకల్పముల విసర్జించి, మనస్సునందు [illegible] శాంతి నెలకొలిపిన యాపుణ్యపురుషుండు కట్టెలులేని యగ్ని వలె మెల్లగ వికారశూన్యమగు నిర్వాణమును బొందును. అని తెలిపి యోగి జనానుభావ్య మగుస్థానము నెఱింగించెను. దాని చేత యోగు లాత్మదర్శనానందంబు నొందుదురు. కాన దానిని శ్రద్ధమై నాలకింపుమని సిద్ధుం డిట్లనియె.

యోగమార్గములు.

ద్విజోత్తమా! యోగమార్గము లనేకములు వానియం దేమార్గమైనను భగవంతుని జేర్పంగలదు. *ముంజము శరీరము. ఆత్మ దానినుండి వెడలించిన యిషీకముగాఁ గనుఁగొనవలయును. ఇదియే యోగవేత్తలు చేయుదురు. తనువు నుండి వెడలించి జీవాత్మునిఁ గాంచును. ఈ యుపాయము నెప్పు డెఱుంగునో ఆతరుణమున యోగి జననమరణాదుల నొందఁడు. అంతియగాక భక్తులగువారికి నాపరమగు [illegible]. పరబ్రహ్మానుసంధానమే యిందులకుం గారణంబని యెఱుంగుము. దేహ మస్థిరమని యూహించి యాత్మయం దధికనిష్ఠగలవాఁడు భూతముల వేనివలనఁగాని భయము నొందఁడు. రోగాది దుఃఖములకు లోఁబడఁడు [1]యోగనిష్ఠుని శస్త్రములు

*ఇషీకాంచ యథా ముంజా త్కశ్చిన్నిష్కృష్య దర్శయేత్, యోగీ నిష్కృష్య చాత్మానం తథా పశ్యతి దేహతః. ౨౧. ముంజం శరీరమిత్యాహు రిషీకామాత్మని శ్రితాం, ఏతన్నిదర్శనం ప్రోక్తం యోగవిద్భి రనుత్తమం. ౨౨. అశ్వమేధపర్వము ౧౯ అధ్యా. 1 నైనం శస్త్రాణి విధ్యంతి నమృత్యు శ్చాస్య విద్యతే, నాతస్సుఖతరం కిఞ్చిల్లోకే క్వచన దృశ్యతే. ౨౫ అని మూలము.

వధింపఁజాలవు. జలములవలన మృతి యతనికిఁ గలుగదు. యగ్ని బాధయు నుండదు. ఏవికారము లాతనికిం బొడసూపవు. ఆతఁ డెట్టిపదమును గోరఁడు. తనయందే తన్నుం జక్కఁగా గనుచుం డును. కావున నాతని కద్దానిమించినసుఖ మేవిషయమున నున్నయ ట్లగపడదు. శాస్త్రీయమగుయోగానుష్ఠానమున నాత నికి విసుకుదోఁపకుండుటయే యిందులకుం గారణంబని యెఱుం గుము. అట్టి యనుష్ఠాన మెట్టిదో తెలిపెద వినుము.

తా నేమార్గము నెఱుంగునో యాత్రోవను విడనాడక మనస్సు నంతర్వర్తిగా నొనరించి బాహ్యగతి దానికిం గలుగక యుండంజేసి యెందు నిశ్చలతఁ గాంచునో యందు నిలుపవల యును. ఆమార్గ మెట్లందువో దంతములు, నాలుక,కంఠము,దవు డలు, గళనాళము, హృదయమును జింతింపవలయును. లోపల మన స్సెచ్చట మెలగునో తాను దానినుండి మరలింపక యందే నిలుపవలయును. అని తెలిపి కొండొకనవ్వుచు నావిప్రుండు నామోమునుగాంచి శ్రీహరీ! యాసిద్ధుండను నేనేకదా. నేనె ఱుంగనిదికలదా! అనిపలికి మఱియు నాకాశ్యపుం డడిగినదానికి ను త్తరంబుగా నే చెప్పిన మార్గంబు వినుమని మఱియు నిట్లు పలికెను.

లోపల నునిచినమనసు నేమఱక యాత్మ వెదకుతెఱఁగు సర్వోత్తమము. ప్రయత్నపూర్వకముగా మనస్సు స్థిరతఁ గాం చఁజేసి వివేకమున దానిస్వాధీనపఱచుకొని నిరంతరము ప్రకా శించుపరబ్రహ్మమును నేర్పఱియగుయోగి కాంచఁగలఁడు.

*ఆతత్త్వ మనాది. చక్షురాదీంద్రియములకు గ్రాహ్యము గాదు. సకలమలములవదలి ప్రసన్నమగుమనోదీప మాత్త్వమును గనంబఱచును. సర్వదిక్కులం బాణిపాదములు గలుగు. శిర స్సులు కన్ను లెల్లయెడలం గలది. ఆతత్త్వము సమస్త తేజో రాశి యయియుండంగా యోగి దాని నభ్యాసబలమున గాం చంజాలును ఇది బ్రహ్మవిద్యారహస్యము. దీనినంతయు నీకు నెఱింగించితిని. సుఖివిగమ్ము. పొమ్ము. నేనుం జనువాఁడ. అని పొగనంపిన సర్వసంశయవిరహితాత్ముండనై యాశిష్యుఁ డరిగెను. నేను నిన్ను దర్శింపవచ్చితిని. అని యాబ్రాహ్మణోత్తముఁ డదృ శ్యుండయ్యె. అర్జునా! పరమహితమగు నీవాక్యము నాలకించి తివికదా. అనాఁడు రథస్థుండవగు నీకు నీయర్థము చెప్పంబడి తిని. మఱచితివి. అని మఱియు వాసుదేవుం డాతని కిట్లనియె. [1]పార్థా! ఈతత్త్వము సంశయగ్రస్తచిత్తునకుఁగాని, సంస్కార రహితునకుఁగాని, శ్రద్ధలేనివానికిఁగాని యుపదేశింపఁదగని యొఱుంగుము. మున్ను నే నీవిషయమును దేవతలకు నుప దేశించితిని.మానవులయందు నిన్ను వదలిన నుపదేశింపఁ దగ్గువాఁడు నాకిపుడు గానరాఁడు. ఇది పరమరహస్యము. నీ నాఁడు నిశ్చయ మున దీని నెఱింగి యమృతవస్తు విదికదా యని తలంచితిని సకలదుఃఖములవదలి మానవుఁడు నిత్యముక్తుండై ప్రకా శించును. [2]వైశ్యులును, స్త్రీలును, శూద్రులును గుణవ

*న త్వసౌ చక్షుషా గ్రాహ్యో న చ సర్వైరపీంద్రియైః, మనసా ప్రదీ పేన మహానాత్మా ప్రదృశ్యతే. ౪౦. అని మూలము 1 నైతం [illegible] యం వ్యామిశ్రే ణేతి మే మతిః. నరేణాకృతసంజ్ఞేన విదగ్ధేనాకృతాత్మనా. ౫౬. అనిమూలము 2 ఇమం ధర్మం సమాస్థాయ యేపిస్యుః పాపయోనయః, స్త్రియో వైశ్యా స్తథా శూద్రాస్తేపియాంతి పరాంగతిం. ౬౦ [illegible]

నీవిషయము నెఱింగిన ముక్తులగుదురు. ఇఁక బ్రాహ్మణులు క్షత్త్రియులును ముక్తులు కారని యనుమానింపనేల ? ధర్మము నెఱుంగు నుపాయమును దెలిపితిని. ఫలసిద్ధిని బోధించితిని. మోక్షసౌఖ్యము ననుభవించుపద్ధతింగూడ నెఱిఁగించితిని. వీనినిమానిన సుఖపడుమార్గ మింకొకటి లేదని యెఱుంగుము. లోకమున నేమానవుఁడు శ్రద్ధావంతుఁడై లోకసంగమును మాని దానిచెంతకై నంబోవక యీయుపాయముల నెఱింగి ప్రవర్తించునో యాతఁడు మోక్షసామ్రాజ్యమున కధిపతి యగును. ఇంచుకంతయు సంశయము లేదు. ధనంజయా! తెలుపఁదగినదెల్లఁ దెలిపితిని. ఇంతకు విశేషించి తెలుపఁదగినది లేదు. *ఈయుపాయము నాశ్రయించి నిత్యము యోగమును సాధించిన నాఱునెలలకు నది సిద్ధించును. అని శ్రీకృష్ణమూర్తి యర్జునున కధ్యాత్మవిషయములు తెలిపి మఱియు నాతనిచిత్తము రియాడకుండఁ జేయుతలంపునుగొని యిట్లు మాటలాడెను.

బ్రాహ్మణగీతలు.

[1]విజయా ! నీవలని ప్రీతిచే నింకను గొన్నిరహస్యముల నెఱింగింతు. అవధానమున వినుము భార్యాభర్తలసంవాదమున నావిషయము గలదు. దానం దెలిసిన నీకీవిషయము బోధపడును. జ్ఞానవిజ్ఞానపారగుఁడగు బ్రాహ్మణుఁడొకఁడుండెను. నియతాత్ముఁడగు నాభూసురుఁడు విజనప్రదేశమున నుండఁగోరు

పార్థ క్షత్త్రియావా బహుశ్రుతాః స్వధర్మరతయోనిత్యం బ్రహ్మలోకపరాయణాః. ఉ.౨. అని మూలము.

* షణ్మాసం నిత్యయుక్తస్యయోగః పార్థ ప్రవర్తతే అని మూలము.

1 ఇది అనుగీతలయందు దిరువదవయధ్యాయమునుండి కలదని యెఱుంగునది.

వాఁడు. ఆతనిచెంతకుఁబోయి భార్య వినయముతో [illegible] నొప్పారంగా నమస్కరించి మహాత్మా! నాకు జ్ఞాన[illegible] గించి యథార్థాత్మవిద్యాభరితనిఁగాను గా [illegible] గాఁ జేయుమాయని వేఁడెను. దయచే నా[illegible] గరంగించెను. భార్య యిట్లువిచిత్రరీతిఁ బ్రశ్నించుట [illegible] మందహాసము ముఖారవిందమునఁ దోఁపఁ బల్కెను [illegible]! నేనే లోకమును నిన్నుఁగూడిపొందఁగలను! భార్య [illegible] పాదితలోకములను బొందఁగలదని పెన్నద[illegible] టిమహాత్ముని భర్తనుబడసిన నేనేగతికిఁ బోవుదును! [illegible] యమును ప్రశ్నమున నిమిడియున్నవి. [illegible] గాలా! ఈప్రశ్నమున కనూయమునడచను. [illegible] బదులు చెప్పెదను. ఓపికతో నాలకింపుము. నేను [illegible] గ్రహించినదాని నీ కుపదేశింతును. [illegible] డగు నాబ్రాహ్మణుం డిట్లు చెప్పఁబూనెను. [illegible] గ్రహించుటకుఁ దగిన కర్మములనియును [illegible] ములు సిద్ధించునని యజ్ఞానులగువారు [illegible] కర్మతులని కొందఱూహింతురు. వారు జ్ఞాన[illegible] గుదురు. నైష్కర్మ్య మీజగమునలేదు. [illegible] మున దానినెల్లరు నిందింతురు. కాని యోగ్యనైష్కర్మ్య[illegible] చేతను, మనస్సుచేతను, వాక్కుచేతను [illegible] లభించినతితీయాఫలంబగు. సాధ్వీ! [illegible] ప్రధానస్థలము. దాని నాశ్రయించి సర్వదా [illegible] దును. పరబ్రహ్మము నిష్కళంకమునగఁ గనంబడును. [illegible] గలిసిపోయుండఁ బ్రకాశించును. మిథునధర్మమును [illegible]

ముల నాపరబ్రహ్మమే తాల్చును. బ్రహ్మాదులందఱు నందు నక్ష రోపాసనము చేయుదురు. దాన శాంతియు నింద్రియవశీకరణ శక్తియుఁగలుగును. చారుశీలా! ఇఁక నక్షరతత్త్వము నెఱింగిం చెదను.

ఆయక్షరము స్పర్శరసరూపశబ్దగంధములు గాదు. చర్మ ముచేతనేని, నాలుకచేతనేని, నేత్రశ్రోత్రములచేతనేని నాసిక చేతనేని పరిగ్రహవిధానము నాచరింప నాయక్షరము శక్యము గానిది. నిర్మలమనస్సుచేతనే గ్రహింపఁదగినది ఆయక్షరమునుం డియే ప్రాణాదిపంచవాయువులును బ్రవర్తిల్లును. దానియందే లయించును. ప్రాణాపానసమానవ్యానోదానము లను పేరులు గల పంచవాయువులలోఁ బ్రాణాపానము లనునవి రెండును సమానవ్యానవాయువుల యంతర్భాగమునఁ బ్రవర్తిల్లుచుండు. ప్రాణాపానములకు నడిమిదెసను దాన వాయువు ప్రవర్తిల్లు. సద్గుణాఢ్యా! పురుషుఁడు శయనించినఁ బ్రాణాపానములు వదల వని యెఱుంగుము. వానియందు సమానవ్యానములు విలీన ములై యుండును. ఈవిషయము యోగులకు ననుభవసిద్ధము. ఉదానమునఁ బురుషుఁడు నిద్రించినచోఁ బ్రాణాపానములు విడువవు. ఇది యోగులు జ్ఞానదృష్టిం గాంచి పలుకుదురు ఇఁక నంతర్యాగమన నెట్టిదో తెలిపెద. సావధానవై యాకర్ణింపుము.

అంతర్యాగవిధానము.

సుశీలా! ఇపుడు చెప్పినపంచవాయువులును మనోబుద్ధు లు గలిసి యీయేడును అగ్నిహోత్రునకు జిహ్వ లనంబడు. వైశ్వానరుం డనఁగా నెవ్వఁడో యని సందియమందకుము. ప్రాణులశరీరమందుండి వెలుంగుచున్న యాత్మతత్త్వమే యని

యెఱుంగుము. *ఈయాత్మ రూపమైన జ్ఞాపయువకు ఘ్రేయము, దృశ్యము, పేయము, స్పృశ్యము, శ్రావ్యము, మంతవ్యము, అవబోద్ధవ్యము నను నీయేడును సమిధలగును వగుసగా ఘ్రాతయు, భక్షయితయు, ద్రష్టయు, స్ప్రష్టయు, శ్రోతయు, మంతయు, బోద్ధయు నగు నీయేడుగురు ఘ్రేయము మొదలగుహావిస్సుల (హోమద్రవ్యములను) అగ్నియందు హోమముచేయు ఋత్విక్కులగుదురు. ఇది సప్తహోతృవిధానపద్ధతి. అయగ్నిముఖములు పదియగు. అవి దిక్కులు, వాయువులు, సూర్యుడు, చంద్రుడు, పృథ్వియు, నగ్నియు, నింద్రుడు, విష్ణువు, ప్రజాపతియు, మిత్రుడు నననవియే యని యెఱుంగుము. శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, వక్తవ్యము, కర్తవ్యము, గంతవ్యము, విసర్గము, ఆనందము ననునివి హావిస్సులగు నీపదింటిని వరుసగా గ్రహించి యాహుతులు చేయు హోతలు. శ్రోత్రము, చర్మము, నేత్రములు, నాలుక, నాసిక వాక్కు, హస్తము, చరణములు, పాయూపస్థ లగునింద్రియంబులు. ఈరీతిగా దశహోతృవిధి ఈరెండింటిని జక్కగా దెలిసికొని యిందేపద్ధతినేని జీవాత్ముండు ద్రష్టగా నంతర్యాగమును యోగులు నడపుచుందురు అట్టివారు జననమరణవిముక్తిం గాంచి యవ్యయానందము ననుభవింతురు.

బహిర్యాగము (లౌకికము) చేయువారు గమనాగమనభ్రమణంబులను (మృతిజననసంసారప్రవృత్తులను) బొందుచుందురు. ఇదియే అంతర్యాగపరులకు బహిర్యాగపరులకును గల

---

* ఘ్రేయం దృశ్యంచ పేయంచ స్పృశ్యం శ్రావ్యం [illegible] వ్యమవబోద్ధవ్యం తా స్సప్త సమిధో మమ. అని మూలము.

భేదము. ప్రణవాదిరూపత్వనిరూపణచే వాక్కు జనించును. దానిని మనస్సనుసరించుచుండును పురుషార్థబుద్ధి నాశ్రయించి మనస్సు ప్రవర్తించుననియు నెఱుంగుము. అని భర్త బోధింపంగా నాబ్రాహ్మణి యిట్లు ప్రశ్నించెను. మహానుభావా! తొలుత వాక్కుగలుగు నంటిరి. దానిని మనస్సనుసరించు నంటిరి. మనస్సు పురికొలుపంగా వాక్కు వెడలునుగదా. అట్టివాక్కు పూర్వమావిర్భవించు టెట్లు? దానిననుసరించి మనస్సు ప్రవర్తించు టెట్లు? తెలుపవే యని వేడెను. ఆప్రశ్నను నాలించి బ్రాహ్మణుం డిట్లుత్తరము చెప్పెను. మనస్సును దాని సాయమును గూడి వాక్కును వెడలించుచుండును. ఈరీతిగా వెడలించుట ఆత్మసహాయమున నని తెలియవలయును. నీప్రశ్నము జనసామాన్యానుభవసిద్ధమే. కార్యమును బుట్టింప వాగనువర్తనము చేయవలసిన యవసరము మనస్సునకుం గలిగెను. కాబట్టి వాక్కును మనస్సనుసరించునని తెల్పితిని. దానివిధము వివరించెద వినుము.

మనస్సు వాక్కు ననునివి రెండును బ్రహ్మాకాశముం బోయి

అంతర్యాగస్తుతిః

తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానశ్శ్రద్ధా పత్నీ శరీర మిధ్మమురో వేదిర్లోమాని బర్హిర్వేదశ్శిఖా హృదయం యూపః కామ ఆజ్యం మన్యుః పశుస్తపోఽగ్ని ర్దమశ్శమయితా దక్షిణా వాగ్ఘోతా ప్రాణ ఉద్గాతా చక్షురధ్వర్యుర్మనో బ్రహ్మా శ్రోత్ర మగ్నీద్యావద్ధ్రియతే. సాదీక్షా యదశ్నాతి తద్ధవిర్యత్పిబతి తదస్య సోమపానం యద్రమతే తదుపసదో యత్సంచరత్యుపవిశత్యుత్తిష్ఠతే చ స ప్రవర్గ్యో యన్ముఖం తదాహవనీయో యా వ్యాహృతి రాహుతి ర్యదస్య విజ్ఞానం తజ్జుహోతి. యత్సాయం ప్రాతర త్తితత్సమిధం... శాంతిః శాంతిః శాంతిః. అని.

సృష్టికర్తవగు నో పరమేష్ఠీ! మాయికపురిలో నెవరధికులు, తెలుపుమని ప్రశ్నించెను. బ్రహ్మయు నాలోచించి మాయిక పురిలో మనస్సే శ్రేష్ఠమని బదులిడెను. వాక్కు బ్రహ్మ పక్షపాతమునఁ దెలిపెనని తలంచి మరల నిట్లు లడిగెను పరమేష్ఠీ! నేను నీకు సకలకామముల నొడఁగూర్చుదానను అట్టి నన్ను మనస్సునకంటెఁ దక్కువ యని నిర్ణయించితివి. ఏల! అనఁగా బ్రహ్మ వాణితో నో వాగ్దేవీ! నాకు రెండుదేహములగు మనస్సులు కలవు స్థావరమని జంగమమని వానిపేళ్లు * ఈరెండింటిలో స్థావరము నాచెంత నుండును జంగమమనస్సు నీకడ నుండును. నీవలన గోచరించునట్లు నగ్గడువర్ణము మంత్రము స్వరము నను నీమూఁడును జంగమమనస్సునం దుండును. ఈ జంగమమనస్సునకంటె నీవే యధికురాలవు అట్టి నీకంటె నాకడ నుండు స్థావరసంజ్ఞకమనస్సు శ్రేష్ఠము. కావున నట్లు బదులు చెప్పితిని. నీవిట్లు ప్రశ్నింపఁబూనుట న్యాయము కాదు అనఁగా నావాగ్దేవి చింతాకులయై మూర్ఛనొందినట్లు పలుకక యూరకుండెను. కొంతసేపట్లుండి మరల నిట్లనియె స్వామీ! ప్రసన్నుఁడవుకమ్మా యని భగవంతుని ప్రార్థించెను అని బ్రహ్మణుఁడు తెలుపఁగా నాయింతి యిట్లు లడిగెను. స్వామీ! ఏ విధముగాఁ గుందువొందినవాక్కు మరల చేరిచే సంతుష్టయయ్యెను. తెలుపుమని ప్రార్థింపఁగా బ్రాహ్మణుం డిట్లని బదులిచ్చెను. ప్రాణాపానములకడ వాణి నిలుచును. కావున బ్రాణాపానముల కలిగి యామె చింత మాన్పెను. అట్లగుట బ్రహ్మ ప్రాణాపానములే యని యెఱుంగుము. ఇవ్విషయ మెఱుంగుటయే [illegible]

* స్థావరం మత్సకాశే వై జంగమం విషయే తవ. అను [illegible].

ప్రాప్తిహేతువు. అనిపలికి మఱియు నిట్లు దెలిపెను. ఘోషిణి యనియు, నఘోషిణి యనియు రెండువిధములుగ వాగ్దేవి యలరుచుండు. అందున ఘోషిణి యుక్తము గాను. అయ్యది యమృతమును గాను ధేనువువలెఁ గురియుచుండును. రూపము దివ్యప్రభావములు సహాయములు కాఁగా నా బ్రహ్మవాదిని వఱలుచుండు. ఇట్టి బ్రాహ్మి తెలియంగలుగుట మహానందకరమని తెలియందగు.

ఘ్రాణచక్షుర్జిహ్వాత్వక్ఛ్రోత్రములను నింద్రియములైదును, మనోబుద్ధులు నొకయధిష్ఠానమునసుండియు నొండొంటి నెఱుంగకయుండు. ఒక్కదానివిషయము వేఱొక్కటి తెలియకయుండు. అనుటయు నావిప్రపత్ని యేవిషయ మెఱింగింపుమని ప్రశ్నించుటయు నావిప్రుఁ డిట్లు పలికెను. గంధము నాసిక యెఱుంగును. తక్కినయవియును దాని నెఱుంగవు. నాలుక రసమును గ్రహించును. తక్కిన వానికిఁ బనికి రావు. చక్షుస్సు రూపము నెఱుంగఁజాలు. ఇతరము లద్దానిం బరికింపఁజాలవు. చర్మము సంస్పర్శము నెఱుంగు. తక్కినగల వందులకుఁ బనికిరావు. శ్రోత్రము శబ్దము నెఱుంగు. తక్కిన వానికిఁ జాలవు మనస్సుయొక్క కృత్యము సంశయితసంవేదనము. ఈవిషయమునఁ దక్కినయింద్రియములు తగవు. నిశ్చ బుద్ధిదగు. ఈకార్యమున కితరములు శక్తములు గావు.

ఇంద్రియమనస్సులసంవాదము.

ఈవిషయమునఁ బురాతనేతిహాసము కలదు. దానిం దెలిపెద. అంత నీసంశయము తొలఁగును. ఆయితిహాసము మనస్సునకు నింద్రియములకు జరిగినసంవాదరూపమే యగు.

ఒక్కసారి యింద్రియములు మనస్సుతో మనమెల్ల సమాను లమే యేవిషయమునను భేదము లేదని ప్రశ్నించెను. మనస్సు బదు లిట్లు చెప్పెను. ఇంద్రియములారా! నాకును మీకును గల భేదమును దెలిపెద వినుఁడు. మనమెల్ల సమానులమనుట న్యాయము కాదు. *నాసిక నాసాయము లేకయున్న వాసన నెఱుంగఁ జాలదు. నాలుకయు నన్నుఁ బొందంగి రుచి గ్రహింపలేదు. నేత్రము రూపము నన్లే గుఱుతింపఁజాలదు. చర్మము స్పర్శ మును గ్రహించుశక్తి గలది గాకపోవును. చెవి నన్ను వదలిన శబ్దమును వినలేకపోవును. సత్యము వచింతును. ఆలకింపుఁడు. నేను విడనాడినచో నింద్రియములేవియును మీలో శక్తిగలవి గావు. అప్రయోజనము లయియే యుండును. చల్లారిననిప్పువలె నిర్మనుష్యగృహములవలె మీయాకృతులు గానఁబడును. కావున మనలో నేనే యధికుఁడను. ఇది యథార్థము. అని నొక్కిచెప్పుటయు నింద్రియము లిట్లు పలికెను.

మనస్సా! నీవు చెప్పినదంతయు నిజమే. ఇంతమాత్రము ననే యధికత్వము నీయందుఁ బొసంగునా! మమ్ము వదలినచోఁ గల నీ వొక్కవిషయమునైన ననుభవింపఁజాలవు వేని నీప్రత్యేకశ్రేష్ఠ తను జెప్పుకొనవచ్చును. మాలో నొకయింద్రియము నిన్ను వదలిన నాయింద్రియానుభవము నీవొందుము చూతుము. ఈవరకులో నీవాఱితేఱితివేని మాకంటె నధికుఁడవని యొప్పుదుము ఘ్రాణ

* న ఘ్రాతి మామృతే ఘ్రాణం రసం జిహ్వా న వేత్తి చ రూపం చక్షు ర్న గృహ్ణాతి త్వక్స్పర్శం నావబుధ్యతే. ౧౮. న శ్రోత్రం బుధ్యతే శబ్దం మయాహీనం కథంచన, ప్రవరం సర్వభూతానా మహ మస్మి [illegible] ౧౫. అని మూలము.

మున గంధమును,జిహ్వచే రసమును,శ్రోత్రమున శబ్దమును,నేత్రమున రూపమును,చర్మమున సంస్పర్శశక్తిని గ్రహింపఁజాలుదువు. అంతియకాని వేఱొకదానిచేఁ దద్వ్యతిరిక్తపదార్థమును గ్రహింపఁజాలవు. ఇట్టి నీవేకారణమున నాధిక్యము నొందనాసపడి యెదవు? అంతియకాదు. ముందు మేమవలంబించినఁ బిదపఁగదా వాని నీవనుభవింతువు. కావున నీవే యూహించి నిజము చెప్పుము. అపు డెక్కడను విషయము నిర్ధారణముగు. నీవడఁగినను బ్రాణమును గాపాడుటను మాయందే బోధకముగు పదార్థమును గలిగించుటకు శక్తిగలదు. ఆవిషయమును గూడ నీవే యాలోచించి తెలిసికొనుము. ఇది యిట్లుగా దట్టులని నిర్ధారణముచేయ సమర్థులగు శిష్యులకవసరంబోయి తెలుపఁగా నావిషయమునఁ గలసారమును ఆశిష్యు లుగ్గడింపఁగా వినుచున్నయుపాధ్యాయుఁడవలె మమ్ముఁ జేపట్టి (సాయము గొని) విషయసుఖముల ననుభవింతువు. నీవు కలలుగాంచి నపుడు మాసాయము లేనందున నావిషయములు బొంకు కాఁగా ద్వారములేనియింటికింబోయి మరలినట్లు నీవూరకుందువు. కాని సత్యముగా నావిషయము ననుభవింపఁజాలుదువా? ఇంతదనుక నిజముకదా. * కావున మేము నీవును గలిసిన సుఖానుభవము కలుగు.

ఈరీతిగా నింద్రియములు మనస్సు సంవాదముచేసెను. అని తనభార్యకుఁ దెలిపి మఱియు నొక్కయపూర్వవిషయము నెఱిఁగింపఁబూని యావిద్వాంసుఁ డిట్లనియె. పతివ్రతా! ఒకా

* అస్మాన్ వినా నాస్తి తవోపలబ్ధిస్తావద్వినా త్వాం న భజే త్స) హర్షః. అని మూలము.

నొకకాలమునందుఁ బ్రాణాదులగు వాయువులు బ్రహ్మను దర్శింపఁ బోయి మహాత్మా! మాయేవురిలో నెవ్వఁ డధికుఁడు! తెలుపు మని బతిమాలిరి. ఆబ్రహ్మయు వారిప్రశ్న నాలకించి వాయు వులారా! మీలో నెవ్వఁడడగినఁ దక్కినవార లడఁగుదురో ఎవ్వఁడువర్తించిన నందఱు ప్రవర్తింతురో వాఁడధికుఁడగును. ఇఁకఁ బొండు అనియె. వాయువు లప్పటికిని బోవక నిలు వంబడి ప్రాణవాయువు మొదలయినదను దమవలన నాకార్య ములు సాగునని తెలుపుకొనిరి. బ్రహ్మయు నాకావిధము తెలియదా? మీమీవిశేషవృత్తినెఱుంగుదును. ఏసమయమున నేవాయువువలన నాకార్యమగునో యపు డది యధిక మనం బడు. కావున నొక్కొక్కకాలమం దొక్కొక్కరుగా నెల్ల రధి కులే యగుదురు. అన్యోన్యమైత్రి గలిగియుండుఁడు. పరస్పర భావనాపరులుగనుండుఁడు. అట్లుండుటవలనమీకు మేలుగలుగు. ఇఁకఁ బొండని హెచ్చరించెను ఆయుపదేశమును విని వాయువు లన్యోన్యద్వేషము మానియుండెను. సాధ్వీ! వాయువిషయమైన మఱియొకవృత్తాంతము కలదు. అది నార దమునికి, దేవమతుఁ డనుమునికి జరగినసంవాద మనంబడు. దానిం దెలిపెద. దాన మఱికొన్ని సంశయములు తొలఁగు. చక్కఁగా నాలకింపుమని బ్రాహ్మణుం డిట్లు తెలిపెను.

మున్నొకసారి దేవమతుఁ డనుబ్రాహ్మణుఁడు ముని వతంసుఁ డగునారదముని నొక్కపవిత్రభూభాగమున దర్శించి ప్రణతుఁడై యాతనిఁ బ్రసన్నుంజేసి భక్తివెలయఁగా నాతని దాపునఁ గూరుచుండి చేతులుముకుళించి కరుణాసీరనిధీ! పుట్టు చున్నజంతువునకు వాయువు లేనింటియందును దొలుదొలుతఁ

ప్రవర్తించునదేది ? తెలుపుమా యని ప్రశ్నించెను. విప్రప్రవరా! గర్భసంవాసమునను దొలుతనే వాయువు జంతువును బ్రవేశపెట్టునో యాజంతువు పుట్టుతఱి నావాయువునను దర్వాతివాయువు ప్రవర్తించును మఱియొకవిశేషంబు గలదు. పురుషునియందు సమాననామముగలవాయువు, స్త్రీలయందు వ్యానమనువాయువు శుక్లశోణితములఁ గల్గించును.ఆ రెండును విధివశమున నొకచోటఁ గూడఁగా గర్భము నిలుచును. శోణిత సంసృష్టమగు శోణితమువలనఁ బ్రాణవాయువు దొలుతఁ బ్రవర్తించును. ప్రాణమున వికృతినొందినశుక్లమున నపానవాయువు ప్రవర్తించును. ప్రాణవాయు వధోగతిగను, అపానవాయు వూర్ధ్వగతిగను బ్రవర్తించును. ఈ రెండింటిచేతను బ్రాణమయములగును దాన వ్యానసమానవాయువులు ప్రవర్తించును. పావకుఁడు సర్వదేవతాస్వరూపుఁడు గావునఁ బ్రాణాపాన వాయువులకు నడుమ ప్రవర్తించును.ఆభవ్యమూర్తిని సస్తసులు తత్త్వవేత్తలు గావున నుదానరూప మనుదురు.

అహోరాత్రములు శుభాశుభములు సత్యాసత్యములు సదసత్తులు నీమొదలగుద్వంద్వములు ప్రాణాపానములను వాయువులకు మఱియొకపేరులు.ఆవాయువులకు నడుమనుండు వహ్నియు నుదానవాయువు, దాని నిర్ద్వంద్వభావము నను వాని నంతర్యాగవిద్యాప్రవీణులు గనఁజాలుదురు. పరమశాంతిబ్రహ్మ మనువాని కెట్లు భేదమనునది లేదో యట్టులున్న యామహా వస్తువు ననఁగా నుదానమే యని చక్కఁగాఁ బెద్దలు పలుకుదురు. మేమును బ్రహ్మనుండి వింటిమి. ఇంద్రియమనో వాయువులపద్ధతులు కనుఁగొనుట వీనికిఁ బరమంబగుతత్త్వంబును

గనుఁగొనుటకుఁ గారణమైయుండును. అని యాసంవాదమును దెలిపి యాబ్రాహ్మణుం డాకళత్రమును దయాపూర్వకముగాఁ బరికించి సాధ్వీ! నీకొకరహస్యవిషయమును దెలిపెదను. అది యత్యుత్తమము. వినవలయు. అని యిట్లు తెలిపెను.

జీవాత్మస్వరూపనిరూపణము.

కరణము కర్మము కర్త యను నీమూఁడుకారకముల చేతను సమస్తవిశ్వము వ్యాప్తమైయున్నయది. మోక్షము నాల్గవది. ఈనాలుగు హోతలను పేరుగలవి. వీనిచే జగం బావృతమయియుండును. ఈనాలుగుహేతువులను సాధనమును విశదీకరింతును. వినుము * నాసిక లోనగు పంచేంద్రియములు మనోబుద్ధులు నను నీయేడును గుణహేతువులు. వీనినే కరణహేతువులనియుఁ జెప్పుదురు గంధరసరూపశబ్దస్పర్శములు మంతవ్యము బోద్ధవ్యము నను నీయేడును కర్మహేతువులు. ఘ్రాతయు, భక్షయితయు, ద్రష్టయు, వక్తయు, శ్రోతయు, మంతయు, బోద్ధయు, నను నీయేడును కర్తృహేతువులు వానివిషయానుభూతి నాజీవాత్ముఁడు తా నగుణస్థులు మోక్షహేతువులు. కరణకర్మకర్తృకారకాత్మకుఁడు జీవుఁడు. ఆతఁడు భోక్తయే కావునఁ దక్కిన యనేకవిషయమూర్తులగు హవిస్సుల నుదాసీనత్వమను స్రుక్కునం దునిచి వేల్చునిష్ఠ చేత నాత్మస్వరూపంబగువహ్ని ప్రజ్వలితంబయి యవిద్యా ధూమరహితంబగుచుఁ బ్రకాశించునని మోక్షప్రకారము. ఆపద్ధతి విడనాడి భోక్తయగునెడల నదియే బంధకారణంబగు.

* ఘ్రాణం జిహ్వా చ చక్షుశ్చ త్వక్చ శ్రోత్రం చ పంచమం, మనోబుద్ధిశ్చ సప్తైతే విజ్ఞేయా గుణహేతవః. అని మూలము.

అని నిర్ణయించి ముక్తభావమునకు మూలంబగు యోగయజ్ఞ
మునందు నేను ప్రవృత్తుండనై యున్నాండను. దానికి సర్వ
పరిత్యాగము దక్షిణయగు. దానిచే సకలభూతాత్మకుండగు
నారాయణుండు ప్రీతుండై స్వీకరించును. ఆయవస్థనే మహా
త్ములు ముక్తియని పలుకుదురు. అని బోధించి బ్రాహ్మణుండు
మఱియు నిట్లు తెల్పెను.

సాధ్వీ! చక్కంగా నాలకింపుము. శాస్త యొక్కండే. కాని రెండవవాండు లేడు. అతనిశాసనంబుననే యేనుజరించు చున్నాండను. గురు వొక్కండే. రెండవవాండు లేడు ఆగురువు బోధించినయర్థమును చిత్తములోం బదిలపఱతును. శ్రోత యొక్కండే. రెండవవాండు లేడు. అతనియాజ్ఞానుసారము వర్తింతును. విద్వేష్ట యొక్కండే. అతని యిష్టము చొప్పున వ్రాలి యొసరుగడపుదును. ఆయాపదలం దొలంగునుపాయము పెద్దలనుండి విన్నాండను. ఈవిషయమున నొకయితిహాసము కలదు. అది సర్వదేవర్షులకు బ్రహ్మను నైనది. దేవాదు లొక్క సారి బ్రహ్మకడకుంబోయి మాకు నేది హితమో తెలుపుమని ప్రార్థించిరి పరమేష్ఠియు నక్షరోపాసనమే హితమని తెలిపెను. దానిని విని వారెల్ల నలుదెసలకుం బరుగెత్తిరి. సర్పములకుం గఱచుట పూర్వమే యలవడి యుండెను. అసురులకు దంభభావము స్వభావమయ్యెను. దేవతలకు దాన మట్లే యాలవడి యెను మహర్షులకు నంతరింద్రియనిగ్రహము (దమము) సాధక మయ్యెను. శాస్త నొక్కనినే పొంది యొక్కశబ్దముచేతనే

రింపఁబడినను నానావిధవ్యవసాయములు గలవారలైరి.

గురు వొక్కండే కాని రెండవవాండు లేడు. పాపనిష్ఠం

ప్రవర్తించినజీవుఁడు పాపచారియగును. శుభకర్మమునఁ ప్రవర్తించిన శుభచారి యగును కామప్రవర్గసుండై న నింద్రి యవశుం డగును. ఇంద్రియములజయించిన బ్రహ్మచారి యగును అపేతవ్రతకర్ముఁడై కేవల బ్రహ్మనిష్ఠుఁడగువాఁడు బ్రహ్మచారి యనంబడును. బ్రహ్మమే సమిధలు. బ్రహ్మమే హుతవహుఁడు ఆపస్సులు బ్రహ్మమగు. గురువు బ్రహ్మమే. ఇదియే బ్రహ్మచర్య సూక్ష్మవిషయమని యెఱుంగవలయును.

పంకజలోచనా! ఆయక్షరోపాసనమున దుర్గమును దాఁటుదు. మున్నే దాఁటితిని దానింగడచి క్రోధతిమిగమ్మును, లోభవ్యాళబహుళంబును, కామతస్కరదూషితమును నగు దుర్గమును గడచి యొకమహావనమును బ్రవేశించితిని. అని తెలిపిన నాబ్రాహ్మణి మహాత్మా! యావనం బెట్టిదని ప్రశ్నించిన నాబ్రాహ్మణుం డిట్లు పల్కెను.

సుశీలా! దానఁ బృథగ్భావము కానరాదు. దానికంటె సుఖ మెందును లేదు. అపృథగ్భావము లేదు. దుఃఖ మంతకంటె నెందును లేదు. దానికంటె సూక్ష్మ మెందును లేదు. దానికంటె మహత్తర మెందును లేదు సూక్ష్మతరమైనదియు లేదు. తత్సము సుఖమెందును లేదు. అందుఁ బ్రవేశించినవారు శోకింపరు. సంతోషింపరు దేనికిని భయంపడరు. ఎవ్వరిని భయపెట్టరు నిశ్చింతముగా నవ్వనంబుం బ్రవేశించిన నిర్వృతి లభించును. ఆమహావనమున నేడు మహాద్రుమములు గలవు. ఏడుఫలములు గలవు. ఏడుగు రతిథులు గలరు. ఏడాశ్రమములు గలవు. ఏడు సమాధులు గలవు. ఏడుదీక్షలు గలవు ఇదియే యాయరణ్యరూపమని తెలియందగును. అందుఁ గొన్నింటికిఁ బంచవర్ణములు గలుగును

మములు ఫలములు గలవు. కొన్నింటి కేకవర్ణ ఫలపుష్పములు కొన్నింటికి ద్వివర్ణ ఫలకుసుమములు గలవు. కొన్నింటి కవ్యక్త వర్ణఫలప్రసవములు గలవు. అన్నియుఁ బరిమళవంతములు, మధురతరఫలములు గలవియే యగు.

ఆయరణ్యమునందుఁ గలవృక్షములకు దీతాగుణము కలదు. అతిథి తృప్తిచేయుస్వభావము కలదు. సాధ్వీ! అతిథు లనఁగా బ్రహ్మసమానులని యెఱుంగుము. ఆమహర్షులు సర్వదా మహానందసుఖ మనుభవించువారలని నమ్ముము. దిక్కులకు నాకాశమునకు(పైభాగమునకు) హద్దు లివి యని నిర్ణయింపరాదు. మఱియు నావనమున వేఱొక వెలుఁగు ప్రవేశింపఁజాలదు. క్షేత్రజ్ఞుఁడే సూర్యుఁడు. ఆసూర్యు నారాధించిన సంసారభయమును దొలఁగించును. అందు బ్రహ్మసంభవముగుజలము పాఱుచుండును. నదు లాజలము నిండియుండ వెలుంగుచుండును. నగము లుండును. తపస్విలందఱు నవ్యయమగుపదమును గాంచఁగల్గుదురు. ఆనదీజలపాన మట్టిదని తెలిసికొనుము. ఆయరణ్య మిట్టిలక్షణములు కలవి సాధ్వీమణీ! ఆవిపినమునందు శాస్త్రసిద్ధ నియతింబూని సత్తపోధనముగలవార లగుచు మహర్షులు శాంతియు నంతరింద్రియని గ్రహము నిస్పృహత్వము తమకు భూషణములుగాఁ బ్రకాశింపఁగా సమాహితచిత్తులై నివసింతురు. వాసనచూడఁగోరక చవిగొనఁ దలంపక దర్శనము స్పర్శనము ననువాని నాచరింపక విననొల్లక సంకల్పము మనస్సులఁజేర్పక నిష్టార్థములనుగోరుటయు ననిష్టార్థముల మానుటయు ననువాని నొల్లక యుండుందురు. నేను నట్లే యుండుండువాఁడను. మేలు కలుగవలయుననియుఁ గీడుఁ

రాఁగూడదనియుఁ గోరను. ఇది మంచిమార్గమని [illegible] నేను స్వభావవిషయమునఁ గనులసత్త్రమునందలి [illegible] వలె మది నుంచితిని. అని తెలియంబలికి [illegible] స్సంశయములఁ దొలఁగించువాఁడై యిట్లు [illegible].

సాధుమతీ! ఈవిషయముననే యొక [illegible] కలదు. అది యతికి నధ్వర్యునకును సాగినది. [illegible] ఆకర్ణింపుము. ఒకానొక కాలమున నధ్వర్యుఁ [illegible] ఁ ... ంచుచుండెను. యజ్ఞకార్యమున నిట్లు బద్ధ [illegible] డుండం గాంచి యొకయతి నియతుఁడు [illegible] * [illegible]! ఇది హింసకాదా యని ప్రశ్నించెను. అందుల [illegible] సమాధాన మాయతి కిట్లు చెప్పెను. యతీ [illegible]! [illegible] నశింపదు. ఊర్ధ్వలోకముల నొందును [illegible] నృతములని నీవు నమ్మిన నిట్లు ప్రశ్నించియుందువు. [illegible] ముచితమైనదికాదు. అని [illegible] భూతమయమగు నీభాగము మృతినొందదు [illegible]! [illegible] భూతములభాగము లాయాభూతములఁ [illegible] వానిలో) గలియును. [illegible] సుఖము నొందునట్లు యజ్ఞకృత్య [illegible]. ఆయధ్వర్యుఁ డిట్లు పలుకఁగా విని యతి [illegible] నిట్లు ప్రశ్నిం చెను. ఆర్య! ఈభాగము పూర్వలో [illegible]

* యతిరధ్వర్యుమాసీనో హింసేయమితి [illegible] ప్రత్యువాచ నాయం భాగో వినశ్యతి. [illegible] శ్రుతిరియం తథా. [illegible] యదస్య వారిజం కించిదపస్తత్సం ప్రపద్యతే. [illegible]

దము ఈ కార్యము నొనర్చుటవలన నీకే ప్రయోజనము సిద్ధించును? చక్కఁగా వివరింపుము. అని హింసాస్వరూపమును నిరూపించి తెలుపఁగా నధ్వర్యుఁ డిట్లు పలికెను. యతివర్యా! భూమిగంధము ననుభవించుచున్నాఁడవు. ఆపోమయరసములను బీల్చుచున్నావు. తేజోరూపములను జూచుచున్నావు. వాయుగుణములను స్పృశించుచున్నావు. ఆకాశమువలనఁ గలిగినశబ్దముల వినుచున్నావు. మనస్సుచే నూహించుచున్నావు. ఈమహాభూతములను బ్రాణములనుగా నీవు తలంచుచున్నవాఁడవు. ప్రాణాదానమునవివృత్తుఁడవైతివి. హింసావిషయము నాక్షేపించుచున్నాఁడవు. హింసలేక కదలమెదల వలనుపడదు. ఇందుల కేమనియెదవు? ఆగమము పశుహింసచే యాగమొనరించినయెడల స్వర్గాదిపుణ్యలోకానుభవము సిద్ధించునని తెల్పుచున్నది. అయ్యది యసత్యమా. ఆగమముల నెఱింగిన నీవే యాలోచించి పలుకుము. అను నీసమాధానమును విని యతి యిట్లు పలికెను.

హింస పాపమని యాగమములయందుఁ గాంచియే నేను బ్రశ్నించితిని. కావున నందులకే సమాధానము పల్కుము. అనుటయు నధ్వర్యుఁడు యతీంద్రా! నీవు సమాధియందుఁ బ్రాణనిరోధము మనోలయము నను నీరెండింటిని బుణ్యకార్యములుగా నొనరించుచు యోగనిరతుఁడ వగుచున్నాఁడవు. ఇయ్యది హింసకాదా అన యతి యిట్లు పలికెను. అక్షరమని క్షరమనియు ద్వైధీభావ మాత్మకుఁ గలదు అందు నక్షరము సద్భావము. క్షరము స్వభావము. అగునని యెఱుంగుము. ప్రాణములు జిహ్వయు మనస్సత్త్వములు రజస్సుతోటి సద్భావ

మగు. ఈభావములను వదలి నిర్ద్వంద్వుఁడై [illegible] నిర్మముఁడై జితేంద్రియుఁడై సకలవిషయములను [illegible] వానికి నెందును భయము లేదు. కావున [illegible] సాధనమగునని తెలిసికొనవలయును. అనఁగా [illegible] నాలకించి మహాత్మా! పెద్దలగు మీవలన [illegible] గ్రహించినవాఁడు కీడును మేలును గనుఁగొనఁగలఁడు [illegible] బశుకార్యమున మీరనుగ్రహించినట్లు [illegible] చిదచిద్ద్వయమును విభజించి దానిచే హింస [illegible] గలుగకయుండ జన్నము చేసి మేలుగాంతును. [illegible] బ్రాహ్మణా! పశుయజ్ఞముకంటెఁ దపోయజ్ఞము [illegible] విషయము నెఱిఁగింపఁబూనితిని [illegible] అని తెలుపఁగా నాయధ్వర్యుఁడందుల [illegible] తపోయజ్ఞమునఁ బ్రవర్తించెను.

అని యజ్ఞస్వరూపము నీరీతిగాఁ జెప్పి [illegible] తనభార్యతో మరల నిట్లు తెలిపెను. [illegible] తనముగు నితిహాసము కలదు. [illegible] నకు జరగినయది. వేయిబాహువులుగల [illegible] భూపాలుర నెల్ల జయించి యొకనాఁడు సముద్ర[illegible] గుచు నాతనిజయింపఁ దలంపుగొని [illegible] చెను. సాగరుఁడు భీతుఁడై వచ్చి [illegible]! [illegible] ముల వర్షింపకుము. నేనేమి చేయవలయునో [illegible] యందుఁ బెక్కుజంతువు లున్నవి. [illegible] చున్నవి. రాజేంద్రా! వాని [illegible] వానిం జంపుట న్యాయమా అని సముద్రుఁ[illegible]

కరా! లోకమున ధనుర్ధారులలో నెవ్వఁడేఁ గలిగినఁ దెల్పుము. యుద్ధమున నన్ను మార్కొనఁజాలు వీరునింగానక వెదకుచున్నాఁడను. అనుటయు సాగరుఁడు రాజేంద్రా! జమదగ్ని ముని యుండు బెఱుంగుదువుకదా. ఆతనిపుత్త్రుఁడు నీకు యుద్ధమున నాతిథ్య మియ్యఁగలఁడు. పొమ్ము. అనుమాట చెవుల సోఁకగనే మహోత్తరక్రోధమునఁ బయనము సాగించి యాజమదగ్ని యాశ్రమమునకుం బోయెను. సేనాసమేతముగా నాయాశ్రమమునకు బాధ గల్గించెను. అంతఁ బరశురాముఁడు దుర్వారతేజమునఁ బ్రజ్వలించుచుఁ గుఠారధారచేఁ గార్తవీర్యుని బాహుసహస్రముల ఖండించి వధించెను. తద్బంధువు లెల్లఁ బరశురాముని జుట్టుముట్టి దివము నలంకరించిరి. హతశేషులు కానలపాలైరి. * రాజు లిట్లు హతులగుటయు నున్నవా రడవులపాలగుటయుఁ గారణములుగా ధర్మరక్షణము లేమిఁ బ్రజలు వృషలత్వము నొందవలసినవారైరి. రాజులు పరశురామభయమునఁ దమధర్మము ననుసరింపకపోవుటయు బ్రాహ్మణులు వారలకుఁ దోడ్పడకుండుటయుఁ గారణములుగా వృషలతనొంది ద్రవిడులు,నాభీరులు, పుండ్రశబరు లనఁబరఁగిరి. ఈజాతులవారు వృషలనామధేయులు పరశురాముఁ డంతటఁ నూరకయుండక కోపావేశమున నిరువదొక్కసారులు తిరిగి రాజులవంశము లేకయుండఁజేసెను. అత్తఱిఁ బరశురామున కొక్కమనోహ

---

* తేషాం స్వవిహితం కర్మ తద్భయాన్నానుతిష్ఠతాం, ప్రజా వృషలతాం ప్రాప్తా బ్రాహ్మణానామదర్శనాత్. ౧౫. ఏవం తే ద్రవిడాభీరాః పుండ్రాశ్చ శబరైస్సహ, వృషలత్వం పరిగతా వ్యుత్థానాత్క్షత్రధర్మిణః. ౧౬. అని మూలము.

రాకొశవా కొంకకట్టి వినఁబడను రామా! రామా! [illegible] మును వదలుము. క్షత్రబంధువుల నిఁక [illegible] వారు లిట్లు చేసితివి. ఇంకనైన సూరనుము. [illegible] గానే ఋచీకప్రముఖులగుమహర్షులు వచ్చి [illegible] రాముఁడు వారితోఁ దనతండ్రిని చంపిన [illegible] మరల స్మరించుచు నిట్లు పలికెను. మునివరులారా! [illegible] మమునుండి నన్ను మరలింపఁ బూను [illegible]. [illegible] గానే వారు పరశురామా! ఇంక క్షత్రబంధువుల [illegible] సింపకుము. సద్బ్రాహ్మణుఁడవు కదా! అని పలికి [illegible]! [illegible] యమున నొకపురాతనేతిహాసము కలదు వినుము.

పూర్వ మలర్కుఁడను రాజర్షి [illegible] యమును బాలించుచు సంతోషముఁ బొందుచు నొకనాఁడు వృక్ష మూలమునఁ గూరుచుండి యిట్లు చింతించెను. నా మనస్సు [illegible] తెలిసినది. దానిని జయింపనిపోయిన జయము [illegible] మనస్సును జయింపవలయును. ఇక దీనిపై [illegible] ప్రయోగింతును. అనుకొనఁగా మనస్సిట్లనియెను [illegible]! నన్ను బాణములతో జయింపఁజాలవు. ఎందుకు [illegible] సార్థకము కానేరదు. ఆబాణములు నీ మర్మముల [illegible]. దాన మృతినొందఁగలవు. ఈబాణములుగాక వేరే బాణము లను జూడుము. వేనితో నేను లోఁబడుదునో యోచించు కొమ్ము. అనగానే చక్కఁగా నాలోచించుకొని [illegible] హించెను. పరిమళములఁ బీల్చిపీల్చి నాసికే [illegible] గోరదను. కాన ఘ్రాణమును (ముక్కును) [illegible] గలంచెదను. అనఁగానే నాసిక యిట్లు పలికెను. [illegible]!

నన్ను బాణములతో నోడింపఁజాలవు. అవి యవయవమును బాధించును దాన మృతినొందఁగలవు. మఱికొన్ని బాణములఁ బరిశీలింపుము. ఏవి నన్ను జయించునో అనఁగానే యతఁడాలోచించి రుచివంతములగు పదార్థములం దినియు నింకను దినఁ గోరుచుండును. కావున నాలుకను జయించెదను. అనఁగానదియు నైవిధముగనే పలికెను. అట్లే త్వక్చక్షుశ్శ్రోత్రములు బుద్ధియుఁ బలికెను. అలర్కుఁడాపలుకులవిని విచారించి విచారించి యీ బాణములతో లాభములేదనియు మనోనిగ్రహము యోగమునఁగాక వేఱొకమార్గమున సాధ్యముకాదనియు నూహించెను. అంతట నింద్రియములను యోగబాణమున నొంచెను. అత్తఱి నాయలర్కుఁ డిట్లు పలికెను. అక్కటా! తెలివిమాలి సర్వము బాహ్యకర్మము నాచరించితిని. భోగతృష్ణాపరాయణత్వమున రాజ్యము నుపాసించితిని. పిదప నిప్పుడు యోగమునకంటెఁ బరమసుఖము లేదని యెఱింగితిని. అనిపలికి యాతఁడు కృతకృత్యుఁడయ్యెనుగాన నోపరశురామా! క్షత్రియులవధింపకుము. తపోయజ్ఞమున నాసక్తుఁడవుకమ్ము. దానచే శ్రేయస్సు నొందఁగలవు. బాహ్యశత్రుజయము విజయముకాదు. అంతశ్శత్రుజయమే విజయము. అనువారిమాట నాలకించి మనశ్శాంతినొంది తపోయజ్ఞమున శ్రేయస్సునొందెను.

అనిపలికి బ్రాహ్మణుఁడు భార్యతో మఱియునిట్లు పలికెను. సాధ్వీ! తొమ్మిదిగుణములు కలవు. ప్రహర్షము, ప్రీతియు, నానందము. నను నీమూఁడును సాత్వికగుణములు, తృష్ణయుఁ, క్రోధము, నంరంభమునను నీమూఁడును రాజసములు శ్రమము, తంద్రయు, మోహము నీమూఁడును తామసగుణములు ఈ

శత్రువులను ఛేదింప నేయస్త్రములును బని [illegible]
యస్త్రములు పనికివచ్చునో వానిచే [illegible]
జయించి పంచేంద్రియములనోర్చు [illegible]
శ్రేయస్సు నొందవలయునే కాని [illegible]
విజయము కాని శ్రేయస్సుగాని కలుగదు. [illegible]
నాబ్రాహ్మణుండు తనకళత్రము [illegible]
యిట్లు బోధించెను.

యమజనకమహారాజసంవాదము. [illegible]

అంతశ్శత్రువిజయమును గూర్చి [illegible]
వానిం దెలిపెద ఆలకింపుము. అంబరీష [illegible]
పరాయణుండై శత్రువుల [illegible]
రాజ్యంబుం బాలించుచుండెను. ఒక్కనాడు [illegible]
యిట్లు ప్రశ్నించెను. కోవిదులారా! శత్రువులవల్ల [illegible]
నది యొకజయముగా భావింపబడిన [illegible]
గలదు. అది యత్యంతశ్రేష్ఠము. దానికి [illegible]
దానినేనడంపలేదు. అది నశింపని [illegible]
కాశము లేదు. లోభగుణాభిభూతుండు [illegible]
డయ్యుం దెలియంజాలడు. లోభము [illegible]
దాన రాజసగుణము లెన్ని [illegible]
వార లది యట్టిదే యనంగా దానిని [illegible]

* [illegible]
రయం వైశ్రేష్ఠ్యం నాధిగచ్ఛతి. [illegible]
రా. అకార్యమపి యేనేహ [illegible]
ర్యాకృంతతనకృంతతి. [illegible] లోభాత్ [illegible]
సలిప్సమానోలభతే భూయిష్ఠం [illegible]

అని భార్యకుఁ దెలిపి మఱియు నాబ్రాహ్మణుం డిట్లు తెలిపెను సాధ్వీమతీ! జనకచక్రవర్తికి నొకవిప్రునకుసాగిన యోగసంవాదమును వినిపించెద. దాని నాలకింపుము. సంశయములు తొలంగును. ఒకానొక కాలమునందు జనకమహారాజు సద్బ్రాహ్మణుఁ డొకండు తప్పువమతి చేయఁగా నాతనితో నీవు నా రాజ్యమున నివసింపకుము. పొమ్మని యాజ్ఞాపించెను. ఆ మాటల నాలకించి యాబ్రాహ్మణుఁడు రాజా! నీరాజ్య మెంత వఱకుఁగలదు? దానిం దెలిపిన దాని నెఱింగి నీ రాజ్యమునువదలి పరరాజ్యమునకుఁ బోయెదను. దయచే నెఱింగింపుమా యని వేఁడెను. ఆమాటలయందుఁ గలగంభీరతరార్థము నెఱింగి రాజు నిట్టూర్పులువుచ్చుచు నూరకుండెను. ఇంచుక విస్మృతిం గాంచెను. మూర్ఛంబాసి యిట్టుపలికెను. పితృపితామహాదులు పాలించినరాజ్యము నావశమునసుండినను నాకు మమతగలుగదు వెదకివెదకి యీమిథిలానగరంబున వసియించితిని. ఇదియు నాదియే యని యంగీకరింపఁజాలను. కావున నిది నారాజ్యమని నిర్ణయింపఁజాలనుగాన నింతకుమున్ను నీతోఁ బల్కినమాట నాకుఁ బరితాపంబును గలిగించెను. దాన మూర్ఛవ్యాపించెను. అనిపలికి యూరక యుండెను. ఆభూసురుఁ డాభూవరుం గాంచి యార్యా! పూర్వపరిపాలితమగు రాజ్యముననుండియు మమత్వము విడనాడుటకుం గలహేతువు నెఱింగింపుము. వినఁగోరెద అని ప్రశ్నించెను. జనకరా జిట్లు బదులుచెప్పెను.

* మహాద్విజా ఇవన్నియు నశించునవియే కావున నిది

---

* అంతవత్యఇహావస్థావిదితాస్సర్వకర్మసు, నాధ్యగచ్ఛమహాంతస్మాన్మమేదమితియద్భవేత్. కస్యేదమితికస్య స్వమితివేదవచస్తథా, నాధ్యగచ్ఛమహాంబుద్ధ్యామమేదమితియద్భవేత్. ౧౬. అనిమూలము.

సాధనమని చెప్ప నిష్టపడను. ఇంకొకదానియందు నంగీకారబుద్ధి నాకుఁగలుగదు. సకలభూతములు నావనియే భావింపుచున్నాఁడు. ఎట్లనఁగాఁ దెలిపెదను. నాసికాదులకు గోచరములైనను గంధాదులు నశింపఁగలవు. కాన నాయవి యన వలనుపడ లేదు. భూమ్యాదిభూతములు నాచే విసర్జింపఁబడియు నావిగనే యుండును అనుటయు నా బ్రాహ్మణుండు నవ్వుచు రాజేంద్రా! నేను నవ్వున నిన్నుఁ బరీక్షింపఁగోరి వేడుకమై నడిగితిని. అందులకయియే వచ్చితిని నేను ధర్ముఁడను. ఈ వివేకపరిపాకము గాఢనిర్బాధభావము. నీమది స్థిరతంగాంచుఁగాక. శాంతము నీకు లభించుఁగాక. అని వరమనుగ్రహించి యదృశ్యుండయ్యెను. అని పత్నికి బోధించి మఱియు నిట్లు పలికెను.

సాధ్వీ! హితముపదేశించెద. అవహితవుగమ్ము. నేను సంసారమును ద్యజించి యేకాంతమున నుంటిని. అప్పటికి నీవు నావైరాగ్యము నపహరింపఁదలంచివచ్చి నాకధ్యాత్మవిషయములు బోధింపుమని ప్రశ్నించితివి. నీయభిప్రాయము నెఱింగితిని. అట్లయ్యు నెఱుంగనిచందమున నున్నవాఁడను. నీవడిగినట్లు బదులుపల్కితిని ఇఁక నే నీలోకమునఁ గలిసియుండువాఁడఁగాను. సత్యముగ బ్రాహ్మణుండనే యైతిని. బ్రహ్మచారినైతిని. జీవన్ముక్తుఁడనైతిని. నాస్వరూపం బెఱుంగక మావలె నన్ను భావించితివి. సర్వప్రపంచమును వ్యాపించియున్నవాఁడను. నా యీయూహను సకలరాజ్యంబును తృణము స్వర్గాధిపత్యంబును సరిగావని భావించుచున్నాఁడను. నా బుద్ధియే ధనము ఇంధనములయం దగ్ని యడంగియున్నట్లు సకలప్రాణులయం దంతర్గతమై స్థితియున్నయది. సుసుగృహా

సులు గృహవాసులు వనవాసులునగు బ్రాహ్మణులకెల్ల శ్రేయస్సుగలుగుటకు మార్గ మొక్కటియే కలదు. ఏరెల్లరు నదులు సముద్రమునఁ గలియునట్లు పరతత్త్వమునే ప్రాపింతురు. బుద్ధి నీమార్గమునఁబోవఁజేయందగునుగాని శరీరముతోఁ బోవఁజేయరాదు. అది శక్యముగునదియుఁగాదు. *కర్మము లాద్యంతములు గలవియగు. శరీర మియ్యది కర్మబంధనకారము. ఇది యెఱుంగుదును. అట్టులౌట నాహృదయమునఁ బరలోకభయము చొప్పడదు. కావున నోసాధ్వీ! నాచేఁ దెలిపిన యధ్యాత్మవిషయకవాక్యములం గలసారమును జిత్తంబున నిలిపి తద్భావభావనిరతవుగమ్ము, నన్నే పొందుదువు.

అని యుపదేశించుటయు నామె సాష్టాంగనమస్కృతుఁ లాచరించి కేలుమోడ్చి మహాత్మా! నీ యీహితబోధము మిగుల దురూహము. అశిక్షితాత్ములకు గ్రహింపఁదగినవి కావు. ఆవాక్యముల గలగూఢార్థము శిక్షితులకును గ్రహింపఁదగినవియా? అందలియర్థమును గ్రహింపఁదగుశక్తి గల్గునుపాయము నాదరమున నాకనుగ్రహింపుమా అని ప్రార్థించెను. బ్రాహ్మణుం డిట్లు పలికెను. అరణి బ్రాహ్మణుఁడు. ఉత్తరారణిగురువు. శ్రుతము తపస్సు. నిర్మథన మొనరింపఁగా జ్ఞానమనునగ్ని యుదయించును. అనఁగా బ్రాహ్మణి యిట్లు పలికెను. బ్రాహ్మణుఁ డనఁగా క్షేత్రజ్ఞుడగుట నతని నరణిగాఁ గొనుటను దాని నెఱింగికొనుపద్ధతిని ముం దెఱింగినఁగదా దానిం దెలుపు మని మరలఁ బ్రశ్నించెను. వనితామణీ! ఆతనిఁ దోఁచునట్లు చేయుసాధనము లేదని

* ఆద్యంతవంతి కర్మాణి శరీరం కర్మబంధనమ్, తస్మాత్తేసుభాగేనాస్తి పరలోకకృతం భయమ్. తద్భావభావనిరతా మమైవాత్మానమేష్యసి. అనిమూ.

యెఱుంగుము. ఆతఁ డింద్రియములకు గోచరుఁడు గాఁడు. గుఱుతు లేమియు లేవు. నిర్గుణత్వమే యాతనిలక్షణము. ఆతని నొందువాఁ డొక్కండు లేఁడు. ఈవిషయముశాస్త్రము తోఁచును. యోజించుకొనుము. అని నిశ్చయించుటను క్షేత్రజ్ఞునివిషయమునఁ గలయనుమానము వదలి యాయింతి శాంతి నొందెను.

అని శ్రీకృష్ణుఁ డుపదేశింప నర్జునుఁడు స్వామీ! బ్రహ్మణీబ్రాహ్మణు లెట్టివారలగుదురేని వారెచ్చటివారో నా కెఱిఁగింపుమని ప్రశ్నించెను. భగవంతుఁ డాతనిముఖమునుగాంచి [1]శిష్యా! నామనస్సె బ్రాహ్మణుండని నాబుద్ధియె బ్రాహ్మణి యనియు, క్షేత్రజ్ఞుఁడని నేఁ దెలిపినవాఁడు నేనే యనియు నెఱుంగుము. అని పలుకఁగనే యర్జునుఁడు భగవంతా! తమ యనుగ్రహమున నామతి నిర్మలమై సూక్ష్మవిషయముల గ్రహింపఁజాలియున్నది. కావున నుత్కృష్టమై తెలిసికొనఁదగిన బ్రహ్మము నెఱింగింపుము అని ప్రార్థింపఁగా శ్రీకృష్ణుఁ డర్జునుం దిలకించి గురుశిష్యసంవాదరూపమగు నితిహాస మొకఁడు కలదు. దానిం దెలిపెద. అది నీవడిగిన ప్రశ్నమునకు నుత్తరమగు. వినుము.

గురుశిష్యసంవాదమున శ్రీహరి నరునకు నెఱింగించుట.

మేధావంతుఁడగు నొకశిష్యుఁడు శాస్త్రరహస్యవేది యగు నొకగురువుకడకుంబోయి మహాత్మా! పరమశ్రేయస్సాధనభూతమగు బ్రహ్మము నెఱింగింపవే యని ప్రశ్నించెను. ...

1 మనో మే బ్రాహ్మణం విద్ధి బుద్ధిం మే విద్ధి బ్రాహ్మణీం, క్షేత్రజ్ఞ ఇతియశ్చోక్తస్సోహ మేవ ధనంజయ అని మూలము.

గురుండు ప్రజాపతి ప్రముఖమహర్షులాంగిరసుం బురస్కరించు కొని బ్రహ్మదేవునికడకుంబోయి నమస్కరించి మహాత్మా! హిత మేది? దాని నొందుమార్గ మేది? చక్కగా వివరింపుమా యని వేఁడిరి. అనలువ వారి కత్యంతకరుణతోఁ దెలిపిన విషయమును నీకుం దెల్పెద. అదియే నీప్రశ్నమునకు సమాధానమై యుండ జాలు. వినుమనశిష్యుఁడిట్లనియె. గురువర్య! నే నెందుండివచ్చి తిని. నీ వెందుండివచ్చితివి? ఈభూతములు స్థావరములు చరము లు నెందుండికలిగినవి? ఎట్లు జీవించుచున్నవి. వానికాయుష్య మెంత? సత్యమన నేమి? తపస్సన నేమి? ఏగుణములుసజ్జనసమ్మతము లగు? ఏమార్గములు శుభములు? సుఖమన నేమి? దుష్కృతమన నేమి?ఇవియే నాప్రశ్నసారములు. అనుటయు నాగురు వీప్రశ్న మున కాసంవాదమే సదుత్తరంబగు. వినుము. అని కరుణతో నిట్లు పలికెను.

*సత్యముననే భూతములు సంభవించును. దానిచే జీవిం చును. దానియందే లయించును. ఇది గుణత్రయాత్మకమగు సత్యచరిత్రము. శ్రుతి యని తపమని ప్రజాపతి యని సత్యము నకు వేఱుపేరులు గలవు. అన్నియు సత్యమునే తెలుపును. కావున సత్యమనునది తెలియందగుపదార్థము. దాని నెఱుంగు టయే ముఖ్యము. కామక్రోధాదులవదలి సర్వకాలము పెద్ద లాసత్యమునే సేవింతురు. సత్యమును దృఢభావాకలనమున యోగులుపాసింతురు. అదియే హితము. దాని నెఱుంగు తెఱం గు వినుఁడు. ఆమార్గమునఁదప్ప దాని నెఱుంగఁదరముకాదు.

---

* సత్యాద్భూతాని జాతాని స్థావరాణి చరాణిచ, తపసాతాని జీవంతి ఇతి తద్విత్త సువ్రతాః. అని మూలము

గురుశిష్యసంవాదమును శ్రీహరి నడుమను నెఱింగించుట

[1]నాలుగాశ్రమములు, నాలుగుజాతులు, నాల్గు[illegible]గా దగు ధర్మము. నిస్సమానము. శుభప్రదము. నాలుగ[illegible]ములకుంగూడ నామార్గము సామాన్యము అధ్యాత్మతత్త్వము తెలియనిచోఁ బరతత్త్వమును బొందశక్యము కాదు. [illegible]ములకుఁగూడ నధ్యాత్మజ్ఞానంబులేక తత్త్వప్రాప్తికలుగదు. కావున దత్త్వములను విశదీకరింతును. ఆలకింపుము.

పృథివ్యాదిభూతము లైదు, గంధాదిగుణము లైదు, నింద్రియములు పదియు, మనస్సు, అహంకారము, మహత్తు, ప్రకృతియు ననునివి యిరువదినాలుగుతత్త్వములు. వీని [illegible]లయములతోడ నెఱింగినధీరుఁడు సకలకల్మషనిర్ముక్తుఁడై [illegible] తత్త్వము నొందును. అని తెలిపి బ్రహ్మ మరల [illegible]పెను. అవ్యక్త మనిర్వాచ్యము. స్థిరము, ధ్రువము, సర్వవ్యాపిత్వకలితము, గుణత్రయశక్తిసంయుతము నానాద్వంద్వ[illegible]ము కనుఁగొని చక్కఁగా దెలిసికొన శక్యము కాదు. దానిని సాధించుటకుఁ బెక్కుమార్గములు లేవు. తన్నాశనముగా [illegible] ప్రసిద్ధిచేఁ గలుగు త్రిగుణసంపదలు గలుగగావున [illegible] సువ్రతులగువారిచే నదిసాధ్యమగును. [illegible]ము. మహాత్ములారా! *సత్త్వరజస్తమోగుణములు [illegible] రూఢములు. అవి యన్యోన్యమిథునత్వము, అన్యోన్యాశ్రయ[illegible]

1. చాతుర్విధ్యం తథా వర్ణం చాతురాశ్రమమేవ చ, [illegible] చతుష్పాదం నిత్యమాహుర్మనీషిణః. 3 అ. శ్లో. 3 అ. [illegible]

* అన్యోన్యమిథునాః సర్వే తథాన్యోన్యాశ్రయాశ్చాపి తథాన్యోన్యానువర్తినః. అన్యోన్య[illegible] పంచధాతవః. అని మూలము.

ము,పరస్పరసంకలితానువృత్తభావము, ఇతరేతరోపజీవనాచరణ ముగలిగి దుర్బోధకములై యుండును. తమోగుణము నియమింపఁబడినచో రజస్సు దానిఁగలియు రజోగుణము నియమింపఁబడిన సత్త్వమందు ప్రవేశించును. సత్త్వము తగ్గియుండినచోఁ దమఃప్రవృత్తి యధికంబగును. లోకమోహాశోకనిద్రాభయములు లోనగుగుణములు తమోలక్షణములు. పాములు లోనగుజన్మములు తత్స్వభావములని యెఱుంగవలయు. ఇవి తామసగుణప్రధానములని యెఱింగి వానిని నిరసించుటకుఁ దగుహేతువుల నెఱుంగువివేకము గల్గువాఁ రధోగతిపాలుగాక కడతేఱును. బలశౌర్యమదాదులు రజోగుణసంభవములు. వానితత్త్వ మెఱింగి యవిలేకయుండఁ బ్రవర్తించువాఁడు కృతార్థుఁడగును. ఆనందప్రీతిప్రముఖములు సత్త్వగుణములు. ఇవి పూర్వజన్మసంకలితములని యెఱింగి తన్నిష్ఠగలవాఁడు లబ్ధసంతోషుఁ డగును. అట్టివాఁ డహంకారమమత్త్వము లోనగువాని మాని యూర్ధ్వలోకమునఁ కేగఁజాలు. ఈమూఁడుగుణముల నెఱింగి వానిత్రిప్పులకులోఁబడకయుండువాఁడు వానిని జయించును. అట్టివాఁడే కృతకృత్యుఁ డనంబరఁగు.

మునులారా! చక్కఁగా నాలకింపుఁడు. ఆత్రిగుణములు వేఱువేఱుగా నుండఁజాలవు కలిసియే యుండును. సమ్మిళితములయియే సంసారయాత్రాప్రవర్తనమును గొనసాగించును. ఇందేది ప్రధానమగునో దానిగుణములు పెంపొందును. ఒక్కొక్కసారి యవి తొలఁగును. సత్వగుణప్రధాను లూర్ధ్వగతిని, రజోగుణప్రధానులు మధ్యసరణిని,దమోగుణప్రధానులధోగతిని బొందుదురు. ఈగతికే స్రోతస్సని పేరు. జీవగమన

హేతువగు దశావిశేష మీగుణమునఁ దానీమార్గము నొందు దునని యెఱుంగు టుత్తమము. గుణత్రయమును ద్రోసి పుచ్చుట మేలు. సాత్త్వికులకు స్వర్గము రజోగుణప్రధానులు మధ్యభువనము. తామసులకు నీచత్వమును వెలుపునర్లో కము ప్రాప్తించును. ధర్మార్థకామగోచరములగునర్థములగు సాత్త్వికాదిగుణవికరతరంగములు హేతువులు. నిష్కర్మతకు వీనివిభూతియే కారణమగును. * ప్రాణము సత్త్వము, అపానము రజస్సు, ఉదానము తమస్సు అని శ్రుతిహితము. సత్త్వ గుణము నాశ్రయించు టుత్తమము. తపోదానయజ్ఞాదులు దానివలనఁ గలుగును. కాన నది యత్యుత్తమము, దానియాశ్రయమునఁ బరతత్త్వ మెఱుకపడును. దాని నెఱుంగుటయే ప్రధానము. దాని నెఱింగినవాఁడదీనుఁడై ముక్తినొందును. దానికంటెఁ గోరఁదగిన దేదియుండును లేనేలేదు. అని బ్రహ్మ మునులకు నుపదేశించి బ్రహ్మ మఱియు నిట్లు పలికెను.

మనోబుద్ధ్యహంకారాదితత్త్వనిర్ణయము.

అవ్యక్తమునుండి మహత్తత్త్వముదయించును. అదియే సర్వగుణసృష్టికిఁ గొలుతటిదని యెఱుంగందగు. అదియే బుద్ధి యని మతియని ధృతియని ఖ్యాతియని సంవిత్తని యింక నెన్ని యోనామములొందు వ్యాపించును. ప్రభుత్వమును గాంచును. అదియే యహంకారతత్త్వమునకు నుత్పత్తికారణమగు దాని నుండి పంచమహాభూతము లుత్పత్తిల్లెను. వానినుండి సర్వముదయించెను. వర్ణత్రయమున జనించువార లధ్యయనమును వ్రతమును యజ్ఞమును దపమును మఱియుఁ బెక్కుసత్కర్మముల

* ప్రాణాపానావుదానశ్చాప్యేతదేవ త్రయోగుణాః కానిమూలము.

నాచరింతురు. ఆతత్త్వమునుండి పృథివ్యాది పంచమహాభూత ములు పంచతన్మాత్రలుపరఁగును. వానికి లోఁబడిన మనస్సుగల జంతువులు మోహాంధకారావృతములయియుండును. ఆర్యులగు వారు మోహాదిగుణవికారములకు లోఁబడరు. విషయము లస్థిరములు. విషసమానములు. వికారము లొదవించునవి. బుద్ధిగుణములనుగలుషములుగాఁజేయును. మాంసమురక్తము అస్థులు వీనింగూడి యేర్పడినశరీరములు తనురుగానే భావించు నట్టిమూర్ఖులు వానివలనఁగలుగు నపకారము నెఱుంగఁజాలక వానికిలోఁబడి చెడిపోవుదురు. ఇది నిశ్చితము. పండితులు వీనికిలోఁబడరు. కానఁ జెడరు. అంతరాత్మ యనఁగాఁ బ్రాణాది పంచవాయువులు వాఙ్మనోబుద్ధులుగ్గాని రూఢము. ఈయష్ట కము లోకమున కెల్ల నుపాదానకారణ మగును. ఈరీతి నెఱుంగుట జ్ఞానమునకుఁ బ్రధానము.

అహంకారమునుండి పుట్టినచతుః ప్రభృతి బుద్ధీంద్రియ ములు, పాయువు మొదలగుకర్మేంద్రియములు మనస్సు నను నీపదునొకండింద్రియములు. బుద్ధి పండ్రెండవయింద్రియము. అది పైవానినెల్లఁ దనప్రక్క కాకర్షింపఁజాలును. ఈవిషయ మెఱింగిన పరిశుద్ధాత్ముఁడు పరతత్త్వమును దెలిసికొనఁగలఁడు. స్వేదము, ఉద్భేదము, అండము అను వానినుండి యధమమధ్య మోత్తమదశలుగల భూతరాసులు పుట్టును. అందు జరా యుజము లత్యుత్తమములు. భూతతారతమ్యజ్ఞానము ప్రధా నము. కావునఁ దెలిపితిని అధ్యాత్మవిషయము నెఱింగించెద. దాని నెఱుంగుటకువిద్యా మూలకారణంబై యుండు. ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, భూమియు వరుసఁగాఁ బైనుండి

ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ పంచమకక్ష్యలని యొఱుంగం దగు. అధ్యాత్మాదులు భూతాధిష్ఠానములు కాంబట్టి భూత ములవరుసం జెప్పితిని.

ఆకాశము ప్రథమభూతము. శ్రోత్ర మధ్యాత్మము. శబ్ద మధిభూతము. దిక్కు లధిదైవతము. మారుతము రెండవ భూతము. చర్మ మధ్యాత్మము. సంస్పర్శ మధిభూతము. విద్యుత్తు అధిదైవతము. జ్యోతిస్సు తృతీయభూతము. చక్షు స్సధ్యాత్మము. రూప మధిభూతము. సూర్యుం డధిదైవతము జలము చతుర్థభూతము. జిహ్వ యధ్యాత్మము. చంద్రుం డధి భూతము. రస మధిదైవతము భూమి పంచమభూతము నా సిక యధ్యాత్మము. గంధ మధిభూతము. మారుత మధిదైవ తము. ఇది బుద్ధీంద్రియప్రపంచము.

పాదపాయూపస్థ పాణివాగ్వర్గము కర్మేంద్రియములు. అధ్యాత్మములు దానియధిభూతములు.గంతవ్యవిసర్గప్రభృతుల నాలకింపుండు. బభ్రుమిత్రప్రజాపతిశక్రాగ్నులుఅధిదైవతములు. అహంకారము మనోబుద్ధులు. ఆధ్యాత్మికములు. అభిమాన మంతవ్యములు. అధిభూతములు. రుద్రుండు అమృతాంశుండు. బ్రహ్మము అధిదైవతము. ఈనిర్ణయము శ్రుతిసమ్మతము. ఈ విషయము నెఱింగి యింద్రియముల నింద్రియార్థముల భూత వ్రాతమును గనిపెట్టి విరుద్ధము గాకుండ మనసున నడంగియుండ నొనరించుటయే సంసారనివృత్త్యుపాయము.

అనిపలికి బ్రహ్మదేవుండు మహర్షులతో నతిసూక్ష్మభావత్వ ప్రకాశినియు మంగళప్రదయు నగునివృత్తిమార్గ మింక నెఱిం గించెద. వినుండని యిట్లు పలికెను తాంబేలు తనయవయవ

ముల ముడుచుకొనునట్లు విద్వాంసుడు తన్ను లయించు కామముల మరల్పఁజాలును. అట్టిజ్ఞాని రజోవేశము లేక ముక్తిపథమును గాంచును. దశేంద్రియములను వశపఱచుకొనుట మిక్కిలి చక్కనియుపాయము. అదియే దారువ్యూహముగా నాత్మాగ్ని వెలుఁగఁజేయువారు. ఆత్మఁగాంచిన సూక్ష్మతత్త్వదర్శనము గలుగును. రోగాతిశోకములఁ గూడినభోగలవముల కాశ్రయమగు భూతపంచకసాగర మతిని స్తరమగును. కామక్రోధముల జయింపఁగలశక్తి గలిగినపుడు దానినిదాఁట ననువు పడును. *మనస్సును మనస్సునందే యనుసంధించి యాత్మ నాత్మయందే కనునట్టి సర్వవేత్త సర్వభూతముల యందును దన్నే చూచుచు నిర్వికారవృత్తి నుండును. దీపము పెక్కుదీపములఁ గలిగించునటులు ఆత్మతత్త్వమొక్కండయ్యు రూపాంతరముల యందావహించియుండును. ఆవిధ మెఱింగినవాఁడు భ్రమనొందక యొక్కరీతి నుండును. [1]ఆపరంజ్యోతినామములే విష్ణువని, మిత్రుఁడని, వరుణుఁడని, అగ్నియని, ప్రజాపతియని, ధాతయని, విధాతయని తెలియవలయును అదియే ప్రభువు సర్వతోముఖము. ఆపరమాత్మనే విప్రప్రవరులు సురాసురులు యక్షపిశాచపితృవరులు. పక్షులు రక్షోభూతగణములు. మహర్షులు సర్వదా ప్రణతులై భజింతురు అని యుపదేశించి బ్రహ్మ మఱియు వారల కిట్లు తెల్పెను.

* మనో మనసి సంధాయ పశ్యన్నాత్మానమాత్మని, సర్వవిత్సర్వభూతేషు విందత్యాత్మానమాత్మని. అని మూలము. 1 స వై విష్ణుశ్చ మిత్రశ్చ వరుణోఽగ్నిః ప్రజాపతిః, సహిధాతా విధాతా చ స ప్రభు స్సర్వతోముఖః, హృదయం సర్వభూతానాం మహానాత్మా ప్రకాశతే. అని మూలము.

మనుష్యులకు రాజు లధిపులు. వాహనములలోఁ గుంజరము, ఆరణ్యకములలో సింహము, సర్వపశువులలో గోష్ఠియయు, బలవత్పశులలో సర్పమును, గోవులలో వృషభము, స్త్రీలలోఁ బురుషుఁడు, వృక్షములలో వటజంబు కాశ్వత్థశాల్మలిశింశుకాదులును శ్రేష్ఠము లనంబడును. హిమవంతము, పారియాత్రము, సహ్యము వింధ్యము, త్రికూటము. శ్వేతనీలనములు, భాసము, కోష్ఠము, స్కంధము హేంద్ర మాల్యవంతములు ననునివి పర్వతరాజములు. గ్రహములలో సూర్యుఁడు, నక్షత్రములలో జంద్రుఁడు, పితృదేవతలలో యముఁడు, నదులలో సాగరము, జలములలో వరుణుఁడు, మరుత్తులలో నింద్రుఁడు, ఉష్ణరశ్ములలో నర్కుఁడు, జ్యోతిస్సులలో నింద్రుఁడు, భూతములలో నగ్నియు, బ్రాహ్మణులలో బృహస్పతియు శ్రేష్ఠులు. ఓషధులకుఁ బలిసోముఁడు, బలవంతులకు విష్ణునధిపతి, రూపములకధిపతి త్వష్ట, పశువుల కీశ్వరుఁ డధిపతి, దీక్షితులకు విభుఁడు యజ్ఞము, దిక్కులకు త్తరదిక్కధిపతి, విప్రులకు సోముఁ డధిపతి, సర్వరత్నములకుఁ గుబేరుఁడు నాథుఁడు, దేవతలకుఁ బురందరుఁడు నాయకుఁడు, సకలభూతములకు సృష్టికర్త యగు ప్రజాపతి విభుఁడు సర్వవిధభూతములకు బ్రహ్మదేవుఁడను ప్రసిద్ధిగల నేనే యధిపతిని. ఎల్లవిభులకు విష్ణువు ప్రభువు. దేవదానవాదుల కాతఁడే యీశ్వరుఁడునగు. సర్వశ్రేష్ఠులకు మహేశ్వరి యని పిలువఁబడు పార్వతి ప్రభుత గాంచును. నారీగణములలో నుమాదేవి నుత్తమురాలినిగా నెఱుంగుఁడు రతులలో వసుమతియు స్త్రీల కప్సరసయు నధిపతులని యెఱుంగవలయును.

బ్రాహ్మణులు ధర్మసేతువులు, రాజులు ధర్మకాములు, కావున రాజు ప్రయత్నపూర్వకముగ బ్రాహ్మణులరక్షింపవలయును. ఏరాజులదేశములయందు సాధువులు సుఖపడక దుఃఖపడుదురో యారాజులు గుణహీనులని యెఱుంగవలయును. వారు మృతినొంది సన్మార్గవంశములయందు జన్మింపరు. ఏదేశమున సాధువులు రక్షింపఁబడుదురో యారాజులోకమున సుఖించుచు మృతినొంది స్వర్గసుఖమును గాంచును. ఇఁక ధర్మలక్షణమును వినుఁడు.

* ధర్మమునకు నహింసయే లక్షణము. అధర్మమునకు హింసయేలక్షణము. దేవతలకుఁ బ్రకాశత్వము, మానవులకుఁ గర్మము, నాకాశమునకు శబ్దము, వాయువునకు స్పర్శము, జ్యోతిస్సునకు రూపము, జలమునకు రసము, పృథివికిగంధము, సర్వవ్యంజనసంస్కారయగుభారతికి శబ్దము, మనస్సునకుఁ జింతయు, బుద్ధికి వ్యవసాయము, దానిమహాత్త్వస్వరూపమునకు ధ్యానము,అవ్యక్తమునకు సాధుత్వము,యోగమునకుఁ

*అహింసాపరమోధర్మో హింసాచాధర్మలక్షణా, ప్రకాశలక్షణా దేవా మనుష్యాః కర్మలక్షణాః, శబ్దలక్షణమాకాశం వాయుస్తు స్పర్శలక్షణః, జ్యోతిషాం లక్షణం రూపమాపశ్చరసలక్షణాః. ౨౨. ధారిణీ సర్వభూతానాం పృథివీగంధలక్షణా, సర్వవ్యంజనసంస్కారా భారతీ శబ్దలక్షణా. ౨౩. మనసో లక్షణం చింతాచింతోక్తాబుద్ధిలక్షణా, మనసా చింతితానర్థాన్ బుద్ధ్యా చేహ వ్యవస్యతి. ౨౪. బుద్ధిర్హి వ్యవసాయేన లక్షణోనాత్ర సంశయః, లక్షణం మనసోధ్యానం మవ్యక్త సాధులక్షణం. ౨౫. ప్రవృత్తిలక్షణోయోగో జ్ఞానంసన్న్యాసలక్షణమ్,తస్మాత్ జ్ఞానం పురస్కృత్యసన్న్యసేదిహబుద్ధిమాన్. ౨౬ అధ్యా. ౪౪.

ప్రవృత్తియు, జ్ఞానమునకు సర్వవస్తుత్యాగము ననునివి లక్షణములు. లక్షణజ్ఞానము పరతత్త్వపరిజ్ఞానమునకు హేతుభూతమని తెలియవలయు. జ్ఞానపురస్కారమగు సన్న్యాసము పరమగతిని గల్పించు. నిర్ద్వంద్వుఁడై జరామరణనిస్తరణకరణమగుధర్మమును బొందును. అని బోధించి వారల కవ్యక్తతత్త్వము నిరూపింప దలంపుగొని బ్రహ్మ యిట్లు పలికెను.

అవ్యక్తతత్త్వనిర్ణయము.

* మునులారా! అవ్యక్త మనఁబడుతత్త్వము పరీక్షింపఁగా నలింగము. పురుషుఁ డలింగుఁడు. ఆపురుషుఁడు క్షేత్రము నెఱింగినవాఁడు. కావున క్షేత్రజ్ఞుఁ డనఁబడును. క్షేత్రమనియు బ్రకృతియనియు నవ్యక్తమునకు నామములు కలవు. గుణాచిహ్నితమగు నాతత్త్వ మాపరమాత్మగుణముల నెఱుఁగఁ జాలదు. చేతనారహితమగుటయే దానికిఁ గారణము. పరమాత్మ యన్ననో తత్క్రియావిశేషముల నెఱుంగు. ఈవిషయముల నెఱింగి గుణమ్ములవదలి ధ్యాననిష్ఠఁ బూని తత్త్వవేత్తయగు వాఁడు అచలము నిరామయము నవ్యయము నగుపదము నొందఁగలఁడు. ద్వంద్వము లనఁబడు శీతోష్ణసుఖదుఃఖముల నతిక్రమించినవాఁడే యాయవ్యయపదంబునొంద యోగ్యుఁడు. వేఱుమార్గమునఁ గాఁజాలఁడనుట సత్యము. ఆతత్త్వలక్షణము నింకను విస్తరించి వచించెద. ఆలకింపుఁడు.

* అలింగగ్రహణో నిత్యః క్షేత్రజ్ఞో నిర్గుణాత్మకః, తస్మాదలింగః క్షేత్రజ్ఞః కేవలం జ్ఞానలక్షణః. ౩౬. అవ్యక్తం క్షేత్రలింగస్థం గుణానాం ప్రభవాప్యయం, సదా పశ్యామ్యహం లీనం విజానామి శృణోమి చ. ౩౭. అని మూలము.

పగలు రాత్రియు మాసములు పక్షములు శ్రవణాది నక్షత్రములు శిశిరాదికములగుఋతువు లు శరీరోత్తరముత్కృష్టములగు. గంధములందుభూమియు, రసములయందు జలము, జ్యోతిస్సులందు నాదిత్యుఁడు, స్పర్శములందు వాయువు, శబ్దములయం దాకాశ ముత్తమములు. ఇవిభూతములవిషయము. ఇఁక భూతములయం దుత్తమము లనాదిభూతులను జెప్పుచున్నాఁడను. జ్యోతిస్సులయందు నాదిత్యుఁడాదిభూతుఁడు భూతములయం దగ్నియు, సర్వవిద్యలయందు సావిత్రియు, దేవతలయందుఁ బ్రజాపతియు, వేదంబులయందుఁ నోంకారము, వాయువులయందుఁ బ్రాణవాయువు, చందస్సులందు గాయత్రియుఁ, జతుష్పాజ్జంతువులయందు గోవు, మనుష్యులయందు ద్విజాతులు, పక్షులయందు డేగయు, యజ్ఞములయందు హుతము, సరీసృపములయందు సర్పము, యుగములయందుఁ గృతయుగము, సర్వరత్నములయందు హిరణ్యము, ఓషధులయందు యవలు, సకలభక్ష్యభోజ్యములయందు నన్నము, పేయములయందు జలము, క్షేత్రములయందు బ్రహ్మక్షేత్రము వృక్షములయందు నశ్వత్థము, సర్వప్రజాపతులలో నేను (బ్రహ్మను)సృష్టికర్తలమగుమాయందు విష్ణువు పర్వతములయందు మహామేరువు, దిగ్విక్కులయందు నూర్ధ్వభాగము నదులయందు గంగానదియు, సరస్సులయందుసాగరము, దేవదానవాదిగణములయందీశ్వరుఁడు, ఆశ్రమములయందు గార్హస్థ్యము నుత్తమములు. విష్ణువు బ్రహ్మ శివుఁడు ననఁబడునామములు మూఁడు నొక్కతత్త్వమే లోకములకాదియవ్యక్తతత్త్వమే. అంతము దానియందే పగళ్లు లస్తమయాంతములు. శర్వరియుదయాంతము.

దుఃఖము సుఖాంతము. సుఖము దుఃఖాంతము. సర్వము క్షయాంతము. ఉచ్ఛ్రయములు పతనాంతములు. సంయోగములు వియోగాంతములు. జీవితము మరణాంతము. వృద్ధియంతయు వినాశాంతము. పుట్టినదానికి మరణము సత్యముగఁ గలుగును. స్థావరజంగమాత్మకప్రపంచమంతయు నశాశ్వతము, ఇష్టాపూర్తాదులు నాశముగలవియే, జ్ఞానము నాశనములేనిది. కావునఁ బరిశుద్ధజ్ఞానముచే జితేంద్రియులై నిర్మములై నిరహంకారులై ముక్తి నొందుదురు

ఇఁకఁ గాలచక్రస్వరూపమును దెలిపెద. వినుఁడు. బుద్ధియే సారము. మనస్సు దానికి స్తంభము. ఇంద్రియగ్రామము బంధనము. మహాభూతములు పరిస్కంధము. నిమేషపరివేష్టనము. జరారోగసంయుతము. అది వ్యాధివ్యసనసంభవము. దేశకాలవిచారముగలది. శ్రమవ్యాయామనిస్వనముగలది. అహోరాత్రములు పరివేషనములుగాఁగలది. శీతోష్ణములు పరిమండలములుగలది. మఱియు సుఖదుఃఖాంతసంశ్లేషము. క్షుత్పిపాసావకీలకము. ఛాయాతపవిలేఖము. నిమేషోన్మేషవిహ్వలము. ఘోరమోహజలాకీర్ణము. అచేతనము. మాసార్ధమాసగణితము. విషమలోకచారయుతము. తమోనియమపంకము. రజోవేగప్రవర్తకము. మహాహంకారదీప్తము. గుణసంజాతవర్తనము. అరతిగ్రహణానీకము. శోకసంఘాతవర్తనము. క్రియాకారణసంయుక్తము. రాగవిస్తారము. లోభేప్సాపరివిక్షోభము. విచిత్రాజ్ఞానసంభవము. భయమోహపరీవారము. భూతసంమోహకారకము. ఆనందప్రీతిచారము. కామక్రోధపరిగ్రహము. మహదాదివిశేషాంతము. అసక్తప్రభవావ్యయము. మనోజవము. మనఃకాంతము. [illegible]

ములుగల కాలచక్రము ప్రవర్తించుచున్నది. కాలచక్రప్రవృత్తినివృత్తుల నెఱుంగువారు భూతములయందు మోహము నొందరు సర్వసంస్కారవిముక్తులై ద్వంద్వాతీతులై సర్వపాపవినిర్ముక్తులై పరమగతి నొందుదురు.

ఇఁక నాశ్రమపద్ధతుల నాలకింపుఁడు. బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము అని నాలుగాశ్రమములు. ఇవి గార్హస్థ్యము నాశ్రయించియుండునవి. గురువునకు హితమగు కార్యము నేచేయుచు వేదము నభ్యసించుచు భిక్షాన్నమును భుజించుచు బిల్వపలాశములలో నొక్కదానిని ధరించి స్నానవిధి నెఱపుచు బ్రహ్మచర్యనిరతుఁడు, నియమితేంద్రియజాలుఁడు, నిత్యశుచియు, యజ్ఞోపవీతియు, మితభాషియు, మేఖలాచిహ్నితుఁడు, శయనాసనప్రచారవిధులయందు నియమము గలవాఁడును, సత్యధర్మనిరూఢుఁడునై శాంతమూని యిరుప్రొద్దు లగ్నికార్యమున దీర్చుచుఁ బాపకార్యములకుఁ దొలఁగియుండి వర్తించువాఁడు బ్రహ్మచారి యనంబడు. ఈనియమములు బ్రహ్మచర్యాశ్రమమునకు విధివిహితములు. శాస్త్రోక్తపద్ధతి నతిక్రమింపక సమావర్తనకర్మము నడపి నిజదారయందాసక్తుఁడై నిర్మలప్రవర్తనముగలిగి పంచమహాయజ్ఞపరుండై యతిథుల కన్నమిడి శిష్టాన్నమును భుజించుచు శుక్లవస్త్రములనే ధరించి శక్తికిందగినట్లు దానమిచ్చుచు నింద్రియచాపల్యవర్జితుఁడు నగుచుఁ బరిశుద్ధాంతఃకరణుఁడై సర్వభూతమైత్రి గలిగి స్వాధ్యాయశీలుఁడై సద్వ్రతనిష్ఠుఁడై యజ్ఞములఁ జేయించుచు వేదమును జెప్పుచు క్షమగలిగి సత్ప్రతిగ్రహ మొనరించుచు మిత్రులు కొందఱని శత్రువులు కొందఱని భావింపక

మధ్యస్థుఁడై గృహస్థుఁడు ప్రవర్తింపవలయును. అతనిం గాంచి పాపములు తొలఁగిపోవును.

గ్రామమును వదలి యడవులలోఁ బర్ణశాలనిర్మించుకొని యందు నివసించి యిరువేళల స్నానము చేయుచు బ్రహ్మచర్య నియమముగలిగి నీవారములు(గడ్డిగింజలు)పండ్లు, మూలములు, శాకములు భుజించుచు, నజినములు వల్కలములు వస్త్రములుగా ధరించుచు, భూమిపై శయనించుచు, నతిథుల నాదరించి యాహారములను భక్తిచేఁ దనయున్నవానిలోఁ బంచి యిచ్చి, యధ్యయనహోమకృత్యముల నడపుచు, నింద్రియముల జయించి వానప్రస్థుఁ డుండవలయును. ఇవి వానప్రస్థాశ్రమ ధర్మములు. ఈమూఁడాశ్రమములలో దేనియందుండు వాఁడైనను ముక్తిని గోరినచో విద్యామూలాచార్యమగు సన్న్యాసాశ్రమమును బరిగ్రహింపవచ్చును. దానిలక్షణముల నాలకింపుఁడు. సర్వభూతముల కభయమిచ్చుచు, నతీతపదార్థములనుఁ జింతపూనక రాఁగలవస్తువుల నాసఁగొని కోరక దొరకిన వానితోఁ దృప్తిపడుచు వానియందు నుపేక్షగలిగి కూర్మము తనయవయవముల లోఁగొనునట్లు వానివశమున నుండుట నభ్యసించుచు నుచితకాలభిక్షాచర్యచేఁ జిక్కినయంతతోఁ దృప్తిపడి దేహయాత్ర సాగించుచు నశనము వస్త్రముగాని మఱి దేని నెవ్వఁ డిచ్చినను గొనక యొక్కపూట భుజించుచు నమస్కారమునందు స్తుతియందు దూషణమునందు సమబుద్ధి గలిగి సన్న్యాసి వర్తింపవలయును. అనసూయయు, నక్రోధము, దమము, బ్రహ్మచర్యము, ఋజుత్వము, సత్యము, పరిగ్రహాభావము నహింసయు ననునివి యతికి ముఖ్యములు. వృ

మూలములు నదీతీరములు విజనస్థలములు విపినములు గిరి గుహలు లోనగువివిక్తభాగములు నివాసములుగాc గొట్ల్య సాధ్యవస్తువుల వదలి యతి సంచరింపవలయును. తినవలనc గలుగు మేలును గనcబడంజేయక తన్నుcజూచి గుల్లు రుదా సీను లగునట్లు వర్తించుచు భిక్షువు ముముక్షుడు కావలయును.

సంసారవృక్షము ను జ్ఞానశస్త్రముచే నఱికి యాభిమానా హంకారదూరుcడగుపురుషుండు ముక్తిపదమును గాంచును. ప్రతినిమేషమందు నాత్మనాత్మయందు సమ్మిళితముగావించి బోధ మహితులగు మునులసహవాసముచేత సద్భావముగతిని బొందc దగియుండును. ప్రకృతి చర్యలమూలమునగుగాదే ముక్తిని గను త్రోవయని యెఱుంగవలయును. నగనియతి యమనగాc ప్రాణసంయమనంబే. అయ్యది మనసగు నభివృద్ధి సాధించినచోc బ్రసాదసిద్ధి గలుగు. అయ్యదియే పరమపురుషార్థమునకుc జేర్చును. అవ్యక్తతత్త్వమునcగలిగి భవ్యమగు సత్త్వము దురిత పంకహారము. అది వ్యయరహితము నమృతము, ఇంద్రియాతీత మునగు తత్త్వమునొంద నాధారమగును. కావున సత్త్వ భావనకంటెc బ్రశస్తమగుకృత్యము వెదకినను లేదు. శాశ్వత వస్తుప్రాప్తిసిద్ధికిc బ్రధానము. సత్త్వస్థుcడగుపురుషుcడితcడని యనుమానింపవలయునే కాని వెలికారణమునc గనుcగొన శక్యముకాదని యెఱుంగుడు సత్త్వస్థుcడగు లక్షణము లేని వినుడు. సత్యము సంతోషము నహింసయు ధృతియు క్షమయు నార్జవము సన్న్యాసము పరిత్యాగము విజ్ఞానయోగదశయు సాత్త్వికములు. వాని నాశ్రయించినవారిని సత్త్వస్థులని యెఱుంగవలయును. సత్త్వమును బురుషుని నాకృతియే

యని కొందఱు వచింతురు. అది పొసఁగనిమాట. మేఘము నందుఁ బురువు లుండినట్లు జలముల మీఁద నుండునట్లు సత్త్వమునం దంతరాత్మఁ డుండుననియెఱిఁగినవారు [illegible] గలరు.

అని బ్రహ్మదేవుఁడు బోధించుటయు నామహర్షులెల్ల ధర్మము లనేకవిధములుగ నుండు. వీనిలో నేది ముఖ్యా నుష్ఠానము? ఎవ్వఁడు దేని ననుష్ఠించునో దాని వాఁడు మేలని పలుకును. మే మన్నింటియందుఁ బ్రీతిఁ గలిగియుండుము. అనిశ్చయ ధర్మముల మై యున్నవారము. [illegible] ప్రధానానుష్ఠేయంబని నిర్ణయించి మా కుపదేశింపవే యని ప్రార్థించిరి. అందును [illegible] పురుషసంబంధప్రకారము విశేషించి యెఱిఁగింపుమని [illegible]. బ్రహ్మ యిట్లు పలికెను.

సత్త్వంబవశ్యానుష్ఠేయమని నిరూపించుట.

ధర్మము లసంఖ్యాకములు గలవు. వానిలో నెల్ల సర్వ భూతాహింస యత్యుత్తమము. అహింసాధర్మము నాచరించు వానికి నత్యుత్తమజ్ఞానము తనంతన కల్గును. [illegible] మోక్షము బొందించును. కర్మములను విధివిహితములుగ నాచ రించువాఁడు ఫలముల నాశింపకయుండినయెడల ముక్తి తనంత న లభించును. పురుషుఁడు విషయ [illegible]. సత్త్వము విషయమనంబడును. భోక్తృభోజ్యత్వసంబంధము [illegible] యుండును. పద్మపత్త్రమున జలబిందువున [illegible] పురుషునకు సత్త్వమునకు సంబంధమని యూహింపవలెను. పురుషుఁడు [illegible] గముగల్గినట్లుండియు దానిం బొరయక [illegible] యుండును. [illegible] తత్త్వమును జూచుటకు సత్త్వము దీపమువంటిది. [illegible]

సాధనభూతమగుతత్త్వమును వదలరాదు. దానియాశ్రయమునఁ జిత్తసుఖత్వాకలితమగుస్థానమును జూడ శక్యమగును. అట్టిదానిని గృతాత్ము లాశ్రయింతురు. అదియే మంచి యుపాయము. చక్కనియుపాయ సామగ్రి లేక యభ్యుదయహేతువగు దూరమార్గమును జేరఁదరంబుగాదు. వాహనము నెక్కినవాఁడు దూరమందున్న తావును జేరఁగలఁడు. నౌక నెక్కినవాఁడు నదిను త్తరించి యవలితటమును జేరును. సాధనరహితుఁడగు మూర్ఖుఁడు ముక్తిపదంబు నెట్లు పొందఁగలఁడు? స్థలమార్గమున నావయు జలమార్గమున వాహన ముపయోగింపనట్లు తగినదగుసత్త్వమును వదలిన ముక్తిమార్గమును బొందఁజాలఁడు. దురితనివృత్తియుఁ గాదు. నదిని దాఁటునంతదనుక నౌక నాశ్రయించి పిదప వదలునట్లు సత్త్వమును బురుషదర్శనము లభించునంతదనుక నాశ్రయించి తత్ఫలము లభింపఁగాఁ దత్సంబంధమును వదలవలయును. అని పలికి మఱియుఁ జతుర్ముఖుం డిట్లు పలికెను.

ఇరువదినాలుగుతత్త్వముల మున్నెఱింగించితిఁగదా. మహదహంకారాదులయుత్పత్తిని దెలిపితినిగదా. భూమి మొదలగు నాల్గుమహాభూతములకంటె నాకాశము. దానికంటె నహంకారతత్త్వము, దానికంటే బుద్ధి, దానికంటెఁ బ్రకృతియు నెక్కుడగు. అన్నింటికంటెఁ బురుషుఁ డధికుఁడు. భూతములతారతమ్యము చక్కఁగా మనస్సునఁ బనిలపడినశిష్టులు పరంజ్యోతిస్స్వరూపుఁ డగుపురుషుని గాంచి శాశ్వతపదము నొందఁజాలుదురు. పృథివ్యాదిపంచమహాభూతములను వ్యాపింపఁజేయుటకుఁ జిక్కఁబట్టుటకు దక్షత వానినేలు ప్రభుత్వమునఁ

దగుమనస్సు వాహనముల సారథి యెట్లో యట్లే యింద్రియముల నడపును. అట్టి శక్తి యామనస్సునకే కలదు. భూతాత్మకమై బుద్ధిసన్నాహమై మనస్సారథికమై యింద్రియాశ్వమైన యీశరీరరథమునం దభీష్టగమనమున నంతరాత్మ డెంతైనను ప్రయాణముచేయును. ఈపద్ధతిని బండితుఁడే యెఱుంగఁగలఁడు. అట్టికో విదుఁడు భయంకరములగు సంసారపాశములకుఁ జిక్కక నిర్గుణమార్గమునఁ బ్రవర్తించి నిరామయము శాశ్వతము నగుస్థానమును గాంచును.

సాగరమునఁ దరంగములు పుట్టి యడంగునట్లు లవ్యక్తమునుండి చరాచరప్రపంచమంతయుఁ బుట్టును. అందే యడంగును. అవ్యక్తాదికమగు సమస్తము శాశ్వతుఁడగుపురుషునాశ్రయముననే వ్యాపించును. ఈవిషయమును జక్కనెఱింగినవారు బంధవిముక్తిని గాంతురు. ఆతత్త్వమునుగనుటకు మార్గము తపస్సే వేఱుమార్గము లేదు. కావున నధికనిష్ఠ మెయి సత్తపము నార్జింపవలయును. మహాత్ములారా! ఆతపోవిభూతిచేతనే ప్రజాపతులు బహువిధసృష్టినిర్వహణనిపుణులైరి. వనభవము లగుపదార్థములఁదినుచు దపస్సాదరమున నిష్ఠగలిగి తపం బొనరించికదా మునులు కాలత్రయంబును లోకత్రయంబును జూతురు దానిచేతనే విద్యాగౌరవము గలుగును. తపోమహత్త్వమును బొందరానిపదములు లేవు బ్రహ్మహత్యాదిమహాపాపములు దానఁ దొలంగును. సర్వభూతములు సంతృప్తి నొందును. మమత్వము, అహంకారము గలమానసముతో దపోనిష్ఠనునిచిన నాతపస్సునకుఫలము ప్రజాపతిత్వమే యగు. మమత్వాహంకారములవదలి చేయుతపస్సునకు ఫలము శాశ్వత

పదమగును. రజస్తమోగుణములవదలి సత్త్వగుణమునాశ్రయించి నిర్గుణతత్త్వమును గాంచి సత్త్వమునుగూడ వదలి వైరాగ్య సంపదల నొందును. పరతత్త్వమనఁగా క్షేత్రజ్ఞుఁడే యని యెఱుంగవలయు. అట్లెఱింగినవాఁడు సర్వమెఱింగినవాఁడే యగును. అవ్యక్తము తుదగాఁ గలిగినవియెల్ల నవిద్యాజనితములు. అవ్యక్తమును నిర్మమత్వము గల్గినఁ గాంచఁజాలును. *కర్మతత్పరులు కర్మములు (యజ్ఞాదిరూపములు) కర్తవ్యములనుదురు. జ్ఞానులు అధ్యాత్మవిద్యను శ్రేష్ఠమని చెప్పుదురు. కర్మములు పదాఱువికారములు గలమూర్తిని గల్పించును. అధ్యాత్మవిద్యయో శాశ్వతుఁడై యింద్రియగ్రాహ్యుఁడు కాక వెలుంగు పరమపురుషుని గనుఁగొనఁజేయును. ఆపురుషుఁడు విద్యామయుఁడుకాని కర్మమయుండుగాఁడు. ఇది శ్రుతిసమ్మతమగుమార్గము. ఇట్టిజ్ఞాన మేమహాత్మునకుఁ గల్గునో యాజ్ఞాని యఖిలసంకల్పముల వదలి యాత్మ నాత్మయందే కాంచి నాశరహితమై యజరమై తగునమృత మనుపదమ్ము నొందును. జ్ఞాననిష్ఠగలిగి విముక్తిపద మిది నిర్ణయించుశక్తి గలవారిచేత నిర్ణయింపఁబడినపద్ధతి యిది యని యెఱుంగుఁడు. దీనికి మించిన మంచిమార్గము లేదు. వాంఛల వదలి యసంగతి నభ్యసించి సర్వసమత్వము గలిగియుండు మహాత్ములే యీమార్గమునఁ బ్రవ

*కర్మ కేచిత్ప్రశంసంతి మందబుద్ధితరా నరాః, యే తు వృద్ధా మహాత్మానో న ప్రశంసంతి కర్మ తే. ౩౧. కర్మణా జాయతే జంతుర్మూర్తిమాన్ షోడశాత్మకః, పురుషం గ్రసతేఽవిద్యా తద్గ్రాహ్యమమృతాశినామ్. ౩౨. తస్మాత్కర్మసు నిస్స్నేహా యే కేచిత్పారదర్శినః, విద్యామయోఽయం పురుషో న తు కర్మమయస్స్మృతః. ౩౩. శ్లో. ౫౧ అధ్యాయము.

ర్తింప నర్హు లగుదురు. మీరడిగినప్రశ్నములకు బదులు చెప్పి తిని. ఈమార్గముననే ప్రవర్తింపుఁడు. వేఱుమార్గములఁ బ్రవ ర్తింప నూహింపకుఁడు. ఈత్రోవన నడువఁబూనితిరేని పరము పదసిద్ధి మీకుం గల్గును. అని చతురాననుఁడు మౌనులకుఁ దత్త్వ ముపదేశింపఁగా వారామార్గమున నిష్ఠగలిగి యితరా లభ్యమగు సౌఖ్యమునొందిరి అని యాగురువు శిష్యున కీసం వాదమును మునులను బ్రహ్మదేవునకు నైనదానిని బోధింపఁగా శిష్యుఁడు జ్ఞానియై యమృతపదము నొందెను.

అని యిట్లు శ్రీకృష్ణపరమాత్మ హితము నుపదేశింపఁగా విని యర్జునుఁడు మహాత్మా! యాగురు వెవ్వఁడో శిష్యుఁ డెవ్వఁడో తెలుపుమన విని కృష్ణమూర్తి పార్థా! గురువన నేనే. నామనస్సు శిష్యుఁడు నీపైఁగలప్రీతిచేత నీవిషయమును దెల్పితిని. ఇది మహాగుహ్యమగువిషయము. నిర్మలమై, శాశ్వ తమై తగుచిత్తము నీయధ్యాత్మవిషయమున ననుసంధింపుము. నాయందే భక్తి నునుపుము దాన దురితవిముక్తుఁడ వగుదువు. *యుద్ధకాలమున నీవు శంకాకులచిత్తుఁడవై ప్రశ్నింపఁగా నమృతపదప్రాప్తికిఁ గారణమగు తత్త్వము నుపదేశించితిని. దానిని మఱచి మరలఁ బ్రశ్నించితివి. మరల నావిషయ మునే చక్కఁగాఁ దెలిపితిని. మనశ్చంచలతను మాని శమముగలిగి యావిషయమును స్మరించుచుండుము. దాన

* పూర్వమప్యేతదేవోక్తం యుద్ధకాల ఉపస్థితే, మయా తవ మహా బాహో తస్మాత్వత్ర మనః కురు. ౫౦. మయా తు భరతశ్రేష్ఠ ఉపదృష్టః పితా ప్రభుః, తమహం ద్రష్టుమిచ్ఛామి సమ్మతే తవ ఫాల్గున. ౫౧. అని మూలము.

సకలార్థములు గల్గును. *అర్జునా! నాయందు నీకుఁ బ్రీతి కల
దేని కురుకులోద్ధారకుఁడవు గావున నీయధ్యాత్మవిద్యను
విన్నవాఁడవగుట దానిరీతి నాచరింపుము. ఈధర్మము నాచ
రించితివేని యది ముక్తిని నిన్నుఁ బొందింపఁగలదు. అని
మహారహస్యమగు నీవిషయము నుపదేశించి కృతకృత్యుండ
య్యెనని తలంచి పార్థా! నీకుఁ దెలుపఁదగినవిషయములఁ
దెల్పితిని. నాచిత్త మిపుడు వసుదేవునిఁ జూడఁగోరెడిని.
వసుదేవుఁడు నాకుఁ బ్రభువు, తండ్రియు నగునుగదా.
నీమనోవృత్తిని గనిపెట్టి నీయనుమతి నొంద నెంచితిని. కావున
నావలనఁ గాఁదగినపనులు నెఱవేఱినవి. నన్నిఁకఁ బంపుమా
యని యాచించెను.

ఆమాటకుఁ బరమానందభరితుఁడై పార్థుఁడు శ్రీకృష్ణా!
తమకట్టియుద్దేశముగలదేని మనము కరినగరమున కరుగుదము.
ధర్మరాజునకుఁ దమయూహ నెఱింగించెదను. వారనుమతించు
నట్లు చెప్పెదను. మాయన్న యనుమతి నొంది పయనము
సాగింపవచ్చునని వినయమున బదులిడెను. అంత శ్రీహరి పార్థు
నాశయ మెఱింగి దారుకుఁ రావించి రథం బాయత్తము చేయు
మని యాజ్ఞాపింప నాతండు రథంబుం బూన్చి తెచ్చుటయుఁ
గృష్ణార్జునులు పయనమునకుఁ దగినవేషములఁ బూని పరిజనం
బుల హృష్టులంగావించి యరదం బెక్కి కరిపురి కరిగిరి. మార్గము
నడుమ. పార్థుఁ డాహరిం గాంచి వినయవినమితోత్తమాంగుఁ

*మయి చేదస్తి తే ప్రీతిర్నిత్యం కురుకులోద్వహ, అధ్యాత్మమే
తచ్ఛ్రుత్వా త్వం సమ్యగాచర సువ్రత. తతస్త్వం సమ్యగాచీర్ణే ధర్మేఽస్మిన్న
రికర్శన, సర్వపాపవినిర్ముక్తో మోక్షం ప్రాప్స్యసి కేవలమ్. అని మూలము.

డై మహాత్మా! మీప్రసాదమున ధర్మరాజు శత్రువుల నోడింపఁ గల్గెను. శత్రువులు మరణించిరి. రాజ్యము నిష్కంటక మయ్యెను. పాండవు లిపుడు నాథవంతు లయిరి. నీవను నోడసాయమున మేమాకురుసాగరమును దాటఁగలిగితిమి. ప్రపంచ కార్య నిర్వహణచతురా! విశ్వాత్మా! పరమేశ్వరా! నీకు నమస్కారములు. నీవలన నే నొకరథికుఁడ నైతిని. నీమహత్త్వము గాని యాడ నే నెంతవాఁడను. క్రీడయు మరణము సకలము నీవలన నగును. నిన్ను వదలిన నేదియు లేదని విశ్వసించితిని. స్థావర జంగమాత్మక ప్రపంచము నీస్వరూపమే యగును. నీవే చతుర్విధమగు నీభూతగ్రామమును నిర్మించితివి. కాని దీనినంటక నీవున్నవాఁడవు. సర్వభావాతీతుఁడవు. సర్వేశ్వరుఁడవు. నీమహత్త్వమును నారదుఁడు దేవలుఁడు కృష్ణద్వైపాయనుఁడు కురుపితామహుఁ డగుభీష్ముఁడు తెలుప నెఱంగితిని. పాపులకు దూరమున నుందువు. పుణ్యాత్ములకుఁ జెంత నుందువు నిన్నిప్పటికి సర్వమయునిగా నెఱుంగఁజాలితిని. నీయందీప్రపంచమంతయు నిమిడియున్నది. నీవొక్కఁడవే సకలమగుదువు. నాయందలి యవ్యాజప్రీతిచే నీమహాద్భుతాధ్యాత్మవిషయముల నెఱింగించితివి. ఈనీయుపదేశమునఁ గృతకృత్యుఁడ నైతిని. నీమాట చొప్పునఁ బ్రవర్తింతును. ఈయుపదేశ మత్యద్భుతము. నాయందుఁ దమ కెంతగాఢప్రీతియున్నదో యతిసులభముగ నుపదేశించితివి. నాకొఱకై కౌరవులఁ దునుమాడితివి. నీవు చంపిన వారినెల్లఁ జిడప నే దునిమితిని. జయించెనన్నఖ్యాతి నాకుఁ గల్గుట నీయనుగ్రహముననే. కర్ణవధోపాయమును జెప్పితివి. దుర్యోధనుని దురుద్యోగము నెఱిగించితివి. అది యిది యన

నేల? నన్ను రక్షింప నేయే కార్యములు చేయఁదగునో వానినెల్ల నొనరించితివి. కావున నిఁక ద్వారక కరుగఁదలఁచు నీయుద్దేశ మును రాజున కెఱిఁగించి యతఁడు సమ్మతించునట్లు చేసెదను. ఈ ప్రయాణము తగినదే. అని పలుక నర్జునునిసల్లాపముల నాదరిం చుచు మార్గమును గడచి కరినగరమును సమీపించెను. నగర మును జేరి ధృతరాష్ట్రునిమందిరమున కరిగి యావృద్ధదంపతులకుం బ్రణమిల్లి కుంతిని గారవించి విదురాదుల నుచితరీతి బహూక రించి కౌంతేయాగ్రజుని నతిశయభక్తిప్రై నారాధించి యతండు నాలింగనాదివిశేషంబుల నాదరింప నానందించుచు ధనంజయు నింటికింబోయి యాదినమందుండెను. పార్థుండును మహాదరం బున భగవంతుం బూజించి ధర్మరాజునకు శ్రీకృష్ణు నభిమతంబు దెలుప నాతండందుల కంగీకరించెను. మఱియు శ్రీకృష్ణుఁడు ద్వారకకుంబోయి యచ్చటిబంధువులకు హృదయప్రమోదంబు గావించి యుచితకార్యములు నడపి మరలి యశ్వమేధమునకు దయచేయుఁగాక యని వాంఛించెను. శ్రీహరియు నందులకు సమ్మతించెను. అంత నాజనార్దనుఁడు కుంతీదేవిని ద్రౌపదిని దగురీతి మాటలాడి సంతసింపఁజేసి సుభద్రనుం బిలుచుకొని ద్వారవతికిం బ్రయాణము సాగించెను. అందఱు నర్ఘ్యాద్యుపవిధం బుల ననునయించి శ్రీహరి యరుగునపుడు పార్థునిపై దృష్టి నిలిపి చూచుచునే యరద మెక్కెను. పార్థుండు నాహరి యరుగుపజ్జనే దృష్టిని బ్రసరింపఁజేయుచుండెను. ఇట్లు పాండ వుల వీడ్కొని శ్రీహరి ద్వారవతికిం బ్రయాణము సాగించెను. సాత్యకియు సుభద్రయుఁగూడ నరిగిరి. అత్తఱి దేవేంద్రుఁడు శ్రీహరిపై విరులసోనలఁ గురియించెను. మహర్షు లానందించిరి.

సురదుందుభులు మ్రోసెను. పవమానుఁడు మహానుకూలభంగి వీచెను. శుభచిహ్నము లనేకములు తోఁచెను.

మహాశయులారా! ఇప్పటికి భగవంతుఁడు మానవలోకమున నేకార్యార్థ మవతరించెనో యాకార్యము నెఱవేఱెను. భూభారహరణలీల పూర్తిచేసి పరాత్పరుఁడు హృష్టుఁడయ్యెను. తానిఁక నేమిచేయఁదగునని యూహింపు నవకాశము గలవాఁడయ్యెను. వేసరక జన్మప్రభృతిగా దుష్టాత్ముల వధించుచుఁ గర్మానురూపముగా వధింపఁజేయుచు నింతవనుకఁ గాలము గడుపవలసినవాఁ డయ్యెను. ఈమహాకార్యమునకు నర్జును నొకసాధనముగా నొనరించికొనియెను. అర్జునుఁ డొక చర్మప్రతిమ. భగవంతుఁడు సూత్రధారుఁడు. సూత్రధారుని యిష్టానుసార మాతోలుబొమ్మ యాడుచుండును కాని దాని కొకయహంకారము గలదు. అది తొలఁగింప భగవంతుఁడు పెక్కుతడవలు ప్రయత్నించెను. ఎన్నితడవలు ప్రయత్నించిన నాబొమ్మ స్వకీయకర్మానుసార మహంకారము గలదిగనే కనఁబడసాగెను. ఆచర్మప్రతిమ యీజన్మమునఁ గృతకృత్యతఁ గాంచఁగలదని పరాత్పరుం డెఱింగియే మరల మరల దాని కుపదేశింపసాగెను. నీవు నిమిత్తమాత్రమే నీవలన నేకార్యము కాఁబోదు. అని తెలుపుటయే దీనికిఁ బ్రమాణము ఆయుపదేశ మాప్రతిమకుఁ జాలకపోయెను. తనయుపదేశము సత్యమని యావ్యక్తి మదినాటుటకే మరలఁ బ్రయత్నించి నీవు నిమిత్త మాత్రమే యని తెలుపక విశ్వరూపముం జూపి యాభావము దృఢపడునట్లు చేసెను. ఆవిశ్వరూపసందర్శనమున నాప్రతిమ యేమని గ్రహింపఁగల్గెను? జీవులందఱు స్వకీయకర్మప్రేరితులై

మృత్యుముఖమునఁ బ్రవేశించుచున్న వారు. ఇందెవ్వరు చేయు ఘనకార్య మించుకంతయు లేదు. నేను నొకసాధనమువంటి దాననే. ఇందు నేఁజేయఁదగి నాశక్తికి లోఁబడినకార్యము లేదు. భగవదిచ్ఛవలన నంతయు సాగుచున్నది. ఎవ్వరుగాని దాని మార్పఁజాలరు. ఒకప్రాణి నింకొక్కప్రాణి వధింపఁజాలదు. వారివారికర్మమే వారివారి నుత్తమగతినో నీచగతినో పొందించుచుండును. ఇతరులు మాచేత నీకార్యము సాధింపఁబడిన దనుకొనుట యజ్ఞానముచేతనేకాని వేఱుగాదు. అనునర్థమునే యాయర్జుననామమును ధరించినతోలుబొమ్మ గ్రహించెను. అంతతోఁ గొంతగర్వము తగ్గెను. భగవంతుఁడు సంతసించి కార్యమును సాధించెను. నడుమ నడుమ మరల మరల నా యహంకారము పొడసూపుచునే యుండెను. దానిని దొలఁగించుచుఁ బనిని సాధించెను. ఆయర్జునున కుపదేశించునెపమున భగవంతుఁడు సర్వమానవకోటికి నజ్ఞానము తొలఁగునట్లు గీతాశాస్త్రమును వెలువరించెను.

మహానుభావులారా! గీతాశాస్త్రము కర్మసిద్ధాంతమునే ప్రధానముగా బోధించునని యుక్తియుక్తముగాఁ బదునొకండవసంపుటమున వ్రాసితిని. అది సిద్ధాంతమా కాదా యన్న శంక మీకుఁ గలుగవచ్చును. అనుగీత లోసందియమును దొలఁగింపఁగలవు. అనుగీత లుపదేశించునపుడు భగవంతుఁ డర్జునుని దూలనాడెను. అజ్ఞానమున నాయుపదేశమును మఱచితివని యెను దానిభావమేమి? ఆయుపదేశమున నీమనస్సు పరిపక్వము కాలేదనియేకదా. మరల దాని నుపదేశింప శక్యమా యనియు శ్రీకృష్ణుఁడు హెచ్చరించెను? దీనియందలి సార

మేమి? మరల గీతల నుపదేశించుశక్తి భగవంతునకు లేదని యూహింపఁదగునా? లేక వానిమరల నుపదేశింపఁగూడదని హరి తలంచెనని గ్రహింపఁదగునా? ఇఁక నిందలిసారమిదియని గ్రహింపుఁడు గీతోపదేశకాలమున నర్జునునకు వైరాగ్యమును గల్గింపఁదగకయుండెను. ఆతనివలనఁ గావఁదగిన కార్యములు పెక్కులుండెను. కావునఁ గర్మమార్గమునే బోధించెను యుద్ధానంతరము భీష్మునిమూలమున సకలధర్మములు తెలియఁజేసెను. ఇఁక నర్జునునిమూలమునఁ గావఁదగినుహాకార్యము లేదని యెఱింగి యాతనికి ననుగీతల నుపదేశించెను.

భగవద్గీతలకు ననుగీతలకుఁ గలతారతమ్య మేమి? అను ప్రశ్నమును మది నుంచుకొనుఁడు. ఇందుఁ బ్రధానముగా నింద్రియజయమే ప్రధానమని చెప్పఁబడినది. బహిస్త్యాగమునకంటె నంతస్త్యాగ మత్యుత్తమమని తెలుపఁబడినది. సకలధర్మములలో సత్యము అహింసయుఁ బ్రధానములని తెలుపఁబడినది. గీతాశాస్త్రమునందు,

శ్లో. "స్వధర్మమపి చావేక్ష్య న వికంపితుమర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే.
యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతం,
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశమ్. 32
అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి,
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి. 33
అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయాం,
సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే. 34
హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీం,

తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః. ౩౭
(౨ అధ్యాయము)

స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు ౪౫
యదహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. ౫౯
స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్." ౬౦
(౧౮ అధ్యాయము.)

అను నీధర్మ ముపదేశింపఁబడినది. మొదటినుండి కొసవఱకుఁ గర్మమునే ప్రతిపాదించినదనియే మనము గ్రహింపవలయును. అట్లు కాకయున్న వైరాగ్యసంపన్నునిఁగాఁ జేసి యుదు నినిమిత్తయ యధ్యాయమున నర్జునా! శత్రువులవధింపుమని బోధించునా? అట్లునమనము గ్రహింపఁజనునా? నిజముగా వైరాగ్యమునే కలుగఁజేసి నచో మరల నర్జునుఁడు మఱచితిని. ఉపదేశింపుమని శ్రీహరిఁ గోర నవకాశముకలదా? ఇఁకేమనిన నాలకింపుఁడు. మహాసంగ్రామము సాగనున్నది. అర్జునుఁడు జంకెను. కార్యమే మో కావలయును. అత్తఱి శ్రీహరి గీతాశాస్త్రము నుపదేశించి కర్మమార్గమును దెలిపి యందు ఫలమును గోరక స్వకులవిహిత కర్మముల నాచరింపవలయుననియుఁ గర్తను నే నన్న యభిమానము వదలవలయుననియు నట్లు చేయక మానినఁ బాపవలయు. నీవూరకున్నను ప్రకృతి నిన్ను నిర్బంధించి నీచేతనే చేయించు ననియుఁ దెలియునట్లు చేసెను.

ఆయుపదేశానుసారము పార్థుడు [illegible]ర్చెను. భూభారము తొలఁగెను. పిదప నర్జునుడు [illegible] ఫలాపేక్ష రహితకర్మాచరణమునఁ బరితృప్తుడై [illegible] నాఁటియుపదేశమును మఱచితిని. దానిని [illegible] ప్రశ్నించెను. మరల నాగీత నుపదేశింపలేదు. [illegible] మీఁతరుణమున సర్జునునకుఁ బనికి [illegible]. కావునసే,

శ్లో. "అబుద్ధ్యా నాగ్రహీర్యత్త్వం తన్మే సుమహదప్రియం,
న చ సాద్య పునర్భూయస్స్మృతిర్మే సంభవిష్యతి. ౧౦
నూనమశ్రద్దధానోఽసి దుర్మేధా హ్యసి పాండవ,
న చ శక్యం పునర్వక్తుమశేషేణ ధనంజయ ౧౧
స హి ధర్మస్సుపర్యాప్తో బ్రహ్మణః పదవేదనే,
న శక్యం తన్మయా భూయస్తథా వక్తుమశేషతః. ౧౨
పరం హి బ్రహ్మ కథితం యోగయుక్తేన తన్మయా,
ఇతిహాసం తు వక్ష్యామి తస్మిన్నర్థే పురాతనం. ౧౩
యథా తాం బుద్ధిమాస్థాయ గతిమగ్ర్యాం గమిష్యసి,
శృణు ధర్మవతాం శ్రేష్ఠ గదతం సర్వమేవ మే" ౧౪

అను నిరూపమున వైరాగ్యము నుపదేశించెను. భగవద్గీతాంతమున నీవీ క్షత్త్రియధర్మముగు సంగ్రామమును [illegible] నచోఁ బ్రకృతి నీచేతనే చేయింపకమానదని [illegible] యనుగీతాంతమునందు,

"మయి చేతస్స్థి తే ప్రీతిర్నిత్యం కురుకులోద్వహ,
అధ్యాత్మమేతచ్ఛ్రుత్వా త్వం సమ్యగాచర సువ్రత. ౫౦

తత త్త్వం సమ్యగాచీర్ణే ధర్మేఽస్మిన్నరికర్శన,
సర్వపాపవినిర్ముక్తో మోక్షం ప్రాప్స్యసి కేవలమ్." ౪౯
(అశ్వమేధపర్వము ౫౧ అధ్యాయము.)

అని యుపదేశించెను. "కేవలం మోక్షం ప్రాప్స్యసి" ఒక్క మోక్షమునే పొందఁగలవు. ముక్తుఁడ వగుదువని సారముకదా. ఆ యీయుపదేశధోరణిఁ బరికింపుఁడు. నాయందు నీకుఁ బ్రీతి యుండినచో నీయధ్యాత్మవిద్య నాచరింపుమని యిందును,

"మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే."

అని గీతాంతమునందు నుపదేశించెను. అప్పు డర్జునుఁడు,

"స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ."

అని బదులిచ్చెను. అనఁగాఁ గర్తృత్వాభిమానమును మాని యుద్ధముచేసెదను ? నీయాజ్ఞను శిరసావహించెదను. అని యేకదా దీనిభావము. ఈ రెండువిషయములను నిష్పక్షపాత బుద్ధి నాలోచించినపుడు గీతాశాస్త్రము ప్రధానముగాఁ గర్మ సిద్ధాంతమును దెలుపునని. అనుగీతాశాస్త్రము ముక్తిమార్గ మునే బోధించును. కావున నీవిషయముల నీసిద్ధాంతముగల వని యూహింపఁదగియుండును. ఇఁక నీవిషయమును బెంచి వ్రాయక యవ్వలిభగవచ్చరిత్రమును వ్రాయఁబూనెదను. ఇఁక మీఁదటి శ్రీకృష్ణచరిత్రము విచిత్రముగ నుండును. భూభార హరణానంతరము పరిపక్వజీవులను ముక్తులను జేయుటయే శ్రీహరి చేయఁబూనినపని. కాఁబట్టి యాచర్యలనెఱుంగుటయే ప్రధానము. వానింబఠింపఁ బ్రయత్నింపుఁడు.

శ్రీకృష్ణమూర్తి యుదంకాశ్రమమునకు బోవుట.

*పాండవుల వీడుకొని కొంతవవ్వరికి యుండు [illegible] జేరువగనున్న యుదంకాశ్రమమునకుం బోయెను. ఉదంకముని మహనీయతేజశ్శాలి. భృగువంశ్యుఁడు ఆమహాత్ముని గాంచి వలగొని మ్రొక్కి యాతం డొనరించు సత్కారములం గైకొని యించుక యందు విశ్రమించెను. ఉదంకముని సర్వజ్ఞుఁడు [illegible] వాఁడు. అట్లయ్యు శ్రీహరి ప్రవృత్తి [illegible] భావించి యిట్లు ప్రశ్నించెను శ్రీకృష్ణా! భరతవంశ్యులకు బంధుఁడవు [illegible] కదా. అందిరు తెగలవారును మహాభావంబు [illegible] యించియుండ నీచమత్కారమున వారల [illegible] యిదేశపురాజుల వారి నెలవులగుం బోవంబంచి [illegible] తివా? రాజులందఱు తమతమ రాజ్యములు [illegible] బున్నవారు కదా? పక్షపాత మనువారు లేని నీవు [illegible] సంతోష కార్యము నిర్వహించి నిశ్చింతుండ [illegible] పుమా. విన వేడుకయయ్యెడు. నీసంధి [illegible] కురుపాండవులు సుఖంబున్న వారలని [illegible] గర్భంబుగా నడిగెను.

పరమేశ్వరుఁడా ప్రశ్నసారము నెఱింగి [illegible] బదులు చెప్పంబూని యిట్లనియె. మునీంద్రా! [illegible] సంగరమును భంగపఱుపంబూని నే నవలంబించి [illegible] మున కనుకూలము గా మాటలాడితిని. [illegible] భయముగలిగించి లొంగఁజేయం జూచితిని. [illegible]

---

* ఇది యశ్వమేధపర్వమున [illegible] గ్రహింపఁబడినది.

శించితిని ఇన్నిపాట్లుపడియు దుర్యోధను నాతనితమ్ముని దదను బంధులను మెత్తపడునట్లు చేయఁజాలకపోతిని నాకనుకూలముగా భీష్మద్రోణులు నొక్కిచెప్పిరి. విదురుఁడు పలుపోకలఁ బల్కెను. ఇందుకంతయుఁ బాటింపరైరి. వారిని లోభగుణంబు బంధించెను. వంశధర్మ మాశ్రయింపఁ బ్రయత్నింపక సంధియొందించుకంతయు నాసక్తిఁబూనక పాండవులతో యుద్ధముచేసిరి. హతులైరి. బంధుమిత్రపరిజనులంగూడి కురుకుమారులు రణమరణముఁ గాంచి పుణ్యలోకముల కరిగిరి. పాండవులుతప్పఁ దక్షిణరాజులు హతులైరి. మునీంద్రా! కాలగతిగడువ నెవ్వరికే శక్యమగునే?

అనుటయు నామాటలకు రోష ముప్పతిల్ల దాన నేత్రములు కషాయితములు కాఁగా నుదంకముని యదుకులపుంగవా! నీవు మిథ్యాచారుఁడవు. శక్తిగలవాఁడవయ్యుఁ బక్షపాతమూని కౌరవవంశమును నశింపఁజేసితివి. నీసామర్థ్యమును దాఁచితివి. ఈమహాపాపకార్యము నిన్నూరకపోనిచ్చునే. బలవంతపఱచి యుద్ధమాపుటకు నీకు శక్తిగలదు నీవట్లు చేయక మోసముగాఁ బ్రవర్తించితివి. నీ వుపేక్షించుటంజేసి వారెల్ల నశించిరి. కావున నీకు ఘోరశాపం బొసంగెదను. అనుటయు నచ్యుతుం డామునితో మౌనీంద్రా భృగునందనా! నామాటలు సవిస్తరములుగా నాలకించి యనునయమొందుము. తపస్వివికదా. కోపమూనుట న్యాయము కాదు. మఱియొక్కమాట వినుము. అల్పతపశ్శక్తి నన్ను భయపెట్టఁ దరముగాదు. శపించితివేని చిరకాలకృతతపస్సు బ్రహ్మచర్యము వ్యర్థములుకావా. గురువుల నారాధించితివి.

నావున వ్యర్థముగాఁ దపశ్శక్తిని వ్యయింపకుము. అను హరి పలుకులు విని యుదంకుఁడు శ్రీకృష్ణా! నీవు చెప్పఁబూను న్యాయమును బోధింపుము. అలకించెద శాపము నీయఁబూను నామనస్సును మరలించిన మరలింతును. శ్రేయస్సునుగూర్చినఁ గూర్తును. నావుడు నమ్మునిచంద్రు నాలోకించి శ్రీపరమేశ్వరుఁడు నవ్వుచు నిట్లు పలికెను.

తమోరజస్సత్త్వములు మదాశ్రయగతములు. వసురుద్రాదిత్యప్రముఖులెల్ల నావలన నుద్భవించినవారు. సమస్తము నాస్వరూపమే. సర్వభూతములు నాయందుండును. నేను వానియం దుండువాఁడను. ఈవిషయము నమ్ముము శంకనొందకుము. సత్తని యసత్తని వ్యక్తమని యవ్యక్తమని క్షరమని యక్షరమని చెప్పఁబడునదెల్ల మదాత్మకమే నాలుగు విధములగు నాశ్రమధర్మములు వైదికము లనఁబడునవియెల్ల మదాత్మకములే యని యెఱుంగుము అసత్తు సదసత్తు సదసత్పరము నాకు లోఁబడినదే. దేవాదిదేవుఁడనై సనాతనుఁడనగు నాకంటె వేఱుగా నుండునది యుత్కృష్టమైనదియు లేనే లేదు. ఓంకారప్రముఖము లగు వేదములు నన్నుగా నెఱుంగందగు. దేవతలకుఁ దృప్తిని గావించుయూపము సోమము హోమము హోతయు హవ్యము నన్నుఁగా నెఱుంగుము. యజ్ఞముచేయఁబూని దానినుండి ఫలమునొందఁగోరువారు నన్ను వినుతించి ఫలముగాంతురు. దోషయుతులు ప్రాయశ్చిత్తములఁ గృతాత్ములగుదురు మత్సంకీర్తనాసక్తులై వారును దరింతురు. ధర్ముని నాజ్యేష్ఠపుత్త్రునిగా నెఱుంగుము. అతఁడు నామానసపుత్త్రుఁడు. నాకత్యంతప్రియుఁడు. జగద్రక్షణమునకై

యాయాయికాలములఁ బగినజన్మముల నొందుదును. ధర్మ సంస్థాపనమునకై రూపముల ధరింతును. *సృష్టినిలయముల నొనరింప బ్రహ్మాయని శంకరుఁడని పేరుధరింతును. ఇంద్రుఁడను నేనే. సర్వమునకు నాధారభూతుఁడనై విష్ణువని యచ్యుతుఁడని పిలువంబడువాఁడను నేనే. సకలభువనముల నిండియుండువాఁడను నేనే. ప్రతియుగమునందును ధర్మసేతువు చలనమునుగాంచఁగా దానిని స్థిరతగాంచఁజేయుటకై యాయాజన్మములను గాంతును. ఉదంకమునీ! †నేను దేవతలవంశమున జన్మించినపుడు దేవతవలెనే వర్తింతును. గంధర్వాదియోనులయందుఁ బుట్టువుంగాంతునేని యట్లే వర్తింతునని యెఱుంగుము. ఏకార్యమున కేజాతింబుట్టుదునో యాజాతిధర్మముల ననుసరించుచుందునని యెఱుంగవలయును. లోకరక్షణార్థమే యీకార్యముల నొనరింతునని నమ్ముము. అట్టి నేను గురుకుమారులకు మహాభయమును గలుగఁజేసి భయపెట్టితిని. కాని వారు కాలముచేఁ బ్రోత్సహింపఁబడి మరణించిరి. ధర్మనిహతులై స్వర్గము

*అహం విష్ణురహం బ్రహ్మా శక్రోఽథ ప్రభవావ్యయః. ౧౪. భూతగ్రామస్య సర్వస్య స్రష్టాసంహారఏవచ, అధర్మే వర్తమానానాం సర్వేషా మహమచ్యుతః. ౧౪. అనిమూలము. † యదా త్వహం దేవయోనౌ వర్తామి భృగునందన, తదాహం దేవవత్సర్వమాచరామి న సంశయః. ౧౭. యదా గంధర్వయోనౌ వా వర్తామి భృగునందన, తదా గంధర్వవత్సర్వమాచరామి న సంశయః. ౧౮. నాగయోనౌ యదా చైవ తదా వర్తామి నాగవత్, యక్షరాక్షసయోనోర్యస్తు యథావద్విచరామ్యహం. ౧౯. మానుష్యే వర్తమానే తు కృపణం యాచితా మయా, న చ తే జాతసంమోహాః వచో గృహ్ణం తమోహితాః. ౨౦.

నొందిరి పాండవులు ధర్మము నాచరించి విఖ్యాతి నొందిరి. మునీంద్రా! నీ వడిగినందులకు బదులుచెప్పితిని. ఇంక నేమడిగెదవో అడుగుము.

ఆ శ్రీహరిపలుకులు చెవులసోఁకినంతనే యుదంకుఁడా నందపరవశుఁడయ్యెను జనార్దనా! యని సంబోధించి యిట్లుపలికెను. జగత్కర్తవని యెఱుంగుదును. ఇది భవత్ప్రసాదమే యనుటకు శంకలులేవు. నామనస్సు నిర్మలమయ్యెను. సంశయములు తొలఁగినవి. నాశాపమును మరలించితిననియే యెఱుంగవలయు. నాయందు సుంత యనుగ్రహము నీకుంగల్గు నేని మహత్తరమై చూడఁదగినవానిలో నుత్తమోత్తమమైన విశ్వరూపమును గనఁబఱుపుము కృతార్థుఁడ నయ్యెదను అని ప్రార్థించెను. ఆప్రార్థనము భగవంతునకుఁ బ్రీతిని గలిగింపఁజాలెను.

శ్రీహరి యుదంకమునికి విశ్వరూపము నగపఱచుట.

కావునఁ బరాత్పరుఁడు తనవాస్తవరూపమును గనఁబఱిచెను. అది శాశ్వతమైనది. సర్వత్ర వ్యాపించునది. దానినే యుద్ధకాలమున నర్జునునకుం జూపెను. ఉదంకుఁడారూపమును గాంచెను. వేయిసూర్యబింబములయంతటి ప్రకాశము గలిగి యగ్నితుల్యమై యెల్లతావుల వ్యాపించి యెల్లతావుల ముఖములుగలిగి పరమాద్భుతమై యుండెను. దానిం గాంచి విస్మయోత్ఫుల్లనయనుఁడై యుదంకుఁ డిట్లులనియెను. మహానుభావా! పరమేశ్వరా! విశ్వకర్మా! నీకు నమస్కారములు. పాదములచేఁ బృథ్విని శిరస్సుచే నంబరమును జఠరమున వానియంతరమును బాహువులచే దిక్కులను వ్యాపించియున్నవాఁడవు. అక్షయ్యమగు నీయీరూపము నుపసంహరింపుము.

తొలుత నాతో మాటలాడినపు డున్న రూపమున నిన్నుఁ జూడ గోరెదను. నీవు శాశ్వతుఁడవు. అని ప్రార్థించెను. అంతఁ బరాత్పరుఁడు గోవిందుఁడు ప్రసన్నుఁడై వరముగోర నిచ్ఛగలచేని కోరుము. ఒసంగెద. అని పలుక నుదంకుఁడు జగన్నాథా! విశ్వరూపమును జూడనోచితిని. ఇఁక వరమేది కావలెను? అనఁగా హరి నాయీదర్శనము మేలుచేకూర్పకపోదు. ఏది ప్రియమో దాని నడుగుమని నొక్కి చెప్పుటయు నమ్ముని కరుణాశరధీ! నీయాజ్ఞ యవశ్యమాచరణీయముగాన వేఁడెద. ఇది మరుభూమి ఇందు జలంబులుండవు మిగుల శ్రమంబడి సాధింపఁదగియుండును. కాన నీయనుగ్రహమున జలంబు లుండవలయును, ఇదియె నా వాంఛితమని యాచించెను. అప్రార్థనను సఫలముగావించి వలసినచో నన్నుఁ దలంపుమని యాజ్ఞనిడిద్వారకకుం బోయెను.

భగవంతుఁ డరుగ నాయుదంకుఁడు దప్పిగొని మనస్సున శ్రీకృష్ణుని ధ్యానించెను. అంతలో నొకచండాలుఁ డగపడియెను. ఆతనిచుట్టును శునకములుండెను. దిగంబరుఁడు మలినాంబరుఁడుగా నాతఁడుండెను. భయంకరబాణబాణాసనపాణియై యరుగుచుండెను. ఆతనితనువునుండిస్వచ్ఛమగునుదకముస్రవించుచుండెను. వాని నమ్ముని చూచుచుండెను. ఆమాతంగుఁడో యుదంకమునీ! దప్పిగొని యున్నవాఁడవు. ఈజలము త్రాగుము, దప్పిచే నలసియున్న నిన్నుంగాంచి నాకు నత్యంత కృప కలిగినది. వలదనక ప్రీతిమెయిఁ ద్రాగుము. ఆమాటలు విని యాయుదకమును త్రావనొల్లక కఠినవాక్కుల నదలించెను. మరల మరల మునీ! యీనీరు త్రాగుమా యని

మాతంగుఁడు పలికెను. వత్సా! కోపపడకుము. శాంతి నొందుము జలపానముచేయుము. అని యెంత చెప్పిన నాముని నిరాకరించెను. అందే కుక్కలతో నామాతంగుఁ డదృశ్యుఁ డయ్యెను. ఉదంకుఁడమ్మాతంగుని పోకడఁదెలిసి సిగ్గునొందెను. ఈకృత్యము శ్రీకృష్ణమూర్తి యొనరించినమోసమే యని తలంచెను. మాతంగునితోనే శంఖచక్రగదాధరుం డగు పంకజాక్షుఁడు పొడసూపెను. ఉదంకుఁ డాహరిం దిలకించి తండ్రీ! సకలలోకవిభూ! మాతంగునియుచ్ఛిష్టము స్రవించు జలమును విప్రముఖ్యుల కిచ్చుట న్యాయము కాదు. అని ప్రార్థింపఁగా శ్రీకృష్ణుఁ డుదంకు నూఱడించుచు మృదుతమవచనములనిట్లుపలికెను. ఆర్యా! ఏరూపమున జలమువీయఁ దగునో యారూపముననే కనఁబడితిని. కనుఁగొనఁజాలకపోతివి. ఇంచుకంతయుఁ బరికింపఁజాలకపోతివి. నీనిమిత్తమే మహేంద్రునకుం దెల్పి సుధారసము నిప్పించితిని. అది యితరులకు దుర్లభము. అదితోయరూపముగా నుండును. ఇంద్రుఁడు దీనిం ద్రావిన మర్త్యుఁ డమర్త్యుఁడగును. ఇదేల యీవలయు నంటి వని యతఁ డడిగెను నే నాతనితో నీకుం దెల్పినమాట వ్యర్థముకారాదు. ఎట్టులైన నాముని కమృతరస మిప్పించితిని. ఇంద్రుఁడు శ్రీకృష్ణా! మాతంగరూపమునఁ బోయెదను. సమ్మానించి యుదంకునిం బ్రీతునిం జేసెదను. త్రాగుమని ప్రార్థించెద. సిగ్గునొంది యతఁడు దూషించిన సరిగొనను దీనికి నీవే సాక్షివని సమయముచేసి వచ్చెను. నీవావిషయమును దలంపవైతివి. అతఁ డంతర్ధానమందెను. కానిమ్ము దానికేమిగాని నాయిచ్చినవరము బొంకుగానేరదు. నీకు జలము సర్వకాలము

కలుగఁజేయువాఁడను. మునివరా! నీవు కోరినతఱి మేఘము లిందు వర్షించును ఆమేఘము లుదంకమేఘములనం బ్రఖ్యాతిం గాంచును మరియాదతోఁ బ్రవర్తిలును. సమృద్ధిగా వర్షించును. నన్నింక దూషింపకుము. పోయివచ్చెద. అనుమతింతువే యని హరి పలుకఁగా నాయుదంకముని ప్రీతుండయ్యెను. శ్రీహరియు నట నదృశ్యుఁ డయ్యెను. అదిమొద లామరుదేశంబున నుదంకమేఘములు పుణ్యాతిథులయందు వర్షించుచుండును.

మహనీయులారా! ఈచరిత్రమునందు విశేషములు లేకపోలేదు. "ఆర్తత్రాణాయ వశ్శస్త్రం న ప్రహర్తుమనాగసి" అని కాళిదాసమహాకవి తెలిపినట్లు భగవంతునిచ్ఛ యార్తత్రాణమునే కోరుచుండును. ధర్మరక్షణమునకే ప్రయత్నించును. భక్తరక్షణము భగవంతుని ప్రధానకృత్యమనుట నిస్సందేహము. ఉదంకునియాశ్రమమునకుఁ దానై పోయెను. ఏల? ఆతఁడు పరిపక్వజీవుఁడు. కాని యించుక గర్వముగలదు. అది తపోనిరతిసంభవము. కావున దాని నడంచి కృతకృత్యునిఁజేయవలయునని భగవంతుఁ డూహించెను అంతియగాక మరుభూమిజలాభావమని దానికి జలముదొరకు కాలము సమీపించెననియు నెఱింగెను. ఉదంకునకు లోకవిఖ్యాతి గలుగఁదగినసుకృతము ఫలమునీయఁదలఁచి వేచియుండుటయు నెఱింగెను. కావుననే ద్వారకకుంబోవుచుండి పిలువకయున్నను దన్మునియాశ్రమమునకుఁ బోయెను. భగవంతునింగాంచినంతనే యమ్మునిసుకృతవిశేషము శిష్టమగుపాపమును ద్రోసివేయఁ బ్రయత్నించెను. ముని మనస్సునందు హరికృత్యమునఁ బక్షపాతము కలదని

యొఱింగి శపింపఁబూనెను. కృష్ణుఁ డింక నీతనిగరువము తగ్గించి పరిశుద్ధాంతఃకరణుని జేయవలయునని తలంచి తనస్వరూపము నెఱింగించెను. దానఁ గలిగినఫలమేమి? మునికింగల యహంకార భూతమగు రజోగుణము తగ్గుటయే. అల్పతపస్సులకు నేభయం పడననియెనుగదా దానిసారమేమి? నీవల్పతపస్సొనరించితివి. దానిబలమున నన్ను శపింపఁబూనెదవు. సాధ్యమగునా? అని యేకదా. ఎప్పుడు కర్మవశమునఁ గౌరవులు తుదఁగాంచిరి ధర్మ సంస్థాపనమునకు నధర్మవిచ్ఛేదమునకు నేనవరింతును. ఏజన్మ మును గాంతునో తదుచితవర్తనములఁ బ్రవర్తింతును. అని యొఱింగించెనో అప్పుడే యుదంకునకుఁ దనయశక్తత స్పష్టమ య్యెను ఆవెంటనే గర్వము వదలిపోయెను. త్రిమూర్తులు (బ్రహ్మవిష్ణుమహేశ్వరులు) నేనే. ఆయాకార్యముల కాయా తనువులను నామములను దాల్తునని భగవంతుఁ డనియెను. ఈమూవురిలో నొకఁడెక్కుడు ఒక్కఁడల్పుఁడు. అనువారెం తపట్టుదలగలవారో వర్ణింపశక్యమా? తమస్సొనరించినపుడు దృష్టిమాంద్యము స్వభావము. అట్లే తమోగుణము వృద్ధి కాఁగా కేవలాజ్ఞానజనితమగు పట్టుదల మిగిలియుండును. అది యెపుడు వదలునో జ్ఞానభానుఁడు పొడసూపును. దానఁ దత్త్వము కనఁబడును.

ఉదంకుఁ డాతరుణమున భగవంతుని శరణు వేఁడి విశ్వ రూపమును జూపఁగోరెను. నిర్మలాంతఃకరణుఁడు కావున భక్తుఁడుకోరినపు డుపేక్షచేయక యట్లే కనఁబఱచెను. దానిచే నమ్మునికి సర్వము బ్రహ్మస్వరూపమే. తద్భిన్న మేదియును లేదను నిశ్చయము కల్గెను. ఆతేజస్సు దుర్భరమైనది. తపశ్శక్తి యించుక

సాయపడఁదగినవాఁడు కావునఁ జర్మచక్షుస్సులతోఁ జూడఁ జూలెను. లేకున్న నది గనుఁగొన శక్యముగునది కాదు. మహాత్మా! దీని నుపసంహరింపుము మున్ను గపఁజిచినసౌమ్యరూపమునే కనఁబఱుపుమని కోరెను. దీనఁ దేలినసార మేమి? భగవంతుఁడు తేజోరూపుఁడనియే. పెక్కుతావుల నీవిషయము పొడకట్టెడిని తేజోరూపము నుపాసించువారే యోగులు. అంత ర్దృష్టికి గోచరించునది తేజోరూప మొక్కటియే. కర్మరతులు కూడ దానినే యుపాసింతురు. యజ్ఞమననేమి? అగ్నిపూజయే కదా. అగ్ని తేజస్సు కాదా? దాని నుపాసించుట ముక్తిప్రద మేలకాదో తెలియఁజాలకయున్నాఁడను. కొందఱు కర్మములు తత్ఫలము లల్పములందురు. అది మిగుల బొరపాటు. భావన యందు నల్పత్వబృహత్త్వములు గలవుగాని తత్త్వమున లేదు. అగ్ని భగవత్స్వరూపమే. దానినే పరమేశ్వరునిగా భావించిన నాసత్కార్యముననే ముక్తినొసంగును. కావుననే విశ్వరూపము పరమైశ్వర్య మూపరాత్పరున కని సారమును గ్రహింపవలయును సర్వవ్యాపకత్వమేకదా దానిశక్తి. ఈవిషయమును జక్కఁగా నాలోచించువారికి భేదబుద్ధి కలుగ నవకాశమే యెంతయోజించినను లేదు.

తరువాత వీరమొసంగి ద్వారక కరిగెను. దప్పిగొని భగవంతు నాఋషి స్మరించెను. పుణ్య మెంతమాత్రమో పరికింతమని మాతంగరూపమునఁ దోఁచెను. కుక్కలు చుట్టుచున్న మలినాంబరమును దాల్చి నీరుగాఱుచుండ నాతఁ డుదంకా! యీజలమును ద్రాగుమనియెను. మునిచిత్తము పరమహంసత్వము నొందలేదు. తాను బ్రాహ్మణుఁడనని వాఁడు చండాలుఁ

డని యీదేహము మలినమని అందుండి స్రవించునీరు హేయ
మనియే భావించి యీసడించెను. ఎంతప్రార్థించినను దెలిసికొనఁ
జాలకపోయెను. అమృతపానమును జేయునంతటి పుణ్యము నతఁ
డొనరింపలేదు. కావుననే యిప్వఁడుగనుండునా యనిర్ఘున
యోజింపకపోయెను. తర్వాత శ్రీహరి వృష్టిరూపమున నాతని
కాంక్ష దీర్చెను లభించినదైన ననుభవించునంతటి పుణ్యము
చేయకయున్న నది పనికిరాదని దీనినుండి మనము గ్రహింప
వలయును. ఇట్టినీతు లీకథ మనకుఁ దెలుపుచున్నవి. ఇఁకఁ దరు
వాతిహరిచరితము నాలకింపుఁడు.

హరి ద్వారకం బ్రవేశించుట.

ఉదంకునకు వరప్రదానమున శాంతిని గల్పించి ద్వారకా
నగరమును బ్రవేశించెను. వసుదేవాదు లానందపరవశులైరి
యాదవులెల్ల శ్రీకృష్ణాగమనమున మహానందముఁ దేలిరి. వసు
దేవుఁ డొకనాఁడు శ్రీహరిం గాంచి వత్సా! కురుపాండవ
యుద్ధమును బెక్కండ్రు పెక్కురీతుల వచింతురు. నీవు కన్ను
లారఁ జూచినవాఁడవు. కాన జరిగినది జరిగినట్లు వచింపుమని
యడిగెను శ్రీహరియుఁ దనయబారము మొదలుకొని
చెప్పుచు భీష్మద్రోణకర్ణశల్యుల సేనాధిపత్యపద్ధతియు వారిని
బాండవులు రణరంగమున నెట్లు మృతినొందించినదియుఁ దెలిపి
దుర్యోధనుఁడు హ్రదమునఁ దాఁగియుండుటయు భీమదుర్యోధ
నులగదాయుద్ధము దుర్యోధనుఁడు మృతినొందుట సౌప్తిక
పర్వవార్తయు నెల్లం దెలిపెను. వసుదేవాదులు గగుర్పాటు
దోఁప దుఃఖపడిరి. యదువృష్ణిభోజాంధకులు పరిక్లేశపడిరి. యుద్ధ
వార్తలం దెలుపునపుడు కృష్ణుఁ డభిమన్యుమరణమును దెలి

పిని దండ్రికి మనస్తాపముకలుగునని వదలిపెట్టెను. సుభద్రయు నావృత్తాంతమును వినుచుండి పుత్త్రవధమునువదలుట నెఱింగి కృష్ణా! సౌభద్రమృతి నెఱింగింపుమా యని పలుకుచు నట్టే భూమిపైఁబడియెను. సుభద్ర భూమిఁబడుటఁజూచి మనుమని మృతినెఱింగి యట్లే తానును బుడమిఁ ద్రెళ్లెను. కొంతసేపటికి సంజ్ఞ రాఁగాఁ గృష్ణా! యని పిలిచి సత్యవాక్కుగలవాఁడవని ప్రసిద్ధినొందితివికదా. నామనుమని మరణము నేలదాఁచితివి? నీ మేనయల్లునిమరణమును జక్కవదలక వివరింపుము నీతో సాటి చేయఁదగినయభిమన్యుఁడు శత్రునిహతుఁ డెట్లయ్యెను? దుర్మరణముకదా. కాలమునకుముందే మృతినొందెనే. అయ్యో! ఆ మనుమనిమరణవార్తను విన్న నాహృదయము శతధా బ్రద్దలు కాకయున్నది. తల్లిని సుభద్ర నేమని యూఱడింతును? ఆ ముద్దులమనుమఁడు నాకత్యంతప్రియమును గల్గించువాఁడు సుమీ. యుద్ధరంగమున నీవుండఁగా శత్రువులచేఁబడి భూమిపై శయనించెనా. ఆతఁడు నాముప్రాల వినయమున నెన్నియోపలుకులు పలుకుచుండువాఁడు. అని యిట్లు పెక్కుతెఱఁగుల విలపించుచుఁ దన్నడుగుచుండఁగా గోవిందుఁ డిట్లుపల్కెను. అభిమన్యుఁడు వెన్నిచ్చినవాఁడు కాఁడు. వేనవేలుగా శత్రువీరులఁ దునుమాడి ద్రోణకర్ణాదులకు ఖేదమును గల్గించి దుశ్శాసనుని కొడుకుతోఁబోరుచుఁ బరస్పరశస్త్రహతుల నిరువురును వీరస్వర్గ మలంకరించిరి. ఆతఁడు జీవించియేయుండిన నింద్రుఁడుకూడ వానిమృతి నొందింపఁజాలఁడు. లోకవిఖ్యాతినిగాంచి స్వర్గము నాక్రమించెను. కావున దుఃఖింప నవసరములేదు. బుద్ధిమంతులు దుఃఖపడి మనస్సును గలవిలపాటొందించుకొనరు. దేవేంద

సమానులు ద్రోణకర్ణాదులు యుద్ధమృతిం గాంచియుండ నభిమన్యుం డేల గాంచరాదు! దుష్టుఁ డనుగు మృతినిఁ గూర్చి దుఃఖింపరాదు. శస్త్రపూతములగు గతుల నభిమన్యుఁ డొందెను. నాతోఁబుట్టువా రాత్మజమరణమును విని సుదతివలె విలపించెను. ద్రౌపది లోనగువారెల్ల దుఃఖించిరి. మనుష్యధర్మము మృత్యువు పొందు నదియే కాన వగపేల కావునవా యని పెక్కువిధముల నాశ్వాసించితిని. ఉత్తరను పెక్కురీతుల నాశ్వాసించితి. గర్భస్థుఁడగు శిశువును గాపాడుకొనుమని చెప్పితిని. తండ్రీ! నీవును మనుమనిమృతివిషయమున దుఃఖింపఁబని లేదు.

అని యూఱడింప వసుదేవుఁ డూఱటం జెందెను. శ్రీహరియు మేనల్లునకు నూర్ధ్వదైహికక్రియలు చేయించి బ్రాహ్మణుల కన్నదానము చేసెను. ఎల్లరు సౌభద్రునకుఁ దర్పణక్రియ లాచరించిరి. కృష్ణబాంధవస్త్రీ బోధితులయ్యు వగమానఁజాలక పోయిరి. ఉత్తరయుఁ బతివియోగమునకుఁ జింతించుచు భోజనము మాని జాలిగలిగించు స్థితి నుండుండెను. ఆమెకడుపునున్న గర్భము వృద్ధిగాంచకుండెను. తద్వృత్తాంతము నెఱింగి వ్యాసముని కరినగరమున కేతెంచి సుభద్రం గాంచి యూపిమనమును దెలిపి యుత్తర ననునయించి శోకము వదలుము గర్భము వృద్ధిగాంచనుండెడిని. భుజింపుమనిరి. యశస్విని! నీకొడుకు మహాతేజుఁడు కాఁగలఁడు. వాసుదేవుని ప్రభావమువలనను, నాయాశిషములచేతను పాండవుల ననంతరము రాజ్యమును భావింపఁగలఁడు. అనిపలికి హరి నూఱడించి ధర్మరాజుతో నర్జునుఁడు వినుచుండఁగా నిట్లు చెప్పెను. ధర్మనందనా! మహాభాగుండగు పౌత్త్రుఁడు నీకుఁ గలుగఁగలఁడు. చతుస్సముద్ర

ముద్రితభూభాగమును బాలింపఁగలఁడు. ధర్మమును జక్కఁగా నిలుపఁగలఁడు. కావున శోకమును వదలుము. ఇది విచారింప సమయముకాదు. సంశయ మీవిషయమునలేదు. శ్రీకృష్ణమూర్తిచే నీవిషయము ముందే చెప్పఁబడియునుగదా. అది యన్యథా కాఁజాలదు. ఇతరదుర్లభములగు నాకలోకముల నాయభిమన్యుఁడు చేకొనియెను. కావుననాతనింగూర్చి దుఃఖింపఁ గూడదు. కురుకుమారుల నుద్దేశించియుఁ జింతింప రాదు. వారెల్లఁ దమతమకార్యములను దీర్చి సురనగరమున కరిగిరి. వారి నుద్దేశించి యేల వగచెదవు. అను వ్యాసమహర్షి వాక్కుల నాలకించి దుఃఖమును వదలి యుత్తరాగర్భము వృద్ధియగుఁగాత మనుకోర్కెతో నుండెను. విశేషించి వ్యాసముని తెలుపఁగా నశ్వమేధయాగము నొనరింప నుద్యుక్తుఁడయ్యెను.

శ్రీకృష్ణుఁ డుత్తరాగర్భమును గాపాడుట.

* కరినగరమున నిట్లు ధర్మజుం డశ్వమేధము చేయఁ బ్రయత్నించుచుండ ద్వారకానగరమునసుండిన శ్రీహరి యాగ ప్రయత్నము మనోగోచరంబగుటయు ధర్మరాజు మున్నే తన్నుఁ బ్రార్థించియుండుటయుఁ దలంచి కరినగరమునకుఁ బ్రయాణమయ్యెను. ఆర్తత్రాణము ధర్మరక్షణము దుష్టదమనము నను నీమూఁడును దనముఖ్యకార్యములగుట సాత్యకిప్రభృతులం గూడి త్వరపడుచుఁ బయనము సాగించెను. హస్తినాపురముఁ జేరి తొలుదొలుత ధృతరాష్ట్రునిమందిరమున కరిగి యతఁడు సగౌరవముగా నాతిథేయము లొనరింప సంతోషించి గాంధారి

* ఈవిషయ మశ్వమేధపర్వమున నఱువదియాఱవయధ్యాయ మాదిగా నుండు నధ్యాయములనుండి గ్రహింపఁబడినది.

పూజించి విదురాదుల యథావిధి సంభావించి యటనుండి ధర్మనందనునిగృహంబునకుంబోయి సుభద్ర తన్నుంగని సను దేర దగుభంగి నాశ్వాసించి ధర్మరాజు మన్ననల నానందించుచు నుండెను. కాని నాఁడు శ్రీకృష్ణు నంతరంగము సంతోషా క్రాంతముగాక వ్యథనొందిన స్త్రీతరులగుం దోఁచెను.

అంత విరాటరాజనందనకుఁ బ్రసూతిసమయము దాసె ను. చిహ్నములంగాంచి యెల్లరు వేచియుండిరి. పురుషశిశు వుదయించినవార్త తెలియవచ్చెను ఎల్లరు సంభ్రమాదాయ త్త మానసులైరి. ముదుపలు లెల్లఁ దమయానందమును వెలిపుచ్చ సాగిరి. అంతలో మృతశిశువే వెడలివచ్చెనన్న దుర్వార్తయు వినఁబడియెను. రోదనధ్వను లొక్కుమ్మడి పెల్లురేఁగెను. పుత్త్రుఁ డనిచూడఁబోవువారెల్ల వెనుకకుమరలిరి శ్రీకృష్ణుఁడు సాత్యకిఁ గూడి లోపలికరిగి కుంతియున్నచోటికిం బోయెను. ఆమెయు నేడ్చుచుఁ బరుగెత్తివచ్చుచుఁ గృష్ణా! వాసుదేవుఁడా, ఇటురమ్మా యని పిలిచెను. ఆమెవెనుకనే ద్రౌపదీసుభద్రలు వచ్చుచు నట్లే విలపించుచుఁ గృష్ణుం బ్రార్థించిరి. శ్రీహరియు మనస్సుచెదరఁగా లోపలికరిగెను. కుంతీదేవి బాష్పగద్గదవా క్కుల నిట్లుపలికెను. శ్రీకృష్ణా! గోవిందా! నిన్నుఁగన్న దేవకీ దేవి సుప్రజయేగదా. మాకెల్ల నీవేగతి. మాప్రతిష్ఠయెల్లఁ నీయధీనము. ఈవంశము భవదాయత్తము. నీమేనయల్లునికుమా రుఁడు మృతుఁడయ్యెను. అశ్వత్థామ కూరిరాస్త్రజ్వాలల నిట్ల య్యెను. ఈశిశువును బ్రదికింపుమా. ఆదారుణాస్త్రసంప్రయో గము వ్యర్థముచేయుమా. కృపానిధివికదా. మున్ను ప్రతినచే సితివికదా. ఉత్తరాగర్భజనితుని బ్రదికింపకయున్న నీవంశమంత

నంత నొందును. ఆతఁడు జీవింపకయున్న నెల్లరము జీవింపరు పాండుతనయులకుఁ బిండదానము చేయువా రెవ్వ రింకఁగలరు? ఉత్తర నొకనాఁడు మాఱడించితివికదా ఆపలుకు సార్థకము చేయుమీ. అని వేఁడుచు వగ పెల్లున భూమిపైఁబడియెను. హరి యూఱడించుచు లేవనెత్తెను అత్తరుణమున సుభద్ర యాశ్రీకృష్ణునితో నన్నా! పుండరీకాక్షా! ధీమంతుఁడగు పార్థపౌత్రుని జూడుము. కురుకుమారులు పాండవసంగిరి ద్రోణతనయుఁ డాపగ మది నిడుకొని భీమునిపై నిషీకమును బ్రయోగించెను. అది యిప్పు డుత్తరమీఁదను, నామీఁదను బార్థునిమీఁదను బడినది. ఈమృతశిశువును గాంచి యేమనఁజాలుదును. నీకు నమస్కరించెద. ఈశిశువును జీవింపఁజేయుమా ఈ కుంతీద్రౌపదులంజూడుమా. * ఆనాఁడు ద్రోణనందనుఁడు పాండువంశము నీయస్త్రము నిర్మూలించునని పలుకుచుండఁగా నీవు నీచమానవా! అసద్బ్రహ్మణుఁడా! నీమాటను నిరర్థకముగా నొనరింతును. నే నర్జునపౌత్రుని బ్రదికించెదను. అని ప్రతినపట్టితివి. ఆమాటనువిని బ్రదికియున్నవారము. ఆశపథము స్మృతిపథమున కిపుడు తెచ్చుచున్నాఁడను. నీవాశపథమును సత్యతరముగా నొనరింతువేని నేనిందే మృతినొందుదును. తప్పనుజుమీ. [1]అభిమన్యునికొడుకుజీవింపకపోయినచో నీవుజీవించియు నాకేమి ఫలము? సర్వశక్తిమంతుఁడవు. కావున శ్రీకృష్ణా! ఉత్తరాగ

---

* అకామం త్వాం కరిష్యామి బ్రహ్మబంధో నరాధమ, అహం సంజీవయిష్యామి కిరీటితనయాత్మజమ్. అని మూలము. 1 అభిమన్యోస్సుతో వీర న సంజీవతియద్యయం, జీవతి త్వయి దుర్ధర్ష కింకరిష్యామ్యహం త్వయా. అని మూలము.

ర్భమును బ్రదికింపుమా. కేశవా! సత్యవచనుఁడవు. సత్య పరాక్రముఁడవు. ధర్మాత్ముఁడవు. శత్రుసూదనుఁడవు. ఆడిన పలుకును సార్థకముగా నొనరింపుము. నీవే తలంచిన భస్మీభూతము లగుముల్లోకముల మరల యథాపూర్వముగ నుండఁజేయఁగలవు. ఈ మేనల్లునితనయుని జీవింపజేయు టొక గొప్పకార్యమా. అన్నా! నీప్రభావము నెఱుంగుదును. కావుననే నిన్నిత్తరుణమున యాచించుచున్నాఁడను. పాండుతనయులపై నింతమాత్ర మనుగ్రహమునుపుము. *తోఁబుట్టువని హతపుత్త్రియని విపన్నురాలని నాయందీ కారణములలో దేనిననుసరించియైన దయ యునుప నర్హుఁడవు అని ప్రార్థించి యూరక నిలుచుండెను.

ఇట్లు కుంతీసుభద్రాదులు ప్రార్థింపఁగా శ్రీహరి వారి దుఃఖమును దానును దుఃఖమును గనఁబఱచుచు నిదియే బ్రదికించెదను. దుఃఖపడకుఁడు. అనుపలుకులచే నెల్లర సంతోషపఱచెను. దప్పిగొన్న వారికి శీతలోదకములువలె నా శ్రీహరి మధురోక్తు లానందమును గలిగింపఁజాలెను. వెంటనే సూతికాగృహమును బ్రవేశించెను. హరి నందుండువారు శ్వేతపుష్పహారములచేఁ బూజించిరి. అందుఁ బూర్ణకలశములు లోనగు శుభకరపదార్థము లుండెను. వానిం గాంచి మేలుమేలని పొగడెను శ్రీహరి మోమునసంతోషముతాండవమాడుచుండెను. ద్రౌపది త్వరగాఁబోయి యోయుత్తరా! ఇదె శ్రీకృష్ణమూర్తి వచ్చెను. పురాణముని అమేయాత్ముఁడు, అపరాజితుఁడు నీకు

* స్వసేతి వా మహాబాహో హతపుత్త్రేతి వా పునః, ప్రపన్నా మామియం చేతి దయాం కర్తు మిహార్హసి. అని మూలము.

మంగళముకలుగును. నీసమీపమునకే వచ్చెను. అనుటయు నాయుత్తర త్వరపడి లేచి భగవంతుని గాంచి బోరున విల పించెను. భర్తవలెనే నన్నును మృతినొందినదానినిగాఁ దలం పుము. శిరస్సు పాదములు సోఁక నీకు నమస్కరించి ప్రార్థించు చున్నాను. ద్రోణాత్మజు నస్త్రాగ్నిదగ్ధుని నాయీకుమారుని బ్రదికింపుము. నాగర్భమందే యున్న యీశిశువు నస్త్రముచే వధించి యశ్వత్థామ యేమిఫలమును బొందఁగోరెనో యెఱుం గఁజాలకున్నాను. మఱొకసారి నమస్కరించి వేఁడెదను. ఈబాలకుఁడు జీవింపనిచోఁ బ్రాణములను వదలెదను. ఈశిశు వును నమ్మి నామనోరథము లెన్ని ఫలింపఁజేసికొనఁగోరితినో ఆశిశువు ద్రోణి నారాచహతుఁడైన నింక నేనేమి చేయుదును? ఏమని బ్రదుకుదును? కృష్ణా! ఈచిన్నికుమారు నెత్తికొని ముద్దాడఁగోరియుంటిని. ఆకోరిక వ్యర్థమయ్యెను. చూడుము. కృష్ణా! ఈబాలుని నేత్రము లెట్టులున్నవో ఈశిశువు బ్రహ్మాస్త్ర దగ్ధుఁడై పడియున్నవాఁడు. కృతఘ్నుఁడై యీతనితండ్రి పాండవుల రాజ్యలక్ష్మిని వదలి యరిగెను. ఆనాఁడు నేనిట్లు ప్రతినపట్టితిని ఇదె యభిమన్యూ! నేను నిన్నుఁగూడవచ్చు చున్నాను. నే నిపుడుపోయిన నన్నేమని ప్రశ్నించును? మృతపుత్త్రవై పాండవశ్రీని వదలివచ్చితివా యని ప్రశ్నిం పఁడా? అని జాలిగొలుప విలపించెను. వెతలఁజెంపునఁ గ్రిందఁ బడి పొరలాడెను.

హతపుత్త్రయై పరిదేవనంబుచేయుచున్న యావిరాట నందనం గాంచి యెల్లరు విలపింపసాగిరి. ముహూర్తమాత్ర మాపాండవభవనము దుఃఖాక్రాంతములయ్యెను. ఉత్తరయు

నాదుఃఖంబు పెంపున మూర్ఛిల్లి తెలివొంది నందను నంకమున నిడుకొని యిట్లుపలికెను. ధర్మజ్ఞానికొడుకవై ధర్మము నెఱుంగవు. శ్రీహరి కేల నమస్కరింపవు. వత్సా! పోయి నీవు తండ్రితో నిట్లుచెప్పుము. మాయమ్మ నిన్నువదలి నన్నువదలి యెట్లు జీవింపఁగలదు? ఒకప్పుడు మరణము సంభవింపకున్నను ధర్మరాజా ననుమతినొంది విషభక్షణముచేసియైన మృతినొందును. అని పలుకును. వత్సా! పతిపుత్త్రవిహీనవై యెట్లు జీవింపఁగలను? నాయనా! లెమ్ము లెమ్ము. నీ ప్రపితామహుని విలకింపుము. దుఃఖసాగరనిమగ్నురాలై యున్నది. ఇదిగో పాంచాలిని జూడుము. నన్నుం జూడుము ఎట్లు దుఃఖపడుచున్నామో తెలిసికొనుము.

ఈ విధమునంతయుం గాంచి పుండరీకాక్షుఁడు శిశువును బ్రదికింపఁ దలంచి యాచమనముచేసి బ్రహ్మశిరోనామకాస్త్రము నుపసంహరించెను. శిశువును బ్రదికింప శపథము చేసెను దాని నెల్లవారు వినుచుండిరి *శత్రువులయెడలఁగూడ నే నసత్యమాడనిమాట నిజమైనచో, యుద్ధరంగమున మనో

* న బ్రవీమ్యుత్తరే మిథ్యా సత్యమేతద్భవిష్యతి, ఏష సంజీవయామ్యేనం పశ్యతాం సర్వదేహినాం. ౧౮. నోక్తపూర్వం మయా మిథ్యా స్వైరేష్వపి కదాచన, న చ యుద్ధాత్పరావృత్త స్తథా సంజీవతామయం. ౧౯. యథా మే దయితో ధర్మో బ్రాహ్మణాశ్చ విశేషతః, అభిమన్యోః సుతో జాతో మృతో జీవత్వయం తథా. ౨౦. యథాహం నాభిజానామి విజయేన కదాచన, విరోధం తేన సత్యేన మృతో జీవత్వయం శిశుః. ౨౧. యథా సత్యంచ ధర్మశ్చ మయి నిత్యం ప్రతిష్ఠితౌ, తథా మృతః శిశురయం జీవతామభిమన్యుజః. ౨౨. యథా కంసశ్చ కేశీచ ధర్మేణ నిహతౌ మయా, తేన సత్యేన బాలో ఽద్య పునస్సంజీవతామయమ్. ౨౩. అని మూలము.

ధైర్యములేక వెనుక కడుకిడనేని యీశిశువు బ్రదుకుఁగాక. విశేషించి బ్రాహ్మణులయందును ధర్మమునందును నాకుఁ బ్రీతి యెక్కుడుగ నుండెనేని యుత్తరానందనుఁడు మరల జీవితముఁ గాంచుఁగాక. విజయునియెడ నామనంబున నేవిధమునను విరోధము పొసఁగనిమాట సత్యమేయైన నీబాలకుఁడు జీవయుక్తుఁడగుఁగాక. మఱియు ధర్మమార్గముననే నే నాకంసుని కేశిని వధించుట నిజమేయైన నది యార్యసమ్మతమైన నీశిశువు ప్రాణయుక్తుఁడగును గాక. సత్యము ధర్మమునిత్యము నాయందు సుప్రతిష్ఠితములైనచో నిబ్బాలకుఁడు బ్రదుకుఁగాక అని యిట్లు పురుషోత్తముఁడు శపథములు పలుకుటయు నాబాలుని శరీరమునఁ బ్రాణములువచ్చెను. సూతికాగృహము నాశ్రయించియున్న రక్షోగణములు పరుగెత్తెను. అంతరిక్షమునుండి యపుడొకవాక్కు వీతెంచెను. ఈ కృష్ణవాక్కు సత్యము. సత్యము. అనియే యావాక్కు.

అంతట నాబాలకుఁడుకదలెను. కన్నులు విప్పిచూచెను. ఆవిచిత్రమును గాంచినవారెల్లఁ బరమానందమునొందిరి. హరిశాసనమున బ్రాహ్మణులు స్వస్తివాచనకర్మము నడపిరి. ఎల్లరు పరమేశ్వరుం బొగడిరి. ఉత్తరయు పుత్త్రసహితయై శ్రీహరికిం బ్రణమిల్లెను హరి యాశీర్వదించి రత్నము లుపహారము లిచ్చెను. బంధువులెల్ల నామెకుఁ బరమానందమున రత్నము లిచ్చిరి. పెద్దలందఱు విన బాలకా! పాండువంశము పరిక్షీణమగుతఱి నీవు బ్రదికింపఁబడితివి. కావునఁ బరీక్షిన్నామమును దాల్పుము. అనిపలికెను. ఆబాలకుఁడు క్రమక్రమమున వృద్ధినొందెను. రాజ్యమునఁగలవారెల్ల నానందించిరి

మహాశయులారా! ఈవిషయ మత్యంత ప్రధానము. దీని రహస్యము నెఱుంగవలయును. ప్రాణికోటి కాయుస్సు నియత మయియేయుండును దానిమార్పందరముగాదు. అనుప్రవాద మంద తెఱంగినదియే కాని క్రొత్తదిగాదు పరీక్షిత్ప్రాణరక్షణ మెట్లు? అనునదియే యిటంగల మహాప్రశ్నము. కర్మానుసారము జీవితకాలముండును. దానిని మార్పందరముగాదు. భగవంతుండు మార్పంగలండు కాని తననియమమును దా నతిక్రమింపండు. సర్వేశ్వరుండు,

"శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే యస్తే ఉల్లంఘ్యవర్తతే"

అను తనప్రతినను మఱవండు. ఏకార్యమేని చేయుటకుం జేయకుండుటకు మఱొకవిధముగాం జేయుటకు శక్తుండు భగవంతుడనుట నిర్వివాదాంశము జన్మముతోడి నింత కాల మాయుర్దాయ మని వారివారికర్మమే నిర్ణయించును అది భగవంతుం డెఱుంగనిదికాదు. కాని యపమృత్యువనునది యొకటిగలదు. అది మార్పందగినదియే. దానిని దొలంగించుకొనుటకే భగవదారాధనము లోనగుమార్గములు. ఔషధాదులు దానికి లోంబడినమార్గములే వాని నాచరింపవలయును. కాలమృత్యువును మార్పరాదు అపమృత్యువును మాన్పుమార్గము లేలయన రాదు. వాని ననుసరించినంగాని ప్రత్యక్షఫలములు గలుగవు. ప్రత్యక్షముగా ఫలమును గాంచినంగాని వానియందు భక్తి కుదురదు. అది కుదిరినంగాని భగవంతు నారాధించు సుద్దేశము దృఢపడదు. కావున నపమృత్యు నివారణమార్గము లనేకములు నిర్ణయింపంబడినవి.

ప్రకృతము నాలోచింతము. పాండవులు తత్పత్నులు,

తత్పుత్రపత్నియగు నుత్తరయు దుఃఖమనుభవించు కర్మము చేసి యున్నవారు. దానిని వారనుభవింపక తప్పదు. కారణము లేక కార్యముగలుగదన్న న్యాయముకలదు. దానిననుసరించి యశ్వత్థామ కారణభూతుఁడయ్యెను. శ్రీహరి తనయందు భక్తి లోకులకుఁ గుదురునట్లు చేయుటకై శపథము చేసెను. ఈఖ్యాతి భగవంతున కక్కఱలేదు. కాని మృతశిశువును బ్రదికించెను. గాన శ్రీకృష్ణుఁడు భగవంతుఁడని యెల్లరు నమ్మి తనతత్త్వము నెఱింగి కృతకృత్యులు కావలయుననియే శ్రీహరియాశయమని మనము నమ్మవలయును. హరి ప్రతిజ్ఞల నాలకింపుఁడు అనృతము నేనెన్నఁడు చెప్పకుండుట నిజమైనచో యుద్ధమునుండి వెనుకంజవేయునిస్వభావము నాకుండుట నిజమైనచో ధర్మమునందు బ్రాహ్మణులయందుఁ బ్రీతి నాకు నెక్కువగనుండినచో నర్జునునియందు నాకు నిరంతరప్రీతియుండినచో కంసుఁడు కేశిలోనగు దానవులను నేను ధర్మయుక్తముగాఁ జంపుట నిజమైనచో ఈకారణములన్నియును సత్యములేయైన నీశిశువు జీవించుఁ గాక యనికదా హరి పలికెను. దీనిసారమేమి? ధర్మము నాశ్రయింపదగినదని సద్బ్రాహ్మణులయందుఁ బ్రీతి నునుపవలయునని అసత్యమాడకుండు టుత్తమమార్గమని, రణరంగమున వెనుకంజవేయరాదని మిత్రునియందుఁగలప్రీతి నిష్కపటముగా నుండవలయునని లోకు లెఱింగి యట్లువర్తింతురుగాక యనియే కాని వేఱొకటికాదు. ఈప్రతినలు చేయుచున్నను, శ్రీకృష్ణుఁడు బ్రదుకుమా యన్నంతన శిశువు లేచును కాని లోకుల కీమూలమున సత్యధర్మములయందు మహాదరణముకలుగవలయునని కృష్ణు నభిప్రాయము. హరియాశయ మేవిషయమునను దాంభి

శత్వమును బోధింపదు. ఏకార్యము చేసిన నేమాట చెప్పిన దాని ననుసరించువారు కృతార్థులగుదురు కాని లోకులనువంచించి పొందదగినలాభ మాపరాత్పరునకు లేదు. సత్కర్మముల నాచరించి యహంకారమును పూని నిశ్చలభక్తి నూని లోకులు కృతార్థులగుదురు. పెద్దలోకమార్గమునంగారు అనువిషయమునే యీకథనుండి మనము గ్రహింపవలయును. ఇంక దరువాతి భగవచ్చరిత్రమును బఠింతము.

శ్రీకృష్ణుడు ధర్మరాజుచే నశ్వమేధమును జేయించుట.

పరీక్షిత్పునరుజ్జీవన కార్యానంతర మాపరాత్పరుడు ధర్మరాజుచే నశ్వమేధయాగమును జేయింప నందే నిలిచెను. వ్యాసముని యంతకుముందే ధర్మరాజున కశ్వమేధమునం దాసక్తిం బుట్టించియుండెను. దారల నప్పుని శ్రీకృష్ణునింగూడి ధర్మరాజందు వెలింగి యచ్చోటికివచ్చి వారిచే బూజితుండై ధర్మరాజా! సంపూర్ణదక్షిణాక నొసంగి యశ్వమేధ మొనరించి సకలపాపనిర్ముక్తుండవై సుఖింపుమని పలికెను. ధర్మరాజు శ్రీకృష్ణా! ఈసత్కార్యముచేయ నన్నాజ్ఞాపింపుము * నీవుచెప్పినట్లే నే నొనరింతును. నీవే మాకుం బరమగురుండవు నీమూలమున సకలపాపనిర్ముక్తుండ నగుదును యజ్ఞము నీవే అక్షరమున నీవే ధర్మము నీవే ప్రజాపాలనతత్పరుండవు నీవే సర్వభూతములకు గతియన నీవే యని నానిశ్చితమని ప్రార్థించెను. శ్రీహరియు

* దీక్షయస్వ త్వమాత్మానం త్వం హి నః పరమో గురుః, త్వయీష్టవతి దాశార్హ విపాప్మా భవితా హ్యహమ్. ౨౧. త్వం హి యజ్ఞోఽక్షరస్సర్వస్త్వం ధర్మస్త్వం ప్రజాపతిః, త్వం గతిస్సర్వభూతానా మితి మే నిశ్చితా మతిః. ౨౨. అని మూలము.

ధర్మరాజునందుఁ దనకుంగల ప్రీతి తేటపడ, రాజా! నీవు చెప్పిన ట్లొనరింతును నీవే నన్నాజ్ఞాపింపుము. నీవే సర్వభూతములకు మార్గదర్శకుఁడవు కావలయు. కావున సత్కార్యము నొనరింపఁ బూనుము నీ చెప్పినచందమున నేనాచరించుచుందును. నేను సమ్మతించితిని. ఇఁక నీవశ్వమేధము చేయఁబూనుము. సకలపాపములు తొలంగ నిర్మలయశఃకీర్తులఁబొందుదువు

అనుటయు ధర్మరాజా! గోవిందు నాజ్ఞం దలం దాల్చి పారాశర్యుఁ డుపదేశించినచందంబున సుముహూర్తమునఁ దీక్షకుంబూనెను. మహర్షులాయజ్ఞకృత్యమును సవిధినొనరించి నిర్వహింప నుద్యుక్తులైరి. వ్యాసుఁడు సకలవిషయముల జాగరూకుఁడై పరీక్షించుచుండెను. శ్రీహరి సర్వసాక్షియగుట దానిఁజక్కఁగా నరయుచుండెను. యజ్ఞాశ్వము వెంటనరుగఁ బార్థుండును, రాష్ట్రరక్షణంబునకు భీమసేననకులులును, కుటుంబనిర్వహణమున సహదేవుండును నియోగింపఁబడిరి. అత్తఱి ధర్మనందనుం డర్జునుంగాంచి వత్సా! ఈయుత్తమాశ్వము వెంటఁజన నీకంటె నొరులు లేరు. నీవ యీకార్యమునకు వలంతివని శ్రీకృష్ణమూర్తియు వ్యాసమునియు నాదేశించిరి నాకు నట్లైతోఁచెను అనిపంచిన నాతం డట్లకాక యని యాజ్ఞను శిరసావహించి పయనమయ్యెను తనకుంగలవారెల్ల నాయాయిపనులయం దప్రమత్తులైయుండిరి. సవనాశ్వము వెంటనరిగి యర్జునుండు రాజన్యుల నోడించుచుఁ దనవిజయం బాయాదేశములంజాటుచు బభ్రువాహనునితోఁ బోరాడి కారణాంతరమున నాతనిచేఁ జచ్చి మరల నుజ్జీవితుఁడై యవ్వలఁబోయి నానాదేశంబులు తిరిగి సకాలమునకు యజ్ఞా

శ్వమునుగూడి వచ్చెను. అర్జునుఁడు రాకముందే ధర్మరాజు కృష్ణునిం దిలకించి మహాత్మా! యర్జునుఁడు రాకమసలే. అతని ప్రవృత్తి నెఱుంగఁగోరుచున్నాఁడ ననఁగా శ్రీహరి విజయుని కుశలవృత్తాంతము నెఱిఁగించి విజయపరంపరలు తెలిపి యల జడినిమాన్పెను అప్పుడీవిజయుఁ డంపినదూత యరుదెంచి రేపు యజ్ఞాశ్వముంగూడి విజయుఁడువచ్చునని తెలిపెను. శ్రీకృష్ణుఁ డాత్మ నెఱింగియు నప్పుడు విన్నయట్లు యానందించెను.

మఱుదినము విజయుఁడు సవనాశ్వముతోడ నరుదెంచెను. నానాదేశాధీశానీతరత్నరాసుల నన్నను సమర్పించెను. బభ్రువాహనాదులు చనుదెంచిరి. హాస్తిపురము రాజన్యభూయిష్ఠమయ్యెను. యజ్ఞము సవిధిగా నడచెను. ఎవ్వరుగాని కొఱంతగాంచక యుండునట్లు సత్కారము లాచరింపఁబడుచుండెను. ప్రాయశ్చిత్తమనునదిలేక యజ్ఞముసాగెను. ధర్మరాజు యజ్ఞదక్షిణగా వ్యాసమునికి రాజ్యమంతయు నర్పించెను. వియద్వీధినుండి మేలుమేలనువాక్కు నేతెంచెను. వ్యాసమునియు ధర్మరాజుతో రాజా! మరల రాజ్యము నీకే యొసంగెదను. పరిగ్రహించి పాలింపుము. మాకు రాజ్యమేల? వలసినతఱి మరలఁ బుచ్చుకొందును. ఋత్విక్కులకుఁ హిరణ్యమొసంగుము. అని యాజ్ఞాపింప నమ్మునిపంపున నట్లే యొనరించెను. యజ్ఞాంతమున ధర్మరాజు బలభద్రాదుల యథావిధి నర్పించెను. ఎల్లరాజుల గౌరవించెను. ఎవరినగరములకు వారరిగిరి. శ్రీహరియు ధర్మరాజు సబహుమానముగా నర్చితుండై పాండవులవీడుకొని రాఁగలపాండవులగతిని బరికించి ద్వారకానగరమున కరిగెను.

మహాశయులారా! శ్రీహరి పాండవులవిషయమై చేయఁగలకృత్యముల నొనరించెను. సత్కార్యానుష్ఠానతత్పరులం గావించి విజయునిమూలమున నత్యుత్కృష్టయశోరాసులఁ గల్గించెను. అశ్వమేధమూలమున నించుకమిగిలియున్న రాజుల వధించి భూభారమును దగ్గించెను. తనయవతారఫలమును బూర్తినొందించెను. విజయునకు బభ్రువాహనునిచే మరణమునుగల్గించెను. దానవతనికి శిష్టమైయున్న మహాంకారగర్వ్రత్వవేశమును దుడిచివేసెను. విగతగర్వునిం జేసెను. తనసర్వసాక్షిత్వమును దృఢపఱచెను. పక్షపాతరాహిత్యమును బయలుపఱచెను. స్వస్వకర్మానురూపశుభపాపఫలము లనుభవింపక తప్పదను భావమును సర్వజనులకుఁ దెలియునట్లు చేసెను. ఎన్నియెన్ని విధములఁ బాండవులు లాభనష్టముల నొందఁదగుదురో యన్నియు నాయాయిమార్గములఁ బొందునట్లు నొనరించెను. ఇఁకఁ జేయఁదగినమిగిలినకార్యములనొనరింపఁబూనెను. ద్వారకానగరమునకరిగి యందుఁ జేయఁదగినపను లేవియని యాలోచించి యిదమిత్థమ్మని నిర్ణయించుకొనెను. తన్ను నమ్మియున్నవారి నుద్ధరించుటకుఁ దీర్మానించుకొనియెను బలదేవాదులంగూడి ద్వారకానగరమునకుఁబోయెను ఇంతవనుకఁ బాండవులమూలమునఁ గాఁదగినకార్యములన్నియు నెఱవేఱినవని నమ్మవలయును. తాను జేయఁదగినభూభారహరణకృత్యములు పూర్తినొందినవి. భక్తరక్షణకృత్యములు కొన్నిమాత్రము మిగిలియున్నవి. వానింజదువ మనము ప్రయత్నింపవలయును. ద్వారకానగరమున నూరకయుండ లేదు. ముందేమిచేయఁదగును? అవశిష్టకార్యము లేమియున్నవి ? ఇతరులమూలమునఁ జేయింపఁదగు కార్యము

లేవి? ఉపదేశింపఁదగువిషయములేవి? కానున్న కలియుగమునం
దుఁగుండ నిల్వఁదగినసత్కార్యములేవి? అను నీమొదలగువిష
యముల నాలోచింపఁబూనెను. సర్వజ్ఞుఁడు కావున నీపని యిట్లు
చేయఁదగునని నిశ్చయించెను. ఈరూపమున నీకార్యము సాగిన
మేలనియుఁ దీర్మానించెను. సర్వము విధిమంతముగా సాగింప
వలయుననియే భగవంతునియూహ. కావున నాతని నట్లు
యొనరించి లోకుల నుద్ధరించును.

సృగాలవాసుదేవునకు శ్రీహరి ముక్తినొసంగుట.

* ఇట్లు తనయూహాలు బ్రహ్మాదులకే నలవిగాకయుండఁ
దనసర్వసాక్షిత్వమును దృఢపఱచుచుఁ దనవాక్కుక్కులేయు
వేదరూపమై వెలయునట్లొనరుచుండ ద్వారకానగరమున నేమి
యు నెఱుంగనట్లు యాదవులం గూడియుండెను. సుధర్మయను
సింహాసనము నధిష్ఠించియుండుతఱి నొకనాఁడు తటాలున
నెందుండియో యొకబ్రాహ్మణుఁ డరుదెంచెను. ఆతనిమోమున
బ్రహ్మతేజము నృత్యము చేయుచుండెను. దివ్యమగు తేజమున
వెలుంగుచుండెను. భగవంతునిగాంచి బహుభంగుల స్తు
తిని వినుతించి పురుషోత్తమునందుఁ గలభక్త్యతిశయమున
నాదివ్యమంగళవిగ్రహమును దిలకించుచు నెల్లరకు వినఁదగిన
మాటలతో నింపుకభితిల్లుచు వినయమును దాఁటక యిట్లుపలి
కెను. పురుషోత్తమా! పరమేశ్వరా! సృగాలవాసుదేవుఁడను
రాజేంద్రుఁడు రాజ్యపాలనతత్పరుఁడై కలఁడు. ఆరాజరాజు
మీతోఁబలుకమని నన్నంపెను. ఆమాటల విన్నవింప నేవచ్చి

---

* ఈవిషయము శ్రీకృష్ణజన్మఖండములోనిదని గ్రహింపుఁడు.

తిని. నావిన్నవించునవి యతనిపలుకులే. కావున సావధానముగాఁ జిత్తగింపుము.

"వైకుంఠమునందు వాసుదేవుఁడను నేనే. చతుర్భుజుఁడనుగా నందుందును. లక్ష్మీపతిని నేనే జగత్సృష్టికర్తను నేనే. బ్రహ్మాండకాండ నేనే రక్షకుఁడను. బ్రహ్మ నన్నుఁ బ్రార్థింప భూభారహరణార్థము వైకుంఠమునుండి పయనముసాగించితిని. భారతవర్షమున నవతరించితిని. క్షత్రియవంశమున నుద్భవించితిని. వసుదేవపుత్త్రుఁడు వైశ్యుఁడు కలఁడు. మానవులకు నొండొరులకు విరోధమును గల్పించుచు దుర్బలుని బలవంతునిచే జయించుచు దుర్మార్గుఁడై భూపతులఁజంపుచున్నవాఁడు. దుర్యోధనుని జరాసంధుని తక్కినదుర్బలు లగు రాజులను భీమునిచేఁ జంపించెను. ద్రోణభీష్మకర్ణులను దక్కుంగలయోధులను మఱియొకరిచేఁ జంపించెను. ఇది విలాసమని తలంచెను. అప్రసిద్ధులను ప్రసిద్ధులచేతను దుర్బలులను బలవంతులచేతను బొలియించి యానందించెను. శిశుపాలదంతవక్త్రులను, చిరకాలరోగార్తుఁడగుకంసుని, మత్పుత్త్రుఁడగునరకనామకుని, కేశిని, మురనాముని మోసముచేఁ దానే సంహారించెను. అక్కటా! ఇది యొకపౌరుషమగునే. మోసము వీరధర్మమగునే. ధర్మయుద్ధము నాతఁడుచేయఁడు. కపటి, బాలుఁడు, అధార్మికుఁడు, స్త్రీలను బూతనను గుబ్జను నలయించెను. వస్త్రహేతువుచే రజకుని సంహరించెను. తనకృత్యమును జక్కఁగా నారజకుఁడుచేయువాఁడు. కావున శిష్టుఁడనంబడు. వాని నశిష్టుఁడై చంపెనుగదా. ఇది వసుదేవపుత్త్రుని విక్రమవృత్తాంతము.

నేనన్ననో హిరణ్యాక్ష హిరణ్యకశిపు లనుమహాబల

జంతులను, మధుకైటభులను బొడవడంచి సృష్టికర్తనై యున్న వాఁడను సృష్టిరక్షకుఁడను నేనే యగుదును. బ్రహ్మను నేనే. శంకరుఁడను నేనే. జగత్పాలకుఁడగు విష్ణువును నేనే. దుష్టదమనుఁడను నేనే యగుదును. మానవులు మునులు నాయంశము లే యగుదురు. నారాయణమూర్తి యనువాఁడను నేనే. ప్రకృతికిఁ బరుఁడననఁగా నేనే యని నమ్మవలయును. వసుదేవనందనా! నీ కార్యములను వారించుట నాకు లజ్జాహేతువే యగును. కరుణచేఁ బూని క్షమించి యింతవనుక నుంటిని. ఇఁక నూరకుండఁ దని తోఁచెను. శక్తియున్న నాతో సంగరముచేయుము. దూతల మూలమున మిగుల నహంకారముగలవాఁడవని యెఱింగితిని. అట్టి నిన్ను నెంచుట నాకుచితము విశృంఖలుచుండు వారల నడంచు టుత్తమమార్గముకదా! ఇది రాజధర్మమనవలయు. ఇపుడు భూమిపాలకుఁ డనఁగా నేనొక్కఁడనే కద! చక్రచక్రగదాపద్మములధరించిన చతుర్బాహుభూషితుఁడను. నేనని నమ్మవలయును. యుద్ధకాంక్షచే ద్వారకకుఁ రాఁదలంచితిని. శక్తిగలిగిన నాతోఁ బోరుఁడుము. ఇచ్ఛలేదేని నన్ను శరణు వేఁడుము. శరణ్యుఁడనగు నన్ను శరణుపొందవేని ద్వారకానగరము క్షణకాలమున భస్మముగ నొనరింతును. సేనలతోఁ బుత్త్రులతో బంధువులతో వసుదేవనందనా! నిన్ను సపరివారముగా క్షణకాలమున భస్మముచేయ నేనొక్కఁడనే చాలుదును. ఆకార్యమొకవిహారముగ భావింతును. నీవు తపోనిరతుఁడై వృద్ధుఁడై యున్న శంకరుని బాణాసురసంగ్రామకాలమున జయించితివి. బ్రాహ్మణశాపమున రోగిష్ఠియై నీచచిహ్నములు వేయిగలయింద్రు నోడించితివి. ఈ రెండు కార్యములు మహా

త్తరములని భావించి పొగ రెక్కితివి. నాకంటె వీరుఁడు కలఁడా యని విఱ్ఱవీఁగుచున్న వాఁడవు. పారిజాతాపహరణ కార్యమునుబట్టి యాలోచింప నీవు స్త్రీకి లోఁబడినవాఁడవని తేలకమానదు. పారిజాతమును దెచ్చుటకంటె వ్యర్థకార్యము కలదా. నీవు కాంతాలంపటుఁడవు. గోకులమున రాధాదేవ్యధీనుఁడవు. . సత్యభామాదికాంతల కిపుడు కింకరతుల్యుఁడవే యైతివి. అని తన రాజుపలుకులఁ దెలిపి యావిప్రుఁ డూరకుండెను.

శ్రీహరి యామాటలు సంబాధవుఁడుగా విని పక్కున నవ్వెను. పరమాదరమున నావిప్రునకుఁ జతుర్విధాహారములను బెట్టి తృప్తునింగావించి యామాటలను మనస్సు నేవగించుచు నెట్లో యా రేయిగడపెను. ప్రభాతమున మేలుకాంచి కాల్యకృత్యములందీర్చి సపరివారముగా రథారూఢుఁడై ప్రయాణముసాగించి యతివేగమున సృగాలవాసుదేవుఁడున్న చక్కటికింబోయెను శ్రీకృష్ణునియాగమనము చారులమూలమున నాలకించి సృగాలవాసుదేవుఁడు కృత్రిమచతుర్భుజుఁడు కావున సబలుడై హరియుండుచోటికి సంగరము చేయవచ్చెను. విచిత్రరీతిగా లౌకికమునసుసరించి శ్రీహరియతనితో సంభాషింపఁ దలంచెను. సృగాలభూపతి కృష్ణునినాలింగనము చేసికొని మధురాలాపములసాగించి చిఱునవ్వులయుఁ గటాక్షవీక్షణముల హరిపైఁ బరఁగించుచు నాతిథేయము లొనరించెను. శ్రీహరి వాని నంగీకరింపఁడయ్యెను. శ్రీహరిదర్శనముననే యారాజుభీతిల్లెను. కావున దంభమునుమాని వారితో నిట్లుపలికెను.

పరమేశ్వరా! చక్రధారల నాశిరస్సును ద్రెంచి త్వరగా

ద్వారకానగరమున కరుగుము అశాశ్వతమై మహాపాపావిలమై తగు నాయీ దేహము వేగముగ విడిపోవుఁగాక. నీద్వారకాభూమి జయవిజయులుండురీతి సకలశుభములఁ బడయుచు నేనుండుదును. నీవు సర్వము నెఱుంగుదువు. ఆలస్యము చేయకుము. ప్రభూ! నాయీప్సితమును దీర్పుము. మహాలక్ష్మీశాపకారణమున నీలోకమునుండి భ్రష్టుండనై పడితిని శాపకాలము పూర్ణమయ్యెను. శాపాంతము శతవర్షములకని లక్ష్మీదేవి యనుగ్రహించెను. ఇఁక నీలోకమునకుఁ బోవుదును. అని భక్తిసముద్రేకుఁడై పలికి యూరకుండెను. శ్రీహరియుఁ దాను సర్వజ్ఞుఁడగుటఁ గరుణారసభరితాంతఃకరణుఁడై మిత్రమా! తలఁచినట్లు నీవు నన్నుఁ బ్రహరింపుము. పిదప నీలోకముఁ బోయెదవు. నీవృత్తాంత మెఱుంగుదును. వత్సా! పూర్వసుఖములనొందుచు నీవు వైకుంఠమున కరుగుము. అని శ్రీకృష్ణుఁడు పలుకఁగా నాతఁడు పదిబాణముల వింట సంధించి హరిపైఁ బ్రయోగించెను. ఆ పదిబాణములు హరికిఁ నమస్కరించి కాలరూపములై యంబరమున వేగముగాఁ బరుగిడెను. అంత నారాజు ప్రళయాగ్నిజ్వాలాసంకాశమగు గదను హరిపై విసరెను. అది కృష్ణునిస్పర్శమునఁ దునుకలయ్యెను. కాలరూపమై యతిభయంకరమగు ధనుస్సును ఖడ్గమును రాజు హరిపై వైచెను. అవియు హరిదేహమును స్పృశించి శకలము లయ్యెను. నిరాయుధుఁడగు నారాజును గాంచి కృపావారాశియగు వాసుదేవుఁ డిట్లు పలికెను. మిత్రమా! గృహమున కరిగి యస్త్రమును దెచ్చుకొనుము. అనవుడు సృగాలవాసుదేవుఁడు. ఆత్మాకాశమస్త్రసిద్ధము కాదు. ఆత్మతో నాత్మకు యుద్ధమేల? ఈసంసారసాగరమునుండి నన్ను

ద్ధరింపుము. ధరోద్ధరణ కారణుఁడవు. సంసారార్ణవము దుస్తర విషయము. విషయమునకంటె నధికము. నాయీాకంతమును ద్రుంపుము. దానితోడ స్వకర్మమోహాజాలమును మాయను దొలఁగింపుము. నీవేకదా కర్మములకధిపతివి. సృష్టికర్తవు. శుభ ఫలప్రదాతవు. సర్వసంపత్ప్రదాతవు. ప్రాక్తన కారణుఁడవు. ప్రాగ్జన్మదుఃఖఖండనమున శక్తుఁడవు. ఇతరదుర్లభమగు వైకుంఠగృహమునకు నేఁగుదును. అందు సప్తమద్వారమున నుందును. ప్రాకృతమైన నశ్వరమగు నీదేహమును బాంచభౌతికమునువదలి కృతకృత్యుఁడ నయ్యెదను.

అని యిట్లు మిత్త్రుఁడు వినుతింపఁగా విని కృపావారాశి యగు శ్రీకృష్ణుఁడు సంగరరంగమున విలపించెను. ఆశ్రీకృష్ణుని యశ్రువులు పడినతావున బిందుసరస్సునది యేర్పడెను అది పరమపావనమయ్యెను సర్వతీర్థోత్తమను. అజలమును స్పృశించి నంతనే జీవన్ముక్తుఁ డగును. సప్తజన్మార్జితపాపములు నశించును. ఈవిషయమున శంకలు లేవు అప్పుడు శ్రీకృష్ణుఁ డాదరమున నిట్లుపలికెను మిత్త్రవర్యా! నీకిట్టియుత్తమబుద్ధి యిప్పు డెట్లుకలి గెను? ఇంత నిర్మలమగుమన స్సెట్లు కుదిరెను? దూతముఖమున నంతటిదారుణము కఠినమునగుపలు కెట్లు చెప్పిపంపితివి? వినఁ గోరెదను. తెలుపుమా యన నాతఁ డిట్లుపలికెను. అట్లు పరుష వాక్కులు దూతముఖమునఁ బంపుటచేతనే యాగ్రహించి నీవు వేంచేసితివి. జగన్నాథా! రక్షకా! అట్లుగాకయున్న స్వప్నమునందైన నీదర్శనము దుర్లభముకదా. అట్లు పల్కుచునే భగవంతుని జూచుచుఁ బ్రాకృతశరీరమును వదలి దివ్య విమానారూఢుఁడై యతఁడు వైకుంఠమునకుఁబోయెను. సప్త

తాళప్రమాణజ్యోతి స్వచ్ఛముగఁ బొడకట్టెను. శ్రీకృష్ణునిపాదారవిందముల దర్శించుచునే పోయెను. శ్రీహరియు సంతోషవికసితవక్త్రసరసిజుఁడై ద్వారకానగరమునకుఁ బోయెను. సకలాలంకారసంభృతమగు రుక్మిణీగేహమును బ్రవేశించెను. రుక్మిణీదేవియు శ్రీహరిని దర్శించి కృతకృత్యురాలయ్యెను.

మహాత్ములారా! ఈగాథనుండి యొక్కవిషయము గ్రహింపవలయును. సృగాలవాసుదేవుఁడు దూతముఖమునఁ బంపినవార్తను విన్నంతనే గర్వమున పెట్రేఁగువాఁడని తోఁచును. భగవంతునిఁజూడఁగనే యతఁడు పలికినపలుకులు విన్నంతనే పరిపక్వజీవుఁడనియుందోఁచును. ఇదెట్లు? అనియే ప్రశ్నము. దుష్కర్మశేషమున నాసమయమున నట్టిదురహంకృతులు పల్కెను. దాన నాకర్మము ముగిసెను. అదియే శాపాంతమునను దెల్పును. సత్కర్మము ఫలోన్ముఖమయ్యెను. దానఁ బరమేశ్వరదర్శనము లభించెను. ఆదివ్యదర్శనము ఫలముల నొసంగఁదగినదికదా. దర్శనమాత్రముననే దివ్యజ్ఞానముదయించెను. ఆవిజ్ఞానము దుష్కర్మతమస్సుచే సంవృతమైయుండును. ఆతమస్సు తొలఁగఁగనే జ్ఞానభానుఁడు ప్రకాశించును. దానభగవత్స్వరూపజ్ఞానము పొడసూపును. దానిచేఁ గృతార్థుఁడగును. కర్మవశమున భగవంతుని దిట్టినను సత్కర్మముచేసియున్నచోఁ బరమేశ్వరుకరుణావాహినిపైఁ బ్రవహించుననుట కిదియొక యుదాహరణము. ఈనీతిని లోకులకుఁ దెలుపుటకే శ్రీహరి యాతని నిట్లేల దూషించితివని ప్రశ్నించెను. ఆదూషణమే నిన్నిటకుం దోడితెచ్చెనని తెలిపెను హరి సంతోషించెను. ఇదియే యీకథాసారము. క్రోధముననొండె ప్రీతిమైనొండె నిత్యము భగవంతుని సంస్మరించుట తరణో

పాయమని యిందలినీతి. ఇఁకఁ దరువాతివృత్తాంతము నవధరింపుఁడు.

రాధాదేవి మహాగణపతి నారాధించుట.

* మహాశయులారా! రాధామాధవులకు శాపవశమున నూఱువత్సరములు వియోగముగల్గునని యింతకుముందే వ్రాసియుంటిని. శాపమున వియోగము గల్గినను శ్రీహరి యామెకుఁ జాడసూపుచునేయుండుననియు వ్రాసియుంటిని. మీరును జదివియుందురు. భూభారహరణము సాగినతర్వాత శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమున నున్నతఱి శ్రీరాధాంబిక హరికడకుఁ జేరవలసియున్నది. ఆప్రయత్నము సాగవలయును. అందులకే యీవిషయ మిట వ్రాయఁబడునని యూహింపవలయును.

నారదముని నారాయణమూర్తిని గాంచి యిట్లు ప్రశ్నించెను. లోకరక్షకా! గణేశుని బూజించుపద్ధతి పురాణములయందు విస్తరించి వర్ణింపఁబడలేదు. వానినుండియే దానిని గ్రహించుట దుర్లభము. బ్రహ్మముఖమునుండి సామాన్య విషయమునే విన్నవాఁడను. గణనాథుఁడు సర్వదేవతాగ్రపూజకర్హుఁడగుటకుం గారణము వినఁగోరెదను. విస్తరించి యా దేవునిచరిత్రము నెఱుంగఁ గోరికకలదు. రాధాదేవి మాధవసమాగమమును గోరి యాదేవుని బూజించునని వింటిని. శాపముక్తి నూఱువత్సరములకగునుగదా. ఇతరదేవతలు రాజులు గణపతిని బూజింతురు కావున నాదేవునిపూజన ముత్తమోత్తమ

---

* ఈకథ శ్రీకృష్ణజన్మఖండమున నూటయిరువదిమూఁడవయధ్యాయమునుండి గ్రహింపఁబడినదని గ్రహింపవలయును. ఇది నారదనారాయణసంవాదరూపమనియు నెఱుంగవలయును.

మని స్పష్టమయ్యెను. అందులకే దానినివినఁగోరి ప్రశ్నించితిని. మహానుభావా! యాపూజాపద్ధతిని విస్తరించివచింపుమా యని ప్రార్థించెను.

శ్రీమన్నారాయణమూర్తి యాప్రశ్నము నాలకించి నారదా! త్రిలోకములయందుఁ బృథ్వి ధన్యరాలు. మాన్యరాలు. పుణ్యస్వభావురాలు. అందును భారతవర్షముత్తమోత్తమము. సకలకర్మములకు ఫలములనొసంగును. పుణ్యక్షేత్రముల యందు భారతవర్షముత్తమోత్తమము. అందును సిద్ధాశ్రమముత్తమోత్తమము. ముక్తిప్రదము. మహాత్ముఁడగుసనత్కుమారుఁ డందే తపస్సుచేసి సిద్ధినొందెను. ఇంతయేల? బ్రహ్మదేవుఁ డాయాశ్రమమునఁ దపస్సుచేసి ఫలమునుబడసెను. కపిలాదులగుయోగీంద్రులు తక్కుంగలమునీంద్రులు శతముఖుఁడును దపస్సుచేసి సిద్ధులైరి. కావున సిద్ధాశ్రమము సర్వాశ్రమవర్యములయందు శ్రేష్ఠము. ఆయాశ్రమమునందే గణపతికి నివాసముకలదు. గణపతిస్థానములలో నదియుత్తమము.

దేవతలు వైశాఖపూర్ణిమయందాగణపతిని రత్నమయ ప్రతిమయందావహింపఁజేసి పూజింతురు. సిద్ధేంద్రమునీంద్రులు మానవులు నర్చింతురు. ఒకానొకతరుణమున నామహాపూజం దిలకింపఁగోరి శంకరుఁడు పార్వతింగూడి వచ్చెను. కార్తికేయాదులాశంకరుంగూడి యరుదెంచిరి బ్రహ్మాదులు చనుదెంచిరి. నాగేంద్రుఁడగుననంతుఁడు వచ్చెను. తక్కుంగలదేవతలరుదెంచిరి. ఆవేడుకను జూడఁగోరి రాజాధిరాజులు వచ్చిరి. ద్వారకావాసులంగూడి శ్రీకృష్ణుఁ డరుదెంచెను. నందాదులు నాకృష్ణునిపయనము నెఱింగి వెంటఁబోయిరి. శ్రీకృష్ణప్రాణాధి

దేవతయగు రాధికయు నాసమయముననే వచ్చెను. శతవత్సర ములు నిండినందున శాపముక్తి సమయము నెఱింగి యారాధేశ్వరి పరమేశ్వరదర్శన మెప్పుడగునా యనుకుతూహలమున నుండెను. ధౌతవస్త్రములఁ దాల్చి నిరాహారయై సువ్రతయై యారాధాంబిక మణిమయమండపముం బ్రవేశించెను. ఆమెకు శ్రీకృష్ణప్రాప్తియే సంకల్పమైయుండెను. గణపతి పూజాఫల ముగా హరినిఁగూడవలయునని నిశ్చయించెను. మందాకినీపావ నోదకములచే నాగణపతిప్రతిమను స్నానము చేయించెను. సామ వేదోక్తమగు స్తుతిరాజమును బఠించి యాదేవోత్తము నేకాగ్రమనస్కయై ధ్యానించెను. తాను జతుర్వేదములకు సకల లోకములకు జననియే యైనను బుద్ధిరూపిణియైనను జ్ఞానులకుఁ గూడ నుపాసింపఁదగినదైనను లోకోపదేశకార్యమునకుగా నాపార్వతీసత్పుత్రుని ధ్యానించెను. తేజోరాశ్యంతరమున లంబోదరుని బ్రహ్మతేజస్సుచేఁ బ్రకాశించువానిని గజవక్త్రుని వహ్నిసమాన దేహకాంతిగలవాని నేకదంతుని సిద్ధులకు యోగులకుఁ బరమగురువగువానిని సర్వమహాత్ములచే సంస్తుతింపఁబడువానిని సర్వపూజితుని సనాతనుని బ్రహ్మస్వరూపుని బరమమంగళప్రదాతను సకలశుభాకరుని సకలవిఘ్ననివారకుని బరమశాంతుని సర్వసంపత్ప్రదాతను భవాంబురాశిమునింగిన వారల నుద్ధరించువానిని శరణాగతుల దీనుల నార్తులఁ గాపాడ నెల్లప్పుడాలోచించు కరుణాంతరంగుని భక్తవత్సలుని గణపతిని ధ్యానించెను.

భక్తు లీగుణములను దలంచుచు ధ్యానింపవలయును. రాధిక యీరీతిధ్యానించి తనశిరస్సునందుఁ బుష్పము నునుచు

కొనియెను. వేదోక్తముగ సర్వాంగ [illegible] నాచరిం
చెను మరల నా దేవమూర్తిని ధ్యానించి [illegible]
లయందుఁ గుసుమము నుంచెను. [illegible]
పరిశుద్ధోదకములను దెప్పించి [illegible] దూర్వా
క్షతలచేతను, శ్వేతపుష్పములచేతను [illegible]
మొసంగెను గోలోకవాసిని సగుణ [illegible]
పలుకుచు నావిధి నొనరించెను. [illegible]
పుష్పములచేఁ గూర్చినమాల్యము [illegible]
గంధమును సర్వాంగములయందు [illegible]
శుక్లపుష్పము లాదేవునకుఁ బ్రీతినొసంగు [illegible]
వానిని భక్తితో నర్పించెను. [illegible]
ర్పించి చతుర్విధన్నైవేద్యమును [illegible]
ఫలముల నర్పించెను [illegible]
రించెను. మఱియుఁ [illegible]
నాచరించెను. కల్పవృక్ష [illegible]
ధేనువు నొసంగి పుష్పాంజలి నర్పించి [illegible]
క్తమును దన్నామోచ్చారణబీజమంత్రము [illegible]
యనుపదమునుగూడి "స్వాహా" [illegible]
రనఁగలదానిని, పదాంబుజములుగల [illegible]
లిని గాంచినదానిని [illegible]
మున మోము వంచి భక్తిభారమున [illegible]
ములు వర్షించుచు సంతోషమున నిట్లు [illegible].

గణనాథా! పరమతేజస్సుగల [illegible]
మేశ్వరుఁడవు, విఘ్ననాశకరుఁడవు, [illegible]

అనంతుఁడవు, సురాసురయోగీంద్ర వినుతుండవు. ఇట్టి నీకు నమస్కరించెదను. మంగళాలయుఁడవు. గణేశా! నీకివె వందనములు. అని ధ్యానించెను * ఇట్లు రాధాదేవి పూజపద్ధతి సాగించి సర్వరత్నసారమగుహారము నర్పించెను. రాధాంబ తన్నుఁ బూజించి భక్తిసాంద్రమతిని సంస్తుతింపఁగా నానందించి గణాధిపతి సుప్రసన్నవదనారవిందుఁడై యిట్లు పలికెను. రాధికా! నీవు జగన్మాతవు. లోకశిక్షాకరివి. బ్రహ్మస్వరూపిణివి. శ్రీకృష్ణ వక్షస్స్థలమున సర్వదా నివసించుదానవు. నీపాదారవిందభజనము దుర్లభము. కావుననే మహర్షులు ధ్యానింతురు. సనకాదులు నిన్నారాధింతురు జీవన్ముక్తులగుకపిలాదులు నిన్ను వినుతింతురు. జగన్నాథునకు హృదయేశ్వరివి. వామాంగము నీది. దక్షిణాంగము మాధవునిదగు. మహాలక్ష్మి నీవామాంగనిర్మిత యగును. సకలదేవతలు వేదములు నీవలన నుద్భవిల్లును. మూలప్రకృతివి నీవే. సర్వప్రకృతులు నీవిభూతులు. ప్రపంచములు కార్యములు. నీవు కారణరూపిణివి. ప్రళయమున బ్రహ్మాయు లయమందఁగాఁ దొలుత రాధానామము పిదప శ్రీకృష్ణనామము నుచ్చరించి హరి గోలోకము నొందెను. నిన్ను వదలినచోఁ దరణోపాయము వేఱొండు కానరాదు. నీ స్మరణమున బ్రహ్మహత్యాది మహాపాపములు తొలంగును. జగములకుఁ దల్లివి నీవు. హరి తండ్రి. తండ్రికంటెఁ దల్లి యధికురాలు. కావునఁ బూజింపఁదగినది. నిన్ను వదలి యితర దేవతలను గాని శ్రీకృష్ణుని సర్వకారణుఁడని పూజించినచో వాఁడు

---

* శ్రీకృష్ణజన్మఖండమున నూటయిరువదినాల్గవ యధ్యాయమునుండి యీభాగము గ్రహింపఁబడినది.

మూర్ఖుఁడనఁబడును. ఎవ్వఁడేని నిన్ను నిందించునో వానికి వంశహానియగు. దుఃఖము లప్పుడే కలుగును. వాఁడు మహా నరకకూపమునఁ బడును.

ప్రాణులు దేవతలమంత్రమును జపించిన భక్తులగుదురు. వారు దుర్గాపూజ కర్తలగుదురు. జగత్కారణుండగుశంభు మంత్రమును జపించినచో మీదంపతుల పాదారవిందముల నారాధింపఁగలఁడు. మీపాదారవిందభజనము మహాపుణ్య మునఁగాని లభింపదు. విష్ణుభక్తులమూలమున మీమంత్రమును సంగ్రహింపవలయును. కవచము స్తవము నస్లే గ్రహింప వలయు. దాన సర్వపాపములు నశించును. భారతవర్షమునఁ బుణ్యక్షేత్రమున నీమంత్రమును జపించి నీస్తవము పారాయణముచేసి కవచము న్యాసరూపమునఁ దలంచిన సకలపాపములు తొలంగును. వస్త్రాలంకారచందనముల గురువు నారాధింపవల యును కవచమును మదిని ధరించునతఁడు విష్ణుతుల్యుఁడే యగును. నాకొఱకేవస్తువు నీయఁదలంతువో మత్ప్రీతి కొఱకు విప్రున కొసంగుము. దాన నేను సంతృప్తిఁ బొందుదును. దేవునికొఱకు నిచ్చుదానములు దక్షిణలు విప్రవరున కిచ్చిన దేవత తృప్తినొందును. బ్రాహ్మణముఖమే దేవతాముఖము. విప్రభుక్తమగుపదార్థమున దేవతలు సంతృప్తు లగుదురు. అని గణపతి పలుక నానందించి యారాధాంబపూజాంతమున బ్రాహ్మ ణులకు నన్నదానముచేసెను. లంబోదరుఁ డాకార్యమున సంతు ష్టాంతరంగుఁ డయ్యెను.

అవటుమూలముచెంత కర్తలగు బ్రహ్మేశానాదు లరు దెంచిరి. అప్పుడు శివానుచరుం డొక్కఁడు దేవతలను దేవీ

శిరోమణులను బరికించి యిట్లుపలికెను. వృషభానుని తనూజా తయగు నీరాధాదేవి స్వస్తివాచనపూర్వముగా గణనాథుని బూజించెను. గోపికానాయికయగు నీజగజ్జనని దేవకోటులం గూడి పూజించెను. ఆపూజావిధాన మితరులకుం దెలుపవల దన్నను విన్నవించుచున్నాఁడను. సర్వకార్యములకు మొదట గణపతిని బూజించిన ననంతఫలములు గలుగును. నడుమఁ బూజించిన మధ్యమఫలములే కలుగును. కార్యాంతమున నల్పఫలములు గలుగును. సకలదేవతాసహితయై యీరాధిక పూజించెను. కావున సంపూర్ణఫలమ్ము నందఁగలదు. అని పలుక నాదూతవాక్కు లాలకించి సర్వదేవతలు నవ్విరి. మునీంద్రులు యోగీంద్రులు రుక్మిణ్యాదిహరిపత్నులు పరమవిస్మయావిష్టహృదయులైరి. సరస్వతియు సావిత్రియుఁ బార్వతియు రోహిణీదేవియు స్వాహాదిదేవీకదంబయు మునిపత్నులు పరమానందము నొందిరి. శ్రీకృష్ణుఁడు లోనగువారలెల్లఁ దమరు తెచ్చిన యమూల్యద్రవ్యములతో నాగణపతిని బూజించిరి. సకలవిధనైవేద్యములు విధిమంత్రముగా సమర్పించిరి ఎల్లరు తమతమయాసనములపై నుపవిష్టులైరి.

అంతఁ బార్వతియుఁ బరమప్రీతిమీఱ రాధికచెంతకు వచ్చెను. ఆదేవినిజూడఁగనే రాసేశ్వరిలేచి యథాయోగ్యముగ నాదరణముమీఱ సంభాషించెను పరస్పర మాలింగనాదుల వారాచరించి సంతోషించిరి. రాధికనుఁ గౌఁగిలించుకొని యాదుర్గాంబ యిట్లుపలికెను. మంగళాలయ యని ప్రఖ్యాతినొందిన నిన్నేమని ప్రశ్నింతును. శ్రీదామునిశాపఫలమ్ము ముగిసెను. నాయందే నీపంచప్రాణముల నెట్లుంచితివో నేను నీయందే నా

ప్రాణపంచకము నునిచితిని. ప్రకృతిపూరుషులకు భేదములేని యట్లే మనకిరువురకు భేదములేదు * ఏ నీభక్తులు నిన్ను నిందింతురో. ఏ నాభక్తులు నిన్ను నిందింతురో రవిచంద్రు లుండునంతదనుకఁ గుంభీపాకనరకమునఁ బడియుండుదురు. రాధామాధవుల కేనరాధములు భేదమును గల్పింతురో వారికి వంశహానియగును. అంతియగాక చిరకాలము నరకవాసము కల్గును. ఆవలసూకరయోనింబుట్టుదురు.మరలఁగృములై మలవాసముం గాంతురు.నాకొడుకు గణనాథుఁడు నీచేతనే పూజింపఁబడియెను. సర్వకార్యాదియం దతఁడు పూజ్యుఁడగు. నీకెట్లో నాకు నట్లే పూజ్యుఁడునగు. దేవీ! మాకిఁక నెప్పటికి వియోగముకలుగదు.పాలకు శ్వేతవర్ణమునకు భేదముగలుగనట్లు రాధామాధవులకుఁ గలుగదు భారతవర్షమున కధికపుణ్యక్షేత్రమగు నీసిద్ధాశ్రమమునందు విఘ్నఖండనదక్షుఁడగు గణనాథు నర్చించితివి గావున గోవిందుని బొందుము. నీవు రాసేశ్వరివి. రసికాభిధానము నీకుఁ జెల్లును. శ్రీకృష్ణుఁడు రసికేశ్వరుఁడు. రసికునితో రసికురాలికిఁ గలుగుకూడిక గుణవంతమే యనవలయు. నూఱువత్సరములు శ్రీదాముని శాపకారణమున శ్రీకృష్ణవియోగము నీకుఁగల్గెను. నావరమువలన నిఁక హరినెడఁబాయకయుండుము. నాయీవర మమోఘము. కావున యథాపూర్వముగా నానందసాగరమునఁ దేలుము.

---

* యే త్వాం నిందంతి మద్భక్తాస్త్వద్భక్తాశ్చాపి మామపి, కుంభీపాకేచ పచ్యంతే యావచ్చంద్రదివాకరౌ. ౪౪. రాధామాధవయోర్భేదం యే కుర్వంతి నరాధమాః, వంశహానిర్భవేత్తేషాం పచ్యంతే నరకే ౘిరం. ౪౫. అని మూలము.

ఇట్లు పార్వతిపలుకఁగాఁ దదాజ్ఞచేఁ జేడియలు రాధాదేవిని బహువిధముల శృంగారించిరి. రత్నసింహాసనమునఁ గూరుచుండఁజేసిరి కంఠమున నమూల్యరత్నహారము నర్పించిరి. రాధాదక్షిణహస్తమున మనోహరక్రీడాపద్మము నుంచిరి. అందుఁ బద్మముఖి యనుచెలికత్తె రాధాపాదపద్మములకు నలక్తకవిలేపనకార్య మొనరించి కృతకృత్యురాలయ్యెను. సుందరి యనుగోపిక సుందరసిందూరము నునిచెను. చందనరేఖపై నీ సిందూరతిలకము నమరునట్లు చేసెను. సీమంతభాగమున నదియలరాజుచుండెను. మాలతి యనుసఖి జడ నమరించెను. మాలతీహారమున నా రాధ మిగుల నలరింపఁబడెను. ప్రఫుల్లనవమల్లికాహార మమర్పింపఁబడెను రసిక యనునెచ్చెలి నవరత్ననిర్మిత హారముల నాజననిఁ గై చేసెను. కాటుక నెలమి నలరించి నయనాలంకారము నొనరించెను. దేవేంద్రుఁడు సమర్పించినపారిజాత ప్రసూనహారమున నా రాధిక యలంకరింపఁబడియెను. పరిమళముల వెదఁజల్లు పారిజాతపుష్పహారమే హస్తమున నునుపఁబడియెను సుశీలయనుగోపిక శ్రీహరిపార్శ్వమునఁ గూరుచుండఁ దగిన సింహాసనమునిచెను. కలావతి రాధికశాపవశమున మఱచిన శ్రీకృష్ణలీలాగీతికల స్మృతికిం దెచ్చెను సుధాముఖి యను రాధిక సోదరిహరిఁబల్కుచున్న యమృతవర్షమును గురియించు వాక్కారంబును దెలియఁజేసెను. మఱియుఁ జేడియ లాయిరువురకుఁ దగినయలంకారముల నర్పించితమకృత్యముల నెరవేర్చిరి. అత్తఱి నా యాశ్రమ మెల్ల శ్రీహరిసంకల్పమున గోరోచనజలసిక్తమై పరిమళములఁ జిమ్ముచుండఁ గాంచి మహర్షులు విస్మయావిష్టస్వాంతులైరి. శ్రీహరికడకరిగి కారణమడిగిరి. సర్వకారణకారణుండగు

నా శ్రీకృష్ణుం డిట్లు మహామునులకు బదులు చెప్పెను.

మునీంద్రులారా! దీని కారణమునాలకింపుఁడు. మున్ను గోలోకమున శ్రీదాముఁడు రాధికను గారణాంతరమున శపించెను. దాన నీమె శోభాహీనురా లయ్యెను. నాఁటినుంటి బాటున సంతాపము కలుగ సర్వవిషయజ్ఞానము మఱచెను. వర్షశతకము పూర్ణముకాఁగా మరల నాజ్ఞానమును స్మరింపఁజాలెను. ఈరాసేశ్వరి తేజస్సుచేత నీసిద్ధాశ్రమమెల్లఁ బచ్చని వర్ణము కలదయ్యెను. ఆతేజస్సు విచిత్రమైనది. సకలప్రాణుల కానందజనకమైనది. సుఖప్రదమైనది. దానింగాంచుటయే నేత్రఫలము. అని శ్రీహరి పలుకఁగా మును లచ్చెరువందిరి. మనువులు దేవతలు తత్పత్నులు నచ్చెరువందిరి. త్వరగాఁ బోయి యా రాధాపీఠముకడ నిలుచుండి భక్తిభారమునఁ దలలు వంచి యా పరాంబకు మ్రొక్కిరి ఆజననిరూపము మానస పుత్రులనఁబడు సనకాదిమహర్షులకేని దృశ్యమగుచుండెను. సనాతనిద్దయి పరాంబికయై సర్వమంత్రాధిదేవతయై పరమాత్మ స్వరూపుఁడగు శ్రీకృష్ణునకుఁ బ్రాణాధిష్ఠానదేవతయై పూజింపఁబడుచు వినుతింపఁబడుచుఁ దనమహిమమునఁ దేజరిల్లు నారాధాంబనుదర్శించి పద్మప్రముఖసురమునుల చేఁ బూజించిరి. ఆమె ధ్యానసాధ్యయై గోలోకదేవతయై సురాసురమునివరనమస్కృతచరణారవిందయై యలరారెను. అట్టి రాధికను దర్శించి పరమానందమునందిరి. బ్రహ్మ యిట్లు పలికెను. తల్లీ! పరమ పవిత్రమగు భారతవర్షమునఁ బుష్కరక్షేత్రమున నఱువది వేలసంవత్సరములు తపస్సు చేసితిని. నీపాదారవిందములు ధ్యానించితిని. కానిదర్శించుభాగ్యము లేకపోయెను. స్వప్నము

నందును దర్శించుసంపద కలుగలేదు. చింతాకులమానసుండ నై యుండ నశరీరవాక్కొకటి వీతెంచెను.

వారాహకాలమున భారతవర్షమున సిద్ధాశ్రమమున గణపతిపాదారవిందములఁ జూడఁగలవు. అత్తటి రాధామాధవులసేవించుభాగ్యము నీకుఁ గలుగఁగలదు. అదియే నీతపస్సునకు ఫలమగును. అనుమాట వినఁబడినతోడనే తపస్సు చాలించితిని. ఆవాంఛితము నేఁటికి ఫలించినది. అనుచుండునంత మహాదేవుం డిట్లుపలికెను దేవీ! మహర్షులు దేవర్షులు సురాసురాదులు నీపాదపద్మముల నారాధింతురు. అది పరమదుర్లభమైనది. స్వప్నమున నీదర్శనము దుర్లభము. అట్టి నీవిట మాకెల్ల దర్శనమొసంగితివి. అనుచుండ ననంతుఁ డిట్లు భాషించెను. తల్లీ! వేదములు వేదమాతయగుగాయత్రియు సకలపురాణములు యోగులు నేను సరస్వతియు నిన్ను వినుతింప సమర్థులము కాము. నీభ్రూభంగచాలనమునుగూడ వినుతింపఁజాలమనుట నిక్కువము. అని యిట్లు సకలదేవతలు యథాశక్తి న్యాయము ననుసరించి వినుతించిరి. నమస్కరించి కృతార్థుల మైతిమని తలంచిరి. రుక్మిణ్యాదిమహిషిల్లలాములు సిగ్గుచే దలలువంచుకొనిరి. నిట్టూర్పులఁబుచ్చి దర్పణముల మలినములుగా నొనరించిరి. సత్యభామయు మృతతుల్యయై యాహారమును మఱచి మనస్సునందునుగూడ నభిమానమును వదలియుండెను.

ఆర్యమహాశయులారా! ఈగాథయం దొకయద్భుతవార్తగలదు. దాని నెఱుంగవలయును. లాభ మేమనఁగా సర్వదేవతాసమత్వము కుదురుటయే. అదియేకదా కోరఁదగిన

విషయము. అదొక్కటి కుదురకున్న మానవజన్మమే వ్యర్థమగును. కావున నించుక త్రచ్చి చూతము. రాధాశాపమువలం గల కారణమును మీరింతకుమున్నే యెఱుంగుదురు. శాపావధియు నెఱుంగుదురు. శాపాంతమున శ్రీహరిసమాగమ మెట్టులయ్యెనో కారణ మద్దాని కిందుఁ దెలుపఁబడినది. శాపాంతమనఁగా దుష్కర్మానుభవాంతమని తాత్పర్యముకదా. సత్కర్మఫలారంభమున దేవతాప్రార్థనమే ప్రధానము. అద్దియే యిందుఁ గలవిషయము. మహాగణపతిపూజ సర్వదేవతాపూజాది భాగముననే చేయఁబడును. ప్రాయకముగా నిదిసాగును. వైష్ణవులీస్థానమున విష్వక్సేనుని బూజింతురు. గణపతి దేవతాకమే గాణాపత్యము. ఆఱుమతములలో శైవ శాక్తవైష్ణవ గాణాపత్య సౌర కాపాలికములలో నిది యొకటి. భారతవర్షమున నీయాఱుమతములే ప్రాచీనములు. బహుజనావలంబనముగలవి. అందిదియు నొకటి. ఇందు గణపతియే పరదైవమని, తదారాధనమే చతుర్విధపురుషార్థప్రదమని, యది చేయకుండుట మౌర్ఖ్యమని చెప్పఁబడును. ఆఱుమతములధర్మము లిట్టే బోధించును. ఇందేది సత్యమని కొందఱు ప్రశ్నింతురు. అది నిగుల పొరపాటే యనక తప్పదు. ఇదొక్కదానికంటె నొక్కటి యధికమని యొకటి తక్కువయని పలుకవలసుపడదు. అన్నియు నొక్కటియే. అన్నింటియందును సార మొక్కవిధముగనే యున్నది. ఏమతధర్మముల నవలంబింతునో యాధర్మములం జక్కఁగ నాచరింపవలయు. అందుఁ జెప్పఁబడినదైవమే పరమాత్మయని భావింపవలయు. సర్వదేవతాస్వరూపుఁడనియు నమ్మవలయును. తద్భిన్న మేదియు నెందును లేదని

తలంపవలయును. తదారాధనము పరమపురుషార్థప్రదమని నిశ్చయింపవలయును. తదన్యము లేదని తలంచుబుద్ధిమంతుని భావము సద్భావముగాక మతెవ్వరిదగును? అదియే తరణోపాయమగును. అట్లుగాక యితరమతముల దూషించుచున్న నీదేవత సుప్రసన్నుఁడు కాఁడు. ఫలము నొసంగఁ దలంపఁడు. ఏదేవత నాత్మ నిలిపి యెవ్వఁడు ధ్యానించునో సర్వదేవతామయుండగు నాపరాత్పరుఁడు సుప్రసన్నుఁడై వానినేల యుద్ధరింపఁడు? ఉద్ధరింపనిచో సర్వదేవతామయుఁ డతఁ డెట్టులగును? సర్వసముఁ డెట్టులగును? సర్వశబ్దవాచ్యుఁ డెట్టులగును? సర్వము తానేయై సర్వత్ర వ్యాపించియుండుట నిశ్చయమేయైన నేరూపమున ననన్యభక్తితో ధ్యానించినఁ గృతార్థునిగఁ జేసియే తీఱవలయును. లేకున్నఁ బరాత్పరుఁడే కాఁడు.

కొందఱు బాహ్యాచారములఁ బాటించి కపటవేషధారులై పరమతధర్మానుష్ఠానమునఁ దరింపవలనుపడదని తెల్పుదురు. వారికంటె భగవద్ద్వేషులు లేరనవలయును. శివుని భస్మధారణముచేయక యారాధించిన వరము లీయఁడని కొందఱు, విష్ణువు నూర్ధ్వపుండ్రధారణముచేయక పూజించిన మేలుఁ లుగదని కొందఱును బలుకుదురు. ఔరా! ఎంతటి సాహసము! ఎంతటికపటనాటకసూత్రధారత్వము! ఎంతటి స్వార్థపరత్వము! అట్టివారికి ధనార్జనముతప్ప వేఱేదియుఁ దెలియదనియు వారి ప్రవృత్తి కాపట్యభూయిష్ఠమనియు నొక్కిచెప్పక తప్పదు. భగవంతునకు విభూతియు నూర్ధ్వపుండ్రములా ప్రీతికరములు? శైవవైష్ణవాదిమతములా ప్రీతిపాత్రములు? ఏనాఁడును గావు. మఱేమన నిర్మలభక్తి, పరిశుద్ధప్రవర్తనము, సర్వభూతదయాళు

త్త్వము, నిస్సంగత్వము, సర్వమతసహిష్ణుత యనునీగుణములు లే భగవత్ప్రీతిపాత్రములగును. ఇవి లేనినాఁడు నామధారణా దులు వ్యర్థములగుటమాత్రము కాదు. తనకు బంధకములగును. లోకమును వంచింపఁబూనుట తన్నుఁ దా వంచించుకొను నట్టే. అలింగత్వము భగవద్ధర్మము. అట్టితత్త్వమునకు లింగత్వా రోపణమునందు నూర్ధ్వపుండ్రాదికల్పనము వ్యర్థము. ఆచిహ్నా ములు లేనిచో భగవంతునియనుగ్రహము కలుగదనుట కేవలా జ్ఞానము. వారేనాటికిని దరింపఁజాలరు. ఇతరుల నుద్ధరింతు మనుట పరిహాసాస్పదము. శివవిష్ణ్వాదినామములెల్ల నాపర తత్త్వమునకుఁ జెల్లు ఇందుఁ దారతమ్యము కలదనుట కర్మము వలని దుష్ఫలము. కావున నట్టిదుష్ప్రయత్నముచేతనే లాభము కలుగదు. వానినిమాని తాఁ దరింపఁ బ్రయత్నింపవల యును గాని యితరుల నుద్ధరింపఁబూనినట్లు వేషములు వేసి కొనరాదు. తాఁ దరించి యితరుల నుద్ధరింపఁబూనుటే లెస్స. ఈ మొదలగువిషయముల నీకథ బోధించుచున్నది. ఇట్టికథ నుండి సారమును గ్రహించి భగవత్కరుణకుఁ బాత్రుఁడగు టకుఁ బ్రతిమానవుఁడును బ్రయత్నింపవలయును. ఇఁకఁ దరు వాతికథను బఠింతము.

శంకరుఁడు వసుదేవునకు హరిమహత్త్వము నెఱిఁగించుట.

* గణపతిపూజానంతరము రాధామాధవు లొక్కటం గూడియుండిరి. వచ్చియుండినదేవతలు మునులు లోనగు వారెల్ల నందుండిరి. ఆమహాసభ దర్శనీయముగా నుండెను.

---

* ఈకథయు శ్రీకృష్ణజన్మఖండమున నూటయిరువదైదవయధ్యాయ మునుండి గ్రహింపఁబడినది.

రాధాస్తోత్రము నాలకించి వసుదేవుఁడు దేవకీదేవియు నాశ్చర్యమునొందెను జగన్మాయను సామాన్యస్త్రీనిగా భావించితి మికదా యని లజ్జనొందిరి. అత్తఱి వసుదేవుఁడు శంకరుం గాంచి స్వామీ! మాదంపతులకుఁ దరణోపాయము ననుగ్రహింపుఁడు. ఉత్తమగతి నెఱుంగ వేఁడుచున్నాము. మీరు దీనబాంధవులరు. మేమో యత్యంతదీనులము. సంసారసాగరమును దరించునౌకను మీరు కర్ణధారకులరు. జలమయము లగుతీర్థములు, మృత్పాషాణమయములగు దేవతలు యజ్ఞరూపములగుపుణ్యములు, నుపవాసనియమముగల వ్రతములు, తపస్సులు, నానావిధదానములు, విప్రదేవార్చనములు నింకను గలయనేకమార్గములు మానవుని జిరకాలమునకుగాని యుద్ధరింపఁజాలవు. భగవద్భక్తులన్నచో దర్శనమాత్రంబుననే యుద్ధరింతురు. భగవద్భక్తులగుసజ్జనుల పాదపద్మరజస్స్పర్శమున భూదేవి పవిత్రురాలయ్యెను. సకలతీర్థములు పవిత్రములయ్యెను. సముద్రములు పర్వతములు పరమపావనములయ్యెను. దేవత లామహాత్ములను దర్శింపఁగోరుదురు. వారిదర్శనము మహాపాపదారుహుతాశనము. అట్టిసాధువుల నెఱుంగనివారు పామరులు. అజ్ఞానులు. నేనన్న శ్రీకృష్ణునకుఁ దండ్రినని పిలువఁబడువాఁడను సంసారసంగముగలవాఁడను. దేవకియు నాయట్టిదే యగును. మహాత్మా! శంకరా! జ్ఞానులకు నీవు పరమగురుఁడవు. కావునఁ దరణోపాయము నుపదేశింపుమా యని ప్రార్థించెను.

నాల్గు వేదములకు జనకుఁడై పరమేశ్వరుఁడై వెలయు శంకరుఁ డావసుదేవునిపలుకుల నాలకించి పక్కున నవ్వి యిట్లు పలికెను. ఇందు జ్ఞానులంద ఱున్నవారు. వీరిసన్నికర్షణమున

నిట్లు ప్రశ్నించుట యచ్చెరువు గనున్నది. మహాత్ముఁడగు వాసుదేవునకుఁ దండ్రివి. పండితుఁడవు. జ్ఞానధనుండగు కశ్యపముని యంశమున జన్మించినవాఁడవు. అట్టినీవు జ్ఞానము నుపదేశింపుఁడని మమ్ముఁ బ్రశ్నించితివి. మేమో శ్రీకృష్ణాజ్ఞను శిరసావహించువారము. తత్పుత్త్రులము. ఔరా! దుర్గాదేవిమహామాయ. జ్ఞానులకు నజ్ఞానమును గల్పించునది. విష్ణుమాయ దురారాధ్య యనఁబడు. త్రిజగద్వాసులలో నెవరుగాని దానిని సాధింపఁజాలరు. మేమును మహామాయామోహితులమే. బ్రహ్మయు విష్ణుమాయామోహితుఁడు. కనుకనే శ్రీహరిని బరీక్షించెను. బ్రదికియుండుదనుక హరిపాదాంభోజము ధ్యానింపఁదగినది ఎందఱో యింద్రులు పతనము గాంచ బ్రహ్మకాయుస్సు ముగియును. ఆబ్రహ్మ యాయుఃపరిమాణము శ్రీకృష్ణునకు నిమేషకాల మగును. అట్టి శ్రీహరితోఁ బారిజాతవిషయమున నింద్రుఁడు యుద్ధము చేసెను. పారిజాతమును సమర్పించి నేనాయింద్రుని గాపాడితిని. వసుదేవా! మాకున్నజ్ఞాన మత్యల్పము. కావున నీసంశయమును దీర్పఁజాలము. శ్రీకృష్ణునే ప్రశ్నింపుము. బ్రహ్మకు నాలుగుయామములు కాఁగా నాకాలమునే కల్పమని కల్పవేత్తలు పేరిడిరి. మార్కండేయ మహాముని యట్టికల్పము లేడు సాగువఱకు బ్రదుకును. తొంబదియెనమండ్రు శతక్రతువులు మృతినొంద నాముని మృతినొందు. అంత నమ్ముని తనతపస్సునకు ఫలముగా శ్రీకృష్ణుని దాస్యము నొందును. బ్రహ్మప్రళయముదనుక లోమశుఁడను ముని యుండును. దిక్పాలురు చిరంజీవులు దీర్ఘాయుర్దాయము కలవారే యగుదురు. ఊర్ధ్వరేతస్సులగు మహర్షులకు రుద్రు

లకు నంత యాయుస్సు వెలయు. మృత్యుంజయుఁడ నగు నన్ను వదలి రుద్రులను బరిగణింపుము. బ్రహ్మప్రళయము కాఁగా శివలోకమున శివుఁడనఁ బరఁగుచునే నుందును. బ్రహ్మ ఫాలో ద్భవుఁ డగుశంభుఁడు గలఁడు. శ్రీకృష్ణవామాంగసంభూత యగురాధికయు దుర్గయు లక్ష్మియు సావిత్రీసరస్వతులు, నాది త్యుఁడు లోనగువారును గల్పములు జీవించువారు. శాశ్వత ముగా నుండువారిం దొక్కరుఁడును లేఁడు. శ్రీకృష్ణుఁడు సర్వ దేవతలకు మూలరూపుఁడు మహారాజా! అట్టి శ్రీకృష్ణుని నీ పుత్త్రుని శరణు వేఁడుమా. రాజసూయము నొనరింపుము. యజ్ఞేశ్వరుఁడై యజ్ఞకారణుఁడై తగువారిని భజింపుము. విధ్యు క్తమగుదక్షిణ నొసంగి భవసాగరమును దాఁటుము. నీకు నీ జన్మమున ముక్తిలేదు. కశ్యపమహర్షి వికదా. నీకీజన్మమునఁగృష్ణ దాస్యములభింపదు. దేవకి యదితికదా. భోగబీజమగు స్వర్గము నకుఁ బొమ్ము. అమరాలయమగునది నీకు స్వస్థానమగు.

అని శంకరుఁడు తెలుపఁగా సంయతుఁడై వసుదేవుఁడు శుభముహూర్తమున నెల్లర యాజ్ఞనొంది సంభృతవస్తు వ్రాతుఁడై రాజసూయము నారంభించెను. దేవత లందే నిలిచి తమతమహవిర్భాగములఁ దమరే గ్రహించిరి యజ్ఞేశుఁడగు కృష్ణపరమాత్మ యందే యుండెను. అప్రాయశ్చిత్తముగ నాయ జ్ఞము సాగఁగా శ్రీకృష్ణాజ్ఞచే సనత్కుమారుఁడు వసుదేవునకు నిరీతిఁ దెలిపెను. వసుదేవా! సర్వస్వమును దక్షిణగ నొసం గుము. వేవేగ యొనరింపుము. ఈమహాకర్మమును సార్థకముగ నొనరింపుము. ఇది వేదోక్తమగువచనము. సకాలమున విప్ర ప్రవరునకు దక్షిణనీయవేని ముహూర్తకాలాతిక్రమణమున

నాదక్షిణ రెండింతలగును. ఒక్కదినము గడచినయెడల నాలు గింతలగును. మూఁడు రాత్రు లాలసించిన నాఱింతలగును, పక్షాంతమున నూఱింతలగును. మాసాంతమున నయ్యది నాలు గింతలగును. ఆఱుమాసము లింపుమించుగా నాలసించిన వేయి యింతలగును. సంవత్సరాంతమున నది లక్షగుణములగును. కర్మ కర్తయుఁ బురోహితుఁడును దక్షిణ నొసంగనిచో నరకమునఁ బడుదురు.

ఆమాటలు సనత్కుమారునోటినుండి వెడలఁగనే సర్వ స్వమును త్యజించెను. వాసుదేవాజ్ఞచే నాయాయధికారులకు నర్హమగురీతిని దక్షిణలనిచ్చెను. అమూల్యరత్నముల నొసం గెను. తొలుదొలుతఁ గులగురువగు గర్గాచార్యులకు నొసం గెను. పిదపఁ దక్కినయోగ్యులకు నర్హరీతిగాఁ దనకుఁగలరత్నా దుల నర్పించెను. ఎల్లరకు మృష్టాన్నమిడి సంతృప్తినిగల్గించెను. ప్రభాతమున వారెల్ల సంతృప్తులై పయనముసాగించిరి. యాద వులందఱు శ్రీకృష్ణానుమతినొంది ద్వారకానగరమున కరిగిరి. రుక్మిణ్యాదులు రాధామహత్త్వము నెఱింగి ద్వారకకుం బోయిరి.

రాధకు శ్రీకృష్ణుఁడు తత్త్వోపదేశముచేయుట.

* ఈవిషయమును దెలిపి నారాయణమూర్తి నారదున కవ్వలివృత్తాంతము నిట్లు తెలిపెను. గణేశ్వరునిబూజించినతర్వాత శ్రీకృష్ణమూర్తి యాదవులంగూడి స్వాంశమున ద్వారక కరి గెను. తాను సిద్ధాశ్రమముననే యుండెను. తనయంశము రుక్మి

* ఈవిషయముగూడ లోపలియధ్యాయము తరువాతియధ్యాయము నుండి సంగ్రహింపఁబడినదని యెఱుంగునది.

ణ్యాదులంగూడిపోవునట్లు లొనరించెను. గోలోకవాసులతో విశేషించి సంభాషించెను. తల్లిదండ్రులను బంధువర్గములను గాంచి యిట్లు పలికెను. తల్లిదండ్రులగు యశోదానందభూపతులారా! నందవ్రజమున కరుగుడు. అందవశిష్టభోగముల ననుభవించిగోలోకమునకుంబొండు. గోకులవాసులతోఁ గూడిపొండు.అందు మీకెల్ల సాలోక్యముక్తి ననుగ్రహింతును అనిపలికి ద్వారకనుండి తల్లిదండ్రుల యనుమతినొంది రాధాదేవిచెంత కరిగెను. నందాదులు గోకులమున కరిగిరి.

రాధ స్వస్థానమున నాహారమును మానియుండెను. పండ్రెండువత్సరములయీడుగలిగి నవయౌవనస్ఫురణమునఁ దనరారుచుండెను. రత్నసింహాసనమున నాసీనయైయుండెను. గోపికలు పరిగణింప శక్యముగాక సేవించుచుండిరి. కొందఱు వేత్రహస్తలై యుండిరి. దూరమునుండి శ్రీహరిరాకంగాంచి రాధిక హర్షసంఫుల్లనయనారవింద యయ్యెను. శ్రీకృష్ణుఁడత్తఱి శిశువేషమునుదాల్చి వేషము మనోహరమైకనంబడ సుస్మితము మోము నలంకరింప నవీనజలదశ్యాముఁడై పీతకౌశేయవస్త్రమును దాల్చి చందనమలంది రత్నాలంకారశోభితాంగుఁడై మయూరపింఛము శిరమునఁ జెలఁగుచుండఁగా మాలతీమాల్యము మురువుసూపఁగా భక్తానుగ్రహవిగ్రహము వెలయఁగాఁ గ్రీడాకమలమును ద్రిప్పుచు మరళీనాదముఖరితదిక్తటుఁడై మనోహరమంగళాస్పదుఁడై కానఁబడియెను. శ్రీకృష్ణునింగాంచినంతనే గోపికలంగూడి యెదురేగి సాదరముగా నమస్కరించి భక్తిభరితాత్మ యై యిట్లు వినుతించెను.

ప్రాణేశ్వరా! నాజన్మమిపుడు సఫలమయ్యెను. జీవితము

సుజీవితమయ్యెను. నీముఖచంద్ర దర్శనమున నాలోచనములు మనస్సు సంతోషభరితములయ్యెను. పంచప్రాణములు తృప్తములయ్యెను. పరమాత్మయు నాయందు సుప్రియుఁడయ్యెను. శోకార్ణవమున మునింగియుంటిని విరహానలజ్వాలల చేఁదపించుచుంటిని. అమృతవృష్టిని గురియించు నీచూపులచేఁ దడపఁబడి హాయిచెందితిని. నిన్నుఁగూడిన నేను భక్తాభీష్టప్రదాత్రినగుదును. శివస్వరూపిణి నైతిని. నిన్నుఁగూడనియెడ నిశ్చేష్టురాల నగుదును. నీచెంతనుండిన నేకార్యమైనను జేయఁజాలుదును. అది లేనిచో నే నేకార్యము చేయఁజాలను. స్త్రీపురుషులకెడఁబాటు సామాన్యముగా దారుణమగును. పరమాత్మవియోగమున సర్వశక్తులు నశించును. అనిపలికి పరమాత్మను శ్రీకృష్ణుని దనరత్నసింహాసనమునఁ గూరుచుండఁజేసెను. పాదముల నర్చించెను. రాధను బ్రక్కనఁ గూరుచుండఁజేసి శ్రీకృష్ణుఁడుండెను. రాధిక రత్నహారమున శ్రీహరికంఠము నలంకరించెను. సకలోపచారముల నారాధించెను. రహస్యముగా మధురోక్తుల నిట్లు పలికెను.

సర్వమంగళనిధివగు నిన్నుఁగాంచి మంగళప్రశ్నము గావించుట వ్యర్థము. సర్వమంగళబీజభూతుఁడవు. మంగళప్రదుఁడవు ఐనను కుశలప్రశ్నము గావింతును. లౌకికవ్యవహారము ననుసరించిచేసెదను. రుక్మిణీకాంతుఁడవు. సత్యభామాప్రియుఁడవు. నీకుంగుశలమా? సత్యభామాజ్ఞచేత నేకదా నీవు దేవేంద్రునితో యుద్ధముచేసితివి. నందనవనమునుండి పారిజాతవృక్షమును బెకలించి దేవతలనోడించి దెచ్చితివని వింటిని. ఆపారిజాతమూలమునఁ బుణ్యకవ్రతము నాసత్యాదేవి యాచ

రించెను. నిన్నే యావ్రతాంతమున సంపూర్ణదక్షిణగా నొసంగెను. బ్రహ్మేశశేషువులకు సాధ్యునిగాని నిన్ను నాసత్యయెట్లు సాధ్యునిగాఁజేసెనో తెలియఁజాలకున్నాను. ఎల్లకాంతలకంటె నెక్కుడు గారవమున నాసత్యను భావింతువుకదా. రుక్మిణియందుఁ గలప్రేమ సౌభాగ్యములకంటె మిన్నగా గారవమును బ్రేమను సత్యయందునిచి భయపడుచుందువు. సత్య యెంతటి యదృష్టవంతురాలోకదా. జాంబవతీప్రియుఁడా హాస్యమును తెలుపుము. వినఁగోరెదను. నీకుఁగల భార్యలయం దెవ్వతె యందు నెక్కుడు ప్రీతిగలదో తెలుపుము. శృంగారమందు సర్వభావమునందు నెవ్వతుక రసికురాలు. నీయందుఁ బ్రీతి యెవ్వతుక కెక్కుడు కలదు? నేర్పుగత్తె యెవ్వతుక? ధన్యురా లెవ్వతె? అతిసువ్రత యెవతె యగును? ఏకాంతభావానురక్తయెవ్వతెయో ఆభార్యనే పతి పాలించును స్త్రీపురుషులకుఁ బ్రేమాతిరిక్తవస్తువు ముల్లోకములయందును దుర్లభము. రసికురాలయి గుణవతియై యలరు నారీమణి పతికిఁ బ్రీతిపాత్రమగు. గుణజ్ఞుఁడని, రసికుఁడని, శూరుఁడని, సుశీలుఁడని, రతియందు విదగ్ధుఁడని యానారియే పతి నెఱుంగఁగలదు. *మధువ్రతము మధువునందలి యాదరమునఁ బద్మార్థము దూరమునుండి పరుగెత్తివచ్చును. కప్ప పద్మగుణము నెఱుంగఁజాలక దానిమూర్ధమున నడుగిడును. యంత్రి సంగీతరసము నెఱుంగఁ

---

* దూరాద్ధావతి పద్మార్థం మధులోభాన్మధువ్రతః, భేకస్తన్నహి జానాతి తన్మూర్ధ్ని పాదముత్సృజేత్. ౫౧. యంత్రీ జానాతి సంగీతరసం యంత్రం చ నైవ చ, దుగ్ధస్వాదం విదగ్ధశ్చ న దర్వీ నైవభాజనమ్. ౫౨. అని మూలము.

గలఁడు. యంత్ర మెఱుంగఁజాలదు. విదగ్ధుఁడు క్షీరగుణముల నెఱుంగఁగలఁడు. దర్వి(గరిటె)పాలలో నున్నను వానిగుణము నెఱుంగఁజాలదు. పరిపక్వఫలములరసమును భోగు లెఱుంగు దురు. చెంతనున్నను ఫలవృక్షములఁ బెంచువాఁ డెఱుంగఁ జాలఁడు. సుశీతలజలాస్వాదమును గృషీవలు లెఱుంగఁగలరు. బావియు ఘటము నెఱుంగఁజాలునా. ఏమనా పురుషుని వేద ములు బ్రహ్మేశానాదులు యోగులు సిద్ధులు మునులు నెఱుం గఁ జాలకున్నవారో యాపరాత్పరుని గాంతామణు లేమెఱుం గుదురు? సౌభాగ్యము గౌరవము ప్రేమము దుర్లభము. నిత్యము నూతనమే యగుచుండును. స్త్రీలకు వానినిమించిన దేదియు లేదు. అత్యుచ్ఛ్రితమగునది పతనముం గాంచును. అది ధ్రువము. వైష్ణవులకు హింసను గలిగించుట దూరమున నాపదలు దలంచియుండుటచేతనే యని యెఱుంగవల యును. భక్తవత్సలా! నీభక్తుండగు శ్రీదాముఁడు నన్ను శపిం చెను. పుత్త్రునివంటి శ్రీదామునిశాపమున నా కిట్టివిపత్తు కలిగెను. ఈశ్వరుఁ డెవరికిని బంధువు కాఁడు. ప్రియుఁడు కాఁడు. విరోధియును గాఁడు. సర్వదా భక్తిసాధ్యుఁడే యగును. ఎవ్వఁడు భక్తుఁడో వానికిఁ బ్రీతుఁడు వేదములు వైదికకర్మములు పురాణములు రాధకు మాధవుఁడు సాధ్యుఁ డని పలికెడిని. అది వ్యర్థవాక్యే యనఁదగును. ఈశ్వరు నోడించి బాణాసురునిభుజముల ఛేదించి రుక్మిణీపౌత్త్రుఁడగు ననిరుద్ధుఁ డుసాకన్యకతో శోణపురమునుండి నీచేఁ దేఁబడి యెను నీవీకార్యము నొనరించిరాఁగా రుక్మిణి యేమి సంభా షించెను! ఎల్లరయందు నీకుఁ బ్రేమము సమానమేయని నమ్మ

వచ్చునా? కురుపాండవయుద్ధమునఁ గౌరవులు నిహతులైరి. పాండవపక్షపాతమున రాజులెల్ల వధింపఁబడిరి. పరమాత్మవగు నీకు నభిమాన మెల్లరయందును సమానమనుటకు నిదియు నొకయుదాహరణమేయగునా? ఇంద్రపుత్త్రుఁడగు నర్జుననకుఁ గుంతీపుత్త్రునకు రాజమండలమెల్లఁ గాంచుచుండ నీవేకదా సారథివైతివి? మహాభక్తుఁడగు భీష్ముఁడు నీకు లజ్జ పోడము నట్లు మహారాజులు వినుచుండ నేమని పలికెను? బ్రహ్మేశశేష సంజ్ఞితులచే దేవతలయందును సమానగౌరవము చూపఁబడు చున్నదియేకదా?

మహాత్మా! శ్రీకృష్ణా! నాలుగువేదములయందును బురాణేతిహాసములందును బ్రకృతికంటెఁ బరుఁ డీశ్వరుఁడనియే చెప్పఁబడుచున్నది. మఱియు నిర్గుణుండని నిరీహుండని సర్వకర్మములయందు నిర్లిప్తుఁడనియుఁ బేర్కొనఁబడుచున్నది. సర్వకర్మములకు సాక్షిరూపుఁడనియు భక్తానుగ్రహానిగ్రహుఁడనియుఁ జెప్పఁబడియెడిని. పరబ్రహ్మవనియుఁ బరంజ్యోతివనియుఁ బరమేశుఁడవనియుఁ బరాత్పరుఁడవనియుఁబరమాత్మవనియు వర్ణింపఁబడు నీవు పార్థసారథివైతివి. వృద్ధయగు కుబ్జయు క్షత్త్రియకామినియయ్యు నీచే ననుభవింపఁబడినది. మాతులుఁడగుకంసుఁ డేహేతువుచే నీచేఁ జంపఁబడియెనో. అని యిట్లనేకభంగులఁ బలికి పక్షపాతమున నన్నిన్నియేండ్లు వదలి పెట్టితివే యనుభావము తోఁపఁజేయుచు నారాధిక మిగుల విలపించెను. నిశ్వాసములను బుచ్చుచుండ నట్టె మూర్ఛిల్లెను. గవాక్షములకడనుండినగోపికలెల్ల నాఁకల్కల విసిరి. ఆమె సోలుటఁ జూచిరి. తటాలున వచ్చి రాధిక మృతినొందె

నని తలంచి హరికింగూడఁ దెల్పిరి. ఆజననిని కౌఁగిలించుకొని బిట్టు రోదనముచేసిరి. ఓనరసింహా! మహాప్రభూ! శ్రీకృష్ణా! మా యీరాధాంబికను గాపాడుమాయని ప్రార్థించిరి. కృష్ణా! ఏమిచేసితి వేమిచేసితివి? నీచే మా రాధిక మృతినొందింపఁబడి యెనే. రాధను బ్రదికింపుము. నీకు దాన శ్రేయస్సుగలుగును. లేకున్న మేమందరము పాపుల మగుదుము. నీవు పేక్షించిన స్త్రీహత్య నీయందారోపింతుము గోపికలపలుకులు రాధికభావములు నాలకించి మాధవుఁ డమృతవర్షిణియగు దృష్టిచేత నారా ధాంబికను బ్రదికింపఁజేసెను. అంత నారాధ లేచెను. విలపించెను. గోపిక లామెను బలుభంగుల నూఱడించిరి.

అప్పుడు శ్రీకృష్ణమూర్తి యిట్లు పలికెను. రాధా! నాయీయుపదేశము నాలకింపుము. అది జ్ఞానసారము. ఆధ్యాత్మిక మనంబడును. దాని నాలకించినంతనే మూర్ఖుఁడగు కృషీవలుఁడుకూడ నప్పుడే పండితుండగును. నేను జాతిచే జగములకు స్వామి నగుదును. రుక్మిణ్యాదినారీమణులమాట యేటికి? కార్యకారణరూపుఁడనుగా నేను నానారూపముల నుందును. విశ్వములకెల్ల నేనొక్కఁడనే యాత్మను. జాతిచే జ్యోతిర్మయుఁడను. వ్యక్తరూపమున నా బ్రహ్మస్తంబపర్యంతమును వ్యాపించియుందును. ఒక్కప్రాణి భుజింపఁగా వేఱొక్కప్రాణి తృప్తినొందదు. ఒక్కయాత్మ నానుండి వెడలిన వేఱొక మృతి నొందిన ప్రాణి బ్రదుకును. జాతిచే నిపుడు కృష్ణరూపుఁడను. కానిపరిపూర్ణుఁడనుగా నెల్లతావులనుందును. గోలోకమునందు గోకులమునందును విశేషించి బృందావనమునందును ద్విభుజుఁడనై యుందును. గోపవేషుఁడను రాధానాథుఁడను. శిశురూప

ధారిని. గోపాలకులు గోపికలు కామధేనువులు నన్నాశ్రయింప నుందును. వైకుంఠమునఁ జతుర్బాహువు లొప్పనుందును. లక్ష్మీసరస్వతీకాంతుఁడనై శాంతాకారుఁడనై చెలంగుదు. సింధు కన్యయగు మహాలక్ష్మియను పేర మాయ నాకు భార్యగా నందుండును. శ్వేతద్వీపమునందును క్షీరవారాశియందును జతుర్భుజుఁడనై యుందును. నేనే నారాయణమునిననియుఁ బిల్వఁబడుదును. ధర్మమే నరుఁడనఁబడును ధర్మమును బోధించుచు ధర్మము నాచరించుచు ధర్మప్రవర్తకుఁడనుగా నేనుందును. శాంతియే లక్ష్మీరూపమున ధర్మిష్ఠయై పతివ్రతయై నాకడ నుండును. పరమపావన క్షేత్రమగు భారతవర్షమున నాశాంతికిఁ బతినై యున్నవాఁడను. కపిలావతారుఁడను నేనే. సిద్ధేశుఁడను నేనే. సర్వసిద్ధిప్రదుఁడను నేనే *రాధాంబికా! వ్యక్తిభేదమున నానారూపములుగా నేనుండువాఁడను. చతుర్భుజుఁడనుగా నుండువాఁడను నేనే. ద్వారవతియందు రుక్మిణీపతి నగుదును సత్యభామా గృహమున నుందును. పాలకడలి శయనించియుందును. అనేకరూపములఁ దక్కిన కాంతల గేహములయందుందును. నారాయణముని నగు నేను పార్థసారథినైతిని. ఆపార్థుఁడు ధర్మపుత్త్రుఁడు మదంశజనితుఁడు. బలవంతుఁడు నగు పుష్కర క్షేత్రమునఁ దపస్సుచే నన్నారాధించి సారథిగా నుండ వరమొందెను. గోలోకమునందును గోకులమునందును రాధిక వగు నీవే నాపత్నివి. నీవే వైకుంఠమున మహాలక్ష్మీసరస్వతీరూపముల నుందువు మర్త్యలోకమున లక్ష్మివి నీవే. పాలసముద్రమునఁ బవ్వళించిన నాకును బ్రియురాలవు నీవే యగుదువు.

* నానారూపధరోఽహం చ వ్యక్తిభేదేన సుందరి. అని మూలము.

ధర్మపుత్రవధువవు నీవే శాంతివి లక్ష్మివి నీవే. కపిలముని కాంత యగు భారతివి నీవే మిథిలానగరమున సీతాఖ్యనుండినదియు నీవే. నీఛాయయే ద్రౌపదియునగు ద్వారవతిరుక్మిణివని పిలువఁ బడుచుందువు. పంచపాండవులకుఁ గళచేఁ బ్రియురాలగు ద్రౌపది వేఱుగాదు. నీవేసుమా. రావణుఁ డపహరించిన రామ పత్నివి నీవేకదా. ఛాయామాత్రమునఁ గళామాత్రమున నానారూపములఁ దాల్చుదానవు నీవే. నేను నీవలెనే నానా రూపములఁ దాల్చుచుందును పరిపూర్ణుఁడను. పరమాత్మను. పరాత్పరుఁడను నేనని నమ్ముము. రాధా! ఈయాధ్యాత్మికోప దేశమును గ్రహింపుము జగజ్జననీ! రాధా! నాసంబంధ ములఁ క్షమింపుము. పరమేశ్వరివికదా. అని శ్రీకృష్ణుండుప దేశింప నాలకించి రాధిక పరితుష్టురాలయ్యెను. గోపికలును దుఃఖముల వదలిరి. పరమేశ్వరుండగు శ్రీకృష్ణునింబొగడిరి.

మహాశయులారా! ఈరెండుగాథలసారము నాలకింపుఁ డు. ఇందు విశేషము లేకపోలేదు. రాధాస్తుతి నాలకించినవసు దేవునకుఁ దత్త్వమెఱుంగువాంఛ గల్గెను. శంకరుని బ్రశ్నిం చెను. పుణ్యక్షేత్రముల సేవించితిని. పుణ్యనదీతోయముల మునింగితిని. దేవాలయములయందుఁ బాషాణరూపముల నుం డుదేవతల దర్శించితిని. దానిఫలము చిరకాలమునకుంగాని కలుగదు. మీరు భక్తులలో నుత్తములని నాభావము. కానఁ దరణోపాయ మనుగ్రహింపుఁడని ప్రార్థించుటయే యాప్రశ్న సారము. అనఁగాఁ బైవానినిసేవించుటకన్న సర్వవ్యాపకుండగు భగవంతునితత్త్వ మెఱింగినభక్తుల నారాధించు టుత్తమమని దానినుండి గ్రహింపవలయును. ప్రశ్నమునకు బదులు చెప్పుచు

శ్రీకృష్ణునితత్త్వ మాతఁ డెఱుంగలేదని గ్రహించి దానిం దెలుపఁబూని యజ్ఞస్వరూపుఁడగు శ్రీకృష్ణుని రాజసూయ యజ్ఞ రూపమున నారాధింపుమనియెను. దానికి సర్వస్వము దక్షిణగా నీయవలయుననునియమముకలదు కావున నేదానిం జేయుమనియె. అశ్వమేధము చేయ నుపదేశింపలేదు. ఈయుపదేశసారమేమనఁగా సంసారసాగరమును దరించుట కడ్డుగానుండునది ద్రవ్యము. దానికి లోఁబడినవారెల్ల సాగరమున మునిఁగియే యుందురు. కాని దాఁటఁజాలరు. దానినివదలినవారు సుఖముగా శీఘ్రముగా దాని నుత్తరింతురు. వసుదేవునకు ద్రవ్యాశ పూర్ణముగాఁ దొలఁగినచో భగవత్తత్త్వ మెఱుంగు నవకాశము కలదు. లేనిచో నుండదు. అని యూహించియే యజ్ఞమును జేయఁబురికొలిపెను. ఈషణత్రయమున ధనము మానవులకుఁ బ్రధానము. పశువులకు సంతతిపై వాంఛ మెండు పక్షులకు భార్యపై మక్కువ మెండు. ఈ యీషణత్రయము ప్రతిప్రాణిని బంధించుచుండును. ఈమూఁడింటిని వదలినఁగాని తరించుమార్గముదొరకదు.ఏరూపముననైన ద్రవ్యమును సంపాదింపఁగుతూహలముండిన నది యాప్రాణి నదృశ్యపాశములబంధించి సంసార మహాసాగరమధ్యభాగమున ముంచి తేలకయుండ నొక్కమహాభారమును మోపునని మనము నమ్మవలయును. దేవతానిమిత్తమున నొండె, పరోపకారనిమిత్తముననొండె, ధనము సేకరించువా రాజన్మమునఁగాదు మఱొక్కజన్మమునఁగూడఁ దరింపఁజాలరు. వా రితరులఁ దరింపఁజేయఁబూనుట పరిహాసాస్పదము కాక వేఱేమగును? కావుననే శంకరుఁడు శ్రీహరి తండ్రికి రాజసూయముచేయ నూహకల్గించెను. దాన శ్రీహరి సంతుష్టి

నొందునని తెల్పెను. సర్వస్వము దక్షిణగా నొసంగి యజ్ఞము పూర్తి చేసి వసుదేవుఁడు కృతకృత్యుఁడయ్యెను. కాఁబట్టి ధనాశ వదలుటయే గాక యున్న ధనము నెల్ల వ్యయించినఁగాని మనస్సు శాంతినొందదు. అది శాంతినొందినఁగాని భక్తినిశ్చలతనందదు. అట్టి దలవడినఁగాని భగవంతుని జేరు తలంపుపుట్టదు. అది పొడ సూపినఁగాని పరమేశ్వరానుగ్రహము కలుగదు. అది కలిగినఁగాని తరింపఁజాలఁడు.

ఇఁక రాధామాధవులసంభాషణసారము నాలకింపుఁడు. రాధిక శాపకారణమున శ్రీహరివియోగము ననుభవించెను. ఆ పరితాపము వర్ణనాతీతము, ప్రకృతి కట్టిపరితాపము సత్యముగా లేకపోయినను లోకులకుఁ గర్మతత్త్వమును దెలుపుటకే యను భవించునట్లు రాధిక నటించెనని మన మూహింపవలయును. ప్రకృతిపురుషులకు వియోగ మసంభవముకదా. దుష్కర్మఫల మెవ్వారికైన ననుభవింపక తప్పదనుటయే యిందలినీతి. నూఱు వత్సరములు కాఁగా హరి యామెచెంత కేగెను. ఆమె యేమని ప్రశ్నించెను? సత్యాదికామినులమాయలకు లోఁబడి నాగతి యేమైనది విచారింపకపోతివికదా యనునర్థమే యాప్రశ్నసార మనక తప్పదు. దానికిబదులు శ్రీహరి తెల్పెను. తాసర్వసాక్షి యగుటయే దానిసారము. నిర్లిప్తునకుఁ బక్షపాతము కలదా యని తేటపఱచెను. ఆమె మదింగలపరితాపము నాపుటకే యధ్యాత్మవిషయము నుపదేశించెను. జాతిచే జ్యోతిర్మయుఁడ ననియె. జ్యోతిరాకారమే ధ్యానగమ్యమని యోగులతాత్పర్యము.

"తస్య మధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతోముఖః,

తస్యాశ్శిఖాయాం మధ్యే పరమాత్మా వ్యవస్థితః,
స బ్రహ్మా స హరిస్సేంద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్"
అని శ్రుతియు బోధించునుగదా. భగవంతుని సాకారునిగా ధ్యానించుటకంటెఁ దేజోరూపునిగా ధ్యానించుటే యత్యుత్తమమని మనమెఱింగి యట్లొనరించి కృతకృత్యులము కావలయును. వేఱుమార్గము దీనినిమించినది కానరాదు. ఇట్టి మహారహస్యవిషయములఁ దెలుపు నీచరిత్రమును శ్రద్ధమై బఠించి దానిసారమెఱింగి యద్దాని ననుష్ఠానమున సార్థకముచేసి కృతార్థత నొందవలయును. ఇఁకఁ దరువాతి భగవచ్చరిత్రము నవధరింపుఁడు.

రాధామాధవులు గోకులమును బ్రవేశించుట.

* శ్రీకృష్ణునియధ్యాత్మోపదేశమునఁ గలంకమూని రాధిక ప్రహృష్టురాలయ్యెను. సఖీకదంబము తమనెలవుల కరిగెను. రాధిక కటాక్షవీక్షణముల హరిపైఁ బ్రసరింపఁజేసెను. పరమేశ్వరుఁడాజగజ్జననిని జేరఁదీసికొని చింత వాపెను. ఆమెయు యు హరివక్షమున నుత్తమాంగముగదయించి యించుక శయనించెను. చిరకాలసమ్మేళనఫలమును వారిరువు రనుభవించిరి. మూర్ఛమునింగినట్లున్న యారాధిక యించుక తెలివొంది కోకిలరవము నాలకించి యులికిపడెను. పరాత్పరుని శ్రీకృష్ణునింగాంచి పరమేశ్వరా! రాసమునకురమ్ము. పవిత్రబృందావనమున నించుక కాలముఁ బుత్తము. జలస్థలవిహారముల మనస్సంతోషము ననుభవింతము. బృందావనమున నిన్నుఁగూడి చరియింప

---

* ఈవిషయము శ్రీకృష్ణజన్మఖండమున నూటయిరువదేడవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

నిచ్చ పొడమెడిని. ఆవాంఛితమును దీర్పు మాయనియెను. ఆపలు
కుల నాలకించి హరి యామె చిత్తమును ననుసరింప నెంచెను.
ఆసంభాషణముననే తెల్లవారెను. ప్రాతఃకాలకృత్యములందీర్చి
రథము నధిష్ఠించి గోపికలు రాధికయు రాఁగా గోలోకమునుండి
తనవిహారమున కనుకూలముగ భూమి నలంకరించిన బృందావన
మున కరిగెను. ఆబృందావనమునకు శతవత్సరములకు ముందే
రాధంగూడి పోయియుండెను. అందు జలస్థలవిహారముల
నానందింపఁజేసెను. వనోపవనముల విహరించి రాధిక కావన
శృంగారమును గనఁబఱచెను లోకశృంగారములగు సర్వస్థల
ముల నందే కల్పించెను. ఎల్లద్వీపములఁ దిరిగినట్లే రాధికతలం
చెను. ద్వారకను గనఁబఱచి పవిత్రరైవతకాద్రిని జూపించి
గోకులము నారాధికను జేర్చెను. ఖాండీరవనమును బృందావన
మును మరలఁ బ్రవేశించెను. యశోదయు నందుఁడును రాధా
మాధవు లరుదెంచుటఁ గాంచి వాష్పాశ్రుపూర్ణనేత్రులై యెదు
రేగిరి. వారలంగని మాధవుఁ డాదరించి యందు విడిసెను
ఆదంపతులు రాధామాధవుల నొకరమ్యహర్మ్యమున విడి
యించిరి. ఆయిరువురు పెద్దల బహూకరించిరి. రాధ గోపికల
కనేకభూషణాంబరముల నొసంగి గౌరవించెను. ఎల్లరు వారి
రాక కానందపరవశు లైరి.

మహాశయులారా! శాపవిముక్తినొందిన రాధాదేవి శ్రీ
హరిని గలసికొనియెను విరహదుఃఖమును శాంతింప శ్రీకృష్ణుఁడా
జగదంబ నూఱడించెను మఱియు రాసక్రీడావినోదములం
దేలించి గోకులమున నామెంగూడి ప్రవేశించెను మరల రాధా
మాధవుల దర్శించుభాగ్య మాగోకులవాసులకుం గల్గెను.

వా రానందపరవశులై పరమేశ్వరీపరమేశ్వరుల సందర్శించు చుండిరి. ఇఁకఁ దరువాతిచరిత్రమును బరిశీలింపుఁడు కృష్ణుఁడు తనయవతారఫలమగు భూభారహరణమును దీర్చెను. ఇంక భక్తత్రాణముచేయుటఁదప్పఁ దాఁజేయఁదగిన పనిలేదని యెంచెను. రాఁగలకలియుగమునఁ గొంతకాలము సర్వస్థలముల యందును గొంతకాలమందందును దనభక్తుల నిలుపఁ బ్రయత్నించెను. ఆవిషయమే మీరు చదువఁదగినది. కేవలకథలుకాక తన్మంత్రము, తదుపాసనక్రమము, తత్పూజాపద్ధతియు మీ రెఱుంగవలయును. కథలయందుఁ గలచమత్కృతివేఱు ఈవిషయమునఁ గలచమత్కారమువేఱు. కథలను బఠించి పఠించి శ్రీకృష్ణుఁడు పరదైవమని భావించితిరి. ఆపరదైవము నారాధించు టెట్లులనియే తెలిసికొనఁదగు నదియే తరణోపాయము. కథాశ్రవణమాత్రమే తరించుటకుఁజాలదు. తొలుదొలుతనదియే మహోపకార మొనరించును. ఆవలఁ తత్త్వ మెఱుంగవలయును. తత్త్వమనఁగా నిరంతరము భగవన్మహిమనులఁ దలంచుటయే యని కొందఱందురు. అది యలసులవాగ్ధోరణి. భగవన్మంత్రమును జపింపవలయు. దాన యోగసిద్ధియగు. యోగసిద్ధిలేక మంత్రసిద్ధి కాదు. ఈ రెండు నన్యోన్యాశ్రయదోషమున కుదాహరణములు. అది యెట్లు? అని ప్రశ్నించుకొని సమాధానమును విమర్శింపుఁడు. తొలుదొలుతఁ జంచల మనస్సు నిలుకడఁగాంచుటకు మంత్రము జపింపవలయును. ఆజపప్రభావమున ధ్యానశక్తి యలవడును. దానియభ్యాసబలమున మనస్సు వరుసఁగా నిలుకడఁగాంచును. ఆశక్తిచే మంత్రము జపింపవలయును. మనస్సు నిలుకడఁగాంచినతటి

నొనరించుజపమే ఫలసిద్ధినిగల్గించును. తత్ప్రభావమున మనస్సు నిర్మలమగు. ఇట్లీ రెండింటి నభ్యసించినఁగాని భగవత్కరుణ గలుగదు. మంత్రమున కర్థమేమనఁగా మననమునఁ దరింపఁ జేయునదియనియే. మనస్సు నిశ్చంచలతఁ గాంచకయున్నను మంత్రమును గురుభక్తిగలిగి జపించినచో నయ్యది కొంతకాలమునకో చిరకాలమునకో మనోమాలిన్యమును దొలఁగించును. అవల నద్దాని వదలక యొనరించుచున్న మనశ్చాంచల్యము తొలఁగు. తర్వాత విడువక జపించిన నదియే పరమేశ్వరుని దర్శనలాభమును కల్గించును దానఁ దరించుకావునఁ దరణో పాయమున కాదిభూతమగు మంత్రమును దానినుపాసించు పద్ధతియు నాలకింపుఁడు.

శ్రీకృష్ణమంత్రారాధనక్రమము.

* నారదమహాముని శివమహామన్మంత్రపూజాదిపద్ధతుల నాలకించి సనత్కుమారునితో మునీంద్రా! తమవలన ననేక మంత్రముల నాలకించితిని. ఇంక నేనేమడుగవలయునో దానిని మీరే తెలుపుఁడు వేనిని నాకు నెఱిఁగించినఁ గృతార్థుఁడనగుదునో మీరారసి యనుగ్రహింపుఁడు. నావిని సనత్కుమారుఁ డానందించి యిట్లుపలికెను. నారదా! శివమహామన్మంత్రములనువాని విధుల నెఱింగించితిని. ఇఁక శ్రీకృష్ణమంత్రము నాలకింపుము. అది భుక్తిముక్తులఁ బ్రసాదించును. ఆ మంత్ర మొక్కవిధము కాదు. అనేక విధములుగ నుండును. దేనినుపాసించినను భగ

* ఈవిషయము బృహన్నారదపురాణమున నెనుబదియవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది. మఱియు నిది నారదసనత్కుమారసంవాదరూపమని గ్రహింపవలయుననియు మనవి.

వంతుఁడు సుప్రసన్నుఁడగును. బ్రహ్మాదులామంత్రముల నుపా సించియే సృష్ట్యాదికార్యక్షము లైరి.

జపవిధి.

కకారము దానిపై నీకారము దానికి సంయుక్తముగా లకారము చేర్చి యనుస్వారసహితముగా నుచ్చరింపవలయును. అదియే కామబీజమని కామరాజబీజమనఁబడును. దానికిఁ జేరువఁగాఁ జతుర్థ్యంతముగ కృష్ణగోవిందపదముల నుచ్చరింపవలయును. దానిపిఱుంద గోపీజనపదము దానివెంట "వల్లభాయ" యనుపదమును దానితర్వాత నగ్నిభార్య నుచ్చరింపవలయును. ఇది పదునెనిమిదియక్షరములుగల మహామంత్రమగును. దుర్గాధిష్ఠాతృదైవతముగలది యగును. దీనికి ముని నారదుఁడు. (నీవే) గాయత్రి ఛందస్సు. శ్రీకృష్ణపరమాత్మ దేవత. కామబీజమే బీజము. అగ్నిభార్యయే శక్తి. * చతుర్విధపురుషార్థసిద్ధియే వినియోగము. ఋషిని శిరస్సునఁ గనఁబఱుపవలయు. ముఖమున చందస్సును, హృదయమున దేవతను, † గుహ్యమున బీజమును, పాదములయందును శక్తిని గనఁబఱుపవలయును. (అనఁగా న్యాసము చేయవలయునని భావము.) అంగుష్ఠాదులయందు వరుస బీజాదిపదములను విన్యసించి హృదయాదిన్యాసము నట్లే చేయవలయును. పిదపఁ దత్త్వన్యా

* ఈమంత్రమునకు బీజశక్తులేకాని కీలకము చెప్పఁబడలేదని తెలియవలయును. దానిచే శాబరమంత్రమని గ్రహింపరాదు. పెక్కుతావులకు మహామంత్రములకుంగూడ నీకీలకము లేకుండ నుండుట తంత్రములయం దగపడియెడి. † బీజము నాభియందని నియమము. ఇం దది వేఱుగాఁ జెప్పఁనది. కీలకములేనందున నని యెఱుంగవలయు.

సము చేయవలయును. ఆమీఁదఁ బ్రాణాయామము చేయవల యును. పూరకకుంభకరేచకముల నది చక్కఁగా నమరియుండ వలయు. పీఠన్యాసముచేసి యింకను న్యాసఖండమునఁ జెప్పఁ బడువానింగూడఁ జేయవలయు. శక్తిలేకయున్న వానిని మాన వచ్చును. సర్వాంగన్యాసము చేయవలయును. (శిరస్సు మొదలు పాదాంతము మూలమంత్ర ముచ్చరించుచుఁ బరిశు ద్ధునిగాఁ దన్నుఁజేసికొనునదియే సర్వాంగన్యాసమని సారము.) శిరస్సు, లలాటము, భ్రూమధ్యము, హస్తములు, నేత్రములు, నాసికలు, ముఖము,కంఠము,హృదయము, నాభి, కటి,లింగము, జానువులు, పాదములు నను నీయవయవములయందు నమః ప్రభృతి మంత్రవర్ణములను భావింపవలయును. మరలశిరస్సునం దును, నేత్రములయందును,ముఖమందును,హృదయమందును, గుహ్యమందును,పాదములయందును, మంత్రమునఁ గలపదము లను భావింపవలయును. మరల ఋష్యాదికమును భావించి కర హృదయన్యాసమును బూర్వరీతిగాఁ జేయవలయును. మఱియు విశేషన్యాసము లిందుఁగలవు. వానిని యథావకాశముగనే చేయవలయును. ఇట్లు న్యాసపద్ధతిఁ బరిపూతుఁడగు సాధకుని గాంచి సిద్ధగంధర్వకిన్నరులు దేవతలును నమస్కరింతురు. మానవులమాట యిటఁ జెప్పనేటికి? సుదర్శనమంత్రమున దిగ్బంధనము చేయవలయును.

ఆవల నభీష్టదైవమును హృదయకమలమున నిలిపి ధ్యానింపవలయును. ఆమూర్తిని ధ్యానమునఁ జెప్పఁబడినప్రకా రము భావింపవలయును.

"ఉత్ఫుల్లకుసుమవ్రాతనమ్రశాఖై ర్వరద్రుమైః,

సన్మేయమంజరీబృందవల్లరీవేష్టనైశ్శుభైః. ౧
గళత్పరాగధూళీభిస్సురభీకృతదిఙ్ముఖః,
స్మరేచ్ఛిశిరితం బృందావనం మంత్రీ సమాహితః. ౨
ఉన్మీలన్నవకంజాలి విగళన్మధుసంచయైః,
లుబ్ధాంతఃకరణైర్గుంజద్భిర్ద్విరేఫపటలైశ్శుభం. ౩
మరాళపరభృత్కీరకపోతనికరైర్ముహుః,
ముఖరీకృతమానృత్యన్మాయూరకులమంజులమ్. ౪
కాళింద్యా లోలకల్లోలవిప్రుషైర్మదవాహిభిః,
ఉన్నిద్రాంబురుహవ్రాతరజోభిర్ధూసరైశ్శివైః. ౫
ప్రదీతస్మరైర్గోష్ఠసుందరీ మృదువాససాం,
విలోలనపరైస్సంసేవితం వాతైర్నిరంతరం. ౬
స్మరేత్తదంతే గీర్వాణభూరుహం సుమనోహరం,
తదధస్స్వర్ణవేద్యాం చ రత్నపీఠమనుత్తమం. ౭
రత్నకుట్టిమ పీఠేఽస్మిన్నరుణం కమలం స్మరేత్,
అష్టపత్రం చ తన్మధ్యే ముకుందం సంస్మరేత్ స్థితం. ౮
ఫుల్లేందీవరకాంతం చ కేలిబర్హావతంసకమ్,
పీతాంశుకం చంద్రముఖం సరసీరుహనేత్రకమ్. ౯
కౌస్తుభోద్భాసితాంగం చ శ్రీవత్సాంకం సుభూషితం,
వ్రజస్త్రీనేత్రకమలాభ్యర్చితం గోగణావృతం. ౧౦
గోపబృందయుతం వంశీం వాదయంతం స్మరేత్సుధీః,
ఏవంధ్యాత్వా జపేదాదావయుతదయుత ద్వితయంబుధః."

ఈరీతిగా ధ్యానించి కృతకృత్యత నొందఁజేయుమా యని మంత్రము నిరువదివేల పర్యాయములు సమాహితాత్ముఁడై జపముచేయవలయును. ఆజపసంఖ్యలోఁ బడియవపా

లుగా నెంతసంఖ్యయగునో యన్నిరక్తారవిందములచే హోమ ముచేయవలయును. ఆవల సమాహితాత్ముఁడై మంత్రసిద్ధి కొఱకు లక్షపంచకము జపముచేయఁదగు. దాని దశాంశము ఎఱ్ఱనికమలములచే హోమముచేయవలయును. అప్పుడు మంత్రసిద్ధి వానికింగల్గును.

పూజాపద్ధతి.

ఇఁకఁ బూజాపద్ధతి నాలకింపుము. విష్ణుపూజార్థ మలంకరించినపీఠమునందు భగవన్మూర్తిని సంకల్పించి యావేశింపఁజేసి ధ్యానప్రకార మామూర్తిని భావించి గోపీజనమనోహరుఁడగు నాభగవంతు నర్పింపవలయును. ముఖమున వేణువును, హృదయమున వనమాలాకౌస్తుభ శ్రీవత్సములను, ధరించినట్లు ధ్యానించి పుష్పాంజలిని విడువవలయును. శ్వేతతులసీదళకల్పితహారమును శ్వేతచందనపంక మిళితముగను, రక్తతులసీదళమాలికను రక్తచందన సంసిక్తముగ నొనరించి యర్పించి నమస్కరింపవలయును. ఆహారములను వరుసగ దక్షిణవామకరము లయం దలంకరింపవలయు. అట్లున్న యట్లు ధ్యానింపవలయును. శిరస్సునందు హృదయమునందు గన్నేరుపూలహారమునుసమర్పింపవలయు. పద్మద్వయమున శిరస్సలంకరింపందగు. పిదప సర్వాంగములయందుఁ దులసీదళద్వయమును బంకజయుగళమును, గన్నేరుపుష్పముల రెండింటిని మఱియుం గల పుష్పములను బూజింపఁదగు.

దక్షిణభాగమున శుద్ధసత్త్వప్రధానమగు వాసుదేవాఖ్య చైతన్యమును వామభాగమందు రజోగుణప్రధానరుక్మిణిని నునిచి ధ్యానించుట శాస్త్రసమ్మతము. ఇట్లు సామాన్యపద్ధతిం

బూజించి గోలోకమును భావించి యావరణార్చనము చేయవలయును తూర్పు మొదలగుదిక్కులయందు దామసు దాములను వసుదాముని గింకిణిని నిలుపవలయును. వారిపేరు లను జతుర్థీవిభక్త్యంతములుగా నుచ్చరించి పూజింపవల యును అగ్నికోణాదులయందు హృదయాదిదేవతల నారా ధింపవలయును. ఇది దిక్పూజ యనంబడు. అవలం జక్రపత్రి ములయందు మహర్షుల నారాధింపందగు. రుక్మిణియు సత్యభా మయు నాగ్నిజిత్తియు సువిందామిత్రవిందలు లక్ష్మణయు జాంబవతియు సుశీలయు నను దేవతలను రక్తవర్ణవిచిత్రాంబర భూషితదేహావిరాజితలనుగా భావించి దిక్కులయం దావా హనము చేయవలయును. దళాగ్రములయందు వరుసంగాం దూర్పుమొదలుకొని వసుదేవుని దేవకిని నందగోపుని యశో దను బలభద్రుని సుభద్రను గోపులను గోపికలను గోవిందవి లీనమతులనుగా ధ్యానించి యావాహనము చేయవలయును. జ్ఞానాభయముద్రలుగలవారలుగను బీతపాండురవర్ణులుగను దల్లిదండ్రుల భావింపవలయును. తల్లుల నిద్దఱను దివ్యమాల్యాం బరముల ధరించినట్లు తలంచి చరుపాయస పూర్ణపాత్రధారిణు లుగ జింతించి యరుణశ్యామల హారమణికుండలమండితలనుగ నాత్మ నెంచుచుం బూజింపందగు. బలదేవుని శంఖచంద్రధవళ వర్ణునిగను ముసలలాంగలాయుధునిగను హాలాలోలాంతరంగు నిగను నీలాంబరధరునిగను భావింపందగు. సుభద్రను శ్యామల వర్ణను భూషణవిశేషభూషితగను దలంపందగు. మఱియును వరా భయకరముద్రలందాల్చిపీతవస్త్రమునుగట్టుకొనియారాధయా వనమునం గనంబడుచునుండురీతిని సుభద్రను ధ్యానింపవలయు

ను. గోపకులు గోపికలు వివిధమనోహరాన్నపూర్ణపాత్రముల ధరించికృష్ణపాదారవిందసంసక్తమనస్కుల నున్నయట్లుభావించు చుఁబూజింపవలయును. మందారాదికల్పవృక్షముల నాచక్రద ళాగ్రములకడ నున్నయట్లు చింతింపఁదగు మందారపారిజాత సంతానహరిచందనములని వానిపేరులు. ఇంద్రాదిదిక్పాలకులను వారియస్త్రములను నిలిపి యర్చింపవలయును. కృష్ణ వాసుదేవ దేవకీనందన నారాయణ వార్ష్ణేయ ధర్మపాలకాసురాంతక భూభారహారినామముల నష్టసంఖ్యల నుచ్చరించి పుష్పాంజలిం బట్టి ధ్యానింపవలయు. ఇది సంసారసాగరమును దాఁటఁగోరి ధర్మార్థకామమోక్షములను పురుషార్థములను బడయఁ గాంక్షించి పూజించు నావరణపూజ యని యెఱుంగుము. ఈరీతి నారాధించి శ్రీకృష్ణపరబ్రహ్మకృపాపాత్రుఁడై సూర్యపుత్త్రుఁడగుయముఁడు సిద్ధుఁడయ్యెను. ఇది నైమిత్తికపూజా విధానము.

త్రికాలపూజావిధానము.

నారదమునీ! ఇఁకఁ ద్రికాలపూజావిధి నెఱిఁగింతు. ఆలకింపుము. ఆపూజ సర్వార్థసిద్ధిదమని యెఱుంగుము. ఉద్యానములనడుమ రత్నమండపమును భావించి కల్పవృక్షము క్రింద రత్నపీఠమునెంచి కమలాకారసింహాసనము నూహించి యింద్రనీలరత్నతుల్యతనువుగలిగి గుడస్నిగ్ధాలకవిరాజితుఁడై యొప్పుశిశువుగం దుపవిష్టునిగాఁజేసి

"చలత్కనకకుండలోల్లసితచారుగండస్థలం
సుఘోణధరమద్భుతస్మితముఖాంబుజం సుందరమ్,
స్ఫురద్విమలరత్నయుక్కనకసూత్రనద్ధం దధ

త్స్వవర్ణపరిమండితం సుభగపౌండరీకం నఖమ్. ౧
సముద్ధూసరోరస్థలే ధేనుధూళ్యా
సుపుష్టాంగమష్టాపదాకల్పదీప్తమ్,
కటీలస్థలేచారుజంఘాంతయుగ్మం
పినద్ధం క్వణత్కింకిణీజాలదామ్నా. ౨
హసంతం హసద్బంధుజీవప్రసూన
ప్రభాపాణిపాదాంబుజోదారకాంత్యా
దధానం కరే దక్షిణే పాయసాన్నం
సుహైయంగవీనం తథా వామహస్తే. ౩
లసద్గోపగోపీగవాం బృందమధ్య
స్థితం వాసవాద్యైస్సురైరర్చితాంఘ్రిం
మహీభారభూతామరారాతియూథాం
స్తతః పూతనాదీన్నిహంతుం ప్రవృత్తమ్.'' ౪

అని యీరీతి నాపరమేశ్వరుని ధ్యానింపవలయును పిదప సమాహితచిత్తుఁడై భగవంతుని బూజింపవలయును. దధిగుడ సహితాన్నములనై వేద్యము నొసంగి వేయిసారులు మంత్రము జపింపవలయును ఇది ప్రాతఃకాలపూజాప్రకారము. మాధ్యందినమున విశిష్టరూపధారినిగా హరిని ధ్యానింపందగు. నారదాది మహర్షులు దేవబృందములు పూజించుచున్న వానినిగా నారాధింపవలయును. ఇట్లు పూజ నెఱవేర్చి

"లసద్గోపగోపీగవాం బృందమధ్య
స్థితం సాంద్రమేఘప్రభం సుందరాంగం
శిఖండిచ్ఛదాపీడమబ్జాయతాక్షం
లసచ్చిల్లికం పూర్ణచంద్రాననం చ. ౧

చలత్కుండలోల్లాసిగండస్థల
శ్రీభరం మందహాసం సునాసం
సుకార్తస్వరాభాంబరం దివ్యభూషం
క్వణత్కింకిణీజాలమత్తానులేపం. 2
వేణుం ధమంతం స్వకరే దధానం
సవ్యేదరం యష్టిముదారవేషం
దక్షే తథైవేప్సితదానదక్షం
ధ్యాత్వార్చయేన్నందజమిందిరాప్త్యై." 3

అని ధ్యానించి శ్రీకృష్ణుని బూర్వప్రకారమే పూజింపఁ దగును. అపూపపాయసాన్నాదుల నర్పించి నూటయెనిమిది పర్యాయములు క్షీరాన్నము నాజ్యసహితముగా హోమము చేసి యాయాదిగధిపతుల కాయాదిక్కులయందు బలిసమర్పించి యాచమనజలముల నిడి యష్టోత్తరసహస్రమును దదేకచిత్తుఁడై మూలమంత్రమును జపింపవలయు. మధ్యాహ్నకాలమం దీరీతిగా నెవ్వాఁడు భక్తిపురస్సరముగా శ్రీకృష్ణు నారాధించునో వానిం గాంచినంతన దేవతలు నమస్కరింతురు. లోక పూజ్యుఁడగును. మేధయు, దీర్ఘాయువు, శ్రీయుఁ, గాంతియుఁ గలుగు. పుత్త్రపౌత్రసమన్వితుఁడగు. ఇది మధ్యాహ్నపూజా విధానము.

సాయంసమయపూజాపద్ధతి.

నారదా ! ఇఁక సాయంకాలపూజాపద్ధతి నాలకింపుము. ఈపూజయందుఁ గాలవికల్పన కలదు. సాయాహ్నమునందుఁ గాని నిశియందుఁగాని పూజింపవలయునని పండితులు కొందఱు పలుకుదురు. రాత్రియందు దారాధించువారు దశాక్షరమంత్రము

జపింపవలయును. సాయంకాలమందుఁ బూజించువారు పదు నెనిమిదివర్ణములు గలమంత్రమును జపింపవలయును. మఱి కొందఱీవిషయమున నీరెండుమంత్రములలో దేనినైన నొక దానినిగాని రెండింటినిగాని జపింపవలయు నందురు. సాయం కాలపూజయందు ద్వారకానగరము విచిత్రోద్యానపరిశోభిత ముగఁ దలంచి యందు నెనిమిదివేలభవనోత్తమములచే నలం కృతముగ నుండునట్లు భావించి హంసాదిజలవిహంగరాజనిబిడ ము లగుసరోవరములు కమలకువలయాదికుసుమములచే నలరు చుండ నవి నగరముచుట్టు నున్నయట్లూహించి యందు భవన రాజమును దలంచి యుదయభానునికిరణములభంగి మెఱయు నవమణిమండపమునందు స్వర్ణపంకజాసనమున నాసీనుఁడగు శ్రీకృష్ణుని త్రైలోక్యమోహనాకారుని బూజింపవలయును పిదప,

"మునిబృందైః పరివృతమాత్మతత్త్వవినిర్ణయే,
తేభ్యో మునిభ్యస్స్వం ధామ దిశంతం పరమాక్షరం. ౧
ఉన్నిద్రేందీవరశ్యామం పద్మపత్త్రాయతేక్షణమ్,
స్నిగ్ధం కుంతలసంభిన్నకిరీటవనమాలినం. ౨
చారుప్రసన్నవదనం స్ఫురన్మకుటకుండలం,
శ్రీవత్సవక్షసం భ్రాజత్కౌస్తుభం సుమనోహరం. 3
కాశ్మీరకపిశోరస్కం పీతకౌశేయవాససం,
హారకేయూరకటకకటిసూత్రైరలంకృతం. ౪
హృతవిశ్వంభరాభూరిభారం ముదితమానసం,
శంఖచక్రగదాపద్మరాజద్భుజచతుష్టయం." ౫

అని సమాహితచిత్తమున ధ్యానించి పూజింపవలయును. అంగ

దేవతలతోఁ బ్రథమావరణమును, పట్టపుదేవీసహితముగ ద్వితీయావరణమును, నారద పర్వత జిష్ణు నిశఠోద్ధవదారుక విష్వక్సేనశైనేయులతోడఁ దృతీయావరణమును, వినతాతనయునితోఁ బురోభాగమును లోకపాలకులు తదాయుధవిశేషములు తలంచి దిక్కులను బూజింపవలయును. ఆవలఁ బాయసమును నైవేద్యముగా నర్పింపవలయును. శర్కరమిశ్రితదుగ్ధబుద్ధిచే జలములచేతనే తర్పణము చేయవలయును. భగవంతుఁడగు పురుషోత్తముని ధ్యానించుచు నూటయెనిమిదిసారులు మూలమును జపింపవలయును. ఎల్లపూజలయందు మధ్యాహ్నముహోమము చేయవలయును. వలనుపడనిచో సర్వత్రపర్యంతముపూజించి స్తుతించి నమస్కరించినఁజాలు. పూజాంతమునఁ దన హృదయకమలాంతరమున నుద్వాసనము చేసికొనవలయును. తన్నుఁ దన్మయునిగా ధ్యానించి తన్నుఁ దాఁబూజించుకొనఁదగు.

సాయంకాలమున శ్రీవాసుదేవు నీరీతిఁ బూజించుచున్న మానవునకు సర్వవాంఛలు ఫలించును. అంతమున భగవత్పదము నొందునదృష్టము గలుగును. రాత్రియందుఁ గ్రీడాసక్తచిత్తుఁడగు నందనందనుని రాసకేళీపరిశ్రాంతుని గోపీమండలాంతరస్థుని బూజించి ధ్యానించుపద్ధతి నాలకింపుము.

"వికసత్కుందకహ్లారమల్లికాకుసుమోద్గతైః
రజోభిర్ధూసరైర్మందమారుతైః శిశిరీకృతే. ౧
ఉన్మీలన్నవకైరవాళివిగళన్మాధ్వీకలబ్ధాంతరం
భ్రామ్యన్మత్తమిళిందగీతలలితే తన్మల్లికోజ్జృంభితే,
పీయూషాంశుకరైర్విశాలితహరిత్ప్రాంతేస్మరోద్దీపనే

కాళిందీపులినాంగణే స్మితముఖం వేణుం రణంతం ముహుః
అంతస్తోయలసన్నహాంబుదఘటాసంఘట్టకారత్విషం
చంచచ్చిల్లికమంబుజాయతదృశం బింబాధరం సుందరం,
మాయూరచ్ఛదబద్ధమౌళివిలసద్ధమ్మిల్లమాలం చలం
దీప్యత్కుండలరత్నరశ్మివిలసద్గండద్వయోద్భాసితం. ౩
కాంచీనూపురహారకంకణలసత్కేయూరభూషాన్వితం
గోపీనాం ద్వితయాంతరే సులలితం వన్యప్రసూనస్రజం,
అన్యోన్యం వినిబద్ధగోపదయితా దోర్వల్లవీతం లస
ద్రాసక్రీడనలోలుపం మనసిజాక్రాంతం ముకుందం భజే.
వివిధశ్రుతిభిన్నమనోజ్ఞతర
స్వరసప్తకమూర్ఛనతానగణైః,
భ్రమమాణమమూభిరుదారమణి
స్ఫుటమండనసింజితచారుతనుం. ౪
ఇతరేతరబద్ధకరప్రమదా
గణకల్పితరాసవిహారవిధౌ,
మణిశంకుగమప్యమునా వపుషా
బహుధా వివిధస్వకదివ్యతనుమ్." ౫

అని ధ్యానింపవలయు. అంగదేవతా సహితముగాఁ బూజింపవలయును. శ్రీకాముఁడైనసాధకుఁడు సస్వరప్రథమ బీజములుగా నుచ్చరించి పూజింపవలయును. కేశవకీర్త్యాది మిథునములను, బదాలునామములను, వజ్రి మొదలగు దేవతలను వరుసగాఁ బూజింపవలయును. రాసగోష్ఠి గొప్పదై వర్తులాకారమై సుందరమై ద్వాదశాంగుళమాత్ర మున్నతము గలిగియుండును. అందు నన్యోన్యపాదంబులంగలుపుచు నిత

రేతరహస్తములంబట్టుకొని నృత్యముచేయుదురు. అట్టి రాస గోష్ఠియం దాపరమాత్మయున్న చందమును భావించుచు నర్చింపందగు. శర్కరాసహితపయస్సును నేతినిగూర్చి నైవేద్యమిచ్చి సెనగలు పక్వముచేసి యర్పించి పాయసము నారాసగోష్ఠియందున్న దంపతులకు వరుసగా సమర్పించి పూర్వోక్తరీతి నవశిష్ట కార్యమును సాగించి సహస్రవారములు మంత్రమును జపింపవలయు. సకలవిధోపచారముల నారాధింపవలయును. ఇట్టులు పూజించి యెవ్వఁడా శ్రీకృష్ణు నారాధించునో యతఁడుత్తమ పదమొందును. అణిమాద్యష్టసిద్ధుల కధిపతియగు సకలభోగముల ననుభవించి విష్ణువుకడఁజేరును. ఈరీతి బూజావిధానాదులచే భగవంతు నారాధించి సిద్ధుఁడై కామ్యముల సాధింపఁ బూనవలయును.

ఇష్టములను సాధించుపద్ధతి.

త్రికాలములయందు నిరువదెనిమిది పర్యాయములు శ్రీకృష్ణుని బూజింపవలయును. తొలిజామున బెల్లముదధియుఁ గలిపిన నైవేద్యము, మధ్యాహ్నకాలమునఁ బాలువెన్నయు, సాయంకాలమునందు శర్కరయుఁ బాలును గలిపియు నైవేద్యము సమర్పింపఁదగును ఆయాయినామములతుదిని "తర్పయామి" అనుపదముజేర్చి నామమును ద్వితీయాంతములుగా నుచ్చరించుచుఁ దర్పణముచేసి పూజాశేషమును బూర్తిచేయవలయును. ఆయభిషేకోదముల శిరస్సునఁ జల్లుకొని కొంత జలముత్రాగవలయును. దాన సంతృప్తినొంది సవిధిగఁ బూజావిధానము నొనరించి "కృతార్థోఽస్మి" యనుకొనుచు మంత్రమును జపింపవలయును. కామ్యకర్మములయందు ద్రవ్యము

లెట్టివి కావలెనో వినుము. వానిని సేకరించి యుపాసింపఁదగు నని శాస్త్రమర్యాద కలదు. పాయసము, దధ్యన్నము, ఆజ్యము, గుడాన్నము, కుసరము, పాలు, దధియుఁ, గదలీఫలము, మోచాఫలములు, చించానామపదార్థము, అపూపములు, మోదకములు, పేలాలు, అడుకులు, వెన్నయు, రజస్స్వలయు నను నీపదాఱు వస్తువులు యోగ్యములు. లాజలు నడుకులు కలిపి శర్కరచేర్చి డెబ్బదినాలుగుపర్యాయములు ప్రాతఃకాలమునఁ దృప్తిచేయవలయును. ధ్యానమునందు శ్రీకృష్ణపదమున బుద్ధినిలిపి యీరీతి నలువదిదినము లారాధించిన మనోరథమును బొందును. ధారోష్ణపక్వపయస్సులచే వెన్నను దధినాజ్యమును గలిపి మత్స్యండియు క్షౌద్రము కీలాలము ననువీనిని దొమ్మిదివస్తువులను నొక్కొక్కదానిని బంద్రెండుసారులు సమర్పించుచు నూటయెనిమిదిసారులు శ్రీకృష్ణుని దృప్తునిజేసిన నలువదిదినముల కభీష్టములంబడయును. విశేషించి వర్ణింపనేల? నారదా! ఈతర్పణము సర్వాభీష్టప్రదాయకమని నమ్ముము. శర్కరాధారోష్ణమిశ్రితదుగ్ధబుద్ధిచే జలములచేతనే శ్రీహరికిఁ దర్పణక్రియ నొనరించిన గ్రామము వ్రజము లభించును. ధనవస్త్రములను భోజ్యమును బరివారదేవతలతో శ్రీకృష్ణుని బూజించి సాధకుఁడు తత్సంఖ్యాతుల్యసంఖ్యచే మంత్రమునుజపింపవలయును. తర్పణముచేతనే సకలకార్యములు సాధింపవచ్చును. సాధకులకు హితముఁగోరి హోమవిధిఁ జెప్పెద.

కామ్యహోమవిధానము.

శ్రీపుష్పములచే హోమముచేసి న్యాయముగుసంపదఁ గోరినఁ గల్గు. సాజ్యాన్నమున హోమముచేసిన నన్నసమృద్ధియు

బాఁడియుఁ జేకూరు. వన్యపుష్పహోమము విప్రవశీకరణమున. కును, జాతీకుసుమహోమము నృపాలవశీకరణమునకును, అసిత ప్రసవహోమము వైశ్యవశీకరణమునకును, నల్లఁ గలువలచే హోమము శూద్రవశీకరణమునకును బనికివచ్చును లవణాహో మము సర్వవశీకరణక్రియకు నుత్తమము కమలపుష్పముల హోమము యువతీజనవశీకరణము నొనర్చును. సర్పిస్సుతోఁ గలిపినపాయసముచే గోశాలలయందు హోమముచేసిన గోవు లవ్యాధుల నడంచి శాంతిని గల్పించును. గోసమృద్ధియుఁ గలు గును. విద్యార్థివేషమును ధరించిన శ్రీకృష్ణుని గింకిణీజాలశోభి తునిగా ధ్యానించి దుగ్ధబుద్ధిచే నిర్మలజలములఁ దర్పణముచేసిన ధనధాన్యములు కీర్తియు సుపుత్త్రిలుగలుగఁ బరమాత్మయను గ్రహించును. బ్రహ్మవృక్షసమిధలచేతఁగాని దర్భలచేతఁగాని తిలతండులములచేతఁగాని పదివేలసారులు త్రిమధువులఁగలిపి హోమముచేసిన విప్రులు లోఁబడుదురు. రాజవృక్షకుసును ములచేత హోమముఁ చేసిన క్షత్రియులు, కురండకుసుమముఁల హోమముచేసిన వైశ్యులు, పాటలకుసుమములచేత హోమము చేసిన శూద్రులు వశ్యులగుదురు. శ్వేతపంకజములు. రక్తవర్ణ పద్మములు చంపకములు పాటలకుసుమములు త్రిమధువులఁ గలిపి పదివేలసారులు హోమముచేసినయెడల వారికాంతలు లోఁబడుదురు. ప్రతిదినము గన్నేరుపూవులను త్రిమధువుల తోఁజేర్చి నిశీథమున హోమముచేసి దినాష్టకము నీరీతిగడపిన సర్వప్రజావశీకరణదక్షుండగును. సిద్ధార్థపుష్పములు త్రిమధు వులంగలిపి ముప్పదివేలసారులు రాత్రియందు హోమ మొక మాసము వదలక యొనరించిన నింద్రుఁడుకూడ వశుఁడగును.

గోపికలవస్త్రముల సంగ్రహించి నీపవృక్షము నెక్కియున్న శ్రీహరిని ధ్యానించి సోమవారము రాత్రి వేయిసారులు మంత్రముజపించినఁ దటాలున నూర్వశియైనను లోఁబడివచ్చును. విశేషించి చెప్పనేల? ఈమంత్రము సర్వవశ్యకరము. పరమరహస్యము. మానవులకు మోక్షము ననుగ్రహించునదియు నగు.

శ్రీమత్కుందేందుగౌరం సరసిజనయనం శంఖచక్రేగదాబ్జే
బిభ్రాణం హస్తపద్మై ర్నవనలినలసన్మాలయాదీప్యమానం,
వందే వేద్యంమునీంద్రై ర్కణికమునిలసద్దివ్యభూషాభిరామం
దివ్యాంగాలేపభాసం సకలభయహరం పీతవస్త్రం మురారిం.

అని ధ్యానించి హృదయకమలమధ్యభాగమున నాసీనుం జేసికొని పండ్రెండులక్షలు జపించి జిల్లేడుసమిధలను బాలుగలుగువానిని హోమముచేసినను, లేక సమధుఘృతసితయుక్త పాయసమున హోమముచేసినను మనువులలో నొక్కఁడగును.

ఇట్లే లోకేశ్వరారాధ్యుఁడగు శ్రీకృష్ణుని స్వకీయహృదయారవిందమునందు నిలిపి ప్రతిదినము ధ్యానించుచు మూఁడువేలుమంత్రజపముచేసి సాయంకాలమునఁ జెప్పఁబడినవిధానమునఁ బూజించి హోమముచేసి తద్గతమానసుఁడై యారాధించిన సంసారసాగరము నుత్తరించి పరమపదము నొందును. కామరాజబీజమును దొలుతఁజేర్చి చతుర్థ్యంతముగ శ్రీకృష్ణశబ్దము నుచ్చరించి నమశ్శబ్దము నుచ్చరించిన షడక్షరమంత్రమగును. సర్వసిద్ధికరము. పదునెనిమిదక్షరమంత్రమునందు గోవిందశ్రీబీజములఁ జేర్చిన నిరువదక్షరముల మంత్రమగును. సాలగ్రామమునందును, మణియందును, యంత్రమునందును,

మండలాకారవస్తువునందును బ్రతిమలయందు నిందు దేనియం దైనను భగవంతు నావాహనముచేసి హరిపూజచేయవలయు ను. అంతియకాని కేవలభూతలమున భావించి పూజింపరాదు. ఎవ్వఁ డీరీతి నారాధించునో వాఁడు పరమపదము నందును. ఇరువదక్షరములుగలమంత్రమునకు ముని బ్రహ్మ యగును. ఛం దస్సు గాయత్రియగు. శ్రీకృష్ణుఁడు దేవత. కామబీజము తక్కి నవి పూర్వమునందువలె గ్రహింపవలయును. *ఈరీతిగా భగ వంతు నారాధించి కృతకృత్యుఁడు కావలయు. నారదమునీ! నీప్రశ్నమునకు బదులు పల్కితిని. మంత్రప్రకారము లోనగు వానిం దెల్పితిని. ఇంక నొక్కవిషయము నాలకింపుమని యి ట్లనియె.

రాధాకృష్ణసహస్రనామములు.

†మునిచంద్రా! నారదా! పూర్వజన్మవృత్తాంతమును మఱచితివా? భగవంతుఁడగు శంకరునివలన యుగళాత్మకమయి పరమపావనమగు శ్రీకృష్ణసహస్రనామస్తోత్రము నీకు లభింప లేదా? దాని నించుక స్మరింపుము. అని సనత్కుమారముని పలుకగనే ధ్యానయోగమున నారదుఁడు పూర్వజన్మచరిత్రము నెఱింగెను. చాలసేపు ధ్యాననిష్ఠనుండి సర్వవృత్తాంతమును దెలిసికొని ప్రసన్నవదనుఁడై యిట్లుపలికెను. మహాత్మా! పూర్వ

---

* ఇందనేకమంత్రములు గలవు. వానినెల్ల వ్రాయఁబూనలేదు. ప్రధాన మంత్రమును నిహితమగు తత్పూజనువ్రాసితిని. ఈవిషయమును బోధకమహా శయులు గ్రహింపవలయును. ఎనుబదియొకటవయధ్యాయమునందు ననేక మంత్రము లున్నవనియు గ్రహింపవలయును. † ఇదియు బృహన్నారద పురాణమున నెనుబదిరెండవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

జన్మవృత్తాంతమెల్ల నవగతమైనది. కాని యుగళాత్మకస్తుతి మాత్రము గోచరింపదు. అని నారదమునివర్యుఁడు చెప్పఁగా సర్వజ్ఞుఁడగు నాసనత్కుమారమునిచంద్రుఁ డిట్లు పలికెను. నారదమునీ! నీప్రాగ్జన్మమున శంకరప్రసాదలబ్ధమగు సహస్రనామస్తోత్రమును వివరించెదను. వినుము. ఇది సారస్వతకల్పము. లోపల నిరువదైదవకల్పమున నీవు కాశ్యపుఁడవై యుంటివి. పేరు నారదుఁడనియే యుండెను. ఒకానొకప్పుడు నీవు కైలాసమున కరిగి శంకరునిదర్శించి శ్రీకృష్ణయోగీశ్వరుని పరమతత్త్వమును బ్రశ్నింపఁగోరితివి. ఆపరమేశ్వరుఁడు శ్రీహరి నిత్యలీలానుస్తోత్రము నుపదేశించెను. మరల నీవు నిత్యలీలాస్తుతి నెఱింగింపుమని కోరితివి. అపరమశివుఁడు నీ కద్దాని నిట్లుపదేశించెను.

నారదా! వినుము. గోపీజనపదముచెంత వల్లభపదము నుచ్చరించి 'శరణం ప్రపద్యే' యనుమాటను జేర్పుము. ఇదొక మంత్రమగును. దీనికి సురభి ముని, ఛందస్సు గాయత్రి, వల్లవీవల్లభుఁడు దేవతయగు. 'ప్రపన్నోస్మి'యనునది వినియోగము. ఈమంత్రమును సిద్ధారిచక్రమును శోధించి పరిగ్రహింప నక్కఱలేదు. కరహృదయాదిన్యాసకల్పన మక్కఱలేదు. నిత్యలీలాప్రకాశకమగు నీచరిత్రమునే పఠింపందగును. ఇది గైకొని సాధకుఁడు మనస్సునఁ జేయఁదగుధర్మముల నెఱింగింతును. ఈ మంత్రమును గ్రహించి గురుభక్తియుక్తుఁడై మనస్సున నామహాపురుషుని ధ్యానించుచుఁ దదీయకృపనుగోరి నిజధర్మమునే యాశ్రయించి పరాత్పరునే తలంచుచు నీస్తోత్రమున సంతోషపఱుపవలయు. ప్రపన్నుల భయమును దొలఁగించు

ధర్మములనెఱుంగవలయు. ఐహికాముష్మికచింతావిధురులై సిద్ధిదాయకులగు విష్ణుభక్తుల నారాధింపవలయు. వారిని గసరుటలోనగుదుష్కార్యముల నెంతమాత్రము చేయరాదు. పూర్వకర్మము ననుసరించి యైహికాముష్మికములను దానెఱింగి యాశ్రీహరి యొసంగును. సాధకుఁడెల్లప్పుడు నిత్యలీలాస్థితుఁడగు శ్రీకృష్ణుని స్మరించుచుండవలయును. అర్చావతారమున హరిని బరిచితునిగఁ జేసికొనుచుండవలయును శరణార్థులై ప్రపన్నులగువా రితర దేవతలఁ జింతింప నక్కఱయుండదు. దేహగేహాదులయం దుదాసీనుఁడై భక్తుఁడుండవలయును. [1] గురువులఁ దిరస్కరించుట, సాధునిందయు, హరిహరులకు భేదము గలదనుటయు, వేదములదూషించుటయును, హరినామము లర్థవాదములనుటయు, పాషండాచారముల నంగీకరించుటయు మంచివిగావు. అలసునకు నాస్తికునకు హరినామోపదేశము చేయరాదు భక్తుఁడు భగవన్నామముల మఱువరాదు. వానియం దనాదరము చూపరాదు. అట్లు చేయువారిని దూరముగా వదలవలయును. ఈచెప్పినవన్నియు దారుణమహాదోషములు. హృదయకమలస్థితుఁడగు హరిని ధ్యానించి "ప్రపన్నోఽస్మి" యనవలయు. ఆశ్రీహరియే నన్ననవరతము కాపాడునని యూహింపవలయు. రాధికానాథా! మనోవాక్కర్మములచేత నీయందు రాధికయందును భక్తుఁడ నైతిని. మీరే నాకు దిక్కు. శ్రీహరిదాసులు మిత్రులు పితరులు ప్రియురాండ్రు సర్వదా స్మరింపఁదగుదురు. హరిసఖులు పంద్రెండ్రు

1 గురోరవజ్ఞాం సాధూనాం నిందాం భేదం హరేహరౌ అని మూలము.

గురు శ్రీమాదులుగలరు. రాధికకు సుశీలా ప్రభృతికాంతలు ముప్పదిరెండుసంఖ్యచేఁ బరిగణింపఁదగినవారు కలరు. సాధకుఁడు తనను వారినడుమ మనోహరాంగముగల్గినరూపయౌవనసంపన్నురాలినిగను కిశోరిగను నానాలంకారభూషితగను నానాశిల్పకలాభిజ్ఞగను, కృష్ణభోగానురూపిణిగను, తత్సేవనసుఖాహ్లాదభారమున మిక్కిలి తృప్తిగలదానినిగను చింతింపవలయును. బ్రాహ్మముహూర్తమారంభించి యర్ధరాత్రమగుదనుక నాయాకాలానుసారమున రాధామాధవుల నారాధింపవలయును. ప్రతిదినము తన్నామసాహస్రనామస్తోత్రమును బఠింపవలయును. *ప్రపన్నులకు నిష్టార్థసిద్ధికై యిది నిర్దేశింపఁబడినది. నీవెవ్వనికి దీనిం జెప్పకుము. రహస్యతత్త్వమును

శ్రీరాధామాధవసహస్రనామస్తోత్రమ్.

*శ్లో. దేవకీనందనశ్శౌరిర్వాసుదేవో బలానుజః, గదాగ్రజః కంసమోహః కంససేవకమోహనః. ౧. భిన్నార్గళో భిన్నలోహః, పితృబాహ్యః పితృస్తుతః, మాతృస్తుతశ్శివధ్యేయో యమునాజలభేదనః. ౨. వ్రజవాసీ వ్రజానందీ నందబాలో దయానిధిః, లీలాబాలః పద్మనేత్రో గోకులోత్సవ ఈశ్వరః. ౩. గోపికానందనః కృష్ణో గోపానందస్సతాం గతిః, బకప్రాణహరో విష్ణుర్బకముక్తిప్రదో హరిః. ౪. బలదోలాశయశయ శ్యామలస్సర్వసుందరః, పద్మనాభో హృషీకేశః క్రీడామనుజబాలకః. ౫. లీలావిధ్వస్తశకటో వేదమంత్రాభిషేచితః, యశోదానందనః కాంతో మునికోటినిషేవితః. ౬. నిత్యం మధువనావాసీ వైకుంఠస్సంభవః క్రతుః, రమాపతిర్యదుపతిర్మురారిర్మధుసూదనః. ౭. మాధవో మానహారీ చ శ్రీపతిర్భూధరః ప్రభుః, బృందావనమహాలీలో నందసూనుర్మహాసనః. ౮. తృణావర్తప్రాణహారీ యశోదావిస్మయప్రదః, త్రైలోక్యవక్త్రః పద్మాక్షః పద్మహస్తః ప్రియంకరః. ౯. బ్రహ్మణ్యో

బాత్రభూతుఁడవని నీకుం దెల్పితిని. నీవు తొలిజననమున శంకరు నడుగ నమ్మహాదేవుఁ డిట్లుపలికెను. మునీ! నామ

ధర్మగోప్తా చ భూపతిశ్శ్రీధరస్స్వరాట్, అజాధ్యక్షశ్శివాధ్యక్షో ధర్మాధ్యక్షో మహేశ్వరః. ౧౦. వేదాంతవేద్యో బ్రహ్మస్థః ప్రజాపతిరమోఘదృక్, గోపీకరావలంబీ చ గోపబాలకసుప్రియః. ౧౧. బాలానుయాయీ బలవాన్ శ్రీదామప్రియ ఆత్మవాన్, గోపీగృహాంగణరతిర్భద్రస్సుశ్లోకమంగళః. ౧౨. నవనీతహరో బాలో నవనీతప్రియాశనః, బాలబృందీ మర్కబృందీ చకితాక్షః పలాయితః. ౧౩. యశోదాతర్జితః కంపీ మాయారుదితశోభనః, దామోదరోఽప్రమేయాత్మా దయాళుర్భక్తవత్సలః. ౧౪. సుబద్ధోలూఖలే నమ్రశిరా గోపీకదర్థితః, వృక్షభంగీ శోకభంగీ ధనదాత్మజమోక్షణః. ౧౫. దేవర్షివచనశ్లాఘీ భక్తవాత్సల్యసాగరః, వ్రజకోలాహలకరో వ్రజానందవివర్ధనః. ౧౬. గోపాత్మా ప్రేరకస్సాక్షీ బృందావననివాసకృత్, వత్సపాలో వత్సపతిర్గోపదారకమండనః. ౧౭. బాలక్రీడో బాలరతిర్బాలకః కనకాంగదీ, పీతాంబరో హేమమాలీ మణిముక్తావిభూషణః. ౧౮. కింకిణీ కటికీసూత్రీ నూపురీ ముద్రికాన్వితః, వత్సాసురపతిధ్వంసీ బకాసురవినాశనః. ౧౯. అఘాసురవినాశీ చ వినిద్రికృతబాలకః, ఆద్య ఆత్మప్రదస్సంగీ యమునాతీరభోజనః. ౨౦. గోపాలమండలీమధ్యస్సర్వగోపాలభూషణః, కృతహస్తతలగ్రాసో వ్యంజనాశ్రితశాఖికః. ౨౧. కృతబాహుశ్శృంగయష్టిర్గుంజాలంకృతకంఠకః, మయూరపింఛమకుటో వనమాలావిభూషితః. ౨౨. గైరికాచిత్రితవపుర్నవమేఘవపుస్స్మరః, కోటికందర్పలావణ్యో లసన్మకరకుండలః. ౨౩. ఆజానుబాహుర్భగవాన్నిద్రారహితలోచనః, కోటిసాగరగంభీరః కాలకాలస్సదాశివః. ౨౪. విరించిమోహనవపుర్గోపవత్సవపుర్ధరః, బ్రహ్మాండకోటిజనకో బ్రహ్మమోహవినాశకః. ౨౫. బ్రహ్మా బ్రహ్మేడితస్స్వామీ శక్రదర్పాదినాశనః, గిరిపూజోపదేష్టా చ ధృతగోవర్ధనాచలః. ౨౬.

సాహస్రస్తోత్రము నుపదేశింతును. సావధానుఁడవై వినుము. ఈస్తుతిని పారాయణము చేయునపుడు సాధకుఁడు

పురందరేడితః పూజ్యః కామధేనుప్రపూజితః, సర్వతీర్థాభిషిక్తశ్చ గోవిందో గోపరక్షకః. ౨౭. కాళీయార్తికరః క్రూరో నాగపత్నీడితో విరాట్, ధేనుకారిః ప్రలంబారిర్వృషాసురవిమర్దనః. ౨౮. మాయాసురాత్మజధ్వంసీ కేశికంఠవిదారకః, గోపగోప్తా ధేనుగోప్తా దావాగ్నిపరిశోషకః. ౨౯. గోపకన్యావస్త్రహారీ గోపకన్యావరప్రదః, యజ్ఞపత్న్యన్నభోజీ చ మునిమానాపహారకః. ౩౦. జలేశమానమథనో నందగోపాలజీవనః, గంధర్వశాపమోక్తా చ శంఖచూడశిరోహరః. ౩౧. వంశీ వటీ వేణువాదీ గోపీచింతాపహారకః, సర్వగోప్తా సమాహ్వానస్సర్వగోపీమనోరథః. ౩౨. వ్యంగధర్మప్రవక్తా చ గోపీమండలమోహనః, రాసక్రీడారసాస్వాదీ రసికో రాధికాధవః. ౩౩. కిశోరీప్రాణనాథశ్చ వృషభానుసుతాప్రియః, సర్వగోపీజనానందీ గోపీజనవిమోహనః. ౩౪. గోపికాగీతచరితో గోపీనర్తనలాలసః, గోపీస్కంధాశ్రితకరో గోపికాచుంబనప్రియః ౩౫. గోపికామార్జితముఖో గోపీవ్యజనవీజితః, గోపికా కేశసంస్కారీ గోపికాపుష్పసంస్తరః. ౩౬. గోపికాహృదయాలంబీగోపీవహనతత్పరః, గోపికామదహారీచ గోపికాపరమార్జితః. ౩౭. గోపికాకృతసంనీలో గోపికాసంస్మృతప్రియః, గోపికావందితపదో గోపికావశవర్తనః. ౩౮. రాధాపరాజితశ్శ్రీమాన్నికుంజేసువిహారవాన్, కుంజప్రియః కుంజవాసీబృందావనవికాసనః. ౩౯. యమునాజలసిక్తాంగో యమునాసౌఖ్యదాయకః. శశిసంస్తంభనశ్శూరః కామీకామవిమోహనః. ౪౦. కామాద్యః కామనాథశ్చ కామమానభేదనః, కామదః కామరూపశ్చ కామినీకామసంచయః. ౪౧. నిత్యక్రీడో మహాలీల స్సర్వస్సర్వగతస్తథా, పరమాత్మా పరాధీశస్సర్వకారణకారణః. ౪౨. గృహీతనారదవచా హ్యక్రూరపరిచింతితః, అక్రూరవందితపదో గోపికాతోషకారకః. ౪౩. అక్రూరవాక్యసం

యమునాతీరమున నున్న మనోజ్ఞతను బృందావనమునందుఁ గల్పవృక్షము క్రిందఁ గూరుచున్నట్టియు, రాధికాయుతుఁడై

గ్రాహీ మధురావాసకారణః, అక్రూరతాపశమనో రజకాయుః ప్రణాశనః. ౪౪. మధురానందదాయీ చ కంసవస్త్రవిలుంఠనః, కంసవస్త్రపరీధానో గోపవస్త్రప్రదాయకః. ౪౫. సుదామగృహగామీ చ సుదామపరిపూజితః, తంతువాయకసంప్రీతః కుబ్జాచందనలేపనః. ౪౬. కుబ్జారూపప్రదో విజ్ఞో ముకుందో విష్టరశ్రవాః, సర్వజ్ఞో మధురాలోకీ సర్వలోకాభినందనః, ౪౭. కృపాకటాక్షదర్శీ చ దైత్యారిర్దేవపాలకః, సర్వదుఃఖప్రశమనో ధనుర్భంగీమహోత్సవః. ౪౮. కువలయాపీడహంతా చ దంతస్కంధబలాగ్రణీః కల్పరూపధరో ధీరో దివ్యవస్త్రానులేపనః. ౪౯. మల్లరూపో మహాకాలః కామరూపీ బలాన్వితః, కంసత్రాసకరో భీమో ముష్టికాంతశ్చ కంసహా. ౫౦. చాణూరఘ్నో భయహర శ్శలారిస్తోశలాంతకః, వైకుంఠవాసికం సారి స్సర్వదుష్టనిషూదనః. ౫౧. దేవదుందుభినిర్ఘోషీ పితృశోకనివారణః, యాదవేంద్రస్సతాం సాక్షీ యాదవాగ్రప్రమర్దనః. ౫౨. శౌరిశోకవినాశీ చ దేవకీతాపనాశనః, ఉగ్రసేనపరిత్రాతా ఉగ్రసేనాభిపూజితః. ౫౩. ఉగ్రసేనాభిషేకీ చ ఉగ్రసేనదయాపరః, సర్వసాత్వతసాక్షీ చ యదూనామభినందనః. ౫౪. సర్వమాధురసంసేవ్యః కరుణో భక్తబాంధవః, సర్వగోపాలధనదో గోపీగోపాలలాలసః. ౫౫. శౌరిదత్తోపవీతీ చ ఉగ్రసేనదయాకరః, గురుభక్తో బ్రహ్మచారీ నిగమాధ్యయనే రతః. ౫౬. సంకర్షణసహాధ్యాయీ సుదామసుహృదేవ చ, విద్యానిధిః కలాకోశో మృతపుత్రప్రదస్తథా. ౫౭. చక్రీ పాంచజనీ చైవ సర్వనారకిమోచనః, యమార్చితః పరో దేవో నామోచ్చారవశోఽచ్యుతః. ౫౮. కుబ్జావిలాసీ సుభగో దీనబంధు రనూపమః, అక్రూరగృహగోప్తా చ ప్రతిజ్ఞాపాలకశ్శుభః. ౫౯. జరాసంధజయీ విద్వాన్ యవనాంతో ద్విజాశ్రయః, ముచుకుందప్రియకరో జరా

నట్టియు శ్రీకృష్ణుని ధ్యానించుచుండవలయును. ఆ స్తుతియుగళనామము కల్గది. త్రికాలములయందు భక్తిశ్రద్ధలు

సంధపలాయితః. ౬౦. ద్వారకాజనకో గూఢో బ్రహ్మణ్యస్సత్యసంగరః, లీలాధరః ప్రియకరో విశ్వకర్మా యశఃప్రదః. ౬౧. రుక్మిణీప్రియసందేశో రుక్మిశోకవివర్ధనః, చైద్యశోకాలయశ్శ్రేష్ఠో దుష్టరాజన్యనాశనః. ౬౨. రుక్మివైరూప్యకరణో రుక్మిణీవచనే రతః, బలభద్రవచోగ్రాహీ ముక్తరుక్మి జనార్దనః. ౬౩. రుక్మిణీప్రాణనాథశ్చ సత్యభామాపతిస్స్వయం, భక్తపక్షీ భక్తివశ్యో హ్యక్రూరమణిదాయకః. ౬౪. శతధన్వాప్రాణహారీ ఋక్షరాజసుతాప్రియః, సత్రాజిత్తనయాకాంతో మిత్రవిందాపహారకః. ౬౫. సత్యాపతిర్లక్ష్మణాజిత్పూజ్యో భద్రాప్రియంకరః, నరకాసురఘాతీ చ లీలాకన్యాహరో జయీ. ౬౬. మురారిర్మదనేశోఽపి ధరిత్రీదుఃఖనాశనః, వైనతేయీ స్వర్గగామీ అదిత్యైకుండలప్రదః. ౬౭. ఇంద్రార్చితో రమాకాంతో వజ్రిభార్యాప్రపూజితః, పారిజాతాపహారీ చ శక్రమానాపహారకః. ౬౮. ప్రద్యుమ్నజనకస్సాంబతాతో బహుసుతో విభుః, గర్గాచార్య స్సత్యగతి ర్ధర్మాధారో ధరాధరః. ౬౯. ద్వారకామండనశ్శ్లోక్య స్సుశ్లోకో నిగమాలయః, పౌండ్రప్రాణాపహారీ చ కాశీరాజశిరోహరః. ౭౦. అవైష్ణవవిప్రదాహీ సుదక్షిణభయావహః, జరాసంధవిదారీ చ ధర్మనందనయజ్ఞకృత్. ౭౧. శిశుపాలశిరశ్ఛేదీ దంతవక్త్రవినాశన॥, విదూరథాంతకశ్శ్రీశశ్శ్రీదో ద్వివిదనాశనః. ౭౨. రుక్మిణీమానహారీ చ రుక్మిణీమానవర్ధనః, దేవర్షిశాపహర్తా చ ద్రౌపదీవాక్యపాలకః. ౭౩. దుర్వాసోభయహారీ చ పాంచాలీస్మరణాగతః, పార్థదూతః పార్థమంత్రీ పార్థదుఃఖౌఘనాశనః. ౭౪. పార్థమానాపహారీ చ పార్థజీవనదాయకః, పాంచాలీవస్త్రదాతా చ విశ్వపాలకపాలకః. ౭౫. శ్వేతాశ్వసారథి స్సత్య స్సత్యసాధ్యో భయాపహః, సత్యసంధ స్సత్యరతి స్సత్యప్రియ ఉదారధీః. ౭౬. మహాసేనజయీ చైవ శివసైన్య

గలిగి పఠించిన సకలదోషములు తొలఁగును. బృంధావనమున

వినాశనః, బాణాసురభుజచ్ఛేత్తా బాణబాహువరప్రదః. ౭౭. తార్క్ష్యమానాపహారీ చ తార్క్ష్యతేజోవివర్ధనః, రామస్వరూపధారీ చ సత్యభామాముదావహః. ౭౮. రత్నాకరజలక్రీడో వ్రజలీలాప్రదర్శకః, స్వప్రతిజ్ఞాపరిధ్వంసీ భీష్మాజ్ఞాపరిపాలకః. ౭౯. వీరాయుధహరః కాలః కాలికేశో మహాబలః, బర్బరీషశిరోహారీ బర్బరీషశిరఃప్రదః. ౮౦. ధర్మపుత్రజయీ శూరదుర్యోధనమదాంతకః, గోపికాప్రీతి నిర్బంధనిత్యక్రీడో వ్రజేశ్వరః. ౮౧. రాధాకుండరతిర్ధన్యస్సదాందోళసమాశ్రితః, సదా మధువనానందీ సదా బృందావనప్రియః. ౮౨. అశోకవనసన్నద్ధ స్సదా తిలకసంగతః, సదా గోవర్ధనరతిః సదాగోకులవల్లభః. ౮౩. భాండరీవటసంవాసీ నిత్యం వశీ వటస్థితః, నందగ్రామకృతావాసో వృషభానుగ్రహప్రియః. ౮౪. గృహీతకామినీరూపో నిత్యం రాసవిలాసకృత్, వల్లవీజనసంగోప్తా వల్లవీజనవల్లభః. ౮౫. దేవశర్మకృపాకర్తా కల్పపాదపసంస్థితః, శిలానుగంధనిలయః పాదచారీ ఘనచ్ఛవిః. ౮౬. అతసీకుసుమప్రఖ్యస్సదా లక్ష్మీకృపాకరః, త్రిపురారిప్రియకరో హ్యుగ్రధన్వాపరాజితః. ౮౭. షడ్ధురధ్వంసకర్తా చ నికుంభప్రాణహారకః, వజ్రనాభపురధ్వంసీ పౌండ్రకప్రాణహారకః. ౮౮. బహుళాశ్వప్రీతికర్తా ద్విజవర్యప్రియంకరః, శివసంకటహారీ చ వృకాసురవినాశనః. ౮౯. భృగుసత్కారకారీ చ శివసాత్త్వికతాప్రదః, గోకర్ణపూజకస్సాంబకుష్ఠవిధ్వంసకారణః. ౯౦. వేదస్తుతో వేదవేత్తా యదువంశవివర్ధనః, యదువంశవినాశీ చ ఉద్ధవోద్ధారకారకః. ౯౧. రాధా చ రాధికా చైవ ఆనందా వృషభానుజా, బృందావనేశ్వరీ పుణ్యా కృష్ణమానసహారిణీ. ౯౨. ప్రగల్భా చతురా కామా కామినీ హరిమోహినీ, లలితా మధురా మాధ్వీ కిశోరీ కనకప్రభా. ౯౩. జితచంద్రా జితమృగా జితసింహా జితద్విపా, జితరంభా జితపికా గోవిందహృదయోద్భవా. ౯౪. జితబింబా జితశుకా జితపద్మా కుమారికా, శ్రీ

రాధామాధవులున్నయట్లు భావింపవలయును. వంధ్యాత్వము

కృష్ణకర్షణా దేవీ నిత్యం యుగ్మస్వరూపిణీ. ౯౫. నిత్యం విహారిణీ కాంతా రసికా కృష్ణవల్లభా, ఆమోదినీ మోదవతీ నందనందనభూషితా. ౯౬. దివ్యాంబరా దివ్యహారా ముక్తామణివిభూషితా, కుంజప్రియా కుంజవాసా కుంజనాయకనాయికా. ౯౭. చారురూపా చారువక్త్రా చారుహేమాంగదా శుభా, శ్రీకృష్ణవేణుసంగీతా మురళీహారిణీ శివా. ౯౮. భద్రా భగవతీ శాంతా కుముదా సుందరీ ప్రియా, కృష్ణక్రీడా కృష్ణరతి శ్రీకృష్ణసహచారిణీ. ౯౯. వంశీవటప్రియస్థానా యుగ్మాయుగ్మస్వరూపిణీ, భాండీరవాసినీ శుభ్రా గోపీనాథప్రియా సఖీ. ౧౦౦. శ్రుతినిశ్శ్వసితా దివ్యా గోవిందరసదాయినీ, శ్రీకృష్ణప్రార్థనీశానా మహానందప్రదాయినీ. ౧౦౧. వైకుంఠజనసంసేవ్యా కోటిలక్ష్మీసుఖావహా, కోటికందర్పలావణ్యా రతికోటిరతిప్రదా. ౧౦౨. భక్తిగ్రాహ్యా భక్తిరూపా లావణ్యసరసీరుహా, బ్రహ్మరుద్రాదిసంసేవ్యా నిత్యం కౌతూహలాన్వితా. ౧౦౩. నిత్యలీలా నిత్యకామా నిత్యశృంగారభూషితా, నిత్యబృందావనరతా నందనందనసంయుతా. ౧౦౪. గోపికామండలీయుక్తా నిత్యం గోపాలసంగతా, గోరసక్షేపణీ శూరా సానందా నందదాయినీ. ౧౦౫. మహాలీలా ప్రకృష్టా చ నగరీ నగచారిణీ. నిత్యమాఘూర్ణితా పూర్ణా కస్తూరీతిలకాన్వితా. ౧౦౬. పద్మా శ్యామా మృగాక్షీ చ సిద్ధిరూపా రసావహా, కోటిచంద్రాననా గౌరీ కోటికోకిలసుస్వరా. ౧౦౭. శీలసౌందర్య నిలయా నందనందనలాలితా, అశోకవనసంవాసా భాండీరవనసంగతా. ౧౦౮.

కల్పద్రుమలతావిష్టా కృష్ణా విశ్వా హరిప్రియా, అజాగమ్యా భావగమ్యా గోవర్ధనకృతాలయా. ౧౦౯. యమునాతీరనిలయా శశ్వద్గోవిందజల్పినీ, శశ్వన్మానవతీ స్నిగ్ధా శ్రీకృష్ణపరివందితా. ౧౧౦. కృష్ణస్తుతా కృష్ణవ్రతా శ్రీకృష్ణహృదయాలయా, దేవద్రుమఫలా సేవ్యాబృందావనరసాలయా. ౧౧౧. కోటితీర్థమయీ సత్యా కోటితీర్థఫలప్రదా, కోటియోగసుదుష్ప్రాప్యా

నివర్తించును. దారిద్ర్యదోషము దూరమగును. రోగములు తొలఁగి యారోగ్యముకల్గును. శత్రుభీతియుండదు. రాధా-

---

కోటియజ్ఞదురాశ్రయా. ౧౧౨. మనసా శశిలేఖా చ శ్రీకోటిసుభగాఽనఘా, కోటిముక్తసుఖా సౌమ్యా లక్ష్మీకోటివినాశినీ. ౧౧౩. తిలోత్తమా త్రికాలస్థా త్రికాలజ్ఞా హ్యధీశ్వరీ, త్రివేదజ్ఞా త్రిలోకజ్ఞా తురీయాంతనివాసినీ. ౧౧౪. దుర్గారాధ్యా రమారాధ్యా విశ్వారాధ్యా చిదాత్మికా, దేవారాధ్యా పరారాధ్యా బ్రహ్మారాధ్యా పరాత్మికా. ౧౧౫. శివారాధ్యా ప్రేమసాధ్యా భక్తారాధ్యా రసాత్మికా, కృష్ణప్రాణార్పిణీ భామా శుద్ధప్రేమవిలాసినీ. ౧౧౬. కృష్ణారాధ్యా భక్తిసాధ్యా భక్తబృందనిషేవితా, విశ్వాధారా కృపాధారా జీవధారాతినాయికా. ౧౧౭. శుద్ధప్రేమమయీ లజ్జా నిత్యసిద్ధా శిరోమణిః, దివ్యరూపా దివ్యభోగా దివ్యవేషా ముదాన్వితా. ౧౧౮. దివ్యాంగనాబృందసారా నిత్యనూతనయౌవనా, పరబ్రహ్మావృతా ధ్యేయా మహారూపా మహోజ్జ్వలా. ౧౧౯. కోటిసూర్యప్రభా కోటిచంద్రబింబాధికచ్ఛవిః, కోమలామృతవాగాద్యా వేదాద్యా వేదదుర్లభా. ౧౨౦. కృష్ణాసక్తా కృష్ణభక్తా చంద్రావళినిషేవితా, కలాషోడశసంపూర్ణా కృష్ణదేహార్ధధారిణీ. ౧౨౧. కృష్ణబుద్ధిః కృష్ణసారా కృష్ణరూపవిహారిణీ, కృష్ణకాంతా కృష్ణధనా కృష్ణమోహనకారిణీ. ౧౨౨. కృష్ణదృష్టిః కృష్ణగోత్రీ కృష్ణదేవీ కులోద్వహా, సర్వభూతస్థితావాత్మా సర్వలోకనమస్కృతా. ౧౨౩. కృష్ణదాత్రీ ప్రేమధాత్రీ స్వర్ణధాత్రీ మనోరమా, నగధాత్రీ యశోధాత్రీ మహాదేవీ శుభంకరీ. ౧౨౪. శ్రీశేషదేవజననీ అవతారగణప్రసూః, ఉత్పలాంకారవిందాంకా ప్రసాదాంకా ద్వితీయకా. ౧౨౫. రథాంకా కుంజరాంకా చ కుండలాంకపదస్థితా, ఛత్రాంకా విద్యుదంకా చ పుష్పమాలాంకితాపి చ. ౧౨౬. దండాంకా ముకుటాంకా చ పూర్ణచంద్రా శుకాంకితా, కృష్ణాన్నాహారపాకా చ బృందాకుంజవిహారిణీ. ౧౨౭. కృష్ణప్రబో-

మాధవభక్తి దినదినాభివృద్ధినొందును. మహామేధగలిగి భగవంతుఁడగు శ్రీకృష్ణునకు నమస్కారములు. శ్రీహరి రాధాసం

ధనకరీ కృష్ణశేషాన్నభోజినీ, పద్మకేసరమధ్యస్థా సంగీతాగమవేదినీ. ౧౨౮. కోటికల్పాంతభ్రూభంగా అప్రాప్తప్రళయాచ్యుతా, సర్వసత్త్వనిధిః పద్మశంఖాదినిధిసేవితా. ౧౨౯. అణిమాదిగుణైశ్వర్యా దేవబృందవిమోహినీ, సర్వానందప్రదా సర్వా సువర్ణలతికాకృతిః. ౧౩౦. కృష్ణాభిసారసంకేతా మాలినీ నృత్యపండితా, గోపీసింధుసకాశాహ్వా గోపమండలశోభినీ. ౧౩౧. శ్రీకృష్ణప్రీతిదా భీతా ప్రత్యంగపులకాంచితా, శ్రీకృష్ణాలింగనరతా గోవిందవిరహాక్షమా. ౧౩౨. అనంతగుణసంపన్నా కృష్ణకీర్తనలాలసా, బీజత్రయమయీ మూర్తిః కృష్ణానుగ్రహవాంఛితా. ౧౩౩. విమలాదినిషేవ్యా చ లలితాద్యర్చితా సతీ, పద్మబృందస్థితా హృష్టా త్రిపురాపరిసేవితా. ౧౩౪. బృందావత్యర్చితా శ్రద్ధా దుర్జ్ఞేయా భక్తవల్లభా, దుర్లభా సాంద్రసౌఖ్యాత్మా శ్రేయోహేతుస్సుభోగదా. ౧౩౫. సారంగా శారదా బోధా సద్బృందావనచారిణీ, బ్రహ్మానందా చిదానందా ధ్యానానందార్ధమాత్రికా. ౧౩౬. గంధర్వా సురతజ్ఞా చ గోవిందప్రాణసంగమా, కృష్ణాంగభూషణా రత్నభూషణా స్వర్ణభూషితా. ౧౩౭. శ్రీకృష్ణహృదయావాసముక్తాకనకనాసికా, సద్రత్నకంకణయుతా శ్రీమన్నీలగిరిస్థితా. ౧౩౮. స్వర్ణనూపురసంపన్నా స్వర్ణకింకిణిమండితా, అశేషరాసకుతుకా రంభోరూస్తనుమధ్యమా. ౧౩౯. పరాకృతిః పరానందా పరస్వర్గవిహారిణీ, ప్రసూనకబరీ చిత్రా మహాసిందూరసుందరీ. ౧౪౦. కైశోరవయసా బాలా ప్రమదాకులశేఖరా, కృష్ణాధరసుధాస్వాదా శ్యామప్రేమవినోదినీ. ౧౪౧. శిఖిపిచ్ఛలసచ్చూడా స్వర్ణచంపకభూషితా, కుంకుమాలక్తకస్తూరీమండితా చాపరాజితా. ౧౪౨. హేమహారాన్వితా పుష్పాహారాఢ్యా రసవత్యపి, మాధుర్యమధురా పద్మా పద్మహస్తా సువిశ్రుతా. ౧౪౩. భ్రూభంగాభంగకోదండకటాక్షశరసంధినీ, శేషదేవా

గక్షీరవారాశియందు సంతతము విహరించుచుండును. రాధాదేవి జగత్కర్త్రి. జగత్పాలనమున నాదృతిగలది. ప్రళయము

శిరస్థాచ నిత్యస్థలవిహారిణీ. ౧౮౪. కారుణ్యజలమధ్యస్థా నిత్యమత్తాధిరోహిణి, అష్టభాషవతీ చాష్టనాయికాలక్షణాన్వితా. ౧౮౫. సునీతిజ్ఞా శ్రుతిజ్ఞా చ సర్వజ్ఞా దుఃఖహారిణీ, రజోగుణేశ్వరీ చైవ జరచ్చంద్రనిభాననా. ౧౮౬. కేతకీకుసుమాభాసా సదా సింధువనస్థితా, హేమపుష్పాధికకరా పంచశక్తిమయీ హితా: ౧౮౭. స్తనకుంభీ నరాఢ్యా చ క్షీణాపుణ్యాయశస్వినీ, వైరాజసూయజననీ శ్రీశా భువనమోహినీ. ౧౮౮. మహాశోభా మహామాయా మహాకాంతిర్మహాస్మృతిః, మహామోహా మహావిద్యా మహాకీర్తిర్మహారతిః. ౧౮౯. మహాధైర్యా మహావీర్యా మహాశక్తిర్మహాద్యుతిః, మహాగౌరీ మహాసంపన్మహాభోగవిలాసినీ. ౧౯౦. సమయాభక్తిదాశోకా వాత్సల్యరసదాయినీ, సుహృద్భక్తిప్రదా స్వచ్ఛా మాధుర్యరసవర్షిణీ. ౧౯౧. భావభక్తిప్రదా శుద్ధప్రేమభక్తివిధాయినీ, గోపరామాభిరామా చ క్రీడారామా పరేశ్వరీ. ౧౯౨. నిత్యరామా చాత్మరామా కృష్ణా రామా రమేశ్వరీ, ఏకానేకజగద్వ్యాప్తా విశ్వలీలాప్రకాశినీ. ౧౯౩. సరస్వతీశా దుర్గేశా జగదీశా జగద్విధిః, విష్ణువంశనివాసా చ విష్ణువంశసముద్భవా. ౧౯౪. విష్ణువంశస్తుతా కర్త్రీ) విష్ణువంశావనీ సదా, ఆరామస్థా వనస్థా చ సూర్యపుత్ర్యవగాహినీ. ౧౯౫. ప్రీతిస్థా నిత్యమంత్రస్థా గోలోకస్థా విభూతిదా, స్వానుభూతిస్థితా వ్యక్తా సర్వలోకనివాసినీ. ౧౯౬. అమృతాహ్యద్భుతా శ్రీమన్నారాయణసమీడితా, అక్షరాపిచకూటస్థా మహాపురుషసంభవా. ౧౯౭. ఔదార్యభావసాధ్యాచ స్థూలసూక్ష్మాతిరూపిణీ, శిరీషపుష్పమృదులా గాంగేయముకురప్రభా. ౧౯౮. నీలోత్పలజితాక్షీ చ సద్రత్నకబరాన్వితా, ప్రేమపర్యంకనిలయా తేజోమండలమధ్యగా. ౧౯౯. కృష్ణాంగగోపనాఽభేదా లీలావరణనాయికా, సుధాసింధుసముల్లాసా మృతాస్యందవిధాయినీ. ౧౬౦.

చేయును. బ్రహ్మాండేశ్వరి సర్వజగత్తులనుక్షణమాత్రమునునిర్మిం చును. ఆజగజ్జననీనామసాహస్రమును నారదా! నీకుఁ దెల్పితిని.

కృష్ణచిత్తా రాసచిత్తా ప్రేమచిత్తా హరిప్రియా, అచింత్యగుణగ్రామా కృష్ణా లీలామలాపహా. ౧౬౧. రాససింధుశశాంకా చ రాసమండలమండినీ, నత వ్రతా సింహరీచ్ఛాసుమూర్తిస్సురవందితా. ౧౬౨. గోపీచూడామణిర్గోపీగణేడ్యా విరజాధికా, గోపప్రేష్ఠా గోపకన్యా గోపనారీ సుగోపికా. ౧౬౩. గోప ధామా సుదామాంబా గోపాలీ గోపమోహినీ, గోపభూషా కృష్ణభూషా శ్రీబృందావనచంద్రికా ౧౬౪. వీణాదిఘోషనిరతా రాసోత్సవవికాసినీ, కృష్ణచేష్టాపరిజ్ఞాతా కోటికందర్పమోహినీ. ౧౬౫. శ్రీకృష్ణగుణనానాఢ్యా దేవసుందరిమోహినీ, కృష్ణచంద్రమనోజ్ఞా చ కృష్ణదేవసహోదరీ. ౧౬౬. కృష్ణాభిలాషిణీ కృష్ణప్రేమానుగ్రహవాంఛితా, క్షేమా చ మధురాలాపా భ్రువోమాయా సుభద్రికా. ౧౬౭. ప్రకృతిః పరమానందా నీపద్రుమతల స్థితా, కృపాకటాక్షా బింబోష్ఠీ రంభా చారునితంబినీ. ౧౬౮. స్మరకేళి నిధానా చ గండతాటంకమండితా, హేమాద్రికాంతిరుచిరా ప్రేమసౌందర్య మదమంధరా. ౧౬౯. కృష్ణచింతా ప్రేమచింతా రతిచింతా చ కృష్ణదా, రాసచింతా భావచింతా శుద్ధచింతా మహారసా. ౧౭౦. కృష్ణా దృష్టిత్రుటి యుగా దృష్టిపక్ష్మవినిందినీ, కందర్పజననీ ముఖ్యా వైకుంఠగతిదాయినీ. ౧౭౧. రాసభావా ప్రియాశ్లిష్టా ప్రేష్ఠా ప్రథమనాయికా, శుద్ధా సుధాదే హినీ చ శ్రీరామా రసమంజరీ. ౧౭౨. సుప్రభా వాశుభాచారా స్వర్ణదీ నర్మ దాంబికా, గోమతీ చంద్రభాగేడ్యా సరయూస్తామ్రపర్ణిభూః. ౧౭౩. నిష్కళంకచరిత్రా చ నిర్గుణా చ నిరంజనా.

ఏతన్నామసహస్రం తు యుగ్మరూపస్య నారద, పఠనీయం ప్రయ త్నేన బృందావనరసావహే. మహాపాపప్రశమనం వంధ్యాత్వవినివర్తకం. దారిద్ర్యశమనం రోగనాశనం కామదం మహత్, పాపాపహం వైరిహరం

భుక్తిముక్తులు రెండును దీనఁగల్గును. సర్వకామప్రదమని తలంచియే లోకుల కుపకారమగునని నీ కుపదేశించితిని దీనిని వినఁ గోరితివి. వింటివి. ఇఁక నేమి వినఁగోరెదవో తెల్పుము. అని సనత్కుమారుం డడుగ నారదముని యిట్లు ప్రశ్నించెను.

మహాత్మా! తంత్ర ప్రతిపాదితములగుమంత్రోపాసనవిధుల నుపదేశించితివి. అందును శ్రీకృష్ణమంత్రవైభవము కడుంగడుం బ్రశంసార్హము. అందు రాధిక సర్వదేవతాదిపూజ్యయని తెల్పితివి. మూలప్రకృతియనియేకదా దానిసారము. ఆజగజ్జననియంశావతారము లగుదేవతాబృందములచరిత్రము మంత్రములు వానివిధులు తెలుపుము. తంత్రరహస్యములందుండును. వానిని వినఁ గోరికకలదు శక్తితంత్రము లనేకములుగలవు. అన్నియు శంకరోక్తములే. వానిసారమును గ్రహించి నాకు నుపదేశింపుము. అని నారదముని ప్రశ్నింపఁగా సనత్కుమారుఁడు రాధాపాదారవిందములను మనస్సున భక్తిపూర్వకముగ స్మరించి యిట్లు పలికెను.

రాధామాధవభక్తిదం. నమస్తస్మై భగవతే కృష్ణాయాకుంఠమేధసే. రాధాసంగసుధాసింధో నమో నిత్యవిహారిణే. రాధాదేవీ జగత్కర్త్రీ జగత్పాలనతత్పరా, జగల్లయ విధాత్రీ చ సర్వేశీ సర్వసూతికా. తస్యా నామసహస్రం వై మయా ప్రోక్తం మునీశ్వర, భుక్తిముక్తిప్రదం దివ్యం కిం భూయశ్శ్రోతుమిచ్ఛసి.

రాధాకృష్ణసహస్రనామస్తోత్రం సంపూర్ణమ్.

పంచప్రకృతిమంత్రపూజావివరణము.

* నారదా! వినుము. రాధాంశభూత దేవతారాధనమును వచింతును. అది పరమాశ్చర్యము. మంత్రసాధనపూర్వకముగ వాని నెఱుంగందగును. శ్రీకృష్ణార్ధాంగసముద్భూత రాధయని తెలిపితినిగదా. గోలోకాధినాథయగు నాదేవి కృష్ణసహాయిని యని నమ్ముము. తేజోమండలమునడుమ నుండును. దృశ్యాదృశ్యస్వరూపిణి యనందగు. ఒకానొక కాలమందా దేవింగూడి శ్రీకృష్ణుం డుండెను. అతని వామభాగమునుండి నారాయణుం డుదయించెను. రాధికాదేవి వామాంగమునుండి మహాలక్ష్మి యుదయించెను. అంత శ్రీకృష్ణుం డామహాలక్ష్మిని నారాయణున కొసంగి వైకుంఠమున నిలిపెను. లోకపాలనము చేయుచుండం దగునని పల్కెను. పిదప గోలోకనాథుని లోమములవివరములనుండి లెక్కపెట్ట శక్యముకాని గోపాలకులు పుట్టిరి. వారెల్లం గృష్ణునితో సరిపోలువయస్సుకలవారు. ప్రాణమిత్రులు. వారెల్ల నాకృష్ణునకు భక్తులగుపార్షదులైరి. రాధాంగలోమకూపములనుండి గోపకన్య లుదయించిరి. వారెల్ల రాధాతుల్యవయస్స్ఫురితలు. రాధకు దాసికలయిరి.

తటాలున శ్రీకృష్ణశరీరమునుండి దుర్గ యావిర్భవించెను. విష్ణుమాయయని సనాతనియని యామె విఖ్యాతిం గాంచెను. దేవీనికాయమునకు బీజరూపిణి, మూలప్రకృతి, ఈశ్వరియు నగు. ఆమె తేజస్స్వరూపురాలు, పరిపూర్ణురాలు, త్రిగుణాత్మిక, వేయిబాహువు లామెకుండెను. నానావిధశస్త్రవిభూషి

* ఈవిషయము బృహన్నారదపురాణమున నెనుబదిమూడవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

తములై యవియుండెను. మూఁడుకన్నులాదేవికిం గలవు. ప్రపంచ సంసార వృక్షబీజస్వరూపురాలామెయే. శాశ్వతముగానుండు దేవత. ఆమెయుదయింపఁగనే రత్నసింహాసనమొసంగి హరి గౌరవించెను. ఆతరుణముననే శ్రీహరి నాభికమలమునుండి సస్త్రీకుఁడై చతుర్ముఖములు వెలయఁగా జ్ఞానవంతులలో శ్రేష్ఠుఁడై యోంకారము నుచ్చరించుచుఁగమండలువు ధరించి తపోనిరతి యలర బ్రహ్మ యావిర్భవించెను. ఆతఁడు సావిత్రియనఁబడు భార్యతోడ శ్రీహరిని వేదవాక్కుల సన్నుతించి హరి యానతింగొని తదాదిష్టరత్నపీఠమునఁ గూరుచుండెను.

అంత నాశ్రీకృష్ణుఁడు రెండురూపములుగా నయ్యెను. వామార్ధాంగము మహాదేవుఁడు. దక్షార్ధాంగము గోపికాపతి యయ్యెను. మహాదేవునకుఁ బంచవక్త్రములు త్రినేత్రము లొప్పారును. కృష్ణు నభినుతించి హరిపురోభాగమునఁ గూరుచుండెను. శ్రీకృష్ణుఁ డప్పుడు చతుర్ముఖుంగని నీవు సృష్టిచేయుచుండుమనియె. సత్యలోకము నీకు నివాసము కాఁగలదు. అందుండి నన్ను స్మరించుచుండుము. పొమ్మని యానతిచ్చెను. నలువయు హరి యాజ్ఞంగొని నమస్కరించి భార్యంగూడి యరిగి సృష్టిచేయుచుండెను. నారదా! నాప్రభృతుల మా బ్రహ్మదేవుని మానసపుత్త్రులము. మరల మహాదేవుని గని హరి శంకరా! విశ్వేశ్వరా! ఈదుర్గను గ్రహింపుము. శివలోకమునఁ దపోనిరతి నుండుము. సృష్ట్యంతకాలమున దానిని సంహరింపుము. అనుటయు శంకరుఁడు శ్రీహరికి నమస్కరించి శివలోకమునకుఁ బోయెను. మఱి కొంతకాలమున కాహరిముఖమునుండి సరస్వతి యావిర్భవించెను. వీణాపుస్తకములఁ దాల్చియుండెను.

మానదా! శారదా! వైకుంఠమున కరుగుము. లక్ష్మీసమీపమున నుండుము. నాలుగు బాహువులుగల నారాయణు నాశ్రయింపుము. అని శ్రీకృష్ణుఁ డాజ్ఞాపింప నామె నమస్కరించి నారాయణునిచెంత కరిగెను.

ఈరీతిగా రాధాదేవి యైదురూపములుగా మాఱి సృష్టి కారణభూతురా లయ్యెను. వీరు పంచప్రకృతు లనఁబడుదురు. వీరినారాధించుమార్గమును వచించెద మంత్రధ్యానార్చనాదికము ప్రతిపాదించెదను. దాన లోకులకు మంత్రసిద్ధియగు. దానవారు కృతార్థులగుదురు. మంత్ర ముపదేశార్హ మగు. అందుఁ దొలిదేవతామంత్రమునకు ఋషిసుతపుఁడు. గాయత్రి ఛందస్సు. రాధికయే దేవత ప్రణవము బీజము. స్వాహాయనునది శక్తి. షడక్షరములచే షడంగన్యాసము చేయవలయును. అవి బిందుపూర్వకములుగా నుండవలయును శ్రీకృష్ణభామిని యగు రాధికను హృదయకమలమున ధ్యానింపవలయును.

"శ్వేతచంపకవర్ణాభాం కోటిచంద్రసమప్రభాం,
శరత్పార్వణచంద్రాస్యాం నీలేందీవరలోచనామ్.
సుశ్రోణీం సునితంబాం చ పక్వబింబాధరాంబరామ్,
ముక్తాకుందాభదశనాం వహ్నిశుద్ధాంశుకాన్వితామ్.
రత్నకేయూరవలయహారకుండలశోభితామ్,
గోపీభిస్సుప్రియాభిశ్చ సేవితాం శ్వేతచామరైః.
రాసమండలమధ్యస్థాం రత్నసింహాసనస్థితాం,
ధ్యాత్వా పుష్పాంజలిం క్షిప్త్వా పూజయే దుపచారకైః."

పుష్పాంజలిపూర్వకముగాఁ బూజింపవలయును. మూలమంత్రము నాలులక్షలు జపింపవలయును. దానిదశాంశము

తిలలచే హోమముచేయవలయును. నేతిలో నాతిలలను దడిపియే హోమముచేయందగునని శాస్త్రమర్యాద. ఆవరణ పూజ యంగదేవతాసహితముగ నొనరింపవలయును. షట్కోణములయందు షడంగదేవతలను బూజింపందగు. తద్బాహ్యమునఁ గలయష్టదళములయందు మాలావతి, మాధవి, రత్నమాల, సుశీలిక, శశికళ, పారిజాత, పద్మావతి, సుందరి యను దేవతల నావాహనముచేసి పూజింపవలయును. ప్రాగాద్యష్టదిక్కులయందు వీరిని వరుసఁగా నారాధింపవలయును. దళములయం దిట్లుపూజించి దిక్పాలకులనింద్రాదులను గ్రమముతప్పక యుండ నావాహనముచేసి పూజింపందగు. వారియాయుధముల కట్లే యారాధనము సాగింపవలయు.

> రాధా కృష్ణప్రియా రాసేశ్వరీ గోపీగణాధిపా,
> నిర్గుణా కృష్ణపూజ్యా చ మూలప్రకృతి రీశ్వరీ.
> సర్వేశ్వరీ సర్వపూజ్యా వై రాజజననీ తథా,
> పూర్వాద్యాశాసు రక్షంతు పాతుం మాం సర్వతస్సదా.
> త్వం దేవి జగతాం మాతా విష్ణుమాయా సనాతనీ,
> కృష్ణమాయాదిదేవీచ కృష్ణప్రాణాధికే శుభే.
> కృష్ణభక్తిప్రదే రాధే నమస్తే మంగళప్రదే,
> ఇతి సంప్రార్థ్య సర్వేశీం స్తుత్వా హృది విసర్జయేత్.

పూజాంతమున నీరీతిగా నాజగదంబను ధ్యానించి హృదయమున విసర్జనము చేసికొనవలయును. ఈప్రకార మే మానవుఁడు రాధికను నిత్యము సర్వప్రపంచమున కాదిభూతురాలని, సర్వమంగళయని, తలంచి పూజాదికమున సంతోషపెట్టునో యాసాధకుఁ డీలోకమున నెల్లభోగముల ననుభవించి

యంతమున గోలోకము నొందును. *నారదా! యిట్లే తక్కిన నల్వురకుఁ బూజ విధింపఁబడినది. వారినిగూడ నారాధింప వలయును. సాంగపూజ యగును.

రాధిక సాగరమును శాప మొసంగుట.

† మోహినియును నారీమణివసువువలన ననేకధర్మముల నెఱింగి ప్రసంగవశమున నిట్లు ప్రశ్నించెను. సాగరములలో నీప్రాక్సాగరము క్షారోదకముగలదికదా. ఏల యిట్లయ్యెను. గురువవగు నీ వీప్రశ్నమునకు బదులుచెప్పి నాసంశయమును దొలఁగింపుమా యని వేఁడెను. వసు విట్లు బదులుచెప్పఁ బూనెను. మోహినీదేవీ! సాగరజలము లిట్లగుటకుం గలహే తువును వివరించెద. ఆకర్ణింపుము. సృష్టికాలముననే సాగర ములు సప్తసంఖ్యాకములుగా విభజింపఁబడెను అవియన్నియు మూలప్రకృతియగు రాధికాగర్భసంభూతము లని యెఱుం గుము. అవి వేలువేలురూపములు కలవగును.

ఒకానొక కాలమునందు రాధికాపతి సభార్యుఁడై బృందావనమున నుండెను. గోపకులు గోపికలు సేవించు చుండిరి. రాసమండలాంతరమునందు రత్నమంటపమునందు సువేషముగల రాధికయుఁ దానును గూరుచుండి సంతోష రసము ననుభవించుచుండెను. సప్తసాగరములు బాలకరూప ముల మాతృస్తన్యమును గోరి యరుదెంచిరి వారు క్షుధా

* తక్కిన దేవతాచతుష్టయమునకుఁ బూజావిధానము కలదు. ప్రకృతమున కది సంగతముకాదని వదలితిని. † బృహన్నారదపురాణో త్తరఖండమున నేఁబదియెనిమిదవయధ్యాయమునుండి యీకథ సంగృహీతము. ఇది మోహినికి వసువునకు జరిగినసంవాదమని గ్రహింపఁదగు.

ర్తులుగాన రాసమండలమును జొచ్చిరి. స్తన్యపానాతురతను గనఁబఱచిరి. ద్వారముననున్నవా రిది మీరరుగ సమయము కాదని వారించిరి. ఆబాలకులు క్షుధార్తులగుట నిలువక, లోపలి కరిగిరి. తల్లికడ కరుగు బాలకుల వలదనుట. ధర్మము కాదని గోపిక లడ్డుపెట్టక యూరకయుండిరి. బాలకులగుటను, ఆకొన్నవారగుటను, మాతల్లి యెక్కడనున్నదని విలపింప సాగిరి. తల్లి రమ్మని పిలుచుటయుఁ గొడుకు లరుగుటయు నలవాటుగ నుండెను. ఆవాడుకచొప్పున నీవల నిలుచుండి యందఱు మొఱ్ఱవెట్టుచుండఁ గొండికవాఁడు కక్కసించి రాసమండపాభ్యంతరమును జొచ్చెను. మూఁఢుడై భర్తకు శృంగారభంగముగావించె నన్నకోపమున మనస్సు కలవిల పాటొందఁగా బాలకా! నీవు భూలోకమునకరుగుము. త్వరగాఁ బొమ్ము. మాదంపతులకు విలాసభంగకరుఁడవైతివి. కాన నీశాపము ననుభవింపుము. తక్కినవారుకూడ భూలోకమున నొక్కచోటనుండకయాయాయితావుల(వేఱువేఱుగా)నుండు రుగాక. ఆశాపము నాలకించి భీతులై మఱింత గట్టిగా నేడ్చిరి. మాతృవియోగము నెడఁబాయఁజాలమని పలికిరి. ప్రణతార్తి హారుఁడు గావున శ్రీకృష్ణుఁడు సుప్రసన్నుఁడయ్యెను. పుత్త్రకులారా! భయంపడకుఁడు. శాపము మాతృదత్తము. దాని నను భవింపక తప్పదు. మీరు మానవలోకమున నుండుఁడు. మీ చెంత నే నుందును. మీరు జలరూపముల వేఱువేఱనుందురు. అందు నీకనిష్ఠుఁడు ఘోరతనొందఁగలఁడు. మీకెల్ల నడుమ నుండును. అని వారిదుఃఖమునాపి వదలెను. వారితాపమాపు టకే సాగరతీరములఁ దా వసించెను. శృంగారమందిరము నే

కుమారుఁడు ప్రవేశించెనో యాతఁడే క్షార జలాకృతినొందెను. తక్కినవారు ద్రవరూపములనుమాత్రమే ధరించువారైరి. క్షీరసాగరాదులని వారు ప్రఖ్యాతులైరి. వేలువేలుతావుల వారుండిరి. అని వసువుపలికి యామె శంకఁదీర్చెను.

భగవన్మహిమము.

ఆమాట లాలకించి మోహినీదేవి! గురువర్యా! జగన్నాథునిపత్ని యగునారాధ యెవ్వతుక? ఆమెస్తుతిని వినఁగోరెదను. ఆకౌతూహలమును సార్థకముచేయుము. రాధామాధవులవర్ణనము పురాణములయందు రహస్యముగదా. సర్వజ్ఞుఁడవుగాన నీవు తత్త్వము నెఱుంగుదువు. అన వసు విట్లు పలికెను. కోమలీ! నామనస్సు భగవంతునియందు మిక్కిలి లీనమయియున్నది. దానికి సంతోషము గలిగింపఁబూనినట్లు ప్రశ్నము గావించితివి. పరమానంద మొందితిని. వినుము. అది రహస్యాతిరహస్యము. బ్రహ్మైకత్వవిధాయకము. కావున నెల్లరకుఁ దెలుపరాదు. * ప్రకృతిపురుషులకు నియంతయై విధికి విధియై సంహర్తకు సంహర్తయై యలరు భగవంతునకు నమస్కారము లాచరించెదను. ఇఁక వినుము. శ్రీకృష్ణుఁడే సర్వావతారముల నవలంబించును. స్త్రీరూపమునఁగూడ నవతరించును. సగుణుఁడని నిర్గుణుఁడని విఖ్యాతినొందును † ఆభగవంతుఁడే వస్తుగుణముల ననుసరించి రాముఁడని కృష్ణుఁడని పిలువఁబడును. లోక

---

* ప్రకృతేః పురుషస్యాపి నియంతారం విధేర్విధిం, సంహర్తారం చ సంహర్తు ర్భగవంతం నతోఽస్మ్యహం. అని మూలము. † స ఏవ రామశ్చ కృష్ణశ్చ వస్తుతో గుణతః పృథక్, సర్వే ప్రాకృతికా లోకా గోలోకో నిర్గుణస్స్వయం. అని మూలము.

ములన్నియుఁ బ్రకృతిమయములు గోలోకనుమాత్రమునిర్గుణము. అనఁగాఁ బ్రకృత్యతీతము. గోవులనఁగా భగవంతునంశములని వేదవేత్తలు నిరూపించిరి. * బ్రహ్మావిష్ణుమహేశ్వరులు ప్రకృతివికారులు గుణనిర్మితులు. ఆభగవంతుని తేజస్సు నిర్గుణమని గుణాత్మకమని నిర్ణయింపఁబడినది. గుణములుకూడఁ దదంశములేయగు. సర్వజీవులు వ్యాకృతరూపులు. రజస్సత్వతమోగుణములు వ్యాకృతోత్పాదకములు. అవ్యాకృతుఁడగుపురుషునిగుణములు విజ్ఞాపకములు, దేహాభూతములునగు. ఆభగవచ్ఛక్తియే ప్రకృతియనంబడును. కార్యకారణరూపిణిని బ్రధానప్రకృతినిగా నిరూపింతురు నిర్గుణుఁడగుపురుషుని సనాతనుని సాక్షిగా వర్ణింతురు. పురుషుఁడా ప్రకృతిని వీర్యవతినిగాఁ జేయును. పిదప గుణములు వెలువడును మహత్తత్వమత్తతిగనఁబడును. వానినుండియే యని నమ్మును. పురుషుఁడనఁబడువానియిచ్ఛచేతనే దానినుండి యహంకార ముదయించెను. అది ద్రవ్య, జ్ఞాన, క్రియాత్మకమై ముత్త్రివిధములుగ నుండును. అహంకారమే వైకారికమని, తైజసమని, తామసమని మూఁడు పేరులుగఁ బిలువఁబడును. దేవతలు వైకారికాత్ము లనఁబడుదురు దిగ్వాతార్కప్రచేతోఽశ్విబ్రహ్మేంద్రోపేంద్రమిత్రజలములని దశవిధములుగ వారు పిలువఁబడుదురు. ఇంద్రియములు తైజసము లనఁబడు. అవి జ్ఞానేంద్రియములని కర్మేంద్రియములని రెండువిధములు. చెవులు, చర్మము, నాసికయు, నాలుకయు, నేత్రములను నీయైదును జ్ఞానేంద్రియములు.

---

* బ్రహ్మ విష్ణు శివాద్యాస్తు ప్రాకృతా గుణనిర్మితాః. అని మూలము.

వాక్కు, బాహువులు, పురుషాంగము, పాదములు, పాయువు ననునివి కర్మేంద్రియములు. తామసమునుండి శబ్దము గలిగెను. దానినుండి యాకాశము, దానినుండి స్పర్శము, దాన వాయువు, పిదప రూపము, మఱి తేజస్సు కలిగెను. దానినుండి రసము, దాన నాపస్సులు, వానినుండి గంధము, దాన భూమియుఁ దోఁచెను. చరాచరస్థితి భూమివలననే సాగుచున్నది. ఆకాశాదితత్త్వములయందు నేకద్విత్రిచతుర్గుణములు, భూమియందుఁ బంచగుణములు కలవని చెప్పఁబడినవి. కావుననే భూమియం దీవిశేషముకలదని యెఱుంగవలయు. కాలమాయాంశలింగములనుండి యచేతనమగునండము కలిగెను దానియందుఁ జేతనము ప్రవేశించెను. ఆయండమునుండి విరాట్టుదయించెను. జలాంతరమున నాతఁడు శయనించెను ముఖాద్యవయవములు వచనాదుల కుపయుక్తములుగాఁ దోఁచెను. ఆ మహాత్ముని నాభియందే పద్మము కలిగెను. సహస్రార్కసమాన ప్రకాశముకలది యది యనివిఖ్యాతికలదు. ఆపద్మమునుండియే స్వాయంభువు కలిగెను. లోకముల కతఁడు ప్రపితామహుఁడు. విరాట్టువు దయఁగోరి తీవ్రతపస్సానరించి యాస్వాయంభువు తదనుమతినొంది లోకములను లోకపాలకులను గల్పించెను. పదునాలుగులోకములు నూర్ధ్వాధోభాగముల నాతనినుండియే కలిగెను. ఇన్నిలోకములు కలిగిన యాకృతి బ్రహ్మాండమనఁబడును. అందు స్థావరజంగమాత్మకభూతముల నిర్మించెను బ్రహ్మామానసపుత్త్రిలు సనకాదులు నలువురైరి. వరుసఁగా నీలోకము వృద్ధినొందెను. ఇది బ్రహ్మాండోత్పత్తిప్రకారము.

రాధామాధవమహత్త్వము.

*మోహినీ! ఆలకింపుము. ఈబ్రహ్మాండ మేమహాత్ముని వలనఁ గల్గెనో యాపరమపురుషుఁడు నిరంజనుఁడు, చిత్స్వరూపుఁడు, జనార్దనుఁడు, జ్యోతిస్స్వరూపుఁడు శ్రీకృష్ణుఁడు. కావున నామహనీయునిమహిమము నాలకింపుము. తొలుతఁ దల్లక్షణమును వచింతు గోలోకమున శ్రీకృష్ణమూర్తి జ్యోతిర్మధ్యభాగమున నుండును. పరబ్రహ్మ యతఁడే. అద్వితీయుఁడు దృశ్యాదృశ్య స్వరూపుఁడుగ నుండును. ఆ లోకమునందే గోవులు, గోపాలకులు, గోపికలు, బృందావనము, శతశృంగ పర్వతము, విరజానదియుఁ, గల్పవృక్షములు, వివిధవిధపక్షులు గలవు. అవియే శ్రీకృష్ణావతారమున భూలోకమున వెలసెను. మూలప్రకృతియగు రాధిక యెంతకాలము జాగరూకత నంది యుండునో యంతకాలము శ్రీహరి దృశ్యరూపుఁడయియే యుండును. ప్రళయకాలము రాఁగా గోవులు లోనగునవి నిద్రించును. అత్తఱి నవియెల్ల నాపరంధాముని గనుఁగొనఁజాలకుండును. జ్యోతిర్మధ్యభాగమునఁ గమనీయతనువుధరించి కిశోరమూర్తి యనం గననగుచు నీలమేఘశ్యాముఁడై పీతకౌశేయధారియై ద్విభుజములుగలిగి వేణువు కరసరసిజమందలరారఁగాఁ గిరీటాదివిభూషణము లొప్పారఁ గైవల్యనాథుఁ డుండును. రాధాదేవి శ్రీకృష్ణహృదయవర్తినియై యుండును. ఆ రాధిక శ్రీహరికిఁ బ్రాణాధికప్రియతమురాలు. సువర్ణచ్ఛాయగలిగి చిద్రూపిణియై ప్రకృత్యతీతయై యుండును. ఈరీతి నుండు రాధా

* ఈవిషయము పూర్వవిషయము ననుసరించియే యేఁబదితొమ్మిదవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

మాధవులకు భేదము కానరాకుండు. నిత్యస్వరూపులుకదా. దాని కేమి కారణమో యెవ్వరు నిర్ణయింపఁజాలరు. వేదములు నిర్ణయింపఁజాలకయుండఁ దక్కినవా రెవ్వ రెట్లు నిర్ణయింపఁ గలరు? ఏరూపము శ్యామసుందరమై జ్యోతిర్మధ్యభాగమున నుండునో దాని నొకానొకప్పుడు శంకరుఁడు దర్శించెను. అది ధ్యానగోచరము. అదిమొద లందఱు గోలోకవాసుని మహిమము నెఱింగిరి. నారదాదిమునులు సనకాదియోగులు శంకర ప్రోక్తరూపమును ధ్యానింపసాగిరి. కాని దర్శింపఁజాలకయుండిరి. శివుఁ డింతదనుక మరల నాజ్యోతిర్మధ్యవిలసచ్ఛ్రీకృష్ణరూపమును దర్శింపఁ దపస్సాచరించుచున్నవాఁడు కాని దర్శింపవలనుపడదయ్యె. కావున సనాతనమునుబుద్ధిచే ధ్యానించు చున్నవాఁడు.

ఒకానొకప్పుడు రాధామాధవులు క్రీడించుచుండఁగా నాహరిరూపము రెండుగా నయ్యెను. అందు వామాంగము చతుర్భుజములుగల దయ్యెను. సమానరూపముగా నుండెను. సమానాంబరాలంకారములు గలదయ్యెను. అట్లే రాధా రూపముకూడ రెండుగా నయ్యెను. ఒండొరుల వీక్షింపసాగిరి. చతుర్భుజరూపము లక్ష్మీకాంతుఁ డనఁబరఁగెను. ఆరూపము శంకరాదులకు భక్తులకు దర్శింపఁదగియెను. బ్రహ్మాయు నెప్పుడో యొకతఱి దాని దర్శింపఁజాలెను. సృష్టికార్యమున నారూపమే దర్శింపఁదగి వాంఛాప్రద మాతనికయ్యెను. లక్ష్మీదేవి సనత్కుమారున కాచతుర్భుజరూపప్రభావమును దెలిపెను. విష్వక్సేనుఁడు తెలిసికొనఁగల్గెను. ఆరూపమే నారాయణాహ్వయము.

దానినే యెల్లరును ధ్యానింతురు. ధర్మపుత్త్రుఁడు దానిమహిమ మును నారదమునికి నెఱిఁగించెను.

గోలోకమహిమమంతయు రాధామాధవ మయము. ఆరాధయే దేవవర్యపూజితపాదారవింద యని యెఱుంగుము. ఒక్కతఱి నాదేవియే శివరూపమును గౌతుకమున ధరించెను. యోగీశ్వరేశ్వరుఁడగు శ్రీకృష్ణుఁడే దానింగాంచి యచ్చెరు వందెను. వెంటనే యామె మూలప్రకృతిరూపమును ధరించెను. వామదేవముని యారూపమునే ధ్యానించువాఁడు. దుర్గారూపమును దాల్చినహరిని మునులు ధ్యానింతురు. రాధయే లక్ష్మియని సావిత్రీసరస్వతులని పిలువఁబడును. గంగయు నామెయే. వీరి కించుకంతయు భేదములేదు. కామ ధేనుస్వరూపిణియగు నారాధాంబ యైదువిధములుగా మార్పు నొందెను. రాధికానాథుఁడగు శ్రీకృష్ణుఁడే లక్ష్మీశుఁడనియుఁ బిల్వఁబడును. ఆతఁడే బ్రహ్మయు ధర్ముఁడు నారాయణుఁడునగు. ఇట్టు లాపరమాత్మయే పంచధా పరిణమించెను. కార్యకారణ రూపునిగాఁ దత్త్వవేత్త లాపరమేశ్వరు ధ్యానింతురు. విష యాంతరప్రసక్తి శివుఁడు నయ్యెను. రాధాకాంతుని రాధికను ధ్యానించువారు సచ్చిత్సుఖాత్మకులగుదురు. ఆకృష్ణపరమేశ్వర తేజస్సముద్భూతురాలే రాధిక. మూలప్రకృతి సర్వలోకేశ్వరి కృష్ణరూప. దైత్యసంహారకారిణియునగు. ఒకానొకతఱి నారా ధయే దక్షునకుఁ గూఁతురై పుట్టి శంకరునకుఁ బత్నియయ్యెను. భర్తృనిందావాక్యముల నాలకించి పతివ్రత గావునఁ దనతను వును యోగాగ్నిం గాల్చెను. హిమవంతునకుఁ గొమరితగాఁ బుట్టి మేనాదేవిని జననిగా భావించుచు శివునే భర్తగాఁ బడ

సెను. వస్తుతః రాధికయే శివపత్నియునగు. జగదంబాస్వరూపయు నామెయే. ఏలయనఁగా సర్వమునకధీశ్వరిగాన వలసిన రూపములఁ గార్యబాహుళ్యము ననుసరించి ధరించును. మోహినీ! వినుము *శ్రీకృష్ణుఁడే గణపతి. శివుఁడే స్కందుఁడగు. కొందఱు శివుఁడే రాధారూపమును ధరించెనందురు. కావున శివకృష్ణులకు భేదము కానరాదు. కృష్ణుఁడే మూలప్రకృతి. శివుఁడే రాధిక. లేక యొక్కతత్త్వమే. ద్విధావికృతినొందెనో యెవ్వ రెఱుంగఁజాలరు? ఏపరతత్త్వమునిర్దేశ్యమగునో యది నిర్దేశింప నెట్లు శక్యమగును? †సర్వకర్మములకు శాస్త్రము నియామకమగును. కర్మి జీవుఁడని వర్ణింపఁబడు. అతఁ డీశ్వరాంశసంభూతుఁడు ప్రభువనంబడు. ప్రకృతిపరుఁడేయైనను మాయచే మోహింపఁబడియుండును. ఎవ్వఁడు సర్వసాక్షియనఁబడునో అనుశయితయునగునో యాతని ననుశాయి యెఱుంగఁజాలఁడు ఆర్తులని దృప్తులని యిరుదెఱంగుల జీవులుందురు. ఆర్తులసహాయులు. దృప్తులు జన్మాంతరసహాయులగుదురు. నిర్భయులు నగుదురు. ఎవరు మహాలక్ష్మియందుఁ బ్రపన్నులై సఖిభావము నాశ్రయింతురో వారలకొఱకు విధిబోధితమగుమంత్రమును దెలిపెదను. "గోపీజనవల్లభచరణం శరణం ప్రపద్యే" అనునదియే మంత్రము. పదాఱువర్ణములు కలది. మంత్రరాజ మనంబడును. మహాలక్ష్మియే దీనిం బ్రకాశింపఁజేసెను. తొలుత సనత్కుమారునకు శివుఁ డుపదేశించెను.

---

* స్వయం కృష్ణో గణపతిః స్వయం స్కందశ్శివోఽభవత్, శివమేవం వదంత్యేకే రాధారూపం సమాశ్రితమ్. అని మూలము. † శాస్త్రం నియామకం భద్రే సర్వేషాం కర్మణాం భవేత్. అని మూలము.

ఈమంత్రమును సఖిభావము నాశ్రయించి గోపికాబృందము నడుమనుండునట్లు తనను దలంచుకొనవలయు. సాధకుఁడు తన గురువునం దీశ్వరభావము నునిచి వర్తింపవలయు. సదా ప్రణతుఁడుగా నుండవలయును. రాధామాధవసంజ్ఞగలవానినిగాఁ దన్ను దలంపవలయును. విష్ణుభక్తులయందు సమత యునుపందగు. ప్రేమబంధనమువలన రేయింబవళ్లు ధ్యానించుచుండవలయు. శక్తిలేదేని పర్వములయందైనను ధ్యానింపవలయు. దాన భగవత్ప్రీతిపాత్రుఁడగును.

మహాశయులారా! రాధామాధవపూజపద్ధతి లోనగు విషయములను వ్రాసితిని. వీనిని భక్తిగలవారలే పంపఁదగును. అదిలేనిచో నివిసుంతయు ఫలమునీయఁజాలవు. ఈను వాపురాణమునందుఁగూడ నేవిషయమునందును శివకేశవులనుఁగాని రాధాపార్వతులనుఁగాని భేదములేదని స్పష్టపఱుపఁబడినది. సాధకుఁడనఁగా నుపాసకుఁడని యర్థము. అతఁడు భేదబుద్ధిగలవాఁడైనచో ఫలముగలుగదనుట సత్యము. ఆభేదబుద్ధి గలవాఁడయ్యెనేని తంత్రోక్తఫలము గలుగును. ఎన్నిమంత్రములు నేర్చుకొన్నను నేర్చుకొనఁదగినవిషయముఁనువదలిన ఫలముగలుగునని యాశపడుటకల్ల. మంత్రమహిమమును బురాణమునుండి గ్రహించి తద్విధానమును నమ్మకయున్న వ్యర్థముగాక మఱేమగును? వృథాయాసము. అంతియగాదు. జన్మాంతరమున నీచయోనిజననముకూడఁ గల్గును. కావున నొక్కదేవతను నమ్మిన నాదేవతయే సర్వదేవతాస్వరూపుఁడని నమ్మిన దంత్రమునఁ జెప్పఁబడినఫలముగలుగును ప్రకృతిపురుషులలోఁ బురుషుఁడే యుపాస్యుఁడనియుఁ బ్రకృతియుపాసనార్హ కాదనియు

వాదించుట మొండితనముగాక మతేమిటి! అవయవవిశిష్టము ధ్యానసాధ్యము. అది ప్రకృతిమయమే కాక మతేమగును? అపుడు ప్రకృతి యెట్లుపాస్య కాదో తెలియరాదు రూపనామ క్రియాసహితమగునది యెల్లఁ బ్రకృతికి లోఁబడినదియే. హరి హరబ్రహ్మాదు లామూలప్రకృతి కింకరులేగాక మతేమి? తద తీతుఁ డుపాస్యుఁ డెట్లగును? అందుచే యీయుపాసనము వేఱు. దాని కీవిధు లక్కఱలేదు భావనారూపమే యాయుపాసనమగును. సర్వత్ర యాపరతత్త్వమునే కాంచుటయే నిర్గుణోపాసనము.

"సర్వత్ర సమదర్శనః" అన్న భగవదుక్తి కర్థమేమి?
విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పండితాస్సమదర్శినః."

అన్నదానికి భావమేమి? నిర్గుణోపాసనమన నిదియే యనక మఱొక్కమాట పలుక సాధ్యమే ధ్యానమునకుఁ జందన పుష్పాదిపరికరము లక్కఱలేదు.

"ఆత్మా త్వం గిరిజా మతిః పరిజనాః ప్రాణాశ్శరీరం గృహం
పూజా తే విషయోపభోగరచనా నిద్రాసమాధిస్థితిః
సంచారః పదయోః ప్రదక్షిణవిధిస్స్తోత్రాణి సర్వాగిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనమ్."

అన్న శ్రీమచ్ఛంకరోక్తియందుఁ గలసారమేమి? ఏపని చేయుచున్న నీశ్వరునివిగా దాని భావించుటయే యనికావా. మఱొక్కమాట పలుక సాధ్యమా. ఇదియే పూజారహస్యము. వేషధారుల కివి రుచింపవు. ఏలన? వీనిచే వారికి ద్రవ్యము దొరకదు. కావునఁ దొలుదొలుత బాహ్యపూజావిధానము నెఱవేర్చి కొంత మనశ్శాంతిని గలిగించుకొని పిదప మానసిక

పూజావిధి ననుసరించి మనశ్చాంచల్యమును వదలించుకొని పిదప భగవంతుని సర్వవ్యాపిగాఁ జూడ నభ్యసింపవలయు. ఆతరుణమున భక్తునిమనస్సు భేదబుద్ధిని మాని కామక్రోధాదులకు లోఁబడక సర్వవస్తువులను భగవద్రూపమునుగాఁ జూడ గల్గును. అదియే భక్తిపరాకాష్ఠావస్థ. జ్ఞానిలక్షణమదియే. ఇఁకఁ దరువాతి శ్రీకృష్ణమహిమము నాలకింపుఁడు.

శ్రీకృష్ణప్రేమామృతస్తోత్రము.

*పరశురాముఁడు శంకరునివలన దివ్యాస్త్రలాభము నొందెను. కాని యవి తనకు సాక్షాత్కరింపకయుండెను. కారణమేమని యగస్త్యునిచెంత కరిగి యడిగినదుమ జరగినమృగీమృగ సంవాదమును నెఱిఁగించెను. అగస్త్యముని పరశురాముని సంశయము నెడఁబాపగోరి యిట్లు పలికెను. కార్యకార్యవిశారదా! రామా! వినుము. హితముపదేశింతును. ఆరీతిగాఁ జేయుము. ఇక్కడికిఁ గొంతదూరమునఁ బరమదుర్లభమగు శ్రీమహావిష్ణుస్థానము కలదు. అందే యామహావిష్ణుపాదచిహ్నము లగపడును పూర్వము బలినిగ్రహణమున వామనమూర్తిపాదత్రితయమున ముల్లోకములఁ గొలుచుతఱిఁ దత్పాదవిన్యాసస్థలమునుండి గంగ యావిర్భవించెను ఆస్థలమునకే నీవరిగి యొకమాస మేకాగ్రచిత్తమున నీచెప్పఁబోవు శ్రీకృష్ణప్రేమామృతస్తోత్రమును బఠింపుము నియమమునఁ బఠింపవలయుఁజుమీ. నియతాహారుఁడవు కావలయును. మంత్రసిద్ధినిగోరి యింతకుమున్నే నీవు కవచము నభ్యసించితివికదా.

---

* ఇది బ్రహ్మాండపురాణము నుపోద్ఘాతపాదము ముప్పదియవయధ్యాయమునుండి సంగృహీతమని యెఱుంగునది.

శత్రువిజయమును గోరితివి. అది యీపారాయణము చేసినఁ గాని సిద్ధింపదు.

అనుమాట లాలకించి పరశురాముఁ డచ్చటి కరిగెను. స్వర్ణది యెచ్చోట నావిర్భవించెనో యందునొకయాశ్రమమును గల్పించుకొని యకృతవ్రణుఁడను పేరుగలమిత్రునింగూడి వసించెను. శ్రీకృష్ణప్రేమామృతమను నామముగలస్తోత్రము నభ్యసింపసాగెను. ఆస్తోత్రమును భూదేవికి నాదిశేషు డుపదేశించినది. సర్వకామనముల ఫలింపఁజేయునది భుక్తిముక్తుల నొసంగునది *అది శ్రీకృష్ణుని నూటయెనిమిదినామములుగలది. భగవం

శ్రీకృష్ణప్రేమామృతస్తుతిః.

*శ్రీకృష్ణః కమలానాథో వాసుదేవస్సనాతనః, వసుదేవాత్మజః పుణ్యో లీలామానుషవిగ్రహః. ౧. శ్రీవత్సకౌస్తుభధరో యశోదావత్సలో హరిః, చతుర్భుజాత్తచక్రాసిగదాశంఖాద్యుదాయుధః. ౨. దేవకీనందనశ్శ్రీశో నందగోపప్రియాత్మజః, యమునావేగసంహారీ బలభద్రప్రియానుజః. ౩. పూతనాజీవితహర శ్శకటాసురభంజనః, నందవ్రజజనానందీ సచ్చిదానందవిగ్రహః. ౪. నవనీతవిలిప్తాంగో నవనీతనటోఽనఘః, నవనీతలవాహారీ ముచుకుందప్రసాదకృత్. ౫. షోడశస్త్రీసహస్రేశస్త్రిభంగీ మధురాకృతిః, శుకవాగమృతాబ్ధీందుర్గోవిందో గోవిదాంపతిః. ౬. వత్సపాలనసంచారీ ధేనుకాసురమర్దనః, తృణీకృతతృణావర్తో యమళార్జునభంజనః. ౭. ఉత్తాలతాలభేత్తా చ తమాలశ్యామలాకృతిః, గోపగోపీశ్వరో యోగీ సూర్యకోటిసమప్రభః. ౮. ఇలాపతిః పరంజ్యోతిర్యాదవేంద్రో యదూద్వహః, వనమాలీ పీతవాసాః పారిజాతాపహారకః. ౯. గోవర్ధనాచలోద్ధర్తా గోపాలస్సర్వపాలకః, అజో నిరంజనః కామజనకః కంజలోచనః. ౧౦. మధుహా మధురానాథో

తున కాస్తుతిని బారాయణముచేయువారలయం దత్యంతప్రీతి యుండును. ఇది సామాన్యస్తుతివంటిది కాదు. సమాహిత

ద్వారకానాయకో బలీ, బృందావనాంతసంచారీ తులసీదామభూషణః ౧౧. స్యమంతకమణేర్హర్తా నరనారాయణాత్మకః. కుబ్జాకృష్టాంబరధరో మాయీ పరమపూరుషః. ౧౨. ముష్టికాసురచాణూరమల్లయుద్ధవిశారదః, సంసారవైరీ కంసారీ మురారిర్నరకాంతకః. ౧౩. అనాదిబ్రహ్మచారీ చ కృష్ణావ్యసనకర్షకః, శిశుపాలశిరశ్ఛేత్తా దుర్యోధనకులాంతకృత్. ౧౪. విదురాక్రూరవరదో విశ్వరూపప్రదర్శకః, సత్యవాక్సత్యసంకల్పస్సత్యభామారతో జయీ. ౧౫. సుభద్రాపూర్వజో విష్ణుర్భీష్మముక్తిప్రదాయకః, జగద్గురుర్జగన్నాథో వేణువాద్యవిశారదః. ౧౬. వృషభాసురవిధ్వంసీ బకారిర్బాణబాహుకృత్, యుధిష్ఠిరప్రతిష్ఠాతా బర్హిబర్హావతంసకః. ౧౭. పార్థసారథిరవ్యక్తో గీతామృతమహోదధిః, కాళీయఫణిమాణిక్యరంజితశ్రీపదాంబుజః. ౧౮. దామోదరో యజ్ఞభోక్తా దానవేంద్రవినాశకః, నారాయణః పరంబ్రహ్మ పన్నగాశనవాహనః. ౧౯. జలక్రీడాసమాసక్తగోపీవస్త్రాపహారకః, పుణ్యశ్లోకస్తీర్థపాదో వేదవేద్యో దయానిధిః. ౨౦. సర్వతీర్థాత్మకస్సర్వగ్రహరూపీ పరాత్పరః, ఇత్యేవం కృష్ణదేవస్య నామ్నామష్టోత్తరం శతమ్. కృష్ణేన కృష్ణభక్తేన శ్రుత్వా గీతామృతం మహత్, స్తోత్రం కృష్ణప్రియకరం కృతం తస్మాన్మయా శ్రుతం కృష్ణప్రేమామృతం నామ పరమానందదాయకం. అత్యుపద్రవదుఃఖఘ్నం పరమాయుష్యవర్ధనం, దానం వ్రతం తపస్తీర్థం యత్కృతం త్విహ జన్మని. పఠతాం శృణ్వతాం చైవ కోటికోటిగుణం భవేత్, పుత్రప్రదమపుత్రాణామగతీనాం గతిప్రదం, ధనావహం దరిద్రాణాం జయేచ్ఛానాం జయావహం, శిశూనాం గోకులానాం చ పుష్టిదం పుణ్యవర్ధనం. బాలరోగగ్రహాదీనాం శమనం శాంతికారకం, అంతే కృష్ణస్మరణదం భవ

చిత్తులై పఠించిన సర్వవాంఛితములు ఫలించును. అంతమున సాయుజ్యము గల్గును. ఇదియే యాస్తోత్ర ఫలము.

ఇట్లు లాపరశురాముఁడు శ్రీహరిని సన్నుతింపఁగా శ్రీకృష్ణుఁడు దర్శనమొసంగెను. చతుర్వ్యూహాధిపతి, కమల లోచనుఁడు దర్శనమొసంగఁగా నాజమదగ్నికుమారుఁ డానం దాంబుధినోలలాడి సాష్టాంగనమస్కారము లాచరించి లేచి కర ములుజోడించి శ్రీకృష్ణదివ్యపాదారవిందద్వయమును మదినిల్పి పరమేశ్వరా! దీనబంధూ! సకలాపన్నివారకా యని తలంచుచు వినుతించెను.*పరాత్పరుఁ డానందించి సర్వార్థసిద్ధులుగలుగున

తాపత్రయాపహం, అసిద్ధిసాధకం భద్రే పాపాదిరిమాత్మనాం. కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే, నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంతవేదినే. ఇమం మంత్రం మహాదేవి జపన్నేవ దివానిశం, సర్వగ్రహానుగ్రహభాక్సర్వప్రియతమో భవేత్. పుత్రపౌత్రైః పరివృతస్సర్వసిద్ధిసమృద్ధిమాన్, నిషేవ్య భోగానంతేఽపి కృష్ణసాయుజ్యమాప్నుయాత్.

ఇతి కృష్ణప్రేమామృతస్తోత్రం సంపూర్ణమ్.

పరశురామకృత శ్రీకృష్ణస్తుతిః.

*నమోనమః కారణవిగ్రహాయ ప్రపన్నపాలాయ సురార్తిహారిణే, బ్రహ్మేశశక్తీంద్రముఖస్తుతాయ నతోఽస్మి నిత్యం పరమేశ్వరాయ. ౧. యం వేదవాదైర్వివిధప్రకారైర్విజ్ఞాతుమీశానముఖా న శక్నుయుః,

ట్లాశీర్వదించెను. దాన సర్వాస్త్రములు స్వాధీనము లయ్యెను. కావున సుహామతులారా! పరమేశ్వరునందుఁ బరశురాముఁడు భక్తియునిచి సకలమంత్రములఁ బరిగ్రహించి శ్రీకృష్ణునారాధించి వానిసిద్ధిని గాంచినట్లే మనముకూడ హరిహరులయందు

త్వామనిర్దేశ్యమజం పురాణమనంతమీడే భవ మే దయాపరః. ౨. యస్త్వే
కఏకో నిజవాంఛితప్రదో ధత్తే తనూర్లోకవిహారరక్షణే, నానావిధా దేవ
మనుష్యతిర్యగ్యాదస్సుభూమేర్భరవారణాయ. ౩. తం త్వామహం భక్తజ
నానురక్తం విరక్తమత్యంతమపీందిరాదిషు, స్వయం సమక్షం వ్యభిచార
దుష్టచిత్తాస్వపి ప్రేమనిబద్ధమానసమ్. ౪. యం వై ప్రపన్నా అసురాస్సురా
నరాస్సకిన్నరాస్తిర్యగయోనయోపి హా, గతాస్స్వరూపం నిఖిలం విహాయ తే
దేహాస్త్ర్యపత్యర్థమమత్వమీశ్వర. ౫. తం దేవదేవం భజతామభీప్సితప్రదం
నిరీహం గుణవర్జితం చ, అచింత్యమవ్యక్తమఘౌఘనాశనం ప్రాప్తోఽరణం
ప్రేమనిధానమాదరాత్. ౬. తపంతి తాపైర్వివిధైస్స్వదేహమన్యే తు య
జ్ఞైర్వివిధైర్యజంతి, స్వప్నేఽపి తే రూపమలౌకికం విభో పశ్యంతి నైవార్థనిబద్ధ
వాసనాః. ౭. యే వై త్వదీయం చరణం భవశ్రమాన్నిర్విణ్ణచిత్తా విధివత్స్మ
రంతి, నమంతి భక్త్యాథ సమర్చయంతి వై పరస్పరం సంసది వర్ణయంతి. ౮.
తేనైకజన్మోద్భవపంకభేదనప్రసక్తచిత్తాభవతోఽంఘ్రిపద్మే, తరంతి చా
న్యానపి తారయంతి హి భవౌషధం నామసుధా తవేశ. ౯. అహం ప్రభో
కామనిబద్ధచిత్తో భవంతమాద్యం వివిధప్రయత్నైః, ఆరాధయం నాథభవా
నభిజ్ఞః కిం తేహ విజ్ఞాప్యమిహాస్తి లోకే. ౧౦.

ఇతి పరశురామకృతశ్రీకృష్ణస్తుతిస్సమాప్తా.

భేదబుద్ధిని బరిత్యజించి యేకతత్త్వము కార్యాంతరముల
సాధించునిమిత్తము రెండురూపముల ధరించెనని విశ్వసించి
యందేరూపము నాశ్రయించినను ఫలముగలుగునని నమ్మి సేవిం
పవలయును. అదియే యిందుగలసారతాత్పర్యము. ఇఁకఁ దరు
వాతికథ నాలకింపుఁడు.

శ్రీకృష్ణునికడకు బ్రహ్మాదిదేవతలరుదెంచుట.

* శ్రీకృష్ణుఁ డవతరించి చేయఁదగు చేయింపఁదగుమహా
కార్యములనెల్ల నొనరించెను. ధర్మము చాలకాల మిల నెల
కొన భగవద్గీతలు లోకగురువానిమూలమున లోకుల కుపదేశిం
చెను. దురాత్ములెల్ల హతులైరని యోజించెను. ఇఁక యాద
వులుమాత్రము మిగిలియున్నారు. వారినాశమునకుఁ దగుకార
ణములు తమంతటనే కలిగెను. తాను సాక్షిభూతుఁడై
చూచుచు నానందించుచుండెను. అట్టితఱి బ్రహ్మదేవుఁడు సత్య
లోకమునుండి ప్రయాణముచేసి సకలదేవతలు నింద్రాదిదిక్పా
లకులు తన్నుఁ బరివేష్టించిరాఁగా సనకాదిమానసపుత్త్రులు
కశ్యపాదిప్రజాపతులు ననుసరించిరాఁగా ద్వారకానగరమున
కరుదెంచెను. దేవతాభేదజాతులెల్ల వారివెంటవచ్చెను. సకల
దేవత లొక్కటిగాఁ గూడివచ్చుట చూచువారల కచ్చెరు
కల్గింపఁ జాలియుండెను.

ద్వారకానగరమును జేరిరి. అందుఁ బరాత్పరుఁడు లీలా
మానవవిగ్రహమున వేంచేసియుండెను. చూచుటకు నున్న
కన్నులు చాలవు. ఆభగవంతునిరూప మత్యద్భుతము. సకల

* ఇది శ్రీభాగవతమునఁ బదునొకండవస్కంధమున నాఱవయధ్యా
యమునుండి ప్రధానముగా గ్రహింపఁబడినది.

లోకపాపధ్వంసనకరము. నిర్మలయశోదాయకము. జన్మముల నెన్నింటియందో మహాపుణ్యకార్యము లొనరించినఁగాని కనఁబడునది కాదు. అంతియగాక యేజన్మమున నామూర్తి కనఁబడునో దానింగాంచినంతన నిర్వ్యాజభక్తికుదురునో యది కడపటిజన్మ మనవలయు. ఈభావమున కేయుపనిషత్తులు, ఏపురాణములు నడ్డుపడఁబూనవు. అట్టి సకలగుణకల్యాణమూర్తి యాపురవరమున విజయంచేసి భక్తులకన్నులకఱవు దీర్చుచుండెను. బ్రహ్మాదు లెల్లరకుఁ గనఁబడునట్లు వచ్చిరాయనియు వారిసంభాషణము నెల్ల రాలకించిరాయనియుఁ గొందఱు ప్రశ్నింతురు. అది సమంజసమగు ప్రశ్నము కాదు. ఇన్నిశక్తులుగల బ్రహ్మాదులు ద్వారకానగరవాసులకుఁ గనఁబడకయుండ శ్రీహరితో మాటలాడఁజాలరా అనునదియే యాప్రశ్నమునకు సమాధానమనఁదగు. ఇట్లు వచ్చినబ్రహ్మాదులు భగవంతుని సందర్శించి కల్పవృక్షములనుండి ప్రీతిపూర్వకముగాఁ దెచ్చినపుష్పములను హారములుగా నలరించి దివ్యపాదారవిందములకడఁ గానుక లిడిరి. సాష్టాంగవిధి నమస్కారము లొనరించిరి. మఱియు భక్తిభారమునఁ గొనివచ్చినయుపాయనముల నర్పించిరి

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి."

అన్న భగవంతునభిప్రాయమునే యనుసరించి కానికలు సమర్పించి కరములు జోడించి యిట్లు స్తుతించిరి. దేవా-దేవా! పురాణపూరుషా! కర్మపాశములనుండి విముక్తిని గోరుమహాత్ములు మనస్సుల నిరంతరము ధ్యానించు నీపాదపద్మములను బుద్ధీంద్రియప్రాణమనోవచనములచే నమస్కరింతుము. పరా

త్పరా! నీవు గుణత్రయరూపమగు మాయాయోగమునఁ నాత్మయందు మాయాగుణస్థితిచే నూహింపఁదరంబే కాని మహ దాదిరూపంబగు నీప్రపంచమును బుట్టింతువు. చక్కఁగఁ బాలింతువు. ఉచితకాలమున సంహరింతువు. అట్లు మహాకార్యములఁ జేసియు నాత్మసుఖసంపన్నుఁడవై రాగాదులకు దూరంబుగ నుండి యాకర్మముల నంటవు. నీకీర్తి నాలకించుటచే జనించిన పట్టుదలచే సత్త్వగుణప్రధానజీవులకుఁ గలిగినచందమున రాగముగలవారలకు విద్యచే, శ్రుతాధ్యయనదానతపఃప్రభృతులచేతమనశ్శుద్ధికలుగదు. మహానుభావా! నీపాదపద్మములను మునులు ప్రేమశీతలహృదయములచే ముముక్షువులై ధ్యానింతురు: భక్తులు సమానైశ్వర్యకాములై వాసుదేవసంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధవ్యూహముల నారాధింపఁదగు నీపాదకమలముల నర్చింతురు. ఆత్మవేత్తలు వైకుంఠమునుగోరి కాలత్రయములఁ బూజింతురు. అట్టి నీయంఘ్రికమలములు *మాకుఁగల విషయవాసనలకుధూమకేతువులయ్యెను (వానినెల్లఁదుదముట్ట నశింపఁజేయునవి) మహాపురుషా! వైదికకర్మాభిరక్తులు తదుక్త పద్ధతిమీఱక పురోడాశాదికమును గ్రహించి యజ్ఞాగ్నిహోత్రమున వేల్చుచు దేనిని దలంతురో, ఆత్మయోగమును దెలిసికొన నభివాంఛించుయోగు లధ్యాత్మయోగమున ధ్యానింతురో, భక్తశిఖామణులు సర్వవిధములఁ బూజచేయుదురో, అట్టి నీపాదారవిందద్వంద్వము మాయశుభవాసనల నశింపఁ జేసెను. శ్రీమహాలక్ష్మి ప్రతిక్షణము స్పర్ధను బూనియుండ

---

* స్యాన్న స్తవాంఘ్రిరశుభాశయధూమకేతుః. అని మూ. అశుభాశయానాం విషయవాసనానామ్. అని వ్యాఖ్య.

నాపెను లెక్కింపక భక్తజనులు సమర్పించుమనోహరవనమాలికను బహూకరించుచు నర్చనలం బరిగ్రహించు నీచరణసరసిజయుగ్మము మాకుఁగలశుభేతరవాసనలం దుడిచివేసెడిని. బలిచక్రవర్తిని నిగ్రహించుతరుణమునయందు మూఁడుపాదములచే ముల్లోకములం గొలుచుకాలమున విజయపతాకరీతి సత్యలోకమువఱకుఁ బ్రాఁకి దుష్టులకు భీతిని దేవతలకు నభయప్రదానము ననుగ్రహించి త్రిపథగానదిపతాకచందమున నలరారుచు సాధువులకు స్వర్గప్రాప్తి నసాధువులకు నరకనివాసమును గల్గించు నీపాదపంకజములజంట భక్తులమగుమాకు సంక్రమించినపాపముల భస్మీకరించెడు. పురుషోత్తమా! యుద్ధాదిపీడలనొంది యున్న బ్రహ్మాదులు ప్రకృతిపురుషులకంటె నిలకడయుఁడై కాలాత్ముఁడై యలరు నీపరమాత్మునివశమున ముకుఁద్రాటంగట్టఁబడిన గోవులచందమున వర్తింతురో అట్టి నీదగుదివ్యపదసారసములు మాకత్యంతసుఖప్రదము లగుఁగాక సనాతనా! ఈసకలబ్రహ్మాండములు పుట్టుటకు నెగడుటకు లయమందుటకు నీవేకారణము. ప్రకృతిపురుషులకు మహత్తత్త్వమునకు నియామకుఁడవు నీవే కదా. సర్వత్రయమునందుఁ బ్రవర్తించు చాతుర్మాస్యత్రయాత్మకసంవత్సరరూపకాలమునీస్వరూపమే. ఉత్తమపురుషవాచ్యుఁడవు నీవే పురుషుఁడు ప్రకృతిసహాయమునుబడసి మాయచేత విశ్వగర్భమునువలె మహత్తత్త్వమును ధరించుచున్నాఁడు. ఆతత్త్వము మాయాగతమై యాత్మరూపమునుండి బహిరావరణసమేతమగు హిరణ్మయాండకోశమును సృజించెను. కాఁబట్టి చరాచరములకునెల్ల నధీశ్వరుఁడవు నీవేకాని వేఱొకరుఁడు కాఁడు. మాయచే వృద్ధినొందు నవయవవర్తనమున

సన్నిధినొందింపఁబడు విషయములను సేవించియు శ్రీకృష్ణా! నీవు వానిసంబంధము నొందవు. ఇతరులగు జీవులు కాని యోగులు కాని మిథ్యాభూతములగు విషయసంబంధమునను వెఱతురు. (వానిచే బంధింపఁబడుదురు) పదాఱువేలభార్యలు సరసవీక్షణాదులచేతను దక్కుంగల శృంగారచేష్టలచేతను నీమనస్సునకు వికారమును గల్గింప శక్తులు కారైరి. శ్రీకృష్ణా! అమృతమయములగు నీకీర్తిప్రవాహములు పాదప్రక్షాళనజలమయ గంగాదిమహానదులును లోకమునకుఁ బావనత్వమును గల్పింప సమర్థంబులగు. అందు వేదబోధితమగు భవత్కీర్తిమయతీర్థంబును శ్రోత్రేంద్రియముచేతను, పాదారవిందసంభవమగు గంగామహానదీతీర్థమును శరీరసంబంధములచేతను *స్వాశ్రమధర్మములందు నియతశ్రద్ధగలవారు సేవింతురు. అని భక్తిభరితస్వాంతముల ననేకరీతులఁ బ్రస్తుతించిరి.

వైకుంఠమునకు విచ్చేయుమని బ్రహ్మ కృష్ణుని వేఁడుట.

అని యిట్లు సకలదేవతలు ద్వారకానగరమును జేరి యంతరిక్షముననే నిలిచి యితరు లెఱుంగనేరకుండఁ బొగడుటయు బ్రహ్మదేవుఁడు వినీతుఁడై యిట్లు ప్రార్థించెను మహాప్రభూ! పూర్వము మేమెల్ల నిన్ను భూభారమును హరింప నవతరింపుమని యభ్యర్థించితిమి. సకలాత్మకుఁడవగు నీవస్మద్వాంఛితమును దీర్చి కృతకృత్యుఁడవైతివి. సత్యసంధులగు సాధువులయందు ధర్మంబు నెలకొన్నది. యాదవులకులమున నవతరించి సర్వలోకములపాపముల నడంచు కీర్తిని దశదిక్కులఁ

* తీర్థద్వయం శుచిషదస్త ఉపస్పృశంతి. అని మూ. శుచిషదః స్వాశ్రమధర్మస్థాః అని వ్యాఖ్య.

బరఁగించి సకలకల్యాణగుణమయమూర్తిచే లోకహితార్థము చేసిన మహాద్భుతపరాక్రమవిశేషచరిత్రములను ముందు కలికాలమునయందు సాధువులు కీర్తించియు నాలకించియు సంసారజలధిని సత్యముగా దాఁటఁగలరు. మహాత్మా! నీవీభూమి నవతరించినది మొదలుకొని యింతదనుక నూటయిరువదిసంవత్సరములు చెల్లెను. దేవహితకార్య మేదియుఁ జేయక వదలినట్లు కానరాదు. యదువంశము విప్రశాపమున నశించినట్లె యెంచవచ్చును. ఇఁక సమ్మతమగునేని పరమముగుస్థానముగా నుండు గోలోకమునకు విచ్చేయుము. అందు వేంచేసి దాసులమగు మమ్మును లోకపాలకులగు నింద్రాదులను లోకములను రక్షింపుమా యని ప్రార్థించి యంజలి గీలించి యుండెను.

శ్రీహరి బ్రహ్మాదుల వినుతుల నాలకించి మది సంతసించి మాయాకల్పితవిగ్రహుండగు శ్రీకృష్ణుఁడు శతానందా! నీయాశయమురీతి నింతకుముందే నే నాలోచించితిని. మీప్రార్థనము చెల్లించితిని. భూదేవి శ్రమమును దీర్చితిని. వీర్యశౌర్యశ్రీమదమత్తంబగు నీయాదవవంశము చెలియలికట్టను దాఁటుసముద్రముభంగి స్వేచ్ఛాప్రవర్తనములచే లోకమును మ్రింగఁజూచుచుండెను. ఇట్టి యవార్యగర్వమేదురమగు నీవంశమును దుదముట్ట నడంపక నే నీయవతారము నుజ్జగింతునేని ప్రపంచము నెల్ల నిది తాఱుమాఱుచేసి నశింపఁజేయును. ఇంతియగాక బ్రాహ్మణశాపమున నీయదువంశమునకు నాశన మాసన్నమయ్యెను. ఈకార్యము పూర్ణముగా నెఱవేఱినదిచూచి పరంధామమునకుఁ బోవ నెంచితిని అని భగవంతుఁడు పలుకఁగా విని బ్రహ్మాదిదేవతలు సంతోషించి మహాపురుషునకు నమస్క-

రించి కృతకృత్యులమైతిమని తమతమలోకంబులకుఁ దదాజ్ఞ శిరంబులఁ దాల్చిపోయిరి.

ఉద్ధవుఁడు భగవంతుని బ్రార్థించుట.

శ్రీహరి తలంచినట్లు బ్రహ్మాదు లరిగినపిదప మహోత్పాతములు పొడసూప నారంభించెను అవి దివిభవములు, నంతరిక్షభవములు, భౌమము లని ముత్తెఱంగుల నుండెను. ఎల్లరు నిదియేమి విపరీతమని యాలోచింపసాగిరి. వాని నందఱుఁజూచి నట్లే శ్రీహరియుం గాంచి యాకాలమునఁ దనచెంతనున్న యదువృద్ధులంజూచి యిట్లు పలికెను. వృద్ధులారా! మహోత్పాతములు పరంపరలుగఁ బొడకట్టుచున్నవి. మనవంశమునకు నేవిధముచేతను మీఱరానిబ్రాహ్మణశాపము కలిగెను. బ్రదుకఁదలఁచితిమేని మన మిందు నిఁకమీఁద నిలువరాదు త్వరపడి ప్రభాసతీర్థమునకుఁ బోవలయు. అది పరమపావనము. పూర్వము దక్షుఁడొసంగినశాపమున క్షయరోగము గలుగఁగాఁ జంద్రుఁ డాతీర్థమునకుంబోయి స్నానముచేసి పాపవిముక్తినొంది మరలఁ దనకళ లభివృద్ధినిగాంచఁగా యథాపూర్వముగ నొప్పెను. మనము నందు స్నానమొనర్చి దేవపితృతర్పణం బొనరించి మృష్టాన్నమున బ్రాహ్మణులకుఁ దృప్తిగావించి సత్పాత్రములకు మంచిదానము లొసంగి నౌకలసహాయమున సముద్రమును దాఁటినట్లు సకలపాపములను దాఁటుదము. అని పలుకుటయు నామహనీయునిమాటల నాలకించి యాదవులెల్లఁ బ్రభాసతీర్థమున కరుగ దృఢనిశ్చయులైరి. రథముల నాయత్తపఱచిరి.

ఆవిషయము నెఱింగి యామహోత్పాతంబులఁ గన్న

లారఁ గనుంగొనియుఁ దలంకెడుమదిగలయుద్ధవుఁడు శ్రీకృ
ష్ణునియం దత్యంతభక్తికలవాఁడు గావున నేకాంతమున శ్రీ
హరిని దర్శించి చెంతకుంబోయి ప్రదక్షిణపూర్వకముగా
నమస్కరించి కైదోయిపట్టి వినయవినమితశీర్షుఁడై యిట్లు
ప్రార్థించెను. దేవదేవేశా! యోగేశ్వరా! పుణ్యశ్రవణకీర్తనా!
పురాణపూరుషా! బ్రాహ్మణశాపమును మరలింప శక్తిగలవాఁడ
వయ్యు నీ వీయదువంశము నుపసంహరించి యీలోకమును
ద్యజింపఁబూనితివి. క్షణార్ధముకూడ నీపాదారవిందము విడిచి
యుండ నేనోపను నీపరమపదమునకు నన్నుం గొనిపొమ్ము.
మానవులకుఁ బరమమంగళమై కర్ణామృతమేయగు నీదివ్య
లీలాచరిత్రమును వీనులవిందుగాఁ గ్రోలి తక్కుంగలవాంఛల
వదలుదురు. శయ్యాసనవిహారస్థానస్నానక్రీడాశనాదుల నిన్ను
సేవించుచుండు మే మత్యంతప్రియుఁడవు నాత్మరూపుఁడవు
నగునిన్నెట్లు వదలియుండఁగలము? మహాత్మా! నీవుపయోగిం
పఁగా మిగిలినస్రక్చందనవస్త్రభూషణములను ధరించి నీయుచ్ఛి
ష్టమును భుజించుచు నీకు దాసులమై నీమాయనుండి విముక్తిం
గాంతుము. వాయు వాహరించి యూర్ధ్వరేతస్కులై
నిర్మలులు సర్వమును ద్యజించినమునులు పొందుపరమపదము
నోమహాయోగీ! కర్మమార్గములఁ బ్రవర్తించుచు నీభక్తులతోఁ
జెలిమిచేసియు నీదివ్యచరిత్రముల వినియు దుస్తరమగు
తమస్సు నుత్తరించి సుఖముగాఁ బొందుదుము. అని మనవి
చేయఁగా నంగీకరించి భగవంతుఁ డగుదేవకీనందనుఁడు
ఏకాంతభక్తుఁడగు నుద్ధవు నుద్ధరించుపొంటె నిట్లుపదేశించెను.

మహాశయులారా ! భగవంతునకుఁ బక్షపాతము

లేదనియుఁ, గౌరవులు భూభారభూతులుగా నుండ నెట్లు నశింపఁజేసెనో యట్టి దుర్వృత్తులగు యదువంశీయుల నెల్ల నశింపఁజేయ సంకల్పించె ననియు మనము తెలిసికొనవలయును. భగవత్సంకల్పము ననుసరించియే యుత్పాతములు తోఁచెను. సర్వాంతర్యామి కావున సంకల్పించినతోడనే యనేక కాలమున నఖిలబ్రహ్మాండమును వ్యాపించును. కాన నాఁటి నేఁటి వేలును, ఇతరులగు బ్రహ్మాదులసంకల్పము లట్టివి కావు. ఈ విషయమునే "సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః, యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్." అనుభావమున శ్రీహరి గీతాశాస్త్రమున నర్జునున కుపదేశించెను. కాఁబట్టి ధర్మసంరక్షణతత్పరుఁడగు కృష్ణునకు నేతాదృశ పక్షపాతము లేదు. ఈవిషయమే ముఖ్యముగా మనము తెలియఁదగును ఇఁకఁ దర్వాతి భగవదుపదేశము నాలకింపుఁడు.

శ్రీహరి యుద్ధవునకు జ్ఞాన ముపదేశించుట.

* ఉద్ధవా! నీవేరీతిగా నూహించి చెప్పితివో నేనా చేయఁబూనియున్నవాఁడను జుమీ. ఇంతకుఁ గొంతముం బ్రహ్మాశంకరాదు లరుదెంచి నాకడను గోరుచున్నారమని తెల్పిరి. బ్రహ్మావేఁడికోలు నంగీకరించి నేనే కార్యముల సాధింప నిజాంశమున నవతరించితినో యాకార్యము లెల్ల నెఱవేర్చితిని. విప్రశాపనిర్దగ్ధమగు యదుకులము పరస్పరకలహముల నశించును. నేఁటి కేడవనాఁడు సముద్ర మీ ద్వారకానగరమును ముంచివేయును. నే నీలోకమును వదలునాఁడే కలి ప్రవేశిం

* ఇదియును దాని యనుబంధమగు నేడవ యధ్యాయమునుండియే గ్రహింపఁబడినది.

చును. దాన నీలోకము నష్టమంగళం బయ్యెడు. *కలియుగ మున జను లధర్మాసక్తు లగుదురు. కాఁబట్టియే నే నీలోకమును వదలినపిదప నీ కిమ్మహీతలము వాసార్హము కానోపదు. కావున నుద్ధవా! నీవు సర్వమును వదలి సర్వజనబాంధవస్నేహమును బరిత్యజించి మనస్సు నచంచలముగ నాయందుఁ గుదురుకొనఁ జేసి సర్వదర్శనుఁడవై భూమి నెల్లఁ దిరుగుచుండుము. మనస్సుచే వాక్కుచేఁ జక్షుస్సులచే శ్రవణాదులచే గ్రహింపఁ బడుపదార్థమెల్ల మాయామయంబనియు నశాశ్వతమనియుఁ దెలిసికొనుము. చంచలచిత్తునకు భేదవిషయమగు భ్రమను గుణదోషభాజనంబగు. విహితకర్మము, దానినివదలుట, నిషిద్ధ కర్మము అను భేదము గుణదోషమతికిఁగాని వివేకవంతునకుఁ గాదని యెఱుంగుము. కాఁబట్టి యింద్రియముల జయించి మనస్సు సమాహితముగనుండ నియమించి †యీప్రపంచ మంతయు నపరిచ్ఛిన్నాత్మయందు నాయాత్మకధీశ్వరుఁడనగు నా యందును జూడుము. శ్రుతితాత్పర్యనిశ్చయమునఁ దదర్థానుభవ మును సంపాదించుకొని యాయాత్మానుభవమునఁ జిత్తము సం తుష్టినొందఁగా శరీరులకాత్మభూతుఁడనై వర్తింతు వేనివిఘ్నము లబాధ నీకుఁగలుగదు గుణదోషములకు రెండింటికి నతీతుఁడు నిషిద్ధములమానుటయందును, విహితాచరణమునందును బ్రవ ర్తించునుగాని దోషబుద్ధిని నివృత్తియు గుణబుద్ధిచే ననుష్ఠాన మును జేయఁబూనఁడు. అట్లు చేయఁబూనినవాఁడు నిర్విష యుఁడు కాఁడని యెంచవలయును. మఱియు నర్భకునివలె సంకల్ప

* జనోఽధర్మరుచిర్భద్ర భవిష్యతి కలౌ యుగే. అని మూలము.

† ఆత్మనీక్షస్వ వితతమాత్మానం మయ్యధీశ్వరే. అని మూలము.

విరహితుఁడై పూర్వసంస్కారమూలమునఁ జేయుచుండు. సర్వ భూతములయందు సుహృద్భావముగలిగి శాంతిగలిగి జ్ఞాన విజ్ఞాననిశ్చయముగలిగి జగంబులనెల్ల నాయాత్మవలెఁ జూడఁ జాలునాతఁడు క్రమ్మఱ నీసంసారక్లేశమును గాంచఁడు

అని యిట్లు పరమేశ్వరుఁడు చెప్పఁగా విని యుద్ధవుఁడు తత్త్వము నెఱుంగఁగోరి భగవంతునకు నమస్కరించి యిట్లు ప్రశ్నించెను. యోగేశ్వరా! యోగాభిరతా! నిశ్శ్రేయఃప్రాప్తికి సన్న్యాసలక్షణయోగము చెప్పితివి. విషయాభిలాషగల యాత్మ గలుగువారలకీ కామత్యాగము దుష్కరము. అంతియ కాక నిన్ను సేవింపనివారల కయ్యది శక్యమే కాదని తలంచు చున్నాఁడను. తమయుపదేశము నొందిన నేను నీమాయావిర చితంబైనపరివారమగు దేహమునై సహం మమాభిమాన ములుంచిన మూఢచిత్తుఁడను. అట్లుగావున భవదుపదేశము చేత సాధించు విధముగా నీభృత్యుఁడనగు నన్ను శిక్షింపుము. స్వయంప్రకాశుఁడవు. సత్యాత్ముఁడవు. ఇట్టి నీవు తప్ప నిం కొక్కఁడు దేవతలయందు గూడ నాకు బోధించువాఁడు గాన రాకున్నాఁడు. బ్రహ్మాదులుకూడ నీమాయచేఁ జిత్తములు లోఁబడఁగా విషయములయం దాసఁబూనియున్నారు. కాఁబట్టి యనవద్యుఁడవై పారమునని యెవ్వరికిఁగాని తెలియరాకుండ నుండుచు, సర్వజ్ఞుఁడవై యీశ్వరుఁడవై ప్రతిహతములేని వైకుంఠమున నుండువాఁడవై నరునకు మిత్రుఁడవై యలరుచు నారాయణుఁడవగు నిన్ను సంసారదుఃఖతాపములను విసిగి రక్షింపుమని శరణువొచ్చెదను అని విన్నవించిన నుద్ధవునిం గాంచి శ్రీకృష్ణుఁ డిట్లు పలికెను.

ప్రియభక్తుఁడా! వినుము. లోకతత్త్వవేత్తలగు మునులుతలఁచుగా విషయవాసనలనుండి తమ్ము నుద్ధరించుకొందురు. విశేషించి పురుషుఁడు తనకుఁదానే హితాహితజ్ఞానము నందు గురువగును. ప్రత్యక్షానుమానములచేత నతఁడు శ్రేయస్సుగాంచును. పురుషత్వమునందునుసాంఖ్యయోగవిశారదులగు విద్వాంసులు సర్వశక్త్యుపబృంహితుఁడనగు నన్ను సవిస్తరముగఁ గాంతురు. ఉద్ధవా! ఒక్కపాదముగలవానిని రెండుపదములుగలవానిని, మూఁడు పాదములుగలవానిని, నాల్గుచరణములుగలవానిని, ననేకపదములుగలవానిని, పాదములేలేనివాని నీరీతి ననేకమూర్తులను సృజించియున్నాఁడను. అందు మానవదేహమే నన్నుఁ జక్కఁగా నెఱుంగఁదగినది గాన మిక్కిలి నాకుఁ బ్రియమైనది. భక్తా! ప్రత్యక్షముగాఁ గనఁబడుచున్న రూపాదిలక్షణములచేతఁగాని యనుమానలక్షణము చేతఁగాని గ్రహింప నలవిగానివాఁడనుగదా. కావున మానవులలోఁ గొందఱుమాత్రమే యప్రమత్తులై యహంకారాదివ్యతిరిక్తుఁడ నగు నన్ను గుణయుక్తములగు హేతువులచే విమర్శించి వెదకుచుఁ గనుఁగొందురు. బుద్ధ్యాదిగుణములకు స్వప్రకాశుఁ డొక్కఁడు లేకయుండినను బ్రకాశము కలుగదనియు బుద్ధ్యాదికరణంబులు కరణత్వమునం జేసి కర్తృప్రయోజ్యములని వ్యాప్తిని గల్పించియు నన్వేషణం బొనర్తురు.

అవధూతయదుసంవాదము నుద్ధవునకు శ్రీహరి తెల్పుట.

ఉద్ధవా! ఈవిషయమై పెద్దలు పురాతనమగు నొకయితిహాసము నుదాహరింతురు. అది మహాతేజుఁడగు యదువునకు

నవధూతకును జరగినసంవాదము. దానిం దెల్పిన నీప్రశ్నము నకుఁ దగినయుత్తరమగును. శ్రద్ధగా నాలకింపుము. బ్రాహ్మణుం డొకండు భయమనునది యెట్టిదో యేవిషయమునందు నెఱుంగక తిరుగుచు శీతోష్ణాదిద్వంద్వసహిష్ణువైయుండెను. అవధూత యని యాతని నెల్లరుం బిలుతురు. ఆయవధూత నొక్కనాఁడు యదువుచూచి సకలధర్మవేత్త కావున నిట్లు భాషించెను విప్రప్రవరా! విద్వాంసుఁడవయ్యును బాలునివలె నేకర్మము నొనరింపక తిరుగుచుందువు. అత్యంతనిపుణమగు నీబుద్ధి యెట్లుకలిగినది? ప్రాయికముగా మానవులు ధర్మార్థకామములయందును వానికి సాధనముల వెదకుటయందును, ఆయుశ్శ్రీకీర్తి ప్రభృతుల నొందఁగోరియుఁ బ్రవర్తించుచుందురు. నీవో యట్టికార్యములయం దొక్కదానినేని చేయకున్నాఁడవు. చేయ నూహించినట్లు నగపడదు. కేవలము జడునివలె నున్మత్తునిరీతిని బిశాచముచందంబునఁ బ్రవర్తింతువు. ఏకార్యముచేయను సమర్థుఁడవే యగుదువు. విద్వాంసుఁడవు. సర్వకార్యదక్షుఁడవు. సుందరాంగుఁడవు. మితభాషివి. ఐనను జడోన్మత్తపిశాచచర్యల ననుసరించుచున్నావే ఏల? జనులెల్లఁ గామలోభజనితమహాగ్నిచేఁ గాల్పఁబడుచున్నవారు నీవన్ననో గంగాప్రవాహమున మునింగిన గజరాజుచందమున ముక్తుఁడవై యాసంతాపము నించుకంతయేఁ గాంచక హాయిగా నున్నాఁడవు. విషయానుభవము లేక భార్యాదిసంసారము లేకయుండు నీ కాత్మానంద మొదవుటకుంగల కారణ మెయ్యదియో యెఱుంగఁజాలకున్నాను. దాని నెఱింగింపుమని యడిగెను. జ్ఞానసంపన్నుఁడై ప్రాజ్ఞుఁడగు యదు విట్లు ప్రశ్నింపఁగా నాయవధూత వినయ

వుల యవ్యక్తమధురాలాపముల నాలకించుచు మహానంద మనుభవించుచు వానిపక్షముల స్పర్శమునకు హాయిచెంది మెచ్చుచుండెను. శక్తివంచనములేక వానిఁ బెంచుచుండెను.

ఒక్కనాఁడాపావురములు రెండుపిల్లలను గూఁటిలో నునిచి యెఱచికై కాననమున కేగెను. అత్తరుణముననే వ్యాధుఁడొక్కఁడు మార్గవశమున నచ్చటి కరుదెంచి వల యొడ్డి వానిం బట్టుకొనియెను. అవ్వేల నప్పావురము లాహారంబు గొనివచ్చి వలలోఁ దగులుకొనిన పిల్లలంగాంచి పరితపించుచుండ నాఁడు కపోతము ప్రీతిభరింపరామి నచ్చటికరిగి తానును స్మృతితప్పి యవ్వలలోఁబడియెను కపోత మవ్వానిం గాంచి తనకంటె నధికమని తాఁ బ్రేమించు ప్రియురాలును తనబిడ్డలును వలలోఁ దగులుకొనుటఁ దలంచి భరింపరాని దుఃఖమున నయ్యో! నే దృష్టహీనుఁడను. దుర్మతిని. అల్ప పుణ్యుఁడను. కావుననే యింకను విషయసుఖముల ననుభవించి తృప్తినొందకయున్నాను కానఁ గృతార్థుఁడను గాకపోయితిని. ఇంతలో ధర్మార్థకామములను మూఁడు పురుషార్థములకును సాధనభూతమగుగృహస్థాశ్రమము నాకు వృథయైనదికదా! నాభార్య పతివ్రత. ప్రియమునే నాకుఁగోరునది. అనురూపయైనది. నేనే దైవమని తలంచునది. అట్టి నా యీభార్య నన్ను వదలి నాగృహము పాడుపెట్టి తాను సాధువులగుతనయులతో స్వర్గమునకుఁ బోవుచున్నది. నే నిట్లు భార్యాపుత్రహీనుఁడనై దీనుఁడనై యీపాడుగృహమునందుండి యేపురుషార్థమును సాధింప బ్రదికియుండఁ గోరవలయునో తెలియకున్నది సర్వము పోఁగొట్టుకొని దుఃఖముతో జీవింపవలయునా. అని యనేక

భంగుల విలపించెను. ఇట్లు విలపించుచుఁ దనబిడ్డలు వలలోఁ జిక్కియుండుటం గాంచి మూర్ఛిల్లి మూఢుఁడగుట దాను నా వలలోఁ దగులుకొనియెను. క్రూరాతిక్రూరుఁడగు బోయ వాని నన్నింటిని దీసికొని కృతార్థుఁడై యింటికింజనియెను.

ఆకపోతములరీతిగా నశాంతుఁడై ద్వంద్వములకుం జిక్కి యందేమో సుఖమున్నదని సంతసించుకుటుంబి దీనుఁడై దుఃఖములపాలగును. పక్షిజన్మము వివేకశూన్యము. మానవ జన్మ మట్టిదికాదు. మోక్షద్వారమును భేదింపఁగలది. అట్టి మానవదేహమును బడసియు గృహములయందుఁ గపోతము రీతిఁ దగులుకొని శ్రేయస్సాధనమార్గము నెఱింగియు నధోగతి పాల్పేయువృత్తుల నవలంబించి క్లేశపడువాఁడు పడిపడిఁజెడు. * ఇంద్రియములమూలమునఁ గలుగుసుఖము స్వర్గమునందును నరకమునందును ప్రారబ్ధవశమున లభించును దుఃఖమును గోరకున్నను లభించునట్లు సుఖముకూడ లభించును. కావున బుద్ధిమంతుఁడు వానింగోరఁడు. అజగరవృత్తి యనఁగా నాహారము మిగుల రసవంతముగాని రసహీనముగాని యధికముగఁ గాని యల్పముగఁగాని దైవవశమున నెంత దొరకునో యంత మాత్రమునఁ దృప్తినొందుట చాలదని ప్రయత్నముచేయ కుండుట యని యెఱుంగుము. అట్లే పకొని నిర్వ్యాపారుఁడై దైవవశమున సుఖమో దుఃఖమో కలుగునని నిశ్చయించి దొర కినయాహారమును గొని సంతృప్తినొంది ధీరుఁడై యన్నము లభింపదేని నిరాహారుఁడై యింద్రియబలము సహనము శరీర బలముగలిగిన దేహమును ధరించి దానిని గర్మములందుఁ జొను

---

* ఇటనుంజి యెనిమిదవయధ్యాయమునుండి సంగ్రహింపఁబడినది.

పక శయనించి నిద్దురమాని స్వార్థమును బరికించుచు నే పనికిం బూనరాదు. సముద్రమువలె మాని వెలుపలఁ బ్రసన్నుఁడై యంతస్సునందు గాంభీర్యముగలిగి యితరులకుఁ దనశక్తి తెలియరాకయుండనుండి యనతిక్రమణీయుఁడై కలఁచి పుచ్చరాక వర్తించుచుఁ బ్రవాహములు వచ్చినపుడు హెచ్చుట అవిరాని తఱిఁ దగ్గిపోవుట యను భేదము సాగరమునకు లేనిచందమున విషయసమృద్ధిగలిగినను లేకయున్నను మోదమును ఖేదమును గాంచక సముఁడై భగవంతునిపై మది నిలుపవలయును.

* భగవన్మాయవలె స్త్రీరూపము మోహము నొందించునది. భూషణాదులచే సొగసు చేయఁబడిన యానారీరూపమును గాంచి మెచ్చుకొని యింద్రియవశుండగునేని యగ్నిజ్వాలం గాంచి మోసపోయి దానియందుఁబడు మిడుతవలె నంధంతమస్సునందుఁ బడును. కావున నీపతంగదృష్టాంతమున ననాసక్తి నేర్చితి. తుమ్మెద పూవులకు నొప్పికలుగకయుండ నందుఁగలమకరందము నించుకగా గ్రహించుచు నందందుఁ దిరుగుచుండునది మధుకరవృత్తియగు. ఆవృత్తిని బరీక్షించి దేహయాత్రామాత్రము 'గృహస్థులకు హానికలుగకయుండ నాయాగృహములయందు నించుకించుక భిక్ష మార్జింపవలయునని తెలిసికొంటిని తుమ్మెద పెక్కుపూవులుచూచి యన్నింటియందుఁ గలసారమును గొంచెముగా గ్రహించుచుండుటం దిలకించి యల్పములు మహత్తరములు నగు శాస్త్రములనుండి సారము గొనఁదగునేగాని యొక్కదానిసారమే కైకొని తృప్తి

*దృష్ట్వా స్త్రియం దేవమాయాం తద్భావైరజితేంద్రియః, ప్రలోభితః పతత్యంధే తమస్యగ్నౌ పతంగవత్. ౮. ౭. అని మూలము.

పడరాదని నేర్చితిని. భిక్షమునకుఁబోయినపుడు ప్రాప్తించిన పదార్థమును దోసిటంగొని తినవలయునే కాని యిది రేపటికని యిది మాఁపటికని కూడఁబెట్ట రాదు. అట్లు కూడఁబెట్టినయెడలఁ దేనెటీఁగ శ్రమించి కూడఁబెట్టిన తేనియను బరు లాయీఁగను బొలియించి దానిం గైకొనుచున్నారుకదా ఆరీతిగనే సేకరించిన ద్రవ్యమును లుబ్ధు లాతనికిం గీడుగావించి గ్రహింతురు. కాన నది మంచిది కాదని నేర్చితిని.

* భిక్షుకుఁడు నారిని దారువుతోఁ జేయఁబడినదానినైనను గాలితోనైనఁ దాఁక రాదు తృణాదులఁ గప్పియున్న గోతిమీఁద నుండు స్త్రీగజమును దారువునఁ జేయఁబడినదానిం గనఁబఱచు టెఱుంగక దానిని దాఁకఁగా పురుషగజ మావివరమునఁ బడు చందమునఁ దాను బట్టుపడుచున్నాఁడు. ఆత్మ మృత్యురూపిణి స్త్రీయగును. దానిని బ్రాజ్ఞుఁ డెక్కప్పుడు సమీపింపరాదు. సమీపించెనేని మగయేనుఁగొకయాఁడుగజమునుబొంది బలాధికగజములచేఁ జంపఁబడునట్లు హాతుఁడగు. లోభి కష్టములకోర్చి యార్జించినధనము నొకరి కీయక తానును దినక మధువును గూడఁబెట్టిన యీఁగలవడువున నితరు లపహారింపఁగా దుఃఖములపాలగును. ఈదృష్టాంతమున దాఁచిపెట్టుట మంచిది గాదని తెలిసికొంటిని. మఱియు నామధుమక్షికములు కూడఁబెట్టినద్రవ్యమును మధుహారి యపహరించులాగున గృహస్థులార్జించినయన్నము యతికి భోగ్యంబగునుగాని ధనమును

*పదాపి యువతీం భిక్షుర్న స్పృశేద్దారవీమపి స్పృశన్ కరవబధ్యేత కరిణ్యా అంగసంగతః. ౧౩. అనిమూలము. గజో హి కరణీం ప్రదర్శ్య ఖాతతృణపిహితగర్తే నిపాత్య బధ్యతే అని వ్యాఖ్య.

సంగ్రహించుట తగదనియు నిశ్చయించితిని.

యతియు వానప్రస్థుఁడును భగవద్గీతలు లోనగు వానిని వినవలయునే కాని గ్రామ్యగీతముల వినరాదు. గ్రామ్యగీతాసక్తి నొందుదురేని వేటకాఁడు మృగమువలె ధ్వనిచేయఁగా విని వచ్చినమృగమువలెఁ బట్టుపడును. అంతియగాక చేటొందు. స్త్రీ లొనరించునృత్యవాద్యగీతములు మునికిఁ బనికిరావని తెలిసికొమ్ము. తొల్లి ఋశ్యశృంగుఁడు స్త్రీలయాటలఁ బాటల నాలకించి తుదకు వారలకు లోఁబడిపోయెను. కావున నది మునికి మంచిది గాదు. ఎట్టివానినేని నాలుక క్షోభింపఁజేయునది. జనుఁడు దానికిఁ లోఁబడి రసవంతమగువస్తువు నాశించునేని చేప యెఱ్ఱలను పురుఁగుల కాశపడి గాలమును మ్రింగి చచ్చునట్లు తదాశచే మృత్యువశుఁడగును. *నిరాహారులగుమునులు సర్వేంద్రియములను గెలువఁగలరుగాని నాలుకను గెలువఁజాలరు. నిరాహారునకు జిహ్వాచాపల్యము వృద్ధినొందును. ఇతరేంద్రియముల నిర్జించినను రసనేంద్రియము గెలుచునంతదనుక నాతఁడు జితేంద్రియుఁ డనఁబడఁడు. రసము నిర్జింపఁబడిన నన్నియు నిర్జితములైనవనియే నమ్మవలయును.

తొల్లి విదేహనగరమున వేశ్య యొకర్తు పింగళ యను పేరుగలది యుండెను. ఆమెవలనఁ గొన్నివిషయముల నేర్చుకొంటిని. యదూ! వానిని దెల్పెదను. ఆలకింపుము. ఆపింగళ స్వేచ్ఛావృత్తిగలిగినదియే. సర్వాలంకారములఁ దన్నలంకరించుకొనుచు రహస్యకేళికిఁ బురుషులఁ బిలుచుటకుఁగా ద్వారసీమ

*ఇంద్రియాణి జయంత్యాశు నిరాహారా మనీషిణః, వర్జయిత్వాతు రసనం తన్నిరన్నస్య వర్ధతే. అనిమూలము.

నిలుచుండి రాకపోకలు చేయువారిని జూచియుఁ దాను గోరి నంత ధనమిచ్చువారినే నెమకుచుఁ దక్కినవారిని త్రిం గొని వచ్చినను వదలుచు ధనలోభమున నిద్దురకూడఁ బోవఁగా నుండెను. అర్ధరాత్రమయ్యెను. దప్పి జనించెను. తాను గోరిన ధనమెల్ల నిచ్చువాఁడొకఁడును రాఁడయ్యెను. విసుగు తోఁచెను. కొంతసేపటికి వైరాగ్యము కల్గెను. అది సర్వజనుల కత్యంతసుఖావహము. కాన నది పొడసూపినతోడనే పింగళ నిర్వేదమునొంది యొకగీతము పాడెను. *నిర్వేదమాశాపాశ ములకుఁ గృపాణ తుల్యము. మూలచ్ఛేదము చేయును అవిరక్తు నకు దేహబంధము వదలదు. ఇఁక నామె పాడినగీత మిది. అయ్యో! మనస్సు గెలువఁజాలని నాకు మోహ మెంత వృద్ధి నొందినది? మూర్ఖురాలను గాన నీచుఁడగుపరునివలనఁ గామ ములఁగోరితిని. ఎల్లప్పుడు చెంతనుండి రతిసుఖముల నొసంగు రమణుఁడు నాహృదయమున నుండఁగా వానివదలి తెలియక యకామప్రదుఁడై దుఃఖమును, భీతి, నార్తిని, శోకమోహ ముల నొసంగువాని నొకని సేవించితిని. సంకేతము సుఖ్యము గాఁగల నింద్యవృత్తి నవలంబించి కామినీలోలుఁడు లుబ్ధుఁడు శోచనీయుఁడునగు నొకమానవునివలన విత్తసుఖములను గోరి తిని. దాన వ్యర్థముగా నాత్మ పరితాపమును గోరితిని. అస్థి నిర్మితములగు వంశస్తంభంబులుగలిగి చర్మము రోమములు నఖములఁ గప్పఁబడి తొమ్మిదిద్వారములుగలిగి విణ్మూత్రము

* నిర్వేద ఆశాపాశానాం పురుషస్య యథా హ్యసిః, న హ్యంగా జాతనిర్వేదో దేహబంధం జిహాసతి. అహో మే మోహవితతిం పశ్యతావిజితా త్మనః, యా కాంతాదసతః కామం కామ యే యేన బాలిశా. అని మూ.

ల నింద్యంబై తుచ్ఛమయియున్న యీ దేహగృహమును లోకమున నేనుదప్ప నింకొకత యెట్లు మనోహరమని నమ్మి చేరును? ఆత్మజ్ఞానము నను గ్రహించునచ్యుతుఁడు కాంతుఁడై యుండఁగా వానివదలి వేఱొక్కని గాంతునిగాఁ గోరు నిర్భాగ్యురాలను నేనొక్కదానినే యీవి దేహనగరమున మూఢురాలను. ఎల్ల దేహధారులకు మిత్రుఁడు మిక్కిలి ప్రియుఁడునగు నాత్మరూపునకు నాత్మేచ్ఛను విక్రయించి రమాదేవిచందమున నాతనింగూడి సుఖింతును. కామము లాద్యంతముఁలు గలవి. మానవులు కామము నిచ్చువారు. దేవతలు కాలవశవర్తులు. ఇట్టివారిని సేవించినభార్యకు వీరేమి ప్రియమును గూర్చిరి ? కావున సేవ్యుఁడనఁగా భగవంతుఁ డొక్కఁడే. పూర్వజన్మమున నేనేదో పుణ్యముచేసియుందును. లేకయున్న నాయందు భగవంతుఁడు ప్రీతుఁడగునా? నిజముగాఁ దొలిమేనఁ జేసినసుకృతమే లేకున్నచో సుఖమును గల్గించు దురాశానిర్వేదము నాకుఁగలుగునా? నేనదృష్టహీననే యైనయెడల గృహము లోనగువానియందుఁ ద్యాగబుద్ధియు శాంతియు నను వానిని గల్గించు నిర్వేదము దానికి హేతువులగు క్లేశములు గలిగియుండునా? మానవులను గోరునేను శ్రీమన్నారాయణుని దయాలబ్ధమగు వైరాగ్యమును శిరసావహించి యీదురాశను వదలి యయ్యధీశ్వరుని దాస్యమునొంది పరమాత్మపై శ్రద్ధ గలిగి సంతుష్టిగలిగి దొరకినదానితోఁ దృప్తినొందుచు రమణుండగు భగవంతునితోడనే విహరింతును. విషయములచే మనస్సు హరింపఁబడఁగాఁ గలవిలపాటొందుచు సంసారకూపమునంబడి కాలమహాభుజంగమునకుఁ జిక్కినమానవుని గాపాడ

నాపరమేశ్వరుఁడు తప్ప మఱెవ్వఁడు సమర్థుఁడగును? ప్రమాదంపడక యీ విశ్వమంతయుఁ గాలసర్పముచే మ్రింగఁబడినదని యెఱింగి సర్వవిషయములందు వైరాగ్యముగలిగినసమయమునఁ దనకాత్మస్వరూపుఁడే రక్షకుఁడగును అని పింగళ యీ రీతిగా నాత్మలోఁ దలపోసి కాంతాభిలాష మనుదురాశను మాని యుపశాంతినొంది శయ్యపయిం గూరుచుండెను. కాంతునిపైనిగల యాశనువదలి యాపింగళ సుఖముననే శయనించుట దలంచి యాశ మిక్కిలి దుఃఖము నొసంగుననియు నిరాశత్వ మెంతయు సుఖము నిచ్చునది యనియు గ్రహించితిని.

*అని తెలిపి మఱియు నాయవధూత యిట్లు తెలిపెను. రాజా! మానవునిమది కేయేవస్తువత్యంతప్రియముగనుండునో దానిని బరిగ్రహించుట మిక్కిలి దుఃఖము గలిగింపనది హేతువగును. ఈవిషయమునెఱింగి యేమియుఁగోరనివాఁడు మిగుల సుఖమును గాంచును. కురరమనఁ బరఁగుచిట్టిపిట్ట యెందో తిరిగి మాంసమును సంపాదించుకొని నోట నునుచుకొనియుండఁగా మాంసము దొరకకచింతించుబలవంతములగు పక్షులు దానిని జంపఁబూనును అది దానిని విడిచినచో నాభయము తొలఁగ సుఖించును. మానావమానములను గృహసంతానాదిరూపమగు దురంతచింతను వదలి బాలునివలె నాత్మయందే క్రీడించుచు నాత్మయందే రతిగలిగి వర్తించువాఁడను. ఏమియుఁ బ్రపంచతత్త్వము నెఱుంగని బాలుఁడొక్కఁడు, పరమాత్మ నెఱింగినమహనీయుఁడు, వీరిద్దఱుమాత్రమే యించుకంతయుఁ జింతలేని పరమానందపూర్ణులు.

---

*ఇటనుండి తొమ్మిదవ యధ్యాయమునుండి వ్రాయఁబడినది.

మీఁదియరణి యగు. ఈరీతిగా నూహించి వానినడుమనున్న చిలుకునట్టి దారువుపదేశము. (వేదాంతార్థవిచారము) విద్య యనఁగా నెఱుఁగుట. అది ఆరెండింటికూడికవలనఁ బుట్టిన యగ్నివంటిదగును. అయ్యది యత్యంతసుఖమునుగలిగించునది. దయావంతుఁడగుగురు వుపదేశింపఁగా నేర్పఱియగుశిష్యుఁడు నేర్చుకొనిన యావిద్య త్రిగుణాత్మికయగుమాయను నిరసించును. అనఁగాఁ దొలఁగించునని యర్థము. *దానిచేత సంసారనిమిత్తములైన గుణములను గాల్చి దారువులులేని యగ్నివలె శాంతుఁడై యీప్రపంచమెల్ల యేమహాత్ముని స్వరూపమో యట్టిపరమాత్మ స్వరూపుఁ డగును. కర్మకర్తలు సుఖదుఃఖముల ననుభవించువారు నగుజీవులు నానావిధములుగ నుందురనియుఁ బుణ్యలోకములు భోగానుభవకాలము. దానిని బోధించు శాస్త్రము భోక్తయాత్మ. అనువానికి నిత్యత్వమనియుఁ దలంతువేమో. ప్రక్ఛందనాది సర్వభావస్థితి ప్రవాహరూపమున నిత్యంబగును, వానివానియాకృతులు భేదమనుబుద్ధియుం బొడము. అట్లైనచో దేహధారులకెల్ల దేహయోగనిమిత్తముచేఁ గాలమున జన్మము మొదలగునవి పలుసారులు కలుగుచుండును. అందును గర్మముల నాచరించువారికిని, సుఖదుఃఖభోగులకును స్వాతంత్ర్యము లేదని తోఁచెడిని. అస్వతంత్రుఁడగువానికే యర్థంబు గలుగునందువా? కర్మాచరణము చక్కఁగా నెఱింగినవిద్వాంసులకు సుఖము, అదియెఱుఁగని మూఢులకుదుఃఖముకలుగునన్న నియమముకూడఁ గనఁబడును.

ధానం తయోర్మధ్యమం మథనకాష్ఠమ్. అని వ్యాఖ్య. * గుణాంశ్చ సందహ్య యదాత్మమేతత్స్వయం చ శామ్యత్యసమిద్యథాగ్నిః. అని మూలము.

కర్మకౌశల్యమున మేము సుఖించువారమని ప్రల్లదములాడుట వ్యర్థమగు నహంకారమే కాని వేఱులాభము కలుగదు. సుఖప్రాప్తిని దుఃఖప్రాప్తిని వానినివృత్తి నెఱింగినవారుకూడ మృత్యువు తప్పించుకొనుత్రోవ నెఱుంగరు. వధ్యస్థానమునకుఁ దీసికొనిపోవంబడువధ్యున కెట్టియాహారపదార్థము లెట్టిసుఖములు కల్పించినను సరిపడనిచందంబున, మృత్యువు చెంతనుండి యెపుడు మ్రింగుదునా యని వేచియుండఁగా నట్టివానికే యర్థకామములును సుఖములఁ గల్పింపఁజాలవు.

కర్మమును దెలుపుశాస్త్రములమూలమున వినఁబడుచున్న స్వర్గాదిసుఖములు, కనఁబడుచున్న యీలోకమువలె స్పర్థ, అసూయ, నాశము, వ్యయము లనువానిచే దుష్టములు. కామవిషయమున ననేకవిఘ్నములు గలుగుటంజేసి నిష్ఫలంబు. విఘ్నములపోఁడున భీతినొందక ధర్మము ననుష్ఠించువాఁ డార్జించుపుణ్యస్థానమును బొందు టెట్లని ప్రశ్నింతువేని సమాధానమును వినుము. యజ్ఞముచేయువాఁడు మానవలోకమున దేవతల నారాధించి స్వర్గమునకుంబోయి యందుఁ దానార్జించిన దివ్యభోగములను దేవతలతో సమానముగ ననుభవించి తన పుణ్యమునకుఁ బ్రతిఫలముగా శుద్ధవిమానమున దేవతలయంతరమందు మంచివేషమును దాల్చి గంధర్వులపాటల నాలకించుచు నందనోద్యానము లోనగుపూఁదోఁటల నారీతిలకముల తోఁగూడి క్రీడించుచుఁ దనయధోభ్రంశము నెఱుంగఁడు. అతఁడు సంచితమగుపుణ్యము గలుగునంతదాఁక దేవలోకమునందు సుఖపడిపుణ్యము ముగియఁగాఁ గాలముపడఁద్రోయఁగా గ్రిందఁబడు. అధర్మనిరతుఁడగునేని యసజ్జనసహవాసమున

జితేంద్రియుఁడుగాక కామపూరితాత్ముఁడై దీనుఁడై యధికాశగలిగి కాంతాలంపటుఁడై భూతహింసకుఁడై విధివిహితముగఁగాక స్వేచ్ఛగాఁ బశువుల వధించుచు భూతప్రేతగణముల నారాధించుచుఁ బరవశుఁడై నరకములకుఁ బోయి భరింపరాని తమస్సునొందును. కర్మము లెట్టివైనను దుదకు దుఃఖమునే కలిగించును. కావున వానినే చేయువాఁడా దేహముచే మఱొకదేహముం బొందును. మరణము స్వభావముగాఁగలదేహము నెత్తువారికి సుఖము సుంతయైనఁ గలుగదనుట సత్యము. లోకములకు లోకములఁ బాలించువారికిని మఱియుఁ గల్పాంతముదనుక బ్రదుకువారలకు రెండుపరార్ధములను కాలమాయుస్సుగలబ్రహ్మకుంగూడనావలన భయము తప్పదు.

ఇంద్రియములు కర్మములనుబుట్టించును. సత్త్వాదిగుణములాయింద్రియములను గర్మములయందుఁ బ్రవేశింపఁజేయును. ఇంద్రియాదిసంయుక్తుఁడై జీవుఁడు కర్మఫలముల ననుభవించుచున్నాఁడు. గుణవైషమ్యము గలుగునంతకు నాత్మకు నానాత్వంబును, ఆత్మనానాత్వముండుదనుకఁ బారతంత్ర్యము, ఆపారతంత్ర్యముగలుగునంతపఱకు నీశ్వరభయంబునుగలుగు. గుణవైషమ్యమును, తత్కృతములగు కర్మభోగములను సేవించువారు శోకాక్రాంతులై మోహమొందువారు. మాయాకృతమగుక్షోభము గలుగఁగా, నన్నుఁ గాలమని, ఆత్మయని, ఆగమమని, లోకమని, స్వభావమని, ధర్మమని యనేకప్రకారములఁ బలుకుచుందురు.

అని భగవంతుఁడు పలుకుటయు నుద్ధవుఁడు శ్రీహరిం

గాంచి యిట్లు ప్రశ్నించెను. దేవా! దేహజములగు గుణముల యందు వర్తించుచుండు నాత్మ తద్గుణములచే బద్ధుం డెట్లు కాఁడు? అనావృతుం డైన కారణమున బద్ధుఁడు కాఁ డందు వేమో. అనావృతునకు బంధ మెట్లు కలుగును? బద్ధుఁడు ముక్తుఁడు నెట్లు వర్తింతురు? ఎట్లు వినోదింతురు? ఏది భుజియింతురు? దేనిని వదలుదురు? యానాసనశయనాదు లెట్లు చేయుదురు? ఏయే గుఱుతులం బట్టి వారి నెఱుంగందగును? ఈ ప్రశ్నార్థముల నాకుఁ దేటపడునట్లు బోధింపుము. ఆత్మ యొక్కండయ్యు ననాదిగుణములసంబంధముచేత నిత్యబద్ధుండగుననియు ముక్తి జన్యమగు వస్తు వేదైన ననిత్యము గాఁబట్టి యయ్యది నిత్యమనియు, నాత్మ నిత్యముక్తుఁడనియు నిన్నిసంశయములు నాకుం గలవు వానిం దొలఁగింపుమని ప్రార్థింప నా శ్రీహరి యిట్లు పలికెను.

బద్ధముక్తులగుఱుతు లుద్ధవునకు హరి తెల్పుట.

భక్తవర్యా! ఉద్ధవా! ఆత్మ బద్ధుఁడని ముక్తుఁడని యుపపాదించుట నాయధీనము గు మాయామూలమునఁ గల్గినది గాని వాస్తవము గాదు. గుణము మాయామూలము గావున బంధము మోక్షము ననునవి రెండును నాకుఁ గలుగవు. స్వప్నము బుద్ధివివర్తమై మిథ్య యగుతీరున శోకమోహములును సుఖదుఃఖములును దేహసంయోగవియోగములును మాయాకృతములు గావున సత్యములన వలనుపడదు. విద్యావిద్యలను శక్తులు రెండుగూడ శరీరధారులకు బంధమోక్షములను గావించునని యెఱుంగుము. మదీయములగు నాశక్తు లనాదులు మదీయ మాయానిర్మితములు. నాయంశమునఁ గలిగి యద్వితీయుఁ డైన జీవునకు నవిద్యాయోగమున ననాదిబంధమును, విద్యా

ముఁలుగా నుండునుగదా. నేను బ్రపన్నుఁడనుగాన నా కీవిష యము నుపదేశించి కృతకృత్యునింజేయుము. నీ వాకాశము రీతి నిస్సంగుఁడవు. ప్రకృత్యతీఁడవగు పురుషుఁడవు. పర బ్రహ్మావు నీవే. భక్తులు ప్రార్థించుటంజేసి పృథక్పరిమితమగు దేహమున నవతరించితివి. కావున నాకు వాంఛితము ఫలింప బోధింపుము. అని యుద్ధవుఁడు శ్రద్ధాళువై ప్రశ్నింపఁగా శ్రీ కృష్ణుఁ డిట్లనియె.

సాధువులలక్షణములు.

ఉద్ధవా! చక్కనిప్రశ్నము చేసితివి. ఇది లోకమునకు బహూపకార మొనరించును. దీనికిఁ దగుసమాధానమును జెప్పెదను. చక్కఁగా నాలకింపుము. ఆలకించినదానిని మది నిలుపుకొనుము. దానిని బాత్రులగువారలకుం దెల్పుము. *కృపాళువు, (అనఁగాఁ బరదుఃఖములం గాంచియోర్వఁజాలని వాఁడు) ఎవ్వారికే నేసమయమునైన ద్రోహముచేయనివాఁడు, క్షమ, సర్వశరీరులయందుఁగలవాఁడు, సత్త్వగుణము ప్రధా నముగాఁగలవాఁడు, అసూయాదిదోషములులేనివాఁడు, సుఖ

---

*కృపాళురకృతద్రోహ స్తితిక్షుస్సర్వదేహినాం, సత్యసారోనవద్యాత్మా సమస్సర్వోపకారకః. ౨౯. కామైరహతధీర్దాంతో మృదుశ్శుచిరకించనః, అనీహో మితభుక్ఛాంతస్థిరో మచ్ఛరణోమునిః. ౩౰. అప్రమత్తో గభీరాత్మా ధృతిమాన్ జితషడ్గుణః, అమానీ మానదః కల్యోమైత్రః కారు ణికః, కవిః. ౩౧. ఆజ్ఞాయైవం గుణాన్ దోషాన్ మయాదిష్టానపి స్వకాన్, ధర్మాన్ సంత్యజ్య యస్సర్వాన్ మాం భజేత్సోఽపి సత్తమః. ౩౨. అని మూలము.

దుఃఖాదిద్వంద్వములయందు సమత్వమున వర్తించువాఁడు, సర్వప్రాణుల కుపకారమొనరించువాఁడు, కామములను లోఁబడని చిత్తముగలవాఁడు, అంతరింద్రియ బాహ్యేంద్రియనిగ్రహముగలవాఁడు, కఠినతలేని మనస్సుకలవాఁడు, సదాచార పరాయణుఁడు, కొంచెమేని పరిగ్రహింపక యుండువాఁడు (అప్రతిగ్రహీత), దృష్టాదృష్టక్రియాశూన్యుఁడు, లఘువగు నాహారమును గొనువాఁడు, నియతాంతఃకరణుఁడు, స్వధర్మమున నిశ్చలుఁడు, మదేకాశ్రయుఁడు, మననశీలుఁడు, సావధానుఁడు (శ్రద్ధతోఁ గూడినవాఁడు), నిర్వికారచిత్తుఁడు, విపత్తులయందును దీనుఁడు కానివాఁడు, క్షుత్పిపాసలు శోకమోహములు, జరామృత్యువులు నను నీయాఱును షడూర్మ్యు లనఁబడును. వాని జయించినవాఁడు, మర్యాదను గోరనివాఁడు, ఒరులకు మర్యాదగల్పించువాఁడు, ఇతరులకు బోధించు నేర్పుగలవాఁడు, వంచకుఁడు కానివాఁడు, కరుణగలిగియే యెల్లప్పుడు ప్రవర్తించువాఁడు, చక్కని పరమాత్మజ్ఞానముగలవాఁడు ఉద్ధవా! ఈలక్షణములుగలవాఁడే సాధువనంబడును. ధర్మము నాచరించినచోఁ జిత్తశుద్ధి లోనగుగుణములు లభించుననియు దానిని మానిన దోషములు గలుగుననియు, మదాజ్ఞారూపములగు వేదములు బోధించు. కాన వాని నెఱింగియు దృఢభక్తి గలిగి యాస్వధర్మములఁ బరిత్యజించి నన్నే సేవించువాఁడును సాధువనంబడును. నే నెట్టివాఁడనో ఎంతవాఁడనో యని పెక్కుసారులు చర్చించి శాస్త్రమూలమున నెఱింగి యనన్యభావమున నన్నారాధించువారును నా కత్యంతభక్తు లగుదురు.

భక్తిలక్షణములు.

* ఇఁక భక్తిలక్షణముల నుపదేశింతు వినుము. మదీయ ప్రతిమలను నాభక్తులను దర్శించుట, స్పృశించుట, పూజించుట, పరిచర్యచే నలరించుట, స్తుతించుట, వినయము గనఁబఱచుట, గుణకర్మములఁ గీర్తించుట యనునవియు; నాకథాశ్రవణమున శ్రద్ధగలిగియుండుటయు, నన్ను ధ్యానించుటయు, సర్వలాభములను నాకర్పించుటయు, నాసంబంధములగు జన్మాష్టమ్యాదివ్రతోత్సవానుమోదనము, గీతము నృత్యము వాద్యములు అనుదానిగోష్ఠితో దేవాలయమున నుత్సవము లొనరించుటయు, నాయాత్ర చేయుటయు; చాతుర్మాస్యైకాదశ్యాదులగు నెల్లపర్వముల (ముఖ్యతిథులు)యందు బలివిధానము నడపుటయు, వైదికములు తాంత్రికములు నగుదీక్షలనొందుటయు, నావ్రతముల నాచరించుటయు, నాప్రతిమలస్థాపించుటయందుఁ

---

* మల్లింగ మద్భక్తజనదర్శనస్పర్శనార్చనం, పరిచర్యాస్తుతి ప్రహ్వ గుణకర్మానుకీర్తనం. ౩౩. మత్కథాశ్రవణే శ్రద్ధా మదనుధ్యానముద్ధవ, సర్వలాభోపహరణం దాస్యేనాత్మనివేదనం. ౩౪. మజ్జన్మకర్మకథనం మమ పర్వానుమోదనం, గీతతాండవవాదిత్రగోష్ఠీభిర్మద్గృహోత్సవః. ౩౫. యాత్రా బలివిధానం చ సర్వవార్షికపర్వసు, వైదికీ తాంత్రికీ దీక్షా మదీయవ్రతధారణం. ౩౬. మదర్చాస్థాపనే శ్రద్ధా స్వతస్సంభూయచోద్యమః, ఉద్యానోపవనక్రీడాపురమందిరకర్మణి. ౩౭. సమ్మార్జనోపలేపాభ్యాం సేకమండలవర్తనైః, గృహశుశ్రూషణం మహ్యం దాసవద్యదమాయయా. ౩౮. అమానిత్వమదంభిత్వం కృతస్యాపరికీర్తనం, అపి దీపావలోకమ్మే నోపయుంజ్యాన్నివేదితం. ౩౯. యద్యదిష్టతమం లోకే యచ్చాపి ప్రియమాత్మనః, తత్తన్నివేదయేన్మహ్యం తదానంత్యాయ కల్పతే. ౪౦. అని మూలము.

జక్కని యాసక్తికలిగియుండుటయు, నాకొఱకు నుద్యానము లను ఫలవృక్షశ్రేణులను వృద్ధిచేయుటయందు, నాక్రీడా స్థానములను మందిరముల నిర్మించువిషయమందును శ్రద్ధగలిగి యుండుటయు, ఆకార్యములందుఁ దా నితరులం బ్రోత్సహించి సాగించుటయు, మఱియు నామందిరములను అలికి ముగ్గులు విచిత్ర రీతుల నలంకరించి యోడుదీర్చి కపటములేక దాసునివలె నలంకరించుటయు, నభిమానమునీడుటయు, దాంభికత్వమును, దొలఁగియుండుటయుఁ, దానొనరించినసేవను బొగడుకొనకుం డుటయు, నితరులు నివేదించినదీపమునుగాని తానునివేదించిన వానినిగాని తనపని కుపయోగింపకయుండుటయును, లోకమునకు మిక్కిలి యిష్టముగానున్నదానిని విశేషించి తనకుఁ బ్రియంబగుదానిని, నాకు నివేదించుటయు ననునవియే భక్తిలక్షణ ములు. ఈ భక్తి యనంతఫలప్రదమని యెఱుఁగుము.

పదునొకండు పూజాస్థానములు.

సూర్యుఁడు, అగ్నిహోత్రుఁడు, బ్రాహ్మణుఁడు, గోవులు, విష్ణుభక్తుఁడు, ఆకాశము, వాయువు, జలము, పృథివి, ఆత్మ, సర్వభూతములు నను నీపదునొకండును మదీయపూజకుఁ దగి నస్థానములు. సౌరసూక్తరూపములగు సుప్రస్థానములచేత సూర్యునియందును, వేదపూతమగు పురోడాశముచే నగ్ని హోత్రునియందును, అతిథిపూజచేబ్రాహ్మణునియందును,తృణము లోనగువాని నొసంగుటచేత గోవులందును, బంధువులను సత్కరించునట్లు సమ్మానముచేత విష్ణుభక్తునియందును, ధ్యాన నిష్ఠచే హృదయాకాశమునందును, ప్రాణదృష్టిచేత వాయువు నందును, తర్పణాదులచే జలములయందును, రహస్యమంత్ర

న్యాసములచేత భూమియందును, భోగములచేత నాత్మయందును, సమత్వప్రవర్తనముచేత సర్వభూతములయందును శంఖచక్రగదాపద్మమనోహరచతుర్భుజుండనగు నన్నే సమాహితచిత్తుండై యిష్టాపూర్తము లనువ్రతముల నన్నే సర్వదా యారాధించునాతండు నాయందుభక్తి గలిగి దానిసామర్థ్యముచేతను సాధుసమారాధనముచేతను నావిషయకమగుదివ్యజ్ఞానమును బొందు ఉద్ధవా! *సజ్జనసాంగత్యముగల్గి భక్తియోగముచేతం దప్ప వేఱొక్కమార్గమున సంసారసాగరమును దరించుమార్గము సాధారణముగాం గనంబడదు నేనే సాధువులకు ముఖ్యాశ్రయము. నీవు నాకత్యంతభృత్యుండవు. సఖుండవు. కావున నొకరహస్యవిషయమును దెలిపెద. అవధరింపుము.

సాధుసంగమహాత్త్వము హరి యుపదేశించుట.

† ఉద్ధవా! ఆవిషయము పరమగోప్యము సుమీ. సర్వసంగములను నివర్తింపంజేయునది సత్సహవాసమని నమ్ముము. ఆయది నన్ను వశీకరించునట్లు యోగము, సాంఖ్యము, ధర్మము, స్వాధ్యాయము, తపస్సు, సన్న్యాసము, ఇష్టాపూర్తములు, భూరిదక్షిణలు, వ్రతములు, జ్యోతిష్టోమాదియజ్ఞములు, ఛంద

* ప్రాయేణ భక్తియోగేన సత్సంగేన వినోద్ధవ, నోపాయో విద్యతే సమ్యక్ప్రాయణం హి సతామహం. ౪౭. ప్రకృష్టం అయనం ఆశ్రయః. అని వ్యాఖ్య. † ఈవిషయము పండ్రెండవ యధ్యాయమునుండి సంగ్రహింపంబడినది. న రోధయతి మాం యోగో న సాంఖ్యం ధర్మ ఉద్ధవ, న స్వాధ్యాయస్తపస్త్యాగో నేష్టాపూర్తం న దక్షిణా. ౧. వ్రతాని యజ్ఞశ్ఛందాంసి తీర్థాని నియమా యమాః, యథావరుంధే సత్సంగస్సర్వసంగాపహో హి మామ్. ౨. అని మూలము.

స్సులు, తీర్థములు, నియమములు, యమములు ననునివియన్నియు నన్ను వశీకరింపఁ జాలవని యెఱుంగుము. దానవులు రాక్షసులు పక్షులు మృగములు గంధర్వాప్సరసలు నాగులు సిద్ధచారణగుహ్యక విద్యాధరులును, మానవులలో రజోగుణ తమోగుణప్రకృతు లగు వైశ్యులు స్త్రీలును శూద్రులు, నంత్యజులు, వృత్రుఁడును, ప్రహ్లాదుఁడు నున్నగు వారెల్లను, వృషపర్వుఁడు, బలిచక్రవర్తి, బాణుఁడు, మయుఁడు, విభీషణుఁడు, సుగ్రీవుఁడు, హనుమంతుఁడు, జాంబవంతుఁడు, గజుఁడు, జటాయువు, తులాధారుఁడు, ధర్మవ్యాధుఁడు, కుబ్జ, వ్రజమునఁ గలగోపికలు యజ్ఞదీక్షితులభార్యలు నింకనుగల పెక్కండ్రు ఆయాయియుగంబులయందు సత్సంగముచేతనే నాపరమపదమును బడయఁగల్గిరి. పైన పేర్కొనంబడినవారిలోఁ గొందఱు వేదములఁ బఠించుటగాని, పెద్దలను సేవించుటగాని, వ్రతములను జేయుటకాని తపముల ననుష్ఠించుటకాని చేయకున్నను సత్సహవాసమను గొప్పకార్యము మహత్త్వముననే నన్నుఁ బడయఁజాలిరి. సాధుసహవాసముచేఁ గలిగినప్రేమాతిశయంబున గోపికలు గోవులు వృక్షములు సర్పములు మఱియుం గొందఱు మూఢచిత్తులును యోగముచే సాంఖ్యముచే, దానవ్రతతపస్సులచే యజ్ఞములచేత శాస్త్రమును జెప్పుటచేత స్వాధ్యాయముచే సన్న్యాసముచే నెంత ప్రయత్నముచేసినను బడయ శక్యముకాని నన్నుఁ గాంచఁజాలిరి.

అక్రూరుం డానాఁడు వచ్చి బలభద్రునితోడ నన్ను మథురకుఁ బిలుచుకొనిపోవఁగా నాయందుఁగల ప్రేమాతిశయమున నెడఁబాటువలని బాధను సహింపఁజాలక పరితపించుచు

నన్నుమాత్రమే యాపదంతులు చింతించుచుండిరి. కాని సుఖముకొఱకొక్కరునిగూడఁ జూడరైరి. మిక్కిలి వారిప్రేమకుఁ బాత్రుఁడనగు నేను బృందావనమున నుండునపుడు నాతో విహరించుచు క్షణకాలముగాఁ బుచ్చినరాత్రులు వారు నన్నెడఁబాయుటం జేసి కల్పతుల్యములుగాఁ గడుపఁగల్గిరి. ఆతఱి నాయందే మనముల నెలకొలిపి యహంకారమునకు నెలవగు నాత్మదేహమును బ్రీతిపాత్రములగుపతిపుత్త్రాదులను నీలోకము నాలోకమును దెలియక సమాధినిష్ఠులగు మును లెట్లు మైమఱచియుందురో యట్లు నామరూపములం దెలియక యే పము ద్రోదకముల నదు లెట్లు చేరునో యారీతిగా నాలోపలఁ బ్రవేశించిరి. *ఈరీతిగా నాగోపికలు పెక్కండ్రు నన్ను సేవింపఁగోరి తమకామమునకు లక్ష్యభూతునిగా నన్నే నిర్ణయించి నాస్వరూప మిట్టిదని యోగు లెఱుంగునట్టు లెఱుంగకయున్నను బరబ్రహ్మమగు నన్ను జారబుద్ధి నాశ్రయించి సత్సహవాసబలముననే ముక్తిగాంచిరి. కాఁబట్టి యోయుద్ధవా! నీవుకూడ శ్రుతిస్మృతులను, బ్రవృత్తినివృత్తులను, శ్రుతశ్రోతవ్యములను వదలిపెట్టి సర్వదేహుల కాత్మయు నద్వితీయుఁడనగు నన్ను సర్వభూతాత్మభావమున శరణుచొచ్చి సర్వవిషయభయమును దొలఁగియుండుము. అని శ్రీహరి యుపదేశింపఁ నుద్ధవుఁ డిట్లు ప్రశ్నించెను.

యోగేశ్వరాధిపా! కర్మము చేయఁదగినదనియుఁ జేయనక్కఱలేదనియుఁ దెలిపితివి. నాసందియము నీపలుకులఁ

*మత్కామా రమణం జారం మత్స్వరూపావిదోఽబలాః, బ్రహ్మాపరమం ప్రాపుస్సంగాచ్ఛతసహస్రశః. ౧౩. అని మూలము.

దోలఁగదయ్యెను. కావున నామనస్సు భ్రాంతినొందుచున్నది. దానిని దెలుపుమా యని ప్రశ్నింప విని శ్రీకృష్ణుఁ డిట్లు పలికెను. అపరోక్షుఁడగు నా పరమేశ్వరుఁ డాధారములో నగు షట్చక్రములయందు నభివ్యక్తిం బూని పరాఖ్యంబై నాదవంతమగు ప్రాణముతో నాధారమను చక్రముం బ్రవేశించి మనోమయంబై సూక్ష్మరూపంబగు పశ్యంతియని మధ్యమయని పేరుగల మణిపూరకచక్రమును విశుద్ధచక్రమును వరుసగాఁ బొంది వక్త్రమునందు హ్రస్వాదిమాత్రలు, ఉదాత్తాదిస్వరములు, అకారాదివర్ణములు నను వైఖరి యను పేరుగలవాఁడై యతిస్థూల నానా వేదశాఖాత్మకుండగును. అగ్ని దారు వివరంబులందుఁదొలుత నవ్యక్తమగు సూక్ష్మరూపము దాల్చి దారువును వడివడి మథింపఁగా వాయుసహాయమున సూక్ష్మవిస్ఫులింగములు గలరూపముందాల్చి వృద్ధినొంది హవిస్సుచే వృద్ధినొందును. అట్లే వేదమయమగు నా వాణియుఁ దోఁచును భాషణంబట్లు మదభివ్యక్తియగును. వాక్కు వ్యాపారమాత్రమే యాత్మకు లోనైనదికాదు. ఈరీతిగానే హస్తకృతకర్మము, పాదకర్మమగు గమనము, పాయువ్యాపారమైన మూత్రాదివిసర్జనము, ఘ్రాణేంద్రియ వ్యాపారమగు గంధాఘ్రాణము, జిహ్వేంద్రియవ్యాపారమగు రసగ్రహణము, నేత్రేంద్రియవ్యాపారమగు దర్శనము, త్వగింద్రియవ్యాపారమగు స్పర్శము, శ్రోత్రేంద్రియవ్యాపారమగు శ్రవణము, మనోవ్యాపారమగు సంకల్పము , బుద్ధిచిత్తవ్యాపారమగు జ్ఞానము, నహంకారవ్యాపారమగు నభిమానము, ననేక కార్యసూత్రమగు మహత్తత్త్వముయొక్క వ్యాపారమగు నధ్యవసాయము,

సత్త్వరజస్తమోగుణము లగు దేహేంద్రియాదులగుణములు నావ్యక్తియగు.

*ఆయీశ్వరుఁ డాదియందుఁ దా నవ్యక్తుఁడైన యద్వితీయుఁ డయ్యుఁ గాలమునందు మాయాశక్తి నంగీకరించి త్రిగుణాశ్రయుండై ప్రపంచపద్మమునకుఁ గారణభూతుఁడై బీజ మొక్కటియే యయ్యు నానాయోనిక్షేత్రములనొంది బహురూపములుగాఁ బరిణమించురీతిబహురూపములుగలవాఁడుగఁ దోఁచును. వస్త్రమునందుఁ దంతుసంతతులు గ్రుచ్చి యల్లంబడియుండులాగున నేపరమాత్మయం దీప్రపంచమంతయు గుచ్చఁబడియున్నదో యట్టి సమష్టివ్యష్ట్యాత్మకం బగు విశ్వమాత్మయం దవిద్యచేత నధ్యస్తంబై జీవునకుఁ గర్మాత్మకంబగు ననాదిసంసారభూరుహంబై కర్మఫలములగు భోగాపవర్గములను నట్టి పుష్పఫలములను బుట్టించును. ఈసంసారవృక్షమునకుఁ బుణ్యపాపములు రెండు బీజములు. అనంతములగు వాసనలు మూలములు. సత్త్వాదిగుణములు మూఁడును ప్రకాండములు. పంచభూతములు స్కంధములు. శబ్దస్పర్శరూపరసగంధము లైదును దానియం దుద్భవించును. జ్ఞానేంద్రియము లైదు కర్మేంద్రియము లైదు మనస్సు నీపదునొకండగునింద్రియములు కొమ్మలు. జీవపరమాత్మస్థానమే దానికి గూఁడు. వాతపిత్తశ్లేష్మములనుమూఁడు వల్కలములు. సుఖదుఃఖములను రెండును ఫలంబులు. ఇట్లుగా వెలసిన యావృక్షము సూర్యమండల

---

*అయం హి జీవస్త్రివృదబ్జయోని రవ్యక్త ఏకోవయసా స ఆద్యః, విశ్లిష్టశక్తిర్బహుధేవ భాతి బీజాని యోనిం ప్రతిపద్య యద్వత్. ౨౦. అని మూలము.

పర్యంతము పెరుఁగును. దానిఫలములలో నొక్కటియగు దుఃఖమును గాముకులగు గృహస్థు లనుభవింతురు.మఱొక్కటి యగు సుఖాత్మకమగు ఫలమును వివేకులగు సన్న్యాసులే యనుభవింతురు.పరమాత్మయొక్కఁడయ్యు మాయామయుండై బహురూపములుగఁ దోఁచు చుండునని సద్గురుసేవనంబున నెవ్వఁడెఱుంగునో యాబుద్ధిమంతుఁడు వేదతాత్పర్యంబు నెఱుంగును.ఈరీతిగా గురువు నారాధించి దానసలవడిన యేకభక్తిచే వృద్ధినొందు తీవ్రజ్ఞాన మనుకుఠారముచేత జీవోపాధియుఁ ద్రిగుణాత్మకంబైన లింగశరీరమును దునిమి పరమేశ్వరుని జేరి యందు నాసాధనంబును వదలుము.అని తెలిపి పరమభక్తుఁడగు నుద్ధవునకుఁ గలిగిన శంకలఁ దీర్పఁగోరి మఱియు శ్రీకృష్ణుఁ డిట్లు బోధించెను.

సత్త్వాదిగుణముల జయించుపద్ధతి.

* సత్త్వరజస్తమస్సులను మూఁడును ప్రకృతిగుణములే కాని యాత్మగుణములు కావు. సత్త్వగుణముచేత రజస్తమో గుణములను రెండింటి నడంచి యంతట నుపశమాత్మకమగు సత్త్వమున నితరసత్త్వమును బరిహరింపందగును. ఎందుల కనఁగా సత్త్వముచేతఁ బురుషునకు నాభక్తిలక్షణమగు ధర్మ ముదయించును. సాత్త్వికపదార్థములనే గ్రహించుటంజేసి సత్త్వము వృద్ధినొందఁజాలు. దానిచే ధర్మము వృద్ధినొందును. సత్త్వమభివృద్ధినొందుటకుఁ గారణంబైన యత్యుత్తమధర్మము రజస్తమోగుణముల హరించుటయుఁ దన్మూలమగు నధర్మము

* ఈవిషయము పదుమూఁడవయధ్యాయమునుండి సంగ్రహింపఁ బడినది.

శీఘ్రంబ వానితోడనే నశించును. * శాస్త్రము, జలము, ప్రజలు, దేశము, కాలము, కర్మము, జన్మము, ధ్యానము, మంత్రము, సంస్కారము అను పదియు విషయభేదముచే గుణత్రయమునకుం గారణములగు. అందుఁ బెద్దలగువారు స్తుతించునది సాత్త్వికంబు. వారు దూషించునది తామసము. వారు మెచ్చుకొనక దూషింపకయు నుండునది రాజసమని యెఱుంగుము. సత్త్వవృద్ధికొఱకుసాత్త్వికంబులగునాహారాదులన్నియుఁ బురుషునకు సేవింప నర్హములు. దానిచేత ధర్మము గలుగును. ఆ యుత్తమధర్మముచేత దేహద్వయము తత్కారణగుణాపోహము నగు నాత్మాపరోక్షజ్ఞానము గలుగును. వెదుళ్ల రాపిడి గలిగిన యగ్ని యావనమును గాల్చి యుపశమించునట్లు త్రిగుణములు వైషమ్యము నొందుటవలనఁ బుట్టినశరీరము తనకు నాశ్రయములైన గుణములను మూఁడింటిని దనంతన యుత్పన్నంబగువిద్యచేఁ దొలఁగించి శాంతమగును. అన విని యుద్ధవుఁడు మహాత్మా! శ్రీకృష్ణా! మానవులుశబ్దాదివిషయములాపదలకు మూలము లని సాధారణముగా నెఱుంగుదురు. అట్టులయ్యును వారు శునకములవలె గాడిదలరీతిని,గొఱ్ఱియల చందమునను వానినే (శబ్దాదివిషయములనే) సిగ్గులేకయు దెబ్బలకోర్చియుఁ దిట్లకు జంకకయు ననుభవింతురు అట్లేల చేయుదురు? ఈశంకనుదీర్పుమా యని ప్రశ్నించెను. ఆప్రశ్నము నాలకించి శ్రీనివాసుం డిట్లు త్తరమిచ్చెను.

వివేకహీనునకు దేహాదులం దహమాత్మకమిథ్యాబుద్ధి మనస్సున వృద్ధినొందుకొలఁదిని నాయభిమానముచేత దుఃఖా

---

* ఆగమోఽపః ప్రజా దేశః కాలః కర్మ చ జన్మ చ, ధ్యానం మంత్రోఽథ సంస్కారో దశైతే గుణహేతవః. ౪. అని మూలము.

త్మకమగు రజోగుణము మనస్సునఁ బొందుపడును. మనస్సు రజోగుణదూషితము కాఁగా దానియం దప్పుడు సవికల్పకమగు సంకల్పము పొడము. దానగుణధ్యానము. దానం జేసి యాదుష్టబుద్ధికినిర్భరమగు కామముగలుగు. అత్తెఱిఁ బురుషుఁడు రజోవేగమున విమోహముగలవాఁడుగఁ జేయంబడి యింద్రియములకుం జిక్కువడి కామమునకులోఁబడి దుఃఖమునే ముందు కలిగించునవి యని తెలిసియుండియుఁ గర్మములను జేయును. రజస్తమోవిక్షిప్తచిత్తుఁ డయ్యును విద్వాంసుఁడు మాత్ర మలసుఁడు కాక మనస్సును నిరోధించి యందు సక్తుఁడు కాకయుండును. ప్రమాదమునొందక యలసుఁడు కాక జితాసనుఁడై (ఎంతసేపు కూరుచుండినను శ్రమమునొందకుండునట్టి యభ్యాసవిశేషముకలవాఁడై) శ్వాసముల జయించి (ప్రాణాయామపరాయణుఁడై) సమయమున నాయందు మనస్సును మెల్లఁగా నిలిపి సమాధికిఁ బ్రయత్నింపవలయును. అన్నివిషయంబులందును మనస్సు నిరోధించి చక్కఁగా నాపై నిలుపుటయే యోగము. ఆయోగమును మునుపు నాశిష్యులగు సనకాదిమునివతంసు లడుగఁగా నుపదేశించితిని. అనిననవిని యుద్ధవుం డిట్లు ప్రశ్నించెను.

శ్రీవాసుదేవా! ఏ కాలమున నేయవతారమున నీ వీయోగవిషయమును సనకాదుల కుపదేశించితివి? అద్దాని విన వేడుకయగుచున్నది. దానిని జెప్పుమా యన విని శ్రీకృష్ణుం డిట్లు బదులు చెప్పెను. ఉద్ధవా! వినుము. మున్నొకసారి బ్రహ్మమానసపుత్త్రులగు సనకాదులు తెలియఁ దరముగాకయుండు యోగపరమగతిని దెలిసికొనఁగోరి తండ్రిపాలికింబోయి జనకా! మనస్సు రాగాదివశమున విషయములం బ్రవేశించెడు నావిష

యములు వాసనారూపముచేత మనస్సును బ్రవేశించును. ఇట్లు సాగుచుండఁగా నావిషయములను దరింపఁగోరునట్టి ముముక్షువునకు వాని యన్యోన్యసంత్యాగం బెట్టులగును? ఎఱింగింపు మని ప్రశ్నించిరి. సకలభూతభావనుఁ డగు నాస్వయంభువు చాలసే పాలోచించికూడఁ గర్మవిక్షిప్తచిత్తుండు కాఁగా సర్వజ్ఞుఁడు కాఁడు కావున నాప్రశ్నబీజము నెఱుంగఁ జాలకుండెను తదీయప్రశ్నమునకు సదుత్తరంబు తెలిసికొనఁ గోరి నన్ను స్మరించెను. నేనును హంసరూపమును దాల్చి యాబ్రహ్మకడకుంబోయితిని నన్ను గన్నయంతనే బ్రహ్మాయు సనకాదులును నాపాదములకు నమస్కారములు చేసి తత్త్వమిదమిత్థమని తెలిసికొన నూహించి నీ వెవఁడవని ప్రశ్నించిరి. అపుడు నేను వారికిం దెలిపినవిధంబునే యిపుడు నీకుఁ దెల్పెదను.

ఓ విప్రప్రవరులారా! మీప్రశ్న మాత్మవిషయకమా, లేక తదుపాధియగు భూతసంఘువిషయకమా? ఆత్మవిషయకమే యనుదురేని పరమార్థరూపుఁడగు నాత్మకు నభేదంబగుటం జేసి యుండు మీప్రశ్న మెట్లు సరిపడును? నిర్విశేషుఁడగు నాత్మయందే జాతిగుణాదివిశేషంబుంబట్టి నేనుత్తరంబిత్తును! ఉపాధిభూతమగు భూతసంఘువిషయకమందురేని వినుఁడు. పంచభూతాత్మకత్వము చేతసమానములయి, పరమార్థమునందుఁ బరమకారణాత్మకత్వముచేత నభిన్నములగు దేవమానవాది దేహములందు నీవెవ్వండవు? అనుప్రశ్నము వాఙ్మాత్రారంభముగలదియై యనర్థకంబే యగును? మనస్సుచే వాక్కుచే నేత్రములచేసితరేంద్రియములచే వీనిలోనే దేనిచేతనైనను గ్రహింపఁబడుపదార్థ మేదియు నేనే కాని నాకంటె వేఱులేదని తత్త్వ

విచారముచేఁ దెలిసికొనుము. పుత్త్రులారా! గుణములయందు మనస్సు మనస్సునందు గుణములు నావేశించు నను నీరెండును మదాత్మరూపుఁడైన జీవున కథ్యమగునుపాధియే కాని స్వరూపము కాదు. గుణసంస్కారముచేత మాటిమాటికి గుణములను బ్రవేశించు మనస్సు, మనస్సునంగలుగు గుణములు నను నీరెండును మద్రూపుఁడై తొలఁగింపవలయును. జాగ్రత్స్వప్నసుషుప్తులను మూఁడు బుద్ధివృత్తులకుసాక్షిగా తద్విలక్షణుఁడైన జీవుడుండును. బుద్ధికృతంబగు బంధము ఆత్మకు గుణవృత్తులను గల్పించును. కాఁబట్టి తురీయుఁడనగు నాలో నిలిచి సంసారబంధమును వదలవలయును ఆస్థితియందు గుణములకుఁ జిత్తమునకు నన్యోన్యత్యాగంబు పొసంగును. అహంకారకల్పితబంధమాత్మకు నవిద్యాదుల నావరణం బొనరించి యనర్థఫలహేతువగును. ఈవిషయ మిట్లేకదా యని యోజించి యట్టిది దుఃఖమని వేసరి తురీయావస్థితుండై బుద్ధ్యభిమానమును దానిచేఁ గలుగు భోగాభిలాషచింతను త్యజింపవలయును. పురుషుఁడు మంచియుక్తులచే నానార్థవిషయకమతి వదలునంతకుఁ గర్మాదులయందు జాగరూకుఁడయ్యు నజ్ఞుఁడై స్వప్నమధ్యమున జాగరణ మెట్లో యట్లే స్వప్నములంబలె నన్నింటిని జూచుచుండును. దేహాదిభావములు మిథ్యలే కావునఁ దత్కృతములగు వర్ణాశ్రమాచారాదిభేదములు, స్వర్గాదిఫలములును, గర్మములును, స్వప్నముం గాంచువానికివలెఁ బరమాత్మకు మిథ్యయగు. జాగరంబున క్షణిక బాల్యయౌవనాదిధర్మములు గలిగిన దేహాద్యర్థముల నింద్రియములచే ననుభవించునతఁడును, స్వప్నమునందు హృదయమున జాగరమునఁ జూచిన

వానితోఁ దుల్యములగు వాసనామయవిషయముల ననుభవించునతఁడును,మఱియు సుషుప్తియందు వానినెల్ల నుపసంహారించునతఁడును సర్వావస్థాసమన్వయముచేత విశ్వతైజసప్రాజ్ఞనామములం గాంచుచునవస్థాత్రయమునకు సాక్షియైనవాఁడొక్కఁడే యగును. కాని పలువురు గాదని తెలియందగును.

* గుణకృతములగు నీమూఁడవస్థలును నాయందవిద్యాకల్పితములే కాని తాత్త్వికంబులు గావని యీరీతి నిశ్చయించి మీరనుమానప్రమాణమునను, సద్గురూపదేశమునను, దీప్రజ్ఞానఖడ్గముచేత సర్వసంశయములకుఁ బ్రధానస్థానమగు నహంకారమును ఛేదించి హృదయసంస్థితుఁడగు నన్ను సేవింపందగును. ఈ విశ్వమంతయు మనోవిజృంభితత్వము, దృష్టత్వము, వినాశితత్వము (వీని హేతువులవలననిసారము.) నను నీమూఁడును హేతువులు కాఁగా స్వప్నము చందమునఁ,గొఱవిచక్రమువలె విభ్రమ మాత్రంబె యగునని యూహింపవలయును. విజ్ఞానమొక్కటియే త్రివిధములగు గుణపరిణామములచేఁ జేయంబడు వికల్పముచేతఁ బెక్కుచందములం దోఁచుచుండును. అది స్వప్నమువలెనసత్యము. కాఁబట్టి దృశ్యమునుండి దృష్టిని మరలించి తృష్ణమాని వ్యాపారశూన్యుఁడై నిజసుఖానుభవమాత్రుండు కావలయును. ఆవశ్యకములగు నాహారాదులయందియ్యది యొకానొకప్పుడు తోఁచుచుండి

* ఏవం విమృశ్య గుణతో మనసస్త్ర్యవస్థా మన్మాయయా మయి కృతా ఇతి నిశ్చితార్థాః, సంఛిద్య హార్ద మనుమానసదుక్తితీక్ష్ణజ్ఞానాసినా భజత మాఖిల సంశయాధిమ్.అని మూలము.

నను మొదట నవస్తుభావమున విడిచియుండుటంజేసి మరల మోహమును గల్పింపఁజాలదు మఱియు దేహము పడునంతదనుక స్మృతిమాత్రమునఁ జోఁచును. సురాపానమదముచేఁ గన్నులుకానరానివాఁడు (వివేకహీనుఁడు) తాను గట్టుకొన్న వస్త్రము దైవికముగాఁ దనదేహమునందుండినను బోయినను దెలిసికొననిచందమున జ్ఞానసిద్ధిగలవాఁడు తనను జ్ఞానమును సాధింప నుపయుక్తమగుదేహము నశించిన నుండినను, లేచినను దెలియఁడు. దైవవశమునఁ గల్గినదేహము ప్రారబ్ధకర్మాంతముదనుకఁ బ్రాణేంద్రియములతో నుండును సమాధిపర్యంతయోగమున నారూఢుఁడగువాఁడు పరమార్థము నెఱింగి సపరివారంబగు నీదేహమును స్వప్నతుల్యముగా నెంచి క్రమ్మఱఁదగులఁడు. విప్రులారా! సాంఖ్యయోగరహస్యమును మీకు నెఱిఁగించితిని. మీకు నెల్లధర్మము నుపదేశింపవచ్చిన శ్రీమహావిష్ణువుగా మీరు నన్నెఱుంగుఁడు. సాంఖ్యమునకు, యోగమునకు సత్యమునకు, (అనుష్ఠింపఁదగుధర్మము) ఋతమునకు (ప్రమీయమానధర్మము) తేజస్సునకు (ప్రభావము) శ్రీకీర్తిదమములకుఁ బరమాశ్రయము నేనే. నిర్గుణుఁడు నిరపేక్షుఁడు సుహృదుఁడు ప్రియుఁడాత్మయు నన్నుఁబొందు సామ్యాసంగాదిగుణములు గుణపరిణామరూపంబులు గావు. మఱి నిత్యములే యగును. అని నేను బోధింపఁగా సనకాదిమునులు సందేహములు తొలఁగిపోఁగా నిరుపమ మగుభక్తితో నన్ను నారాధించి వినుతించిరి నేను వానినెల్ల నాదరించి బ్రహ్మదేవుఁడు చూచుచుండ నాస్థానంబునకుం బోయితిని.

భ_క్తియోగము ప్రధానము.

* అని శ్రీకృష్ణుం డుపదేశింపఁగా విని యుద్ధవుఁడు శ్రీహరి కిట్లు పలికెను. పరమేశ్వరా! బ్రహ్మవాదులు ప్రతిపాదించు శ్రేయస్సును సాధించువానిలో నన్నింటికిఁబ్రాధాన్యము కలదా? లేక యందెద్దానికే నొక్కదానికి బ్రాధాన్యముకలదా? సర్వసంగములనువదలి నీపై మదినిల్పి ఫలాభిసంధిరహితముగా నొనరించు భ_క్తియోగము శ్రేయస్సాధనమని నిరూపింతువా. దయచేఁ దెలుపుమా యని ప్రశ్నింపఁగా విని యతనిసంశయము దీర్పఁగోరి శ్రీకృష్ణుం డిట్లుపలికెను. పూర్వకల్పాంతమందుఁగాలమున మదాత్మకమగు ధర్మమును బోధించు వేదమునశింపఁగా దానిని సృష్ట్యాదియందుఁ బద్మసంభవునకు నే నుపదేశించితిని. ఆపరమేష్ఠి తన ప్రథమపుత్త్రుఁడగు మనువునకుఁ జెప్పెను. ఆ మనువుమూలమున భృగ్వాదులగు మహాఋషు లేడుగురు గ్రహించిరి. వారినుండి తత్పుత్త్రులగు దేవదానవ గుహ్యకమానవ సిద్ధగంధర్వవిద్యాధరులు, చారణులు, యక్షనాగ కిందేవులు, కిన్నర కింపురుషాదులెల్ల సంగ్రహించిరి. రజస్స_త్త్వతమస్సులకు జన్మస్థానములగు వారి ప్రకృతులునానావిధంబులుగా నుండు. అట్లగుటచే భూతములబుద్ధులు భేదములుగనుండును. తమతమప్రకృతిం బోలినరీతిని వారెల్ల వేదార్థముల నతివిచిత్రమార్గముల సమన్వయింతురు. ప్రకృతివై_చిత్ర్యమున మానవులబుద్ధులు భేదించుటయుఁ గొందఱు పారతంత్ర్యముచేఁ బాషండు లగుదురు. మన్మాయామోహితచిత్తులై కొందఱు

* ఈవిషయము పదునాల్గవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

*కర్మమునకుఁ దమయభిరుచికి ననుకూలమగునట్లుగా శ్రేయస్సు నానావిధంబగునని వక్కాణింతురు. మఱికొందఱు నిత్యనైమిత్తికకర్మము శ్రేయోమార్గమందురు. ఇంకను గొందఱు కీర్తిని సంపాదించుట ముఖ్యమని పలుకుదురు ఇట్టి కొందఱు కామమును బ్రశంసింతురు. కొందఱు సత్యశమదమముల నుగ్గడింతురు. కొందఱైశ్వర్యమే పురుషార్థమని తెలుపుదురు. కొందఱు నాస్తికులై త్యాగభోగముల నుద్ఘోషింతురు. కొందఱు యజ్ఞమును, దపమును, దానమును, వ్రతములను, యమములను, నియమములను మంచివని ప్రశంసింతురు వీనివలనఁ గలుగుఫలముల ననుభవించులోకములు వానిం జేయువారికి గమ్యములు. అయ్యవి మోహావసానములు, శోకభూయిష్ఠములు, దుఃఖమునే ముందు గలిగించునవియు నై యుండును. మఱియు నత్యల్పానందమును గలిగించును. అవి యాద్యంతములు గలవియే. కావున నవి శాశ్వతానందము నీయఁజాలవు. నాపై మనస్సు నిలిపిననిష్కాముఁడగు సర్వప్రకారములచేతను బరమానందపరిపూర్ణరూపుఁడనగు నావలనఁ గలుగుసుఖము విషయాత్మకుల కెట్లు గలుగును. అకించనుఁడై యంతరింద్రియనిగ్రహముకలిగి శాంతుఁడై సర్వభూతసమచిత్తుఁడై మత్ప్రీతి సంతుష్టుఁడై యుండుమానవవర్యునకు సర్వస్థలములు సుఖమయంబులే యగు. నాయందే మనస్సునిలిపినవాఁడు సార్వభౌమత్వమునుగాని, పాతాళాధిపత్యంబు, నింద్రపదమును, తుదకు

* శ్రేయో వదంత్యనేకాంతం యథా కర్మ యథా రుచి. ౯. ధర్మమేకే యశశ్చాన్యే కామం సత్యం దమం శమం, అన్యే వదంతి స్వార్థం వై ఐశ్వర్యం త్యాగభోజనం. కేచిద్యజ్ఞం తపో దానం వ్రతాని నియమాన్ యమాన్. ౧౦. అని మూలము.

బ్రహ్మలోకము నది యిది యని వచింపనేల కాని యోగసిద్ధులను ఫలముగా ము_క్తినేనియుఁ గోరక నన్నే కోరును. పరమ భక్తుఁడవైన నీవెట్టులో యట్టులే నాకుఁ బుత్త్రుఁడైన విరించియు మత్స్వరూపభూతుఁడగు శంకరుఁడు భ్రాతయగు బలభద్రుఁడు భార్యయగు మహాలక్ష్మియు నాకుఁ బ్రియులుగారు.

ఉద్ధవా! వినుము. ఏవిషయమునందైన నపేక్షలేక శాంతుఁడై, సర్వభూతములయందు సుంతయు వైరముమాని సమదర్శనుఁడై (ఎల్లతావుల నన్నే చూచువాఁడై) యుండు మననశీలుఁడు సర్వదా వెంటనంటియుండును. అంతియికాక నాపాద పద్మపరాగముల నాతఁడు స్పృశించినదెల్లఁ బవిత్రమగుఁగాక యని యత్నే చేయుచుండును. నాయందే యనురాగముగలిగి మఱి దేనిని గోరక సకలప్రాణులయందును వాత్సల్యము గలిగి శాంతులైనమద్భక్తులు నిష్కామబుద్ధులు గావున వారుపొందు నిరతిశయసుఖ మిట్టిదని వారే యెఱుంగుదురు. కాని యితరు లెఱుంగఁజాలరు. మఱియొకరహస్యము నెఱింగింతు వినుము. ఉద్ధవా! నాభక్తుఁడు విషయములు తనను బాధించుచున్న నుజితేంద్రియుఁడు కాకపోయినను సమమర్థభ_క్తిచేతవిషయములవలని పరిభవమునొందఁడు. *ప్రజ్వలించునగ్ని దారువులభస్మము చేయు

* యథాగ్నిస్సుసమిద్ధార్చిః కరోత్యేధాంసి భస్మసాత్, తథా మద్విషయా భ_క్తిరుద్ధవైనాంసికృత్స్నశః. ౧౯. నసాధయతిమాంయోగో నసాంఖ్యం యోగ ఉద్ధవ, న స్వాధ్యాయ స్తపస్త్యాగో యథాభ_క్తిర్మమోర్జితా. ౨౦. భక్త్యాహమేకయా గ్రాహ్యశ్శ్రద్ధయాత్మా ప్రియస్సతాం భ_క్తిః పునాతిమన్నిష్ఠా శ్వపాకానపి సంభవాత్. ౨౧. ధర్మస్సత్యదయోపేతోవిద్యావాతపసాన్వితా, మద్భక్త్యపేతమాత్మానం నసమ్యక్ప్రపునాతిహి. ౨౨. కథం

నట్లు నాయందుఁగల భక్తిపాపగాములనుజ్మాలించును ప్రౌఢభక్తి నన్ను సాధించు నట్లు ధర్మముగాని సాంఖ్యయోగములుగాని స్వాధ్యాయముగాని, తపస్సుగాని, త్యాగము (సన్న్యాసము) గాని నన్నుసాధింపఁజాలవు సాధుజనులకుఁ బ్రియుఁడను, ఆత్మయును గావున నేను భక్తియొక్కదానికే లోఁబడుదును. అనఁగా భక్తిచేతనే గ్రాహ్యుఁడను. భక్తి ప్రధానమునిశ్చితమే యైనయెడలఁ గుక్కమాంసము దిను చండాలుఁడైనను వానిజాతి దోషమునుండి పరిశుద్ధుని గావించును జుమీ. సత్యము దయయుఁగలిగి యుండియు విద్యతోఁదపస్సుతోఁ గూడియుండియు నాభక్తియే లేకయున్నచో వానియాత్మ నతిచక్కఁగాఁ బరిశుద్ధము గావింపదని నమ్ముము. సత్యముగా భక్తిలేనివాని నమ్ము

వినారోమహర్షం ద్రవతా చేతసా వినా, వినానందాశ్రుకలయా శుధ్యేద్భక్త్యా వినాశయః. ౨౩. వాగ్గద్గదా ద్రవతే యస్య చిత్తం రుదత్యభీక్ష్ణం హసతి క్వచిచ్చ, విలజ్జ ఉద్గాయతి నృత్యతే చ మద్భక్తియుక్తో భువనం పునాతి. ౨౪. యథాగ్నినా హేమ మలం జహాతి ధ్మాతం పునస్స్వం భజతే చ రూపం, ఆత్మా చ కర్మానుశయం విధూయ మద్భక్తియోగేన భజత్యథో మాం. ౨౫. యథా యథాత్మా పరిమృజ్యతేఽసౌ మత్పుణ్యగాథా శ్రవణాభిధానైః, తథా తథా పశ్యతి వస్తు సూక్ష్మం చక్షుర్యథైవాంజనసంప్రయుక్తం. ౨౬. విషయాన్ ధ్యాయతశ్చిత్తం విషయేషు విషజ్జతే, మామనుస్మరతశ్చిత్తం మయ్యేవ ప్రవిలీయతే. ౨౭. తస్మాదసదభిధ్యానం యథాస్వప్నమనోరథం, హిత్వా మయి సమాధత్స్వ మనో మద్భావభావితం. ౨౮. స్త్రీణాంతత్సంగినాంసంగంత్యక్త్వాదూరత ఆత్మవాన్, క్షేమే వివిక్తఆసీనశ్చింతయేన్మామతంద్రితః. ౨౯. న తథాస్య భవేత్ క్లేశో బంధశ్చాన్యప్రసంగతః, యోషిత్సంగాద్యథా పుంసో యథా తత్సంగిసంగతః. ౩౦. అని మూలము.

యెట్లనఁగా శరీరమున గగుర్పాటు కనబడవలయు. మనస్సు ద్రవింపవలయు. నేత్రములయం దానందాశ్రువులు గ్రమ్మ వలయు. ఈమూఁడుగుఱుతులు కలుగవేనిభక్తికలిగియున్నదని యెట్లు నమ్మవచ్చును. (అనఁగా నా నామము కథ? విన్నమాత్ర మున నీమూఁడుగుఱుతులు పొడసూపవలయుననియు, లేకున్న నది కపటభక్తియనియు నిందలిసారము.) భక్తియే లేనిచోఁ జిత్తశుద్ధికలుగు టెట్లు? వాక్కు గద్గదస్వరము కావలయు. మనస్సు కరఁగిపోవలయు. ఏకాంతమున నొకప్పు డేడుపు, ఒకప్పుడు నవ్వుకనఁబడవలయు. లజ్జలేక యొకప్పుడు పాడుచుండవలయు. మఱొకప్పు డాడుచుండవలయు. ఒకప్పు డొడలెఱుంగకయుం డవలయు. ఈగుఱుతు లేవానియందుఁ బరికింపఁ గనఁబడునో వాఁడు నాభక్తుఁడు వానిచేత లోకము పవిత్రము చేయం బడును. (అనఁగా నాతనిచూపుచే స్పృశించుటచే జగము పవి త్రమగునని సారము) అగ్నిపుటముచే శోధింపఁబడినబంగారు మాలిన్యరహితమై నిర్మలస్వరూపమును బొందునట్లు నాభక్తిచే శోధింపఁబడినచిత్తము కర్మవాసనలం బాసి మద్రూపత్వము నొందునని నమ్ముము. ఉద్ధవా! నాపుణ్యకథల నాలకించుట కీర్తించుట యను సత్కార్యములచేతఁ జిత్తము పరిశుద్ధము కాఁగాఁ గాటుకనలవరించిన లోచనమువలెఁ దత్త్వమెఱింగి సూక్ష్మతమమగు జ్యోతిర్మయ మద్రూపముం గాంచును. ఎవ్వాఁడు విషయములనే చింతించుచుండునో వానిచిత్తము విషయాసక్తంబే యగును. సదా నన్నే ధ్యానించువాని చిత్తము నాయందే విలీనంబగును. కావున స్వప్నమనోరథంబు లెట్లో యట్లే అసద్విషయములను జింతించుట నిష్ఫలమనియు

నాయడ మృషయనియు నిశ్చయించి దాని నిరసించి మద్భావమునఁ బవిత్రమగునట్లు చిత్తమును బరిశీలించి నాయందే నిలుచునట్లభ్యసింపుము స్త్రీలు, వారిసంబంధముగలవారు సహవాసమున కనర్హులని యెఱింగి వారికి దూరముగాఁ దానుండి యాత్మతత్త్వము నెఱింగి నిర్జనమై భయరహితమై మేలు కలిగింపఁజాలిన ప్రదేశమునందుఁ గూరుచుండి విసుగులేక నన్ను ధ్యానించుచుండఁదగు. స్త్రీలపొందువలనను, వారిసంబంధముగలవారి పొత్తువలనను గలుగు క్లేశములు ఇతరప్రసంగమువలనఁ గ్లేశముగాని బంధముగాని గలుగవు. అని పలికిన విని యుద్ధవుండు పరమానందభరితస్వాంతుండై యిట్లు ప్రశ్నించెను.

ధ్యానయోగము.

కమలనయనా! నిన్నెట్టివానినిగా యుదాత్తునినిగా మోక్షేచ్ఛగలవాఁడు ధ్యానింపవలయునో ఆధ్యానప్రకారము నెఱింగింపుమాయని వినయవినమితశీర్షుఁడై ప్రశ్నింపఁగా నాతనికా ధ్యానపద్ధతి నుపదేశింపఁదలంచి శ్రీకృష్ణుఁ డిట్లు పలికెను. *ఎత్తు

* సమ ఆసన ఆసీన స్సమకాయో యథా సుఖమ్, హస్తావుత్సంగ ఆధాయ స్వనాసాగ్రకృతేక్షణః. ౩౨. ప్రాణస్య శోధయేన్మార్గం పూరకుంభకరేచకైః, విపర్యయేణాపి శనైరభ్యసేన్నిర్జితేంద్రియః. ౩౩. హృద్యవిచ్ఛిన్న మోంకారఘంటానాదం బిసోర్ణవత్, ప్రాణేనోదీర్యతత్రాథ పునస్సంవేశయేత్స్వరం. ౩౪. ఏవం ప్రణవసంయుక్తం ప్రాణమేవ సమభ్యసేత్, దశకృత్వస్త్రిషవణం మాసాదర్వాగ్జితానిలః. ౩౫. హృత్పుండరీకమంతస్థమూర్ధ్వనాళమధోముఖం, ధ్యాత్వోర్ధ్వముఖమున్నిద్రమష్టపత్రం సకర్ణికం, కర్ణికాయాంన్యసేత్సూర్యసోమాగ్నీ నుత్తరోత్తరమ్. ౩౬. వహ్నిమధ్యే స్మరేద్రూపం మమైతద్ధ్యానమంగళమ్, సమం ప్రశాంతం సుముఖం దీర్ఘచారుచతుర్భుజం. ౩౭. అని మూలము.

కామరూపప్రాప్తి, పరకాయప్రవేశము, స్వచ్ఛందమరణము, నప్సరసలతోఁడఁ గ్రీడించుటయు, సంకల్పానురూపప్రాప్తియు, నప్రతిహతాజ్ఞ యనునివి పదిసిద్ధులు సత్వోత్కర్షహేతుకములు. త్రికాలజ్ఞత్వము, శీతోష్ణాదిద్వంద్వానభిభవము, పరచిత్తాదిపరిజ్ఞానము, జలాగ్నివిషసూర్యాదిస్తంభనము, అపజయములేకుండుట యను నీయైదును క్షుద్రసిద్ధులు గలుగును. ఇయ్యవి యుద్దేశమున యోగధారణసిద్ధులు ఏధారణచేత నెట్టు లేదేది కలుగునో తత్ప్రకారము చెప్పెద. వినుము.

భూతసూక్ష్మోపాధియగు నాయందు భూతసూక్ష్మాకారంబై నమనస్సునిలిపి ధ్యానించునట్టితన్మాత్రోపాసకుఁడుమదీయమగు నణిమయను సిద్ధింబొందు. మహత్తత్త్వోపాధియు నాకాశాదిభూతోపాధియునగు నాయందుఁ బ్రత్యేకము మహత్తత్త్వాకారమగుమనస్సు నిలిపి ధ్యానించుసాధకుఁడు మహిమ యనుసిద్ధిం బొందును. భూతపరమాణూపాధియగు నాయందుఁ జిత్తము నిలిపియుండుసాధకుఁడు కాలపరమాణూపాధిరూపమగు లఘిమయనుసిద్ధిం బడయు. వైకారికాహంకారోపాధి యగు నాయందు నిశ్చలముగా మనస్సు నిలుపుయోగి మచ్చిత్తుండై సర్వేంద్రియాధిష్ఠాతృత్వరూపంబగు ప్రాప్తి యనంబరఁగు సిద్ధినొందు. క్రియాశక్తి ప్రధానమగు మహత్తత్త్వ మపాధిగాఁగల నాయందు మనస్సు నేకాగ్రముగా నిలుపువాఁడు మహత్తత్త్వోపాధియగు నాకుఁ గలసర్వోత్కృష్టమగు ప్రాకామ్యసిద్ధిం బ్రాపించును. త్రిగుణమాయేశ్వరుఁడు కాలవిగ్రహము గలవాఁడు నగు నాయందు మనస్సు నుంచుయోగి జీవోపాధి చోదనాలక్షణంబగు నీశిత్వసిద్ధినిం బొందఁగలఁడు. తురీ

యాఖ్యుఁడు భగవచ్ఛబ్దవాచ్యుఁడు నారాయణుఁడు ననంబ
రఁగు. నాపయి మనస్సు నుంచు యోగి మద్ధర్ముఁడై వశిత్వసిద్ధిం
గాంచఁగలఁడు. నిర్గుణబ్రహ్మంబగు నాయందుఁ బరిశుద్ధచిత్తము
నిలిపెడుసాధకుఁడు సర్వకామసమాప్తిమూలమై పరమానంద
లక్షణమగు నష్టమసిద్ధిం బడయంగల్గు. శ్వేతద్వీపాధిపతియు,
శుద్ధుఁడు ధర్మస్వరూపుఁడు నగు నామీఁద మనస్సు నిశ్చల
ముగా నిలుపునాతఁడు శుద్ధాత్ముఁడై యనూర్మిమత్త్వమును
సిద్ధినొందు. ప్రాణసమష్టిరూపుఁడగు నాయందు మది నాదమును
దలంచుజీవుఁడాయాకాశమున జ్ఞాతగ్గు భూతములనగు నానా
విధవాక్కుల నాలకించుచు దూరశ్రవణసిద్ధింగాంచు. అపరి
చ్ఛిన్నుఁడైన యాదిత్యునందు నేత్రమును, నేత్రమునం దాది
త్యునిగూర్చి యీయుభయసంసక్తిం జేసి నన్ను మనస్సునఁ
దలంచువాఁడు సూక్ష్మదృష్టిచే విశ్వమెల్లం జూచుచు దూర
దర్శనసిద్ధిం గాంచు. మనస్సును దేహమును దదనువర్తనము
గలవాయువుతో నాయందుఁ బొందించి ధారణ చేసినయెడలఁ
దద్ధారణాప్రభావమున మనోవేగ గమనాఖ్యసిద్ధి లభించును.
మనస్సు నుపాదానకారణముగాఁ గ్రహించి యే యే దేవతాది
రూపముగాఁ గోరునో యాయారూపముల నాయోగి
వర్యుఁడు మదీయమగు యోగధారణామహత్త్వమునం జేసి
పొందుచుఁ గామరూపసిద్ధిం బడయును. ఉద్ధవా! తా నెందుఁ
జోరఁదలంచునో యాపరకాయమును ధ్యానించుచుఁ దన దేహ
మును వదలి ప్రాణప్రధానమగు లింగశరీరోపాధియై యాతఁడు
తుమ్మెద యొకపుష్పమునుండి యింకొకపుష్పముమీఁదికిఁ బోవు

నట్లు ఆదేహమును జేరంబోవుచుఁ బరకాయప్రవేశసిద్ధి నల వఱచుకొనును.

పాదమూలముచేత గుదస్థానమును జిక్కఁబట్టి ప్రాణమును క్రమక్రమముగాహృదయవక్షఃకంఠశిరస్సులలోఁజొనిపి యందందు నిలుపుచు బ్రహ్మరంధ్రమునందు నెవ్వఁడు దేహమును వదలునో యాసాధకుఁడు బ్రహ్మలోకాదిస్థానములం బ్రవేశించుచు స్వచ్ఛందమృత్యుసిద్ధి నొందును. దేవతోద్యానము లోనగురమ్యస్థలములయందు విహారముచేయఁబోవు నూహగలవాఁడు నామూర్తిరూపంబైన శుద్ధసత్త్వమును ధ్యానించునేని సత్త్వాంశజనితలగు దేవతాకాంతలు తన్ను సేవించుచుండఁగా దేవక్రీడానుదర్శనసిద్ధినిబొందును. ఏమానవుఁడు నాయందు దాసక్తిగలిగి సత్యసంకల్పుఁడ నగు నాయందే చిత్తమునిలిపి యేసమయమున నేరీతి సంకల్పించునో యాసమయమున నట్టులే యాసంకల్పమున కనుగుణమగుఫలమును గాంచుచు యథాసంకల్పసిద్ధిని బొందును. సర్వమునకు నియామకుఁడను, స్వతంత్రుఁడ నగు నాస్వభావమును బొందుపురుషుఁడు తనయాజ్ఞ కెందుఁగాని యడ్డములేక యప్రతిహతాజ్ఞాసిద్ధిం గాంచును. నాయందునిచిన భక్తిచేతఁ జిత్తశుద్ధిని బడసి ధారణాయోగమును దెలిసినయోగికి జన్మమృతిసహితంబై త్రైకాలికి యనంబరఁగుచుఁ బరులచిత్తము నెఱుంగం జాలిన సిద్ధి గలుగు. ఇదియే త్రైకాలికసిద్ధి యని చెప్పంబడునది.

ఉద్ధవా! నాయోగమునఁ బ్రశాంతచిత్తముగలసాధకుఁడు యోగమయంబగు శరీరమునకు జలజంతువులకు నుదక

మెట్లో యాలాగున నగ్ని మొదలగువానివలన నేబాధయుఁ గలుగఁజాలదు. కాఁబట్టి యద్వంద్వత్వసిద్ధి కలుగును. అంతియ కాక యాతఁడు జలస్తంభనము లోనగుసిద్ధుల నెల్లం బడయం గలఁడు. శ్రీవత్సాదివిభూషితమదవతారములను ధ్వజాతపత్ర వ్యజనంబులతోఁ దలంచుసాధకుఁ డపరాజితసిద్ధి గాంచు. యోగధారణలమూలమున నన్నిచందమున నుపాసించు యోగికి మున్ను వివరించిన సిద్ధులన్నియుం జేకూరు. జితేం ద్రియుఁడై జితశ్వాసుఁడై యంతరింద్రియనిగ్రహముగలిగి మదీయధారణయందు నాసక్తిఁ బూనుయోగి కేసిద్ధియైన దుర్లభంబె కాదని విశ్వసింపుము. * ఉత్తమయోగమునకుఁ బ్రయతించి నన్నే పొందఁగాంక్షించువానికి నీసిద్ధులన్నియుఁ గాలక్షేపకారణంబులై విఘ్నములవంటి వగునని మహాను భావులు చెప్పుదురు. జన్మౌషధతపోమంత్రములవలనఁ గలుగు సిద్ధులన్నియు యోగమునం బొందవచ్చునుగాని మదీయసాలో క్యాదిసిద్ధి యన్యదుర్లభము. సర్వసిద్ధులకును, సాంఖ్యయోగ ధర్మములకును, బ్రహ్మవాదులకును నేను హేతువును, భర్తను ప్రభుఁడను, చతుర్విధములగు భూతములలో మహాభూతము లుండునట్లె నేను సర్వదేహులలోన నావృతుండనై బాహ్యా

* అంతరాయా న్ వదంత్యేతా యుంజతో యోగముత్తమం, మయా సంపద్యమానస్య కాలక్షేపణహేతవః. 33. జన్మౌషధితపోమంత్రైర్యావతీరిహసిద్ధయః, యోగేనాప్నోతి తాస్సర్వా నాన్యైర్యోగగతిం వ్రజేత్. 3౪ సర్వాసామపి సిద్ధీనాం హేతుః పతిరహం ప్రభుః, అహం యోగస్య సాంఖ్యస్య ధర్మస్య బ్రహ్మవాదినాం, యథా భూతాని భూతేషు బహిరంతః స్స్వయం తథా. 3౫. అని మూలము.

భ్యంతరములయందు వర్తింతును. అని తెలుపుటయు నుద్ధవుఁ డిట్లు ప్రశ్నించెను.

శ్రీహరి యాత్మవిభూతులమహిమము నెఱిఁగించుట.

* శ్రీకృష్ణా! ఆద్యంతములులేక యనావృతంబై సర్వ ప్రాణులకు జన్మస్థితిలయకారణంబైన పరబ్రహ్మంబవునీవె. అకృత పుణ్యులకుఁ దెలిసికొనశక్యమేకాని నిన్ను వేదార్థవేత్తలు పరమార్థమున నానాభూతములయందు నారాధింతురు. మహా మును లేయేభావములయందు నిన్ను నుపాసించి జ్ఞానసిద్ధిం గాంతురో యావిషయము నాకు నెఱింగింపుము. భూతాత్మ రూపా! భగవంతా! సర్వభూతములలో నీవు గూఢరూపమున వర్తింతువు. నీ వాభూతములనెల్లఁ బరికింతువు. కాని యా భూతములు నీమాయచే మోహితములగుటంజేసి నిన్నుం జూడఁజాలవు. మూఁడులోకములయందుఁ గలుగు నీవిభూతు లను జక్కనెఱిఁగింపుము. పరమతీర్థభూతమగు నీదివ్యపాదార విందద్వంద్వమునకు నమస్కరింతు. అని ప్రార్థింపఁగా భగవం తుఁడు శ్రీకృష్ణుఁడు భక్తున కిట్లుపదేశించెను.

ఉద్ధవా! ప్రశ్నములమార్గము నెఱుఁగువారిలో నీ వగ్రగణ్యుఁడ వనవచ్చును. వినుము బదులు వచింతును. పూర్వకాలమునఁ గురుక్షేత్రమునందు మహాభారతయుద్ధా రంభ మగుతరుణమున నర్జునుఁడు మోహావేశమునఁ దమ వారిం జంపఁదలఁపక యిట్లే ప్రశ్నించెను. దానికి బదులుపల్కి తిని. నాయుపదేశమున మరల సంశయించి నీవలెనే నావిభూ తులం దెల్పుమని ప్రశ్నించెను. ఆసమయముననాపార్థున కవ్వా

* ఇది పదాఱవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

నిం దెల్పితిని. ఇపుడు నీకు నెఱిఁగింతును. అవధానమున నాల
కింపుము. నేను సర్వభూతములకు సుహృదుఁడను. ఈశ్వరుఁ
డను. ఆత్మను. సర్వభూతములు నేనే. ఎల్లభూతములు పుట్టు
టకు బ్రదుకుటకు విలయమందుటకుఁ గారణము నేనే. గతిమం
తులకు గతియు నేనే. గణింపఁబడువానిలోఁ గాలంబు నేను.
గుణముల సమత్వము నేను. గుణవంతులగుణము నేను. గుణం
బుల తొలికార్యము నేను. మహాత్ములలో మహత్త్వంబు
నేను. సూక్ష్మములలో సూక్ష్మరూపుఁడగుజీవుఁడు నేను.
దుర్జయములలో మనస్సు నేను. వేదాధ్యాపకులలో హిరణ్య
గర్భుఁడను. మంత్రములలో వర్ణత్రయాత్మకమగు నోంకారము
నేను. అక్షరములలో అకారంబను. ఛందస్సులలో గాయ
త్రిని. సురలలో నింద్రుఁడను. వసువులలో హవ్యవాహుఁ
డను. ఆదిత్యులలో విష్ణువను. రుద్రులలో నీలలోహితుఁడను
నామముగలవాఁడను బ్రహ్మర్షులలో భృగుమహర్షిని. రాజర్షు
లలో మనువును నేను. దేవర్షులలో నారదుఁడను. ధేనువుల
లోఁ గామధేనువను. సిద్ధేశ్వరులలోఁ గపిలుఁడను. పక్షులలో
గరుడుఁడను. ప్రజాపతులలో దక్షుఁడను పితృదేవతలలో
నర్యముఁ డనువాఁడను. దైత్యులలోఁ బ్రహ్లాదుఁడను. నక్ష
త్రౌషధీశులలో సోముఁడను. యక్షరాక్షసులలోఁ గుబేరుఁ
డను. గజములలో నైరావతమను. యాదోనాథులలో వరు
ణుఁడను. ప్రతాపవంతులు దీప్తిమంతులు నగువారిలో సూ
ర్యుఁడను. మానవులలో రాజను. తురంగములలో నుచ్చై
శ్శ్రవంబను. ధాతువులలోఁ గాంచనము నేను. దండించువా
రిలో యముఁడను. సర్పములలో వాసుకిని నాగేంద్రులలో

ననంతుఁడను. శృంగిదంష్ట్రిజంతువ్రాతములలో మృగేంద్రుఁ డను. ఆశ్రమములలో సన్న్యాసంబను. వర్ణములలో బ్రాహ్మ ణవర్ణంబను. తీర్థప్రవాహములలో గంగను నేను. జలాశయ ములలో సాగరము నేను. ఆయుధములలో ధనుస్సను. ధాను ష్కులలోఁ ద్రిపురాసురసంహారకుఁడను. నివాసస్థానంబులో మేరుభూధరమను. దుర్గములలో హిమాలయంబను. వనస్పతు లలో నశ్వత్థవృక్షంబను. ఓషధులలో యవలు నేను. పురో హితులలో వసిష్ఠుఁడను. బ్రహ్మవేత్తలలో బృహస్పతిని. సేనా పతులలో స్కందుఁడను. సన్మార్గప్రవర్తకులలో బ్రహ్మదేవుఁ డను. యజ్ఞములలో బ్రహ్మయజ్ఞము నేను. వ్రతములలో నహింసావ్రతము నేను. శోధకులలోపల వాయ్వనలసూర్యజల వాగాత్ముఁడ నగుశోధకుఁడను నేను. యోగములలో సమాధి యోగమను. విజిగీషువులగుసాధనములలో నీతిని నైపుణము లలో నాత్మానాత్మవివేకవిద్యను. ఖ్యాతి భేదవాదులలో (అ ఖ్యాతి, అన్యథాఖ్యాతి, శూన్యఖ్యాతి, అసత్ఖ్యాతి, అనిర్వచ నీయఖ్యాతి, అని ఖ్యాతిభేదములనువాదించు తార్కికులలో నని యర్థము) వికల్పము నేను. స్త్రీలలో శతరూప నన(బడు స్త్రీ నేను. పురుషులలో స్వాయంభువుఁ డనుమనువును నేనే. మునులలో నారాయణమునిని. బ్రహ్మచారులలో సనత్కుమా రుఁడను. ధర్మములలో నభయదానధర్మంబు నేను. అభయస్థాన ములలో సంతర్నిష్ఠను నేను. గుహ్యములలో మౌనము సూ నృతము నేను. మిథునములలో మిథునజనకదేహార్థద్వయో పలక్షితుఁడగు ప్రజాపతిని నేను. అప్రమత్తులలో సంవత్స రము నేను. ఋతువులలో వసంతర్తువను. మాసములలో

మార్గశీర్షమాసంబను. నక్షత్రములలో నభిజిన్నామకంబను. యుగములలోఁ గృతయుగము నేను ధీరులలో నసితదేవలుఁడను వాఁడను నేను. వేదవిభాగకారులలోఁ గృష్ణద్వైపాయనుండను. విద్వాంసులలో శుక్రుఁడను. భగవంతులలో వాసుదేవుఁడను విద్యాధరులలో సుదర్శనుఁడను. రత్నములలోఁ బద్మరాగంబు నేను. సుందరములగు వస్తువులలోఁ దామరమొగ్గను నేను. దర్భజాతులలోఁ గుశనామకము నేను హవిస్సులలో నావు నేయి నేను. వ్యవసాయవంతులలో ధనాదిసంపత్తు నేను. కితవులలోఁ (ద్యూతాదులలో జయించితి ననువారు) ఛలముచేతఁ గలుగు నాగ్రహంబు నేను. తితిక్షువులలో క్షమాగుణంబు నేను. సత్త్వవంతులలో సత్త్వంబు నేను. బలవంతులలో నోజస్సహస్సులు నేను. భాగవతులలో భక్తిచేఁ జేయఁబడు కర్మము నేను. భాగవతులకుఁ బూజార్హములగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధ నారాయణ హయగ్రీవ వరాహ నారసింహ వామనాఖ్యమూర్తులలో వాసుదేవాఖ్యమూర్తిని నేను. గంధర్వులలో విశ్వావసుఁడను. అచ్చరలలోఁ బూర్వచిత్తిని నేను. పర్వతములలో స్థైర్యము నేను. భూమిలో గంధగుణంబు నేను. ఉదకములలో మధురరసము నేను. తేజస్సులలో విభావసుఁడను నేను. సూర్యచంద్రనక్షత్రములలోఁ బ్రభ నేను ఆకసములో శబ్దము నేనే. బ్రహ్మణ్యులలో బలిని నేను. వీరులలో నర్జునుఁడను. భూతముల సృష్టిస్థితిలయములు నేను. దశేంద్రియవ్యాపారములును వానియర్థగ్రహణశక్తియు నేను. పంచతన్మాత్రంబులు నహంకారమహ

త్తులు ననుసప్తప్రకృతివికృతులు నేను. *పంచభూతములు, నేకాదశేంద్రియములు, ననుషోడశకళలుగల పురుషుండను నేను. ప్రకృతి నేను. త్రిగుణములు నేను. పరబ్రహ్మము నేను. వీనియొక్క పరిగణనంబు, సలక్షణముగు జ్ఞానము నేను. జీవేశ్వ రాత్ముఁడు గుణగుణిరూపుఁడు సర్వాత్మకుఁడు సర్వమునగు నన్ను విడిచిన దేభావమును లోకములందుఁగలుగదు. సర్వము నేనే యగుదును. కాలమునందుఁ బరమాణువులనైన లెక్కింపఁగలను. కాని నేను సృజించిన బ్రహ్మాండ వ్రాతమునఁ గల్గుభూతజాలముల లెక్క పెట్టుటనాకేశక్యము కాదు. తేజము, శ్రీ, కీర్తియు, నైశ్వర్యము, హ్రీ, త్యాగము, మనోనయ నాహ్లాదకతయు; భాగ్యము, బలము, తితిక్ష, విజ్ఞానము, నను నీమొదలగు నుత్తమగుణజాలము లెందెందుఁ గనఁబడునో యవియెల్ల మదంశములే యని తెలిసికొనుము. నావిభూతు లను సంగ్రహించి చెప్పితిని. ఇవన్నియు వాఙ్మాత్రమున నారం భింపఁబడిన మనోవికారమాత్రములుగాని పరమార్థములు గావు. మనోవాక్ప్రాణేంద్రియముల నాజ్ఞలో మెలఁగునట్లు చేసికొని సాత్త్వికోత్కర్షమున బుద్ధిని నిగ్రహించినయెడల మరల నీవీ సంసారమార్గము నాశ్రయింపవు. బుద్ధిచే వాఙ్మ నస్సులఁ జక్కఁగా నియమింపఁగా నియతింబూని చేయు వ్రతములు, తపస్సు, జ్ఞానము ననునివి పచ్చికుండలో నీరువలె స్రవించును. కావున నాయందు భక్తిగలవాఁడవై మనస్సును, ప్రాణములను నిగ్రహింపుము. అవ్వల నాభక్తితోఁగూడిన

---

* పృథివీవాయురాకాశ ఆపోజ్యోతిరహం పుమాన్, వికారః పురుషోఽవ్యక్తం రజస్సత్త్వం తమః పరం. 32. అని మూలము.

బుద్ధిగలవాఁడవై ధన్యుఁడ వగుదువు. అని పలుకుటయు నితాంతభక్తిభావముగలయుద్ధవుఁ డిట్లు ప్రశ్నించెను.

భక్తిలక్షణధర్మము.

*శ్రీవాసుదేవా! పూర్వము నాకు వర్ణాశ్రమాచారవంతులకును, అవిలేనియెల్లరకును భవద్భక్తిసాధనమగుధర్మం బుపదేశించితివి కాదా. ఏరీతి దాని ననుష్ఠించినమానవులకు నీమీఁద ఆస్వధర్మమున భక్తికలుగును. ఆయది నాకుఁ దెలుపుమా. అంతియగాక మున్ను నీవు హంసరూపమునఁ బరమసుఖాత్మకమగు ధర్మము నిరూపించితివి. కాని యాధర్మము చాలకాలము జరగుటచేఁ బ్రచారముగానున్నది. మూర్తిమంతములగు వేదముల వెలయు బ్రహ్మదేవునిసభలోనైన నిన్ను మించినధర్మకర్తయు ధర్మరక్షకుఁడును,ధర్మబోధకుఁడును గలుగఁడు. ధర్మమునకుఁ గర్తవు, రక్షకుఁడవు, ప్రవక్తవు. అట్టి నీ వీభూలోకమును వదలినతర్వాత నిందెవ్వఁడు నష్టమగునట్టి ధర్మమును జెప్పువాఁ డుండును? కాఁబట్టి సర్వధర్మవేత్తవగు నీవు భవదీయభక్తిసాధనమగు నాధర్మ మెవ్వానిచేరీతినిధింపఁబడునో యాప్రకారమును నిరూపింపుము. అని యడిగిన శ్రీకృష్ణుఁ డత్యాదరంబున నుద్ధవున కిట్లు బదులు చెప్పఁబూనెను.

ఉద్ధవా! నీ విపు డడిగినవిషయము ధర్మవిరుద్ధము గాక ధర్మమునకుమిగులసమ్మతమై వర్ణాశ్రమాచారవంతులగునరులకు మిక్కిలి శ్రేయస్కరంబు నైనది. కావున దానిం దెలిపెద. అవహితుఁడవు కమ్ము. కల్పాదియందుఁ దోఁచుకృతయుగమునందు మానవులవర్ణము హంసాహ్వయమయ్యెను. అందు జనులు

* ఇది పదునేడవయధ్యాయమునుండి సంగ్రహింపఁబడినది.

పుట్టుకచేతనే కృతకృత్యులైరి. కావున నాయుగము కృతమను పేరుగల దయ్యెను తొలుత నోంకార మొక్కటియే వేదంబు. వృషరూపధరుండ నగు నేను ధర్మంబగుదును. మానవులు తపోనిష్ఠగలవారలగుచు విముక్తపాపులై హంసరూపుండ నగు నన్ను నారాధింతురు. ఆమీఁదఁ ద్రేతాయుగమునందు నా హృదయమునుండి త్రయీవిద్య (వేదము) యుద్భవించెను. హోతయు, నధ్వర్యువు, నౌద్గాత్రములనువానిచే మూఁడు రూపములుగల యజ్ఞము నైతిని. అపుడు వైరాజపురుషుని ముఖబాహూరుపాదములనుండియాత్మాచారలక్షణములతోడ విప్ర, క్షత్రియ, వైశ్య, శూద్రులు ప్రభవిల్లిరి. నాజఘనము నుండి, హృదయమునుండి, వక్షస్థలమునుండి, శీర్షమునుండి వరుసగా గార్హస్థ్యము, బ్రహ్మచర్యము, వనస్థత్వము, సన్న్యాసము నను నాశ్రమము లుద్భవిల్లెను. జన్మస్థానములకుఁ దగినట్టులు నరులకు వర్ణాశ్రమంబుల నీచోత్తమమధ్యమప్రకృతు లేర్పడియెను శమము, దమము, తపము, శౌచము, సంతోషము, క్షాంతి, ఆర్జవము, మద్విషయకభక్తి, దయ, సత్యము, అనునివి బ్రాహ్మణప్రకృతులు తేజస్సు, బలము, ధైర్యము, శౌర్యము, తితిక్ష, ఔదార్యము, ఉద్యమము, స్థైర్యము, బ్రహ్మణ్యత్వము, ఐశ్వర్యము అనునివి క్షత్రియప్రకృతులు. ఆస్తికత, దానమందు నాసక్తి, యదంభము, విప్రసేవ, అర్థవృద్ధియెడ నతుష్టి యనునివి వైశ్యప్రకృతులు మాయాశూన్యమగు గోబ్రాహ్మణోపరిచర్యయు లబ్ధసంతోషము అనునివి శూద్రప్రకృతులు. అశౌచము, అనృతము, చౌర్యము, నాస్తికత్వము, నిష్కారణకలహము, కామము, క్రోధము, తృష

అనునివి యంత్యజప్రకృతులు అహింస, సత్యము, అస్తేయము, అకామము, అక్రోధము అలోభత్వము, భూతప్రియహితచింత యనునివి సర్వవర్ణసాధారణధర్మములు.

బ్రహ్మచారిధర్మములు.

ద్విజుఁడు గర్భాధానాదిసంస్కారములచే వరుసగా నుపనయనసంస్కారముచేతను రెండవజన్మమునొంది గురుకులమున నివసించి యంతఃకరణశుద్ధిగలిగి మితహితభాషణములఁ గావించుచు, వేదమును బఠింపవలయును. ఆస్థితియందు బ్రహ్మచారి మౌంజిని, కృష్ణాజినమును, దండమును, నక్షసూత్రమును, జన్నిదమును, కమండలువును ధరింపవలయు. జడలు ధరించుటుచితము. ఏలనఁ గేశసంస్కారములు చేయవలనుపడమి నట్లొనరింపఁదగు. దంతధావనము కాష్ఠమునఁ జేయరాదు. వస్త్రము లుదుకరాదు. వేడుకకైనను చిత్రరక్తవర్ణములుగల యాసనమునఁ గూరుచుండరాదు. కుశల ధరించియుండవలయును. స్నానము, భోజనము, హోమము, జపము ననువాని నొనరించునపుడు, దేహబాధలఁ దీర్చుకొనుసమయమునందును సంభాషింపరాదు. బాహుమూలములయందు మొలయందును గలకేశములను కాని నఖములనుగాని త్రుంపరాదు. బుద్ధిపూర్వకముగా రేతోవిసర్జనము చేయుటుచితముకాదు. అట్లు కారణాంతరమునజరగునేని వెంటనే జలముల మునింగి ప్రాణాయామముచేసి గాయత్రిని వేయిపై నెనిమిదిమాఱులు జపింపవలయును. సాయంప్రాతఃకాలములయందు మౌనముదాల్చి పరిశుద్ధాంతరంగుఁడై జపించి సమాహితుఁడై అగ్నిసూర్యాచార్యగోవిప్రగురువృద్ధదేవతల నారాధింపవలయును.

*ఆచార్యుని నన్నుగా భావించి యేతటింగాని తిరస్కరింపరాదు ఆచార్యుఁడు సర్వదేవమయుఁడుకదా. ఇరుసంజలయందును భిక్షాన్నము దెచ్చుకొని గురువునకు నివేదించి తదనుమతిం గొని భుజింపందగును. ఎయ్యది లభించినను గురువు ననుమతి నొందియే యుపయోగింపవలయును. దాసునిచందమున గురువును సేవింపవలయును. శయ్యాసనస్థానాదులనాతిదూరముగాఁ జేతులుజోడించి సేవింపవలయును. ఈవిధముగా నిరంతరముగా నానియమములను పాలించుచు భోగాసక్తి వదలి విద్యాపూర్తి యెపుడగునో యంతదనుక గురుకులమునందు వసింపవలయును. బ్రహ్మచారి వేదపఠన ప్రభృతికర్మఫలమగు బ్రహ్మలోకము నొందఁ దలఁచునేని నిష్ఠంబూని స్వాధ్యాయనిమిత్తమై శరీరమును గురువు నధీనముచేయవలయును. బ్రహ్మవర్చస్సుగలిగి యనఘుఁడగునా బ్రహ్మచారి†యగ్నియందును, గురువునందును, సర్వభూతములయందును, సర్వవ్యాపకుఁడనై పరమాత్మనగు నన్ను నభేదబుద్ధి నారాధింపవలయును. స్త్రీలనువాంఛమైదర్శించుటస్పృశించుటసల్లాపములుసాగించుట వేడుకమాటలజరపుట మొదలగుదుష్కార్యములు వదలవలయును. శౌచము,ఆచమనము,స్నానముసంధ్యోపాసనము,నాపూజనము, తీర్థములసేవించుట, జపము,ముట్టఁదగనివారిని ముట్టకుండుట, భక్షింపఁదగని పదార్థములఁదినకుండుట,సర్వభూతములయందు నేనను భావము

* ఆచార్యం మాం విజానీయాన్నావమన్యేత కర్హిచిత్, నమర్త్యబుద్ధ్యాసూయేత సర్వదేవమయోగురుః. ౨౬. అని మూలము. † అగ్నౌ గురావాత్మని చ సర్వభూతేషు మాం పరమ్, అపృథగ్ధీరుపాసీత బ్రహ్మవర్చస్వ్యకల్మషః. ౩౧. అని మూలము.

గలిగియుండుట, మనోవాక్కాయసంయమము గలిగియుండుట యను నీనియమములు సంన్యాసాశ్రమములకు సాధారణధర్మములు. ఈరీతిగా బ్రహ్మచర్యవ్రతమునవలంబించినబ్రాహ్మణుం డగ్నివలెఁ దేజరిల్లుచుఁదీవ్రమగుతపముచేత దుష్టాంతఃకరణమును దహించి నిర్మలుఁడై నాయందు భక్తిగలిగియుండును.

బ్రహ్మచారి గృహస్థాశ్రమము స్వీకరింప నిష్టపడునేని వేదాధ్యయనాదులందీర్చి గురువునకు యథాశక్తి దక్షిణ నొసంగి తదనుజ్ఞంగొనిసమావర్తనంబొనరింపవలయును. *ఆస్థితి యందు బ్రాహ్మణుఁడు ఇచ్ఛానుసారము నాగృహాశ్రమము గాని వరుసగా నాయాశ్రమమునుండి యింకొకయాశ్రమమును గాని గ్రహింపవచ్చును. అంతియ కాని యేయాశ్రమము గ్రహింప మానుట కాని పైయాశ్రమము గ్రహించినపిదప మరలి దానికిం బూర్వమగునాశ్రమము మరలస్వీకరించుట కానితగదు. ద్వితీయ మగుగృహస్థాశ్రమము గ్రహించినవాఁడుమరల బ్రహ్మచర్యాశ్రమమునకు రాఁగూడదని భావము. ఇది నియమము.

గృహస్థాశ్రమధర్మములు.

గృహస్థాశ్రమమునకుఁ బోవఁదలంపుగొన్నచో నతఁడు తనకు సవర్ణమగుసమవర్ణమునంబుట్టి తనకంటె వయస్సునఁ జిన్నదియై శాస్త్రోక్తలక్షణములు గలిగినకన్యను వివాహముచేసికొనవలయును. ఉత్తమవర్ణముకలవాఁడు అధమవర్ణమునఁ బుట్టిన కన్యకను బెండ్లియాడవచ్చును. ద్విజాతులకెల్ల యజనాధ్యయనదానములుధర్మములగును. యజ్ఞముచేయించుట, వేదము

* ఆశ్రమాదాశ్రమం గచ్ఛేన్నాన్యథా మత్పరశ్చరేత్. 32. అని మూలము. అనాశ్రమీ ప్రతిలోమం చ నాచరేదిత్యర్థః అని వ్యాఖ్య.

చెప్పుట, ప్రతిగ్రహించుట యను నీమూఁడును బ్రాహ్మణునకు
మాత్రమే తగినధర్మములు. ఇవి మూఁడును వృత్తికొఱకు నిర్ణ
యింపఁబడినవి. ఇందును దానమును గ్రహించుట తపస్సునకు
బ్రహ్మతేజమునకు యశస్సునకు హానికరమనునూహ గలిగెనేని
దానినివదలి యాజనాధ్యాపనములను రెండింటితోడనే వృత్తి
సాగింపవచ్చును. ఆరెండునుగూడ దీనత్వాదిదోషభూయిష్ఠము
లనుతలంపు గలిగినయెడలశిలావృత్తి (వరిగోసిన పిదప వెన్నులు
రాలినచో వాని నేఱుకొని జీవించుట)చే జీవించుట యుత్త
మము. విప్రునకు శరీరముండుట నీచమగు కామముకొఱకుఁగాక
కష్టసాధ్యమగుతపస్సు మొదలగుధర్మముల సాధించుటకును
బరలోకమున నపారసుఖార్థమునగు. శిలావృత్తిచేతనైన, ఉంఛ
వృత్తి(రాలినగింజల నేఱికొని తెచ్చిజీవించుట) చేనైనజీవించుచుఁ
బరితోషముగలిగి యతిథిపూజ మొదలగుధర్మమును నిష్కామ
త్వమున నాచరించుచు నెల్లయెడల నాపైమనస్సునిలిపి గృహ
స్థితుండయ్యును బేరాశంబూననివాఁడు శాంతి నొందఁగలఁడు.
దారిద్ర్యమునఁ గష్టములపాలగుచుండియు నాయందుభక్తిగల
బ్రాహ్మణు నుద్ధరించువారల నేనే యాపత్సముద్రమునుండి
నౌకవలె నుద్ధరింతును.

భూపాలుఁడు తనప్రజలను తండ్రి తనసంతానమును
బోషించునట్లు, గజరాజు తన్ను సేవించుగజములం బోషించు
చందమునను, కష్టములనుండి యుద్ధరించి ధీరుఁడై తన్నుఁదానే
యుద్ధరించుకొనందగు. ఈవిధముగఁ బ్రవర్తనము సాగించు
రాజు తనపాపజాలముల నీలోకమున నశింపఁజేసి సూర్యతేజ
స్సుగల విమానమెక్కి స్వర్గలోకమున నింద్రునింగూడి భోగ

ముల ననుభవించును. వ్యాపారమునఁ గష్టనష్టముల పాలగు వైశ్యుఁడు విక్రయార్హములగు వస్తువులనే విక్రయించి యానష్టమునుండి దప్పించుకొనవలయును. ఆపద్ధర్మముగా వైశ్యునకు క్షత్రియులధర్మమగు ఖడ్గమును ధరించుటయు నర్హమే యగును. అంతియగాని శ్వవృత్తి (నీచవృత్తి) యగు నీచసేవనమనునది యర్హముగాదు. ఆపత్కాలమున రాజునకు వేఁటయు, వైశ్యవృత్తియు, బ్రాహ్మణవృత్తి యనంబడు యాజనాధ్యాపనములు గ్రహింపఁదగునే కాని నీచసేవనం బెప్పుడైనను గ్రహింపరాదు. ఎట్టియాపత్కాలమునందును వైశ్యునకు శూద్రవృత్తియు, శూద్రునకు దాఁగములు చేసుట చాపలల్లుట మొదలగు ప్రతిలోమజాతుల వృత్తియు నంగీకరింపఁదగును. ఆయాపద పోఁగా మరల నావృత్తినే పూనరాదు. స్వవృత్తినే చేకొనవలయు.

బ్రహ్మయజ్ఞమున ఋషులను, శ్రాద్ధములఁ బితరులను, యజ్ఞముల దేవతలను, బలిహరణమునభూతములను, అన్నాదులచేత మనుష్యులనుద్ధృష్టిచేయవలయును. వీరినెల్లమద్దుఁ గ్రిపులనుగా భావింపవలయును. ఆ ప్రయత్నముచేత నాత్మవృత్తిచే లభించిన పరిశుద్ధంబైన ధనముచేతఁ * దాను బోషింపఁదగిన వారల కించుకంతయుఁ గష్టముకలుగకయుండ యజ్ఞములచే నన్నారాధింపవలయును. గృహస్థునయ్యు భార్యాపుత్త్రప్రభృతులయందు మమత నునుపఁగూడదు తత్త్వముఁ బరిశీలించి యొఱింగి దృష్టమగు నీలోకంబంతయు, నదృష్టమగుపరలోకము

* యదృచ్ఛయోపపన్నేన శుక్లేనోపార్జితేన వా, ధనేనాపీడయన్ భృత్యాన్యాం యజేతాహరన్క్రతూన్. ౫౦. అని మూలము.

నశ్వరంబనియు నెఱుంగందగును. నిద్ర ననుసరించియుండు స్వప్నము నిద్రవదలఁగా నెట్లో యారీతిగా ప్రతిశరీరమందును భార్యాపుత్త్రాప్తబంధుసంగమము దేహము నశింపఁగా నశించు నని విమర్శించి గృహమున బాటసారిచందమున నుండుచు మమత్వాహంకారములు మానినమానవుఁడు సంసారరశ్మి బద్ధుఁడు కాఁడు. గృహస్థుల కర్హములగుకర్మములచే నన్ను భక్తిమీఱ నారాధించుచు నిచ్ఛగలుగునేని యాయాశ్రమమందే యుండు టొప్పు. వానప్రస్థాశ్రమమునైన గ్రహింపవచ్చును దానియందునిచ్ఛపొడడమదేనిసన్న్యాసాశ్రమమునైన నంగీకరింపవచ్చును. గృహమునందేయాశవెలయఁగా పుత్త్రధనైషణలుతన్ను బాధింపఁగాఁ గామినీలోలతంగాంచి కార్పణ్యము నకులోనై యుండుమూర్ఖుఁడు(అజ్ఞాని)మమతాహంకారములచే బంధింపంబడును. మూఢుఁడగుగృహస్థుఁడువీరు నాతల్లిదండ్రులు, ముదుసలులు, బిడ్డలతో శ్రమంపడుభార్యకు దిక్కుకనఁబడదు. నేనులేకున్న వీరెట్లు బ్రదుకుదురు? అయ్యో యని యిట్లు చింతించుచు గృహాభిమానముచే మనస్సు కలవిలంపడఁగాఁ దృప్తియనునదియే లేక వారినిగుఱించియే దుఃఖించుచు నతి తామసీయోనియందు జన్మించును. అని బోధించి మూఁడవదగు వానప్రస్థాశ్రమధర్మముల బోధింప నెంచి యిట్లుపలికెను.

వానప్రస్థాశ్రమధర్మములు.

* ఉద్ధవా! ఇఁక వానప్రస్థాశ్రమధర్మముల వినుము. వనమున నివసింపఁగోరువాఁడు భార్యను యుక్తవయస్సువచ్చిన పుత్త్రుల కప్పగించి కాని యామె యందుల కంగీకరింపకయున్నఁ

* ఈవిషయము పదునెనిమిదవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

దనతోఁగూడఁగాని పిలుచుకొనిపోవలయును. అటవికింబోయి మూఁడవదగు తనయాయుర్భాగమును గాంతమూని యట సాగింపవలయును. ఆస్థితియం దామానవుఁడు ఆహారము కొఱకు భక్షణార్హములయి వనమునఁగల కందమూలఫలములను దినుచుండవలయును. నారచీరలు గాని, తృణనిర్మితములు గాని, ఆకులచే నిర్మింపఁబడినవి కాని, జింకచర్మములు గాని యాతని కప్పుడు కట్టుకొన నర్హములగు. ఊరను తగదు. రోమనఖశ్మశ్రువపనము తగదు. స్నానము దేహామలక్షాళనమునకుఁ గాదని యతఁడెఱుంగవలయును. దంతధావనము పనికిరాదు పుక్కిలించియుమిన్నకుటయే దంతధావన మనఁబడు. మూఁడువేళల స్నానము చేయుచు భూశయ్యంబరుండి గ్రీష్మకాలమునఁ బంచాగ్నిమధ్యమందుండి తప మొనరింపవలయు. (నాలుగుదిక్కులనగ్నులమండఁజేసి వానినడుమనుండి సూర్యుం గాంచుచుఁ దప మొనరించుటే పంచాగ్నిమధ్యమనునది) బోరున వర్షించు కాలమున దానికింజంకక యుదకములనడుమను శీతకాలమునందు (మంచు గురియుతఱిని) కంఠమువఱకు నీట మునిఁగియుండి తాఁబూనితపము చేయవలయును.

అగ్నిపక్వమగుదానిని భుజింపవలయును. కాలపక్వమగు దానినిగడ్డిగింజలనేఱికొని తెచ్చియులూఖలమూలమునగాని చేతఁగాని, పైఁగలపొట్టులేక యుండఁజేసికాని, దంతములతోఁ నాపనిచేసికాని విధివిహితాహారమును గ్రహింపవలయును కాలముదేశము నెఱింగి యితరులకుఁ దనమూలముననే బాధలునుగలుగకయుండఁ దానేపోయి యాహారవస్తువులనార్జింపవలయును తనకొఱ కితరులను శ్రమంపఱుపరాదని యెఱుంగవలయును.

తెచ్చినయాహారమును రేపటికని దాఁచియుంచరాదు కాలాంతరమునఁదెచ్చిదాఁచియుంచి భుజింపరాదు. * అడవినిగలవస్తువులను గైకొని వానిచేఁ జరువును బురోడాశము సిద్ధము చేసియాయాకాలములఁ జేయఁదగునని శాస్త్రమువిధించిన యాగ్రయణాదుల నొనరింపవలయును. శ్రౌతపశుబంధముదూష్యం బగుఅగ్నిహోత్రదర్శపూర్ణమాసచాతుర్మాస్యములనువన్యవస్తువులచేతనే చేయఁదగునని వేదవాదులుతెలుపుదురు. ఈవిధిగాఁ దపంబుచేసి శరీరము కృశింపఁగాఁ దపోమయుఁడనగు నన్ను (శ్రీకృష్ణుని) నారాధించి ముక్తింబడయఁదగు. ముక్తి కభ్యంతరమునుగలిగించునవియుండినచో వరుసఁగా ఋషిలోకమునకుఁ బోయి యందు నన్నుంగాంచు. ఇట్లు శ్రమచే సాధింపఁబడిన తపస్సును నిశ్శ్రేయస్సాధనంబగుదానిని తుచ్ఛములగు కామములకుఁగా వ్యయించునేని వానికంటె నవివేకుఁ డెవ్వఁడుండు? జరాభారమున శరీరము కంపమొందుచుండఁగానీ చెప్పిననియమముల ననుష్ఠింపఁజాలకపోయినయెడల నాతండు త్రేతాగ్నుల నాత్మారోపణపద్ధతి నవలంబించి యాకార్యమును జక్కఁ దీర్చి నామీఁదఁ జిత్తము నిలిపి యగ్నిలోఁ బడవలయును. ఇవి వానప్రస్థాశ్రమోచితధర్మములు. ఇఁక సన్న్యాసాశ్రమధర్మముల ననువదించెద. ఆలకింపుము.

సన్న్యాసాశ్రమధర్మములు.

ఉద్ధవా! చక్కఁగా నీధర్మముల మదిని నిలుపుకొనుము. కర్మఫలరూపములగు బ్రహ్మలోకముదనుక నుండు

---

*వన్యైశ్చరుపురోడాశాన్ నిర్వపేత్కాలచోదితాన్, నతుశ్రౌతేన పశునా మాం యజేత వనాశ్రమీ. 8. అని మూలము.

స్వర్గాదులన్నియు మీఁదట దుఃఖమునే కలిగించునవి. కావున నావిషయమెఱింగి గాఢతమమగు వైరాగ్యము నొందునపుడు నీయుఁడు అష్టశ్రాద్ధపూర్వకముగాఁ బ్రాజాపత్యేష్టి చేసి తనకుఁ గలవస్తువ్రాతమునెల్ల ఋత్విక్కులకొసంగి ప్రాణోపాధియగు నాత్మయం దగ్నుల నారోపించి(ఉన్నవని భావించి) సన్న్యాసము నంగీకరింపవలయును. * సన్న్యాసము తీసికొను బ్రాహ్మణుఁడు తమపదము నతిక్రమించి పరమపదము నొందునని యసూయ పడి, దేవతలు భార్యాదుల మనస్సులం బ్రవేశించి విఘ్నమును గలిగింతురు. సన్న్యాసము విధిమీఱి నంగీకరించినవాఁడు కట్టఁ దలఁచుకొన్నయెడలఁ గౌపీనముమాత్రము ధరింపవలయు. దండము కమండలువుతప్పఁ దక్కినవెల్ల వదలవలయును. కాఁబట్టి యాపత్సమయము కానితఱి గ్రహింపఁదగినవస్తువులు లేవు. ముందు దృష్టిసారించి యాచోటున నడుగుపెట్టిన భూతహింస లేదని యెఱింగియే యడుగుపెట్టవలయును. వస్త్రమునఁ బరిశుద్ధముచేసిన (వడియగట్టిన) జలమును, త్రాగవలయును సత్యశుద్ధముగాఁ బలుకవలయును. మనస్సుచే నాలోచించియే కార్యముచేయఁ బూనవలయును †వాక్కునకు మౌనము దండము, దేహమునకు ననిచ్ఛ దండము. చిత్తమునకుఁ బ్రాణాయామము దండము.-ఈదండనములు లేక వెదురుకఱ్ఱమాత్రము ధరించినంతనే యతి కాఁడు. కుసూలధాన్యకులు, కుంభీధాన్య

* విప్రస్య వై సన్న్యసతో దేవా దారాదిరూపిణః, విఘ్నం కుర్వంత్యయం హ్యస్మానాక్రమ్య సమియాత్పరమ్, అని మూలము.

† మౌనానీహానిలాయామా దండావాగ్దేహచేతసాం, న హ్యేతే యస్య సంత్యంగ వేణుభిర్న భవేద్యతిః. ౧౭. అని మూలము.

కులు, త్రిహ్వైహికులు, అశ్వస్తనికులునని నాల్గువిధములుగా నొప్పుబ్రాహ్మణులలోఁ దన్నుఁ దాఁ బొగడుకొనువాఁడు, నెల్ల ప్పుడితరులం బొగడుచుండువాఁడు, పతితుఁడుతప్పఁ దక్కం గలవారల గృహములకు ముందుగాఁ దెలుపకయేపోయి లభిం చినదానిని సంతుష్టుఁడై తెచ్చుకొని గ్రామమువెలుపల నీటిపట్టు లకుంబోయి యందుఁ గూరుచుండి యాభిక్షాన్నమును గడిగి కొని మౌన మవలంబించి విష్ణుబ్రహ్మార్థభూతములకుఁ బంచి పెట్టి మిగిలినదానిని దినవలయు. సర్వసంగములు మాని నియ మితేంద్రియుఁడై యాత్మతోఁ గ్రీడించువాఁడై యాత్మారా ముఁడై సమదర్శనుఁడై యొంటరిగా నీభూమిని దిరుగుచు నిర్జనస్థానమున నివసించుచు మద్భావమునఁ బరిశుద్ధాశయము గలవాఁడునై యద్వితీయుఁడై పరమాత్మయగు నాతో నభేద మున మునియై తలంచుచుండవలయును ఇంద్రియవ్యాపార ములు బంధకారణములగు. వానినియమించి జ్ఞాననిష్ఠనొందుట ముక్తికారణంబగు. కావున నీవిషయములఁ బరిశీలించి యరిష డ్వర్గముల జయించి సర్వకామములయందు నించుకే నాసక్తి లేక యాత్మసుఖలాభమునొంది మద్భావముననే సంచరించు చుండవలయును. పుణ్యదేశములు, పవిత్రకాననములు, మునుల యాశ్రమములును దర్శించుచు భూమిని తిరుగుచు భిక్షార్థము పురములను, గ్రామములను, గొల్లపల్లియలను, సాధుజన సమూహ ముండుతావును బ్రవేశింపవలయును. ముఖ్యముగా వానప్రస్థులుండు నాశ్రమములకుం బోయి యందు భిక్ష గ్రహింపందగు. శిలోంఛవృత్తిచే నార్జింపఁబడిన వానప్రస్థుల యన్నము మోహమును దొలఁగించి చిత్తశుద్ధిని గల్గించును

కనఁబడునదియంతయు నశించును. కావున నీజగమంతయు నస
త్యమని పరికించి యైహికాముష్మిక భోగసాధనకృత్యములను
త్యజించి చిత్తమును దేనియందు నాసక్తినొందనీయక మమత్వ
మునకు స్థానమగు నీజగమును, మనోవాక్ప్రాణసహితంబయి
యహంకారమునకు స్థానమగు నీశరీరమును బరమాత్మయం
దుఃఖమాత్రమే యగునని స్వప్నాదిదృష్టాంతతర్కముచేత నిశ్చ
యముచేసి వానిం బరిత్యజించి మరల వాని నొక్కసారియుఁ
దలంపక విరక్తుండగుచు * జ్ఞానమందే నిష్ఠగలిగిగాని, నిరపే
క్షుఁడై కాని, నాభక్తుఁడై గాని, దండకమండలాది చిహ్న
ములతోఁగూడిన యాశ్రమములను త్యజించి విధిచోదనలకు
లక్ష్యభూతుఁడుగాక సంచరింపవలయును. అందుఁ బరమహంస
యనఁబడు యతి విద్వాంసుఁడయ్యు బాలునివలెఁ గ్రీడించును.
నేర్పరియయ్యు జడునివలె వర్తించును. పండితుఁడయ్యు
వెఱ్ఱివానివలె మాటలాడును వేదార్థవిశారదుఁడయ్యు
నియమరహితమగు నాచారమును గైకొను. అట్టిసన్న్యాసి
కాస్థితియందు వేదవిషయమున వాదించుకోరికయుఁ దగదు.
పాషండమతమున ననురాగము గూడదు. తర్కమున నిష్ఠయుఁ
గూడదు. శుష్కవాదవివాదములయం దొకపక్షము నవలం
బింపరాదు. మానవుల కెవరికింగాని తాను జంకరాదు. ఎవరి
కింగాని తాను భయము గలిగింపరాదు. దురుక్తులాడినను
వాని నోర్వవలయును ఎట్టివానినేని అవమానింపఁగూడదు.
పశువువలెనే దేహము నుద్దేశించి యెవ్వనితోడను వైరము

* జ్ఞాననిష్ఠో విరక్తో వా మద్భక్తో వానపేక్షకః, సలింగా నాశ్రమాం
స్త్యక్త్వా చరేదవిధిగోచరః. ౨౮. అని మూలము.

పూనరాదు. చంద్రుఁడు నానావిధ జలాశయములయందుఁ బ్రతి బింబించులాగున నాత్మయొక్కఁడే తనయందును సకలభూతములయందును వర్తించుననియు భూతములన్నియు నేకాత్మకములనియు విచారింపవలయును. సమయమున నన్నము లభింపనిచో విషాదము నొందరాదు. దొరకినంతనే సంతోషింపరాదు. లాభమునందు నలాభమునందు దైవతంత్రములని తలంచి యీ రెండింటి విషయమున మోదఖేదముల నొందక శాంతిగలిగియుండు టుచితము. ప్రాణమును నిలుచుటకుమాత్రమే యాహారము గొనవలయును. దానంజేసి తత్త్వవిచారము చేయుట సుకరంబై యుండు. విజ్ఞానము ముక్తిసాధనము. యదృచ్ఛాలబ్ధంబగు నన్న ముత్తమమైనం గాకున్నను గ్రహింపవలయును. వస్త్రము శయ్యలోనగు వానియందు లభించినదాని గ్రహింపవలయును. స్నానము, శౌచము, ఆచమనము మొదలగు నియమములన్నియు విధివిహితములు గావున శాస్త్రమును గౌరవింపందగును. నేను విలాసార్థ మెన్ని యో కార్యములు చేయునట్లే యతిప్రతి కార్యమును స్వలాభాపేక్షం గాక యాదృచ్ఛికముగఁ జేయవలయు అతనికి భేదప్రతీతి యంతయు మదీయజ్ఞానముచేతనే తొలఁగును. యత్కించిత్తు కలిగినను అది దేహపాతముదనుక నే యుండును ఇది పండితుఁడగు వానికి సన్న్యాసలక్షణము.

మీఁద దుఃఖమును గలిగించు కామములందు విరక్తుఁడై తత్త్వవిచారము చేయఁజాలనివాఁడు సన్న్యసించి మహాదరమున గురువునకు శుశ్రూషలొనరించి యసూయవదలి పట్టుదలంగొని బ్రహ్మజ్ఞానము గలుగునంతదనుక గురువునే యారా

భ్రాంతివదలిన తర్వాతను గలుగుజ్ఞానమే వస్తుగతింబట్టి యూహింపఁగా మధ్యసమయమందును గలుగునుగాని సర్వ భ్రాంతిమాత్రము సత్యముకానివిధమున సృష్టికి ముందును నాశమునకుఁ దరువాతను నిలుచు బ్రహ్మస్వరూపమే మధ్యావస్థయందును గలుగునుగాని ప్రపంచస్వరూపము సత్యముగాదు. అనిన విని యుద్ధవుం డిట్లు ప్రశ్నించెను.

విశ్వమూర్తీ! విశ్వేశ్వరా! శ్రీకృష్ణా! వైరాగ్యవిజ్ఞాన సంయుక్తమయి పురాణమును విశుద్ధజ్ఞానము బ్రహ్మాదులచేత వెదకఁబడు నీభక్తియోగమును విశదీకరింపుము సర్వేశ్వరా! ఆధ్యాత్మికమని, అధిభౌతికమని, ఆధిదైవికమని పిలువఁబడు తాపత్రయముచేతఁ గొట్టఁబడి భయంకరసంసారమార్గము నందుఁ బరితపించువాఁడనగు నాకు నమృతోపమమగు నీపాదారవిందద్వంద్వమును నాతపత్రము (గొడుగు) తప్ప వేఱొకశరణము కనఁబడకయున్నది. సంసారసముద్రమునందుఁ జిక్కి కాలమనుసర్పముచేతఁ గఱవఁబడి క్షణికములగు క్షుద్రములు నత్యల్పకాలికములునగు సుఖముల నాశించుచుఁ బ్రాంతి వదలఁ జాలని యీదాసునిం గరుణించి ముక్తిని బోధించు వాక్యామృతధారలఁ దడుపుచు నుద్ధరింపుము. అని ప్రార్థింపఁగా నాతని యుత్కంఠ నెఱింగి శ్రీకృష్ణుఁడు సంశయములఁ దొలఁగించుమార్గమున నిట్లు పలికెను.

ఉద్ధవా! పూర్వము మేమెల్ల వినుచుండగనే రాజగు యుధిష్ఠిరుఁడు ధర్మవేత్తలలో నుత్తముఁడగు గాంగేయుని బ్రశ్నించెను. భారతమహాయుద్ధము చెల్లినపిదప బంధుమిత్రాదులఁ బొలియించుటచే మనస్సు కలవిలంపడఁగా ననేకధర్మ

ములు గాంగేయునివలన నెఱింగి తరువాత మోక్షధర్మములను ధర్మరాజు ప్రశ్నించెను. మేము వినుచుండఁగా భీష్ముఁ డుపదేశించిన యామోక్షధర్మములనే నీకు నిపుడు బోధించెదను వినుము. ఆగాంగేయోపదేశము జ్ఞానవిజ్ఞానవైరాగ్యశ్రద్ధాభక్తులతో నిండినది. కావున వాని నీకు బోధించిన నీసంశయములు తొలఁగును. కావున శ్రద్ధగలిగి వినుము. ప్రకృతిపురుషులు, మహదహంకారములు, పంచతన్మాత్రలు నను నీతొమ్మిదియుఁ బదునొకండింద్రియములును ద్రిగుణములు పంచమహాభూతములును గలిసి యిరువదియెనిమిదితత్త్వములు బ్రహ్మామొదలుకొని స్థావరముదనుకఁ గార్యములం దనుగతములై యుండునని దేనిచే నెఱుంగఁదగునో, ఈభావములందు నేకమై పరమాత్మతత్త్వ మనుగతమై యుండునని దేనిదేనిచే నెఱుంగఁదగునో, మఱియుఁ గార్యకారణాత్మకమైన ప్రపంచమెల్లఁ బ్రధానకారణాత్మకమే యగునుగాని దానికివేఱుగాదని దేనిచే నెఱుంగఁదగునో, యదియే మదీయజ్ఞానమని యెఱుంగుము. ఇదియేనానిశ్చితము మొదట దానిచే నేకాత్మకములగు భావములం గనుంగొనియు, పదంపడియదిసమంజనము కాదనియువియన్నియు సర్వమునకుఁ బ్రధానకారణంబగు పరబ్రహ్మమే యని చూచుట విజ్ఞానంబనంబడును. త్రిగుణాత్మకములగు భావము లుత్పత్తిస్థితిలయములు గలవి. కావున నాదిమధ్యాంత్యములయందుఁ గార్యమునుండి కార్యాంతరమునం దేది సమన్వితంబగునో దాని ప్రళయమున నేది శేషించునో యదియే సత్తు అని తెలియుము. * వేదవాక్యము, పటాదికార్యము, తంతువులు

* శ్రుతిః ప్రత్యక్షమైతిహ్య మనుమాన శ్చతుష్టయం, ప్రమాణేష్వన

లోనగునవి వ్యతిరేకించుటఁ గన్పట్టుచుండుటను ప్రత్యక్షము, మహాజనులు చెప్పుటవలనఁ బ్రసిద్ధముగు నైతిహ్యము, విమతము కనఁబడుచుండుటచేత శుక్తిరజతజ్ఞానమ్మువలె మిథ్యయగుటను ననుమానము, అను నీ నాలుగు ప్రమాణములచేత బాధితము కాఁబట్టి మిథ్యయగు వికల్పముచేత, నాతఁడు విరక్తుండగును అంతియకాదు కర్మములన్నియుఁ బరిణామము కలవి. కాఁబట్టి బ్రహ్మలోకముదనుక నుండు లోకములన్నియు దృష్టమెట్టిదో యట్టి దుఃఖదాయకములనియు, నస్థిరములనియు, జక్కఁగా నిశ్చయించి యతఁడు విరక్తినొందును. నిష్కల్మషస్వాంతుఁడవగునో యుద్ధవా! భక్తియోగము నింతకుఁ బూర్వమే తెలిపితిని. దానియందు నీకత్యంతప్రీతి యుండునని తలంతును. కాఁబట్టి నాయందు భక్తి గుదురుటకుం గల కారణమును మరలఁ దెలుపుదును. అవహితుఁడవు కమ్ము.

* నాకథ లమృతధారలవంటివి. అట్టివానిపై శ్రద్ధయు, నెల్లవేళల నన్ను సంకీర్తనము సేయుటయు, నాపూజయం దాస్థయు, నన్ను వినుతించుటయు, నాసేవయం దాదరము, సర్వాంగాలింగితభూతలుండై నాకు నమస్కరించుటయు, నాభక్తుల నారాధించుటయు, సర్వభూతములయందు నన్నే భావించుటయు, నాకొఱకే సర్వప్రయత్నము లొనరించుటయు, నాయనంతకల్యాణగుణములఁ బ్రశంసించుటయు, మనస్సు నా

పస్థానాద్వికల్పాత్స విరజ్యతే. ౧౭. అని మూలము. *శ్రద్ధామృతకథాయాం శశ్వన్మదనుకీర్తనం, పరినిష్ఠా చ పూజాయాం స్తుతిభిః స్తవనం మమ. ౨౦. ఆదరః పరిచర్యాయాం సర్వాంగైరభివందనం, మద్భక్తపూజాభ్యధికా సర్వభూతేషు మన్మతిః. ౨౧. అని మూలము.

యందే యునుచుటయు, సర్వకామముల వదలుటయు, నాసేవ కొఱకు సంతర్వైరోధులగు కామక్రోధాదులఁ ద్యజించుటయు, భోగములను సుఖములను వదలిపెట్టుటయు, యజ్ఞములను, దానములను, హోమములను, భోజనములను, వ్రతములను, దపస్సును, నాకొఱకే చేయుటయు నను నీధర్మములను ఆత్మార్పణంబునను వానిచే మనుజులకు నాపై భక్తి కుదురును. సత్త్వబహుళంబై శాంతంబై యుండుచిత్తము నాత్మార్పితముగాఁ జేసి ధర్మమును, జ్ఞానమును, వైరాగ్యము, నైశ్వర్యమును బొందినమానవశ్రేష్ఠునకు నింక లభింపనియర్థం బెయ్యది కలదు? చిత్తము దేహాదివికల్పములపై నాసక్తింబొంది యింద్రియములకు లోఁబడి మలినమై యసత్యా-ర్థనిష్ఠం గాంచునేని దానిచేత నధర్మాదులు గలుగునని నీవు తెలియందగు. నాయందు భక్తిని గల్గించునది ధర్మము. ఏకాత్మదర్శనము జ్ఞానమనంబడును. గుణసంబంధము వదలుట వైరాగ్యమగును. అణిమాదిసిద్ధులైశ్వర్యమనంబడు.

యమాదులలక్షణములు.

అని తెలుపుటయు నుద్ధవుం డాపలుకులచే సమ్మోదము నొంది మరల నిట్లు ప్రశ్నించెను మహాప్రభూ! గోపాలకృష్ణా! యమనియమము లెన్నివిధములుగ నుండును ? శమదమంబు లన నెట్టివి? తితిక్షాధృతులన నెట్టిలక్షణములుగలవి? దానము తపము శౌర్యము నను నివెట్టివి? సత్యము, ఋతము, శౌచము, త్యాగము లను వానికి గుఱుతులేవి? ఇష్టధనం బెట్టిదని చెప్పంబడును? యజ్ఞదక్షిణ లెట్టివి ? పురుషునకు బలంబేది ? దయ యన నేది? లాభ మేది? ఉత్తమవిద్య యెట్లుండును ? హ్రీ

యనున దెట్టిది? మండనం బేది ? సుఖదుఃఖము లెట్లుండును? పండితుం డెట్టివాఁ డగును? ఎట్టివాఁడు మూర్ఖుఁడు ? మార్గమన నెట్టిది? ఉన్మార్గ మెట్టిదగును? స్వర్గనరకము లెట్టివి? ఎట్టివాఁడు బంధువు? ఎట్టిది గృహము? ఆఢ్యుఁడు? దరిద్రుఁడు, కృపణుఁడు, ఈశ్వరుఁడు ఎట్టివారు? మహానుభావా! నా యీ ప్రశ్నములకు నుత్తరమును, వీనికి విపరీతములగు నశమాదులనుం దెల్పుము. వానిం దెలిసికొనఁగోరుచున్నాఁడను. అని యడుగఁగా భగవంతుఁడగు శ్రీకృష్ణుఁ డుద్ధవునిం గూర్చి యిట్లు బదులిడెను.

అహింసయు, సత్యము, దొంగిలింపకుండుటయు, నిస్సంగత్వము, హ్రీ, ధనాదుల నార్జింపకుండుటయు, ఆస్తికత్వము, బ్రహ్మచర్యము, మౌనము, స్థిరత్వము, క్షమయు, భయములేకుండుటయు నను నీపండ్రెండును యమములు లనంబడును. బాహ్యశౌచము, అభ్యంతరశౌచము, జపతపములు, హోమము, శ్రద్ధయు, ఆతిథ్యము, నాపూజయుఁ, దీర్థయాత్రయు, నితరుల కొఱకు పాటుపడుటయును, తుష్టియు, గురుశుశ్రూషయును నీపండ్రెండును నియమము లనంబడును. ఈ యమ నియమములను జక్కఁగా భజించినయెడల సత్పురుషులకు నెల్లయర్థములుసిద్ధించును. నాయందునిష్ఠగలుగుటయేశమము. ఇంద్రియసంయమనము దమము. దుఃఖసహనము తితిక్ష. జిహ్వోపస్థలవర్తనము నడంచుట ధృతి. భూతద్రోహమును అనఁగా దండనమును వదలుటదానము. కామత్యాగము తపస్సు. ఆఁకలిదప్పులు మొదలగుస్వభావములకు లోఁబడకయుండుటయే శౌర్యము. బ్రహ్మవిషయక సమాలోచనమే సత్యము. చూచిన దానినిమఱుగుపఱుపక చెప్పుటఋతము. కర్మాసంగముశౌచము.

సర్వకర్మఫలముల వదలుట త్యాగము. మానవుల కిష్టధనముధర్మము. *పరమపురుషుఁడనిపరమేశ్వరుఁడని ప్రఖ్యాతినొందిన నేనే యజ్ఞము. జ్ఞానోపదేశమే దక్షిణ ప్రాణాయామము బలము. నాదగు నీశ్వరభావమే భాగ్యము మద్భక్తి యుత్తమలాభము. ఆత్మయందు భేదవిధ్వంసనము విద్య. అకార్యమునం దేవ గలుగుట హ్రీ యనంబడు. నిరపేక్షత్వాదిగుణములు మండనము. సుఖదుఃఖానుసంధానమే సుఖము గ్రామ్యసుఖాపేక్ష దుఃఖము. బంధమోక్షముల నెఱిఁగినవాఁడు పండితుఁడు. దేహాదులయం దహంభావముకలవాఁడే మూర్ఖుఁడు. † నన్ను బోధించు నివృత్తిమార్గమే సన్మార్గము చిత్తవిభ్రమమే యున్మార్గము (చెడుత్రోవ.) సత్త్వగుణోదయమే స్వర్గము తమోగుణము వృద్ధియగుటయే నరకము ‡మద్రూపుఁడగుగురువే బంధువు. మానవదేహమే గృహము. గుణవంతుఁడే ఆఢ్యుఁడు. (సౌధములుగలవాఁడు) అసంతుష్టుఁడు దరిద్రుఁడు. ఇంద్రియవశుఁడు కృపణుఁడు. గుణములయందాసక్తమతిగానివాఁడే యీశ్వరుఁడు. (రాజుగాఁడు) గుణములయం దాసక్తికలవాఁడే యనీశ్వరుఁడు. (అసమర్థుఁడు) వీనికి విరుద్ధములగునవియెల్ల నశమాదులు. ఉద్ధవా! మిత్రమా! నీ వడిగినవిషయముల

*యజ్ఞోఽహం భగవత్తమః. అని మూలము. భగవత్తమః=పరమేశ్వరః. అహమేవయజ్ఞః మద్బుద్ధ్యా యజ్ఞోఽనుష్ఠేయః అని వ్యాఖ్య.

† పంథామన్నిగమ స్మృతిః అని మూలము. మాం నితరాం గమయతి యోనివృత్తిమార్గస్సతు పంథాస్సమార్గః. అని వ్యాఖ్య.

‡బంధుర్గురురహం సఖే అనిమూలము. గురురేవ బంధుః న భ్రాతాదిః స చాహమేవ. అని వ్యాఖ్య.

కన్నింటికి బదులు చెప్పితిని. విశేషించి భాషింపనేల? సుఖములే గుణములని, దుఃఖములే దోషములని యూహించుటయే దోషము. వానిని రెండింటిని దోషములుగా నూహించి వానిని వదలుటయే గుణము. అని హితోపదేశము చేయఁగా విని యుద్ధవుం డిట్లు మరలఁ బ్రశ్నించెను.

ధర్మజ్ఞాన క్రియాయోగములు.

* మహాత్మా! సర్వేశ్వరా! పరమేశ్వరుఁడవగు నీశాసనమే వేదమని యెఱింగితిని. ఆవేదము విధినిషేధములఁ దెలుపుచున్నది. విధించుకర్మములు గుణములనియు నిషేధించుకర్మములు దోషములనియు నెఱుంగఁదగియుండెడు. అంతియకాక యావేదము వర్ణాశ్రమభేదమును, బ్రతిలోమానులోమజాతి వికల్పమును, ద్రవ్యదేశము వయస్సు కాలము ననువీనిని స్వర్గనరకములను నపేక్షించెడు. గుణదోషభేదదర్శనమే లేనిచో విధినిషేధలక్షణంబగు వేదమయమగు నీవచనము మానవులకేలాగు మేలుగలిగించెడిని? స్వర్గమోక్షాదులయందును, సాధ్యసాధనములయందును, బితృదేవమానవులకు నీవచనమగు వేదమే నేత్రమనవలయును. గుణదోషభేదదర్శనము నదే తెలుపుచుండు. వానియపవాదముకూడ దానినుండియే తెలియవచ్చుచున్నది. ఈవిషయమున భ్రాంతి కలుగుచున్నదే. ఆభ్రాంతి తొలంగుమార్గ మేది? నాకుఁ దెలిపి కృతకృత్యునిం జేయుమా యని ప్రార్థించెను. ఆప్రశ్నమును జక్కఁగా నాలకించి యా పురుషోత్తముఁ డాతనిభ్రాంతిని బాప నెంచి యిట్లు బదులు చెప్పెను.

---

* ఈవిషయ మిరువదవయధ్యాయమునుండి సంగ్రహింపఁబడినదని యెఱుంగవలయును.

ఉద్ధవా! నీప్రశ్నము నా కత్యంతసంతోషము నే కలిగించెను. కావున భ్రాంతి దొలంగ వచించెద. ఆలకింపుము. *మానవులకు మోక్షము లభించుటకు జ్ఞానయోగము, కర్మయోగము, భక్తియోగమునను నీమూఁడుపాయములు గలవని మున్నె బోధించితిని. ఆమూఁడుపాయములుతప్ప వేఱొక్కటి యేదియు నెక్కడను గానరాదు ఆమూఁడింటియందును గర్మములయందు నిర్వేదంబునొందినట్టిసన్న్యాసులకుజ్ఞానయోగముతగినదికర్మములయెడ నిర్వేదంబునొందక యాసక్తిగొనిన ఫలకాములకుఁ గర్మయోగ ముచితము. కర్మములయెడ నిర్వేదమొందకయు, ఫలములయం దత్యంతాసక్తినొందకయు, దైవవశమున నాకథాదులయందు శ్రద్ధగల్గియు నుండువారికి భక్తియోగము తగినది. కర్మములయెడ నిర్వేదముగాని నాకథాదులయందు శ్రద్ధగాని కలుగునంతవఱకుఁ గర్మములు కర్తవ్యము లనియే యెఱుంగవలయును. స్వధర్మనిరతుఁడై ఫలములను గోరక యజ్ఞములను జేయుచుఁ గామ్యములు నిషేధింపఁబడినవియు నగు కర్మముల నాచరింపనివాఁడు స్వర్గమునుగాని నరకమునుగాని పొందఁడు. ఆస్వధర్మనిరతుఁడు ప్రయత్నము లేకయే విశుద్ధజ్ఞానమునుగాని నిర్మలమద్భక్తినిగాని పొందఁజాలును. † స్వర్గ

* యోగాస్త్రయో మయా ప్రోక్తా నృణాం శ్రేయోవిధిత్సయా, జ్ఞానం కర్మ చ భక్తిశ్చ నోపాయోఽన్యోఽస్తి కుత్రచిత్. ౬. నిర్విణ్ణానాం జ్ఞానయోగో న్యాసినా మిహ కర్మసు, తేష్వనిర్విణ్ణచిత్తానాం కర్మయోగస్తు కామినాం. ౭. యదృచ్ఛయా మత్కథాదౌ జాతశ్రద్ధస్తు యః పుమాన్, ననిర్విణ్ణో నాతిసక్తో భక్తియోగోఽస్యసిద్ధిదః. ౮. అని మూలము † స్వర్గిణోప్యేతమిచ్ఛంతి లోకం నిరయిణస్తథా, సాధకం జ్ఞానభక్తిభ్యాం ముభయం తదసాధకం. ౧౨. అని మూలము.

వాసినరకవాసులు జ్ఞానభక్తులకు సాధకంబగుమర్త్యలోకమును గోరుదురు స్వర్గనరకలోకములు రెండును తత్సాధకములు గానోపవు. నరుఁడు నరకవాసము నెట్లు కోరఁడో యట్లే స్వర్గవాసము నపేక్షింపరాదు. పునర్దేహప్రాప్తికి సాధనంబగునుగాన మానవుఁడు నరకమునుగూడఁ గోరఁదగదు ఈమానవశరీరము పురుషార్థములను నాల్గింటిని సాధించునదియే. కాని మరణధర్మకంబని యూహించి యాదేహము చెడిపోకమునుపే పురుషుఁడు ప్రమాదంపడక మోక్షార్థము ప్రయత్నముచేయవలయును దయలేక యమునివలె నొకఁడు తానుగూడుకట్టుకొనియుండు వృక్షమును ఛేదించుచుండఁగానందుండు పక్షి భయములేక నివసింపఁదగిన వేఱొకవృక్షమునకుం బోవురీతిని, ప్రమత్తుఁడు కానివాఁడు రేయింబవళ్లు తనయాయుస్సు తగ్గుచుండుట నూహించి భయమునఁ దనువు కంపింపఁగా సర్వసంగములను వదలి యాశలమాని పరతత్త్వమిట్టిదిగదా యని పెద్దలవలనఁ దెలిసికొని శాంతినొందు.

ఉద్ధవా! * నేను సంసారభూరిపారాశిని దాటించు నావవంటి మానవునిశరీరము ననుకూలవాయువునై నడిపించుచుండఁగా నతిదుర్లభమగుదానిని దైవవశమున నెన్నియో సత్కార్యముల మూలమునఁ బొందియు నాసంసారసాగరమును దాఁటనివాఁడే యాత్మఘాతుకుఁ డనంబడును. కర్మములయందు నిర్వేదంబు నొంది తత్ఫలములయందును విరక్తినెపుడు కాంచునో యాత్మ

* నృదేహమాద్యం సులభం సుదుర్లభం ప్లవం సుకల్పం గురుకర్ణధారం, మయానుకూలేన నభస్వతేరితం పుమాన్ భవాబ్ధిం న తరేత్స ఆత్మహా. ౧౭. అని మూలము.

ణమునందే యింద్రియముల జయించి ఆత్మవిషయకవృత్తివితతి నచలంబుగా మనంబును యోగిధరింపవలయును. పరిభ్రమించు చున్న మనస్సు ధరింపఁబడియు స్వేచ్ఛగాఁ ద్వరగాఁ బరుగిడుచు స్థిరతగాంచకుండునేని యలసుఁడుగాక దాని ననుసరించుచుఁ జక్కనియోగమార్గముచేత నాత్మవశముచేసికొనఁదగుంగాని మనోగతిని నిలుపఁ బూన నేల యని యుపేక్షింపరాదు.

ప్రాణేంద్రియములను జయించి సాత్త్వికబుద్ధిం గైకొని నిర్మలుఁడై మనస్సును స్వాధీనముననుండ నభ్యసింపవలయును. ఆత్మవశముకాని గుఱ్ఱమును మెల్ల మెల్లగాఁదనయిష్టానుసారము పోవునట్లు చేసికొనునేర్పరివలె సాధకుఁ డనువృత్తిమార్గమున మనోనిగ్రహము చేసికొనుటయే యుత్కృష్టయోగమని యెఱుంగుము. ఎల్లభావములకు ననులోమక్రమమున నుత్పత్తియుఁ బ్రతిలోమక్రమమున నాశముగలుగునని తత్త్వవివేకమున నిశ్చయించిన మనస్సు నిర్మలంబగును. విషయములయందు నిర్విణ్ణుఁడై విరక్తుఁడై సద్గురువు నుపదేశముచేత మార్గము నెఱింగినవాఁడు నగు పూరుషుని మనస్సు చక్కఁగా నాలోచించుటంజేసి దేహాదులయందుఁ గలయభిమానమును వదలును, వేఱొకమార్గమున నాకార్యము ఫలింపదు. యమనియమాదియోగమార్గములమూలమునను, పదార్థద్వయశోధనవిద్యవలనను, నాయర్చనోపాసనాదులవలనను, బరమాత్మస్మృతి కలుగునుగాని వేఱొకమార్గమునఁ గలుగదు. యోగి ప్రమాదవశమున నింద్యమగుకర్మము నొకప్పుడుచేసినను, అతఁడభ్యసించుయోగమే యానింద్యకర్మమును గాల్చివైచును. అతఁడు వానికి జంకి కృచ్ఛ్రచాంద్రాయణాదులు చేయం బని

లేదు. పూరుషులకుఁ దమతమయధికారము మీఁద నిష్ఠ గుణము. అది లేకుండుటయే దోషము ఇయ్యదియే గుణదోషవినిశ్చయము. యెఱుంగుము. విషయములయందుఁ బ్రవర్తించుటస్వభావము గనే యపవిత్రము. కాబట్టికర్మాచరణము ప్రధానము కాదు. కర్మములెల్ల నొకపర్యాయమే వదలవలయునని విధించినచో నెల్లరకది సుకరము గాదు. కావున వేదములు చక్క నూహించి యీకర్మము చేయఁదగినది. ఈకర్మము నిషిద్ధము అని బోధించుచుఁ గర్మములనెల్ల నాచరింపవలయు నన్నయాశను బోవనీయక కర్మములసంగ్రహమునే విధించుచున్నవి. అట్లు కావునఁ గ్రమముగాఁ గర్మములనువదలుటయే వేదములయభిప్రాయము.

ఉద్ధవా! నాకథలయందు శ్రద్ధ మిక్కుటముగాఁ గలిగి కర్మములవిషయమున నాసక్తిగలవాఁడు కాక కర్మములన్నియు దుఃఖాత్మకములే యని తలపోసి తెలిసికొనియుఁ గూడ వానిఫలములను వదలనేరక మిణుకరించువాఁడు నిరంతరము విషయములు దుఃఖమును భావికాలమునఁ గల్గించునవని యెఱింగి వానిని దూఱుచునైన వానిననుష్ఠించుచు భక్తిశ్రద్ధలుగలిగి దృఢనిశ్చయమున భగవంతుఁడనగు నన్నే యారాధింపవలయును. మున్ను నేఁజెప్పినభక్తియోగము ప్రకారము సంతతము నన్నే సేవించుసాధకునకు హృదయగతుండ నగుదు. వానిపాపములెల్ల నశించును. సర్వాత్మకుఁడ నగు నన్ను దర్శించినయెడల మనోగతాహంకారము నశించును. వానికింగల సర్వసందేహములు రూపుమాయు. వానికర్మములెల్లఁ బ్రక్షీణతంగాంచు సత్కర్మతపోజ్ఞానవైరాగ్యయోగదానధర్మములమూలమునను మఱియుంగల శ్రేయోదాయకములగు మార్గములమూలము

నను మానవుఁడు పొందులాభమునెల్ల నాభక్తుఁడు భక్తి యోగమునఁ గష్ట మించుకంతయు లేక పొందఁగలఁడు. అంతియగాక స్వర్గమునే నపవర్గమునేని మోక్షమునేని పొందవలయునని కోరునేని నాదయవలన వానిం బొందును. సాధువులై ధీరులై యేకాంతభక్తులు నగువారలకు నాత్యంతికంబగు కైవల్యమును వారు కోరకయున్నను నేనేయొసంగెద నన్నను వారు దానింగోరరు. నిరపేక్షత్వమే యుత్తమపురుషార్థమునకు సాధకమని సాదువులు భాషింతురు. అట్టులగుటఁ బ్రార్థనముకాని దానికిం గారణమగు నపేక్షయు లేనివారికే మద్భక్తి చక్కఁగాఁ గుదురును. సర్వభూతసమచిత్తులై సాధువులై బుద్ధ్యతీతుఁడనగు నన్నుఁ జెందిన యేకాంతభక్తులకు విహితప్రతిషిద్ధకర్మములవలనఁ గలుగుపుణ్యాపాపము లంటవు. ఉద్ధవా! నే నీప్రకారముగా బోధించినమార్గముల నవలంబించి యాచరించువారు కాలమాయావిరహితమై పరబ్రహ్మాత్మకంబగు నాదివ్యపదమును బొందుదురు. అని తెలిపి శ్రీకృష్ణుఁడు మరల నిట్లు బోధించెను.

దేశకాలాదులవగు గుణదోషములు.

* ఉద్ధవా! నాచే నింతకుమున్ను నిరూపితములగు భక్తిజ్ఞానకర్మమార్గములను మూఁడింటిని వదలి కేవల మస్థిరములగుప్రాణములచే నీచములగు భోగములను సేవించువారు సంసారమునందే పడియుందురు విశేషించి యందే తిరుగుచుందురు. అందఱకును దమతమవర్ణాశ్రమముల కనురూపమగు నధికార మనఁబడు నాయాయిధర్మమునందు నిష్ఠగలిగియుండుట

* ఇది యిరువదొకఁడవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

గుణమనియు, అది లేకుండుట దోషమనియుఁ జెప్పఁబడినది. ఇదియే గుణదోషనిశ్చయము. పదార్థము లేక రూపము లే దైనను ఈవస్తువు యోగ్యమైనదియా? కాదా? యనుసందేహ మూలమున దానిస్వాభావిక ప్రవృత్తి నెఱుంగుటకు నాదేశ కాలాదివస్తువు లన్నింటియందును దానియోగ్యతా యోగ్య తలు వివరింపఁబడుచున్నవి ధర్మార్థము శుద్ధి యశుద్ధియు, వ్యవ హారార్థము గుణదోషములు, శరీరమాత్రసాగించునిమిత్తము శుభాశుభములు, ననునీయాచారమును ధర్మాధారరూపమగు దానిని గర్మజడులగు వారలకు నేనే మన్వాదిరూపములందాల్చి బోధించితిని. జీవునితోఁగూడినపంచభూతములు బ్రహ్మాదిస్థావ రాంతభూతములకు శరీరారంభకములగును. భూతముల కెల్లఁ బురుషార్థములు సిద్ధించుకొఱకు సర్వశరీరములు పాంచభౌతిక త్వాదిధర్మములయందుఁ దుల్యములై యుండినను సమానములు కాని నామరూపములు వేదములయందే కల్పింపఁబడినవి. కర్మ సంగ్రహార్థమే దేశకాలభావఫలనిమిత్తాధికారులకును గుణదోష ములు రెండును విధింపఁబడినవి.

దేశములలోపలఁ గృష్ణమృగము సంచరింపనిది, బ్రాహ్మణ భక్తి శూన్యమైనది యశుచియగును. అందుఁగూడ మ్లేచ్ఛ బహుళం బయ్యెనేని మఱింత యపరిశుద్ధమగును. ఊషరదేశ మశుద్ధమే ద్రవ్యసంపత్తిలేక గాని రాష్ట్రవిప్లవాదులఁగాని కర్మానర్హమగునది యశుద్ధము. ద్రవ్యాంతరసంసర్గమువలనను, బ్రాహ్మణాదివచనమునను, సంస్కారమునను గాలమహాత్మ్యాల్ప త్వములను ద్రవ్యమునకు శుద్ధియు నపరిశుద్ధియుఁ గలుగు. మఱియు శక్తిచేత నశక్తిచేత బుద్ధిచేతసమృద్ధిచేతద్రవ్యమునకు

శుద్ధ్యశుద్ధులు గలుగును. ద్రవ్యాశుద్ధియు దేశమునవస్థననుస రించిపాపమునుగల్గించును. ధాన్యములకు,దారువులకు, నెమ్మిక లకుఁ, దంతువులకు, రసలోహచర్మములకును బార్థివంబులకును మఱొకద్రవ్యముతో సమ్మేళనామేళనముల శుద్ధియగును. అమేధ్యలిప్తమగుద్రవ్య మావాసన యడంగునంతదనుక తోమ నాదులచే శోధించిన శుద్ధమగును. స్నానదానతపోవస్థావీర్య సంస్కారకర్మములచేత నాస్మరణముచేత నాత్మ పరిశుద్ధమగును. పరిశుద్ధునకే కర్మాచరణమున నధికారము కలదు. గురుముఖము నుండి విజ్ఞానము కలుగనదియే మంత్రమునకు శుద్ధి. ఫలముల నాకర్పించుటయే కర్మములకు శుద్ధి. దేశకాలములకు ద్రవ్య మంత్రములకుఁ గర్మమునకుఁ గర్తకు శుద్ధిగలిగిన ధర్మంబగు. అట్టిశుద్ధితప్పిన నధర్మంబగు. ఒక్కచోట గుణముకూడ దోష ముగామాఱును. శాస్త్రవిధానబలముచేత నొకప్పుడు దోషము గుణముగా మాఱును. గుణదోషము లిట్టివని నిశ్చయించు శాస్త్రమువిషయము మొదలగువానిభేదముచేత గుణదోషము లను మార్చుచుండును. నిందింపందగి యేకరూపమగు మద్య పానము లోనగుకర్మము జాతిభ్రష్టులకును గర్మభ్రష్టులకును బాతకము కాదనవచ్చును. విషయసంగతి సన్న్యాసికి నింద్య మైయైనను గృహస్థునకు నింద్యము కాదు. పైనెక్కియున్న వాఁడు క్రిందఁబడునుగాని పండుకొనియున్నవాఁడు పడుట యెట్లు? మానవుఁ డేయేవిషయమునందు నివృత్తిమార్గము నవలంబించునో యాయావిషయమునుండి విముక్తుండగును. ఇయ్యది శోకమోహాభయములఁ బోఁగొట్టుచు మానవులకు మేలు గలిగించుధర్మ మనంబడును. విషయములు మిగుల

మంచి వనుభావ మెప్పుడు కలుగునో యప్పుడు వానితో మనుజులకు సంగము కలుగును సంగమునఁ గామముకలుగు. దానఁ గలహము కలుగు. ఆకలహమునఁ గ్రోధము పొడచూపు. దానిచే మోహము వెలయు. అద్దానిచే నిది కార్యము, ఇది యకార్యము ననుపరిజ్ఞానము చెడును. అట్టి విస్మృతుఁడు మూర్ఛితునితో, మృతునితో సమానుఁడై శూన్యప్రాయుండే యగును. విషయములయందుఁ గలుగుచున్న చేతఁదన్నునితరుల నెఱుంగక వృత్తిజీవికచే బ్రదుకుచుఁ దోలుసంచివలెఁ బ్రాణవాయువును భరించువాఁడు స్వార్థభ్రష్టుఁడగును మోక్షము పరమపురుషార్థమని నిర్దేశించుటచేతనే స్వర్గాదిఫలములు కర్మమూలములని తెలుపఁబడినవి. ఔషధమునందు నిచ్ఛగలుగుటకై చక్కెర లోనగువస్తువులంబోలె మోక్షమునం దిచ్ఛ గలుగఁ గర్మఫలములు చెప్పఁబడినవని యెఱుంగునది.

జన్మమాత్రముననే యాత్మకనర్థమును గల్పించు కామములయందుఁ బ్రాణములందును స్వజనులయందును సంసక్తులగుచు స్వార్థమేదియో యని తెలిసికొనఁజాలక సంసారకూపమునందే పడి యదియే పురుషార్థమనుకొనుచుఁ దిరుగుచుండునవివేకులను మరల నందే ప్రవేశింపుఁడని వేదములు బోధించునా? ఇది వేదతాత్పర్యమని యెఱుంగక కొందఱు కొలఁదికాలము ఫలమును గల్పించుచు మనోహరముగానున్న ఫలశ్రుతిని పరమఫలశ్రుతినిగా సమన్వయింతురు. పుష్పములు మాత్రము కలిగి ఫలముల నీయనిచెట్టువలె నాసమన్వయముండునని యెఱుంగందగు వేదవేత్తలట్లు పలుకరు. కాముకులై కృపణులై కావుననే వేరాశగలిగి యుండువారలవాంతరఫలమే పరమఫలమని

భావించి యగ్నిసాధ్యములగు కర్మములయందుఁ గలయభినివేశముచేత వివేకరహితులై ధూమమార్గగతియే పరమార్థగతి యని యూహించి యాత్మతత్త్వం బించుకే నెఱుంగరు. ఉద్ధవా! సఖా! చీఁకటి కన్నుల నాచ్ఛాదింపఁ జెంతనున్న ద్రవ్యమును గానని తెఱంగునఁ గర్మమే యాయుధమని యొంచిన ప్రాణతృప్తి చేయఁగోరువారు జగత్తునకుఁ గారణమును జగదాత్మకుఁడనగు నేను హృదయమున నివసించినను దెలిసికొనఁ జాలరు. * దురవగాహమగుట స్పష్టముగా నుండని నామతము నెఱుంగక విషయలంపటులై వ్యర్థముగాఁ బశువులహింసించు వారు పరలోకమునం దాపశువులచేతనే హింసింపఁబడుదురు. హింసపై ననురాగము కల్గినయెడల యజ్ఞకర్మమునందప్పు వేఱొకప్పు డది చేయందగదని యభ్యనుజ్ఞామాత్రమే వేద బోధితంబని తెలిసికొనినయెడలఁ గర్మాసక్తియే కలుగదు. హింసయే వేడుకగాఁ గలమూఢులు తమసుఖార్థము పశువులను హింసించి దేవయజ్ఞములను బితృభూతాధీశ్వరుల నారాధింతురు. అసత్యము స్వప్నోపమము శ్రుతుల కింపు నగుపరలోకము నైహికభోగములకుం గోరువారు నావవర్తకుఁ డొకఁడు పేరాశంగొని సముద్రమును దాఁటఁగోరి నావ పగిలిపోవఁగాఁ బూర్వసమార్జితద్రవ్యముతోడ నాధనమును బోఁగొట్టుకొన్న యట్లు పూర్వపుణ్యములం బోఁగొట్టుకొనుదురు.

---

*తే మే మతమవిజ్ఞాయ పరోక్షం విషయాత్మకాః, వృథా పశూన్ విహింసంతి హింసంతే ప్రేత్య తైస్తుతే. ౨౯. హింసాయాం యది రాగస్స్యా ద్యజ్ఞఏవ న చోదనా, ఇతి వేదధ్వనిం శ్రుత్వాన ప్రబుధ్యంతి కర్మసు. ౩౦. హింసావిహారా హ్యాలబ్ధైః పశుభిస్స్వసుఖేచ్ఛయా, యజంతే దేవతా యజ్ఞైః పితృభూతపతీన్ ఖలాః. ౩౧. అని మూలము.

రజస్సత్త్వతమోనిష్ఠులై వానినే సేవించువారు దేవేంద్రాదుల నారాధింతురు. కాని యభేదదృష్టిచేత నన్ను నారాధింపరు. యజ్ఞములమూలమున నింద్రాదుల నారాధించి తత్ఫలముగా స్వర్గమున సుఖమనుభవించి దానిచివరన పవిత్రవంశమున జన్మించి మహాసౌధాదులయందు సుఖింతుమని వారి భావనము. వేదతాత్పర్య మెఱుంగఁజాలక చంచలచిత్తులై దురహంకారులగువారలను నావార్త యించుకే రుచింపదు. కర్మను, బ్రహ్మము, దేవతలను గుఱించినవిషయములు గలవేదములు బ్రహ్మాత్మప్రతిపాదనపరములే యగును. మంత్రములింద్రియాతీతపరమాత్మబోధకములు. పరోక్షమే నాకుఁ బ్రియమ్మగును. పరిశుద్ధాంతఃకరణులకే యయ్యది తెలియంబడుంగాని యనధికారుల కది యించుకయుఁ దెలియ శక్యము గాకయుండును. శబ్దబ్రహ్మము దుర్బోధము. అందుంగూడఁ బ్రాణమయము పరాఖ్యము, మనోమయము పశ్యంత్యాఖ్యము, ఇంద్రియమయము మధ్యమాఖ్యము. మఱియు నది యనంతపారము. సముద్రము తెఱంగున గంభీరము సూక్ష్మరూపుఁడను, అపరిచ్ఛిన్నుఁడను, నిర్వికారుఁడను, అనంతశక్తియుక్తుఁడనఁబడు నేను సర్వభూతాంతర్యామినై యధిష్ఠింపఁదామరతూఁడులయందు దారములవలెభూతములయందు నాదరూపముచేత మతిమంతులకు గోచరించును. సాలెపురుఁగుతనహృదయమునఁగలతంతువులను ముఖముమార్గమున వెలికిఁ ద్రోయునట్లు ప్రాణోపాధియగు హిరణ్యగర్భరూపుఁడు వేదమూర్తి, యమృతమూర్తియు నగు పరమేశ్వరుఁడు నాదోపాదానవంతుఁడై హృదయాకాశము

నుండి వర్ణములను గల్పింప సంకల్పించుమనస్సు నిమిత్తము కాఁగా హృదయగతంబై సూక్ష్మమునగు నోంకారమునుండి యురస్సు కంఠము లోనగుస్థానములసంగతిచేత వ్యక్తములగు స్పర్శములనియు, స్వరములనియు, నూష్మములనియు, నంతస్థములనియుఁ జెప్పంబడు (కకారాదివర్గములను, అచ్చులను, శషసహలను, యరలవలను,)చు వైదికలౌకికభాషావిస్తృతిం గాంచి యొకదానికంటెనొక్కటి యెక్కువగానాలుగక్షరముల వంతు మిక్కిలిగానుండు ఛందస్సులచేతఁ బరిగణింప శక్యము గాక యనేకమార్గములుగల వైఖరి యనఁబరఁగు వాక్కును బుట్టించి తానే దాని నుపసంహరించును. ఆఛందస్సు గాయత్రి ఉష్ణిక్కు, అనుష్టుప్పు, బృహతి, పంక్తి, త్రిష్టుప్పు, జగతి, అత్యష్టి, యతిజగతి, విరాట్టు లోనగు పేరులు గలదగును.

ఆవైఖరీ వాగ్రూపమగువేదము కర్మకాండమున నెద్దాని విధించు దేవతాకాండమున మంత్రవాక్యములమూలమున నేదానిబోధించు, జ్ఞానకాండమునందు దేని ననువదించినిషేధార్థమును వికల్పించు నను నీవేదవాక్కులతాత్పర్యము, నుద్ధవా! నేనుదప్ప నింకొక్కఁడెవ్వఁడు నెఱుంగఁడు. కర్మకాండమునందు వేదము యజ్ఞరూపమున నన్నే విధించును. దేవతాకాండమున నాయాయిదేవతారూపమున నన్నే దెలుపును. జ్ఞానకాండమునందు మొదట నాకాశాదిప్రపంచమును వికల్పించి పిదప దాని యపవాదముచేయుచుఁ దుదకు నన్నే బోధించును. సర్వంబు నేనే యని నమ్ముము. అన్య మేదియుఁ గానరాదు. పరమార్థరూపుఁడను నేనని తలంచి నన్నే యాశ్రయించి భేదము మాయామాత్రమని దాని మానుచుఁ దుదకు సుప్రసన్న

మగును. ఇదియే సర్వవేదరహస్యమని తెలిసికొనుము. అని బోధింప నుద్ధవుం డిట్లు ప్రశ్నించెను.

—తత్త్వసంఖ్యాభేదస్వరూపము.—

* బ్రహ్మాండనాయకా! మహాప్రభూ! ఋషులు తత్త్వము లెన్ని యని లెక్కించిరి? నీవు తొమ్మిది, పదునొకండు, అయిదు, మూడు (ఇరువదియెనిమిది యని) అని చెప్పితివి, కొందఱు మునులు తత్త్వము లిరువదా ఱందురు. మఱికొంద ఱిరువదియై దందురు. ఇంకను కొంద ఱేడందురు. మఱియుఁ గొందఱు తొమ్మిదందురు ఒక్కకొంద ఱాఱే యుందురు మఱి యొక్క కొందఱు నాలు గందురు. పదునొకం డనియుఁ బదునే డనియుఁ బదునాఱనియుఁ బదుమూఁ డనియు, నిట్లు కొందఱు కొందఱు పలుకుదురు. మహానుభావు లగుఋషులు తత్త్వముల నిట్లు భేదములుగా గణించుట యేప్రయోజనము నుద్దేశించియో తెలియదు ఆవిషయము నీవే నాకుఁ దెలుపుము. అని ప్రశ్నింపఁగా విని శ్రీకృష్ణమూర్తి యిట్లు బదులు చెప్పెను.

† బ్రహ్మజ్ఞానసంపన్నులు చెప్పినహేతువులన్నియు యుక్తి కనుకూలములే యగును. మదీయ యగుమాయను గ్రహించి భాషించుచున్నట్టిఋషులకు దుర్ఘట మేదియుండును? నీవు ప్రశ్నించి నట్లు సంఖ్యావ్యత్యయము విరోధము గాదు. వానియన్నింటికి సమాధానము వివరింతును. చక్కఁగా నాలకింపుము. ఆవిధ మెట్టిదో తెలిసినపిదప నీ కీసంశయమే కలుగదు. పెక్కుభేద

* ఇది యిరువదిరెండవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

†యుక్తం చ సంతి సర్వత్ర భాషంతే బ్రాహ్మణా యథా, మాయాం మదీయా ముద్గృహ్య వదతాం కిన్ను దుర్ఘటం. ౫. అని మూలము.

ములుగల యీవివాదమునకు నంతఃకరణవృత్తివిశేషరూపమునఁ బరిణమించి యతిక్రమింప రాకయుండు మదీయసత్త్వాదిశక్తులే హేతువని తెలిసికొనుము. వాని పరస్పరసంయోగవిశేషంబున వివాదముల కాస్పదంబగు నీభేదము గలిగినది. ఆభేదము వివాదము ఈ రెండును శమదమంబు లుదయింపఁగా నుపశమించును. మరలఁ బోధసూపవు. ఈతత్త్వములు కార్యములని కారణములనియుండును కార్యతత్త్వములకుఁ గారణతత్త్వమునందు సూక్ష్మరూపమునఁ బ్రవేశంబుగలుగు మృత్తునందు ఘటమువలె నని యెఱుంగుము. కార్యతత్త్వమునందుఁ గారణతత్త్వములనుగతత్వమునఁ బ్రవేశించును. ఘటమునందు మృత్తికవలెనని యెఱుంగుము. ఇట్లు కార్యకారణతత్త్వములనుఁ బరస్పరానుప్రవేశము వక్తృవివక్షాధీనముగ బహుభేదములుగఁ గల్పించుటచేత నాతత్త్వములసంఖ్యలందు భేదత్వము సిద్ధించెను. ఇట్లు ఒకతత్త్వమునందు మఱొకతత్త్వము ప్రవేశించునట్లు కల్పింపనదియుక్తమే యనవలయును. కాఁబట్టి వాదివివక్షాధీనముగా నీతత్త్వముల కన్నింటికిఁ గార్యకారణత్వము న్యూనాధికసంఖ్యానము యుక్తికి ననుకూలముగ నుండెడు. అదెట్లు? అందువేని వినుము.

* జీవుఁ డనాద్యవిద్యాయుక్తుఁడు. అట్టి జీవునకుఁ దనం

---

* అనాద్యవిద్యాయుక్తస్య పురుషస్యాత్మవేదనం, స్వతో న సంభవే దన్య స్సర్వజ్ఞో జ్ఞానదో భవేత్. ౧౧. పురుషేశ్వరయోరత్ర నవైలక్షణ్య మస్తివై, తదన్యకల్పనాపార్థా జ్ఞానం చ ప్రకృతేర్గుణః. ౧౨. ప్రకృతిర్గుణసామ్యం వై ప్రకృతే ర్నాత్మనో గుణాః, సత్త్వం రజస్తమ ఇతి స్థిత్యుత్పత్త్యంతహేతవః. ౧౩. అని మూలము.

తనే యాత్మజ్ఞానము కలుగదు కాఁబట్టి సర్వజ్ఞుఁడగు పరమేశ్వరుఁడు వేఱు జీవుఁడు వేఱు. అను భేదము కల్పింపఁబడిన యెడల నిరువదాఱుతత్త్వములు గలవనుపక్షము చెల్లును. జీవేశ్వరు లిరువురును చిద్రూపులు కావున విలక్షణులు కారు. కావున వారిరువురకు భేదము గలదని కల్పించుటపార్థమని కల్పించుపక్షమున నిరువదైదుతత్త్వములు అన్నపక్షము నిలుచును. సత్త్వగుణము జ్ఞానము గావున నది ప్రకృత్యంతర్భాతము కాఁబట్టి దానిని ప్రత్యేకతత్త్వముగా గణింపఁదగదు. ప్రకృతి యనఁగా గుణసామ్యముకదా. స్థితికి నుత్పత్తికి లయమునకుఁ గారణములగు సత్త్వరజస్తమోగుణములు ప్రకృతిధర్మములే యగుంగాని యకర్తయగు నాత్మధర్మములు కావు. సత్త్వమయమగుజ్ఞానము, రజోమయంబగుకర్మము, తమోమయంబగు నజ్ఞానము నను నీమూఁడును ప్రకృతియం దంతర్భూతంబు లగును. గుణసంక్షోభమునకుఁ గారణము కాలము గావున నది యీశ్వరాంతర్భూతమగును. స్వభావము సర్వశక్తులుగల మహత్తత్త్వమునం దంతర్భూతమగును. అని యిట్లు కల్పింపందగును. ఇట్లు తత్త్వంబులు కొన్ని యితరతత్త్వములయందు నంతర్భూతంబులని తలంచి గణించినచోఁ దత్త్వసంఖ్య యల్పంబగుటయు, ప్రత్యేకముగా లెక్కించిన దత్త్వసంఖ్య యధికమగుటయు సమంచితమగు.

పురుషుఁడు, ప్రకృతి, మహత్తత్త్వము, అహంకారము, పంచభూతములు నను తొమ్మిదితత్త్వములని చెప్పంబడియెను. శ్రోత్రము, చర్మము, దృష్టి, నాసిక, నాలుక యనుజ్ఞానేంద్రియము లైదును, వాక్కు, హస్తములు, పాయు, పాదోపస్థలను

కర్మేంద్రియములైదును, జ్ఞానకర్మేంద్రియాత్మకమగు మనస్సు నివి పదునొకండుతత్త్వములగును. శబ్దస్పర్శరూపరసగంధము లైదును, సత్త్వరజస్తమోగుణములు మూఁడనియు నేఁ బరి గణనము చేసితిని. జ్ఞానేంద్రియములవిషయములగు శబ్దాదుల వలెఁ గర్మేంద్రియవిషయము లగుగమనవచనాదులు కర్మేం ద్రియములకు ఫలంబులై వాని యంతర్భూతము లగునుగాని వేఱుతత్త్వములుగా గణింపఁబడరాదు. కార్యవికారములు పదునాఱు, మహదాదులగుకారణము లేడును, దనకు రూప ములై యుండ సృష్ట్యాదియందుఁ బ్రకృతిగుణములచే సృష్టి మొదలగు నవస్థలం గాంచుచున్నది. పురుషుఁడు పరిణామ విహీనుఁడై నిమిత్తభూతుఁడై చూచుచుండును కాఁబట్టి పరిణామవిహీనుఁ డగుపురుషుఁ డన్యుఁడు. మహదాదులు పురుషునివీక్షణముచేత నొక్కదానితో నొకటికలిసి వికారము నొందుచుఁ బ్రకృతిశక్తిచేత నండమును బుట్టించును.

పంచభూతములు జీవుఁడు ద్రష్టకు దృశ్యమునకు నాధా రభూతుఁ డగుపరమాత్మయునని లెక్కించుపక్షమునఁ దత్త్వము లేడు అనుపక్షంబు వెలయును ఆసప్తతత్త్వములనుండియే దేహేంద్రియములు ప్రాణము గలుగుచున్నవి. అవి కార్యము లనంబడును. ఒక్కతత్త్వముకూడ నింకొకతత్త్వమును వదలి యుండుట కానరాదు. కాఁబట్టి మహాభూతము లైదు. ఆత్మ యొక్కఁడు. అని కల్పించినపక్షమునఁ దత్త్వము లాఱు అను పక్షము నిలుచును. ఆపక్షమునందు జీవాత్మపరమాత్మలకు భేదము లేదు. ఆత్మ ఆత్మసంభూతములగు నాతత్త్వములచే నీజగమును బుట్టించి యందుఁ దాను బ్రవేశించును. తేజస్సు,

జలము, అన్నము (భూమి) అను భూతములు మూఁడును, ఆత్మ యొక్కఁడును అని కల్పించినయెడల నాలుగే తత్త్వము లగును అన్నపక్షము ప్రసక్తించును. ఈపక్షమునందు వాయువును, ఆకాశమును దక్కిన మూఁడుభూతములలో నంతర్భావము కల్పితము. ఆతత్త్వముల నాల్గింటినుండి యీప్రపంచము కల్గినది. ఇంద్రియములు పదియు మనస్సొకటియునగు నాత్మయు నని కల్పించినయెడలఁ బదునొకండుతత్త్వము లగు నన్నపక్షము నొకటి గను. భూతములు ఐదు. తన్మాత్రలు ఐదు. ఇంద్రియములు ఐదు మనస్సు, ఆత్మయు నని కల్పించినయెడల పదునేడుతత్త్వము లన్నపక్షము కూడ నున్నది. ఈపక్షమునందుఁ గర్మేంద్రియముల కైదింటికి జ్ఞానేంద్రియము లైదింటియందు నంతర్భావము గలదు. మనస్సునకు నాత్మయం దంతర్భావము కలుగునట్లు కల్పించినయెడల సప్తదశతత్త్వపక్షము షోడశతత్త్వపక్షమగును. తన్మాత్రలంగూడిన భూతము లైదు. ఇంద్రియము లైదు. మనస్సు, జీవుఁడు, పరమాత్మయు నని కల్పించినచోఁ దత్త్వములు పదమూఁడగు నన్నపక్షము తేలుచున్నది.

ఈరీతిగా మహాత్ములు పలువిధములఁ దత్త్వసంఖ్య లెక్కించిరి. యుక్తియుక్తము లగుటచేత నవియన్నియు న్యాయనిబద్ధములే యగును. కావున విద్వాంసుల కేయయు నశోభనము కాదు. అని పలుక నుద్ధవుం డిట్లు ప్రశ్నించెను. మహాత్మా! ప్రకృతిపురుషుల కిరువురకు జడాజడస్వభావములచే వైలక్షణ్యమున్నను, వారి కవినాభావసంబంధము (ఒకరినివదలి యింకొకరుండకుండుట) గలుగుటంజేసి భేదము కానరాకుండును. ప్రకృతియం దాత్మయు నాత్మయందుఁ బ్రకృ

తియుఁ గనంబడెడు. ఈవిషయమున నాకేదో సంశయము పర్వ
తాకృతిం దోఁచుచున్నది. పుండరీకాక్షా! నీవు సర్వజ్ఞుఁడవు.
నీతిశాస్త్రవేత్తలలో నిపుణుఁడవు. కావున నీనిపుణవాక్కులచే
నా యీసంశయమును దొలఁగింపుము. నీయనుగ్రహము గలి
గినజీవులకు జ్ఞానము గలుగును. నీమాయవలన జ్ఞానము భ్రంశ
మగును. నీమాయాగతిని నీవే యెఱుంగఁగలవు కానియితరు
లెఱుంగఁజాలరు. దయచే భగవంతా! నా యీసంశయము
లను దొలఁగింపుమా యని ప్రార్థించెను ఆప్రశ్నము నాలకించి
శ్రీహరి యుద్ధవునియందుఁగల మైత్రిపెంపున నిట్లు బదులు
చెప్పెను.

ప్రకృతిపురుషవివేకము.

ఉద్ధవా! ప్రకృతియుఁ బురుషుఁడు ననుభేదము నిత్య
సిద్ధము. అధిభూతములోనుగా సృజింపఁబడిన యివియన్నియు
స్థూలమార్గమున నానా వికారములుగలవగు. గుణక్షోభమునఁ
జేయఁబడినవని యెఱుంగుము. గుణమయంబగు నామాయ,
గుణయోగముచేత నానాప్రకారముల భేదమును, భేదబుద్ధు
లను బొందుచున్నది. నానావికారములు గలిగియున్నను స్థూల
మార్గముచేత నాధ్యాత్మాధిదైవతాధిభూతములనఁగాఁ ద్రివిధ
ములుగ నగును. ఆధ్యాత్మమగు దృక్కు అధిభూతమగు
రూపము నేత్రగోళకములఁ బ్రవేశించి యధిదైవంబగు సూర్య
బింబమును బరస్పరాపేక్షప్రకాశముచే సిద్ధించును ఆకాశ
ముననున్న మండలాత్మకుఁ డగుసూర్యుఁడో స్వతస్సిద్ధుం
డగు ఈయధ్యాత్మాదులకుఁ గారణమై యేకరూపుఁడై వీనికి
వ్యతిరిక్తుఁడై యున్నయాత్మ స్వతస్సిద్ధమగుప్రకాశముచేతఁ

ప్రకాశించుచుండును. ఈరీతిగానే యితరేంద్రియాదివిషయంబు ననుసమన్వయింపందగు. అదియెట్లో వివరింపుమందువేని వినుము. *త్వక్స్పర్శవాయువులు, శ్రవణశబ్దదిక్కులు, జిహ్వారసవరుణులు, నాసాగంధాశ్వినులు, చిత్తచేతయితవ్యవాసుదేవులు, మనోమంతవ్యచంద్రులు, బుద్ధిబోద్ధవ్యబ్రహ్మలు, అహంకారాహంకర్తవ్యరుద్రులు, అని యధ్యాత్మాదుల కన్యోన్యసిద్ధి యూహింపందగును. కాలమునఁ బ్రధానమూలకమగు మహత్తత్త్వమునంగల్గి గుణక్షోభమును గావించురహంకారము వైకారికతామసరాజసభేదముచే ముత్తెఱంగులై మోహమయమగుభేదమునకుఁ గారణంబగును. ఉన్నది. లేదు, అనుభేదవిషయమగు వివాదముకూడ నాయజ్ఞాన విలసితము. అది యపార్థమయ్యును స్వరూపభూతుఁడను నన్నెఱుంగఁ జాలని బహిర్ముఖులకు నివర్తింపదు. అనిన విని యుద్ధవుఁ డిట్లు లడిగెను. జలజాక్షా! యిట్టి బహిర్ముఖులు తమతమ కర్మములచేత నెట్లు నానాజన్మములంబొంది నశింతురు? ఆవిధ మెఱింగింపుము. ఆత్మజ్ఞానశూన్యుల కీయర్థము దురవగాహంబు. సామాన్యముగా మానవులు మాయామోహితులై దీని నెఱుంగఁజాలరు అని ప్రార్థింపఁగా శ్రీకృష్ణుఁ డిట్లు బదులుపల్కెను.

ఉద్ధవా! చక్కఁగా నాలకింపుము. కర్మమయమగు మనస్సు ఇంద్రియపంచకముంగూడి లోకంబులం గ్రుమ్మరుచుండు. పరమాత్మ యవ్యయుఁడు. అట్లయ్యును సహంకారమున దాని ననుసరించును. కర్మతంత్రమగుమనము కనిన, వినిన, విష

---

* ఏవం త్వగాదిశ్రవణాదిచక్షుర్జిహ్వాదినాసాని చ చిత్తయుక్తః.

33. అని మూలము.

యములం దలపోయుచు నందుఁ బొడమి పూర్వవిషయముల యందు విలీనము కాఁగా మానవునకుఁ బూర్వాపరవిషయముల యనుసంధించుజ్ఞానము చెడును. కర్మములచే నుపస్థాపితము లగు దేహములయం దత్యంతాభిమానముచేత మనస్సు పూర్వానుసంధానవిస్మృతిం గాంచును. అదియే కారణవిశేష మునఁ దదభిమానిజీవునకు మృత్యు వగును. స్వప్నమనోరథము లెట్టివో యట్లే సర్వభావములచే దేహాత్మాభిమానమే జీవునకు జన్మంబని యెఱుంగుము. స్వప్నవాంఛలయందుఁ బూర్వస్మృతి యుడిగి యప్పుడప్పుడు కలుగునట్లు భావించురీతి నిందుంగూడఁ బూర్వవిస్మృతి కలుగును మనస్సునకు మఱొకశరీరమున నభి నివేశముచేత నాత్మయందు నాయభిమానమునం జేసి వాస్త వము కాకయున్నను నుత్తమమధ్యమాధమభేదంబు తోఁచును. ఇట్టి యాత్మ స్వప్నమునందు బహుదేహములం గల్పించి పెక్కు రూపములు గలవాఁడుగఁ దోఁచురీతిని బాహ్యవిషయముల నాభ్యంతరవిషయములను గాంచును. భూతములు ప్రతిక్షణ మున జన్మమృతులంబొందును గాని కాలమత్యంత సూక్ష్మమగు టంజేసి వానిభవనము, అభవనము. వివేకహీనున్కునకుం దోఁ పకయుండును.

అగ్నియందు ముందున్న జ్వాలలు పోయి వేఱుమంటలు కలుగుటయుఁ బ్రవాహములయందుఁ బూర్వమున్ననీరుపోయి క్రొత్తనీరు వచ్చుటయుఁ దెలియబడక యుండును. అట్లే వృక్ష ములయందుఁ గాయలు ప్రతిక్షణము పక్వమగుచుండుటయుఁ గాంచఁదరము కాదు. ఈరీతిగానే సర్వభూతములయందుఁ గాల కృతములగు బాల్యాద్యవస్థలు సూక్ష్మములుగానఁ దెలియఁ

బడక యుండును. *సాంఖ్యశాస్త్రము ననుసరించి యనాదిగానే యిది యనియు శాస్త్రప్రమాణమే యని యనియుం దోచుచుం డును. అట్టి యాస్తికులకును పుణ్యశరీరములు గల మనుష్యులయందుఁ బ్రకృతిస్వభావము విశేషాన్యు లకుం గల్గుచుండును. ఆత్మకర్మముల నిత్యములగు వాస్తవముగా జన్మము మరణము గలుగవు. మహాశక్తివంత దేహాభిమానము చేతఁ గల్పింతమువలన నుండునట్లు కే దాంపత్యసంయోగము నెడఁ బాటు నెట్లో యట్లే జీవునకు జన్మము మరణము భ్రాంతిచేఁ గల్పింపఁబడినవి. † శరీరమునకు గర్భోత్పత్తియు, గర్భము, బాల్యము, కౌమారము, యౌవనము, మధ్యవయస్సు, ముదు సలితనము, మృత్యువు నను నీయవస్థలు తొమ్మిదియుఁ గలుగు చున్నవి. అందు బాల్యస్థితి దేశవర్షములు, పదునాలుగు వయస్సుల వఱకుఁ గౌమారము, నలుబదివత్సరములవఱకు యౌవనమును, అఱువదివత్సరములవఱకు మధ్యవయస్సును, పిదప జరా, యనం తరమున మృత్యువు నని నానివిధములు, దేహము నాశ్ర యించిన మనోరథమయములగు నీయవస్థలను గుణసంయోగము చేత నొక్కండొక్కండుగ గ్రహించును. వివేకముగలవాఁడు వానిని వదలును. వీనిని గ్రహించుట నశించుట యనునవి కనఁబడ వు కాని తనకుఁగల్గుజననమును, తనపుత్త్రునిజన్మమును బట్టియుఁ

* సోఽయం దేహోదృష్టో మనుష్యత్వే ... జలం, సోఽయం పుమానితి నృణాం మృషాగీర్ధీర్మృషాధియాం. ... మృషా వ్యర్థమేవాయుర్వ్యయం తేషామపి జీవినాం భవతి. అనివార్య్య. †నిషే కగర్భజన్మాని బాల్యకౌమారయౌవనమ్, వయోమధ్యం జరామృత్యురిత్యవస్థా స్తనోర్నవ. ౯౦. అని మూలము.

దనచావునుదండ్రిమరణమునుబట్టియునను మానప్రమాణమును
దెలిసికొనవలయును. కాని తనజన్మమృతులను ఆసమయమునఁ
దాను మోహగ్రస్తుఁడై యుండుటఁ గనుఁగొనఁజాలఁడు. దేహ
మునకుంగల్గు నీయవస్థలం గాంచు సాక్షిమాత్రము తా
నుత్పత్తివినాశముల నొందఁడు. బీజమునఁ బుట్టుకయు ఫలపా
కమున వినాశము నోషధులకుం గల్గుచుండఁ జూచుపురుషుఁ
డాయోషధులకు విలక్షణుఁ డైనట్లు శరీరజన్మమరణములం
గాంచి సాక్షియగునాత్మ శరీరవిలక్షణుండే యగును. ఈరీ
తినే ప్రకృతికంటెఁ దాను వేఱని వివేకము లేనిమూర్ఖుఁడు
విషయములు సత్యములని భ్రాంతికొంది సంసారమును బొంది
సత్త్వమున దేవర్షిజన్మమును, రజోగుణమునసురమానవజన్మ
మును దమోగుణమునఁ దిర్యగ్జన్మంబును గాంచి కర్మములందుఁ
దిరుగుచుండును. ఆటపాటలం గావించువారిం జూచి వాని
ననుసరించునట్లు అనీహుఁడయ్యు, నాత్మబుద్ధిగుణములం గనుం
గొని యవశుఁడై వాని ననుకరించునని యెఱుంగవలయును.
నీరు కదలినయెడల నొడ్డుననుండు చెట్లు కదలునట్లు, కన్నులు
తిరిగినచో భూమి తిరుగునట్లును దోఁచుచుండును. అట్లే మనః
కల్పితములగుగుణములు సత్యములు గావు. మనోరథములచేఁ
గల్పింపఁబడినవిషయములును స్వప్నమునఁ గాంచినవిషయముల
వలె నాత్మునను విషయానుభవసంసారము మిథ్య యగును
విషయములనే చింతించుచుండినయెడల నొకప్రయోజనము
లేకున్నను స్వప్నమునం దనర్థాగమ మెట్లో యట్లే యాత్మను
సంసారనివృత్తి కలుగదు. అనఁగా స్వప్నము సాగుచుండఁగా.

నందుఁ బొడసూపు దేశాంతరగమన శిరోనికృంతనాదులగు నన ర్థము లెన్నియో నివర్తింపక యనుసరించుచునే యుండునని భావము. కాఁబట్టి యుద్ధవా! భేదమునఁ గల్పింపఁబడినభ్రాంతి యెల్ల నాత్మాజ్ఞానప్రతీతంబని యెఱిఁగిన యసనింద్రియములవిష యానుభవమునకుఁ బూనవలదు. దుర్వృత్తు లాక్షేపించినను, అవమానించినను, అసూయపడినను, గొట్టినను, అడ్డగించినను, వృత్తినిరోధం బొనర్చినను, ఉమిసినను, మూత్రమునవదలినను, బరిభవించినను, ఇట్టి యెన్నియో యపకృతులం గావించినను దుదకు నీపరమేశ్వరనిష్ఠకుఁ బ్రచ్యుతిం గల్గింపఁబూనినను *సకలకష్టములనొందియు శ్రేయస్సునుగోరువాఁడు వాని నన్నిం టికి నోర్చుకొని తన్నుఁదానే యుద్ధరించుకొనవలయును.

అని శ్రీకృష్ణుం డుపదేశింపఁగా నుద్ధవుఁడు వక్తలలో మేటివగునో పరమేశ్వరా! స్వభావ మన్నింటిలో బలవత్తర ముకదా. కావున దుర్జనులు చేయుపరిభవము భాగవతధర్మనిర తులగుచు నీపాదారవిందముల నాశ్రయించి కృతకృత్యులగు శాంతాత్ములకుఁదప్ప నితరులు విద్వాంసులైనను సహింపఁజాల రని నమ్మెదను. ఈవిషయము నావంటి మూఢుల కెట్లు తెలియుఁ దరమో యట్లు వివరింపుము. అని ప్రశ్నింపఁగా భగవంతుఁ డాతనిప్రశ్నరీతికి సంతోషించి శంకలు తీర్ప నెంచి యిట్లు బదులు చెప్పెను.

---

* శ్రేయస్కామః కృపణగతి ఆత్మనాత్మాన ముద్ధరేత్. అని మూలము.

భిక్షుగీత హరి యుద్ధవున కుపదేశించుట.

* ఉద్ధవా! బృహస్పతికి శిష్యుఁడవుకదా. కావుననే చక్కఁగాఁ బ్రశ్నించితివి సంశయములడంగ సమాధానమును దెల్పెద. ఆలకింపుము. దుర్మార్గులు పలుకుతులువమాటలకు నెవనిమనస్సు కలంగునో యామనస్సునకు సమాధానము గల్గఁజేయుసాధు వీలోకమున లేఁడని నమ్ముము. నీచులదురుక్తులు మర్మముల బాధించునట్లు తీవ్రబాణములుకూడ బాధింపనేరవని నమ్ముము. దుష్టులచే నవమానింపఁబడి స్వకీయకర్మవిపాకమును ధైర్యమునం దలంచుకొని యొక్కభిక్షువు చెప్పినహితము కలదు అది భిక్షుగీత యనంబడు. ఆయితిహాసము నీవిషయమున కుదాహరణంబనందగు. దాని బోధించెదను. సమాహితచిత్తమున నవధరింపుము.

అవంతి యనుదేశమునందు మిక్కిలి ద్రవ్యముగలబ్రాహ్మణుఁడు గలఁడు. ఆతఁడు కృషివాణిజ్యము లోనగువృత్తులచే జీవింపఁగోరి చేయుచు వానిచే దారపుత్త్రదేవప్రభృతులఁ బీడించుచుఁ †కదర్యుఁడై పరమలోభియై మహాకామియై కోపముగలవాఁడై జ్ఞాతుల నతిథులను వాక్కుచేనైన నాదరింపక ధర్మమే యెఱుంగనియింట నేభోగములు లేక నన్నునుంగూడ సేవింపకయుండెను. దుశ్శీలుఁడై సర్వజనబాధకుఁడై యుండు నాతని విషయమున నాగ్రహించి భార్యాపుత్త్రపుత్త్రికాభృత్యబాంధవు లెవ్వరుంగూడ వానికిం బ్రియంబుచేయకయుఁ

---

*ఇది యిరువదిమూఁడవ యధ్యాయము ననుసరించి వ్రాయఁబడినది.

† ఆత్మానం ధర్మకృత్యం చ పుత్త్రదారాంశ్చ పీడయన్, దేవతాతిథిభృత్యాంశ్చ స కదర్య ఇతి స్మృతః, అని స్మృతి.

కోరకయుండు నుండిరి. ధనార్జనము విషయోపభోగములుగా రక్షిం పఁబడుచుండెనే కాని గురువులకు నుపయోగింపఁబడినది కాద య్యెను. కావున వారి ధర్మలోకములను భ్రష్టమయ్యెను. అట్లులగుటంజేసి దేవతలు, ఋషులు, పితరులు, భూతములు, మానవులు నను పంచమహాయజ్ఞదేవతలు నాగ్రహించిరి. వారి యలుకయుం గారణము వారి యజ్ఞభాగములు చేరకపోవుటయే కదా. వా రాగ్రహించినందున వానిపుణ్యము నశింపనయ్యెను. అతఁడు బహువిధకష్టములచేతఁ గూర్చిన యాద్రవ్య మంతయు నతివేగముగా నశించెను. అందుఁ గొంతమాత్రము జ్ఞాతులచే నపహృతమయ్యెను. దొంగలు కొంత గ్రహించిరి. దైవము కాలము కొంత హరించెను. మిగిలినదంతయు మఱి కొంతటిని రాజులుం గైకొనెను. ఈవిధముగా ధనమెల్లం బోవు టయు ధర్మకామములు లేనందున జనులెల్ల నుపేక్షించు టయుఁ గారణములుగా నాతఁడు చింతాక్రాంతుఁడై కన్నులనుండి ధారలుగా బాష్పజలములు ప్రవహింప గద్గద కంఠుఁడై విలపించుచు కొంతకాలమున కాతఁడు దయనీయుం డాతనికి దైవవశమున విరక్తి పొందెను. అంత నాతఁ డిట్లు పలికెను.

* అయ్యో! నిరర్థకముగా నే నాత్మకుఁ దాపంబును

* స చాహో వనమహో కష్టం వృథాత్మా మనుతాపితః, న ధర్మాయ న కామాయ యస్యార్థాయాస ఈదృశః. ౧౪. ప్రాయేణార్థాః కదర్యాణాం న సుఖాయ కదాచన, ఇహ చాత్మోపతాపాయ మృతస్య నరకాయ చ. ౧౫. యశో యశస్వినాం శుద్ధం శ్లాఘ్యా యే గుణినాం గుణాః, లోభస్స్వల్పోపి తాన్ హంతి శ్విత్రం రూపమివేప్సితం. ౧౬. అర్థస్య సాధనే సిద్ధ ఉత్క- ర్షే రక్షణే వ్యయే, నాశోపభోగ ఆయాస స్త్రాసశ్చింతా భ్రమో నృణాం. ౧౭.

దెచ్చుకొంటిని. ఇన్నిపాట్లు సంపాదించిన ద్రవ్యమువలనఁ గల్గిన యాయాసము నాకు ధర్మమునకుఁగాని కామమునకుఁగాని కాక చెడినది సాధారణముగాఁ బరులఁ బీడించువారి ద్రవ్యము సుఖముకొఱకుఁగాదు. మఱి యీలోకమున నాత్మకుఁ దాపంబుగల్పించుటకును, బరమందుఁ బాపానుభవమునకు నది యగును. శ్లాఘ్యము లైనగుణములుగల సాధువులయశస్సు పరిశుద్ధమైనది. లోభము కొంచెమున్న నయ్యది కుష్ఠురోగము రూపము నడంచునట్లు నిర్మలగుణంబుల నెల్లఁ జెఱచును. అర్థ మార్జించునపుడును, ఆర్జించినదానిరక్షించునపుడును, ఆయాసమును గల్పించును.వ్యయించునపుడు భయమును బుట్టించును. నశించునపుడు చింత గల్గించును. అనుభవించునపుడు భ్రమమును బుట్టించును. దొంగతనము, హింస, అనృతము, దంభము, కామము, క్రోధము, స్మయము, మదము, భేదము, విరోధము, అవిశ్వాసము, స్పర్థ, స్త్రీ, జూదము, మద్యవ్యసనములు నను నీపదునైదు అనర్థంబులు ద్రవ్యవిషయముననే మానవులకుఁ బొసంగు. కావునఅర్థమను పేరుగలయనర్థము శ్రేయస్కాముఁడగువాఁడు దూరముగనుండ బాఱఁదోలవలయును. సోదరులు, దారలు, జననీజనకులు, మిత్రులు స్నేహముచేత నొక్కటియే ప్రాణముగ నుండువారలైనను అత్యల్పద్రవ్యమాత్రమునఁ బగవారగుదురు. అల్పద్రవ్యమునకై స్పర్థలు గలిగించు

స్తేయం హింసానృతం దంభః కామః క్రోధ స్స్మయోమదః, భేదో వైరమవిశ్వాస స్సంస్పర్థావ్యసనాని చ. ౧౮. ఏతే పంచదశానర్థా హ్యర్థమూలా మతా నృణాం, తస్మా దనర్థమర్థాఖ్యం శ్రేయోర్థీ దూరత స్త్యజేత్. ౧౯.

అని మూలము.

కొని సౌహార్దమును బోఁగొట్టుకొని కోపప్రయత్నములచేతఁ బ్రాణములనైన వదలుదురు. మానవదేహమును దేవతలుకూడఁ గోరుదురు. అట్టి జన్మమునందుంగూడ విశేషించి దుర్లభమగు బ్రాహ్మణజన్మ మెత్తియు దానినైన బహూకరింపక స్వప్రయోజనమును బోఁగొట్టుకొనుమానవులు నరకకూపమునం బడుదురు. స్వర్గమునకు నపవర్గమునకును ద్వారమగు నీమానవలోకమునందుఁ బుట్టియు నెవ్వఁడు సర్వాపదలకు మూలమగుధనమున నాసక్తుండగును? దేవర్షి పితృదేవతలకు, భూతములకు, జ్ఞాతులకు, బాంధవులకు, నాత్మకుఁ బంచిపెట్టక యక్షులరీతిని ద్రవ్యమును సేకరించి యొకచో జేర్చువాఁ డధఃపతితుండగును.

వివేకులకు ముక్తిసాధనములగు ధనవయస్సులు బలంబును నిష్ఫలమగు ధనకాంక్షచేతఁ బ్రమత్తుఁడనగు నాకుం జెల్లెను. జరాభారముగల నే నిత్తఱి నేమి సాధింపఁగలను? నిరర్థకమగు ద్రవ్యవాంఛచేతఁ బండితునకుంగూడ సర్వకాలము క్లేశముకలుగఁగా నెవ్వనిదోమాయ యొండుండవలయు. ఇది నిక్కము. ఆమాయచేతనే యీ లోకము మోహ మొందుచున్నది. మృత్యువునకుం జిక్కినట్టివానికి ధనములుగాని, ధనదాతలుగాని, కామములుగాని, కామప్రదాతలుగాని, జన్మమును గల్గించుకర్మములుగాని నే యుపకారము చేయఁగలుగును? సర్వదేవతామయుఁడగు శ్రీమన్నారాయణుఁడు నిశ్చయముగా నాయందుఁ గరుణగలవాఁ డయ్యెడు. కావుననే యాత్మసంతరణమగు నీనిర్వేదంబు నాకుంబొడ మూపె. నే నింకఁ గాలమించుకంతయేని మిగిలియుండు నేని

అఖిలధర్మముల నాచరించువిషయమున నేమఱక యాత్మ తుష్టిం బొంది యవశిష్టకాలమున దేహమును శోషింపఁజేసె దను. లోకత్రయాధిపతులందఱు నాయందు దయగలవార లగుదురు. పూర్వము ముహూర్తకాలముననే ఖట్వాంగమహా రాజు బ్రహ్మపదమును బొందెనని పెద్దలు పలుకఁగా విన్నవాఁ డను. అని తనమనంబునఁ జింతించి యాయవంతిదేశబ్రాహ్మ ణుఁడు అహంకారాదులఁ బరిత్యజించి శాంతమూని మనన శీలుఁడై భిక్షువై యింద్రియప్రాణముల జయించి భూమి నంత టను దిరుగుచు సర్వసంగముల వదలి భిక్షార్థము నగరములకు గ్రామములకుఁ బల్లియలకు సిగ్గువదలి ప్రవేశించుచుం డెను. ఇట్లు వచ్చిన యావృద్ధభిక్షునిం బొడఁగాంచి దుర్జ నులు దర్పాతిరేకమునఁ బెక్కురీతుల నవమతిం గల్పిం చిరి. అందుఁ గొందఱు దండమును దీసికొనిరి. కొందఱు కమండలువును హరించిరి. కొంద ఱాసనమును లాగికొనిరి. కొందఱు జపమాలిక నీకేలరా యని హరించిరి. మఱికొందఱు బొంతను గుడ్డ నూడఁబీకిరి. కొంద ఱాతనికిఁ దమరు తీసి కొన్నవానిని మరల నిచ్చునట్లు చూపి మరల దీసికొనిరి. నదీతీరమున భిక్షాన్నము దినుచుండఁగాఁ బాపబుద్ధు లగు కొంద ఱాభిక్షుకుని శిరస్సున నుమిసియు మూత్రంబుఁబోసియు నవమానించిరి. మౌనమున నాభిక్షుకుఁడు పలుకకుండెను. కొందఱు పలుకరించిరి. అంతకును మాటలాడకపోవఁగాఁ గొందఱు ప్రహరించిరి. వీఁడు దొంగయని కొందఱు విదళింప సాగిరి కొందఱు వీనిం గట్టివేయుఁడని పలుకఁ గొందఱు కట్టి వేయుదురు. ధర్మధ్వజుఁడు (ధర్మము చిహ్నముగాఁగలవాఁడు)

శఠుఁడు నగు నీఁడు ద్రవ్యమును బోఁగొట్టుకొని తమవారు తెలుసుఁగా నందు జీవింపనేరక యీ వేషము వేసెనని కొందఱు దిట్ట యవమానించిరి. కొందఱు సభాసులారా! వీఁడు మహాబలుఁడు మేరుధీరుఁడై కొంగవలె దృఢనిశ్చయము గలిగి మౌనమూని కార్యమును సాధించునని కేరడములాడిరి. కొందఱతనిమీఁదఁ బంచవాయువులలో రెండవ వాతమును వదలిరి. కొందఱు కట్టిరి. ఇంకను గొందఱు పెడకట్టు కట్టి చిలుకలఁ గట్టునట్లు నిర్బంధించిరి.

ఇట్లు జనులమూలమునఁ దనకు సంభవించిన దురవస్థలం గాంచి దుఃఖించుచుండక నోర్చుచు దేహకృతములగు జ్వరాది కష్టముల నోర్చుచు దైవికములగు శీతోష్ణాదిద్వంద్వదుఃఖముల ననుభవించుచుఁ గలిగినదానినెల్ల ననుభవింపవలయునని యే యూహించెను. అప్పుడతఁ డీగీతమును బాడెను. ఉద్ధవా! దాని నాలకింపుము. నీచమానవులు ధిక్కారమును గావింపఁబూన ధర్మనిరతుఁడైన యాభిక్షువు తత్పరిభవము లెక్కగొనక సాత్త్వికవృత్తినే యాశ్రయించి యీగాథం బలికెను. *ఈమానవులు

* నాయం జనో మే సుఖదుఃఖహేతుర్న దేవతాత్మా గ్రహకర్మకాలాః, మనః పరం కారణమామనంతి సంసారచక్రం పరివర్తయేద్యత్. ౪౩ మనో గుణాన్వై సృజతే బలీయస్తతశ్చ కర్మాణి విలక్షణాని, శుక్లాని కృష్ణాన్యథ లోహితాని తేభ్యస్సవర్ణాస్సృతయో భవంతి. ౪౪. అనీహ ఆత్మా మనసా సమీహతా హిరణ్మయో మత్సఖ ఉద్విచష్టే, మనస్స్వలింగం పరిగృహ్య కామాన్ జుషన్నిబద్ధో గుణసంగతోఽసౌ. ౪౫. దానం స్వధర్మో నియమో యమశ్చ శ్రుతం చ కర్మాణి చ సద్వ్రతాని, సర్వే మనోనిగ్రహలక్షణాంతాః పరో హి యోగో మనసస్సమాధిః. ౪౬. సమాహితం యస్య

భిక్షుగీతంబగు నీబ్రహ్మనిష్ఠను మానవుఁ డెవ్వఁడు సమాహితుఁడై మనస్సున నిలిపియుఁ బఠించియు వినియు ద్వంద్వముల వలనికష్టములఁ గాంచును? ఎవ్వానికే నాబాధ లుండవని నమ్ముము. అని తెలిపి జలజలోచనుఁడు మఱియు నిట్లనియె.

శ్రీహరి యుద్ధవునకు సాంఖ్యమును దెల్పుట.

* సఖా! ఉద్ధవా! కపిలాదులగు పూర్వమహర్షులు నిర్ణయించినసాంఖ్యము నీకు నుపదేశింతును. దాన నీసంశయములు కొన్ని తొలంగును. అంతియగాక దానిని జక్కఁగా నెఱింగిన యెడలఁ బురుషుఁడు భేదము హేతువుగాఁగల సుఖదుఃఖాదిరూపమగు భ్రాంతిని వదలును. కావున సాంఖ్యము బహూత్తమమైనది. దాని జక్క మది నిల్పుము. ప్రళయకాలమునందు వికల్పశూన్యమగు పరబ్రహ్మమునందే దృశ్యప్రపంచమెల్ల విలీనంబయి యుండును. ఆదియందుఁ గృతయుగంబున వివేకసంపన్నులగు మానవులకు భేదజ్ఞానము లేదు. కాన వారికి బ్రహ్మైకత్వమే కలిగియుండెను. అత్తఱి నాబ్రహ్మము వాక్కునకు మనస్సునకు గోచరంబగునట్లు మాయాయోగమున ద్వివిధముగా నయ్యెను. అందొక్కరుఁడు కార్యకారణాత్మకప్రకృతిగా నయ్యెను. రెండవది అన్యతమాభావజ్ఞానరూపుఁ డగు పురుషుఁడుగా నయ్యెను. ఉద్ధవా! నే నాతరుణమున సంక్షోభింపఁజేయఁగాఁ బురుషు ననుమతిచేత నాప్రకృతివలన సత్త్వరజస్తమస్సులను మూఁడుగుణములు పొడసూపెను ఆగుణత్రయమువలన క్రియాశక్తి జ్ఞానశక్తులు ప్రధానముగాఁగల మహత్తత్త్వ ముదయించెను. దానివలన జీవునకు భ్రాంతి గలిగింప

---

* ఇది యిరువదినాల్గవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

హేతువగుచున్వై కారికమని తైజసమని తామసమని భేదత్రయమున ముప్విధములగు నహంకారము కలిగెను. ఆయహంకారమే తన్మాత్రములకు, ఇంద్రియములకు, మనస్సునకు, మఱియు నింద్రియముల కధిష్ఠాత లగు దేవతలకుంగూడ హేతువై చిదచిన్మయంబై యుండును. తన్మాత్రములునిమిత్తములు గాఁగఁదామసాహంకారముచేఁ బంచమహాభూతము లుదయించెను. తైజసాఖ్యంబగు రాజసాహంకారముచేత నింద్రియము లుద్భవిల్లె. వైకారికాఖ్యంబైన సాత్త్వికాహంకారమున మనస్సును, పదునొకండింద్రియముల కధిష్ఠాతృదేవతలును బుట్టిరి. మహదాదులునా ప్రేరణముచేత నొకదానితో నొకటి కలిసికొనివై రాజరూపుఁడ నగు నాకు నివాసంబగునండంబును గలిగించెను

ఉదకమునందున్న యాయండమునందు నే నుద్ధవా! లీలావిగ్రహమున నారాయణుండనై యుండితిని. విశ్వకారణభూతంబై నానాభియందుఁగలిగినపద్మమునందు నలుమోములుగలబ్రహ్మ పుట్టెను. ఆపద్మజుఁడు తపస్సొనరించి నాయనుగ్రహమునకుం బాత్రుఁడై రజోగుణప్రధానుఁడై సకలలోకములను పాలకులతోఁడఁ బుట్టించెను. అందు దేవతలకు స్వర్గలోకము, భూతములకు నంతరిక్ష మనుపేరుగల భువర్లోకము, మానవులు లోనగువారికి భూలోకమును, సిద్ధులను దేవతాంతర్యాభులకు మహర్లోకము, అసురులకుభుజంగములకు నతలవితలములు మొదలుగాఁగలయధోలోకములు నివసింప నర్హములయ్యెను. త్రిగుణాత్మకములగు కర్మములకు స్వర్గమర్త్యపాతాళములే గమ్యములని యెఱుంగవలయు. యోగము తపస్సు సన్న్యాసము ననునవి కలవారలకు స్వచ్ఛములగు మహర్జనస్తపస్సత్య

లోకములు గమ్యములగు. భక్తియోగము నభ్యసించు వానికి వైకుంఠము శరణము. నాదగు కాలశక్తిచేతఁ గర్మఫలప్రదుఁడైన పరమేశ్వరుఁడు నిమిత్తముకాఁగా సత్యలోకము దనుక నుండు నుత్తమలోకములను స్థావరాంతములగు నీచగతులను మానవులు పొందుదురు. అణువు, బృహత్తు, కృశము, స్థూలము నగు భావములన్నియుం బ్రకృతిపురుషోభయవ్యాప్తంబులే కాని వేఱుగావు. దేని కేది మొదలు తుదియు నగునో యదియే మధ్యంబునగు. ఆదియందు నంత్యమునందు సువర్ణమని మృత్తికయని వ్యవహారమున్నను మధ్యదశయందుఁ గుండలాదులని ఘటాదులని వ్యవహారము కలుగునట్లు, ఆద్యంతావస్థలయందు బ్రహ్మస్వరూపమే యున్నప్పటికి మధ్యావస్థయందు వికారస్వభావముగల జగత్తు వ్యవహారమాత్రముఁ గలిగెను. దీని నుపాదానకారణముగాఁ గైకొని కారణమగు మహదాదిభావము కార్యమైన యహంకారాదిభావమును బుట్టించును. అందాకారణమే యథార్థము. ఎద్ది యాద్యంతములు తానే యగునో యయ్యదియే సత్యంబగును. ఈజగత్తున కుపాదానమని ప్రఖ్యాతంబగు ప్రకృతియు, దాని కధిష్ఠాతయగు పురుషుఁడును, గుణములసంక్షోభముచేత నభివ్యంజకమగు కాలమును ఈమూఁడును బ్రహ్మస్వరూపుఁడ నగు నేనే యగుదును.

పరమాత్మ నగు నాదృష్టిగలుగునంతకు స్థితికంతమగు దనుక జీవభోగార్థంబగు విస్తారప్రపంచము జనకసుతాదిరూపమున విచ్ఛిన్నములేక ప్రవర్తించును. కాలాత్మకుఁడ నగు నేను వ్యాపింపఁగా లోకకల్పవికల్పకంబగు బ్రహ్మాండమెల్లఁ

బంచత్వరూపమగు సర్గమును విభాగార్థమున సమర్థమగును. దేహము దనను సృష్టింగొన్న యన్నమునందు లయించును. ఆయన్నము, బీజమందు లయించును. ఆబీజము భూమియందు లయించును. భూమి గంధమునందును, గంధము జలమందును, జలము రసమందును, రసము తేజస్సునందును, తేజస్సు రూపమునందును, రూపము వాయువునందును, వాయువు స్పర్శమునందును, స్పర్శ మాకాశమునందును, ఆయాకాశము శబ్దతన్మాత్రమందును, శబ్దము తామసాహంకారమందును వరుసగా లయించును. ఇంద్రియములు రాజసాహంకారమందు లయించును. మనస్సును నింద్రియాధిష్ఠాతృదేవతలును సాత్త్వికాహంకారమునందే లయము గలుగును. అహంకారము మహత్తత్త్వంబున విలీనంబగు. ఆమహత్తత్త్వము గుణములయందును, గుణములు ప్రకృతియందును, ప్రకృతి యవ్యయంబగు కాలమందును లయించు. ఆకాలము మాయామయుఁడగు పరమపురుషునందును, అప్పురుషుఁ డాత్మయందును లయించును. ఆత్మ విశ్వము సృష్టిలయములకు నధిష్ఠానమై యనాదియై నిరుపాధికుఁడై యుండును. కాబట్టి యాత్మ స్వప్రకాశమగును. దానికి వేఱు లేదు గనుక వేఱొకదానియందు లయము నొందదు. ఈప్రకారము విమర్శించువాని మనస్సునందు భేదనిమిత్తక భ్రాంతి యెట్లు పొడసూపును. ఒకప్పుడు కారణాంతరమునం గలిగినట్లైన సూర్యుఁ డుదయించిన చీకటిపోలెఁ దొలఁగుఁ గాని క్షణమైన నిలువదు. పరమార్థదర్శనుండవు గాన నీవు ప్రతిలోమానులోమప్రకారములచేత సంశయగ్రంథిభేదనంబైన

యీసాంఖ్యవిధానము బోధించితిని దీనిం జక్కఁగా మదినిలుపుము. కృతకృత్యుండ వయ్యెదవు.

గుణవృత్తిభేదములు.

* పూరుషవరా! ఉద్ధవా! పురుషుఁడు గుణవిభాగమునందు దేని నెట్టివాఁడగునో యాప్రకారము చెప్పెదను చక్కఁగా నాలకింపుము. శమము, దమము, తితిక్ష, వివేకము, తపము, సత్యము, దయ, స్మృతి, తుష్టి, త్యాగము, అస్పృహ, శ్రద్ధ, హ్రీ, దానము, ఆర్జవము, వినయము మున్నగునవి సత్త్వవృత్తులు కామము, వ్యాపారము, మదము, తృష్ణ, స్తంభము, ధనాశతోఁజేయు దేవతాప్రార్థనము, భేదబుద్ధి, విషయభోగము, ఉత్సాహము, స్తోత్రప్రియత్వము, హాస్యము, ప్రభావప్రకటనము, బలోద్యమము అనునివి రజోగుణవ్యాపారములు క్రోధము, లోభము, అనృతము, హింస, యాచించుట, దంభము, కలహము, శ్రమము, శోకము, మోహము, విషాదము, ఆర్తి, నిద్ర, ఆశ, భయము, జడత్వము అనునవి తమోగుణ వ్యాపారములు. త్రిగుణములకు సంబంధించిన వృత్తులు ప్రత్యేకముగా సాధారణపద్ధతిని జెప్పఁబడినవి. ఇంక గుణము లొకదానితో నింకొకటి కలిసినపుడు కలుగువానిం జెప్పెద. ఉద్ధవా! కడునియమమున వీని నాలకింపవలయుఁ జుమీ! నేను, ఇది నాది. అనువ్యవహారము మనోమాత్రేంద్రియప్రాణజన్యము. కాన గుణత్రయసంయోగమున నది కలిగినది. ధర్మార్థకామములయందు నిష్ఠయు శ్రద్ధారతిధనములను గలిగించును. కాననేగుణసంయోగమునఁ బుట్టినదనవలయును.

---

* ఇది యిరువదియేనవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

ప్రవృత్తికి లక్షణమగు కామ్యధర్మమునందును, నిత్యనైమిత్తిక ధర్మములందును నిష్ఠగలుగుటకును నవియుండుఁగాదేఁ త్రిగుణమయమే యగుట గుణసన్నిపాతమునుండి కలిగినదే యగును. శమాదులుగలవానిని సాత్త్వికుఁ డనియుఁ గామాదులుగల వానిని రాజసుం డనియుఁ గ్రోధాదులుగలవానిని దామసుం డనియు నూహింతురు. అది న్యాయమే. ఫలాభిసంధి మాని స్వకర్మములచేత నన్ను నిష్ఠతో నారాధించుపురుషుఁడైనను గాంతయైనను సత్త్వవృత్తిగలవారినిగాఁ దలంపవలయును.

ఫలాభిసంధిగలిగి నన్ను స్వకర్మములప్రకార మారాధించువారు రాజసులనియే భావింపవలెను. పరహింసకొఱకు నన్ను సేవించువారు తామసులనియుఁ దలంపఁబడును. సంగమున భూతజాలములకు బంధమును గలిగించునట్టి చిత్తభవములగు సత్త్వాదిగుణములు జీవునకుఁ గలుగుననియే కాని పరమాత్మ నగునాకుం గలుగవు. సత్త్వము రజస్తమస్సులను గెలుచునో యతని కది స్వప్రకాశకమునిర్మలమశాంతమును ధర్మజ్ఞానాదులు గలిగినసుఖమును గల్గించును. రజోగుణము సత్త్వతమోగుణములకంటె మించియుండునెడల సంగమునకు భేదమునకుం గారణంబై ప్రవృత్తియే స్వభావముగాఁగలిగి, యది యశస్సును, శ్రీని, కర్మమును గల్గించును. తమోగుణము సత్త్వరజస్సుల నోడించునేని వివేకభ్రంశకమై ఆవరణాత్మకమై జడమై శోకమోహములను, నిద్రాహింసల, నాశనుగలిగించును. చిత్తనైర్మల్యము నింద్రియోపరమము ననునివి యెపుడు గలుగునో యపుడు దేహమునందు భయము లేకుండుట మనస్సునకసంగత్వము ననువానిం గలుగఁజేయునట్టి మత్పదంబగుసత్త్వగు

ణము వృద్ధియాయెనని గ్రహింపవలయు. చిత్తచాంచల్యము ఇంద్రియోపరతి లేకుండుట కర్మేంద్రియము లెక్కుడు వికారమును గలిగియుండుట యనునీలక్షణములు పొడసూపినపుడు మనోభ్రాంతికిఁ గారణంబగు రజోగుణ ముద్రేకించియున్నయట్లూహింపందగు. చిత్తము తిరోహితమై చిదాకారపరిణామమందుసమర్థము కాక మనోలయముసుగ్లానినిగావించుపక్షమునఁ దమోగుణము వృద్ధియయ్యెననియు నెఱుంగవలయును. *సత్త్వరజస్తమోగుణములు, వృద్ధియైనయెడల వరుసగానాధిదైవికకార్యములకుఆధ్యాత్మికకార్యములకు, ఆధిభౌతికకార్యములకు నుత్కర్షము(వృద్ధి) కలుగును. సత్త్వమునజాగరము కలుగును. రజస్సున స్వప్నములు తోఁచును. తమోగుణమున సుషుప్తి కలుగును. తురీయావస్థయే యాత్మతత్త్వం బని తెలియవలయు. సత్త్వము వృద్ధికాఁగా జనులు వేదనిష్ఠులగుచు నూర్ధ్వలోకములనెల్లఁ గాంతురు. రాజసులు మధ్యమలోకములను గాంతురు. తామసులు పాతాళాద్యధోలోకములం బొందుదురు. సత్త్వ ముద్రేకమైనపుడు మృతినొందువారు స్వర్గమునకరుగుదురు. రజస్సు పెరిఁగినతఱిఁ జచ్చువారు నరలోకమునకుం బోవుదురు తమస్సు వృద్ధికాఁగా మరణించువా రధోలోకములకుఁ జనుదురు. నిర్గుణులెల్ల భగవంతుఁడనగు నాపదమునే పొందుదురు. †నన్నుఁ బొందఁగోరియు, నేఫలములను

---

* ఏధమానే గుణే సత్త్వే దేవానాం బలమేధతే, అసురాణాం చ రజసి తమస్యుద్ధవరక్షసామ్. ౧౯. సత్త్వా జ్జాగరణం విద్యాద్రజసస్స్వప్నమాదిశేత్, ప్రస్వాపం తమసో జంతోస్తురీయం త్రిషు సంగతమ్. ౨౦. అని మూలము. †మదర్పణం నిష్ఫలం వా సాత్త్వికం నిజకర్మ తత్, రాజసం

గోరకయుఁ జేయునిజకర్మము సాత్త్వికమనంబడును. ఫలసంక-కృతము రాజసమగు. హింసాదంభమాత్సర్యాదికృతకర్మ-తామసం బనందగు. దేహాదివ్యతిరిక్తమగు నాత్మవిషయకజ్ఞా-నము సాత్త్వికమగు దేహాదివిషయకజ్ఞానము రాజసము, ప్రాకృతజ్ఞానము తామసము. మన్నిష్ఠమగుజ్ఞానము నిర్గుణము. సాత్త్వికనివాసము వనమగును. రాజసనివాసము గ్రామము. తామసనివాసము జూదమాడుతావు. నిర్గుణనివాసమే నానికే-తనమని యెఱుంగుము. ఉద్ధవా! ఆసక్తిలేనికర్త సాత్త్వికుఁ-డనంబడు. రాగాంధుఁడగు కర్త రాజసుఁడు. స్మృతిభ్రష్టుఁడగు కర్త తామసుఁడు నిర్గుణుఁడగుకర్త మదపాశ్రయుఁడు అధ్యాత్మ-శ్రద్ధ సాత్త్వికశ్రద్ధ, కర్మశ్రద్ధ రాజసము, అధర్మాసక్తి తామస-శ్రద్ధ, మత్సేవాశ్రద్ధ నిర్గుణశ్రద్ధ యగును ఇఁక నాహారముల విషయము వినుము.

* హితము, శుద్ధము అనాయాసములు లభించునదియు సాత్త్వికాహారము. ఇంద్రియప్రియమగునది రాజసాహారము.

ఫలసంకల్పం హింసాప్రాయాది తామసమ్. ౨౩. కైవల్యం సాత్త్వికం జ్ఞానం రజో వైకల్పికంతు యత్, ప్రాకృతం తామసం జ్ఞానం మన్నిష్ఠం నిర్గుణం స్మృతం. ౨౪. వనం తు సాత్త్వికో వాసో గ్రామో రాజస ఉచ్యతే, తామసం ద్యూతసదనం మన్నికేతంతు నిర్గుణమ్. ౨౫. సాత్త్వికః కారకోఽసంగీ రాగాంధో రాజసస్స్మృతః, తామసస్స్మృతివిభ్రష్టో నిర్గుణో మదపాశ్రయః. ౨౬. సాత్త్వి క్యాధ్యాత్మికీ శ్రద్ధా కర్మశ్రద్ధాతు రాజసీ, తామస్యధర్మే యా శ్రద్ధా మత్సేవాయాంతు నిర్గుణా. ౨౭. అని మూలము.

* పథ్యం పూతమనాయస్తమాహారం సాత్త్వికం స్మృతం, రాజసం చేంద్రియప్రేష్ఠం తామసం చార్తిదాశుచి. ౨౮. అని మూలము.

అశుచియు శ్రమములనుగల్గించునదియు నగునది తామసాహారము. ఆత్మానుభవమునఁ గల్గినసుఖము సాత్త్వికమగు. విషయములవలనఁగలుగునది రాజససుఖము. మోహమువలనను, దైన్యమువలనను గలుగుసుఖము తామసము. మదుపాశ్రయసుఖము నిర్గుణము. ద్రవ్యము దేశము ఫలము కాలము జ్ఞానము కర్మము కర్త శ్రద్ధ యవస్థ ఆకృతి నిష్ఠ యనునివి యన్నియును త్రిగుణాత్మకములు. ప్రకృతి పురుషాధిష్ఠితములైన దృష్టశ్రుతబుద్ధి చింతితభావములన్నియు గుణమయములని తెలియవలయును గుణకర్మనిబంధనములై పురుషునకు సంసారమును గల్పింప హేతువులైన యాచిత్తజన్యగుణములను జయించినయతఁడు భక్తియోగముచేత ముక్తి కర్హుఁడగును. కాఁబట్టి జ్ఞానవిజ్ఞానసంభవకారణమగు నీనరదేహమునుబడసి విచక్షణుఁడు గుణసంగమునువదలిపెట్టి నన్ను సేవింపవలయును. ప్రమత్తుఁడుగాక నిస్సంగుఁడై జితేంద్రియుఁడై తగువిద్వాంసుఁడు మొదట సత్త్వగుణమునుసేవించిరజస్తమస్సులనోడించి యుపశమస్వరూపమగుసత్త్వమున నాసత్త్వమునుగెలిచి గుణనిర్ముక్తుఁడై జీవత్వకారణమగు లింగశరీరమును వదలి నన్నుఁ బొందఁడు. వాసనాసంభవములగు గుణములను, లింగశరీరమును, బరిత్యజించినజీవుఁడు బ్రహ్మాత్ముఁడై నాచేతఁ బరిపూర్ణుఁడై విషయభోగమునను దత్స్మరణమున నంతర్బహిస్సంచారము వదలును. * నాస్వరూప మెఱుంగుటకు సాధనమగు మానవజన్మమెత్తి భక్తిలక్షణంబగు మదీయధర్మము నాశ్ర

* ఇది యిరువదాఱవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

యించినయతఁడు తనలో నియంతృరూపమున వర్తి యున్న పరమానందస్వరూపుఁడనైన నిగమైకవేద్యుఁడనగు నన్నుఁ బొందును. ఆమహాత్ముఁడు జ్ఞాననిష్ఠచేత గుణమయములగు జీవో-పాధినివదలి మాయామాత్రములగు వస్తువులుగాని గుణము-లయందు వర్తించియు నాయావస్తుగుణసంగమును బొందఁడు. శిశ్నోదరతృప్తిపరులైన యసాధువులతోడిసంసర్గమునొకప్పు-డైనఁ జేయఁగూడదు. అట్టి వాని ననుసరించువాఁడు గ్రు-డ్డివాని ననుసరించునంధునివలెఁ గాఢతమంబునం బడిపోవును.

పురూరవసునిగీతము నుద్ధవునకు శ్రీహరి చెప్పుట.

పూర్వ మూర్వశివియోగమున మోహపరవశుఁడై యాశోకము తగ్గఁగాఁ బుణ్యకీర్తియగు పురూరవసుఁడు పలి-కినగీతము నుదాహరించెద. అది నీకెంతయు నుపయోగించు. దాని నాలకింపుము. తొల్లి పురూరవుఁడు తన్ను వదలియూర్వ-శి పోవఁబూనఁగా నేతెంచి దానివెంట నగ్నుఁడై వె-ర్రివానివలెఁ బరుగుచు దుష్టమనస్సుగల యోస్త్రీయురా-యని పేర్కొనుచు మతిచెడి నీచములగు కామములచే దృ-పడక దినములు వారములు పక్షములు మాసములు వత్స-ములు వచ్చుచుం బోవుచు నుండుట తెలిసికొనఁజాలక మన స్సూర్వశివశమున నుండఁగాఁ దిరిగి తిరిగి తుదకు విర-క్తుఁడై యాపురూరవశ్చక్రవర్తి తనలో నిట్లు తలపోయఁదొడ-గెను. *అహో! కామము తుచ్ఛమైనను నామనస్సును

* అహో మే మోహవిస్తారః కామకశ్మలచేతసః, దేవ్యాగృహీతకంఠస్య నాయుఃఖండా ఇమేస్మృతాః. 2. నాహం వేదాభినిర్ముక్త స్సూర్యో వాభ్యుదితోఽముయా, ముషితో వర్షపూగానాం బతాహాని

క్షోభింపఁజేయఁగా నాత్రిప్పులకు లోఁబడితిని. నామోహ మెంత విస్తారమోకదే! ఇంకేమందును? దేవాంగనామణి యూర్వశి నాకంఠమును బిగ్గఁబట్టుకొనఁగా నహోరాత్రరూప ములగు నాయాయుఃఖండములు గడచుచున్నవని యూహింప నైతిని. నేను విహరించుచుండ సూర్యునియుదయాస్తమయ ములను బరికింపనైతిని. ఊర్వశి వంచింపఁగా ననేకవత్సరవా సరములు గడచుట తెలియఁజాలకుంటిని సార్వభౌముఁడ నయ్యు రాజశేఖరుఁడనయ్యు నొక్కయంగనకుఁ గ్రీడాహరి ణంబ నైతిని. నాయాత్మయం దొదవినమోహము నేమందును? పరివారముతోఁగూడి చక్రవర్తినగు నన్ను నొక్కగడ్డిపోఁ చగా భావించి పరుగిడునాఁడు దానిపిఱుందన దిగంబరుఁడనై పిచ్చివానిరీతిఁ బలవించుచుం బరుగెత్తితిని. గార్ధభమువలెఁ గాలఁ దన్నినను దాని. లెక్కింపక యంగనవెంటఁ బరుగెత్తు వాని కెవ్వనికైనఁ బ్రభావముగాని తేజముగాని, యైశ్వర్య

గతాన్యత. ౮. అహోమ ఆత్మసమ్మోహో యే నాత్మా యోషితా కృతః, క్రీడామృగశ్చక్రవర్తీ నరదేవశిఖామణిః. ౯. సపరిచ్ఛదమా త్మానం హిత్వా తృణమివేశ్వరం, యాంతి స్త్రియం చాన్వగమం నగ్న ఉన్మత్తవద్రుదన్. ౧౦. కుత స్తస్యానుభావస్స్యాత్తేజఈశిత్వమేవ వా, యో ఽన్వగచ్ఛం స్త్రియం యాంతీం ఖరవత్పాదతాడితః. ౧౧. కిం విద్యయా కిం తపసా కిం త్యాగేన శ్రుతేన వా, కిం వివిక్తేన మౌనేన స్త్రీభిర్యస్య మనో హృతం. ౧౨. స్వార్థస్యాకోవిదం ధిఙ్మాం మూర్ఖం పండితమానినం, యో ఽహమీశ్వరతాం ప్రాప్య స్త్రీభిర్గోఖరవజ్జితః. ౧౩. సేవతో వర్షపూగాన్మే ఊర్వశ్యా అధరాసవమ్, న తృప్యత్యాత్మభూః కామో వహ్నిరాహుతిభిర్య థా. ౧౪. పుంశ్చల్యాపహృతం చిత్తం కోన్వన్యో మోచితుం ప్రభుః, ఆత్మా

ముగాని యెట్లు కలుగును! స్త్రీలచేఁ జిక్కినవానికి విద్యయుఁ దపస్సు, త్యాగము, శ్రుతము, మౌనములు నేకాంతసేవలు వలన నేమి ఫలము! స్వార్థమెఱుఁగనివాఁడను బుద్ధిహీనుఁడను ఎద్దులవలె గాడిదలవలెఁ జిక్కినమూర్ఖుఁడను, పండితుననుకొనువాఁడను, ఐశ్వర్యయోజనా నభిజ్ఞుఁడనగు నన్నుఁ గాల్పవే! అనుభవించినను తృప్తిలేకున్నది. చెక్కినస్త్రీలు తనివి సనక (?) ... వహించినను వారికింపునకు బుద్ధి చూపినకామమును, అగ్నిహోత్రమునందు వేల్చిన హవిస్సు నారకింప దనియుదు. స్త్రీసంగము వలన మోహమును బోక్కఁడు తప్ప నింకెవ్వఁడుగాని విడిపించుటకు సమర్థుఁడుకాఁడు. ... బుద్ధి త్త రామేశ్వరత్వాత్ భగవంతమధోక్షజం. ౧౫. బోధితస్యాపి దేవ్యా మే సూక్తవాక్యేన దుర్మతేః, మనోగతో మహామోహో నాపయాత్యజితాత్మనః. ౧౬.

౧౬. కిమేతయా నోఽపకృతం రజ్జ్వా వా సర్పచేతసః, ద్రష్టుః స్వరూపావిదుషో యోఽహం యదజితేంద్రియః. ౧౭. క్వాయం మలీమసః కాయో దౌర్గంధ్యాద్యాత్మకోఽశుచిః, క్వ గుణాః సౌమనస్యాద్యా హ్యధ్యాసోఽవిద్యయా కృతః. ౧౮. పిత్రోః కిం స్వం ను భార్యాయాః స్వామినోఽగ్నేః శ్వగృధ్రయోః, కిమాత్మనః కిం సుహృదామితి యో నావసీయతే. ౧౯. తస్మిన్ కళేబరేఽమేధ్యే తుచ్ఛనిష్ఠే విషజ్జతే, అహో సుభద్రం సునసం సుస్మితం చ ముఖం స్త్రియః. ౨౦. త్వఙ్మాంసరుధిరస్నాయుమేదోమజ్జాస్థిసంహతౌ, విణ్మూత్రపూయే రమతాం క్రిమీణాం కియదంతరం. ౨౧. అథాపి నోపసజ్జేత స్త్రీషు స్త్రైణేషు చార్థవిత్, విషయేంద్రియసంయోగాన్మనః క్షుభ్యతి నాన్యథా. ౨౨. అదృష్టాదశ్రుతాద్భావాన్న భావ ఉపజాయతే, అసంప్రయుంజతః ప్రాణాన్ శామ్యతి స్తిమితం మనః. ౨౩. తస్మాత్సంగో న కర్తవ్యః స్త్రీషు స్త్రైణేషు చేంద్రియైః, విదుషా మప్యవిస్రబ్ధష్షడ్వర్గః కిము మాదృశాం. ౨౪.

అని మూలము.

మును దప్పింపఁగలుగునే? తుద కాదేవకాంతయే యెన్నియో హితోక్తుల బోధించినను జితేంద్రియుఁడు కాక దుష్టబుద్ధినగు నామనోమోహావేశము తొలఁగిపోవదయ్యెఁగదా! రజ్జువును గాంచి సర్పమని భ్రమపడి స్వరూప మేదియని పరికింపనివానికి రజ్జు వెట్టులో యాలాగే యాసుందరిచేసిన యపరాధ మేది యున్నది? నేనే నాస్వరూపమేమని యారయంజాలక యింద్రియవశుఁడనై భ్రష్టుఁడ నైతిని. దుర్గంధము లోనివానిచే నిండి యపరిశుద్ధమై మలినమై కనఁబడు నాఁడుదానిశరీర మెక్కడ? సౌమనస్యాదిగుణము లెక్కడ? అజ్ఞానమున నున్నట్టి తలంపు కలిగెను. ఈశరీరము జనకభావముచేతఁదల్లిదండ్రులకుఁ గాని, సుఖము గలిగించుకతన భార్యకుఁగాని, లోఁబడుటచే స్వామికిఁగాని, తుదను దహించుటచే నగ్నికిఁగాని,భక్షణార్హం బగుట కుక్కలు గ్రద్దలు లోనగుదానికిఁగాని, శుభాశుభ భాగిత్వమున నాత్మకుఁగాని, యుపకారముచేయుటం జేసి మిత్రములకుఁగాని, యింక నెవ్వరికైనంగాని సొమ్మగునుగాని యిది యిట్లగునని నిర్ణయింపంబోఁపదు. అట్లు నీచతమమై యపవిత్రమగుదేహముపై నక్కటా! పంకజాయతనేత్ర సుందరమగు మోము కోమలసుస్మితములఁ గ్రాలుచుండునని పురుషుండు దగులును చర్మము మాంసము రక్తము నరములు మేదస్సు మజ్జాస్థులు, విణ్మూత్రములు నను వానికూడికయగు శరీరముచే విహరించువారలకుఁ బురుఁగులకు నేమిభేదము గలదు? కావున వివేకవంతునకు స్త్రీసంగతియు, స్త్రీసంబంధముగలవారితోఁటి సంబంధము నను నీ రెండును బరిత్యజింపఁదగినవియే. విషయేంద్రియముల సంయోగముచే మనస్సు కలవిలపాటొందునుగాని

వినఁబడక చూడఁబడక యుండుపదార్థములవలన మనస్సునకు క్షోభము కలుగదు. ఇంద్రియములను వశపఱచుకొనియుండు వానిమనస్సు నిశ్చలంబై శాంతి నొందును. అట్లగుట స్త్రీ సంబంధము, అదిగలవారితోఁటి సంబంధమునుగూడ దూరముగా వదలిపెట్టఁదగినవి.

విద్వాంసులకును, షడింద్రియమాటను నమ్మఁదగినది కాదని పెద్దలు పలుకుచుండఁగా నిఁక నావంటివానిమాటఁ జెప్పవలయునా. అని యీవిధముగాఁ దనలోఁ దానూహించి యాపురూరవుం డూర్వశీలోకమునువదలి జ్ఞానముచే మోహమును బడఁగొట్టి తనలో నాత్మయగు నన్నుఁ గాంచుచు శాంతుఁడయ్యె. కాఁబట్టి యోయుద్ధవా! మతిమంతుఁడు దుష్టసంగతిం బరిహరించి సాధుసంగతి గలిగియుండవలయును. సాధుజనులు సదుపదేశమునఁ దమ్మాశ్రయించినవారి మనోవ్యాసంగమును బోఁగొట్టుదురు. *దేనియందు నపేక్షమాని నాయందే సంతతము చిత్తముం జేర్చి ప్రశాంతులై సమదర్శనులై మమకారములేక నిరహంకారులై శీతోష్ణాదిద్వంద్వ

* సంతోఽనపేక్షా మచ్చిత్తాః ప్రశాంతాః సమదర్శినః, నిర్మమా నిరహంకారా నిర్ద్వంద్వా నిష్పరిగ్రహాః. ౨౭. తేషు నిత్యం మహాభాగ మహాభాగేషు మత్కథాః, సంభవంతి హితా నృణాం జుషతాం ప్రపునంత్యఘం. ౨౮. తా యే శృణ్వంతి గాయంతి హ్యనుమోదంతి చాదృతాః, మత్పరాః శ్రద్దధానాశ్చ భక్తిం విందంతి తే మయి. ౨౯. భక్తిం లబ్ధవతః సాధోః కిమన్యదవశిష్యతే, మయ్యనంతగుణే బ్రహ్మణ్యానందానుభవాత్మని. ౩౦. యథోపశ్రయమాణస్య భగవంతం విభావసుం, శీతం భయం తమోఽప్యేతి సాధూన్ సంసేవతస్తథా. ౩౧.—అని మూలము.

ముల నోర్చి ప్రతిగ్రహమును మానియుండువారు సాధువు లనంబడుదురు. ఆమహాత్ములు పాడుచున్న నాకథలు తమ్ము సేవించువారికలుషములం బాపును. ఆసత్కథలను భక్తిశ్రద్ధలుగలిగి విన్నను వానిం బాడినను వాని మన్నించినను వారు నాయందు భక్తికలవా రగుదురు. సందియములేదు. అనంతగుణుండనియు, నానందానుభవాత్ముఁడనియు, బ్రహ్మస్వరూపుఁడనియు వినుతింగాంచు నాపై భక్తిగలుగునట్టులాచరించువారలకు నింకొకటి సాధింపవలసిన దేమున్నది? సూర్యు నగ్నిని సేవించువారికి శీతము భయము నంధకారము లేనట్లు నన్నారాధించి శరణుచొచ్చువారలకు జాడ్యము సంసారతాపము నజ్ఞానము నుండవు. భయంకరమగు సంసారసముద్రమునందు మునుంగుచుఁ దేలుచు నుండువారలకు నోడరీతి బ్రహ్మవేత్తలైన శాంతులు రక్షకులు. ప్రాణికోటి కన్నము జీవనము. ఆర్తులగువారికి నేను రక్షకుఁడను. పరలోకమునకుం బోవువారికి ధర్మము ధనము. సంసారతాపభీతులకు సాధువులే దిక్కు. సాధువులు హృదయమునఁగల యజ్ఞానాంధకారమును దొలఁగింప జ్ఞానమయము లగునేత్రముల నెన్నింటినో యిత్తురు. సూర్యుఁడు బాహ్యపదార్థములను జూడ రెండుకన్నులనే యిచ్చును. కనుక సజ్జనులు దేవతలును బంధువు లగుదురు. వారు నా కాత్మ. నేను వారుగా నమ్ముము. వారికి నాకు నించుకే భేదములేదు నేనే వారగుదు. ఇట్లు వీతసేనునికుమారుఁడగు నాపురూరవసుఁడు స్త్రీలయొక్కయు వారికి లోఁబడినవారియొక్కయు సంబంధమునుండి విముక్తుఁడై యాత్మారాముఁడై యీభూమియందు స్వేచ్ఛమెయిం జరించుచుండెను.

భగవంతు నారాధించు మార్గము

* పరమేశ్వరా! నీయారాధనరూపమగు క్రియాయోగము నాకు నుపదేశింపుము. భయుక్తి మానవులకు నిశ్శ్రేయసకరము. నారదుఁడు వ్యాసుఁడు, అంగిరస్సుతుండగు బృహస్పతియుఁ జెప్పిరి. నీ ముఖారవిందమునుండి విని బ్రహ్మ భృగు ప్రభృతులకుఁ జెప్పెను. శంకరుఁడు పార్వతికి నుపదేశించిరి? ఇది యన్నివర్ణములవారికిని, నిషేధింపఁబడిన స్త్రీశూద్రులకు ననుష్ఠేయమగు నీ క్రియాయోగము నారాధనమార్గమని నా భావము. కమలలోచనా! ‡ ఈయారాధనమార్గమును భక్తుఁడనైన నీయందే యాసక్తిగల నాకుఁ దెలుపుము యని ప్రశ్నించెను. శ్రీకృష్ణుఁడును విని పరమేశ్వరుని నిట్లు బదులు చెప్పెను.

ఉద్ధవా! అంతముగాని యనంతమగు కర్మకాండముగల నా యారాధనపద్ధతికి బరిమితిలేదు. సంగ్రహముగ నాను పూర్వముగాఁ జెప్పెద. నా యజ్ఞము నాలుగింటను † వైదికమని తాంత్రికమని, మిశ్రమని నాపూజాపద్ధతి మూఁడు ప్రకారములుగా నుండును. ఈ మూఁడింటిలో నెవని కేది యభిమతమగునో వాఁడు దానిచే నన్నారాధింపవచ్చును. ‡ బ్రహ్మ

* ఇది యుపదేశపదము ధ్యాయమునుండి గ్రాహ్యము. † వైదికస్తాంత్రికో మిశ్ర ఇతి మే త్రివిధో మఖః, త్రయాణా మీప్సితేనైవ విధినామాంసమర్చయేత్. ౭. అని మూలము.

‡ యథా స్వనిగమేనోక్తం ద్విజత్వం ప్రాప్య పూరుషః, యథా యజేత మాం భక్త్యా శ్రద్ధయా తన్నిబోధమే. ౮. అర్చాయాం స్థండిలేఽగ్నౌ వా సూర్యేవాప్సుహృదివా ద్విజే, ద్రవ్యేణ భక్తియుక్తోఽర్చేత్స్వగురుం మామమాయయా. ౯. అని మూలము.

క్షత్రియవైశ్యులు తమతమకులోక్తపద్ధతిచే ద్విజసంస్కారము పొంది శ్రద్ధాభక్తులుగలిగి నన్నుఁ బూజింపవలయు. దానిమార్గమును వినుము. ప్రతిమయందుఁగాని, స్థండిలమందుఁగాని, అగ్నియందుఁగాని, సూర్యునియందుఁగాని, జలమునందుఁగాని హృదయమందుఁగాని, బ్రాహ్మణునియందుగాని భక్తిగలిగి కపటములేక ద్రవ్యమున నాత్మగురువునగు నన్ను నారాధింపవలయును. తొలుదొలుత దంతధావనాదికార్యముల యథావిధిం జేసి శరీరశుద్ధికొఱకు మృత్తికగ్రహించి వైదికతాంత్రికమంత్రములచేస్నానముచేసి సంధ్యోపాసనము లోనగువైదికకర్మములు నిర్వర్తించి సర్వకర్మములను బావనములుగాఁజేయు నాపూజను విధిగా సంకల్పింపవలయును. శిలాదారులోహమృచ్చందనాదులలో దేనిచేనైనఁ జేయఁబడినదిగాని, చిత్రమయము, సికతామయము, మనోమయము, మణిమయము ననఁబడు నెనిమిదివిధములుగాఁ బ్రతిమ యుండును. మఱియు నాప్రతిమ చలమనియు, నచలమనియు రెండువిధములుగ నుండును. స్థిరముగ నుంచుప్రతిమయందుఁ బూజగావించుతఱి నావాహనోద్వాసనములు కలుగవు. చరప్రతిమయం దర్చనముచేయుతఱి నా రెండింటిలో నెదియో యొకటిమాత్రము గలదు. స్థండిలమున నా రెండు నుండును. మృన్మయచిత్రప్రతిమలయం దభిషేకము నిషిద్ధము. వానియందు మార్జనముమాత్రమే చేయందగు. మంగళవస్తువులనేకరించి నన్నారాధింపవలయును. *భక్తుఁడగువాఁడు దొరకినపదార్థములతోఁ బూజించుటయో, యాపదార్థములను మనస్సునందు సంకల్పించుకొనియో నన్నారాధించిన

* భక్తస్య తు యథాలబ్ధైర్హృది భావేన చైవహి. అని మూలము.

నాకు సంతృప్తియగు. ప్రతిమయందు స్నానాలంకారముల నొనరించుట నాకు సంతోషమును గలిగించును. స్థండిలమునఁ బూజించునెడల నాయా దేవతల నాయా మంత్రములచే స్థాపించుట యుత్తమము. దాన నే సంతోషింతును అగ్నియందాజ్యహోమము ప్రశస్తము. సూర్యునియం దావహింపఁ జేసి పూజించునపు డుపస్థానము సర్ఘ్యము ముఖ్యములు. జలమందుఁ దర్పణాదులచే నారాధించుట మేలు. * నాభక్తుఁడగువాఁడు శ్రద్ధమెయి నీరుమాత్ర మర్పించినను నా కత్యంతసంతోషము గలుగును. గంధము, పూవులు, ధూపదీపనైవేద్యములు శ్రమించి సంపాదించి యర్పింతునేని నాకుఁ బ్రీతిగల్గునని విశేషించి చెప్పవలయునా? పరిశుద్ధాంతఃకరణుఁడై మొదటనే పూజాద్రవ్యముల సేకరించి యుంచుకొని దర్భాసనమునఁ గూర్చుండి తూర్పుగాఁగాని, యుత్తరముగాఁగాని ముఖముండునట్లుచేసి పూజింప స్థాపించినయాప్రతిమ కెదురుగాఁ గూరుచుండి తొలుత నంగన్యాసకరన్యాసములను జేసి మూలమంత్రముచేత నాప్రతిమయందు న్యాసము నొనరించి (ప్రతిమను స్పృశించి) తొలుదినమునఁ బూజించి యున్నపుష్పాదులం దీసివైచి శోధించి కలశమును బ్రోక్షణార్థమగు జలపాత్రమును జందనపుష్పాదులగు వస్తువులను, సంస్కారమున శుద్ధములుగా నొనరించి ప్రోక్షణీయోదకములచే దేవపూజాస్థానమును బూజావస్తువులను బ్రోక్షింపవలయును. తనను బ్రోక్షించుకొనవలయును. పాద్యార్ఘ్యాచమనీయార్థముగఁ బాత్రముల

* శ్రద్ధయోపహృతం ప్రేష్ఠం మమభక్తేన వార్యపి, గంధోధూపస్సుమనసో దీపోఽన్నాద్యం చ కిం పునః. ౧౮. అని మూలము.

మూఁడింటి నునుచుకొనందగు. వానిఁగలశోదకములనిండింప వలయును. పాద్యపాత్రమునందు దూర్వాకమలశ్యామాకాదు లుంచవలయును. అర్ఘ్యపాత్రమునందు గంధపుష్పాక్షతాదు లునుపందగు. ఆచమనీయపాత్రమునందు జాతీలవంగ తక్కో లాదులనిడవలయు. వీనినెల్ల శ్రీచందనాదులఁ బూజింపవలయు. హృదయశీర్ష శిఖామంత్రములచేతను గాయత్రీమంత్రముచేత నభిమంత్రింపవలయు. కోష్ఠవాయువుచే శోషింపఁజేయఁబడి యాధారగతమగునగ్ని చేఁ గాల్పఁబడి లలాటస్థానగత చంద్ర మండలామృతమునఁ దడుపఁబడి యీసంస్కారత్రయమునఁ బరమపావనమై తనశరీరమునందు నాత్మమనగిపంకజంబున నుండు నట్టియుఁ బ్రణవపంచమాంశమైనట్టియు నాదమునకుఁబైనఁ దప స్సిద్ధులు ధ్యానించునట్టి శ్రీమన్నారాయణమూర్తిని దలంప వలయు. ఆత్మయగు శ్రీమహావిష్ణువుకళ తనయమృతమయపిండ మున వ్యాపించినంతఁ దన్మయుఁడై సాధకుఁడు ప్రతిమలోనగు నర్చామూర్తులయందు నంగన్యాసమున నావాహనస్థాపనము ద్రలచేత నన్నావేశింపఁజేసి పూజ కారంభించి పాద్యమర్ఘ్య మాచమనీయము లోనగు నుపచారవిధులను గల్పింపందగు. అందుఁ గర్ణికాకేసరములచే నుజ్జ్వలమగుచున్న యష్టదళమగు కమలము నాసనముగా వేదతంత్రముల నుభయఫలసిద్ధికొఱకుఁ గల్పింపందగును. ఆపీఠమున కాగ్నేయాదులగు నాల్గుమూలల యందు ధర్మము, జ్ఞానము, వైరాగ్యము, ఐశ్వర్యము నను వానిని నాలుగుకాళ్లుగను; తూర్పు మొదలగుదిక్కులయందు నధర్మము, నజ్ఞానము, అవైరాగ్యము, అనైశ్వర్యము నను వానిని గాత్రములుగ; నడుమ గుణత్రయమును బట్టికలుగను

భావించి విమలాదులగుశక్తుల దోర్దండములుగను భావిం కర్ణికాకేసరములయందు సోమసూర్యాగ్ని మండలములను గల్పిం పవలెను. శంఖచక్రగదాఖడ్గ శరచాపపాశాంకుశాద్యాయుధము లను భగవంతుని హస్తములయందును భావించి శ్రీవత్సము కౌస్తుభము వనమాలయును వక్షంబున నుండునట్లు తలంచి యంగావరణపూజ చేయవలయును.

నంద, సునంద, ప్రచండ, చండ, మహాబల, బల కముద, కుముదేక్షణు లను పేరుగల ద్వారపాలకులను నాలుగుదిక్కు లందును, గరుత్మంతుని ముందును, దుర్గ వినాయక వ్యాస విష్వ క్సేనులను దానికోణములందును, (మూలలయందును) గురు వులను వామపార్శ్వమునందును, ఇంద్రాదులగు లోకపాలురను దూర్పు మొదలగు దిక్కులందును దేవాభిముఖ ముగను, ఆయాయస్త్రనామములను ప్రత్యేకనామాక్షరముల చేత సంస్కరించి పదునారు దేవతలను బూజింపవలయును. తరు వాతఁ బరాత్పరుని నారాధింప మొదలు పెట్టవలయును. ఐశ్వ ర్యము గలిగియున్న రాజులు శ్రీచందనాద్యమూల్యవస్తువుల చేతఁ బరిమళముగలవానిగా జేయంబడియున్న జలముచే, స్వర్ణ ఘర్మానువాకమును, మహాపురుషవిద్యను, పురుషసూక్తమును, రాజనాదిసామములను బారాయణము చేయుచు నభిషేకము నుపచారము నొనరించి వస్త్రములు నుపవీతము, ఆభరణములు, పత్రములు, కుసుమములు, మాల్యములు, చందనచర్చలు లోనగువానిని ప్రీతిపురస్సరముగా నలంకరింపవలయును. నాభక్తుఁ డగువానికి నుచితములగు నుపచారములు చేసిన ఫలము గలుగును. పాద్యమాచమనీయము గంధము, పుష్పా

క్షతధూపదీపములు సమర్పించి గుడపాయసఘృతంబులను, చక్కిలములు అపూపములు, కుడుములు లోనగుభక్ష్యములు, స్వాదుతరాన్నము, మిక్కిలి విభవముగలిగిన నివేదనం బొనర్పందగును.

పవిత్రదినములయందు విశేషించి యభ్యంగముద్వర్తనము దర్పణాదర్శనము, దంతధావనాభిషేకాదులు సమర్పింపందగు. భాగ్యము కలిగియున్నయెడల నిత్యము వీని నొనరింపవలయును. స్వగృహ్యాసూక్తమునఁ జెప్పఁబడినట్లు మేఖలావర్త వేదు లేర్పఱచినకుండమునందు (హోమమార్థము త్రవ్వినగోతియందు) మండునగ్నిని స్థాపించి పాణిపరిసమూహనము చేసి పరిస్తరణప్రోక్షణంబులు గావించి వ్యాహృతులను సమిధలవైచుట యనుపద్ధతిగల యన్వాధానమును జరపి యగ్నిహోత్రునకు నుత్తరభాగంబున హోమద్రవ్యముల నునిచి ప్రోక్షణి యనఁబడుపాత్రమునఁ గలజలముచేత హుతవహునందు నన్నావాహనముచేసి పుటమువెట్టినబంగారువంటి శరీరచ్ఛాయగలిగి శంఖచక్రములు, గదాపద్మములు ధరించి మెఱయుచున్న నాల్గుబాహువులుకలిగి శాంతమూర్తి యలరుచుండఁ బీతాంబరమును ధరించి కిరీటము, కడియములు, మొలత్రాఁడు, భుజకీర్తులు లోనగుభూషణములచేత నలంకరింపంబడి, శ్రీవత్సము, కౌస్తుభము, వనమాలయు నురోభాగమున ననుపమానప్రకాశము దిక్కులవెదఁజల్లుచుండ నలరు సకలజగదాధారు నానందమయుని నన్నుఁ బూజింపవలయును ఇట్టి చిహ్నములుగల నన్ను మనము నేకాగ్రముగ నొనరించి ధ్యానింపవలయును. పిదప నాజ్యముచేఁ దడపఁబడిన యెండుకట్టెల నాయగ్నిలో

నునిచి ప్రజాపతి నింద్రు నుద్దేశించి యుత్తరదక్షిణపరిధులు మొదలుగా నగ్నినడుమ ఘృతము గాలుచుండ నాఘారహోమముల నాగ్నేయసౌమ్యములైన భాగములందు హోమము చేసి మూలమంత్రముచేతను, బురుషసూక్తమును పదాఱు మంత్రములయుపదానంబుచేత నాజ్యముచేఁ దడుపఁబడినహవిస్సుతో హోమముచేసి విధిననుసరించి ధర్మాద్యావాహుతులు వైచి హోమము ఫలియింప స్విష్టకృత్తనఁబడు నాహుతిని వైచి యాహోమాగ్నియం దున్ననన్నుఁ బూజించి సాష్టాంగనమస్కారంబుచేసి పార్షదులకు బలియిడి పిదప నాహోమస్థానము నుండి పూజాస్థానంబునకుంబోయి శ్రీమన్నారాయణమయంబగు బ్రహ్మమును సంస్మరించుచు మూలమంత్రమును యథాశక్తి యథావకాశముగా జపించి యాప్రతిమ నాచమనీయము సమర్పించి యుచ్ఛిష్టము (నైవేద్యము పట్టినది) విష్వక్సేనునకు నర్పించి శేషము తన కాహారమునిమిత్త మునుచుకొనవలయును. పరిమళమిళితతాంబూలమును సమర్పించి పుష్పముల దోసిటంబట్టుకొని పూజచేయవలయును. అమీఁద భగవత్కథాగేయములఁ బాడవలయును. నృత్యముచేయవలయును. నాచేసిన యద్భుతకార్యముల నభినయింపందగు. నాకథలఁ బాడుచుండఁగా నాలకించియుఁ దాను బఠించియు ముహూర్తకాలము నిర్వ్యాపారవృత్తి ధ్యానించి పిదపఁ బురాణస్తోత్రములను భగవంతుఁడ నగునన్ను వినుతించుచు నోదేవాదిదేవా! అనుగ్రహింప నర్హుఁడవు. అని వేఁడుచు శిరస్సు నా పాదములు సోఁక నమస్కరింపవలయును. ఆకాలమునందుఁ గుడియెడమచేతులచే నుత్తరదక్షిణపాదములను బట్టుకొనవలయు

నని శాస్త్రము తెల్పెడిని. అంతఁ బూరుషోత్తమా! కరుణాసముద్రుఁడా! సంసారము దుస్తరంబని భయంపడి నీమఱుఁగుఁ జొచ్చిన నన్నుఁ గాపాడుమని ప్రార్థించి నే నొసంగిననిర్మాల్యమును భక్తియు నాదరము వెలయ గ్రహించి శిరంబున ధరింపందగు. ఉద్వాసించుతఱిఁ బ్రతిమయందుఁ గలతేజస్సును ఆత్మ మనఃపంకజగతజ్యోతిస్సునఁ బ్రతిష్ఠింపుమా యని నన్నుఁ బ్రార్థింపందగు. *ప్రతిమాదులలో దేనిపై నెవ్వనికి శ్రద్ధకలుగునో దానియందే యాసాధకుఁడు మనస్సునిలిపి నన్నుఁగా భావించి పూజింపవలయును. సర్వాత్మకుఁడనగు నేను సర్వభూతములయందును దనయందు నుండుదును. ఇట్లు వైదిక తాంత్రికపూజావిధానముల నన్నుఁ బూజించునతఁడు తన కిష్టములగు నుభయసిద్ధులను నాయనుగ్రహమునఁ బొందును. నిత్యపూజలకుఁ బర్వోత్సవములకు మహోత్సవాదులకుఁ దగిన క్షేత్రాదు లిచ్చి నాకు మందిరము గట్టించి నాప్రతిమ నందుఁ బ్రతిష్ఠించి మనోహరములైనతోఁటలు వేయించవలయును. నిత్యపూజకునొండె, పర్వోత్సవములకునొండె, మహోత్సవములకునొండె, ఎడతెగక యవి సాగుటకై క్షేత్రములు పురములు గ్రామములు లోనగువాని నొసంగువారు నాసాలోక్యమును బొందుదురు. ప్రతిమాప్రతిష్ఠాపనముచేయువారు సార్వభౌమత్వముం బడయుదురు. మందిరము నిర్మించువారు ముల్లోకముల కధిపతులగుదురు. పూజ మొదలగుకార్యము లొనరించువారు.

---

* అర్చాదిషు యదా యత్ర శ్రద్ధామాం తత్ర చార్చయేత్, సర్వభూతేష్వాత్మని చ సర్వాత్మాహ మవస్థితః. ౪౬. అని మూలము.

బ్రహ్మలోకము నొందుదురు. [illegible] ఫలాపేక్ష గావించువారు [illegible] నొందుదురు.

ఫలములం గోరక భక్తియోగము నభ్యసించువారు (అనగా భక్తిగలిగి నన్ను [illegible]) భక్తియోగనిష్ఠుని బడయుదురు. [illegible] * నీటి బడినగాని, [illegible] నీటి బడినగాని [illegible] చేయుదురు. [illegible] గాని దాని [illegible], చేయు [illegible], [illegible] భాగముగలవారు [illegible] అనుభవింతురు. [illegible] పొందుదురు.

[illegible]

† [illegible] శ్రీకృష్ణ [illegible] గ్రహిం [illegible] [illegible] ! [illegible]

* యస్త్వ [illegible] ×3. అని మూలము. † ఇది [illegible] గ్రహింపఁబడినది.

‡ పరస్వభావకర్మాణి న ప్రశంసేన్న గర్హయేత్, విశ్వమేకాత్మకం పశ్యన్ ప్రకృత్యా పురుషేణ చ. ౧. పరస్వభావకర్మాణి యః ప్రశంసతి నిందతి, స ఆశు భ్రశ్యతే స్వార్థాదసత్యభినివేశతః. ౨. అని మూలము.

యిట్లు పలికెను. భక్తవర్యా! పరమశుభకరములగు నాధర్మము లను వివరించెదను. నీవు వాని నాకర్ణింపుము. తృప్తినొందుదువు. నాధర్మములను శ్రద్ధతో నవలంబించువారు జయింపఁదరముగాని సంసృతిసాగరమును జయింతురు. నన్నే తలంచుచు నాపై సంకల్పస్వభావమగుమనస్సును, అనుసంధానస్వభావమగుమనస్సును, అనుసంధానస్వభావమగుచిత్తము నునిచి నాధర్మములయం దాత్మనిరతిగలిగి క్రమక్రమముగా నాకొఱకై సర్వకర్మములను జేయవలయును. నాయందు భక్తిగల సాధువులుండు పవిత్రప్రదేశములను సేవింపవలయును. దేవాసురమానవులలో నాభక్తు లెవ్వరుగలరో వా రేకర్మముల నాచరింతురో వానినెఱింగి యాచరింపవలయును. ఒక్కఁడుగాఁగాని పెక్కండ్రంగలిసికాని నృత్తగీతప్రముఖరాజోపచారములచేత నాకు సంవత్సరయాత్రాదిమహోత్సవములు చేయుచుండవలయును. పాపవిముక్తమనస్కుఁడై సర్వభూతములయందును దనయందును ఆకాశమువలె లోపలవెలుపల నావరణమునదియే లేక వ్యాపించియున్న నన్నుఁ జూచుచుండవలయును. ఇదియే జ్ఞానదృష్టి. అద్దాని నాశ్రయించి యెల్లభూతముల నన్నుగా నర్చించుచు * బ్రాహ్మణునందును, జండాలునియందును, బ్రాహ్మణస్వత్వమును హరించినపాపాత్మునందును, బ్రాహ్మణున కుపకార మొనరించినపుణ్యాత్మునందును, సూర్యునియందును, మిణుఁగురునందును, సర్వభూతహితునియందును, సర్వభూతద్రోహియందును సమదృష్టిగలిగి యుండునతఁడే పండి

---

* బ్రాహ్మణే పుల్కసే స్తేనే బ్రహ్మణ్యేర్కే స్ఫులింగకే, అక్రూరే క్రూరకే చైవ సమదృక్పండితో మతః. ౧౪. అని మూలము.

తుఁడు. మానవులయం దెవ్వఁడు నాభావమును భక్తిశ్రద్ధ గలిగి సంభావించుచుండునో యాపురుషునకు శీఘ్రమే స్పర్థయు, అసూయయు, తిరస్కారము, అహంకారములు నశించును. *తాఁజేయుభగవత్కార్యమును జూచి తన్ను నవ్వుచున్న బంధువులను, శరీరాభిమానమును సిగ్గును పాఁద్రోలి సర్వభూతాంతర్యామి యగునీశ్వరుఁ డనుబుద్ధిచేత శునకములకు చండాలురకు గోవులకు గాడిదలకు నమస్కరింపవలయును. సర్వభూతములయందును నాభావము చక్కఁగాఁ గుదురుకొనుదనుక మనోవాక్కాయవ్యాపారములు నిరతము నుపాసింపవ దగును. అట్లుపాసించువానికి నలువంక సర్వము బ్రహ్మస్వరూపముగాఁ గనఁబడుచుండును. అన్నింటియందు నీశ్వరదర్శనమునఁ గలిగినజ్ఞానముచేత నిట్లు వాసుదేవమయముగాఁ జూచుచు బంధవిముక్తుఁడై సర్వోపరతి నొందును. †సర్వభూతములయందును నేనే యున్నవాఁడనని మనోవాక్కాయవృత్తులచేత నాభావము కలిగియుండుటే సమస్తసులభోపాయములయందు ముఖ్యమగునుపాయము. ఇదియే నాసమ్మతము. సఖా! ఎవ్వఁడు నిష్కాముఁడో వానికి నాధర్మముల నాచరింప మొదలుపెట్టుటయందు సుంతయు విఘ్నము కలుగదు. ఈధర్మము నిర్గుణముగ నాచే నిశ్చితంబయ్యెను నిష్ఫలప్రయత్నముగల ధర్మమైనను గాంచుమా భగవంతునియందు సమర్పింపఁబడినదగుచున్న నది ధర్మంబే

*విసృజ్య స్మయమానాన్ స్వాన్ దృశం వ్రీడాం చ దైహికీం, ప్రణమేద్దండవద్భూమావాశ్వచండాలగోఖరం, ఈశ్వరో జీవకలయా ప్రవిష్టో భగవానితి ౧౬. అని మూలము. †అయం హి సర్వకల్పానాం సధ్రీచీనో మతో మమ, మద్భావ స్సర్వభూతేషు మనోవాక్కాయవృత్తిభిః. ౧౯. అని మూలము.

యగు. నాకుఁ బ్రీతిని గల్గించును. నిరర్థమగు నాయాసమును గల్గించునది యయ్యె నది లోకమున భయము శోకము మొదలగువానిని పలాయనము మొదలగు క్లేశములను గలిగించును గదా. అసత్యమగు మానవదేహమునందు సత్యము, అమృతము నగు నా రూపమును గాంచుటయే బుద్ధిమంతులగువారి బుద్ధియు నేర్పులుల నేర్పు నగును.

సాధుమతీ! దేవతలకుం గూడ దుర్గమంబగు నీ బ్రహ్మవాదమును సంగ్రహరూపమునను భావము విస్తరించియు నీకుఁ దెలిపితిని. విస్పష్టములగు యుక్తులుగలుగ జ్ఞానయోగమంతయు నీకు నుపదేశించితిని. దీని నెవ్వరుఁ దెలుంగునో వాఁడు సంశయములు వదలి ముక్తుఁడగును. నే నీకు విస్తరించిన యీ ప్రశ్నోత్తరములను జక్కఁగా వినునతఁడు శాశ్వతమగు రహస్యము నగు పరబ్రహ్మమును బొందును. ఈ యుపదేశమును నా భక్తులకు బోధించు బ్రహ్మవిద్యాప్రదునకు నేను నాత్మదానము చేయుదును. పరమపవిత్రమగు నీ విషయమును బఠించువాఁడు జ్ఞానదీపసహాయమున నన్నుం గనఁబఱచి దినమునకు దినము పావనత నాపాదించు. నిశ్చలమనస్సుతో శ్రద్ధతో దీని విన్న మానవుఁడు నాయందుఁ బరమభక్తిగలిగి కర్మబంధవినిర్ముక్తుఁడగును. సఖా! ఉద్ధవా! బ్రహ్మవిషయము చక్కఁగాఁ దెలిసినదియా? నీ మనమునఁ గల శోకమోహములు విడిపోయెనా? నీవీ యుపదేశమును దాంభికునకు, నాస్తికునకు, మూర్ఖునకు, విననిచ్ఛగింపనివానికి, భక్తిశూన్యునకు, దుర్వినీతునకు, దెలుపకుము. ఈ చెప్పిన దోషములు లేనివానికి బ్రాహ్మణప్రీతిగలవానికి నీయందుఁ బ్రేమముగలవానికి సాధువునకుఁ బరిశుద్ధుఁడగువా

నికిఁ జెప్పఁదగదు. స్త్రీలను శూద్రులను భక్తి కలిగినయెడల వచింపఁదగు. జిజ్ఞాసువులు (సన్న్యాసులు గానివారు) దీని నెఱిఁగినయెడలఁ దెలిసికొనఁదగినవిషయములు వేఱేవియు నుండవు. అమృతపానము చేసినవానికి నుత్తరపానకము త్రాగవలసిన యావశ్యకత గలదా! కలుగదుకదా!

జ్ఞానకర్మయోగ సాంఖ్యవంతుల భాగవతుల యుద్ధవులకుఁ గలధర్మార్థ కామమోక్షము లనబడు పురుషార్థములు నేనే యని నమ్ముము. *మనుష్యుఁడు సర్వకర్మములను వదలి నాకర్పణము చేయఁగా వానికి మేలు చేయ నేను బూనియుందును. అప్పుడే వాఁడు అమృతత్వమునొంది మోక్షభాగుఁడగును. అని యీరీతి సారమునొక్క యోగసారార్థముల నన్నిఁటిని జక్కఁ బోధింపఁగా సుస్పష్టముగ విని యుద్ధవుఁడు నా శ్రీకృష్ణపరబ్రహ్మ మాటల నాలకించి యానందబాష్పపరిప్లుతనేత్రుఁడై ప్రీతి బాష్పములచేత గద్గదకంఠుఁడై గొంతెత్తి యూరకుండి యనన్యభక్తిచేత బ్రహ్మానందమును బొందుచు చిత్త మొకటిగాఁ జేసికొని తనను సఫలమనోరథునిగా భావించుచుఁ దనను సకల భగవద్రహస్యములు నెఱుగునట్లు నను గ్రహము శాస్త్రసమ్మతముగా నొనరించి దోసిలొగ్గి శ్రీహరి కిట్లు విన్నవించెను.

బ్రహ్మాసురేంద్రవంద్యుఁడవగు పరమేశ్వరా! నన్నాశ్రయించి వదలకయున్న మోహాంధకారము తనసాన్నిధ్యమహిమచేత

* మర్త్యో యదా త్యక్తసమస్తకర్మా నివేదితాత్మా విచికీర్షితో మే, తదామృతత్వం ప్రతిపద్యమానో మయాత్మభూయాయ చ కల్పతే వై. 34.
అని మూలము.

దూరముగాఁ బరుగెత్తినది. సూర్యసన్నిధి నున్న వానికి శీతాంధకారభయములు గలుగవుకదా. అయినను బరమకారుణికుఁడగు నాలో జ్ఞానదీపము వెలిఁగించితివి. కృతజ్ఞుఁడగు వాఁడెవ్వఁడుగాని నీపాదద్వంద్వముకాదని యొండొక్కని శరణమని యాశ్రయింపఁదలంచునా? వృష్ణ్యంధకులమీఁదను, దాశార్హసాత్త్వతులమీఁదను సృష్టివర్ధనంబగు నాత్మమాయచే దృఢముగ వ్యాపింపఁజేయఁబడిన నాకుఁ గలస్నేహపాశమును నీ వాత్మజ్ఞానఖడ్గధారను దునిమితివి. మహాయోగీశ్వరా! నీకు నివే నమస్కారములు. నీపాదారవిందములమీఁద నెడతెగని భక్తి కుదురునట్లు నన్ను శాసింపుము. అని ప్రార్థించుటయు నా శ్రీకృష్ణపరమాత్మ యిట్లు పలికెను.

ఉద్ధవుఁడు శ్రీహరియనుమతిని బదరికాశ్రమమున కరుగుట.

ఉద్ధవా! నాయాజ్ఞచొప్పన బదరికాశ్రమమునకుం బొమ్ము. అది నాయాశ్రమము. అందుండి నాపాదతీర్థమగు నభ్రతటినీపావనోదకముల స్నానాచమనాదు లొనరించి పరిశుద్ధుఁడవై యలకనందానదీసందర్శనముననే సకలకల్మషవిరహితుఁడవై నారచీరలు ధరించి వన్యములగు పదార్థములుమాత్రముపయోగించుచు సుఖస్థితింగాంచి నిస్పృహుఁడవై ద్వంద్వదుఃఖములకు నోర్చి సుశీలమే యలంకారముగా నుండ నింద్రియములజయించి పరమశాంతుఁడవై నీవూహించినట్లే చిత్తము ప్రవర్తిల్లునట్లు చేసికొని జ్ఞానవిజ్ఞానములం గలిగి నాయుపదేశించినజ్ఞానమును నిరంతరము చింతించుచు నాపైననే వాఙ్మనస్సుల నునిచి నాధర్మముల నాచరింప నాసక్తికలిగి సత్త్వరజస్తమోగుణములగతులకు లోఁబడక వానికెల్లఁ బరుండవనగు

నన్నుఁ బొందెదవు. అని యీ రీతి భగవంతునిచే [illegible] లదాఁటఁ గలిగినవాఁడైన [illegible] శ్రీకృష్ణునకు నాప్రద [illegible] [illegible] దేవ [illegible] [illegible] [illegible] గలను [illegible] [illegible] [illegible] [illegible] గాత్రుని [illegible] యుగుడు నాసనమునుండి గన్నులనుండి బాష్పవారి ధారగా గాఱుచుండఁగాఁ బ్రేమాతిశయమున [illegible] శిరస్సు నా బ్రహ్మాండనాయకుని పాదములపై నిడి మ్రొక్కి [illegible] నమస్కరించి [illegible] శ్రీహరి [illegible] [illegible] బదరికాశ్రమమునకుం బ్రయాణము సాగించెను.

ఈవిధముగ మహాభాగవతులలో మేటియగు నాయుద్ధవుఁడు భగవంతుని నాజ్ఞ ననుసరించినవాఁడై బదరికాశ్రమమునకుం బోయెను. అందు జగదేకబంధుఁడగు నాలక్ష్మీనాథుని యాజ్ఞరీతి నింద్రియములను నిగ్రహించి తపమాచరించి శ్రీహరి పదమునొంద నర్హుఁడయ్యెను. యోగీశ్వరులచేఁ బూజితచరణసరసిజుండగు ముకుందుఁడు పరమభాగవతశిఖామణియగు నుద్ధవునకు నుపదేశించిన యానందమయము ప్రసన్నమగు భక్తియోగకలితమగు నీజ్ఞానామృతమునే మానవులు శ్రద్ధయు భక్తియుం గలిగి సేవింతురో వారెల్ల ముక్తులగుదురు. ఉద్ధవుఁడు ముక్తుఁ డగునని వేఱుగాఁ జెప్పవలెనా? తుమ్మెద పుష్పరసమునుబో నివృత్తిమార్గము నవలంబించువారలకు సంసారపరితాపము

దీర్చుటకుఁ వేదములనుండి జ్ఞానవిజ్ఞానసారమగు నమృత ముద్ధరించియుఁ బ్రవృత్తిమార్గావలంబకులకు జరామరణాదిభయము దొలఁగింప సముద్రమునుండి యమృతము నుద్ధరించియు నా యాయధికారులకుఁదగినట్లు తన్నాశ్రయించినవారికిఁ గోర్కెల నొసంగిన శ్రీపరమకరుణానీరధి పురుషోత్తముఁడు సర్వాద్యుఁడు వేదకర్తయునగు శ్రీమన్నారాయణమూర్తికి నమస్కరింతునని శుకయోగి పరీక్షిన్మహారాజునకుం దెలిపెను.

మహాశయులారా! శ్రీభాగవతమున నేకాదశస్కంధ మునుండి వ్రాయఁబడిన యీయమూల్యవిషయ రత్నమును దనివిచనఁ గాంచితిరి. చక్కఁ బఠింపఁదగినది. దీనిసారమును దెలుపఁబూనిన దీనికంటెఁ బెద్దదగును. కానఁ గొలఁదిపంక్తులలో ముగింప నెంచితిని. బ్రహ్మాదులు ద్వారకానగరమున కరుదెంచి భగవంతుని శ్రీకృష్ణుని మానవలోకనివాస మింకఁ జాలు. గోలోకమున కరుదెమ్మని ప్రార్థించిరి. మానవలోకమున నిఁకనుండి చేయఁదగు కార్యజాల మెద్దియని శ్రీహరియు నంతకు ముందే యాలోచించెను. బ్రహ్మాదులును దమరభ్యర్థించిన కార్యము ముగియఁగా మరల స్వస్థానమనఁదగు దివ్యపదము నలంకరింపుమా యని ప్రార్థించుట యుక్తమే. కర్మసిద్ధాంత రహస్య మిదియే. ఎవ్వరెవ్వరికర్మముల ననుసరించి వారివారికి నిగ్రహానుగ్రహరూపమగు ప్రసాదము నొసంగి శ్రీహరి కృతకృత్యుఁ డయ్యెను. నిగ్రహముకూడఁ బ్రసాదమేనా యని కొందఱకుం దోఁచు- అది వాస్తముగా ననుగ్రహమే. పరాత్పరునిచే నిగ్రహింపఁబడుటయన్నఁ దత్పాపనివృత్తిగావింపఁబడుటయే యన్ని యర్థము. భక్తున కేపదమో యాపదమే యతనికిం

గల్గును. భగవంతుని నిగ్రహానుగ్రహములకుఁ బాత్రులగు వారు పొందునది మోక్షమే యగును. సంశయము లేదు. ఎల్లరు తమతమ్ము లోనగువారి నోసరించి ప్రేమించుటకంటె భగవంతుని దూషించి యతనిచే [illegible] యనుదురేమో యీప్రశ్నము చక్కఁగా నాలోచించి చేసినది కాదనవచ్చును. ఎట్టి కర్మమున కెట్టిఫలమో యట్టులే సంగతి యుల్లగదు కర్మ ఫలమిచ్చుట భగవంతుని కార్యము కాదు. కర్మస్వరూపుఁడు కానేయయ్యు నాసిద్ధాంతము నతిక్రమించిన సర్వశక్తివ్యాఘాత దోషమున కుదాహరణభూతుఁడు కాకపోవునా. ఈ విషయమున నెంత యోచించినను కర్మసిద్ధాంతమే బలవత్తరమనియు న్యాయాన్యాయకార్యముల న్యాయాధిపతులచే నట్లే చేయించుచుండుననియుఁ దేలుచున్నది. అంతకంటె వేఱొకటియు నూహింప బ్రహ్మాదులకైన నవకాశము లేదు.

బ్రహ్మాదు లేల వచ్చిరి? అన్న దొకప్రశ్నము. రాఁబోవునది కలికాలము. ద్వాపరాంతము గాంత మైనది. కలి యడుగిడ నుంకించుచున్నది. సర్వేశ్వరుఁ డుండునంతవఱకు దానికిఁ బ్రవేశించు నవకాశము దొరకదు. దుష్కర్మములనే విశేషించి యొనరించుప్రాణికోటులు పుట్టుచున్నవారు. వారికర్మప్రవృత్తి సాగవలెను. దాని కడ్డుపడుటకు భగవంతునకు శక్తిలేదాయన గాదు. కర్మానుభవములుతప్పవన్న తనయాజ్ఞయప్రతిహతముగా సాగవలయును.

శ్లో. "యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః,
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్."

అన్నగీతావాక్యము భగవదుపదిష్టమే కదా! అట్టి కట్టడి

కలికాలమున శ్రీహరి భూలోకమునరూపమును దాల్చియుండఁ గూడదనియే బ్రహ్మాదులు ద్వారక కరుదెంచి శ్రీహరికి విన్నవించిరి. భగవంతుఁడు నంగీకరించెను.

బ్రహ్మాదు లరుదెంచి శ్రీకృష్ణుని రమ్మనుటయు శ్రీహరి నేను నట్లే యూహించితిననుచు వీర్యమదమత్తమగు నీయదు వంశము దుష్పథములం బ్రవర్తిల్లును. గాన లోకులకు బాధ కలుగును. దీనిని దుదముట్ట సంహారించి నేను మర్త్యలోకమును వదలిన, నీవంశము వారు బాధింపకయుండ జగము మనఁ గలదని పలుకుటయుఁ బిదపఁ గృష్ణుఁడు యాదవుల నెల్లఁ బిలిచి బ్రాహ్మణశాపమును దలంచి ప్రభాసతీర్థమున కరిగిన మేలని తెలుపుటయు వారెల్ల రట్లే యని యంగీకరించుటయు నెఱింగి యుద్ధవుఁడు భావికార్యగతుల నాలోచించి శ్రీహరి యింక లోకాంతరమున కరుగును యదువంశము నశించును. ద్వారక సముద్రమున మునుంగును. అని నిశ్చయించి పరమేశ్వరునికడ కరిగి స్వామీ! బ్రాహ్మణశాపమున నశింపకయుండ నీవంశము నుద్ధరింపఁజాలియు నీ వామార్గమున నాదృతిం గాంచక యీ మర్త్యలోకమును వదలిపోవఁబూనితివి. నేను నీపాదపద్మముల వదలియుండఁజాలను. నన్నుం బిలుచుకొనిపొమ్మాయని పాదములపైఁబడి యంగలార్చెను. ఉద్ధవుఁ డిట్లు ప్రార్థింపఁగా శ్రీహరి యతని కంతవేగముగ ముక్తిగలుగుమార్గము లేదని యూహించి యతనికర్మము ననుసరించి కొంతకాలము తపం బొనరించి యొందలో తనతత్త్వ ముపదేశించి పిదప ముక్తి నొందుపద్ధతి కలదని తలంచి తత్త్వము నుపదేశించెను దీనిం బట్టి యాలోచింపఁగా

శ్లో. "కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః,
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్.
కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః,
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః." ౧౭

"గహనా విషమా, దుర్జ్ఞేయా" అని శంకరభాష్యము.

అను నీగీతావాక్యమున భగవంతుఁడు స్వాభిప్రాయము నెంత చక్కఁగాఁ దెలిపెనో స్పష్టమగును. ఉద్ధవుఁ డత్యంత భక్తుఁడు. శ్రీహరియే పెక్కుతావుల నాతనిఁ జెలికాఁడా యని సంబోధించెనుకదా. అట్టి యాంతరంగికమిత్రుఁడే యైనను తత్కర్మము వెంటనే ముక్తిఁ గొనిపోవఁజాలదనియుఁ, దచ్చిత్తము పరిపక్వమగుటకుఁ దపశ్చర్య యవసరమనియు నాలోచించియే సర్వజ్ఞుఁడు కావున శ్రీహరి యతనిమనస్సు పరిపక్వమగుటకుఁ దగినయుపదేశము చేసెను. మిత్రుఁడు శిష్యుఁడు నగువాని నుద్ధరింపకపోవుటకుం గారణము కర్మమార్గము దుర్భేద్యమని తా నాజ్ఞాపించినవిషయము సిద్ధాంతము చేయుటకే కాక మఱేమగును?

తొలుదొలుత హరి యుద్ధవునకు జ్ఞాన ముపదేశించుచు నందుఁ బ్రధానముగా సమదర్శనుఁడవై తిరుగుమనెను.

శ్లో. "త్వం తు సర్వం పరిత్యజ్య స్నేహం స్వజనబంధుషు,
మయ్యావేశ్య మనస్సమ్యక్సమదృగ్విచరస్వ గామ్."

అను వాక్యమే పైయర్థమును దేటపఱచెడిని.

భూప్రదక్షిణమున ననేకలాభములు గలవు. బహువిధ కర్మజీవు లగపడుదురు. వారివారిం జూచినపుడు సమదృష్టి

స్థిరముగా నున్నదా లేదా యని పరీక్షించుకొనవచ్చును. వికారాకృతులం దిలకించినపుడును, సుందరతమాకారములఁ బరికించినపుడును సమముగా దృష్టి నిలుపవలయును అది లేదేని సమదర్శనుఁ డెట్టులగును?

"సర్వత్ర సమదర్శనః"

అనికదా భగవంతుని యాశయము. అది లేకపోయినచో నెన్నికర్మములు చేసిన నెన్నితత్త్వము లుపదేశరూపమునఁ బడసినను వ్యర్థములే యగునుగదా. ఇంద్రియనిగ్రహము ప్రధానమని తెలిపెను అది దొరకనిచో మనస్సునఁ గల భేదము తొలఁగ నవకాశమే లేదు.

శ్లో. "జ్ఞానవిజ్ఞానసంయుక్త ఆత్మభూతశ్శరీరిణాం,
ఆత్మానుభవతుష్టాత్మా నాంతరాయై ర్విహన్యసే."

అను భగవద్వాక్య మాయుపదేశసార మనవలయు. జ్ఞానమనఁగా వేదతాత్పర్యనిశ్చయము. విజ్ఞానమనఁగా దానియర్థానుభవము. ఇవి కలుగవలయును. అనఁగా స్వేచ్ఛ ననుసరించి ప్రవర్తింపక వేదవిహితమగుమార్గము నాశ్రయించి దాని యర్థముచొప్పునఁ బ్రవర్తించి యనుభవమున నది సరిపడునట్లు చేసికొనవలయుననియే పైయుపదేశవాక్యసారము. ఏసమయమున కేది యుక్తమని తోఁచునో యదియే యుత్తమమార్గమనుకొని ప్రవర్తింపరాదనియు, వేదము భగవదాజ్ఞారూపము కాన దాని ననుసరించినఁగాని భగవత్కరుణకుఁ బాత్రుఁడు కాఁజాలఁడని దానిభావము.

ఉద్ధవునకు శ్రీహరి క్రమముగా నాత్మతత్త్వప్రాప్తిసాధనముల నెఱిఁగించి బద్ధముక్తులలక్షణములు వివరించిసాధులక్షణ

భక్తిలక్షణముల విస్తరించి సత్సంగమహిమమును దెలిపి కర్మానుష్ఠానావశ్యకత్వము నుద్ఘాటించి, విద్యోదయప్రకారము తేటపఱచి, భక్తియోగము ముఖ్యమని బోధించి, ధ్యానయోగలక్షణము తెల్లముగావించి, యోగసిద్ధుల మనోగమ్యములుచేసి, ఆత్మభూతులను నిరూపించి, వర్ణాశ్రమధర్మముల నెఱుకపఱచి, జ్ఞానికిఁ గర్మాభావమని ఋజువుపఱచి, యమాదులను, భక్తిజ్ఞానక్రియాయోగములను, ద్రవ్యగుణదోషములను, తత్త్వసంఖ్యాభేదనిర్ణయమును, ప్రకృతిపురుషవివేకమును, సాంఖ్యమును, గుణవృత్తిభేదములను, భగవదారాధనవిధానమును, జ్ఞానభక్తియోగసంగ్రహవిషయముల నూఁది చెప్పెను. ఈవరుస ననుసరించియే యెల్లరు ప్రవర్తింపవలయునని కాదు. ఈవిషయములు తెలియఁదగినవి. ఇందెవ్వాని కెట్టి కర్మానుసారము మదినాటునో యద్దాని నాశ్రయింపవలయును.

ఈయుపదేశమునఁ బెక్కురూపుల భగవదారాధనక్రమము చెప్పఁబడినది. అందు

"గృహీతమూర్తిత్రయ ఈశ్వరేశ్వరో
జగాద సప్రేమమనోహరస్మితః."

అనుభావ మనేకపర్యాయములు తెలుపఁబడినది. బ్రహ్మవిష్ణుశివరూపములను సృష్టిపాలనసంహారకార్యములకొఱకు ధరించువాఁడని దానిభావము. ఈముగ్గురు తత్స్వరూపులని కదా దానిసారము. ఆతఁ డెవ్వఁడు? పరబ్రహ్మము, సర్వశబ్దవాచ్యము, సర్వాధారము, సర్వవ్యాప్తము, దానియంశముతే బ్రహ్మ విష్ణు శంకరులు. అని శ్రీమద్భాగవతమే బోధించుచుండఁగా విష్ణువే శంకరునికంటె శ్రేష్ఠుఁడని యేల నడుముగట్టు

కోని కలహామునకుఁ బూనవలయునో తోఁచకున్నది. ఆవాద మునకంటే నీచమగువాద మేమున్నది? శ్రీకృష్ణుఁడే

"విసృజ్యస్మయమానాన్ స్వాన్ దృశం వ్రీడాంచదైహికీం,
ప్రణమే ద్దండవద్భూమావాశ్వచండాలగోఖరమ్.
ఈశ్వరో జీవకళయా ప్రవిష్టో భగవానితి."

అని బోధించెనుగదా. దీనిభావ మేమి? కుక్కలకు, వానిం దినుచండాలునకు, గోవులకు. గాడిదలకు లజ్జమాని దేహాభి మానమునువదలి భేదదృష్టింబాటింపక సాష్టాంగనమస్కారము చేయవలయును. ఏభావమున? భగవంతునికళ యందున్నదని. అనఁగా సర్వత్ర వ్యాపించినతత్త్వ మొక్కటి కలదని యెఱిం గినవారికి భేదభావము కలుగదనియేకదా సారము. ఇట్టులుం డఁగా శివకేశవులలోఁ దారతమ్యము కలదనువారికి శ్రీహరి వాక్య మేమాత్ర ముపయోగించునో తెలియకున్నది. సర్వము హరిమయ మనవచ్చును. సర్వము శంకరమయ మనవచ్చును. ఎట్లు పొసఁగును? అనరాదు. ఈరెండునామములు నాపరమా త్మకుఁ గలవన్ననిశ్చయమున్న వారి కాపేరు నభేదమున బుద్ధి భేదము కలుగఁబోదు. సర్వనామములు భగవంతునకుఁ జెల్ల వనువారి కాభేదము తప్పక కలుగును. వారలపై నాశ్రీహరికిఁ గృప కలుగదనుట నిశ్చయము.

"అయం హి సర్వకల్పానాం సధ్రీచీనో మతో మమ,
మద్భావస్సర్వభూతేషు మనోవాక్కాయ కర్మభిః."

అని సులభమగు నుపాయమును శ్రీకృష్ణుఁడు తెలిపెను. ఏది యాసులభోపాయము? సర్వభూతములయందు నేనే యున్న వాఁడనని మనోవాక్కాయవృత్తులచేత నాభావము కలిగి

యుండుట. మాటలచే నీభావము తెలిపిన లాభము లేదు. దేహవ్యాపారములచేఁ దేటపఱచినంతనే లాభము లేదు. మనోవృత్తిచేతంగూడఁ దెలుపన లేను. అనఁగాఁ త్రికరణశుద్ధిగా సర్వస్థలములయందుఁ బరమాత్మ యున్నవాఁడని తనితరము లేదని యెఱింగిననే భగవంతునికరుణ కలుగును. లేకయున్న సున్నయే. మాటలవలన లాభము భోజనమే కాని వేఱొకటి దొరకదు. ఇది మాటికి మున్మాటికి సత్యము.

ఇఁక నిందు యోగవిషయము విశేషించి కలదు. దాని సార మేమనఁగా యోగాభ్యాసమునకు ఫలము ముక్తియే కాని వేఱొండు కాదు. అన నదియే ఆవిషయమును బోధించుచు లోకమునఁ గొందఱుకు యోగులు వేషధారులై పరవంచకులై తిరుగుచుందురు. వారు స్వార్థపరులు. (సాపాటు రామన్నలు) వారిమాటలకు లోఁబడరాదు అని వారి తెలిపెను. వాస్తవముగా లోకమున నిపుడు పెక్కండ్రు యోగులు కలరు. వేదాంతులు కలరు. వారు పరవంచకులగుట సత్యము. అర్థార్జనమునకై పెక్కువేషములఁ దిరుగుచుఁ బామరులం జేర్చుకొని ముక్తిప్రదాత లగుచుందురు. అట్టివారిమాటలకు లోఁబడువారు,

"రెంటికిం జెడిన రేవణ నాదున నీరజేక్షణా"

యన్నట్లే యగుదురు. యోగి సర్వదా భగవంతునిపై మదిఁ జేర్చి తద్ధ్యాననిరతుఁడై యుండుంగాని పామరులగు శిష్యులను జేర్చుకొని తిరుగుచుండఁడు. "సర్వసంగవినిర్ముక్తః" అన్న భగవద్వాక్యమేయీభావమునకుఁ బ్రమాణము. పరిపక్వజీవుఁడు దొరకినచో నాతని కుపదేశించునుగాని "యుపదేశించెదను

రందు. ముందు దక్షిణతెందు అది చూచినఁగాని నాకుఁ బైపని తోఁపదు" అని యుద్ఘోషింపఁడు కావున నట్టివారిని గాంచి మోసపోవువారు పామరులే యనక తప్పదు.

భగవదారాధనక్రమము.

దీనింగూర్చి యించుక వినుఁడు.

"అర్చాయాంస్థండిలేఽగ్నౌ వాసూర్యేఽప్సుహృది వాద్విజే,
ద్రవ్యేణ భక్తియుక్తోఽర్చేత్స్వగురుంమామమాయయా."

నన్నారాధించుమార్గము లివి. ప్రతిమయందో, భూమినలికి చక్రాకారమండలమో కమలాకారమండలమో యలరించి దానియందో, అగ్నియందో, సూర్యునందో, జలమునందో, హృదయమునందో, బ్రహ్మజ్ఞానసంపన్నుఁడగు బ్రాహ్మణునిం బ్రార్థించి యతనియందో, తనకుగురువగు నన్నుఁ గపటములేని భక్తితో నారాధింపవలయునని. ఇవియే యర్చారూపములని భగవంతుని భావము. దీనిసార మేమి?

"అర్చాదిషు యదా యత్ర శ్రద్ధామాం తత్ర చార్చయేత్,
సర్వభూతే ష్వాత్మని చ సర్వాత్మాహామవస్థితః."

అన్నభావమే కాదా. ఎవ్వనికిఁ బూర్వోక్తములగు ప్రతిమాదులయం దెప్పు డెద్దానియందు శ్రద్ధ గుదురునో యందు నన్నుఁ బూజింపవలయును. సర్వాత్మకుఁడ నగునేను సర్వభూతములయందు దనయందు నుందును. అని పై భగవద్వాక్యమునకుఁదాత్పర్యము అనఁగా నేమానవునకేయర్చారూపమందు భక్తిశ్రద్ధలు కుదురునో యందుఁబూజించిన నేనుదృప్తుఁడ నగుదునని హరి యాశయము. దీనిచేఁ బ్రతిమాదులు నిమిత్తమాత్రములే యనియు భావనయే ప్రధానమనియు సారము. విగ్రహ

ములను బూజించుటయు నందొకటి దేవాలయమున లేక యింటియందే శిలామయమూర్తిని నిలిపి దానినే పూజింపవలయునన్నది దుర్వాద మనవలయును. దేవాలయములు పామరులకొఱకు నిర్మింపఁబడినవి. ఆవిధానమే ముక్తిదాయకము గాని వేఱొకటి కాదనుట మంచివాదము కాదు. నిరాకారుఁడు నిర్వికారుఁడు నగుభగవంతు నేకాకారముగా ధ్యానించుట యుచితము గాని కరచరణాదివిభూషిత ప్రతిమయందే భావించుట శ్రేష్ఠము కాదు. మానసికార్చన ముత్తమోత్తమమని మహాత్ములనుచుందురు అదియే నిజమగుపూజ. పూజకు భక్తిప్రధానము గాని వస్తువులు కావు.

"భక్తస్య తు యథాలబ్ధైర్హృది భావేన చైవహి." ౧౧ స్కం. ౦.౧౪.

భక్తుఁ డగువాఁడు దొరకినవస్తువులతో విధియుక్తముగాఁ బూజింపవచ్చును. లేదా ఆపదార్థములను మనస్సునందే భావించి పూజింపవచ్చును. భక్తిప్రధానము గాని పూజాద్రవ్యములు ప్రధానములు కావు. అనియే దీనిసారము. ఈభావమునే శ్రీహరి గీతాశాస్త్రమునందు.

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః. ౨౬
యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణం. ౨౭
శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః,
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి. ౨౮
సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహం.

అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్,
సాధురేవసమంతవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః." 30. ౯.అ.

అని యుపదేశించెను. భక్తిప్రధానమని వస్తుసంభారము ప్రధానము కానేకాదని చేయుకర్మమునంతయు నా కర్పించినవాఁడు నాకుఁ బ్రియుఁడగునని, బాహ్యాచారము లనవసరములని,మనఃపరిశుద్ధి ప్రధానమనిగీతాభిప్రాయము.నిర్జితేంద్రియుఁడు భక్తిచేఁ బత్రమో ఫలమో జలమో యేదో యొకటి సమర్పించిన నది పరమపావనమని గ్రహింతునని హరి పలికెఁగదా. ఆభావమే పై నాయూహనుస్థిరపఱచుచున్నది. ఈయారాధనాపద్ధతి నుపదేశించువైఖరింబట్టి పరిశీలింపఁగా భగవంతుని గనుఁ మార్గములలో భక్తిగలిగి సర్వగతునిగాభగవంతు నెఱుంగుట యనునదియే యని తేలెడిని. మఱియొక్కవిశేషము గలదు.

"యథా స్వనిగమేనోక్తం ద్విజత్వం ప్రాప్య పూరుషః,
యథా యజేత మాం భక్త్యా శ్రద్ధయా తన్నిబోధ మే."ర

తమకు లోక్తమగుపద్ధతిచే సంస్కారముగొందిన బ్రహ్మక్షత్రియ వైశ్యులు, నన్నెట్లు శ్రద్ధగలిగి పూజింపవలయునో, యామార్గముం దెలిపెదనని హరి పలికెను. బ్రహ్మ క్షత్రియ వైశ్యులను ద్విజాతివారు పూజించుపద్ధతి వేఱు అనియు, ద్విజత్వములేనిశూద్రు లారాధించుపద్ధతివేఱు అనియు భావము. ఫలము సమానమనియే సారము కులధర్మములను వదలరాదని శ్రీహరి యాజ్ఞయని మనము నిశ్చయింపవలయును. దానిచే భగవంతునిదృష్టిలో నొకజాతిఎక్కుడనివేఱొకజాతిఁ తక్కువయనిభావము కాదు. సర్వవర్ణములకుఁ బూజ నమానము కాదని యీవిధితాత్పర్యము. తొలుదొలుత జాత్యుచితధర్మములనాచ

రించుచు భగవంతు నారాధించి తదనుగ్రహమునకుం బాత్రుఁడై యెప్పుడు సర్వసమత్వములవడునో సమలోష్టాశ్మ కాంచనత్వము సిద్ధించునో యప్పుడు సర్వదర్శనుఁడగు కావలయుననియు నట్టి వానికిఁ గులధర్మములుగాని యితరములగు విధినిషేధములుగాని యక్కఱలేదనియు నట్టిస్థితియందు భక్తుఁడు సర్వమును భగవంతునిగానే చూచుననియు నీయుపదేశసారతమార్గమని యెఱుంగవలయును. అట్టిజ్ఞానికిఁ గర్మాభావమే యని యుపదేశించెను. ఆయుపదేశము నేప్రధానముని యెల్లవారును గ్రహింపరాదు. అట్టి యోగ్యతగలిగినపక్షమున నాయుపదేశము పనికి వచ్చునని గ్రహింపరాదు.

"జ్ఞానవిజ్ఞానయజ్ఞేన మామిష్ట్వాత్మాన మాత్మని,
సర్వయజ్ఞపతిం మాం త్వై సంసిద్ధిం మునయోఽగమన్." ౬

అనికదా యీయుపదేశకాలమున భగవంతుఁడు పల్కెను. ఆస్థితియందు ప్రపంచధర్మముల ననుసరింపవలసిన యవసరమే యాజ్ఞానికి నుండదు. సర్వ మాజ్ఞానిచూపున కాపరమాత్మ రూపముగనే తోఁచును. ఆతని ధర్మములను మనము కూడ ననుసరించునెడల నన్నివిధములను పతనమానులము కావలయును. అట్టియోగ్యతలేక యతనిధర్మముల నవలంబింతుమేని యధఃపతితుల మగుదుము. ఎంతదనుక సర్వసమత్వ ములవడదో యంతవఱకు వర్ణాశ్రమధర్మము లాచరింపఁదగినవే యైయుండును. వదలినవాఁడు భగవత్కారుణ్యమునకుం బాత్రుఁడు కాఁడు. భగవంతుఁ డుద్ధవునకు సాంఖ్యమును బోధించెను. దాని నించుక యరయుదము

సాంఖ్యము మోక్షకారణము కాదని కొందఱందురు.

కాని దానినుండియే భేదబుద్ధి తొలఁగు నుపాయ మెఱుఁగఁ దగియుండును.

శ్లో "యద్విజ్ఞాయ పుమాౝ సద్యో
జహ్యాద్వైకల్పికం భ్రమమ్." ౧

అని పరమాత్మ తెల్పెను. భేదనిమిత్తమగుభ్రాంతి సాంఖ్యమునఁగాని తొలఁగదు. భ్రమాత్మకజ్ఞానము నశించినఁగాని పరిశుద్ధజ్ఞాన మలవడదు దానిప్రకాశమునఁగాని భగవత్తత్త్వనిధి కనఁబడదు కావున సాంఖ్య ముత్తమోత్తమము. సాంఖ్యము నెఱింగినవారు భేదవాదమును దాఁటుదురు. పరమాత్మతత్త్వ మిద్ది యని కనుంగొన నర్హులగుదురు.

శ్రీకృష్ణుఁ డీరీతిగా సమస్తధర్మము లుపదేశించి యుద్ధవునకు దృఢభక్తిజ్ఞానములు కల్పించి బదరికాశ్రమమునకుం బొమ్మని యాజ్ఞచేసెను ఏల? అనునది యొకప్రశ్నమే యగును. బదరికాశ్రమము హిమాలయమున నున్నది. అందుండువారు శీతాదిబాధల కోర్చుకొనవలయును. అంతియగాక నిర్మానుష్యభాగమగుట నిస్సంగత్వ మలవడ నది యవకాశ మొసంగును. విశేషించి యందుఁ దపస్సిద్ధు లుందురు. సత్సంగతి యన్నింటికంటె నుత్తమమని పెద్దలంగీకరించిరి ఏకాంతవాసము సత్సంగతియు నొక్కొక్కటియే భగవత్కరుణకుఁ బాత్రునిగాఁ జేయుననఁగా నిఁక నా రెండునుగూడిన నడుగనేల? మఱియొక్క విశేషము కలదు. ఆశ్రమములెల్లఁ దపోనిరతులగు మహాత్ముల తేజస్సునఁ బవిత్రములుగాఁ జేయఁబడినవి. అందు నివసించి యించుక తపోనిరతి నవలంబించినను ఫలము విశేషముగా లభించును. అందుఁ దపోవిఘ్నము గలిగించుభూతకోటి యుం

డంజాలదు. ఏవిఘ్నములేక తపస్సుసాగుట ముఖ్యముకదా. “శ్రేయాంసి బహువిఘ్నాని” యన్నమాట సుప్రసిద్ధమగు టయేకాక యనుభవైకవేద్య మగుచున్నది. కావుననే యందుల కరుగుమని హరి యాజ్ఞాపించెను. ఆయాశ్రమము నాకుఁ జక్కని యానందమును గూర్చునదియనియుఁ బలికెను. ఆమాట చేతనే మనస్సున కొకవిశ్వాస ముదయించును. దానఁ దపోనిరతి దృఢపడును. అదియేకదా కావలసినది. ఆవిషయ మెఱింగియే భగవంతుఁ డాజ్ఞాపించెను. ఇట్టి యుద్ధవోపదేశము పురుషార్థదానసమర్థమై యున్నది దీనిని జక్కఁగా నెఱింగి యిం దేయంశమునైన ననుష్ఠానమునకుం దెచ్చుకొనువారు కృతకృత్యు లగుదురు.

మహామతులారా! శ్రీకృష్ణోపదేశానంతరమున సాగిన కథ యేమని విచారింపవలయును. శ్రీకృష్ణచరిత్రములు చాలవఱకుఁ బూర్తియైనవి. ఇంక భగవంతుఁడు గోలోకమున కరుఁగదలంచినకథ వ్రాయవలయును. దానికిం ముందు శ్రీరాధామాధవులమాహాత్మ్యమును బఠింపవలయు. మానవులకుఁ దరణోపాయ మద్దానినుండియే కలుగును. కాన దానినించుక వ్రాసెదను. ఇంకను బెక్కుస్తోత్రము లున్నవి వానినెల్లఁ దడువ నవకాశములేదు. చరిత్రమునకు సంబంధించినవిషయములనే వ్రాసెదను. మన్నింతురుగాక.

సిద్ధాశ్రమమున శ్రీరాధాదర్శనము.

* రాజా! సిద్ధాశ్రమమాహాత్మ్యము నాలకింపుము. అది

* ఈకథ గర్గసంహితయందుఁగల ద్వారకాఖండమునఁ బదాఱవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినదని యెఱుంగునది. నారదముని యీ కథను దెలుపువాఁడనియు స్మరించునది.

యుత్తమోత్తమము. దానిని స్మరించినంతనే పాపము లడంగును. ఆయాశ్రమమును స్మరించినంతనే శ్రీకృష్ణునితో వియోగము కలుగదు. అట్టి సిద్ధాశ్రమమాహాత్మ్యమును బెద్దలు పెక్కురీతులం దెలుపుచుందురు. ఏమానవులుగాని దానిదర్శించినంతన విష్ణుసాలోక్యముగల్గుభాగ్యము నొందుదురు. దానిని స్పృశించినంతనే విష్ణుసామీప్యము గల్గును. అందు స్నానము చేసిన సారూప్యసిద్ధిగల్గును. అందు నివసించినయెడల సాయుజ్యసిద్ధికలుగు. శ్రీహరికి రాధికకు శాపకారణమున వియోగము గలిగియుండినతరుణమున రాధాంబిక యాక్షేత్రమాహాత్మ్యమును విని యందు నత్యంతపావనమగు తీర్థరాజమున స్నానము చేయఁదలంచెను. వైశాఖమాసమున సూర్యగ్రహణము రాఁగానాసుసమయమున రాధ కదళీవనముననున్నది. కానఁ బ్రయాణముచేయఁగోరెను. గోపికలంగూడి కదలెను శ్రీదాముని శాపము ముగియవచ్చెను. అత్తఱి శిబికనెక్కి యానర్తదేశములయందుఁ గలసిద్ధాశ్రమమునకుఁ బ్రయాణముచేసెను. భగవంతుఁడావిషయము నెఱింగి పదాఱువేల గోపికలంగూడి ముందే యందుఁ బ్రవేశించెను. రాధిక ననుసరించి యుద్ధవీరులగుయాదవు లెందఱో పోయిరి. సిద్ధాశ్రమమున కరిగి యారాధాదేవి విధివిహితముగా స్నానముచేయ నుపక్రమించెను. ఆమెతోడ నాపుణ్యతీర్థమున స్నానముచేయఁగోరియున్న ద్వారకానగరవాసులెల్ల నందుఁ జేరిరి. కాని వారినెల్లఁ బోవకుండ శస్త్రపాణులగుభటు లాజ్ఞపెట్టిరి. స్త్రీలెల్ల జలములందిగిరి. కొంద ఱందు స్నానముచేయవచ్చినదేవి యెవ్వర్తక యని యడుగసాగిరి. ఏలన నారాధాజన్మరూపము లత్యద్భుత

ములుగా నుండెను. ఈ దేవి యేమహాపురుషుని భార్యయగు? ఏయదృష్టవంతుని కుమారిత? యని గుసగుసలుపోవసాగిరి. కొందఱు శ్రీకృష్ణునికడకుంజేరి మహాత్మా! నీవు సర్వజ్ఞుడవు. నీవెఱుంగనివా త్రిభువనముల నెందైన నుండునా? ఈ దేవి వృత్తాంతము నెఱిఁగింపుమని కోరిరి. వారిప్రశ్నము నాలకించి భగవంతుఁ డిట్లు చెప్పెను.

ఈ దేవి వృషభానునిపుత్త్రిక, సుప్రసిద్ధిఁగన్న రాధిక యనఁబరఁగును. వ్రజేశ్వరి యనియు గోపికాధీశ్వరి యనియు, నీమెనే పిలుతురు స్నానార్థ మీతీర్థమునకు వచ్చెను. ఆమెకు స్నానముచేయునపుడు సందడిగలిగినట్లు తోఁపకుండఁ జేయ భటులు నిమ్మడ్డుచున్నవారు. ఆమెమహాత్మ్యమత్యద్భుతము. అని శ్రీహరి తెలుపఁగా విని మానినీమణి యనఁబరఁగు సత్యభామ శ్రీహరితో నిట్లుపలికెను. ఆమె సఖస్త్రీలలోఁ దాను శ్రేష్ఠురాలనని రూపసంపదగలదానని యూహించుకొను స్వభావము కలది శ్రీకృష్ణా! ప్రాణేశా! రాధయే రూపవతి యగునా. నేనుగాదా. రూపౌదార్యగుణములుగలదాన నని నన్నెందఱో భూషించిరి శతధన్వుఁడు నామూలమునఁగదా నీచే హతుఁడయ్యెను. అక్రూరకృతవర్మలు నాకై నీవు భయ పెట్టఁగాఁ బాఱిపోయిరి. స్యమంతకమణి నాయింట నుండును. దానిమహిమ యెల్లరకుఁ దెలిసినదియేకదా. దానిని నాతండ్రి కదా యొసంగెను. దాన నాసౌధ మెంత సంపత్సమృద్ధముగ నున్నదో నీవెఱుంగవా! నాయందుఁగల ప్రేమమునఁగదా నీవు నన్ను గరుత్మంతునిపైఁ గూరుచుండ జేసి నరకాసుర యుద్ధమును గాంచునిమిత్తము ప్రాగ్జ్యోతిషపట్టణమునకుం

గొనిపోయితివి. నాదయచేతఁగదా యాపురమునుండి నీకు భార్యలు, పెక్కండ్రు వచ్చిరి. ఛత్రము కుండలము లట నీకు దొరకలేదా. దానికిం గారణము నేనే కాదా. శ్రీకృష్ణా! నాకోరికను ఫలింపఁజేయఁగోరికదా నీ వైరావతసమానము లగు గజములను దెచ్చితివి. నాకైకదా శతమఖునితో విరోధముగొంటివి. నాయింటఁ బారిజాతమును నిలిపితివి. నీవు లోఁబడినది నాపాతివ్రత్యమును గోరియేకదా. సర్వద్రవ్యము లతో నిన్ను నారదమునికి దానమిచ్చితినే, అది నాయందు. నీకుఁ గలప్రీతిచేఁగాదా. కావున నాసమానతంగాంచు నంగ నామణు లెవ్వరును లేరనియే తలంతును. రూపౌదార్యముల నాకు నీడుచేయఁగలవారు గలరా? ఈరాధ యేపాటిది? రుక్మిణీ! నీకంటె రాధ యెక్కుడని హరి పలుకుచున్నవాఁడు. అని హెచ్చరించి తక్కుంగలహరిపత్నులఁ బురికొలిపెను. సత్యభామ యీరీతిఁ బ్రోత్సహింపఁగా స్త్రీస్వభావమున వారెల్ల శ్రీహరిం గాంచి యిట్లు ప్రశ్నించిరి.

శ్రీకృష్ణా! మున్ను రాధామాహాత్మ్యమును బెక్కుసారులు వర్ణించుచుండఁగా వింటిమి. నీ కత్యంతప్రియురాలని యెఱింగితిమి. అట్టి యాయుత్తమాంగనను జూడఁగోరెదము. ప్రజేశ్వరికదా యారాధ. నీయెడఁబాటున మిగుల ఖిన్నురాలై స్నానార్థ మరుదెంచిన యాపురంధ్రీమణిని దర్శింపఁగోరుదు మనిరి. హరియు నట్లే యగుఁగాక యని యాయష్టపత్నుల తోను, బదాఱువేలభార్యలతోను బయనము సాగించెను. అత్తఱి రాధిక బంగారుశిబికనెక్కి దాసీగణముకొలువ స్నానాము వచ్చుచుండెను. స్నానఘట్టమునకు సమీపమున నా

శిబిర యుండెను. ఆ మైదానమునకు వచ్చి యాశింగిరి గోపా
రిని రాకయుండ భటులు శస్త్రపాణులై నిలిచి గోపాలురిని
దీర్ఘజలముల దిగక యుండ వద్దుమంచిరి. రాధిక యుత్తమ
మానసమున శ్రీకృష్ణసంస్మరణములయందు గళ్లను ధ్యానించుచుఁ
దద్గతమానసయై యుండెను. మైదానమునుండియే యా రాధికను
కృష్ణపత్నులు రుక్మిణీసత్యభామాప్రభృతులు గాంచిరి. ఆదేవి
రూపమును గాంచినంతనే మోహితులై మూర్ఛనొందిరి.
సూర్యరశ్ములచే నక్షత్రములవలె రాధాతేజస్సుచేతఁ బరా
భవమునొంది యేమియుం దోఁపక తమలోఁ దాము ఇట్లు చెప్పు
కొనఁబూనిరి. అక్కలారా! యీరూపము త్రిలోకములయం గని
విని యెఱుంగము. పిన్నప్పుడే యుద్భవించినదనుచు మో
హించినప్పుడే మోహము గొందుమున్నాము కదా. ఏమి
యీరూపము? అని పలుకుచు శ్రీకృష్ణునిగూడి రాధామందిర
మునకుం బోయిరి. వారినేత్రము లా రాధారూపమునందే లగ్న
ములై మరలి రాజాలవయ్యెను.

రాధాకృష్ణసమాగమము.

* శ్రీకృష్ణమూర్తి పట్టపురాణులంగూడి వచ్చుచుం
డుటం దిలకించి గోపికలెల్ల జయజయనినాదము లొనరించిరి.
త్వరపడి రాధిక సమీపించి దోసిలొగ్గి నేత్రకమలములనుండి
యానందబాష్పకణములు జాలువారఁ రత్నసింహాసన మొసంగి
సంతోషమున నిట్లు పలికెను. పరమేశ్వరా! నీయాగమనమున
నాజన్మము ధర్మము సఫలములైనవి. సిద్ధాశ్రమస్నానము

* ఇదియు గర్గసంహిత ద్వారకాఖండమునందలి పదునేడవయధ్యా
యమునుండి సంగ్రహింపఁబడినది.

సఫలమైనది. లోకముల జయించినకంసుఁడు నీవలన భీతుఁడయ్యెను. నామాటచొప్పున శంఖచూడుఁడు నీచే హతుఁడయ్యెను. నాయందుఁ గలప్రీతిచే వ్రజమున వైభవముచూపఁబడినది. శత్రునకు మానభంగముకూడఁ జేయఁబడినది. నాకారణముననే ప్రజరక్షణార్థము గోవర్ధనపర్వత మెత్తఁబడినది. స్వేచ్ఛానురూపముగా రాసవిహారము సాగినది. ఇదంతయు నీవొనరించిన నరలోకవిడంబనము. నాసహాయమున నిన్నియు సాగించితివి!

అని పలుకుచుఁ జంద్రానన యనుచెలి పురికొలుప నారాజపత్నులనెల్ల బహూకరించెను. రుక్మిణిని జాంబవతిని, భామను, సత్యను, భద్రను, లక్ష్మణను, గాళిందిని, మిత్రవిందను, బహూకరించి వారిం గలిసి తక్కుంగలహరిపత్నుల నాదరించెను. వారి నాలింగనాదులందనిపి రాధికయిట్లుపలికెను. చంద్రుఁ డొక్కఁడే. చకోరములసంఖ్యములు. సూర్యుఁ డొకఁడు. పెక్కునేత్రములు. శ్రీకృష్ణచంద్రుఁ డొక్కఁడు. భక్తరాండ్రమగు తోఁబుట్టువులమగు మనము పెక్కండ్రము. పద్మములసారమును భృంగ మెఱుంగును. రత్నప్రభావమును బరీక్షకుఁ డెఱుంగును. విద్యాప్రభావంబును విద్వాంసుఁ డెఱుంగును. కావ్యమహిమమున గవీంద్రుఁ డెఱుంగును. వేలకువేలు జనులుండఁగా రసప్రభావమును రసికుఁడే యెఱుంగును. ఓరాజకన్యకలారా! కృష్ణప్రభావము నాలాగే కృష్ణభక్తుఁడే యెఱుంగును.

రాధికసంభాషణముల నాలకించి భీష్మకునిపుత్రికయగు రుక్మిణీదేవి సపత్నులంగూడి యిట్లు బదులుచెప్పెను. ఓవృషభానుపుత్రీ! రాధాదేవీ! నీవు ధన్యురాలవు.

నీభక్తిభావమును నీ శ్రీహరి [illegible] శ్రీకృష్ణుని
కథల సంకీర్తనములు వినుచుండువారు [illegible] నా
శ్రీహరి నీవు [illegible]
లక్షణములను [illegible]
దోఁచుచున్నది. [illegible]
[illegible] అని [illegible]
కొని తనశిబిరమునకు వచ్చెను. ఎల్లరింగూడి [illegible] సాద
రంబుగా గౌరవించెను. [illegible] కొంత
గడపి వారివారిని శిబిరములకుం బంపి [illegible]

శ్రీహరి శయనించి పలుకకుండెను. ఏల పలుకుటలేదని
రుక్మిణి హరి నడిగెను. కొంచెము మూగగుండి చిఱునవ్వున నిట్లు
భాషించెను. ఆరాధిక ప్రశ్నోత్తరాదులచే నన్ను బహుమా
నించెనుగదా. నీయుందు పరీక్షించి నామగలవాక్యంగాదే.
ప్రతిదిన మారాధ శయనింపఁబోవునపుడు పాలు త్రాగెను. నేఁ
డామె పాలు త్రాగదయ్యెను. అందువలన నాకన్నులు నిద్రా
సుఖ మనుభవింపఁజాలకున్నవి. నాకు నిద్రపట్టకుండుటను
హేతు విదియే. అని శ్రీహరిపలుకఁగాఁ జెంతనున్నసఖులం
బిలిపించి వారింగూడి పరమాదరమున సుష్ఠదుగ్ధములం
గైకొని రాధాసమీపమున కరిగెను. రాధికను సుష్ఠముగ్రైలై
శర్కరామిళితములగు దుగ్ధములం ద్రావించెను. తాంబూల
మిచ్చెను. సత్యభామాదులంగూడివచ్చి శ్రీహరి కావృత్తాం
తము నెఱింగించెను పిదప శ్రీకృష్ణపాదారవిందములను సేవిం
చెను. అత్తఱి శ్రీహరి రాధాభక్తిని వెల్లడింపఁబూని యెల్లరు
వినుచుండఁగా నిట్లుపలికెను. రుక్మిణీ! నాపాదారవిందములు

రాధాహృదయారవిందమున విరాజిల్లుచుండును. రేయింబవళ్లు ప్రశ్రయపాశబద్ధమై కదలకున్నవి. అన్నమాట లాలకించి రుక్మిణ్యాదులు శ్రీహరికి రాధపైఁ గలప్రీతికి విస్మయమొందిరి. రాధాసమానురాలు మనలో నొకతుకయు లేదని నిశ్చయించిరి.

సిద్ధాశ్రమమున రాసోత్సవము.

*శ్రీహరికి రాధికపైఁ గలయధికప్రీతి నెఱింగి రాజపుత్రికలెల్ల రాసోత్సవమును దర్శింపఁగోరి యిట్లు శ్రీహరిని బ్రార్థించిరి. మహాత్మా! నీభక్తి గలుగుటంజేసి యీగోపికలెల్ల ధన్యలే యగుదురు. రాసోత్సవమున నిన్నుంగూడి విహరించు నదృష్టముగలవార లైరికదా. మాధవా! బృందావనమున నే విధి ననుసరించి రాసోత్సవ మొనరించితివో యావిధానమును జూడఁగోరుచున్నారము. నీ వంగీకరించిన నాభాగ్యము కలుగును. రాధికయు గోపికలు వ్రజాంగనలు మేమును గలిసి రాసోత్సవ మొనరింతము. మామనోరథమును జగన్నాథా! పూర్ణమగునట్లు లొనరింపుము. రాసక్రీడ జరగనిచో మా వాంఛలు నెఱవేఱవు. ఆప్రార్థన మాలకించి వారి నారాసోత్సవమున మోహపరవశలనుగాఁ జేయ నెంచి శ్రీహరి నవ్వుచు నిట్లు పలికెను.

కాంతాముఖులారా! రాసేశ్వరి యగు రాధిక రాసోత్సవమునఁ బాల్గొన నిష్టపడునేని సాగుఁగాక. ప్రార్థించి తెలిసికొనుఁడు. అనుమాట శ్రీహరి వదనాంబుజమునుండి వెడలఁగనే రుక్మిణీ ప్రభృతి రాజపత్నులు రాధను గాంచి నమస్కరించి

* ఇదియుఁ బదునెనిమిదవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

ప్రార్థించిరి. త్రిజగన్మోహినీ! రాసేశ్వరీ! శ్రీహరిప్రియా! రాధా దేవీ! ఈ రాసోత్సవమును జూడఁ గోరుచుంటిమి. మా కోరికలు ఫలిం పఁజేయుము. నీవే గదా రాసేశ్వరి వగుదువు మా మనోరథ ములఁ దీర్పుమా యని ప్రార్థించుచుండ, గోపికామణులారా! * రాసే శ్వరుడు శ్రీహరి యగు రాసేశ్వరుడు సర్వసాక్షియు. అట్టి శ్రీహరియందుండి రాసోత్సవము నిర్వర్తించ మీరు మనస్సుగల దేని రాసోత్సవము సాగుఁగాక. నిఖిలమానవమానసముల చేతను, బ్రహ్మాదులచేతను భగవంతుని నిర్గుణస్వరూపుడు. అని రాధ పలికెను. ఆమాట లాలకించి గోపికలు శ్రీహరిని వేడిరి. శ్రీనాథుడును బ్రహ్మముహూర్తమునందు సిద్ధా శ్రమమునఁ బ్రదోషకాలమునందు రాసోత్సవమును ప్రారంభిం చెను. ఆ రాసక్రీడయందు రాధామాధవులు లోకోత్తరులై నిలువం బడిరి. వారి దాంపత్య సౌభాగ్యము గోపస్త్రీసౌందర్యముకన్న యుండెను. ఎందఱు గోపకన్యకలో ఎందఱు గుహ్యకన్యకలో యందఱును శ్రీహరిసన్నిధిని నిలిచెను. వేణు మృదంగాది వాద్యములు చెలరేగెను. కలకంఠములెల్ల నిరుపమకలస్వనములఁ బాడఁజొచ్చిరి. కాంతామణులమంజీర మృదుమధురనాదములు, మొలనూలు గజ్జలధ్వనులు కలిసి బోరుకొనియెను. అప్పుడే నాగోపాలబాలుడు కోటికంద ర్పుల మించులావణ్యముకలిగి పూలమాలికలు వెలయ కుం డలమండితుండై పీతాంబరమును దాల్చి కిరీటకటకాంగదములు

* రాసేశ్వరస్య పరమస్య సతాం కృపాళో రాసం మహోత్సవ భవేత్తు తదా త్రిరాసే, శుశ్రూషయా పరమయా పరయా చ భక్త్యా సంభా వ్య తం కిల పరిసురత ప్రియాస్తాః. అని మూలము.

వెలయ నిరుపమాన తేజం బలరారంగా రాసేశ్వరియగు రాధి కంగూడి పాడ నారంభించెను. తారాగణంబులం గూడినచం ద్రునింబోలి కనఁబడుచుండెను. ఆ రాసోత్సవము త్రియామయం దంతయు సాగినను క్షణకాల మట్లు తోఁచెను రుక్మిణీప్రభృతి రాజపత్నులమనోరథములు ఫలించెను. పరిపూర్ణుఁడై పరాత్పరుఁడై పురుషోత్తముఁడగు శ్రీకృష్ణుని దర్శించి రాసోత్సవాంత మున నిట్లు ప్రార్థించిరి

మహాత్మా! నీమనోహరరూపమును నీ రాసమండపమునందుఁ జూడనోచితిమి. బ్రహ్మానంద మనుభవించితిమి. మహర్షుల వలె మేము నున్నవారము. ఈలాటియుత్సవము వేఱొకటి కలదని వినియుండలేదు. కలుగఁబోదు. ఇందుఁ గోట్లకొలఁది గోపికలున్నవారు. పదాఱువేలపత్నులు గలరు. మా చెలికత్తె లసంఖ్యాకలు గలరు. ఎనమండ్రు పట్టపురాణులు గలరు. బృందా వనమునందు నిట్టి యుత్సవము సాగియుండునా యని తోఁచె డిని. అనుటయు నాహరి రాధికను బ్రశ్నింపుఁడు, మీమనో రథముల నామెయే తీర్చును. అనుటయు వా రారాధికను రాసోత్సవమునుగూర్చి ప్రశ్నించిరి ఆమెయు నిట్లు పలికెను. సోదరీమణులారా! బహుకాంతాగణ సమన్వితమయిసాగుట నీ రాసోత్సవము బృందావనప్రవృత్త రాసోత్సవమునకంటె మిన్నయే యనఁదగదు. బృందావనము నిరుపమానము. బహు విధభూరుహాలతా సంకీర్ణము. ప్రేమభారానతలతామండితము. మధుమత్తమధువ్రతము. ఇది సిద్ధాశ్రమము. దాని కిదిసాటి యనరాదు యమునానదీమాహాత్మ్యము వర్ణనాతీతము. మాధ వీలతామండపములు పుష్పభారావనతలతామండితములు

వర్ణింప [illegible]! [illegible] కాంత
పతుల [illegible]? [illegible] నిరుపమానములు
దివ్యమంగళ [illegible]
[illegible]
గమనంబున [illegible] బృందావన [illegible]
డాప నను [illegible]! [illegible]
లుగా వెలయు [illegible]
వర్ణింప సాధ్యమే? [illegible] బృందావన రాసోత్సవ [illegible]
రమును [illegible] గాలి [illegible]
[illegible] కన్నా?
వేణువును [illegible]
తుష్టి యొసగు శ్రీకృష్ణుని బృందావన రాసోత్సవ [illegible]
మనుమానము [illegible].

అని యిట్లు బృందావనమున నున్న సాగిన రాసవి
హారమును రాధిక వర్ణించుచుండఁగా, రుక్మిణీ ప్రముఖ కాంతా
మణులు లజ్జనొందిరి. మే మధికముగా శ్రీహరికి ప్రియులమను
గర్వమును వదలిరి. అంత శ్రీవారి సిద్ధాశ్రమమున రాసోత్సవ
మునుండి విరమించి రాధనుండి గోపీబృందము సేవించుచుండ
ఁగా భార్యలంగూడి ద్వారకానగరమును ప్రవేశించెను.
రాధాదేవి శతవర్షములు విరహముగా గ్రుండుచున్నందున
నాయార్తి పాయఁగా నా వెంత నుండెను. ఇది సిద్ధాశ్రమ
ప్రవృత్త రాసోత్సవము. ఈచరిత్రము సర్వపాపహరము. శ్రద్ధ
గాఁ బఠించుటమాత్రము చాలదు. ఆశ్రీహరిని రాసవిహారోచి

తవేషుని ధ్యానించి మనస్సున నిలుపవలయు. దాననే సకలాభీష్టములు సిద్ధించును.

మహాశయులారా! ఈరాసోత్సవమున నొకరహస్యము కలదు. రాసోత్సవ మనఁగా శ్రీకృష్ణు నారాధనక్రమముల యందు నొకపద్ధతి. కొందఱు శ్రీహరి సర్వారూపములఁబుష్పాదులఁ బూజింతురు అదియే వారిఁ దరింపఁజేయఁజాలును. కొందఱు భగవన్మంత్రమును జపింతురు. అదియే వారి నుద్ధరించును. కొందఱు మంత్రముచేత హోమముచేయుదురు. అనఁగాఁ దేజోరూపమును ధ్యానింతురని సారము. అదియే వారిని గడతేర్చును. కొందఱు మంత్రబీజముల సర్వాంగముల యందు విన్యసింతురు. న్యాసఖండమున నావిధి కలదు. అదియే వారి హరిపాదములకడకుం జేర్చును. కొంద ఱాశ్రీకృష్ణుని వర్తనములుగల గేయములఁ బాడుచు నృత్యము సల్పుదురు. అదియే వారల ముక్తులనుగాఁ జేయును. ఈమార్గములలో నెవరి కేది యుత్తమమని తోఁచునో వారు దాని నాచరింప వచ్చును. అన్నియు సమానఫలములనేయొసంగును భక్తిదృఢముగా నెలకొనిననే యీమార్గములలో నేదియేని ఫలము నిచ్చును. లేకున్న శూన్యమే. 'యావత్తైలం తావద్వ్యాఖ్యాన' మ్మనున్యాయము తప్పునా? ఇందలిరహస్యము దృఢభక్తి కలిగియున్నచో నేమార్గమున భగవంతు నారాధించినను ఫలించుననునదియే కాని యింకొక్కటి లేదు. ఇఁక ననంతరకథల నాలకింపుఁడు.

శ్రీకృష్ణమాహాత్మ్యము.

* నారదముని బదరికాశ్రమమునకుం బోయి నారాయణ మహర్షిని దర్శించెను. బదరీవనమున నానాశ్రమము లున్నవి. పరమపావనతీర్థవరము లందున్నవి. పుంస్కోకిలములు కుహూ నాదములు చేయుచుండును. దుష్టమృగములు కొన్ని కలవు గాని యవి పరమసాధువులుగా నుండెను. మహర్షి ప్రభావమున భయ మనునదియే లేక యాశ్రమము పరమశాంతమై యుండెను. మహాసౌఖ్యమునొసగు నదియున్నను ప్రవేశింప సాధ్యము గాకయున్నను సర్వజనులకు మనోహరముగా నుండెను. దానిచుట్టును మహర్షులయాశ్రమములు అనేకము లున్నవి. చందనతరువనములు వివిధసుగంధద్రవ్యకములు గలవు. పారిజాతవనములు చుట్టునున్నవి. నారదముని నారాయణముని జూచినప్పుడాముని మహర్షులనడుమఁ గూర్చుండి యధ్యాత్మరహస్యములఁ దెలుపుచుండెను. యోగులలో యోగి గురువులలో గురువు. పరమపుష్టుఁ బ్రహ్మను సృష్టించు సర్వేశుఁడై యున్న శ్రీకృష్ణుని జపము చేయుచుండెను. ఆనారాయణముని వర్యుం గాంచి నారదుఁడు వినీతుఁడై సాష్టాంగనమస్కారము లాచరించెను. నారదుం గాంచినంతనె లేచి యాలింగనమొనర్చి పరమాశీర్వాదముల నొసంగి స్నేహభావమునఁ గుశలప్రశ్నము గావించి యాతిథేయసత్కారము లాచరించి యుచితాసనమునఁ గూర్చుండఁజేసెను. మార్గాయాసము తొలంగి నారదముని సనాతనుఁడై భగవంతుఁడై సర్వైక వేదాంతముల

---

* ఇయ్యది బ్రహ్మవైవర్తపురాణమున బ్రహ్మఖండమున నిరువది తొమ్మిదవయధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

నెఱింగిన నారాయణమహామునిం గాంచి యిట్లు ప్రశ్నయ మునఁ బ్రశ్నించెను. మహాత్మా! జ్ఞానము నెఱుంగఁగోరి వచ్చితిని. నామనస్సు మిగులఁ జంచలమై నిగ్రహింపఁ దరముగాక యున్నది. మనస్సు పురికొలుపఁ బ్రాక్సుకృతవశమున నీపాదారవిందములఁ గాంచ వచ్చితిని ధన్యుఁడనైతిని ఇప్పుడు జ్ఞానవిశేషము నెఱింగి సఫలమనోరథుఁడనుగాఁ గోరివచ్చితిని. ఏచోట శ్రీకృష్ణోపాఖ్యానము వినంబడునో యాచోటు సేవింపఁదగినది. జన్మమృత్యుజరాబాధల నపహరించునదియు, బ్రహ్మావిష్ణు శివ మహేంద్రాదులు నిరంతరము ధ్యానించుచుండునదియు, మహర్షులు మననము చేయుచుండునదియు నగు శ్రీకృష్ణచరితము వినఁ గోరుచున్నాఁడ. ఎవరినుండి సృష్టి వెలసెను? సర్వేశ్వరుం డెవ్వఁడు? సర్వవ్యాపకుం డెవఁడు? సర్వకారణకారణుఁ డెవ్వఁడు? అట్టిపరమాత్మకు రూప మెద్ది? కర్మ మెట్టిది? చక్కఁగా విచారించి చెప్పి నన్నుఁ గృతార్థుని జేయుము. నీ వాగమృతమును గ్రోలఁ గోరియే యిచ్చటికి కేతెంచితిని. అను నారదుని ప్రశ్నము నాలకించి నవ్వుచు భగవంతుఁడు నారాయణమహర్షి భవసాగరతరణక్షమ మగుసత్కథను వచియింప నారంభించెను.

భగవన్నుతి.

* నారదమునీ! నీప్రశ్నము నుత్తర మిచ్చెదను భగవద్వినుతియే యందులకు సమర్థమగును. అందుఁ బ్రతిపాద్య

శ్రీనారాయణకృతకృష్ణస్తుతిః.

లంబోదరో హరిరుమాపతిరీశ శేషబ్రహ్మాదయస్సురగణా మనవో

* ఇదియుఁ బూర్వోక్తపురాణఖండమునఁ గల ముప్పదియవ యధ్యాయమునుండి గ్రహింపఁబడినది.

వస్తువు శ్రీకృష్ణపరమాత్మయే యగును. [illegible] మాయెను. ప్రపంచమెల్లఁ [illegible] యగును. [illegible]! సనకాది[illegible] ప్రముఖులు మహాత్ములు త్రిమూర్తులు [illegible] రుద్రాదులు లక్ష్మీవాణీపార్వతులు భక్తితో నీ శ్రీకృష్ణుని పాదారవిందము లను దలంచుచో నీవును [illegible]. సంసార సముద్రము మిగుల గంభీరము. అతిభయంకరము. [illegible] యము ఘోరభుజంగములు క్రీడించు [illegible] దాని నవ్వలఁ దాఁట నూహించుచో నీవు శ్రీకృష్ణ పాదార విందములదాస్యమును గోరి సేవించుము. శ్రీకృష్ణమూర్తి గోవర్ధనపర్వతము నెత్తిన [illegible]. దంష్ట్రాగ్రమునందు జలముల మునిగిన భూచక్రము నెత్తిన మహాత్ముని [illegible]! సర్వ[illegible] లో

ముకుందాత్, వాణీ శివా ప్రభృతి [illegible] భగవతశ్చరణారవిందమ్. ౧. [illegible] గవతశ్చరణారవిందమ్. ౨. గోవర్ధనోద్ధరణ [illegible] దళదాగ్రతో [illegible]), [illegible] వతశ్చరణారవిందమ్. ౩. [illegible] తస్య [illegible], [illegible] వతశ్చరణారవిందమ్. ౪. గోపాంగనా [illegible] రమణస్య పుంసః, బృందావనే విహరతో వ్రజ[illegible] శ్చరణారవిందమ్. ౫. చతుర్భి[illegible] కథితుం భువి కస్సమర్థః, త్వాం [illegible] కురు [illegible]శ్చరణారవిందమ్. ౬. యూయం వయం తస్య [illegible]

కృష్ణమూర్తి లోమములుగదా. కావున నీవా భగవత్పాదారవిందములను భజింపుమా. ఉపనిషత్తులనుండియు వేదములనుండియు నెవనికీర్తి యొలుంగఁదగునో బ్రహ్మాండంగూడ సృష్టికర్త యెవ్వఁడో యెవనిభక్తిచే జన్మమరణాదిభయములుండవో యట్టి పరమాత్మపదాంబుజములను ధ్యానింపుము. గోపికాకాంతల ముఖారవిందములకు షట్పదప్రాయుఁడై రాసేశ్వరుండై రసికారమణుఁడై (రాధాప్రాణనాథుఁడై) పరమపూరుషుఁడై బృందావనమునందు గోపవేషమున విహరించుచున్న గోపాలకృష్ణుని పాదపద్మముల నారాధింపుము. లోకములఁ బుట్టించినబ్రహ్మ యేభగవంతుని నిమేషమాత్రమున మృతినొందునో అట్టి హరిచరిత్రముల వర్ణింప నెవ్వఁడు శక్తుఁడు? నారదా! యామహానుభావుని చరణసరసిజములను గొలు

కలాకలాంశా మనవో మునీంద్రాః, కలావిశేషా భవపారముఖ్యా మహాన్విరాడ్యస్య కలావిశేషః. ౭. సహస్రశీర్షా శిరసః ప్రదేశే బిభర్తి సిద్ధార్థసమం చ విశ్వమ్, కూర్మే చ శేషో మశకో గజే యథా కూర్మశ్చ కృష్ణస్య కలాకలాంశః. ౮. గోలోకనాథస్య విభోర్యశోఽమలం శ్రుతౌ పురాణే న హి కించన స్ఫుటం, న పాద్మముఖ్యాః కథితుం సమర్థాస్సర్వేశ్వరం తం భజ పాద్మముఖ్యమ్. ౯. విశ్వేషు సర్వేషు చ విశ్వధామ్నస్సంత్యేవ శశ్వద్విధి[illegible]ష్టుమునీంద్రాః, తేషాం చ సంఖ్యాశ్రుతయశ్చ వేదాః పరం న జానంతి తమీశ్వరం భజ. ౧౦. కరోతి సృష్టిం సవిధేర్విధాతా విధాయ నిత్యాం ప్రకృతిం జగత్ప్రసూమ్, బ్రహ్మాదయః ప్రాకృతికాశ్చ సర్వే భక్తిప్రదాం శ్రీం ప్రకృతిం భజంతి. ౧౧. బ్రహ్మస్వరూపా ప్రకృతిర్నభిన్నా యథా చ సృష్టిం కురుతే సనాతనః, స్త్రియశ్చ సర్వాః కలయా జగత్సుమామాయయా చ సర్వే చ తయా విమోహితాః. ౧౨. నారాయణీ సాపరమాసనాతనీశక్తిశ్చ

వ్రము. నీవు మేను శ్రీకృష్ణుని [illegible] మునీం ద్రులు త్రిమూర్తులు [illegible] యోగుము [illegible] పరమాత్మ యం[illegible] [illegible] సహస్రశీర్షములు గల [illegible] మని మాయామన్న [illegible] శేషుడు. గజముఖుడు [illegible] శ్రీకృష్ణుని కళాకళాంశ [illegible] శ్రీకృష్ణపదపంకజములఁ దలంచు [illegible] మహేశ్వరుని [illegible] [illegible]

[illegible] ౧౩. [illegible] ౧౪. [illegible] ౧౫. [illegible] ౧౬. [illegible] ౧౭. [illegible] ౧౮. [illegible] ౧౯. [illegible] ౨౦. సావిత్రీ [illegible] దుర్గాయస్యాః పుత్రో గణేశ్వరః. ౨౧.

ఇతి నారాయణకృత భగవత్ప్రకృతి స్తోత్రం.

దెలుపఁజాలకయున్నవి. ఇఁకఁ బురాణములు పలుకఁగలవా? అట్టి పరమాత్మ పాదతామరసములను భజింపుము. ఎన్నియో బ్రహ్మాండములు కలవు. ఒక్కొక్క బ్రహ్మాండమునకుఁ ద్రిమూర్తులు గలరు. ఎన్ని బ్రహ్మాండములుగలవో, ఎందఱు త్రిమూర్తులుగలరో, వారిసంఖ్య నిర్ణయించిపల్కుటకుఁదరముగాకయుండును. అట్టి పరంధాముని పదకమలముల నాశ్రయింపుము. ఏపరమాత్మునిసాన్నిధ్యమున బ్రహ్మ సృష్టిచేయునో యామహనీయుని మాయయే మూలప్రకృతి యనంబడు ఆప్రకృతిని బ్రహ్మాదులు భజింతురు. నీవు నాప్రకృతిని భజింపుము. ప్రకృతి పరబ్రహ్మస్వరూపిణియే యగును ఆమెసాయముననే సనాతనుఁడు సృష్టి చేయఁగలుగును. సకలభాగ్యములు తత్కలాంశములు. ఎల్లరు మాయావిమోహితులే యగుదురు. పరమపూరుషుఁడగు విష్ణుమూర్తికి నారాయణి యనుపేర శక్తి యలరారును. అది సనాతనియగు. ఆమెతోఁ గూడుటచేతనే శక్తిమంతుఁ డగును. తాఁజేయఁదలఁచిన కార్యమును సాగింపఁగలఁడు. ఆమె సాయములేకున్న నేపనియుఁ జేయఁజాలఁడు. కావున నోనారదా! ఇప్పుడు నీవరిగి పెండ్లి చేసికొనుము. ఇదియే మాతండ్రియాజ్ఞ. గురునిదేశమును బాలించితివేని సర్వలోకపూజ్యుఁడవగుదువు. ఎల్లలోకములను జయింపఁగలవు.

నారదా! మఱియొక్కవిషయము గలదు. దానిం దెల్పెదను. లోకమున నెవ్వాఁడు వస్త్రాలంకారచందనాదులచేతఁ దనభార్య నలంకరించునో దానిచే నాప్రకృతి సంతృప్తినొందును. ద్విజవరేణ్యులఁ బూజింపఁగా శ్రీహరియు నానందించును గదా. సకలలోకములను దనమాయాబలమునఁ బ్రకృతి స్త్రీ

రూపములను [illegible] మూలప్రకృతిని [illegible] ని. [illegible] బుద్ధులుగల వారికి [illegible] సకల మంగళదాయిని [illegible] ంచును. మూలప్రకృతి [illegible] యగును. [illegible] విష్ణుమాయ. [illegible] శ్రీకృష్ణపర మాత్మ [illegible] ప్రకృతి [illegible] శ్రీకృష్ణ [illegible] యగును. నారాయణ ప్రియ యనియును సర్వ[illegible] యనియును, రాగాధిష్ఠాత్రి దేవి యని [illegible] బడును. [illegible] లగు. సరస్వతి యనియును [illegible] వేదమాత యన్నను, విష్ణుప్రియ యన్నను, ప్రకృతి యగు నారాయణియే. శంకరప్రియయగు దుర్గ యన్నను ప్రకృతియే. ఆ మహాదేవి యన్ని రూపములను [illegible] గణపతి ఆదిపూజ్యుడగును. నారదా! నీవడిగిన ప్రశ్నమున కీస్తుతియే యుత్తరమగును. అని పలికెను.

మహాశయులారా! [illegible] ఇంచుక యాలకింపుడు. బదరీక్షేత్రము పురాతనమగు మహా క్షేత్రము. అందు పెక్కండ్రు తపం బొనరించి సిద్ధులైరి. నర నారాయణు లందే చిరకాలతప మొనరించిరి. నారాయణముని యాదిముని యని యెఱుంగుడు. అనగా వైకుంఠవాసి యగు శ్రీమన్నారాయణమూర్తియే యాముని యగునా? అని కొందఱు ప్రశ్నింతురు. జ్ఞానోపదేశము చేయుచు జగమున

నపకారనుచేయువారల శిక్షించుటకై భగవంతుఁడే మునివేష మును దాల్చును. విశేషించి శత్రువధ చేయునవసరము గల్గినఁ దదుచితవేషమున నవతరించును. సద్విషయములన్నియు నా పరాత్పరునుండియే నేర్చుకొనవలయునుగదా. జ్ఞానోపదేశము నకై నారాయణముని యనుపేర నాపరమాత్మయే ధరణి నుండును. శత్రుమారణకర్మమున నరుని నియమించి తాను సాయముగనుండును. ఇదియే యిందుఁగల పరమార్థము. ఆనర నారాయణులే యాదిమమును లనఁబడుదురు. నారాయణ మునియే కృష్ణుఁడైన గోలోకమునుండి యవతరించు టెట్లని యడుగుదురేమో. నారాయణమునియందుఁ గలతేజస్సుకార్య మును దీర్పఁజాలదేని దానికిసాయముగా భగవంతునితేజస్సందుఁ జేరును. తేజస్సులన్నియుఁ గలిసియేకరూపతంగాంచును గదా! ఆదివ్యతేజస్సే శ్రీకృష్ణమూర్తి యని మనమర్థముచేసికొన్నచో సత్యమగుభావమును గనుఁగొన్నవార మగుదుము. పురాణము లన్నియు సమన్వయములగును. ఏశంకలులేక భగవత్తత్త్వము నారాధింపఁజాలుదుము. కుత్సితములగు ప్రశ్నములుచేయ నారంభించినఁ దనమేలు తాఁజెడఁగొట్టుకొన్నట్లగును. కావున నిందు నితరులజయించితిమికదా యని ప్రశ్నించువారు సంతో షింప నవకాశము లేదు. అంతియకాక స్వక్షేమమును జెడఁ గొట్టుకొంటిమని దుఃఖింపవలసినవారే యగుదురు. కాఁబట్టి కుప్రశ్నములుచేయక భగవంతు నారాధింపవలయును.

ఇందు స్త్రీల నెట్లు చూడవలయునో తెల్పఁబడినది. ఆది ప్రధానముగా మనప్రాచీనకాలపు నాగరకతను బోధించును.

"స్వపత్నీం పూజయేద్యోహి వస్త్రాలంకారభోజనైః,
ప్రకృతిస్తస్య సంతుష్టా యథా కృష్ణే స్వభావ్యనే."

అని కదా నారాయణోక్తి పాంచరాత్రమున. పూజ యనఁగా సంతోషింపఁజేయుట యనియర్థము. వస్త్రములచే భూషణములచే బరిమళవస్తువులచే దనభార్యను సంతోషింపఁజేయువాని మంచికార్యము నెఱింగి యా ప్రకృతి (రాధ) సంతోషించును. ద్విజులఁ బూజించిన శ్రీహరి యానందించును. ఏల! ప్రకృతి సహాయము లేక పరమేశ్వరుఁడు సృష్టి చేయఁజాలఁడు. భార్య తోడ్పాటు లేక భర్తయే కార్యమును నిర్వహింపఁ జేయఁజాలఁడు.

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం,
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి."

అని శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు సెలవిచ్చిరి. శ్రీనారాయణమునియు నీయభిప్రాయముతో

"ఆత్మేశ్వరస్యాపి యథా చ శక్తినాం
స్తయా వినా స్రష్టుమశక్త ఏవ"

అని వక్కాణించిరి. గృహస్థుఁడు గృహిణీసహాయుఁడయియే కార్యకరణక్షముఁ డగును: లేనిచో దీనుఁడగును. దక్షస్మృతి

"న కశ్చిద్యోషితశ్శక్తః ప్రసహ్య పరిరక్షితుం,
ఏతైరుపాయయోగైస్తు శక్యాస్తాః పరిరక్షితుం. ౧౦
అర్థస్య సంగ్రహే చైనాం వ్యయే చైవ నియోజయేత్,
శౌచే ధర్మేఽన్నపంక్త్యాం చ పారిణాహ్యస్య రక్షణే. ౧౧
అరక్షితా గృహే రుద్ధాః పురుషైరాప్తకారిభిః,
ఆత్మానమాత్మనా యాస్తు రక్షేయుస్తాస్సురక్షితాః ౧౨
(ఆప్తాశ్చతే ఆజ్ఞాకారిణశ్చ.) అనివ్యాఖ్య.

ఏవం స్వభావం జ్ఞాత్వాసాం ప్రజాపతినిసర్గజమ్,
పరమం యత్నమాతిష్ఠే త్పురుషో రక్షణం ప్రతి. ౧౬
ఏషోదితా లోకయాత్రా నిత్యం స్త్రీపుంసయోశ్శుభా,
ప్రేత్యేహ చ సుఖోదర్కాన్ ప్రజాధర్మాన్నిబోధ మే. ౨౫
ప్రజనార్థం మహాభాగాః పూజార్హా గృహదీప్తయః,
స్త్రియశ్శ్రియశ్చ గేహేషు న విశేషోఽస్తి కశ్చన. ౨౬
ఉత్పాదనమపత్యస్య జాతస్య పరిపాలనం,
ప్రత్యహం లోకయాత్రాయాః ప్రత్యక్షం స్త్రీనిబంధనమ్.
అపత్యం ధర్మకార్యాణి శుశ్రూషారతిరుత్తమా,
దారాధీనాస్తథాస్వర్గః పితౄణామాత్మనశ్చహ. ౨౮
(మనుస్మృతి ౯ అధ్యాయము.)

స్మృతులుకూడ భార్యను రక్షింపనిభర్తకు నిహపరసుఖములు లేవని బోధించెడిని ఇంటి పెత్తనమంతయు భార్యాధీనమనియే మనువు శాసించెను. కావున నారదోపదేశమునందలి యీవిషయమును నవనాగరికులు గ్రహించి మిట్టిపడకయుందురుగాక. ప్రాచీనులకు స్త్రీలతత్త్వముచక్కఁగాఁ దెలిసియేయుండెననియు వారికింగలలోకజ్ఞాన మనన్యాదృశమనియు గ్రహింతురుగాక.

ఈయుపదేశమునందుఁగల మఱొక్కరహస్యమును బరికింతము. భగవంతుఁడు సర్వసాక్షి, జగత్కారణము. కావునఁ దత్సాన్నిధ్యబలమున మహామాయ యనఁబడు మూలప్రకృతియే యాసర్వేశ్వరుని సగుణుం గావించి లోకప్రవృత్తి యందుఁ బ్రవర్తింపఁజేయును. భగవదిచ్ఛయేకదా మూలప్రకృతి. శక్తియనఁగా నాప్రకృతియే. తద్విరహితుఁ డశక్తుఁ డగును. ఇట్లుమహానుభావులు నిర్ణయించి స్వానుభవము నెఱిం

గించియుండు శాస్త్రము లన్నింటిని కొంత తెలిసికొనుము. ఏల నఁగాఁ జూడుము! నా సంపాదకులు గారు. తెనుఁగుల శాక్త మాటలచే గాయములు ప్పడారు వారికి భగవత్ తత్త్వము చక్కఁగాఁ దెలియదేమో యనుకొనినవారికి కలుగు చున్నది. శాక్తమతమును గురించినవారికి మాటలు వ్రాసెదను.

శాక్తము సర్వమతసారము. ఇది వేరొక మతము కాదు. శక్తి యనఁగా శివపత్నియగు పార్వతి కాదు. విష్ణుపత్ని యగు మహాలక్ష్మి కాదు. బ్రహ్మపత్నియగు సావిత్రి గాదు. ఈముగ్గురును పరిగ్రహములు, బ్రహ్మాదులకు సహాయులును, వారు ఏ శక్తిచేత బ్రహ్మాండములన్నియుగల సమస్తప్రపంచ ముతము శక్తి గాదు. త్రిమూర్తులు ఆదిశక్తి యుపాసకులే. నిష్క ళుండని, నిరంజనుండని, అవ్యక్తుండని, సర్వవ్యాపకుండని, సర్వ కారణుండని, సర్వజ్ఞుండని యుండు నన్నియు నామములచే పిలు వంబడును పరబ్రహ్మ మొకఁడుండు నెంటరు గాక యనిర్వచనీయ మహిమాన్వితుండగు పరమేశ్వరుని సంకల్పశక్తియే ప్రకృతి యనంబడును. ఆ ప్రకృతి నుపాసించుట యనఁగా సగుణబ్రహ్మము నుపాసించుట యని యర్థము. పరతత్త్వము పుంనపుంసకస్త్రీ లింగములను భేదములుగలదిగాదు సాధకుని యిచ్ఛానురూప లింగముగ నది యుండును. అర్చారూపమునదియే సర్వశబ్దము లర్థానికిం జెల్లును. స్త్రీరూపశక్తిగా నుపాసించుట దోషము గాదు. శాక్తమునందు సురాపానము మాంసభక్షణము గలవుకదా యనవచ్చును. నిజమే వానియర్థము వేఱు. తంత్రములన్నియుఁ జైవానిం దెలుపును. వానిరహస్యార్థ మెఱుఁగా నేజాతికి మాంసభక్షణము విధివిహితమో వారు

"యదన్నం పురుషో భుంక్తే తదన్నం తస్య దేవతాః"
అన్న న్యాయము ననుసరించి భగవతికి సమర్పించి భుజింపవలెను.

"నాత్మార్థం పాచయేదన్నం నాత్మార్థం పాచయేత్పశూన్,
దేవార్థే బ్రాహ్మణార్థేవా హన్యాన్మేధ్యపశూన్ ద్విజః."

అన్నయభియుక్తోక్తి సుప్రసిద్ధమే కదా. మాంసభక్షణము చేయుజాతివారుకూడ భగవతికి సమర్పించికాని భుజింపరా దనుటచే మాంసభక్షణము తగ్గించుటకే విధి ప్రవర్తించినదని గ్రహింపవలయును. మద్యము మాంసమునకంటె నిషేధము. అది యెట్లు సమర్పింపవచ్చునని యడుగుదురేమో. తంత్రము లట్లు నిర్ణయింపలేదు. మద్యమును దెచ్చి తదధిష్ఠానదేవత నం దావహించి పూజించి శుక్రశాపవిమోచనము చేసి యమృత ముగా దానిని భావించి సమర్పింపవలయునని విధి తెల్పుచు న్నవి. అదియు బ్రాహ్మణులకుం గాదు, శుభాగమపంచకమునందు విప్రజాతి కది నిషేధింపఁబడినది.

"బ్రాహ్మణో మదిరాం దత్వా బ్రాహ్మణ్యాదేవహీయతే"
అని కాళీపురాణమే తెల్పుచున్నది. కావున నేజాతి కేయాహా రము, పానము స్మృతి యనువదించునో ఆయాహారపానము లను దేవత కర్పించి పిదప గ్రహింపందగునని తాత్పర్యము. భగవతికి నివేదింపక భుజించువాఁడు పాపాత్ముఁడగునని తంత్ర ములు ఘోషించెడిని. వానిభావమేమి? భగవతీపూజేతరకాల ములలో నవి రెండును నిషేధము లనుటచే సార్వకాలికమాంస భక్షణమద్యపానములకు నిరోధముకల్గించుటకే విధి ప్రవర్తిం చెనని గ్రహింపందగునే కాని దిట్టముగాఁ ద్రాగుమని యది

విధింపలేదు. ఇట్లు గ్రహింపనిచో వేదోక్తము [illegible] నుండఁబోదు విపరీతముగా నర్థమును గ్రహించినచో, ప్రమాద[illegible] రనుట నిర్వివాదము.

కొందఱు కుమారీపూజ చేయుదురు గావున [illegible] ములు దుష్ప్రవృత్తిని బోధించుచున్నవని పలుకుదురు. పాపము! వారికిఁ బక్కానియర్థము తోఁచలేదు. కుమారీపూజ నట్టిది కాదు. అది కామ్యము. కామ్యమైన [illegible] కాదు. దానితత్త్వము నాలకింపుఁడు. కుమారీపూజ [illegible] ఊర్ధ్వ మేర్పడినది. [illegible] కుమారిం దెచ్చి సర్వాలంకారభూషితఁజేసి పీఠమునఁ గూర్చుండఁజేసి భగవతిగా భావించి తదేకాగ్రధ్యానమును నవలంబించును. [illegible] జయం [illegible] మనస్సు కామవికారము నొందరాదు. [illegible] కొనసాగిన భగవతి యనుగ్రహమునకుఁ బాత్రుఁ డగును. లేక యుండునంతయేఁ గామాసక్తి [illegible] వంశము నశించు. ఆపూజ యసిధారావ్రతమువంటిది. అట్టి యింద్రియనిగ్రహముకలవాఁడెవ్వఁడో వాఁడే యాపూజ చేయవచ్చును. ఇతరుఁడు కాఁడు. ఇట్టి వేల నిర్ణయింపవలయునో యందురా. ఆశ్రమములలో సన్న్యాస మొక్కటి! మనోవాక్కాయకర్మములలో నీషత్తైన వికారమునొందిన నాతఁడు పతితుఁడగునని స్మృతి బోధింపలేదా. అట్టినిశ్చయముకలవాఁడే యద్దానిని గ్రహింపవలయును. లేనివాఁడు మానవలయును. అంతియకాని స్మృతిని నిందింపరాదు. సన్న్యాసాశ్రమ మట్టిదో కుమారీపూజ యట్టిదని గ్రహింపవలయును. ఇట్టి వెన్నియో పద్ధతు లందుఁ గలవు. వానినెల్లఁ నిటఁ జర్చింప నవకాశము

చాలదు. దిఙ్మాత్రముగఁ బ్రదర్శించితిని. ఇఁకఁ దరువాతికథను వ్రాసెదను.

యదువులవిలయమునకు హేతువు ముసల పుట్టుట.

*భగవంతుఁడు తనయవతారఫలమును సాగించి గోలోకమున కిరుగం దలంచెను. కాని యుద్ధవునితోఁ జెప్పినప్రకారము స్వేచ్ఛాప్రవర్తకులగు యాదవులను బోలియింపకయున్న లోకమున కెంతయో పీడకలుగును. దాని నాపఁ బ్రయత్నించినవాఁడయ్యెను. ఆమహానుభావుని సంకల్పమాత్రమున యాదవులదుష్కర్మము ఫలమునీయఁబూనెను. ధర్మరాజు రాజ్యమునందుసు విశేషించి ద్వారకానగరమునందును మహోత్పాతములు పొడసూపెను. వానింగాంచి శ్రీహరి యెఱుంగనియట్లే యదువృద్ధులం బిలిచి యీమహోత్పాతములు మనవారి కశుభమును దెలియఁజేయుచున్నవి. కావునఁ బ్రభాసతీర్థమున కరుగుట లెస్సయని తెలిపెను. వారెల్ల నట్లే చేయ సమ్మతించిరి.

ఈతరుణమునందే భగవత్సంకల్పానుసారము కర్మమెల్ల యాదవులనుబురికొల్పుచుండెను. కర్మప్రోత్సాహితమై మృత్యువు వారిమ్రింగ వివృతాస్యయై యుండెను. యాదవులెల్లనందుఁ

*ఈవిషయము విష్ణుపురాణము పంచమాంశమునఁగల ముప్పదియేడవ యధ్యాయమునుండియు, శ్రీభాగవతము పదునొకండవస్కంధము మొదటి యధ్యాయమునుండియు, బ్రహ్మపురాణము నూటయొకండవయధ్యాయమునుండియు వ్రాయఁబడినది. శ్రీమహాభారతాదులఁ గలవిషయము లిందుఁ గలిపియే యుండునని యెఱుంగవలయును. భారతభాగవతములయం దీవిషయమున నించుకభేదము కనఁబడియెడిని. కాని యది ప్రధానవిషయమునకు బాధకముకాదని యెఱుంగందగు.

జొరవలసినవార లయ్యు దాని నెఱుంగ లేకుండిరి. శ్రీహరి త్వరగ గోలోకమున కరుగఁ బూనెను. కాని చేయఁదగు కార్యములు కొన్ని యవశిష్టములై యున్నవని తెలిసెను. ఆసంకల్ప మమోఘమునుగదా. ఫలింపఁ బ్రయత్నింపఁ దొడంగెను. విప్రశాపము పోయి ఫలమునీయ సిద్ధముగా నుండెను. దాని యన్నింటి ఫలముగా యాదవులలోఁ గొందఱకు బుద్ధిమాంద్యము చెందెను. వెంటనే యదుకుమారులు కృత్రిమబుద్ధులైరి. శ్రీకృష్ణునిసందర్శింప విశ్వామిత్రుఁడు, అసితుఁడు, కణ్వుఁడు, దూర్వాసుఁడు, భృగువు, అంగిరస్సు, కాశ్యపుఁడు, వామదేవుఁడు, వసిష్ఠుఁడు, నారదుఁడు లోనగుమహర్షులు చనుదెంచిరి. వారితో సంభాషించి విశేషవిషయము లెఱింగించి సత్యధర్మములను దెలిపి వారిని సాగనంపెను. పిమ్మట వారు శ్రీహరిసంకల్పప్రేరితులై పిండారకక్షేత్రమునకుం బోయిరి. అచ్చోట విహరించుచుండిన యదుకుమారు లవినీతులై సాంబునకు స్త్రీవేష మలవరించి యందును గర్భిణీచిహ్నములు గలిగించి వానిని మెల్లనఁ బిలుచుకొనిపోయి మహర్షులం గాంచి వినీతులవలె నమస్కరించి యిట్లనిరి. మహర్షులారా! మాయీకాంత గర్భవతిగనున్నది. ఏశిశువు జనించునో యని యడుగఁదలఁచియు సిగ్గువంపున నడుగఁజాలకున్నది. ఆవిషయమును మేమడుగవచ్చినారము. అతీంద్రియజ్ఞులగు మీరు మాకంతం దెల్పవలయును. ప్రసన్నులరై సెలవిండు. అని ప్రార్థించిరి.

ఆకుమారుల కుటిలవ్యాపారము నెఱింగి భావికర్మఫలములఁ బ్రోత్సాహితులై కడు నలిగి యోమందమతులారా! యీకాంత వంశనిర్మూలనక్షమం బగుముసలమును గాంచును.

కుఁడఁబోండు. అని గట్టిగాఁ బలికిరి. ఆమహర్షులపలుకులు శ్రుతి వివరములఁ జొరఁబడినంతనే దారుణంబగుభయంబు గదుర నటనుండక యాయవినీతు లప్పుడ కదలి కొంతదూరఁ మరిగి సాంబునికడుపున నమరించినకృత్రిమగర్భచిహ్నముల వదలించి చూడ నందొకముసలము కనఁబడియెను. అది యయోమయ ముగ నుండెను. దానింగాంచి మునులశాపఫలంబే యిది యనియు, వంశనాశనముచేయుననియు నెఱింగి చేతులు పిసికి కొనుచు నయ్యో! అదృష్టము విపరీతమయినకతన మన మిట్టి ప్రయత్న మొనరించితిమి. ఈకార్యము నెఱింగినంతన పెద్ద లేమందురోకదా అని యొక్కుమొగి నెల్లరు తల్లడిల్లుచు దానిం గైకొనిగృహములకుంబోయి ముఖకాంతులు వెలవెలఁబాఱఁగా రాజసభకుంబోయి యెల్లరు వినుచుండ సాగినవార్తను వదలకయుండ నుగ్రసేనునకుం దెలిపిరి. ఆహుకుఁడను నామాం తరముగల యాయుగ్రసేనుఁడును దక్కుంగలపెద్దలును బ్రా హ్మణశాప మమోఘమని యెఱింగి కడుంగడుం జింతిల్లిరి. రాజు ముసలమును దానిని బొడిచేయించి సాగరజలములఁ గలుపఁ బంచెను. వారట్లే పొడిచేసిరి. ఎంతశ్రమంపడినను ముసలమది శేష ముండెను. ఆపొడిని ముసలశేషమును సాగరమునఁ బాఱ వైచిరి. ముసలశకలమునొకచేప మ్రింగెను. ఆచూర్ణమంతయు తరంగములచే నొడ్డునకుఁ జిమ్మంబడియెను. * ఆచూర్ణము మూఁడు మొనలుగల తుంగలై మొలిచెను. ఆముసలశిష్టభాగ మును మ్రింగినచేఁపను జాలరులు వలలు వైచి పట్టుకొనిరి. వారియం దొక్కఁడు చేఁపకడుపులోనున్నలోహశలాకమును

* ఊహ్యమానాని వేలాయాం లగ్నాన్యాసన్ కిలైరకాః.

తీసికొని సమాధానము సర్వము చెప్పఁబోవుచున్నాను. భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడు త్రికాలజ్ఞుఁడగుట చేతనే యతఁడు నెఱింగియు దానికిఁ బ్రతివిధానము చేయక సర్వజ్ఞుఁడయ్యు భావికాలగతుల నాలోచించి యుపేక్ష చేయుచున్నాఁడు. అంతియ కాక తాను సత్యసంధుఁడు నాశ్చర్య సృష్టి సేయుచున్నాఁడని తెలుపుచు నుండెను.

మహాశయులారా! ఈ విషయము విచిత్రముగాఁ దోఁచును. పసులమందలో నొకటి దానిని పెంపకుఁడుట అది యొకయాశ్చర్యముగ నున్నది. ఇది దైవాంశసంభూతమని యనియుఁ దోఁచును. సాధారణముగ స్త్రీ పురుషుల పశువుల కడుపున గాడిదపిల్ల పుట్టినట్లు ప్రపంచము! అని యడుగుటయుఁ గలదు. సాధారణముగ నాలోచించిన నుచిత మనియుం దోఁచదు. ఇన్నింటికిఁ గారణము కావలయును యున్నది. కాని సూక్ష్మముగా నాలోచించిన విచారించుట సత్యము కాదు.

“అవివేకః పరమాపదాం పదమ్” అనియు,
‘ప్రాయస్సమాసన్న విపత్తికాలే ధియోऽపి పుంసాం మలినా భవంతి’
అనియుఁ బ్రాచీనోక్తులు కలవు కదా. సృష్టిక్రమము చూచినప్పుడు మేకపిల్ల కలుగుటయు, మేకకడుపున గుఱ్ఱపుపిల్ల కలుగుటయుఁ గనఁబడుచున్నవి. మానవులకు నాలుగు కాళ్ల జంతువులు కలుగుచున్నవి. పశువులకు మానవాకారరూపములుగా శిశువులు కలుగుచున్నారు. వీనికన్నిటికి కారణ మొక్కటియే. ప్రాక్కర్మమే. వేఱొక్కటి కాదు. భగవత్సంకల్ప మన్నింటికిఁ బ్రధానహేతువు. భగవత్సంకల్పము లేదన్నవారి కీసమాధానములు పనికిరావు. వారికొఱకే యివి వ్రాయఁబడను

లేదు. ఘూమశకటమునఁ బ్రయాణము చేయుచున్న వారెల్ల నది పడుటచే మృతినొందక యందొక్కరో యిరువురో జీవించుటకు హేతు వేదనవచ్చును? వారి కాసాంఘాతమరణము కలుగు దుష్కర్మము లేదనవలయునే కాని వేఱొక కారణము చెప్ప వలనుపడదుకదా. సముద్రమున వైచినపదార్థములఁ జేపలు మ్రింగుటయు సహజము. ఇనుపముక్కను మ్రింగునా యనరాదు. నిప్పులుభక్షించుజంతువులు కలవుకదా. లోకమున ననేకవిచిత్రములు కలవు. వానినిగూర్చి మన మాలోచింపము. కాని భగవద్విషయముననే యిట్టిశంకలఁ దెచ్చిపెట్టుకొందుము. మతియేమియుఁ దోఁచకపోయిన స్వభావమందుము. అంతియకాని భగవచ్ఛక్తి యమేయ మనము. తత్సంకల్ప మప్రతిహత మనియు నూహింపము. ఇదొకవిధమగు దుష్కర్మము

మహర్షులకు యోగదృష్టి కలదని యెల్ల రెఱుంగువిష యమే. దుర్వృత్తులుసాధువులఁ బరీక్షింపఁ బ్రయత్నించుటయు సర్వజనవిదితమే. దుష్టుల మాసన్నమగుతఱి నిట్లుచేయుట యుక్తమే యనవలయును. ఇట్టిఘట్టమున మహాత్మును లవ్వా రికిం దగినట్లు శాపమిచ్చుట యసంగతముకాదు. భగవంతుని సంకల్పమే మునులవాక్కుల నట్లు వెడలిచెను. అంతియకాని వేఱేదియు నందులకుం గారణముకాదు లోకసామాన్యవిషయ ములంబోల్చి భగవచ్ఛక్తినూహింపరాదు దానికిసాటియదియే కాని వేఱొక్కటికాదు. కావున సర్వాతిశయశక్తి పరాత్పరు నకుం గలదనియే నమ్మి యామహాత్ముని వినీతి ననవరతము సేవిం పవలయును. అహంకరణమునుమాని సర్వశక్తిసంపన్నుని గాల రూపు నాపరమేశ్వరు నభ్యర్థింపవలయును. అదియే సంసార

సాగరతరణోపాయము. ఇంతసులభోపాయము మఱొక్కటి కాన రాదు. ఇట్టి పరమపావనకథల నాలకింపుడు. ఇంకమీఁద ప్రియం బూనుకథయం దెందు కనిపింపఁగలదు. శ్రీకృష్ణజన్మఖండమునందుం దక్కుంగల వానికిని భేదములేదు. గోలోకగమనము, రాదు. రాధామాధవులకుఁ బట్టాభిషేకము సంగతేమగాఁ బ్రాయ నెంచినవాఁడను గాన దాని ననుసరించి కొంత వ్రాసి సకల యాదవనిధనమును దెలిపి సకల సారకథ ముగించుచున్నాను. దీనిని మన్నింపుఁడు.

ఖాండీరవనమున రాధ పట్టాభిషేకము.

*భగవంతుఁడు మర్త్యలోకమునందుండి మరల గోలోకమునకు నరుగఁబూనెను. దానికిం దగినపథమును బ్రవర్తించెను. మహోత్పాతములు దేశమునఁ గలుగుటం దలఁచి యెల్లరు శంకింపసాగిరి. శ్రీహరియు వానికి శంకించుకారణముఁ దెలిపెను. ఒక్కనాఁడు ఖాండీరవనమునకుం బోయి వటవిటపిమూలమునఁ గూరుచుండి గోపికల నెల్ల నాహ్వానించెను. ఆచోటనే మున్ను పితృపత్న్యు లన్నము పెట్టియుండిరి. ఆపవిత్రస్థానమునఁ గూరుచున్నవారి ప్రక్కన శ్రీరాధాదేవియుఁ గూరుచుండియుండెను. దక్షిణపార్శ్వమున నందుఁ డుండెను. యశోదయు నందు నంతికమున నుండెను. ఆయురువురకు దక్షిణభాగమునందు వృషభానుఁడు వానియుత్తరభాగమునఁ గలావతియు నుండిరి. తక్కుంగల గోపగోపికలును బంధువులును మిత్రులు నుండిరి. వారిం గాంచి కాంచనాంబరుఁడు

*ఈవిషయము శ్రీకృష్ణజన్మఖండము నూటయిరువదియెనిమిదవయధ్యాయమునుండి గ్రహించితిని.

కాలోచితముగ నిట్లు పలికెను. నందా! జనకా! ఒక్కవిషయ మును దెలిపెదను. అది యీకాలమునకుం దగినది. సత్యము, పరమార్థము, పరలోకసుఖావహమునగు. ఆబ్రహ్మస్తంబపర్యం తము సర్వము భ్రమమేగాని సత్యముకాదని యెఱుంగుము; విద్యుద్దీప్తిజలముల నెంతసేపుండునో జల బుద్బుద మెట్టిదో ప్రపంచమంతయు నంతమాత్రము స్థిరమని నమ్ముము. పూర్వము మథురాపురమున నీకుం దెలిపియుంటిని. తచ్ఛేషము నించుక కలదు. దానిం దెల్పెదను. కదళీవనమున యశోదకు రాధిక తెలి పెను. అదియే సత్యము. భ్రమధ్వాంతప్రదీపకము. మిథ్యయగు మాయను వదలి పరమపదమును స్మరింపుము. జన్మమృత్యు జరావ్యాధిహరము, హర్షకరము, నిరుపమానము, శోకసంతా పహరణచణము. సర్వకర్మమూలనికృంతనము నందా! నన్నే పరబ్రహ్మముగను భగవంతునిగను సనాతనుగను నిరంతరము ధ్యానింపుము నాయందుఁ బుత్త్రబుద్ధి నునుపుము. అట్లు తలంచి ధ్యానించిన ముక్తినొందుదువు. త్వరగా గోలోకమునకుం బొమ్ము. నినాశ్రయించియుండు గోలోకవాసులం బిలుచు కొని యరుగుము. కలియుగము త్వరగ వచ్చుచున్నది. అది పుణ్యకార్యములం బాడవడంచును. *అందు స్త్రీపురుషులకు నియమము లుండవు. జాతినియమము లుండవు. విప్రులు

*స్త్రీ పుంసోర్నియమో నాస్తి జాతీనాం చ తథైవ చ విప్రే సంధ్యా దికం నాస్తి చిహ్నం యజ్ఞోపవీతకమ్. ౧౨. యజ్ఞసూత్రం చ తిలకం శేషం లుప్తం సునిశ్చితం, దివావ్యవాయనిరతం విరతం ధర్మకర్మణి. ౧౩. యజ్ఞానాం చ వ్రతానాంచ తపసాం లుప్తమేవ చ, కేదారకన్యాశాపేన ధర్మో నా స్త్యేవ కేవలం. ౧౪. స్వచ్ఛందగామినీ స్త్రీణాం పతిశ్చ సతతం వశే, తాడ

సంధ్యావందనాదులు [illegible] ధరింతురు. [illegible] సత్యము. [illegible] ఖులగుదురు. [illegible] [illegible] స్త్రీలు

[illegible] సిరంతరం. ౧౬. [illegible] ౧౮. [illegible] ౧౯. [illegible] ౨౦. [illegible] ౨౧. [illegible] రాః. ౨౩. సాలగ్రామం చ తులసీం [illegible] నహి ధూర్తా [illegible] ౨౪. [illegible] పాం సర్వదీపకం, సుఖదం మోక్షదం [illegible] ౨౫. త్యక్త్వా మాం [illegible] మమ మంత్రం [illegible] మాయయా. ౨౬. [illegible] చితం తం కరిష్యతి, మహామాయా భగవతీ [illegible] ౨౭. కలేర్దశసహస్రాణి మదర్చా భువి తిష్ఠతి, తదర్ధాని చ వర్షాణాం గంగా భువన

స్వేచ్ఛాప్రవర్తనమున నుండఁగా వారిభర్తలు లోఁబడియుందురు. పనిమిటని తిట్టుచుఁ గొట్టుచు స్త్రీ తిరుగును. కుటుంబమున స్త్రీలకే ప్రాధాన్యముండును. సర్వదా స్త్రీలే యధికారమును వహింతురు. వారిభర్తలు పరాభూతులై యెల్లవేళలఁ జింతించుచుందురు.

కలియుగమునఁ దఱచుగా వనితలు జారసేవాసక్తలగుదురు. నూఱుగురు కొడుకులయం దెంతస్నేహ ముండునో జారునిపై నంతస్నేహము వారికుండును. జారునకు భక్ష్యముల నందిత్తురు, భృత్యునకుఁ గోపమున నిత్తురు. చిఱునవ్వులయఁ గటాక్షవీక్షణముల నమృతమును వర్షించుదృష్టుల జారునిం జూతురు. విషమదృష్టిం బతిం గాంతురు. మర్యాదయు స్నేహము స్త్రీలకు జారునియందే యుండును. మఱియు జారునిబంధువులపై నుండును, కరప్రహారముల భర్త నాదరింతురు. స్వాద్వ

పావన.౨౮.తులసీ విష్ణుభక్తాశ్చ యూపద్గంగాచ కీర్తనమ్, పురాణాని చ స్వల్పాని తావదేవ మహీతలే. ౨౯. మమ చోత్కీర్తనం నాస్తి ఏతదంతే కలౌ వ్రజ,ఏకవర్ణా భవిష్యంతి కిరాతా బలినశ్శఠాః. ౩౦.పిత్రోస్సేవా గురోస్సేవా సేవా చ దేవవిప్రయోః,వివర్జితా నరాస్సర్వే చాతిథీనాం తథైవ చ. ౩౧.సస్యహీనా భవేత్పృథ్వీ సా చావృష్ట్యా నిరంతరం,ఫలహీనోఽపి వృక్షాశ్చ జలహీనా సరిత్తథా. ౩౨. వేదహీనో బ్రాహ్మణశ్చ బలహీనశ్చ భూపతిః, జాతిహీనా జనాస్సర్వే మ్లేచ్ఛో భూపో భవిష్యతి. ౩౩. భృత్యవత్తాడయేత్తాతం పుత్రశ్శిష్యస్తథా గురుం, కాంతం చ తాడయేత్కాంతా లుబ్ధకుక్కుటవద్గృహీ. ౩౪. నశ్యంతి సకలా లోకాః కలౌ శేషే చ పాపినః, సూర్యాణాం మాత పాత్కేచిజ్జలౌఘేనాపి కేచన. ౩౫. శ్రీకృష్ణజన్మఖండము. ౧౨౮ అధ్యాయము.

స్నానము భక్తిశ్రద్ధలతో [illegible] సర్వదా దేహముల నలంకరించుకొనుట [illegible] కర్మ ముల నాచరించుచుండుట [illegible], [illegible], నాత్మను [illegible] అతిథుల సేవించుటయు [illegible] సాధనమగును.

మానవులు పత్రదేవార్చనము [illegible]. విష్ణువును దవ్వభక్తులను ద్వేషింతురు. [illegible] మంత్రముల నుపాసింతురు. నాల్గువర్ణముల [illegible]. సాలగ్రామ మును, తులసిని, [illegible], గంగాజలమును [illegible] పుడు స్పృశించుట [illegible] ములను [illegible] సూత్ర దాతయు ముక్తినిచ్చు [illegible] భగవంతుని [illegible] దేవు నారాధింతురు. [illegible] బ్రాహ్మణుడు [illegible] యాకలికాలమానవుల [illegible] నూనియే దానిని [illegible] కాదు

కలియుగమున బది వేలసంవత్సరములు గడచువరకు లోకమున నాపూజ యుండును. అయిదు వేలవర్షములు భువన పావనియగు గంగయుండును. తులసియు విష్ణుభక్తులు గంగ యుఁ గోలోకపురాణములు సంతతమునకనే యుండును. అవల వానిపై భక్తితగ్గునని గ్రహింపవలయును. ప్రజానాథా! నాసంకీర్తన మెప్పుడు నశించునో యది కలియుగాంతమని యెఱుంగుము. మానవు లేకజాతివారే యయ్యుందురు. కాం

తులు బలముగలిగి దుర్వృత్తులగుదురు. పితృసేవయు గురుసేవయు దేవబ్రాహ్మణసేవయు మాని మానవు లతిథిపూజయం దాసక్తిలేకయుందురు భూమి సస్యహీన యగును. అనావృష్టిచే భూమి బెండుపడును. వృక్షములు ఫలహీనములు నదులు జలవిహీనములు నగును. బ్రాహ్మణులు వేదహీనులు, రాజులు బలహీనులగుదురు. జాతిహీనులుగ జనులుందురు, మ్లేచ్ఛుఁడు రాజగును. కొడుకు తండ్రిని సేవకునివలెఁ గొట్టును శిష్యుఁడు గురువుఁ దన్నును. భార్య భర్తను బ్రహారించును. లుబ్ధకుకూటములవలె గృహస్థుండును. కలికాలముతుద నెండవేఁడిమిచేతను జలపూరముచేతను జనపదములు నశించును. భూమిమాత్రము నశింపక యుండును కలిధర్మములన నిట్టివని నమ్ముము. కలియుగము నశింపఁగా మరల సత్యప్రధానులగు మానవులు పొడసూపుదురు. దాని పేరు సత్యయుగమని కృతయుగ మనియు నగును. అని యనేకవిధముల బోధించి గోలోక గమనమున బద్ధాదరుం జేసెను.

ఆసమయమున నొకదివ్యస్యందన మరుదెంచెను. చతురోజనవిస్తీర్ణము. పంచయోజనోన్నతముగలది. పరిశుద్ధస్ఫటికసంకాశము. రత్నసారవిభూషితము. వాడిపోవనిపారిజాతప్రసూనములమాలిక లద్దాని నలంకరించియుండెను. కౌస్తుభరత్నములందుఁ జెక్కఁబడి యుండెను. అమూల్యరత్నకలశము లమర్పఁబడియుండెను. హీరమణిహారములు వ్రేలాడుచుండెను. అందెన్నియోయంతర్గృహములు కలవు. రెండువేలచక్రము లద్దానికింగలవు. అన్నిఘోటకవర్యములుగలవు. అమూల్య సూక్ష్మతర వస్త్రము దానికిం జుట్టఁబడియుండెను. గోపిక లసంఖ్యలుండిరి.

అనిరుద్ధరథము గోలోకమునుండి [illegible] వచ్చి [illegible] [illegible]
యు [illegible] దానిం [illegible]. శ్రీ[illegible] దాని
నెక్కి గొల్లగోలోకమున [illegible]. [illegible] గోపాలి
యు గోలోకమునుండి [illegible]
వారెల్ల శ్రుతి[illegible]. శ్రుతులు [illegible] [illegible].
వారెల్లఁ దమను [illegible] [illegible]
వాని నవలిరి. దివ్య[illegible]ములను గోలోక[illegible]ములను
ధరించిరి.

అంత రాధాదేవి వారలనుండి గోలోకమునకుఁ బయ
నము చేసెను. యమునా[illegible] [illegible] [illegible].
నానారత్నవిభూషితమగు [illegible] గాంచెను. దానిం
దాపున [illegible] [illegible] [illegible]
మండపములు గలవు. దాని [illegible] బృందా
వనము కలదు. అందుఁగల [illegible] గాంచెను. దాని
యుచ్ఛ్రాయము [illegible]
శాఖలద్దానికిం గలవు. ఫలములు రత్నవస్త్రములుగలిగి [illegible]
యుండెను. అందు గోపికలసంఖ్య [illegible] యుండెను.
అట్టి మనోహరమగు బృందావనము కనఁబడెను. [illegible]
య నా రాధాంబిక యందుఁ జొచ్చెను. బృందావనదేవియు నా
దేవి నెదుర్కొని నమస్కరించెను. రాసేశ్వరి నారాధించెను. సర
సాలాపములఁ బ్రొద్దుగడపెను రత్నసింహాసనమున నా రాధిక
నాసీనంగావించి వినుతించెను. శ్వేతచామరములఁగొందఱు సే
వించిరి. ఆపరమేశ్వరిం గాంచుటకు గోపికలెల్ల నరుదెంచిరి. ఎల్ల
రకు సుఖావాసములు కల్పించి రాధిక శ్రీహరిరాక కెదురు

చూచుచుండెను. నిరుపమానసుందరమందిరమున నివసించి యుండెను.

యాదవులు మృతులగుట.

* శ్రీకృష్ణమూర్తి పరిపూర్ణతముఁడు కావున నాభాండీర వనముననే యుండి గోకులవాసులకు ముక్తి నొసంగఁ దలంచెను. పంచసంఖ్యాకులు గోపకులే యప్పుడట నుండిరి. వట మూలముననే శ్రీహరి యుండెను. అత్తఱి గోకులమెల్ల వ్యాకులతం గాంచుచుండెను. బృందావనము పరిపాలకవిహీనమై తీరుతప్పి యుండెను. ఆత్మయోగమున నాభగవంతుఁ డంతయుఁ గాంచుచుండెను. వీరినెల్ల గోలోకమునకుం జేర్తుంగాక యని యూహించుచుండెను. అప్పుడు బృందావనవాసులను గోకుల వాసులను రావించి విశేషించి యూఱడించెను. వారల కిట్లు బోధించెను. గోపకులారా! బంధువులారా! సుఖము గనుఁడు. శ్రీపద మెఱుంగుఁడు. ప్రియాసమన్వితుఁడనై రాసవిహారము సల్పిన రాసమండలముగల బృందావనము చంద్రసూర్యు లుండు దాఁక నుండఁగలదు. మీరిందు నన్నారాధించుచుండుఁడు. అని పలికి వారిని సాగనంపి యందే తానుండెను.

అంతలో శేషధర్మప్రభృతులు హారపరమేష్ఠులంగూడి గ్రహములెల్ల వెంటనడువ శ్రీహరి దర్శింప నేతెంచిరి. దిక్పాలకు

* ఈవిషయము భారతభాగవతాదులనుండియుం శ్రీకృష్ణజన్మఖండము నూటయిరువదితొమ్మిదవయధ్యాయమునుండియుం గ్రహింపఁబడినది. సందర్భము ననుసరించి నడుమనడుమ కథ గ్రంథాంతరములనుండి కైకొనఁబడుచుండును. బ్రహ్మపురాణము గర్గభాగవతమునఁ గలవిషయము లిం దిమిడి యుండుననియుం గ్రహింపందగును.

లరుదెంచిరి. మనువులు మునులును వచ్చిరి. త్వరగా వారు చను దెంచి వటమూలవాసి యగుపరమేశ్వరుని దర్శించిరి. బ్రహ్మ యి ట్లని విన్నవించెను.

పరమేశ్వరా! పరిపూర్ణా! నిత్యానందా! నీవు జ్యోతి స్స్వరూపుఁడవు. ప్రకృత్యతీతుఁడవు. నిర్గుణుఁడవు. నిరాకారుఁ డవు. నిరాకారుఁడవు సాకారుఁడవు. నీ సాకారత్వము ధ్యాన హేతుకము. స్వేచ్ఛామయుఁడవు. నీకు నమస్కారము లర్పిం తుము. కారణకారణుండవు. సర్వదేవతాస్వరూపుఁడవు. జోహారు లొనరింతుము సర్వమునకు నీవే మూలమవు. సర్వేశ్వరుఁ డవు. సర్వహర్తవు. సృష్టిరూపుఁడవు. సృష్టి నిన్ను సేవించును. నీపాదారవిందరజస్సంస్పర్శమున నీభూదేవి పవిత్రురాలయ్యెను. సఫలమనోరథయు నయ్యెను. నీ విందుండక యెటిగిన శూన్య రూప యగును. నూటయిరువదియైదు సంవత్సరము లిందుం బుచ్చి తివి. ఈవసుధ నిన్నింక నెడఁబాయఁజాలదు. ఏవ నివిశోకము నాప నిందుండక నీవిరహమున నాతురయగు నట్టులోనవచ్చును. అనుచుండ మహాదేవుం డిట్లు పలికెను.

పరమేశా! ఈ బ్రహ్మ ప్రార్థింపుటం జేసి వసుంధర నివ సింప నరుదెంచితివి. భూభారమును హరించితివి. ఇంక స్వకీయ పరమపదమునకు వేంచేయవలయును. త్రిలోకములయందుఁ బృథివి ధన్యురాలు. పదారవిందచిహ్నితమగుట పరమపవిత్రు రాలయ్యెను. నీపదపద్మములఁ బ్రత్యక్షముగఁ గాంచితిమి గావున మేమెల్ల ధన్యులము. నీవు ధ్యానసాధ్యుఁడవు. దురా రాధ్యుఁడవు. ఊర్ధ్వరేతస్కులగు మునులకుంగూడ దర్శింప వలవిగానివాఁడవు. మాయందెల్లఁ బరముఁడవగు నీవు ప్రత్య

త్యముగఁ గనఁబడుచున్నాఁడవు. సర్వనివాసుఁడు వాసు వనం బడును అతనిలోమములే సకలజగంబులవు. అతనికంటె నధి కుఁడు విష్ణువు. ఆరెండుమూర్తులు నీమూర్తులు. కావుననే వాసుదేవుఁడ వనఁబడుదువు. అట్టి నీవీభూమి నున్నాఁడవు. ఎంత కాలము తపస్సుచేసినను లభింపని నీపాదారవింద మింత కాల మిందు నిలిచినదే. ఈభూభాగ మెంతధన్యమో యని రెను. అంత ననంతుఁ డిట్లు పలికెను భగవంతా! నీ వనంతుఁ డవు. నేను నీకలాంశమను. త్రుద్రమగుకూర్మమునం దొకయం శము నేనగుదును. శేషు లనంతులు. కూర్మము లనంతములు. బ్రహ్మ విష్ణు శివాత్మకు లసంఖ్యాకులు. విశ్వము లనంతములు. వారికెల్ల నీశ్వరుఁడవు నీవు. మాకెల్ల నింతకంటె సుదినము వేఱొకటి లేదు. స్వప్నమునందు నగపడనినీవు ప్రత్యక్షమైతివి. సర్వభూతాధారుఁడవు. నాథా! గోలోకమునకు వెళ్లుదువు గాక. భూలోకమును బవిత్రముచేసితివి. శోకసాగరనిమగ్న యగు భూమి నుద్ధరించితివి. అని వినుతింప దేవత లిట్లనిరి. వారిచిత్తములు భక్తిరసపూరితము లై యుండెను. ఓమహాను భావా! నిన్ను స్తోత్రము చేయుటకు వేదములు శక్తములు గా వనఁగా బ్రహ్మేశానాదులు శక్తులుగా రనఁగా నట్టి నిన్ను నుతింప మే మెంతవారము? అట్టి నీకు నమస్కారములు. అని పలికి దేవతలందఱు వెడలిపోయిరి. గోపాలకులందఱు హరిం గూడి గోకులమునకుం బోయి ద్వారకానగరమున కేగిరి. ఆనగ రము నిశ్శ్రీక మైయుండెను. బ్రహ్మశాపమున నపగత తేజమై యుండెను.

ఈవిషయము నిట్లునిచి శ్రీకృష్ణభగవంతుని ప్రయత్న

మెట్టదని యించుక పరికింపము. మహాభాగ్యశాలులగు మూడి నంతన యాదవులను ప్రభాసతీర్థమునకుఁ బోవుట వంపివైచి వారి ప్రోత్సహించియుండెను. వారును సమ్మతించియుండిరి. హాస్తి నగరమునఁ బాండవులును మహాభాగ్యశాలులం గాంచి వర్ధిల్లు చుండిరి. ధృతరాష్ట్రుఁడు గాంధారియుఁ గుంతియు విదురుం డును నగరమును వదలి తపోవనముల కరిగిరి. పాండునందనుల ధర్మరాజు జరుపుచుండెను. కొంతకాలమునకుఁ బాండునందను లేవురును ద్రౌపదియు వ్యాసుని యనుజ్ఞఁగొని ధృతరాష్ట్రా దులం జూడ వనమున కరిగిరి. వారి నర్చించిరి. మరలునప్పుడు విదురుఁడు కాంతారగహనమధ్యమునఁ జటాధారియై దిగంబరుఁడై కనఁబడి యాయాశ్రమమున నున్న జనులం గాంచి మరలిపోయెను. ధర్మరాజు తనయనుచరుల నిలిపి తా నొక్కరుండ యాతని వెంబడి పోయెను. విదురుఁడు పొదలందూఱుచుఁ బోవుచుండెను. ధర్మరాజు బిగ్గరగ ఓయీ విదురా! నేను యుధిష్ఠిరుఁడను. నిన్నుం జూడ వచ్చితిని. అని పలుకుచు సమీపమున కరిగెను. ఆమహాత్ముఁ డాతనివాక్యము విని పోవక నిలువంబడి తిరిగి చూచి వనప్రదేశమున నొక వృక్షమును జేరి నిలుచుండెను. ధర్మరాజు సమీపమునకుం బోయి యాయోగి యెదుట నిలిచెను. విదురుఁడు ధర్మజు నర్ధనిమీ లితలోచనంబులం జూచుచు నేమియుం బలుకక యూరకుం డెను. ఆర్యా! నేను ధర్మజుఁడను. నిన్నుం జూడ వచ్చితిని. నన్నుం గన్నులువిప్పి చూడుమా యని ప్రార్థించెను. ఆమాట వినఁబడినంతనే తెప్ప లెగయించి యప్పాండవాగ్రజుం జక్క-నిరీక్షించి వినిర్మలయోగము నంగీకరించి యింద్రియములను

ప్రాణముల నింద్రియప్రాణంబులం గలిపి నిజశరీరంబు వదలి యాతని యత్యద్భుతతేజస్సు ధర్మజుం బ్రవేశించెను. అత్తఱి ధర్మజునిశరీరము మిగులఁ దేజస్సుగలిగి బల మలరఁ గన్పడియెను. బుద్ధిబల మధికమయ్యెను. అందుల కతఁడు చోద్యమందెను. మహీరుహాముపజ్జ విదురునితనువుం గాంచి సమీపమునకుం బోవఁగా నది చెట్టుమూలము నాశ్రయించి విగతప్రాణమై యుండం దెలిసికొని యగ్నిసంస్కారమును జేయింప నెంచెను. అంతలో నాకాశమునుండి యో ధర్మరాజా! యీతనువు యతిత్వగౌరవోజ్జ్వలము. కావున నగ్నిసంస్కారముచేయుట పాడిగాదు మానుము. అని వినంబడఁగా నతఁ డప్పని మాని యాశ్రమంబునకుంబోయి యావార్తను దల్లిదండ్రులకు సోదరులకుం దెల్పెను. వారెల్ల నచ్చెరువందిరి. అంత ధర్మరాజాదులు కరిపురంబును జేరిరి. కొలఁదిదినములకు వ్యాసమహాముని యరుదెంచి ధృతరాష్ట్రాదులమరణము నెఱిఁగించెను పాండునందనుఁడు విలపించి యుచితరీతిఁ దిలోదకంబుల నిచ్చెను. తన రాజ్యమున మహోత్పాతంబులు తోఁచుట కెంతయు దురపిల్లుచుండెను. ఆవృత్తాంతమంతయు నెఱింగి శ్రీకృష్ణుఁడు తనకృత్య మిఁక నుంతయే కలదని యాలోచించుచుండెను.

ద్వారకానగరమున నొకనాఁటిరాత్రి దంష్ట్రాయుతంబై నీలచ్ఛాయ తనువున వెలయ నొకవనిత. గృహములం బ్రవేశించి స్త్రీల నందఱ నీడ్చుకొనిపోయినట్లు తోఁచెను. ఆమఱు దినమే యెల్లరుఁ జూచుచుండ శ్రీహరి చక్ర మంబరమున కెగసిపోయెను. గరుడకేతనము దానివెంటనే యరిగెను. హలాయు

ధునితాళధ్వజము వానివెంటం జనియెను. శ్రీకృష్ణునశ్వములు కనంబడకపోయెను ఇట్లగుటయుం గతేమియని గొల్లలు గుసగుసలు పోవసాగిరి. మహోపద్రవము సంభవించునని కొందఱు ఊహింపసాగిరి. శ్రీకృష్ణ నిర్గమనముం గాంచి యుక్కి కొందఱు సంశయింపసాగిరి. ఇట్లు గోపకులెల్ల నిరాశులై జీవచ్ఛవములం బోలియుండిరి.

అంత వృద్ధులందఱు ప్రభాసతీర్థమునకుం జనంగ దలంచి యెల్లరు కృష్ణానుమతిం బయనము సాగింప వేడిరి. శ్రీహరియు నాస్థానమండపమునం గూరుచుండి గొల్లలకు దుర్నిమిత్తములం దెలిపి వానివలనం గలుగు దుష్ఫలములం బ్రకటించి యుక్త ముహూర్తమాత్రంబైన యందు నిలువరాదని యుద్ఘాటించెను. మఱియుం బశ్చిమవాహినియగు సరస్వతీతీరంబునం గల ప్రభాసతీర్థంబునకుం బోవలయుననియు స్పష్టపఱచెను. మఱియు నిట్లు బోధించెను గోపవృద్ధులారా! మనమెల్ల నా ప్రభాసతీర్థంబున స్నానముచేసి పరిశుద్ధులమై యుపవసించి సమాహితస్వాంతులమై దేవతలం బూజింతము. పరమపావనులగు బ్రాహ్మణులకు యథోచితదానము లొసంగుదము వారలు కొంతకర్మము లొనరింతురు. దాన మనకు మేలు కలుగును. పిదప గోవుల నారాధింతము. దేవద్విజులకు గోవులకు సక్రమరీతిం బూజగావించిన సర్వారిష్టములు తొలంగును. ఉత్తమమంగళము లొనంగూడును.అభూతపరమపదంబుం బ్రాపింతుము. అని హితము తెలుప విని వారెల్ల సకలసంభారములం గైకొని ఓడలపైం గూరుచుండి సాగరము నుత్తరించి త్వరగాం బ్రభాసక్షేత్రమునకుం బోయిరి. అందు శ్రీహరి పంచినరీతిం గృత్యంబులు నిర్వర్తించిరి.

భగవంతునిచ్ఛ యప్రతిహతముగా సాగునుగదా. శ్రీహరియుం దాఁజేయఁదలంచినపని త్వరగా సాగుతరుణము వచ్చెనని యూహించెను. గంగకు జాతరచేయుచుండినయాదవులు భగవన్మాయావిమోహితులైరి. దాన విశేషించి సురాపానముచేసిరి. శ్రీహరి వారిం జూచుచుండెను. వారామదమున నొడలెఱుంగక పెచ్చుపెరిఁగినక్రోధంబున నన్యోన్యకలహప్రయత్నముచేయ నాదరణముం గాంచిరి. రెండుతెగలుగా నిల్చిరి. శరాశరాసనాదిసాధనముల ధరించిరి. ఒండొరులం దలంపడిరి చతురంగబలముల రూపుమాపిరి. అంత ద్వంద్వయుద్ధముచేయ నుపక్రమించిరి. ఇదియేమికార్యమని యాలోచించువా రొక్కరు నందు లేకుండిరి. ప్రద్యుమ్నసాంబులు, అక్రూరభోజులు, అనిరుద్ధసాత్యకులు, సుభద్రసంగ్రామజిత్తులు, సుచారుగదులు సుమిత్రసురథులు తలంపడిరి. ఆపోరు మిగుల ఘోరాకారముం దాల్చెను. తక్కుంగల వీరులెల్ల నిట్లే తలపడిరి. బాంధవమునుగాని మైత్రింగాని సేవ్యసేవకభావమునుగాని తలపోయక పోరుచుండిరి. ఆయుధములవ్రేటులచే క్షణమాత్రమున మృతినందుచుండిరి. శరములు నశించెను. కోదండములు ఖండములయ్యెను. సాధనములు లేకపోయెను. కాని యాగ్రహావేశము తగ్గదయ్యెను. తొల్లి సాంబునిగర్భమునఁ గనఁబడినముసలమును జూర్ణముచేసి సాగరజలంబులం గలిపియుండ నాచూర్ణము నలలు గట్టునకుం ద్రోయఁగా నందు మొలిచినతుంగలు కనఁబడెను. వానిని లాగుకొని పరస్పరవధప్రయత్నము చేయంబూనిన వారిజాతుఁడాపని మానిపించెను. ఇట్లు నివారించిన నాశ్రీహరి వైరిగా గ్రహించి బలభద్రుని

హరిని మార్కొనిరి. దుంగల నాయుధములుగాఁ గొన్న వా
రలం గాంచి సర్వవేత్తలగుట నాపరమేశ్వరు లిరువురును
దుంగలనే సాధనములుగాఁ బరిగ్రహించి యొక్కనిమిషమాత్ర
కాలమున వధించిరి. యదువులెల్ల నిశ్శేషమయ్యెను.

శ్రీహరి యంతట దారుకుం బిలిచి దారుకా! నీ వతిత్వ
రితగతింబోయి కరినగరంబున నర్జునుం గాంచి నామాటలుగా
యాదవనిధనముం దెల్పి యాతని దోడితెచ్చి ద్వారకానగర
మునఁగల స్త్రీబాలవృద్ధుల నెల్లం దోడ్కొనిపొమ్మని తెల్పుము.
తక్కిన యిక్కడివార్తలెల్ల నతని కెఱింగింపుము. ఇవల వెల్లడి
యయ్యెడు. అని సాగనంపెను. బభ్రువను యాదవుఁ డొకండు
మిగిలియుండఁగా నాతనితో నీ విప్పుడే యిచ్చటఁగలపరికర
ములతోడ స్త్రీలను గొనిపోయి ద్వారకానగరమును జేర్పు
ము. అన వాఁడట్లే పోవుచుండెను. శ్రీహరికిఁ జూడఁగనే యొక
బోయ యాబభ్రునిఁ దుంగతోఁ గొట్ట నానిం బడి యాతండు
మృతినొందెను. శ్రీహరి యతనిపాటు గాంచి మునిశాపము
మహత్త్వమునకు వెఱఁగందుచు గాంధారిశాపమును స్మరించి
యత్తెఱంగుననే కార్యముసాగెనని యెంచి బలరాముని
గాంచి యన్నా! మనమిరువురము తప్ప నిందుఁ బురుషులు
లేరు. సామజాదులతో నిందుఁగల కాంతల నగరమునకుం జేర్చి
వచ్చెదను. అంతదనుక నీ వీభూరుహముకడనే యుండుము.
అని సమ్మతింపఁజేసి స్త్రీబాలురను వృద్ధులం దోడ్కొనిపోయి
ద్వారకానగరమును జేర్చెను. అందు వసుదేవుని దర్శించి
మహాత్మా! మున్ను కౌరవకులక్షయమును జూచితిని.
నేఁడు సకల యాదవక్షయమును జూచితిని. మహాత్మా!

ఈనగరమునసుండ నిపుడు మనసొప్పకున్నది. అన్న వనముల కరిగెను. అన్నంగూడి తపము చేయుదును. ఇచ్చటి సర్వవిషయ ములను మీరే చూచుకొనవలయును. త్వరగ నర్జునుఁడు వచ్చును. ఎల్ల కార్యముల నాతఁడు చూచుకొనును. మీ యానతి మెయి నతఁడు వర్తించును. నేఁడో రేపో రాఁగలఁడు. అనిపలికి వసుదేవుని పాదములు తనఫాలభాగమునోఁక నమస్క రించి యడఁకువను గనఁబఱచెను. అంతకుమున్నే వసుదేవుఁ డా యాదవనిధనవృత్తాంతమును వినియుండెను. కావున శ్రీహరి పల్కిన యీమాటలకు మ్రాన్పడియెను మఱియు నన్నంగూడి తపము జేయుదు నన్న మాటకు దుఃఖము పొరలి రాఁగా శవా కృతి నుండెను. హరిమాటలు వసుదేవునవస్థయుం జూచి యం దుఁగల స్త్రీ లొక్క పెట్టున విలపించిరి మురహరుఁడు దయ పొలయ వారినందఱ నూఱడించి యర్జునుం డింతలోనన యరుగుదెంచును. మీవంతలనెల్లం దీర్చును. అని యనేకోప శమవాక్యలు పలికి తండ్రికడఁ గూరుచుండి యాతనిపాద ములను దనమృదుకరపద్మముల నొత్తుచు ననేకనీతివాక్యముల మన సూఱడిల్లఁజేసి నరుని యాగమనమును బెక్కుమాఱులు తెలిపి నీతిరహస్యముల నెఱింగినవాఁడు కావునఁ దండ్రీ! నేవ కులను గరితురంగాదులను మీరు చూచుచుండుఁడు. కర్తవ్య మిట్టిదగ్యొను. వేయుపలుకులేల? మీ రెఱుంగనివిషయ మేమి యున్నది? అని కార్యరహస్యములను స్పష్టముగాఁ దెలిపి యిట్లు యాతనిభ్రాంతిం బాపి వీడ్కొని రామునికడ కరి గెను. రాముఁ గాంచి నమస్కరించి జనకు ననుమతి నొంది వచ్చితి నని విన్నవించెను.

* శ్రీహరి యిట్లు పలుకఁగా నాలకించి భగవంతుఁడగు నా రాముఁడు నిశ్చలుండై యుండెను. తుదకా క్రమమున రాముని ముఖమునుండి భూరిభుజంగ మొక్కండు వెలువడఁగా శ్రీకృష్ణుఁడు కనుఁగొనియెను. అది యమితదైర్ఘ్యముగలిగి వేయి ఫణములు కనంబడఁగా మణులకాంతులచే నొప్పుచు మహాశ్చర్య తానుకారమగు నాకారంబు వెలయుచుండెను. యోగబలమున నా రాముఁడు తనశరీరమునువదలి యాకాశమార్గమునఁ జని సాగరమును బ్రవేశించెను. వరుణుఁడు సకలోపహారోపచా-రములం గైకొని యెదుర్కొనియెను. నాగులెల్ల నాతని సేవించెను. వాసుకి కర్కోటకతక్షకులు సాగరవాసులగు నాగు దాదులాతని గౌరవించి సేవించిరి. ఇయ్యది శ్రీహరిమహత్త్వం తరమే కాన నొండొండం గలిసికొనియెను.

బలభద్రుఁ డిట్లు శరీరమువదలి నిజధామమునకుఁ జేరఁగాఁ బరమపురుషుఁడు శ్రీకృష్ణపరమాత్మయుఁ దనయవతారమున సన్ని-కార్యము లూహించెను. ఇఁక నీయవతారమునఁ జేయఁదగిన పను లేవియు లేవని తలపోసెను. భావికార్యంబులను స్మరించెను.

* రామునిర్యాణమున బ్రహ్మభాగవతభాగవతములం దుండు శ్లోకా-ప్రాయము కనఁబడియెడిని. "రామస్సముద్రవేలాయాం యోగమాస్థాయ పౌరుషం, తత్యాజ మానుషం లోకం సంయోజ్యాత్మానమాత్మని." అని భాగవతమునఁ గలదు. "దదృశే తే ముఖాచ్చాస్య నిష్క్రామంతం మహోరగం, నిష్క్రమ్య సముఖాత్తస్య మహాభోగో భుజంగమః, ప్రయయా వర్ణవం సిద్ధైః పూజ్యమానస్తథోరగైః. తిమర్ఘ్య మాదాయ తదా జలధిస్సన్ముఖం యయౌ." అని బ్రహ్మపురాణమునఁ గలదు. ఈభావమే శ్రీమహాభారతమునఁ గలదు. విష్ణుపురాణమునందు బ్రహ్మపురాణశ్లోకములే కలవు.

బ్రహ్మశంకరాదులప్రార్థనము నూహించెను. ఇఁక నీశరీరము భూమినుండుట పాడిగాదని నిశ్చయించెను. భావికాలగతులం దలంచెను. అంత నామహానుభావుఁడు సకలశృంగారసంభృతం బగు నిజరూపంబు నుపసంహరింపం దలంచెను. పావనవృక్ష మూలమును జేరి కుడితొడపై వామపాదము నమరించి కూరుచుండెను. ఆతరుణమున నాతనిమాయ యొకవేటకాఁ డందుఁ దిరుగుచుండ నాతనిం బ్రోత్సహించి యాభగవత్పాదము మృగముఖ మనుభ్రాంతిని గల్గించెను జర యనుపేరుగల యాబోయవాఁ డది నిజముగా మృగముఖమనియే నమ్మెను. పరమేశ్వరుని మాయ బ్రహ్మాదులను భ్రాంతులనుగాఁ జేయునన నిఁక నొక వ్యాధుని మోసపుచ్చు టొకవిశేషము కాదు. మహాశయు లీవిషయము నచ్చెరువుగా భావింపరు. ఆమాయ యసామాన్యప్రజ్ఞావతి. దానిమీఱఁజాలువాఁ డొక్కపరమేశ్వరుఁడే.

* ఆవ్యాధుఁడు మున్ను ముసలమును యాదవులు చూర్ణము చేసివైచునెడ మిగిలినదానిని బాణాగ్రమున కమర్చెనని ముందే వ్రాయఁబడియెఁగదా. దానిని జాపమునం గూర్చి లక్ష్యశుద్ధి మెఱయఁ బ్రయోగించెను. ఆయది యాపాదమును స్పృశించిన ట్లాతఁడు కనుఁగొనియెను. భగవన్మాయ యాతని వదలెను. వాఁడు వెంటనే యచటికిం బోయి యది మృగముఖము కాదనియు శ్రీకృష్ణునిపాదమనియు నెఱింగి యయ్యో! ఎంతటిపాపకార్య మొనరించితిని. మోసపోయి మృగముఖము

---

* సతత్పాదం మృగాకారం సమవేక్ష్య వ్యవస్థితః, తతో వివ్యాధ తేనైవ తోమరేణ ద్విజోత్తమాః. అని బ్రహ్మపురాణము. ముసలావశేషాయఃఖండకృతేషుర్లుబ్ధకో జరాః, మృగాస్యాకారచరణం వివ్యాధ మృగశంకయా. అని.

కదా యని చేసితిని. అని చింతించుచు [illegible] పరమేశ్వరుని యడుగుదమ్ములకు [illegible] మహాప్రభో! ఎఱుంగక తప్పు చేసితిని. మహాపాపాత్ముఁడను. నా యపరాధకార్యమును క్షమింపుము. * నా పాపము చేతనే [illegible] నన్ను మరలఁ గాల్పుము దేవా! నీ స్వరూపము [illegible] గల యజ్ఞానమను నంధకారమును బాపెదవు. [illegible] నీకే నమస్కారము నొనరించితిని. ఇఁక నేను [illegible] నీవు నా మహాపాపముల నిర్మూలించి [illegible]. వేదతత్త్వము నెఱింగిన బ్రహ్మరుద్రాదులును [illegible] నీమాయాకృత్యములను [illegible] దెలియఁజాలరు. పాపదగ్ధములగల నావంటివాఁడు [illegible] కలఁడా. † అని బహుభంగుల వినుతించుచుండు శ్రీకృష్ణుఁ డో [illegible]డా. లెమ్ము లెమ్ము. భయంపడకుము. [illegible] నీవు నెఱవేర్చితివి. దాన నీకుఁ బాపము కలుగదు. నా యనుగ్రహమునకుఁ బాత్రుఁడవైతివి. కావున బహుపుణ్యకార్యముల నొనరించినవారికిఁ బొందఁదగినస్వర్గమునకుఁ బొమ్ము. అని యాజ్ఞాపించెను. అబోయవాఁడు శ్రీహరి యనుగ్రహముచే [illegible] సంపన్నుం డయ్యెను. భగవంతునకు మాఱుమాఱు నమస్కరించెను. అంతలో నీశ్వరసంకల్పమున నొకవిమానము వచ్చెను.

భాగవతము. * [illegible] అని [illegible].
† [illegible] స్వర్గం సుకృతినాంపదం. అని భాగవతము. [illegible] సుఖాస్పదం. అని విష్ణుపురాణము.

దాని నధిష్ఠించి యావ్యాధుఁడు దివ్యశరీర మలరార సురపుర మునకుం బోయెను.

అ త్తరి శ్రీహరి శాపనిమిత్తమునఁ దనశరీరమును వదలినట్టు లభినయింపఁదలంచెను. *అతఁడే గదంబవృక్షమూలమున నాసీనుండై యున్న యాపరాత్పరుని బ్రహ్మాదిదేవతలు దర్శించి నమస్కరించిరి. వేదప్రతిపాదితవాక్యములం బొగడిరి. శ్యామసుందరమూర్తి సకలరత్నభూషణభూషితుఁడై నవవయస్స్ఫురితుఁడై పీతాంబరధారియై వనమాలాధారియై వ్యాఘ్రాస్త్రసంయుతపాదారవిందుఁడై కనఁబడియెను. విస్మయమునొంది వారు నేత్రఫలముగా దర్శింపఁజాలిరి. అంతలోఁ బృథ్వీదేవియు నేడ్చుచువచ్చి హరిమ్రోల నిలిచెను. భగవంతుఁడు భూలోకమును వదలిపోవునని యెఱింగెను. కావుననే ప్రేమవిహ్వల యయ్యెను. శ్రీహరియు నాజగజ్జనని నూఱడించెను. †రుక్మిణియు శ్రీహరి సంకల్పానుసారము వైకుంఠమున కరిగెను. సత్యభామయుఁ బృథ్విని బ్రవేశించెను. జాంబవతీదేవి పార్వతియందుఁ గలిసిపోయెను. ‡ శ్రీహరిపత్ను లెవ్వరెవ్వ రేయేదేవతాంశము గలవారలో వారెల్ల నాయాదేవతాతనువులం గలసిపోయిరి. అంతకుముందే సాంబునిదేహము స్కందునియందు నైక్యమ

*ఈయభిప్రాయము శ్రీకృష్ణజన్మఖండమునుండి వ్రాయఁబడినదని యెఱుంగనగు. † అయోనిసంభవా దేవీ మహాలక్ష్మీశ్చ రుక్మిణీ, వైకుంఠం ప్రయయౌ సాక్షాత్స్వశరీరేణ నారద. సత్యభామా పృథివ్యాం చ వివేశకమలాలయా. అని మూలము. ఈవిషయమున భాగవతాదులు విసంవాదములుగ నున్నవి. ‡ యాయా దేవ్యశ్చ యాసాంచాప్యంశరూపాశ్చ భూతలే,తస్యాం తస్యాం ప్రవివిశుస్తా ఏవ చ పృథక్పృథక్. అని మూలము.

య్యెను. తక్కిన వారును తమతమ స్థానములకు దేహములం గలిసిపో
యిరి గంగాదేవియు, యమునానదిప్రభృతులును గలనదు లెల్లఁ
దమతమ స్థానముల నవి చేరి జగత్పావనములై ఇప్పటికిని గం
ప్రవహింపనిట్లు లికను - నాథా! నీ లోకమునందు నేను నుండు
వాడవు. నారాయణ గలియుగమందు కలియుగమున నెన్ని సంవత్సరము
కదా. అని ప్రార్థింప శ్రీహరి యిట్లు పలికెను. కలియుగమున వ
దు వేలసంవత్సరములు గంగ యుండునటుల నుండుము. నీయందు
స్నానము చేసిన పాపాత్ముల పాపములను బరిహరింపుము. నీలోఁ
గలసిన పాపములన్నియు నామంత్రోపాసకుల స్పర్శమున నశించు
ను. భయంపడకుము. శ్రీహరినామములను పాడువారలును దేవపు
పురాణము లెచ్చట బఠింపఁబడు చుండునో నీ వచ్చటికేగి వినుచుం
డుము. ఆసదు లెల్ల నిన్ననుసరించుగాక. పురాణశ్రవణములవలను
హరినామసంకీర్తనములవలను గలియుగమున మహాపాపములు
భస్మీభూతములగును. విష్ణుభక్తుల సాంగత్యము చేసినను
పాపములు తొలఁగును. అగ్ని శుష్కతృణములను దహించుపగిది
గాల్చునట్లు హరినామకీర్తనము పాపములం దొలఁగించును. విష్ణు
భక్తులును పాపములఁ బోఁగొట్టఁగలరు. భూతలమున నెన్ని
తీర్థములుగలవో పుణ్యస్థానములుగలవో అవియన్నియును నాభ
క్తుల శరీరములయందుఁ గలవని నమ్ముము. నాభక్తులపాదరజోలే
శమున భూమి పావనమగును తీర్థములు పరమపావనములగును.
జగంబంతయుఁ బావనమగును. నామంత్రోపాసకులగు విప్రులును,
నాకు నివేదించినయన్నమును భుజించువారును, నన్నే నిరంతర
ము ధ్యానించువారును నా కత్యంతప్రియులగుదురు. వారిని
స్పృశించినంతన వాయువు అగ్నియుఁ బవిత్రులగుదురు.

*కలియుగమునఁ బదివేలసంవత్సరములు గడచువఱకు నాభక్తు లు భూతలమున నుండఁగలరు. నాభక్తులు భూతలమును వదల గనేజాతిభేదములు నశించియొక్కజాతివారుగనే యెల్లరుందురు. నాభక్తులు లేనిఁగలిచే భూమియావరింపఁబడియుండును. అని పలికి నదులనెల్ల సాగనంపెను.

శ్రీకృష్ణుఁడు గోలోకమునకు విజయంచేయుట.

†అత్తఱి శ్రీకృష్ణుఁడు తనకృత్యములు నిరవశేషములు కాఁగా నిజధామము నలంకరింపఁగోరెను. బ్రహ్మాదులామహా త్ముఁడు తనువువదలువేళఁ గాచియుండిరి. పుష్పవృష్టిని గురిపించిరి. వేదవాక్కుల వినుతించిరి. వారినెల్ల శ్రీకృష్ణుఁడు కనుంగొనియెను. అంతలో శ్రీకృష్ణునిప్రాకృతదేహమునుండి చతుర్భుజుండగుమహాపురుషుఁడు వెడలెను. శంఖచక్రగదాపద్మము లాతని కరముల నలరారెను శతచంద్రసమమై తన్ముఖ నమొప్పారెను. శ్రీవత్సలాంఛనము వెలసెను దివ్యసుందరమగు స్యందన మటఁ దోఁచెను. దానినెక్కి యామహాపురుషుఁడు క్షీరసముద్రమున కరిగెను. సింధుకన్యయు మూర్తిందాల్చి వెనుకొనియెను. శ్రీకృష్ణమనోజాతయగు మర్త్యలక్ష్మియు నాతనివెనుకం బోయెను. శ్రీవిష్ణువు శ్వేతద్వీపమునకుంబోయెను. జగత్పాలనకర్తయామూర్తియే యని నమ్మవలయు. ఆశరీరమునుండి విష్ణువువదలి పోవఁగా శుద్ధసత్త్వస్వరూపము రెండుభాగము లయ్యెను. అందు దక్షిణభాగము ద్విభుజవిరాజితము. గోపబాలకరూపము నవీన

* కలేర్దశసహస్రాణి మద్భక్తాస్సంతి భూతలే, ఏకవర్ణా భవిష్యంతి మద్భక్తేషు గతేషు చ. ౫౯. మద్భక్తశూన్యా పృథివీ కలిగ్రస్తా భవిష్యతి. అని మూలము. †ఇట పురాణములు విసంవాదములుగనే యున్నవని యెఱుంగునది.

జలదశ్యామము. పీతవస్త్రపరిశోభితము. శ్రీవత్సలాంఛనము. పద్మ
లోచనము. సుస్మితాలంకారము. శరత్కోటీందుసౌందర్యము, శత
కోటిస్మరప్రభమునగు పరమానందరూపము. [illegible]
యారూప మొప్పారగను. సర్వలోకప్రభువైన పరంధాముడైన పర
బ్రహ్మము నిర్గుణుడై పరమాత్మయై యనంతుడగు [illegible] విగ్ర
హము శరీరములందాల్చెను నిత్యదేహుడై భగవంతుడై
ప్రకృత్యతీతుడై యుండియు నాటకమైనట్టి గోలోకమున
కరిగెను.

యోగులు సనాతనముగు జ్యోతిస్స్వరూపముగా నాకృష్ణ
దేహమును గ్రహింతురు. జ్ఞానస్వరూపము నిత్యరూపమును
భక్తులు ధ్యానింతురు. నియమము నిష్ఠ [illegible] యని
యోగీంద్రుడగు [illegible] వేదము
లు సత్యమని వర్ణించును. [illegible] నిత్యమని [illegible]
మని దానినే నిర్ణయింతురు. [illegible] స్వేచ్ఛా
మయమని ప్రభువనియు స్తుతింతురు. [illegible] సిద్ధులు
మహర్షులు సర్వరూపునిగా ధ్యానింతురు. [illegible] భగవ
ద్రూపమునే కారణకారణమని తలంతురు. శేషుడనంతమని
వినుతించును. అది నవవిధములుగా నయ్యెనని శేషాభిప్రాయము.
తర్కము చేయువారు షడ్విధములుగా నారూపముండు నం
దురు. విష్ణుభక్తు లేక రూపమునియే యుపాసింతురు. వేదము
లట్లే సిద్ధాంత మొనర్చును. పురాణము లేకరూపమని తెలు
పును. కావున ననంతుడు నవవిధములుగా నది యుండునని
తెల్పెను. శంకరుడారూప మనిర్వచనీయమని యుపదేశించెను.
వైశేషికులు నిత్యమందురు. సాంఖ్యులు జ్యోతిరూపునిగా

సనాతనునిగా నెంతురు. మీమాంసకులును సర్వరూపుఁ డందురు వేదాంతులు సర్వకారణుఁ డందురు. పాతంజలుఁడు అనంతుఁ డనియెను వేదములు సత్యరూపుఁడనియెను. భక్తులు నిత్యవిగ్రహుఁడని పురాణపూరుషుండని ధ్యానింతురు.

ఇంద ఱెన్నిరీతులఁ దలపోయు నాపరాత్పరుఁడు గోలోక నాథుఁడు రాధేశుఁడు నందనందనుఁడు గోకులమున గోపవేష మూని బృందావనమున విహరించెను. వైకుంఠమునఁ జతుర్భుజుఁడై మహాలక్ష్మీపతి యనంబరఁగెను. ఏనామము మోక్షకారణమో యానామము నారాయణాత్మకము. ఒక్కసారి నారాయణనామ ముచ్చరించినంతనే పూరుషుఁడనంతకాలము గంగాది సర్వమహానదీస్నానపుణ్యము నొందును. అట్టినారాయణమూర్తి సునందనందకుముదాది పార్షదపరివారితుఁడై శంఖచక్రగదా పంకజములు కరములం గ్రాలుచుండ శ్రీవత్సలాంఛితుఁడై కౌస్తుభమణిభ్రాజితుఁడై వనమాల యురమున సురుచిరముగఁ గ్రాల వేదపినుతుఁడై వైకుంఠ మనఁబరఁగు స్వీయధామమునకుం బోయెను.

వైకుంఠధామమును శ్రీమన్నారాయణమూర్తి చేరఁగానే రాధానాథుఁడు వేణునాద మొనరించెను. అది త్రిలోకముల మోహింపఁ జేసెను. ఆమనోహరనాదము నాలకించి దేవగణములు మునీంద్రులు మైమఱచిరి. ఎల్లరు తన్మాయామోహితులై పార్వతితక్క నచేతను లైరి. ఆతఱుణమున సనాతనియు భగవతియు సర్వస్వరూపయుఁ బరబ్రహ్మస్వరూపయుఁ బరమాత్మస్వరూపిణియు సగుణయునిర్గుణయు స్వేచ్ఛామయియు నగు నాపార్వతి యిట్లు పలికెను. సర్వలోకప్రభూ! గోలోకమున

రాసమండలమున రాధాంబ యనఁబడుచు నున్నాను. రాసమండలమును బూర్ణముగా నలంకరించుచున్నాను. గోలోకము రాసశూన్యముగ నుండరాదు. సర్వసంపద్వర్గముల నధిష్ఠించి యున్నాను. నా యంశమే నీ వక్షస్స్థలమున రాధానామమున నుండును. నీ యాజ్ఞ ననుసరించి వైకుంఠమున మహాలక్ష్మియను నా యంశమే యుండును. శ్రీహరి వాఙ్మాహాత్మ్యమున సరస్వతి యను నాయంశమే యుండును. నీ మానసోద్భూత సింధుకన్యక జనించెను. సావిత్రి యను వేదమాత బ్రహ్మసమీపమున నుండును. మున్ను నీ యానతి మెయి సర్వదేవతలయందును దేజస్సు నావహింపఁజేసితినిగదా. శుంభాదిదానవులు హతులైరి. దుర్గాహ్వయమున దుర్గనామకదానవేంద్రుఁ బొలియించి త్రిభువనముల నుంచితిని. రక్తబీజుని వధించి రక్తబీజవినాశిని యను పేరు గాంచితిని. నీ యాజ్ఞానుసారము దక్షకన్యకయగు సతీనామమున వెలసితిని. యోగత్యక్తకళేబరనై శైలకన్యక నైతిని. రాసమండలమున నీవే నన్ను శంకరునకుఁ బత్నిగా నొసంగితివి. అగ్రస్థానమున విష్ణుభక్తియని విష్ణుమాయ యని వైష్ణవి యని పేరులం గాంచితిని. నారాయణునిమాయ నైతినిగాన నారాయణి యనియుఁ బేరు నాకుం గల్గెను. శ్రీకృష్ణుఁడవగు నీకుఁ బ్రాణాధికురాలను. కావునఁ బ్రాణాధిష్ఠాతృదేవి యనియుఁ బేరొందితిని. మహావిష్ణువనగు వాసునకు జనని రాధికయగు నీయానతిం జేసి బహువిధములుగా మార్పునొందితిని. కలాకలాంశములచేత నెల్లదేవతలగృహమున నుండు ప్రకృతిని నేనే. మహాభాగా! రాధిక భవద్విరహాతురయై యున్నది. త్వరగా గోలోకమునకు వేంచేయుము. గోపికలం గూడి రాసమండలమున నిన్ను సేవింపఁగోరుచున్నది.

అని యిట్లు పార్వతి ప్రార్థింపఁగా నాలకించి రసికేశ్వరుఁడగు శ్రీకృష్ణపరమాత్మ చిరునవ్వు మోమున కొకవింత చెలువు గలిగింప రత్నమయయానము నధిష్ఠించి గోలోకమునకు వేంచేసెను. దేవతలు వేణునాదమున మేనులు మఱచి యుండఁగాఁ బార్వతి వారల మేలుకొలిపెను. హరి వేంచేసెనన్న శబ్దము నాలకించి విస్మితస్వాంతులైరి. శంకరుంగూడి పార్వతి కైలాసమున కరిగెను. శ్రీకృష్ణుఁడు వేంచేయుచుండు టెఱింగి రాధాదేవి గోపగణపరివృతయై యెదురేగి ప్రాణవల్లభుని రాకకుఁ బరమానందము వెల్లివిరియనొం దెను. రాధికం గాంచి విమానమునుండి దిగి హరి చెంతకుంబోవ నాజగదేకమాత సాష్టాంగప్రణామ మాచరించెను. గోపికలు గోపకులునభివాదనప్రియ నడపిరి దుందుభులు వాయింపఁబడియెను విరజానదిం దాఁటి రాధికాకరమును గరమునఁ గీలించి శతశృంగపర్వతమున శృంగారరసాధినాథుఁడై విహరించెను. అందుఁగల రాసమండలమును బ్రవేశించెను. అందే యక్షయవటము పావనబృందావనము తులసీకాననము కనఁబడియెను. మాలతీవనమును గాంచెను. కుందవనము మాధవీకాననము వామభాగమునను, చంపకారణ్యము దక్షిణభాగమునను గనఁబడియెను. వానివెనుక మనోహరచందనవనము దృగ్గోచరమయ్యెను. ముందు రాధికాభవనోత్తమము సంతోషమును బెంపొందించెను. అందుఁ బ్రవేశించి శ్రీకృష్ణమూర్తి రాధాద్వితీయుండై రత్నసింహాసనమున నధిష్ఠించెను. పరిమళోదకమును ద్రాగి సకర్పూరతాంబూలమును గైకొనియెను. ఎల్లరు నానందాంబుధి నోలలాడుచుండఁ ద్రిమూర్తులు హర్షమున నారాధింప నా శ్రీకృష్ణపరమాత్మ మూలప్రకృతియగు రాధాం

చికంగూడి సర్వలోకపరిపాలనాదృతిం గాంచి భక్తపోషణమే ప్రధానకృత్యముగా భావించుచు మహానందాంబుధిలో దేలాడుచున్న ప్రకృతి చింతనుండి సర్వ కార్యములు తీర్పనిగలిగినవాఁడై యద్వితీయుఁడై నిర్వికల్పుఁడై నిర్గుణుఁడై భక్తాభీష్టప్రదాయకుఁడై సర్వవేదసంస్తూయమానమహిముఁడై దివ్యగానసాగరుఁడై గోలోకనాయకుఁడని తలంపఁజాలు భక్తులు తన్ను నారాధింప రాసమండలవిహారమున రాధికను గోపీగోపవత్సలను దృష్టిపఱచుచు మునీంద్రులు తనపాదారవిందములు సేవింప నిరుపమానవిభవుఁడై సుఖంబుండెను.

మహాశయులారా! ఈవిషయమునఁ దెలుపఁదగినవిశేషములు పెక్కులుగలవు. కానివానినెల్ల ప్రకటింపవలసినది కాదు. కొన్నిదత్త్వోత్తరములు ఐన నొక్క విషయమునుగూర్చి వ్రాసెదను. భాగవతాదులయందు శ్రీహరి వైకుంఠమున నుండెననియు బ్రహ్మవైవర్తాదులయందు గోలోకమున నుండెననియు నుండుట యొకలోపము కాదు. దానిని సమన్వయము చేసికొనజాలనిబుద్ధి కొందఱకుండుటయే గొప్పలోపము. శ్రీకృష్ణుఁడు తనయవతారసమాప్తికిం గారణమగు వ్యాధునకు స్వర్లోకమును ననుగ్రహించెను. తనప్రధానశిష్యుఁడగు నర్జునునకు మానవకృత్యమును దెలియఁజేసెను. ఉద్ధవాదులకు జ్ఞానము నుపదేశించెను. తనయవతారఫల మిదియని యాయాకృత్యములచే నెల్లరకుం దెలియఁజేసెను. ధర్మము నాశ్రయించు వారికి భగవత్సహాయము కలదని భారతయుద్ధరూపమున నిరూపించెను. ధర్మభీరువులు ప్రకృతిబద్ధులగుదురని నీతియుద్ధమునకు గీతోపదేశము చేసి వెల్లడించెను. ఇంక నెన్నియో ధర్మముల నిరూపించెను.

రహస్యవిషయములు.

మహాశయులారా! శ్రీకృష్ణభజన మేరూపమో యించుక తెలిపెదను. రాసక్రీడారూపమున నయ్యది విలసిల్లు. అందున్న భగవంతుని ధ్యానించుటయే యుత్తమోత్తమమార్గము. అందే భగవన్మహత్త్వము వెల్లడియగును. అనేకరూపముల విలసిల్లు ప్రకృతింగూడి యెల్లతావులఁ దనరూప మొక్కవిధముననే యలర నందుండును. అదియే సర్వవ్యాపకత్వ మనఁజను. అట్టి భగవంతుని సగుణబ్రహ్మ మనవలయు. ఆరూపమును ధ్యానించుట సామాన్యమా. పూర్వపుణ్యము విశేషించి యుండవలయును. అట్టివారికే యది లభించును. లీలాశుకులు జయదేవుఁడు నారాయణతీర్థులారాధామాధవరూపమును సంకీర్తించియే ముక్తికాంతావల్లభులైరి. కావున మనమెల్ల నాపరాత్పరుని గోలోకవాసుని శతశృంగపర్వతవిలసద్రాసమండల విహారనిరతుని సర్వేశ్వరుని సర్వగతుని సర్వజ్ఞుని సర్వోత్తముని సర్వవేదసన్నుతుని భజించి కృతార్థులము కావలయు. ఇది కలికాలము. భక్తి నశించు కాలము. నాస్తికులకు నుత్సాహము కలిగించు కాలము. పాపకార్యములు మంచివని తోఁపఁజేయు కాలము. వేదములు నవీనములను నాశయము నాపాదించు కాలము. ధర్మకార్యములు నిష్ఫలములనునూహ నుత్పాదించు కాలము. జాతికులధర్మములు వృథాకల్పితములనుభావ ముదయించు కాలము. తపస్సత్యదయాశౌచనులు మానవుల నిర్బంధించునవి కాన వానిని మాన మేలనుతాత్పర్యముదయించు కాలము. వేషధారులకు మర్యాదాధనములనిచ్చు కాలము. నిరక్షరకుక్షులను బండితులనుగాఁ జేయు కాలము. స్వేచ్ఛాప్రవర్తకులు వేదాం

తులను ప్రఖ్యాతిం గాంచుకాలము. మహిష్ఠీనవాహ్యాజమున ద్రవ్యము సంపాదింప నెంచువారలను సుభిక్షముగు కాలము-దుష్టులకు మంచికాలము శిష్టులకుఁ జేడుకాలము నగు నీకలి కాలమున హింసారూపములగు యజ్ఞములను జేయుట కంచె మహాయజ్ఞములను జేయుచు జపయజ్ఞనిరతులగుచు భగవన్నామము స్మరించుచు నొకరిని హింసింపవలెనని తలంపక పరదూషణమును మహాపాపకార్యముగా భావించి పరోపకారము చేయుచు లేనున్న నూరకుండుచు గాలము త్రోయుచు నున్నంతలో దృష్టినొందిన భగవత్స్వరూపమును సేవించుటయే మనము చేయందగు సత్కార్యము నిదియని నా పలుసారులు విన్నవించుచు నీగ్రంథమును ముగించుచు శ్రీ రామావతారతత్త్వమును వ్రాయ నీశ్వరుని ప్రార్థించుచున్నాడను. శ్రీకృష్ణపరమాత్మ యెల్లరను భక్తులను గాఁ జేసి కృతకృత్యులను జేయుగాతమని పలుసారులు ప్రార్థించుచున్నాడను. కృత్యంతమంగళముగా శ్రీకృష్ణపరమాత్మస్తుతిని వ్రాసెదను.

శ్లో. జననాంతరేఽపి జగదేకమండనే
కమనీయధామ్ని కమలాముఖేక్షణే,
వ్రజసుందరీజనవిలోచనామృతే
చపలాని సంతు సకలేంద్రియాణి మే. ౯౯

మునిశ్రేణీవంద్యం మదభరలసద్వల్లవవధూ
స్తనశ్రోణీబింబస్తిమితనయనాంభోజసుభగమ్,
పునశ్శ్లాఘాభూమిం పులకితగిరాం నైగమగిరాం
ఘనశ్యామం వందే కిమపి కమనీయాకృతిమహః. ౧౦౦

శరణమశరణానాం శారదాంభోజనేత్రం
నిరవధిమధురిమ్ణా నీలవేషేణ రమ్యమ్,
స్మరశరపరితాపస్ఫురన్నేత్రాంబుజాభి
ర్వ్రజయువతిభిరవ్యాద్బ్రహ్మసంవేష్టితం నః. ౮౯

సువర్ణకాంతిభరసౌరభదివ్యగాత్ర
సువర్ణయౌవనపరీతకిశోరభావమ్,
గవ్యాసుపాలనవిధానసుశిక్షమవ్యా
దవ్యాజరమ్యమఖిలేశ్వరవైభవం నః. ౯౦

(శ్రీకృష్ణకర్ణామృతము 3 ఆశ్వా.)

ఓం శాంతిః శాంతిః శాంతిః.

శ్రీకృష్ణావతారతత్త్వమునందుఁ గృత్యనిర్వహణమను
పండ్రెండవప్రకరణము సంపూర్ణము.

గ్రంథము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ.



చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1930.

కావ్యస్మృతితీర్థ
శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారి
గ్రంథములు.

		రూ.	అ.
	ప్రతి 1-కి	రూ.	అ.
శ్రీకృష్ణావతారతత్త్వము, 1 పెటెలు 12 భాగములు ఒక్కొకభాగము ధర	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, నిర్వచనము, వ్యాఖ్యానములలోని భావములవలెగ తెనిగింపబడినది. ప్రతిశ్లోకమున కేపద్యమో తెలియునట్లు శ్లోకసంఖ్యయుంచ బడినది.			
6-సంపుటముల ప్రతి	...	12	0
7-సంపుటముల ప్రతి	...	14	0
ఆంధ్రబ్రహ్మాండపురాణము	...	5	0
ఆంధ్రలలితోపాఖ్యానము, భండాసురుని లలితాదేవి చంపుట మొదలగు గాథలనేకము లిందున్నవి.		1	8
విచిత్రపాదుకాపట్టాభిషేకనాటకము	...	0	12
పాండవాజ్ఞాతవాసనాటకము	...	0	12
రామవనవాసనాటకము	...	0	12
సంగ్రహరామాయణము, వచనము, సులభశైలి		0	10
సంగ్రహభారతము	...	1	0
సంగ్రహభాగవతము	...	1	0
స్వప్నయాత్ర, నవల	...	0	10
హనుమద్విజయము	...	0	8
బ్రహ్మపురాణము	అచ్చగుచున్నది.		
భగవద్గీతలు, వచనము, గీతాహృదయమను టీకతోసహా		1	8
నీతిసింధువు, నవల	...	0	10
నీతిరత్నాకరము, నవల	...	0	8